# క్రీస్తు ప్రేమకు సాక్షులు

సేకరణ :

## శ్రీమతి గ్రేస్ విజయ



**క్రీస్తు ప్రేమకు సాక్షులు**

ప్రథమ ముద్రణ
**జనవరి 2022**

ప్రతులు
**1000 కాపీలు**

సంకలనం
**సిస్టర్. గ్రేస్ విజయ**
విజయవాడ, అమెరికా

ముద్రణ
**గమాలియేల్ ప్రింటర్స్**
**36,** హుడా కాంప్లెక్స్
తార్నాక, హైదరాబాద్
ఫోన్ : **040-27018467, 9912862800, 9391159657**
E-mail : gamalielprinters@gmail.com

# మంచి మాటలు గల ముందుమాట



ప్రేమ నమ్మకము గల నా రక్షకుని పాదాలకు దీనంగా నమస్కరిస్తూ మంచి మాటలుగా ముందు మాట వ్రాయుటకు కృపనిచ్చిన క్రీస్తుకు కృతజ్ఞతాస్తుతులు. నా భర్తగారైన డాక్టరు సుందరరావుగారి మరణము ద్వారా ఒంటరినయ్యానని బాధ రూపుమాపడానికి పుస్తక పరిచర్య ఊరట, ఓదార్పునిచ్చింది. మీ అందరి ప్రేమ, ఆదరణ గుర్తింపు నాకు గొప్ప ప్రోత్సాహము కల్గించింది.

యోహాను 18:37 ఆధారంగా సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చుటకు క్రీస్తు వచ్చానన్నారు. సాత్వీకుడను, దీనమనస్సు గలవాడనని సాక్ష్యమిచ్చారు. అందరికి యిచ్చిన సందేశములో భూదిగంతముల వరకు సాక్షులముగా నుండాలని క్రీస్తు ఆకాంక్ష నెరవేర్చాలి. క్రీస్తే నా రక్షకుడు అని నిజదేవుడని అన్యులు నమ్మి దైవత్వాన్ని గుర్తించి, అంగీకరించి పాటిస్తూ ప్రచురించేవారి సజీవ సాక్షానుభవాలు అనేకుల జీవితాలలో ఆధ్యాత్మిక జ్వాలలు రగిలించి నూతన చైతన్యంతో క్రీస్తును ప్రేమించు ధన్యత నీయాలనే ఆత్మచే ప్రేరేపింపబడి కొనసాగించిన ఈ సాక్షుల సేకరణ నేడు 51వ పుస్తకముగా క్రీస్తు ప్రేమకు సాక్షులు అనే పేరున ప్రచురించుటకు ఎంతగానో ఆనందిస్తూ దేవుని స్తుతించి ఘనపర్చుచున్నాను. ఈ ప్రచురణ భారంలో ఎందరో వారి సహకారాన్నందించారు. స్వయంగా పంపిన సాక్షాలు కొన్ని, యూట్యూబు ద్వారా కొన్ని సాక్ష్యాలు, భానుప్రకాశ్‌గారు, షేక్ గఫూర్‌గారు, సతీష్‌గారు, కొందరి సాక్షాలందించిన రీతిని బట్టి ప్రతి సాక్ష్యములోనున్న ప్రతి పేరు గల విశ్వాసులకు నా నిండు కృతజ్ఞతలు.

ఆధ్యాత్మిక గ్రంథాలకు అధిక గుర్తింపు ప్రోత్సాహాన్నందించి గతంలో ప్రచురణలో సహకరించిన డాక్టరు దేవసహాయంగారు దండాల గారు, వెబ్‌సైట్ ద్వారా అనేక విశ్వాసులకు అనేక ప్రాంతాలలో నా భర్త డాక్టర్ సుందరరావు గారు రచనలు నా పుస్తకాలు కొని 52 వరకు www.uecf.net లో పొందుపరచిన ఔదార్యానికి ప్రెసిడెంట్ జాషువా ఫణి గారికి uecf సభ్యుల అభిమానానికి నా నిండు కృతజ్ఞతలు. ప్రార్థనా సంఘాలకు వందనాలు.

మొదటిగా అందించిన ముందుమాట వ్రాయటంలో గొప్ప అభిమాన ప్రశంసలతో నన్ను ఆదరించిన ప్రముఖులు స్వర్ణదీపిక ఎడిటరు గారు శివాజీగారు, నేషనల్ డైరెక్టరుగా



ముస్లిము కాన్వర్టు లోకంలోను అనేక ప్రాంతాల్లో వక్తగానున్న షేక్ గఫూర్‌గారు, మరనాతా విశ్వాస సమాజములో అధిక గుర్తింపుతో సేవిస్తూ అధినేతలలో ప్రముఖులైన విశ్వ ప్రసాద్‌గారి అభినందనలకై దేవుని స్తుతిస్తూ సవినయంగా కృతజ్ఞతలు తెల్పుతున్నాను.

ప్రచురణ భారములో సోదరి వసంత మనష్షే గారు, సోదరి జోయ్ పీటర్‌గారు, ఓర్పుతో, నేర్పుతో నాతో సహకరించిన తీరు వర్ణనాతీతము. ప్రియ కుమారుడు మంచి విశ్వాసి సహనశీలుడగు డేవిడ్ మైకెల్ డి.టి.పి. సహకారంకై కృతజ్ఞతలు. కుమార్తె సరితకు దీవెనలు. నాయీ రెండు పుస్తకాల ప్రచురణకై ఆర్థిక వనరులందించే నా సంతానాన్ని దేవుడు సదా దీవించాలని నా దీన ప్రార్థన. చదువరులంతా నా యీ 60వ ఏట ఆరంభించి 77వ సంవత్సరములో నున్న నేను 52 పుస్తకాలు ముగించగా ప్రభువు నన్ను పిలిచేలోపు 60 పుస్తకాలు పూర్తి చేయాలన్న వాంఛకై ప్రార్థించండి.

దేవుడు అందరిని దీవించాలని నా దీన ప్రార్థన

సదా మీ సేవలో

**సోదరి గ్రేస్ విజయ**

# అభినందనలు

మన ప్రభువును లోక రక్షకుడైన యేసుక్రీస్తు నామములో పాఠకులకు వందనములు. నేటి సమాజానికి ఆధ్యాత్మిక అభ్యున్నతితో పాటుగా క్రీస్తును నమ్మిన వారి జీవితాలలో మేలులు ఎలా ఉంటాయో, సత్యాన్వేషణలో ఉన్న వారిని దేవుడు ఎలా సందర్శిస్తారో తెలియాల్సిన అవసరం ఎంతో ఉంది. దేవునిచేత దర్శించబడిన వారు ఎన్నుకున్నది మతము కాదని మార్గము అని వారి జీవితాలు సాక్ష్యాన్ని ఇస్తున్నాయి. అటువంటి వారిని వెలికితీసి, వారి సాక్ష్యములను అనేకులకు తెలియజేయాలనే భారంతో ఉన్న శ్రీమతి గ్రేస్ విజయ గారు ధన్యులు.



క్రీస్తు కృపను బట్టి వారికి కలిగిన రచనా తలాంతు చేత వారు అనేకమైన రచనలు చేశారు. శూరులైన క్రీస్తు శిష్యులు, క్రీస్తు అనంత ప్రేమకు సాక్షులు, జయించిన వారి అద్భుత సాక్ష్యాలు, అద్భుత సజీవ సాక్ష్యములు వంటి సాక్ష్యరూపకమైన గ్రంథములతో పాటుగా బంగారు పరిగె సేకరణ, చింత ఎందుకు? వంటి స్త్రీ ఆధారిత, విశ్వాస పోరాటం చేయుటకు ప్రోత్సాహంనిచ్చే రచనలు కూడా అనేకం వ్రాశారు. వారి భర్త అయిన డా. సుందరరావుగారు కూడా రచయితలు కావడంతో వారిరువురు ప్రభువు యొక్క సువార్త పనిలో విశేష కృషిని చేస్తున్నారు. కుమ్మరి, కుమ్మరి జగదుత్పత్తిదారి పాటను వ్రాసింది వారి పెద్దన్నయ్యగారైన కీ.శే. పాస్టర్ పీటర్‌సింగ్ గారు కావడం విశేషం.

ఈ పరిచర్యలో ఎంతో ఆసక్తితో, భారంతో మరియు సమర్పణతో ముందుకు కొనసాగుతున్న శ్రీమతి గ్రేస్ విజయ గారిని అభినందిస్తున్నాను. వారి హృదయభారం నుండి వెలుగులోనికి రాబోతున్న మరొక అద్భుత సంపుటి "**క్రీస్తు ప్రేమకు సాక్షులు**". వారిలో కొందరు మంచి పోరాటము పోరాడి, వారి పరుగును కడముట్టించిననూ, వారి సాక్ష్యముల ద్వారా నేటికీ మనతో మాట్లాడుతున్నారు. మరికొందరు నేడు దేవుని చేతిలో బహు బలముగా ఆయా ప్రాంతములలో వాడబడుతున్న దైవసేవకులను మనకు పరిచయం చేస్తూ వారి సాక్ష్యముల ద్వారా అనేకులను ప్రభావితము చేయాలని, అనేకులు క్రీస్తు వెలుగులోనికి రావాలని, క్రీస్తు వారి జీవితాలలో చేసిన మహోన్నతమైన కార్యములను గురించి చదివి దీవించబడాలి అని వారు చేసిన ఈ మరొక ప్రయత్నమును దేవుడు బహుగా దీవించాలని ఆకాంక్షిస్తూ ప్రార్థిస్తూ...

క్రీస్తునందు మీ ప్రియ సోదరుడు

**విశ్వప్రసాద్ అల్లూరి**

**మరనాత విశ్వాస సమాజం, విజయవాడ**



# అభినందనలు



దేవునికి స్తోత్రం. సహోదరి శ్రీమతి గ్రేస్ విజయ త్సప్పడి W/o. డా. సుందరరావు గారిని బట్టి ఒక దైవజనుడిగా నేను ఎంతో సంతోషిస్తూ వ్రాయునది ఒక గృహిణిగా, ఒక ఉపాధ్యాయురాలిగా, ఒక బాధ్యతగల దేవుని సువార్తికురాలిగా శ్రీమతి గ్రేస్‌గారు తెలుగు క్రైస్తవ సార్వత్రిక సంఘానికి విశేష సేవలందించుచున్నారు.

దైవజనునితో ముఖాముఖి అను నా ఇంటర్వ్యూలను అనేక ఎపిసోడ్‌లను చూసి నన్ను అభినందిస్తూ నాకు పరిచయమైన శ్రీమతి గ్రేస్ విజయగారు భారతదేశంలో ఉండగా విజయవాడలో St. Antony's High Schoolలో లెక్కల ఉపాధ్యాయురాలిగా పని చేసారు. వారి భర్త డా. సుందరరావు త్సప్పిడి గారు విజయవాడలో KBN Collegeలో ఇంగ్లీషు లెక్చరర్‌గా పనిచేసి ఇరువురు వేలాదిమంది విద్యార్థుల జీవితాలు బాగుపడుటలో విశేష కృషి చేసారు.

ఈ దంపతులకు ముగ్గురు బిడ్డలు. పెద్ద కుమారుడు డేవిడ్ రవికుమార్ (BE) అకాల మరణంతో దేవుని సన్నిధి చేరారు. కుమార్తె డా. బ్యూలా అమెరికాలో కేన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్‌గా పని చేయుచున్నారు. చిన్న కుమారుడు డా.సామ్యూల్ కిరణ్ బ్రెయిన్ స్పెషలిస్ట్‌గా వైద్యసేవలందించుచున్నారు. సహోదరి గ్రేస్‌గారి భర్త ఇటీవలే దేవుని సన్నిధి చేరారు.

శ్రీమతి గ్రేస్ విజయ గారు వారి పిల్లల దగ్గర అమెరికాలో నివసిస్తూ భారతదేశ ప్రజల రక్షణ కోసం అనుదినం ప్రార్థిస్తూ, దేవుని పని చేయాలనే వీరిలో ఉన్న తపనను నేను గమనించినపుడు ఎంతో సంతోషించాను. పదవీ విరమణ తరువాత సేదతీరే పనిలో సహజంగా ఉండటం మనం వింటూనే ఉంటాము కాని గ్రేస్‌గారు వందలాది మంది సాక్ష్యములను సేకరించి ఎంతో ఓపికతో వారి సాక్ష్యములను గ్రేస్‌గారి చేవ్రాతతో, ఆ తరువాత ముద్రణలో పుస్తక రూపం చేసి అమెరికా, భారతదేశంలోనే కాక ప్రపంచ తెలుగు ప్రజలకు అందుబాటులోనికి తెస్తున్నారు. దీనికోసం సహోదరి గ్రేస్ గారు వారి శరీర బలహీనతను కూడా లెక్క చేయకపోవడం నన్ను ఆశ్చర్యానికి గురి చేసింది. ఎంతో ఖర్చుతో కూడుకున్న ఈ పని వారి స్వంత డబ్బుతో చేస్తూ, ఎంతో సమయం వెచ్చిస్తూ నిస్వార్థంగా చేస్తున్న వీరి పరిచర్య ద్వారా మరుగున ఉన్న ఎంతోమంది క్రైస్తవ వీరుల జీవితాలు వెలుగులోనికి వస్తున్నాయి. దేవునికి ఎంతో మహిమ కలుగుతుంది. సహోదరి గ్రేస్ విజయ గారిని, వారి కుటుంబ సభ్యులను దేవుడు దీవించాలని మనసారా నా ప్రార్థన.

ప్రేమతో

**పాస్టర్ గఫూర్ షేక్**

**Gospel Gaphoor Sheik/Youtube, Cell : +91 8309220322**

# దైవశక్తికి ప్రతీకలు - నేటితరం సాక్ష్యాలు



దశాబ్ద కాలానికి పైబడి అలుపెరుగని సాక్ష్య రచనా వ్యాస ప్రవాహంలో రమారమి 52 పుస్తకాలు ప్రచురించిన తొలి ఏకైక క్రైస్తవ మహిళ డా॥ శ్రీమతి విజయాగ్రేస్ అమ్మ. వీరి పుస్తకాల సారాంశం వ్యక్తుల స్మృతులు కావు. పొగడ్తలు అంతకన్నా కావు. క్రైస్తవ సేవకుల, విశ్వాసుల జీవిత కష్ట నష్టాల్లో, సుఖదుఃఖాల్లో, దేవునితో నిలబడటం, ఆయన శక్తిని పొందుకోవటం వంటి ఆయన మహిమను వెల్లడిపరచే ఆయా వ్యక్తుల జీవిత చరిత్రలు. ఇవి సేవా ఉజ్జీవనానికి ప్రేరితాలు. దైవశక్తికి ప్రతీకలు.

క్రీస్తు అనంత ప్రేమకు క్రైస్తవులంతా నేటితరం సాక్షులే. అత్యంత వ్యయ ప్రయాసలతో కూడిన వృద్ధాప్యంలో కూడా శ్రీమతి విజయ గ్రేస్ అమ్మగారికి దేవుడిచ్చిన తలాంతు ఈ పుస్తక ప్రచురణ. తన చివరి ఊపిరి వరకు దైవసేవా సాక్ష్య సంబంధిత ప్రచురణ, దీక్షా, పట్టుదల కేవలం ప్రభు ప్రేరణ మాత్రమే.

2 కొరింథీ 3:3 వచనంలో పౌలు, తిమోతిలు తెలియజేసిన విధంగా "మా పరిచర్యల మూలముగా వ్రాయబడిన క్రీస్తు పత్రికయై యున్నారని మీరు (సేవకులు) తేటబడుచున్నారు" అని అంటారు. ఇదే విషయాన్ని రూఢిపరుస్తూ దేవుడు అనేకమంది క్రైస్తవ సేవకులను, సేవకురాండ్రులను బలపరుస్తూ దైవజనుల నిజ జీవిత సాక్ష్య చరిత్ర పుస్తకాలను భవిష్యత్ తరాలకు అందించటానికి శ్రీమతి గ్రేస్ అమ్మగారిని ఎన్నుకున్నాడు అని నేను కచ్చితంగా నమ్ముతున్నాను. దేవుడు అమ్మగారికి పరిపూర్ణ ఆరోగ్యంతో కూడిన ఆయుష్షు దయ చేయును గాక !

యెషయా 40:31 వచనం అమ్మ యెడల నెరవేరును గాక !

**బెల్లంకొండ శివాజీరాజు**
ఎడిటర్, స్వర్ణదీపిక
పాస్టర్, దైవసన్నిధి సంఘం



# ఉపోద్ఘాతము

**"క్రీస్తు ప్రేమకు సాక్షులు"** అనే గ్రంథానికి నేను ఉపోద్ఘాతము వ్రాయుట గొప్ప ధన్యతగా భావిస్తున్నాను. అనేకమంది క్రైస్తవ జీవిత సాక్ష్యములను సేకరించి 52 గ్రంథాలుగా రచించిన నా స్నేహితురాలు శ్రీమతి టి.యస్. గ్రేస్ విజయ గారిని హృదయపూర్వకముగా అభినందిస్తున్నాను. ఈమె తల్లిదండ్రులు గంటా జాన్, సంతోషమ్మ గార్ల దైవభక్తిలో పెరిగి, క్రైస్తవ విద్యా సంస్థలలో విద్యాభ్యాసం చేసి, ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పేరొందినారు. అనేకమంది విద్యార్థులకు దైవభక్తితోపాటు విద్యాబుద్ధులు నేర్పి, వారిని దేశ పౌరులుగా తీర్చిదిద్దిన ఘనతను పొందుకొన్నారు. భర్తగారు శ్రీ టి.సుందరరావు గారికి గుణవతియైన భార్యగా, జీవిత సహకారిగా ఉండి తన ముగ్గురు బిడ్డలను దైవభక్తిలో పెంచి, ప్రయోజకులనుగా తీర్చి దిద్దారు.



తండ్రియైన దేవుడు ఆమెను తల్లి గర్భములో ఎన్నుకొని తన సేవార్థమై, పరిశుద్ధాత్మ ప్రేరణతో ఆయన సాక్షిగా అనేక కృపావరములతో వాడుకొంటున్నారు. ఈమె పదవీ విరమణానంతరం తన 60వ ఏట నుండి క్రైస్తవ జీవిత సాక్ష్యముల యొక్క ప్రభావమును పరిశుద్ధాత్మ ద్వారా గ్రహించి, అనేకుల రక్షణ సాక్ష్యములను సేకరించి, తెలుగులోనికి అనువదించి గ్రంథాలుగా ముద్రించి, ఉచితముగా అనేకులకు పంచిపెట్టారు.

అపొ. యోహాను వ్రాసిన ప్రకటన గ్రంథము 1:2 వచనంలో "అతడు దేవుని వాక్యమును గూర్చియు, యేసుక్రీస్తు సాక్ష్యమును గూర్చియు తాను చూచినంతమట్టుకు సాక్ష్యమిచ్చెను" అని వ్రాయబడి యున్నది. యోహాను సువార్త 4వ అధ్యాయంలో సమరయ స్త్రీతో స్వయంగా యేసుప్రభువు మాట్లాడి తన్నుతాను ప్రత్యక్షపరచుకున్నాడు. ఆమె ఊరందరికి సాక్ష్యము చెప్పి, వారిని ప్రభువు చెంతకు నడిపించింది.

యోహాను 5:36లో "నేను నెరవేర్చుటకై తండ్రి ఏ క్రియలను నాకిచ్చియున్నాడో నేను చేయుచున్న ఆ క్రియలే తండ్రి నన్ను పంపియున్నాడని నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి".

శ్రీమతి గ్రేస్ విజయ గారు వ్రాసిన గ్రంథాల ద్వారా అనేకులు యేసుప్రభువు యొక్క సిలువ ప్రేమను తెలిసికొని ఆయన రాజ్య సువార్త చాటుచూ, ఆయన చేసిన అద్భుతాలు, ఆశ్చర్యకార్యముల ద్వారా అనేకులు సాక్షులుగా మారి, ఆయన సేవలో దేశవిదేశాలలో అద్భుతముగా వాడబడుతున్నారు.

వీరి రచనలలో “భూదిగంత విశ్వాస వీరులు”, “శూరులైన క్రీస్తు శిష్యులు”, “భూదిగంత విశ్వాస వీరవనితలు” వంటి ఎందరో గొప్ప సాక్షి సమూహమును మనందరి ముందు ఉంచుటకు వారు అహర్నిశలు కృషి చేసిన ఫలితముగా అనేకులు ప్రభువు సాక్షులుగా ప్రభావితులైనారు. వీరి జీవిత సాక్ష్యమును బట్టి దేవునికి వందనాలు చెల్లించుచున్నాము.



**బిషప్ రేచెల్ జ్యోతి కొమానపల్లి**

కో-ఫౌండర్, మన్నా గ్రూప్ ఆఫ్ మినిస్ట్రీస్



# విషయసూచిక

మంచి మాటలు గల ముందు మాట iii

అభినందనలు - విశ్వప్రసాద్ అల్లూరి v

అభినందనలు - పాస్టర్ గఫూర్ షేక్ vi

దైవశక్తికి ప్రతీకలు-నేటితరం సాక్ష్యాలు - బెల్లంకొండ శివాజీరాజా vii

ఉపోద్ఘాతము viii

విషయసూచిక x

**స్వీయ సాక్ష్యాలు:**

1. దైవ వాక్యమే నన్ను రక్షించి బలపరచి స్థిరపరచి, ముస్లిం జనాంగములో నుండి ఎన్నుకొని అనేక ప్రాంతాలలో ఆత్మల జాలరిగా నిలిపిన ప్రభువుకు మహిమ కలుగును గాక - డా. గఫూర్ షేక్, రాజమండ్రి **18**

2. క్రీస్తు తెలియని హైందవ కుటుంబములో జన్మించాను. ధనవంతులముగా బాల్యంలో జీవించినాను. దారిద్ర్యం చేరి పూజల వల్ల నష్టపడిన మమ్ము క్రీస్తు దర్శించారు. క్రీస్తే రక్షకుడని నమ్మి క్రీస్తు అనుచరులైన భక్తుల జీవితాల అనుభవాలతో క్రీస్తు సేవ చేస్తూ ఆత్మల జాలరిగా ప్రభుని సేవించు ధన్యత పొందాను.
- బ్రదర్ షాలేము రాజు, చిలకలూరిపేట **24**

3. తల్లి గర్భములో నుండి దైవ పిలుపును పొంది దేవుని చిత్తంలో ఆయన స్వరాన్ని నడిపింపునందుకొని గొప్ప మిషనరీ కుటుంబములో సేవించి ఆత్మల జాలరిగా నిలిపిన క్రీస్తుకే స్తుతులు - శ్రీమతి ఆనీ జోసఫ్ మోజెస్ **32**

4. ఆకలి నుండి గొప్ప ఆశీర్వాదానికి నడిపించబడి గొప్ప దైవ సేవకు నన్ను పిలిచి బాల్యంలో రోగము ద్వారా స్వస్థతనిచ్చే నిజ దేవుడు దర్శనమిచ్చి అంతర్జాతీయ సేవకునిగా నిలిపిన క్రీస్తుకే స్తుతి - శ్రీ మోజెస్ కొల్లిపర, నర్సాపూర్ **36**

5. క్రీస్తు సజీవుడు సర్వశక్తిగలవాడని గుర్తించలేని నామకార్థ జీవితంలో నన్ను వెదకి రక్షించి ఆత్మీయ వరాలనిచ్చి మారుమూల గ్రామంలో సేవ చేస్తూ ఆత్మల జాలరిగా నిలిపిన క్రీస్తుకు మహిమ కలుగును గాక. – సిస్టర్ కల్పనా, బెంగళూరు 42

6. యోగ్యుడను కాను జ్ఞానిని కాను కాని నన్ను ప్రత్యేక ఉద్ధేశ్యముతో పుట్టించి అనేక భక్తుల సహకారములో ఘనసేవ చేయు దైవసేవకునిగా నిలిపారు. దేవునికే స్తుతి కలుగును గాక. – రెవ. డా. సి.హెచ్. సాల్మన్ రాజు, సూర్యాపేట 53

7. బాల్యం నుండి భక్తిలో పెరిగాను. సంగీతం పట్ల ఆసక్తితో అన్ని వాయిద్యాలు వాయించే సామర్థ్యత గల తలాంతుల కలిగి ప్రాణాపాయంలో లోకం వైపు చూడరాదని నమ్మి స్వస్థత పొందగానున్నాను – బ్రదర్ క్రిష్టోఫర్.జె.కె., హైదరాబాద్ 58

8. కటిక పేదరికంలో ఆత్మహత్య తప్పదని భావించిన నాకు తల్లికి క్రీస్తు విశ్వాసి ప్రేమ చూపి రక్షణ మార్గమునకు నడిపించారు. సేవ చేసి స్తుతిస్తున్నాను. నేడు అద్భుత దీవెన పొందాము – ఆర్. సుధాకర్, కాకినాడ 62

9. కన్నీటి లోయలో కష్టాలలో కీర్తించి పాడే ధన్యత నిచ్చారు. బిడ్డలిద్దరి మరణం భర్తను కోల్పోయి ఒంటరినై క్రీస్తు మాట ప్రోత్సాహంతో సేవ చేయు ధన్యతనిచ్చారు – శ్రీమతి సుమ సునీల్, రంపచోడవరం 69

10. బాల్యంలో హైందవ వేదాంతం, యవ్వనంలో నాస్తిక సిద్ధాంతాలతో గడిపిన నన్ను వెదకి రక్షించి ఆయన సేవకు పిలిచారు. ఆయనకే సదా స్తుతి కలుగును గాక – శ్రీ బెల్లంకొండ శివాజీరాజా, విజయవాడ 75

11. ఎన్నికలేని నా జీవితంలో ఉన్నత విద్యనిచ్చి దీవించిన నా ప్రభువు భయంకర వ్యాధి వల్ల మూడు ఆపరేషన్‌ల కాలంలో క్రీస్తు దర్శించి అద్భుత స్వస్థతతో పాటు దీవించిన రక్షకునికి సదా స్తుతి కలుగును గాక. – శ్రీ యం. రాజేష్, ముంబాయి 82

12. జపాలు వల్లించే భక్తిలో నుండి నిజ దేవుని ఆరాధించే సంఘమునకు పరిచయం చేసిన నా రక్షకుడు గొప్ప ఉద్యోగం యిప్పించి వాక్యం ద్వారా నడిపించారు. – బ్రదర్ రాజారెడ్డి, పెనుమాక, బెంగళూరు 90





13. అన్యుల కుటుంబములో జన్మించాను. మా తల్లి క్రీస్తును నమ్మి భక్తిలో పెంచి మరణించాక మరల హిందూవుగా మారినాను. క్రీస్తు వెదకి రక్షించి సాక్షిగా, ఆత్మల జాలరిగా దీవించారు. – బ్రదర్ ముత్యాలరావు, హైదరాబాద్ 97

14. హిందూ సాంప్రదాయ కుటుంబములో జన్మించినాను. సజీవుడుగా క్రీస్తు నన్ను రక్షించి వాక్యం ద్వారా వాగ్ధానాలిచ్చి నెరవేర్చినందుకు ఆయననే సేవిస్తూ మహిమ పరుచుచున్నాను – బ్రదర్ రమేష్ గుట్టం, హైదరాబాద్ 100

15. ముస్లిం మతంలో వుండగా క్రీస్తును బాల్యంలోనే రక్షకునిగా నమ్మి ఎన్నో శ్రమలను ఎదుర్కొనగా దేవుడు వాగ్ధానాల ద్వారా ధైర్యపరిచారు. ముస్లిం మతం నుండి క్రైస్తవునిగా మారిన వ్యక్తితో వివాహం జరిగించారు. దేవునికే మహిమ కలుగును గాక. – సిస్టర్ మేరీ అబ్రాహాం, హైదరాబాద్ 105

16. ఎన్నిక లేని నన్ను ఆర్థికంగా దీన స్థితిలో నున్న నన్ను క్రీస్తు ఎరుగని జీవితంలో నన్ను నా కుటుంబాన్ని శ్రమల నుండి వెదకి రక్షించి నన్ను దేవుని సేవకునిగా స్థిరపరచారు. దేవునికే మహిమ కలుగును గాక – బ్రదర్ రమేష్, కాకినాడ 113

17. తిరుపతి దేవస్థానంలో హరిదాస్‌గా హరికథలు చెప్పుచు ఎన్నో ప్రాంతాలలో హిందూమత ప్రచారం చేసినా క్రీస్తు రక్షించి క్రీస్తును ప్రకటించే భాగ్యం ఇచ్చారు. – పాస్టర్ లక్ష్మణాచారి, విశాఖపట్నం 119

18. చెత్త నుండి లేవనెత్తి పరిశుద్ధుని పరిచర్యకు పిలిచి కమ్యూనిస్టు బారి నుండి రక్షించి దర్శనాల ద్వారా ప్రభువు బలపరచి ఆత్మల జాలరిగా నిలిపినందుకు దేవుని మహిమ పరచుచున్నాను – బ్రదర్ లాజరన్న, ఒంగోలు 123

19. క్రైస్తవ కుటుంబములో జన్మించినను లోకాశలతో ఉప్పొంగుచు మార్గం తప్పిన వేళ నాన్నగారు ప్రార్థనల ద్వారా రక్షించబడ్డాను. వేదాంత విద్యను పొందాను. ప్రమాదంలో కాళ్ళు పోగొట్టుకున్నను ఆత్మల జాలరిగా మారి మహిమపరచబడుతున్నారు – శ్రీ జాన్ పరంజ్యోతి, మైలవరం 131

20. అమూల్యమైన రక్షకుడు నన్ను వెదకి రక్షించారు. క్రీస్తు ప్రేమను రుచి చూపి నేను నా కుటుంబము విగ్రహాలను వదలి ఆయననే సేవిస్తూ ఆత్మ జాలరులుగా క్రీస్తు సాక్ష్యులమయ్యాము – అమూల్య శుభాకర్, విశాఖపట్నం 142

21. ఆడుతూ పాడుతూ బాల్యం గడిపిననూ క్రీస్తు నన్ను యవ్వనంలో వెదకి రక్షించి సేవకు పిలిచారు. క్రీస్తు ప్రేమ నన్ను ప్రభావితం చేయగా నేడు కొన్ని వేల సంఘ కాపరిగా ఆత్మ జాలరిగా క్రీస్తును సేవిస్తున్నాను-పాస్టర్ జ్యోతి రాజ్, ఏలూరు 147

22. ప్రేమ లేని బాల్యం ఆర్థికంగా శూన్యమైన జీవిత గమనంలో గమ్యం లేక పూజలు చేస్తూ గడిపిన నన్ను క్రీస్తు వెదకి రక్షించారు. క్రీస్తు తప్ప ఏ ఆధారం లేనప్పుడు వాక్యం ద్వారా నన్ను నడిపించి మంచి జీవితాన్నిచ్చి సాక్షిగా నిలిపినందున దేవుని స్తుతిస్తున్నాను – శ్రీమతి శోభారాణి 149

23. క్రీస్తు ప్రభువు కేవలం క్రైస్తవుల దేవుడా అని ప్రశ్నించిన సజీవుడు, అందరకు ప్రభువు ఆదుకొని ఆదరించు రక్షకుడని తెలిసికొని సాక్షినయ్యాను
– శ్రీమతి తేజు జనార్ధన్, సంగారెడ్డి 152

24. గుర్తింపు లేని గిరిజనులకు చెంచు జాతిలో భూతవైద్యం చేయు స్థితి నుండి క్రీస్తే రక్షకుడని తెలుసుకున్నాను. క్రీస్తుసేవలో స్వకీయులను రక్షించు కృప పొందాను.
– పాస్టర్ బర్నబాస్, గుంటూరు 157

25. భయంకర వ్యసనాలలో చిక్కుకున్న నన్ను క్రీస్తు వెదకి రక్షించి విలువైన భక్తుని హెచ్చరికల ద్వారా ఆత్మీయంగా బలపరచి దీవించిన క్రీస్తుకే సదా స్తుతి కలుగును గాక. – రవి రంజోలు, జహీరాబాద్ 163

26. గతంలో హిందువుగా నన్ను తల్లి క్రీస్తును నమ్మిన బాల్యం నుండి క్రీస్తును నమ్మినాను. వివాహం తరువాత సైతాను కలవరపరచగా అనేక కఠిన పరీక్షలు ఎదురైనను రక్షించి సాక్షిగా నిలిపిన క్రీస్తుకే నా నిండు కృతజ్ఞతలు – సోదరి ప్రసన్న రాజ్ 167

27. క్రీస్తు తెలియని హిందూ కుటుంబంలో అతి పేదగా జన్మించి భజనలు చేస్తూ గడిపాను. దుష్ట శక్తులు ఆవరించి బాధించగా క్రీస్తు నన్ను నా భార్యను రక్షించి సాక్షిగా నిలిపారు – బ్రదర్ ఇశ్రాయేలు, చినసందాల గ్రామం 171

28. అన్యుల కుటుంబీకుడుగా విద్యనభ్యసించి బాల్యంలో విశ్వాసి హెచ్చరించి నేర్పిన సువార్త ద్వారా క్రీస్తును అంగీకరించాను. గొప్ప శ్రమల శోధన లేమితో క్రీస్తు ఆదరించి మిషనెరీగా నిలిపారు. – బ్రదర్ రాంబాబు, హిమాచల్ ప్రదేశ్ 175



29. ముస్లిం కుటుంబీకుడనైన ఖురాన్‌ను శ్రద్ధగా పాటించాను. కుక్క కాటు వల్ల విషపూరితమైన మరణం చేరు సమయంలో క్రీస్తు పరిచయం కాగా నేను రక్షింపబడి నేడు శ్రమలు భరించి సాక్షిగా జీవిస్తున్నాను.
– బ్రదర్ ఖురాన్ ఆలీ, మహబూబ్‌నగర్ 177

30. తండ్రి ప్రేమతో పెంచలేదు కాని అమ్మ కన్నీటితో బాధ్యతతో పెంచగా లోకాశలకు లోనై పాపిగా జీవించగా క్రీస్తు తెలియని స్థితిలో ఉండగా వెదకి రక్షించారు. కువైట్‌లో స్థిరపరిచారు. – బ్రదర్ తేజా, కువైట్ 180

31. హిందువుగా జన్మించి చెడు సహవాసములో నేరాలు చేసి జైలుపాలయ్యాను. క్రైస్తవులను ద్వేషించాను. జైలులో క్రీస్తు ప్రేమను కనుగొని రక్షించబడ్డాను. దేవుని సేవలో స్థిరపరిచారు. – బ్రదర్ గోపి, తాడేపల్లిగూడెం 183

32. క్రీస్తు తెలియని కుటుంబంలో జన్మించి దుర్మార్గులైన స్నేహితుల వల్ల దొంగతనాలు, హత్యలకు పాల్పడి జైలులో క్రీస్తును కనుగొని సిలువ సాక్షిగా, ఆత్మ జాలరిగా జీవించు కృపనిచ్చారు – బ్రదర్ కొండా శ్రీనివాస రావు, కాకినాడ 186

33. విగ్రహారాధన కుటుంబములో జన్మించాను. క్రీస్తును ప్రేమించుట ద్వారా హింసలు ఎదుర్కున్నాను. కేన్సరు నాల్గవ స్టేజీలో వుండగా క్రీస్తు స్వస్థపరచి సాక్షిగా మార్చారు. ఆయనకే స్తుతి కలుగును గాక.
– శ్రీ పొట్నూరు నాగేశ్వరరావు, విశాఖపట్నం 196

34. బోయవారి వంశంలో జన్మించి క్రీస్తు తెలియని స్థితిలో ఆర్థికంగా ఏమి లేని స్థితిలో సువార్త విని క్రీస్తును నమ్మాను. క్రీస్తు సాక్షిగా జీవిస్తూ ఘనపరుస్తున్నాను.
– శ్రీ హానోకు, ధర్మవరం 199

35. క్రీస్తును ఎరుగని బాల్యంలో తండ్రికి వింత వ్యాధి వల్ల మిషనరీ విశ్వాసుల నాశ్రయించగా క్రీస్తును నమ్మి అతి భయంకరమైన వెలివేయబడిన స్థితిలో బాధలు పొందినాను. చెత్త నుండి లేవనెత్తగా క్రీస్తు ప్రేమ ద్వారా కుటుంబమంతా క్రీస్తు పరిచర్యలో ఆనందిస్తున్నాము. – బ్రదర్ సాల్మన్, కరీంనగర్ 202

36. హిందూ సాంప్రదాయంలో జన్మించినను సజీవుడని నిజ రక్షకుడని స్నేహితుని ద్వారా క్రీస్తుని నమ్మి సేవిస్తున్నాను. – శ్రీనివాసులు, హైదరాబాద్ 205

37. ఇష్టదేవునిగా శివుని ఆరాధించు హిందువుగా నుండగా క్రీస్తు ప్రేమ నన్ను ఆకర్షించింది. నా భార్య విశ్వాసి ప్రార్థనలో నాలో సత్యాన్వేషణ ద్వారా క్రీస్తును వెంబడిస్తున్నాను.
– బ్రదర్ వెస్లీ, కాకినాడ 209

38. క్రీస్తు తెలియని కుటుంబంలో పుట్టినను క్రీస్తు నా తల్లిని దర్శించగా ఆమె విశ్వాసం ద్వారా రక్షింపబడి క్రీస్తుకు సాక్షిగా క్రీస్తు తెలియని వారికై ఆత్మ జాలరిగా నన్ను స్థిరపరిచారు. – శ్రీ యేసుదాసు, కాకినాడ 212

39. నామకార్థ విశ్వాసంలో చాలాకాలంగా గడిపి విద్యాభ్యాసం, వివాహం మొదలగు కార్యక్రమాల్లో పతనమైనను ఉన్నతంగా నా కుటుంబాన్ని దీవించి స్థిరపరిచారు. ఆపదలో ఆదుకొని స్వస్థతనిచ్చారు. ఆయన సేవ చేయుటకు నిశ్చయించారు. దేవునికి స్తుతి కలుగును గాక.
– శ్రీమతి రోజ్ విజయ నెల్సన్ జాలా, ఈస్ట్ పేరిష్ 215

40. ప్రభువు మహా కృపను బట్టి హైందవ కుటుంబంలో జన్మించినను నాన్నగారు, తాతగారు క్రైస్తవ బోధనలకు ప్రభావితులయి ఘనమైన ప్రభువు సేవను చేశారు. తరతరాల ఆశీర్వాద దీవెనలతో ప్రభువు పరిచర్యలో ఉండి దేవుని ఘనపర్చు భాగ్యమిచ్చారు. – పాస్టర్ డేవిడ్ మార్క్కు, హనుమకొండ 219

41. నామకార్థ క్రైస్తవునిగా జీవించినను భక్తి గల తండ్రి, తల్లి ప్రార్థనల ఫలితంగా పాప స్థితి గుర్తించి రక్షణ పొంది దేవుని చిత్తాన్ని వాక్యం ద్వారా గ్రహించి గొప్ప విద్యావంతుడనై చివరకు సేవలో నుంటున్నాను. – శ్రీ విక్టర్ వేదనాయకం, మదనపల్లి 222

42. క్రైస్తవ విశ్వాసుల కుటుంబంలో జన్మించాను. క్రీస్తును గూర్చి లోతుగా ఆలోచించని రోజుల్లో వాక్యబోధ ద్వారా క్రీస్తు ప్రేమను రుచి చూచి రక్షణ పొందాను. రక్షణ పరిమితం కాదు ప్రత్యక్షత అని గ్రహించి ఉన్నత విద్య కన్నా క్రీస్తును ప్రకటించుట ఉత్తమమని నమ్మాను. – డాక్టర్ గిడియన్, నెల్లూరు 226

43. కదలలేని శరీరంతో జన్మించినా 5 సంవత్సరాలకు ఉపవాస ప్రార్థనల ఫలితంగా క్రీస్తు వెలుగు నాపై ప్రసరించగా కదలికలలో సామాన్య వ్యక్తినయ్యాను. అద్భుత స్వస్థత విద్యాభ్యాసం, ఉన్నతమైన డిగ్రీ, బైబిల్ కోర్సులు ముగించాను. తల్లిదండ్రుల ప్రేమ, ఓర్పుకు పైగా క్రీస్తు కృప నాపై నిలిచింది. ఆత్మ జాలరిగా నున్నాను. క్రీస్తుకే మహిమ కలుగును గాక.– పాస్టర్ సైమన్ పాల్, విశాఖపట్నం 231



44. ముస్లిం కుటుంబంలో అనాథగా జీవించాను. అత్త ఇంట్లో హింసలు నిరాదారణ పొందాను. యవ్వనంలో లోకాశలచే చెడు వ్యసనాలచే చెడిపోయాను. ఒక స్నేహితుని ద్వారా క్రీస్తును కనుగొని రక్షణ పొంది, విశ్వాసం పొంది సేవకుడినయ్యాను.
– బ్రదర్ యం. జాన్, హైదరాబాద్ 235

45. హిందు సాంప్రదాయాలననుసరించి భక్తితో పెరిగిన నేను క్రైస్తవులను ద్వేషించాను. నా తల్లి క్రీస్తును తెలిసికొనగా ఆమె జీవితంలో మార్పు వల్ల నాన్న రక్షణ పొందారు. క్రీస్తును నమ్మినందున అవమానాలు పొందగా క్రీస్తు విశ్వాసుల ఆదర్శం నన్ను మార్చి సేవకుని చేసింది.– పాస్టర్ ప్రభుకుమార్ 238

46. నామకార్థ క్రైస్తవునిగా పేదరికంలో జీవించి అనేక అనుభవాలతో క్రీస్తు ప్రేమ నన్ను వెన్నంటి రక్షించి విలువైన భార్య, బిడ్డలతో ఎన్నో శోధనల, బాధలు, పరీక్షలలో ప్రార్థన ద్వారా అద్భుతాలు దేవుడు కనబరచి నన్ను సేవకు పిలిచారు. ఆత్మ జాలరిగా ప్రభువుని మహిమపరచుచున్నాను.– బ్రదర్ జాషువా దానియేలు చేగూడి, 242

47. హిందూ సాంప్రదాయంలో జన్మించి బాగా పూజలు చేసేవారము. బాగా చదువుకోగలిగాను. ఫిట్స్ వ్యాధి బాధించింది. ఐ.ఎ.ఎస్ కోర్సుకు సిద్ధపడిన రోజుల్లో ప్రభువు నన్ను ఫిట్స్ బాగు చేసి సేవకు పిలిచారు. సంపూర్ణ సేవలో ఉన్నాను.
– పాస్టర్ జాన్ స్టీఫెన్, ఉండ్రాతమ్ముడు గ్రామము 247

48. చదువు రాని నేను స్వంత తల్లి తృణీకరించినను నా ప్రభువు నన్ను రక్షించి తన బిడ్డగా ఆదరించి పాటలు పాడు పరిచర్యనిచ్చి సాక్షిగా దీవించారు.
– సిస్టర్ రూతు, నిజామాబాదు 250

49. నామకార్థ క్రైస్తవ కుటుంబములో జన్మించాను. యవ్వనంలో గాడి తప్పిన నన్ను అక్క భక్తితో క్రీస్తు దగ్గరకు నడిపించి. రక్షణనందించింది. కేన్సర్ బాధించగా మరణస్థితిలో బ్రతికించి సాక్షిగా సేవలోనుంచి క్రీస్తు ప్రేమిస్తున్నారు.
– బ్రదర్ పి. సురేష్ బాబు, కర్నూలు 252

50. క్రీస్తును ద్వేషించి విగ్రహాలను పూజించు కుటుంబంలో జన్మించాను. వీరభద్రుడు మా గృహదైవంగా చాల నిష్ఠగా పూజించేవారము. అత్తగారు, నా భర్త క్రీస్తును తెలిసికొన్ననూ నన్ను నిర్భంధించలేదు. క్రీస్తు ప్రేమను గూర్చి తెలిసికొని క్రీస్తును వెంబడిస్తూ ఆనందిస్తున్నాను. – శ్రీమతి సుజాత, కాకినాడ 254

51. క్రీస్తును నమ్మని అన్యుల కుటుంబంలో జన్మించాను. బాల్యంలో క్రీస్తును గూర్చి స్కూల్లో తెలిసింది కాని నమ్మలేదు. ఉద్యోగిగా తోటి వారి ద్వారా రక్షణ పొంది క్రీస్తును గూర్చి ఎక్కువగా హెబ్రోను విశ్వాసి ద్వారా ఆత్మీయంగా బలపడ్డాను. వాక్యం ద్వారా, బోధనల ద్వారా దేవుని చిత్తంలో సేవకుడిగా సేవిస్తున్నాను.
– బ్రదర్ చంద్రారెడ్డి, శంషాబాద్ 257

52. భక్తి గల క్రైస్తవ దైవజనుల కుటుంబంలో జన్మించి క్రీస్తును క్రైస్తవులను ద్వేషించాను. భయంకర గడ్డలు శరీరంలో శోధించాయి. దురాత్మలు మాట్లాడి బంధించి, నిరాశతో ఆత్మహత్యకు పాల్పడిన నన్ను క్రీస్తు క్షమించి దీవించి అద్భుతంగా స్వస్థపరిచారు.
– సోదరీ బ్లెస్సీ గ్రేస్, శ్రీకాకుళం 262

53. క్రీస్తు తెలియని అన్యుల కుటుంబంలో జన్మించాను. భయంకర అనారోగ్యం నన్ను ఆవరించి అతి బలహీనుడనై మరణపు అంచున చేరిన నన్ను దైవజనుని ప్రార్థన అమ్మ నమ్మినందున అద్భుత స్వస్థతలు పొంది నేడు రక్షించిన క్రీస్తు సాక్షిగా జీవిస్తున్నాను. – బ్రదర్ తిమోతి, తుని 265

54. హిందూ సాంప్రదాయ కుటుంబములో జన్మించాను. పెద్దమ్మగారి పెంపకంలో నుండగా మరణావస్థలో ఒక దైవజనుని ప్రార్థన ద్వారా బ్రతికినందుకు అందరమూ క్రీస్తును నమ్మాము. ప్రతి ఆదివారము క్రమంగా మందిరములో ఆరాధన ద్వారా క్రీస్తు తన సేవకై స్పష్టంగా ఎన్నుకొనగా సేవలో ధన్యుడనయ్యాను
– పాస్టరు సామ్యూల్‌గారు, చాగల్ 268

# క్రీస్తు ప్రేమకు సాక్షులు - సాక్షుల పరిచయం

1. **డాక్టర్ గఫూర్ షేక్ గారు, రాజమండ్రి : 8309220322**

డాక్టర్ గఫూర్ షేక్ గారు ఒక ముస్లిము కుటుంబములో జన్మించారు. నాన్నగారు ప్రముఖ వైద్యులు. ఇంటరు చదివే రోజుల్లో క్రీస్తును తెలుసుకోగల్గారు. యింట్లో వ్యతిరేకత ఎదుర్కొన్నారు. జీవము గల వాక్యాన్ని నమ్మి క్రీస్తును వెంబడించారు. సమస్తము పరిశీలించి మేలైనది చేపట్టారు. అమ్మగారి అస్వస్థతలో ఆయన ప్రార్థన ఫలించి స్వస్థత లభించగా ఆమె నమ్మారు. అక్క అస్వస్థత బాధించగా ప్రార్థన ద్వారా బాగయింది. పి.జి. ఉన్నత విద్య అభ్యసించారు. తిరిగి ముస్లింగా మారాలన్న నిర్ణయం ఎదురైంది. భార్య, బిడ్డలతో ఫ్లాట్‌ఫారం పాలయ్యి శ్రమ పడ్డారు. రక్షణ బాప్తీస్మం పొంది నేడు పాస్టర్ల ఎక్జిక్యూటివ్‌గాను ఫెలోషిప్ కో ఆర్డినేటర్‌గా దేశవ్యాప్తంగా ముస్లిము జనాంగానికి సెక్రటరీగా నుంటూ, ముఖ్యంగా గొప్ప సాక్షిగా ఆత్మ జాలరిగా ప్రభుని సేవిస్తున్నారు.

2. **బ్రదర్ షాలేము రాజు గారు, చిలకలూరిపేట : 9466534389**

విగ్రహారాధనలో పూర్తిగా లీనమై అష్ట కష్టాలనెదుర్కొని సమస్తము కోల్పోయారు. గణనీయమగు గొప్ప సేవకునిగా చిలకలూరిపేటలోను పలు ప్రాంతాలలో ఆత్మల సంపాదనలో బ్రదర్ షాలేము రాజు గారు సదా అవిరామముగా సేవలో నిమగ్నమగుచున్నారు. గతంలో చేతబడి వాస్తు ప్రభావంతో సర్వం కోల్పోగా ప్రభువు దర్శనం అభయం పొందారు. 2 రాజులు 20:5 "దేవుడు నీ కన్నీళ్ళు చూచి బాగు చేసారు". శ్రావ్యంగా పాడుట గొప్పగా సందేశాలిచ్చుట ద్వారా చాల గొప్పగా దేవుని సేవ చేస్తున్నారు.

3. **జోసెఫ్ మోజెస్ గారు, : 9441924164**

బాల్యములో తల్లి ప్రార్థనా ఫలితంగా ఏడవ నెలలో జన్మించిన సందర్భంలో ప్రాణాపాయంలో తల్లి జోసెఫ్ మోజస్ గారు సేవకు సమర్పించారు. నాన్న పోలీస్ డిపార్ట్‌మెంటులో ఉండేవారు. బాల్యంలో బందరులో గంటా ఏబెల్ గారి పరిచర్యలో క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. యవ్వనంలో శోధనలు



తప్పలేదు తప్పించబడ్డారు. మోటారు ప్రమాదములో ప్రభువు ఆయనను రక్షించారు. గాస్పెల్ టార్చ్ చారిటబుల్ సేవలు కొనసాగిస్తూ అరుకులోయలో ట్రయిబెల్స్ సేవలో నిమగ్నమయ్యారు. భార్య, బిడ్డలు గొప్ప సహకారులుగా నుండి ఘనమైన సేవ చేస్తున్నారు.

4. **పాస్టర్ మోజెస్ కొల్లిపర గారు, నర్సాపురం : 8309220322**

విగ్రహారాధికుల కుటుంబంలో జన్మించారు. బాల్యంలో వింతైన మచ్చ బాధించింది. క్రైస్తవులను ఎగతాళి చేసేవారు. అనుమానం వల్ల అంటరాని వ్యాధి అని మరణించదలిచారు. ఆయన అమ్మ ఎవరో క్రీస్తును నమ్ముకో అన్న మాటతో ప్రార్థించగా దర్శనమిచ్చి వెలుగు నింపి స్వస్థత నిచ్చారు. క్రీస్తును నమ్మారు. వాగ్దానమిచ్చారు. బాప్తీస్మం తీసికొని ఎన్నో లోటులు ఎదుర్కొని సేవ ఆరంభించి దేశ విదేశాలలో ఆత్మజాలరిగా పని చేసారు.

5. **శ్రీమతి కల్పనా సిస్టర్ గారు, పెనుమాక : 9448969057, 9480185022**

నామకార్థ కుటుంబంలో జన్మించారు. క్రీస్తు వెదకి రక్షించు గొప్ప వరాలనిచ్చి అంచెలంచెలుగా గొప్ప స్వస్థతా వరముతో పాటు దురాత్మలపై జయమునిచ్చి అనేక ప్రాంతాలలో గణనీయ సేవలు చేయు ధన్యతనిచ్చారు. నీవు నా కుమార్తెవు నీవు నా సేవ చేయాలనే మెల్లని స్వరం విన్నారు. దేవుడు వాడుకొను పాత్రగా నుండుటకు వినయవిధేయతలతో పాటు అందుబాటులో నుండాలని తెలిసికొని సేవలో సాగిపోతూ అనేకుల ఆత్మల కాపరిగా నున్నారు.

6. **శ్రీ సాల్మన్ రాజు గారు, సూర్యాపేట : 8184835617**

డాక్టర్ సాల్మన్ రాజుగారిని ఎన్నికలేని గతం నుండి ప్రభువు గణనీయ సేవలో నిలిపి దీవించారు. క్రీస్తును ఎరుగని కుటుంబంలో జన్మించినను అనారోగ్యములలో స్వస్థతనిచ్చే క్రీస్తుతో పరిచయము వల్ల క్రీస్తును విశ్వసించారు. హన్నా వలె ప్రార్థించి సాల్మన్‌గారిని వారి తల్లి పొందారు. పరంజ్యోతి అమ్మగారు దైవజనురాలి సంరక్షణలో పెరిగారు. నిర్లక్ష్య జీవితం జీవించగా విశ్వాసుల హెచ్చరికలతో బాప్తీస్మము ముందు పశ్చాత్తాప ప్రార్థన రక్షణ ద్వారా నిజమైన ఆనందం పొందారు. అందమైన గాయనీత్రయం దేవుడు వరంగా యిచ్చారు.

షారోను సోదరీలు దేవుని ఘనపర్చుట దేవుని దీవెనగా సంఘకాపరిగా ప్రభు సేవలో నున్నారు.

7. **బ్రదర్ క్రిస్టోఫర్ గారు, మ్యూజిక్ డైరెక్టర్, హైదరాబాద్: 9849128143**

మంచి క్రైస్తవ కుటుంబంలో జన్మించారు. వారి నాన్నగారు సంగీత ప్రియులైనందున బాల్యం నుండి సంగీతం పట్ల ఆసక్తితో నుండగా అన్ని వాయిద్యాలను వాయించే గొప్ప తలాంతును పొందు ధన్యత ప్రభువిచ్చారు. చాల ఆల్బమ్స్ పాటలకు వాయిద్య మందించి అనేక ప్రాంతాలలో గొప్ప గుర్తింపు పొందారు. లిలియన్ గాయనితో వివాహము గొప్ప ఆశీర్వాదమని స్తుతిస్తారు. ఎన్నో ప్రాణాపాయాలనెదుర్కొన్ననూ దేవుడు సంరక్షించారు. యధార్థంగా జీవిస్తే దీవెనలు మెండు అంటారు.

8. **శ్రీ సుధాకర్ గారు, కాకినాడ : 9494817799**

తల్లిదండ్రులు నాస్తికులైన కుటుంబంలో జన్మించారు. ఎవరు నిజమైన దేవుడు? అదే ప్రశ్న ఆయన మనస్సులో ఉండేది. పూజారి వంశంలో జన్మించారు. ఎవరో బైబిలు బహుకరించగా సృష్టికర్తను కనుగొన్నారు. నాన్నగారు వ్యతిరేకించారు. బాధించారు. తల్లి రహస్యంగా క్రీస్తును నమ్మి బాప్తీస్మం తీసికొన్నారు. అమ్మగారిలో పిల్లలమంతా నాన్న బాధకు తట్టుకోలేక తనకు దూరంగా నివసిస్తూ భక్తి కాపాడుకున్నారు. దేవుడే దైవ సన్నిధి అని పరిచర్యకు పేరు చూపించగా 34 సంవత్సరాలుగా సేవలో నున్నారు.

9. **శ్రీమతి సుమా సునీల్ గారు, రంపచోడవరం: 9182033228, 91802033338**

విగ్రహారాధన కుటుంబంలో జన్మించినది. కుటుంబ స్నేహితుడైన సునీల్ గారితో వివాహము జరిగింది. అత్త, మామగారు ఎవరో చెప్పగా క్రీస్తుని నిజ దేవుడని నమ్మారు. ఆమె భర్త ఉద్యోగము మానుకొని సంపూర్ణ సేవలో రంపచోడవరమనే ట్రయబుల్ ప్రాంతీయులకు క్రీస్తును ప్రకటించుట కారంభించారు. నరమాంస భక్షకుల మధ్య జాన్ పీటర్ గారి సేవలు వారికి స్ఫూర్తినిచ్చాయి. ప్రభువు స్వరం వారితో మాట్లాడేది. యిద్దరు బిడ్డలను పోగొట్టుకున్నారు. భర్త మరణం ప్రభువు తెల్పి ఆయనను దేవుని సన్నిధికి తీసికొనగ ఆమె సేవను కొనసాగిస్తున్నారు.



10. **శ్రీ శివాజీ గారు బి., విజయవాడ : 7207207281**

స్వర్ణదీపిక నిర్వహణలో ప్రముఖులుగా సేవ చేస్తున్నారు. హైందవ కుటుంబములో జన్మించారు. సనాతన అగ్ర కులములో జన్మించి పూజలు చేసేవారు. బాల్యంలో క్రమశిక్షణ గల గురుకులంలో చక్కని విద్యాభ్యాసం నేటికి పునాదిగా నిలిచింది. కొన్ని ప్రమాదాలనెదుర్కొన్నారు. అన్నయ్యగారింట్లో క్రైస్తవుల ప్రార్థనలు పరిచయమయినందున క్రీస్తు కొండ మీది ప్రసంగము ప్రభావితం చేసింది. సామెతలు చాల యిష్టత కల్గి ఉండేవారు. వివిధ విశ్వాసుల పరిచయంలో ఆత్మీయంగా ఎరుగుట బాప్తీస్మం అనుభవం కల్గింది. నేడు సంఘ కాపరిగా నున్నారు.

11. **శ్రీ రాజేష్ జి. గారు, ముంబాయి: 7780286001**

విగ్రహారాధన కుటుంబములో జన్మించారు. అద్భుతరీతిగా పల్లెటూరిలో జన్మించినను ఉన్నత విద్యాభ్యాసంగా ఇంజనీరింగు పూర్తి చేసుకొని (చెన్నై) మద్రాసులో ఉద్యోగంలో చేరారు. సాక్ష్యము చెప్పుటకు క్రీస్తును నమ్మి గొప్ప విశ్వాసిగా మారి క్రీస్తుతో అతి సన్నిహిత బంధాలతో ఎన్నో అనుభవాలు సంప్రాప్తించి సాక్ష్యముగా చాల మందికి క్రీస్తు ఔన్నత్యాన్ని తెల్పారు. యిటీవల భయంకర కేన్సర్ వ్యాధిచేరి నీర్సమయినను ప్రభువు లేపి క్రొత్త నిరీక్షణనిస్తున్నారు. సాక్షిగా ఆత్మ జాలరిగా ఉండాలని ప్రార్థిస్తూ చికిత్సలో నున్నారు ప్రార్థించండి.

12. **శ్రీ రాజారెడ్డి గారు, బెంగళూరు : 8688132758**

క్రీస్తును నామకార్థంగా సేవించే సంఘంలో పెరిగారు. నీటిమూలంగా, ఆత్మ మూలంగా జన్మించాలని స్నేహితుల ద్వారా గ్రహించారు. ఆర్థికంగా చాల యిబ్బందులనెదుర్కొన్నారు. అమ్మ కూలిచేసి పెంచింది. వీరి నాన్న యిల్లు విడిచి వెళ్ళి పోయారు. యవ్వనంలో చెడు అలవాట్లకు లోనయ్యారు. ఒక పెంతెకోస్తు సంఘంనకు ఆహ్వానించగా వాక్యం ద్వారా క్రీస్తు ఆయనను ఆకర్షించగా పశ్చాత్తాపంతో క్రీస్తును రక్షకునిగా స్వీకరించి నీటి బాప్తీస్మము ఆత్మ నింపుదలతో సేవ చేయుట చర్చి నిర్మాణం చేపట్టాక ఆత్మ జాలరిగా యూట్యూబు పరిచర్యలో ప్రభుని సేవిస్తున్నారు.

13. బ్రదర్ ముత్యాల రావు గారు, హైదరాబాద్ : 9246806056

క్రీస్తు తెలియని కుటుంబములలో జన్మించారు. తల్లి స్నేహితుల ద్వారా క్రీస్తును నమ్మి ఆ విశ్వాసాన్ని అందించగా కొంతకాలము విశ్వాసిగా నుండిననూ తల్లి మరణించాక వెనుకకు తిరిగారు. భక్తి గల విశ్వాసుల హెచ్చరికతో మంచి విశ్వాసిగ నిలిచారు. వివిధ ప్రాంతాలలో ఆత్మజాలరిగా సేవ చేస్తూ నాన్నగారి రక్షణను బట్టి హిందువుల మధ్య క్రైస్తవ పద్ధతిలో సమాధి ఆనందంగా జరిగించారు. అనేక ప్రాంతాల్లో గొప్పసాక్షిగా ఉండాలన్న ఆశ గలవారు.

14. బ్రదర్ రమేష్ గారు గుల్జము, హైదరాబాద్ : 9603855940

అన్య ఆచారాలు పాటించే కుటుంబంలో బాల్యం గడిపారు. ఆర్థిక యిబ్బందులుండేవి. అమ్మ కష్టం చేసి బాధ్యత వహించగా బాగా చదివి యింటికి ఆర్థికంగా సహాయపడదలచి మంచి విద్యను అందుకొని ఉద్యోగం పొందారు. ఇంటర్వ్యూలో అద్భుతంగా క్రీస్తును నమ్మిన కృప వల్ల తాను నమ్మిన క్రీస్తు సజీవుడు అద్భుతాలు చేయుట ఆశ్చర్యం కల్గించగా నమ్మకంగా సేవ చేయదలచి యూత్ గ్రూప్‌లో గణనీయ సేవలు చేస్తున్నారు. వివాహములో దేవుని చిత్తము నెరవేర్చి మంచి కుమార్తెను పొందారు. దేవుని సేవలో ఆనందిస్తున్నారు.

15. శ్రీమతి మేరీ అబ్రహాం గారు, హైదరాబాద్ : 8790599657

ఆమె బాల్యమంతా ముస్లిం ఆచారాల్లో పెద్ద కుటుంబంలో జన్మించారు. నాన్నగారు కఠిన క్రమంలో పెంచారు. క్రీస్తును యిష్టపడేవారు రహస్యంగా హెబ్రోను సహవాసం చేరి క్రీస్తు గూర్చి చాల విషయాలు తెలిసికోగల్గారు. బాప్తీస్మం రహస్యంగా తీసికొనగా క్రీస్తుపై నమ్మిక తెలిసిన కుటుంబీకులు వ్యతిరేకత తీవ్రమై విభిన్న శ్రమలు ఎదుర్కొన్నారు. యిల్లు విడిచి హెబ్రోను సహవాస సభ్యులతో జీవిస్తూ క్రీస్తు నెరిగిన మరొక ముస్లిం విశ్వాసితో అద్భుత వివాహము కాగా యెహోషువా వలె కుటుంబంతో సంఘ పరిచర్యలో నున్నారు.

16. రమేష్ గారు, కాకినాడ : 9542604085

బాల్యము క్రీస్తును తెలియని లోకంలో గడిపారు. తల్లి క్రీస్తును తెలిసికొనగా



సజీవుడని ఆశ్రయించగా ఆర్థికంగా యిబ్బందులలో క్రీస్తును ఆశ్రయించింది. క్రీస్తును ఆయన శక్తిని నిర్లక్ష్యం చేసారు. కాని క్రీస్తు ప్రేమ వెంటాడింది. అద్భుతాల కోసం అమ్మ దూర ప్రయాణాలు చేసేది. హైదరాబాదు చేరారు. ఆకలి బాధలు ఎదుర్కొన్నారు. చీకటి శక్తుల ప్రభావం యింట్లో చెలరేగింది. ఆత్మ శక్తితో విడుదల పొందారు. ఆయన వివాహము అక్క వివాహము అద్భుతంగా దేవుని చిత్తంలో జరుగగా దేవుని దీవెనతో సాగిపోతున్నారు.

17. పాస్టర్ లక్షణాచారి గారు, విశాఖపట్నం : 9494669417

అగ్ర కులంలో జన్మించి హిందూ దేవుళ్ళపై శ్లోకాలు, పద్యాలు వివరించు బాధ్యత వహించేవారు. నిత్యపూజలు, యజ్ఞాలు ఆచరించే వారు. వివిధ గ్రామాలు ప్రాంతాలలో భజనలెన్నో నిర్వహించేవారు. వీరి భార్య అనుకోని రీతిగా క్రీస్తును గూర్చి విని నమ్మి గొప్ప విశ్వాసిగా మారింది. యింటిలో ప్రార్థనలు, సాక్ష్యాలు జరిగించగా ఆయన హృదయంలో క్రీస్తు పట్ల ఆసక్తి కల్గింది. కుటుంబంతో క్రీస్తును ఆరాధించు ధన్యతకై సదా సాక్షిగా జీవిస్తూ ఆనందిస్తున్నారు.

18. శ్రీ లాజరన్న గారు, ఒంగోలు : 7780332851

అతి పేదరికంలో బాల్యం గడిచింది. క్రీస్తు ప్రేమ తాకింది. అంచెలంచెలుగా క్రీస్తు ప్రేమలో స్థిరపడ్డారు. వీరు తెలిసికొన్న ఆత్మీయ సత్యాలు పాటలు వ్రాసి శ్రావ్యంగా పాడగలరు. సంఘ స్థాపనకై అధిక కృషి చేసారు. ఎన్నో బాధలు ఇబ్బందులు విశ్వాస జీవితంలో ఎదుర్కొన్నారు. క్రీస్తుచే ఎన్నిక చేయబడిన గొప్ప సాధనముగా అనేక ప్రాంతాలలో ఆత్మజాలరిగా సేవలో నున్నారు.

19. శ్రీ జాన్ పరంజ్యోతి గారు, మైలవరం, : 9133201201

మంచి క్రైస్తవ కుటుంబములో జన్మించారు. తండ్రి దైవసేవలో నుండేవారు. బాల్యంలో భక్తి ప్రభావం ఉన్ననూ యవ్వనంలో దిగజారిన భక్తి బాధించింది. క్రైస్తవులను చిరాకు పెట్టి అల్లరి చేసేవాడు. వాక్య బోధ విని పశ్చాత్తాపంతో క్రీస్తును చేరి తిరిగి ఉజ్జీవం పొంది నీటి బాప్తీస్మం తీసికొన్నారు. బైబిలు కోర్సుకై చేయు ప్రయాణంలో భయంకరమైన ప్రమాదంలో కాలు కోల్పోయి నిరాశ

పాలయ్యారు. నాన్నగారు, మరికొందరి విశ్వాసస్ఫూర్తితో దైవసేవలో నిమగ్నమై తండ్రి సేవనందుకున్నారు.

20. **అమూల్యా శుభాకర్ గారు, విశాఖపట్నం : 8143235839**

అమూల్య అసలు పేరు హేమలత. హిందూ సాంప్రదాయాల మధ్య బాల్యం గడిచింది. అగ్ర కులములో ఆచారాలతో విలువైన ఉద్యోగిని వివాహం చేసికొన్నది. సవ్యంగా జీవించే రోజుల్లో భర్త అనారోగ్యం వల్ల వెన్నెముకలో లోపం కల్గింది. అద్భుతంగా సిలువ ఆధారంగా ప్రభువే దయచూపి స్వస్థపరచు అని చేసిన ప్రార్థన విని అద్భుత స్వస్థత రక్షణ లభించింది. భర్త కరోనా వ్యాధిలో సంపూర్ణ సేవకై పిలిచారు. భర్తతో అమూల్య క్రీస్తును నమ్మి గొప్ప ఆత్మీయ వరాలతో సేవ చేస్తూ దేవుని ఘనపర్చుచున్నారు.

21. **బ్రదర్ జ్యోతిరాజు గారు, ఏలూరు : 8008777333, 8008777444**

బాల్యంలో సరదాలతో దేవుని ధ్యానం లేని స్థితిలో అల్లరిగా గడిచింది. ఒక దైవ సేవకుల కుమారుడిగా గౌరవాన్ని పొందారు గాని అల్లరి మానలేదు. ఒక మీటింగులో వాక్యము వినగా పశ్చాత్తాపం వల్ల మారుమనస్సు పొందారు. ఆ రోజు నుండి క్రీస్తు అతనిలో గొప్ప తలాంతులనిచ్చారు. గొప్ప వక్తగా ప్రసంగాలు బోధించు సమర్ధతతో గొప్ప సంఘకాపరిగా, నాయకునిగా, వివిధ ప్రాంతాలకు ఆహ్వానించబడు దైవ జనునిగా రాణిస్తూ ఆత్మ జాలరిగా నున్నారు.

22. **శ్రీమతి శోభారాణి గారు, వరంగల్ : 9010446420**

బాల్యం చాల దుఃఖముతో గడిపింది. తల్లిని తోబుట్టువులను వదిలి నాన్న ఎటో వెళ్ళిపోగా అందరూ చనిపోదలిచారు. అక్క, మరణించవద్దు బ్రతకాలంది. కష్టించి పని చేస్తూ బ్రతికారు. శోభగారు హాస్టలు నాశ్రయించి హిందూ పూజలు చేస్తూ గడిపింది. స్నేహితులు ఆమెలో నిరాశ గమనించి క్రీస్తును పరిచయము చేసారు. దేవునిని ఆశ్రయించి పశ్చాత్తాపంతో ప్రార్థించి రక్షణ, స్థిరత పొందింది. వాగ్దానాలను నమ్మి ప్రార్థించి అద్భుతాలను చవి చూచింది. క్రీస్తుకై నేడు బలమైన సాక్షిగా జీవిస్తుంది.



23. **శ్రీమతి తేజు జనార్ధన్ గారు, సంగారెడ్డి గూడెము : 9441688534**

నిష్ఠగల హిందూ కుటుంబములో జన్మించారు. ఏడు రోజులుగా విభిన్న దేవుళ్ళ ఆరాధనలో గడిపేవారు. అతి పేద స్థితికి చేరారు. చాల దుఃఖము నిరాదరణ అనుభవించారు. తల్లి అక్క సహాయము కోరలేదు. లోకంలో నిజమైన ప్రేమ క్రీస్తు మాత్రమే యిస్తారని క్రైస్తవులు తెలిపారు. ప్రార్థించి అద్భుతాలను పొందింది. భర్త ఉద్యోగము లభించుట ప్రార్థన ఆధారంగా నేనని గుర్తించి క్రీస్తును విశ్వసించి బాప్తీస్మం తీసికొన్నది. ప్రభువు దర్శనాలు చూపించి విశ్వాసాన్ని స్థిరపర్చారు. ఆర్థికంగా నిలబెట్టి విశ్వాసిగా సాక్షిగా జీవించు ధన్యతనిచ్చారు.

24. **బ్రదర్ బర్నబాస్ గారు, గుంటూరు : 9704663220**

క్రీస్తు తెలియని రోజుల్లో అతని పేరు భద్రయ్య. పల్నాడు ప్రాంతంలో జీవించేవారు. వారిని అనాగరికులుగా గిరిజనులని పిలిచేవారు. భూత వైద్యము గూర్చి తాత గారి వద్ద అభ్యాసం చేయు రోజుల్లో టీచర్లు స్కూలుల్లో నుండి తొలగించగా అదే వృత్తిలో జీవనము కొనసాగించి మోసంతో బ్రతికారు. దుష్ట శక్తుల ప్రభావంతో నింపబడ్డారు. దైవజనుని ఉజ్జీవ కూటంలో దైవశక్తి తాకింది. రక్షింపబడి దైవ సేవకుడయ్యాడు. క్షుద్ర శక్తుల పీడితుల మధ్య సేవ చేస్తు దేవునికి సాక్షిగా వున్నారు.

25. **బ్రదర్ రవి రంజోలు గారు, జహిరాబాదు : 9441688534**

బాల్యంలో దేవుని భయం లేక పెరిగాడు. దురభ్యాసాలపాలై దుఃఖము పొంది బాధ పడ్డాడు. నామకార్థ క్రైస్తవునిగా చర్చి పరిచర్య చేసాడు. చిన్న ఉద్యోగిగా నుంటూ తిరిగి త్రాగుడుకు బానిసగా జీవిస్తూ ఉండగా బాగు పడునని తలంచి వివాహం చేసారు. కాని జీవితం మారలేదు. కాళ్ళు చేతులు నిర్జీవంగా మారగా ఆస్పత్రి పాలయ్యాడు. దైవజనుల హెచ్చరికతో క్రీస్తును ఆశ్రయించి మంచి వ్యక్తిగా మారుమనస్సు పొందాడు. దొంగకేసుల నుండి క్రీస్తు తప్పించారు. ఆత్మీయ సేవకుల హెచ్చరికలతో భక్తితో జీవిస్తూ క్రీస్తుకు సాక్షిగా నున్నాడు.

26. **శ్రీమతి ప్రసన్నరాజ్ గారు : 9390553298**

క్రైస్తవ కుటుంబములో జన్మించారు. మంచి బాల్య జీవితము తర్వాత వివాహము

చాల ఆనందంగా ముగిసింది. గర్భవతినైన మొదలు కఠిన శ్రమలు, బాధలు, శోధనలెన్నో చుట్టుముట్టాయి. అగ్ని పరీక్షలనెదుర్కొన్నది. సైతాను శక్తి వెంబడించగా అనేకసార్లు గర్భస్రావము సంభవించి బాధలు పడింది. గర్భంలో శిశువు మానవ భాష మాట్లాడుట వింత ఆశ్చర్యం కల్గించింది. భర్త సహకారంతో యూ ట్యూబ్ సందేశాలు అందిస్తూ అనేకులకై ప్రార్థిస్తూ సాక్షులుగా జీవిస్తూ ప్రభుని మహిమపర్చుచున్నారు.

27. **శ్రీ ఇశ్రాయేలు గారు, చిన సందాల గ్రామం : 9390553298**

అగ్ర కులంలో జన్మించారు. తల్లి పొలం పని చేసేవారు. అమ్మమ్మ తాతయ్యలు పెంచారు. వివాహం జరిగింది. మందు త్రాగేవాడు. అతి పేద స్థితిలో నుండే వారు. పౌరాణిక వేషాలు, భజనలు చేసేవాడు. భార్య తీవ్ర రోగగ్రస్తురాలయింది. దయ్యాలు మాట్లాడాయి. ఎందరో భూతవైద్యులను సంప్రదించారు. లాభము లభించలేదు. ఆయన బంధువు ఒకరు క్రీస్తు స్వస్థపర్చు దేవుడని నమ్ముకో అనగానే నమ్మారు. అద్భుత విడుదల స్వస్థత లభించింది. క్రీస్తు దర్శనములో ఆయనతో మాట్లాడి ధైర్యపర్చారు. గొప్ప రక్షకుని నేడు సేవిస్తూ ఆనందిస్తున్నారు.

28. **బ్రదర్ బి. రాంబాబు గారు, హిమాచల్ ప్రదేశ్ :**

ఆంధ్ర ప్రదేశ్‌లో చిన్న గ్రామములో జన్మించారు. స్నేహితుని వద్ద రక్షణ పొందారు. బాల్యంలోనే బాప్తీస్మ అనుభవం పొందారు. బైబిలు ట్రయినింగు చదివారు. హిమాచల్ ప్రదేశ్ సేవార్థం బయలుదేరగా దొంగలు సమస్తము దోచుకున్నారు. చాల యిబ్బందులనెదుర్కొన్నారు. స్నేహితులు ఆదుకున్నారు. సేవలో మత మార్పిడి నేరం మోపి బాధించారు. అన్యుల ప్రాంతం హిమాచల్ ప్రదేశ్‌లో శ్రమల మధ్య క్రీస్తు సువార్త ప్రకటిస్తూ భార్య, బిడ్డలతో క్రీస్తుకు సాక్షులుగా సేవిస్తున్నారు. కత్తిగాయాలు ఎదుర్కొన్ననూ పౌలు వలె సేవలో ఆదర్శంగా జీవిస్తున్నారు. దేవునికే మహిమ.

29. **బురాన్ అలీ గారు, మహబూబ్ నగర్ : 9390553298**

ముస్లిం కుటుంబంలో జన్మించారు. అరబిక్ నేర్చుకున్నారు. ఖురాను కంఠతగా నేర్చుకొన్నారు. కుక్క కరిచినందున చాల బాధపడ్డారు. శ్రమ కల్గింది. ఆస్పత్రిలో



మరణావస్థలో నుండగా కొందరు క్రైస్తవులు ఆయనకు క్రీస్తులో స్వస్థత బోధించగా క్రీస్తును నమ్మాడు. పశ్చాత్తాప ప్రార్థన రక్షణ అతనికి ఆనందం స్వస్థతనిచ్చాయి. తల్లిదండ్రులు అతని నమ్మకాన్ని అంగీకరించక తోలివేసారు. శ్రమలు భరించి భార్య, బిడ్డలతో మంచి సాక్షిగా జీవిస్తూ ప్రభుని ఆరాధిస్తున్నారు.

30. **బ్రదర్ తేజా గారు, కువైట్ :**

ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ సమీపాన ఒక కుగ్రామములో జన్మించారు. బాల్యంలో బాధలు ఎదురయ్యాయి. వారి నాన్న గారు యిల్లు వదిలి వెళ్ళిపోయారు. అమ్మమ్మ క్రీస్తును నమ్మింది. ఆమె వీరి కొరకు ప్రార్థించి క్రీస్తు గూర్చి చెప్పి ధైర్యపరిచేది. రాళ్ళ పని చేసి అమ్మ పోషించింది. ఎంతో ఓర్పుతో పట్టుదలతో కష్టపడి చదివి ఉన్నత విద్య చదివాడు. ఇంజనీరింగు పూర్తి చేసాడు. కొన్ని స్నేహాల ఫలితంగా దురభ్యాసాల పాలయ్యాడు. నిరాశతో ఆత్మహత్య తలపెట్టిననూ క్రీస్తు రక్షించి విదేశాలకు పంపారు. అక్కడ విశ్వాసులు ఆదర్శంగా జీవిస్తున్నారు.

31. **బ్రదర్ గోపి గారు, తాడేపల్లిగూడెం : 9010446420**

సాంప్రదాయ హిందూ కుటుంబంలో జన్మించారు. తల్లిదండ్రులకు ఏకైక పుత్రుడిగా విచ్చలవిడిగా జీవించేవాడు. గొడవల జోలికి వెళ్ళేవాడు. కులపిచ్చి ఉండేది. రౌడీలతో చేరి బస్సులు తగలబెట్టేవాడు. పదవ తరగతితో చదువు ఆపి నాన్నగారి వ్యాపారంతో డబ్బులు సేకరించేవాడు. ఆయన తల్లిదండ్రులు శివభక్తులు. దొంగతనంతో నేరస్తుడయ్యాడు. కేసులెన్నో అతనిపై నుండిననూ వివాహం చేసారు. జైలు పాలయ్యాడు. తోటి ఖైదీ క్రీస్తును పరిచయం చేయగా పశ్చాత్తాపపడి మారుమనస్సు పొంది విడుదలయ్యాడు. నేడు విశ్వాసిగా జీవిస్తున్నాడు.

32. **బ్రదర్ కొండా శ్రీనివాసరావు గారు, కాకినాడ : 9704305721**

క్రీస్తును నమ్మిన వెంటనే జయపాల్‌గా పేరు మారింది. జీవితం మారింది. విగ్రహారాధనతోనే బాల్యం గడిచింది. చదువుపై ఆసక్తి లేదు. చెడు స్నేహాలు, వ్యసనాలతో కాలం తెలిసేది కాదు. గొడవలలో పోలీసులు తరిమేవారు. డబ్బు కట్టి బెయిలు యిప్పించేవారు. ధనాశ ఎక్కువగా నుండేది. కత్తితో తిరిగేవాడు.

ఒక హత్యకేసులో యిరుక్కొని జైలుపాలయ్యారు. జైలులో తోటి ఖైదీ గోపి క్రీస్తును గూర్చి తెల్పారు. క్రీస్తు చరిత్ర బైబిలు ద్వారా చదివి రక్షణ స్వీకరించాడు. గొప్ప విశ్వాసిగా మారి సంఘ కాపరిగా ప్రభుని సేవిస్తూ ఆనందిస్తున్నారు.

33. **బ్రదర్ నాగేశ్వర రావు గారు, విశాఖపట్నం : 83429331959**

క్రీస్తు తెలియని హిందూ కుటుంబములో జన్మించారు. బాల్యంలో కాలిపై గడ్డ వచ్చింది. బస్సు ప్రమాదం ఎదుర్కొన్నారు. కోమా చేరారు. కండ్లు కూడా పోయాయి. ముస్లిం జాతి నుండి క్రీస్తు విశ్వాసంలోనున్న దైవజనుడు ప్రార్థించగా స్వస్థత లభించింది. క్రీస్తును నమ్మినందున యింటివారే అంటరాని వ్యక్తిగా హీనంగా చూచేవారు. అతని బరువు తగ్గి నీరసస్థితిలో కాన్సర్ ఎదుర్కొన్నారు. వేలమంది విశ్వాసులు ప్రార్థించారు. దర్శనమిచ్చి బ్రతికించి దేవుడే ధైర్యము కల్గించగా, ఆయన జీవితాన్ని క్రీస్తుకిచ్చి ఆత్మల భారంతో సేవ చేస్తున్నారు.

34. **బ్రదర్ హానోకు గారు, ధర్మవరం : 9000617354**

అన్యులుగా జీవించారు. నరసింహస్వామిని ఆరాధించేవారు. నాన్న త్రాగుడు వ్యసనంతో అప్పులు చేయగా ఒక రోజు మరణించారు. అమ్మతో ఆయన శ్రమలు పడ్డారు. అంతా విషము పుచ్చుకొని మరణించాలని ఆశించారు. గతంలో చర్చివారిని అపహసించేవారు. కాని ఆ విశ్వాసులలో ఒకరు వారి స్థితిపై జాలిపడి యింటికి వచ్చి ప్రార్థించి క్రీస్తు గూర్చి తెల్పారు. అసహాయ స్థితిలో ఆశతో క్రీస్తును ఆశ్రయించారు. పశ్చాత్తాప ప్రార్థన రక్షణ కల్గించునని నమ్మి క్రీస్తును రక్షకునిగా స్వీకరించి వెంబడించారు. దేవుడు అల్పులను వెత్తివారిని ఏర్పరచుకొనును గనుక ఆయనను సేవకై పిలిచి సంఘకాపరిగా సేవలో నిలిపి దీవించారు.

35. **బ్రదర్ సాల్మన్ గారు, రాజబండ పల్లి :**

అతి పేదరికంలో పెరిగారు. యవ్వనంలో చేతులు, కాళ్ళు పడిపోయి నీర్సంగా ఉండేవాడు. శరీరము స్పర్శ కోల్పోయింది. అక్కడ ఒక క్రైస్తవుడు ఆయనకు దూరంగా పారిపొమ్మని సలహాలు యిచ్చారు. శాపఫలితమన్నారు. మిషనరీలు విశ్వాసుల సహాయంతో వీరి నాన్న బాగుపడిననూ దూరంగా కుష్టు వారి



గుడిసెలలో ఆయన తల్లిదండ్రులు జీవిస్తూ, మంచి తల్లిదండ్రుల బిడ్డగా కుమారుని చదివించారు. చెడు అలవాట్లు చేరాయి. కొందరు విశ్వాసుల పాటలు హెచ్చరికల ద్వారా క్రీస్తును నమ్మాడు. నేడు సాక్షిగా జీవిస్తూ సువార్త బోధిస్తూ ప్రభుని సేవిస్తున్నాడు.

36. **బ్రదర్ శ్రీనివాసులు గారు, హైదరాబాదు : 9789840343**

విగ్రహముల నారాధించే కుటుంబములో జన్మించారు. క్రైస్తవ విద్యాలయములో చదివినందున కాథలిక్ చర్చికి వెళ్ళేవారు. పొలము పని అన్నయ్య సరిగా చేయనందున శ్రీనుగారు చేయాలన్నారు. పరీక్ష తప్పారు. గాని తల్లిదండ్రులకు తెలుపలేదు. ఒక క్రైస్తవుడు బైబిలునిచ్చినందున క్రీస్తును కనుగొన్నారు. బైబిలు ద్వారా పాపములు ఒప్పుకోవాలని తెలిసికొన్నారు. రక్షణ పొందిన తర్వాత వాక్యము ద్వారా ప్రభువు మాట్లాడేవారు. వివాహము కొరకు ప్రార్థించి దేవుని చిత్తములో విద్యావంతురాల్ని వివాహము చేసికొన్నారు. నేడు సంపూర్ణ సేవలో కొనసాగుచున్నారు.

37. **బ్రదర్ వెస్లీ గారు, కాకినాడ : 9010446420**

అన్యాచారాలు చేయు కుటుంబములో జన్మించారు. క్రైస్తవులను యిష్టపడలేదు. అయ్యప్ప మాల వేసికొని పూజలు చేసేవారు. గజదొంగ సుధాకర్‌గారి సాక్ష్యము ఆయన హృదయాన్ని తాకింది. గురుమూర్తిగారు కూడ క్రీస్తును నమ్మి మోషేగా పేరు మార్చుకొని ఈ మతాల తేడా వివరించగా క్రీస్తు ఔన్నత్యం గుర్తించి క్రీస్తును నమ్మారు. సేవలోనున్నారు. శ్రీ బాలయ్యగారు క్రైస్తవ విశ్వాసి ద్వారా క్రీస్తును నమ్మారు. భక్తుల జీవితాలు ప్రభావితం చేసాయి. క్రైస్తవ విశ్వాసి భార్యగా లభించింది. దేవుని అనుసరిస్తూ ఆనందంగా జీవిస్తున్నారు.

38. **బ్రదర్ యేసుదాసు గారు (లక్కోజు ఈశ్వరుగారు), కాకినాడ : 9010446420**

భక్తితో దేవుని పేరు పెట్టినందున వారంతా పూజలు శ్రద్ధగా చేసేవారు. చిన్నతనంలో నాన్న మరణించారు. విగ్రహాలు చేయు వృత్తిలో నుండేవారు. ఆయన తల్లి బాధలో మరణించాలని ఆశించగా ప్రభువు దర్శనం ద్వారా భయపడకు అన్నారట. అన్నతో కలిసి కార్పెంటరు పని ఆరంభించారు. విశ్వాసుల

పరిచయంతో క్రీస్తులో స్థిరపడి ఏజెన్సీ ప్రాంతంలో సేవలోనున్నారు. ఎన్నోసార్లు ప్రాణాపాయస్థితిలో ప్రభువే కాపాడి సంరక్షించారని ప్రతిచోట సాక్షిగా జీవిస్తూ ప్రభుని మహిమపర్చుచున్నారు.

39. **శ్రీమతి రోజ్ విజయ గారు : 9849014018**

నామకార్థ జీవితములో మంచి క్రైస్తవ కుటుంబంలో జన్మించింది. ప్రథమ పుత్రికగా తోబుట్టువులు క్షేమముకై శ్రమించింది. మంచి సాంప్రదాయం విద్య గల భర్తను పొంది, ముత్యాలవంటి అందం, విద్యలో రాణించే ఐదు మంది ఆణిముత్యాలవంటి బిడ్డలను పొందారు. తగిన భర్తలు భక్తి గల సేవ చేయు ఆసక్తిగలవారగుటచే దేవుని స్తుతిస్తుంది. భర్త మరణం తర్వాత అధిక సమయం దైవ సేవలో గడిపే ఆశతో అమెరికా, స్వదేశంలో ప్రియులతో క్రీస్తు ప్రేమను ప్రకటిస్తూ ఎందరికో స్ఫూర్తినిస్తూ ఆదర్శ మహిళగా నిలిచింది.

40. **బ్రదర్ దేవిడ్ మార్కు గారు :**

యవ్వనంలో దైవ సేవ చేయు స్ఫూర్తినిచ్చిన తాతగారు నాన్నగారి అడుగు జాడలలో భక్తి ప్రభావం చేపట్టి సంఘకాపరిగా విలువైన ప్రశంసల నందిస్తున్నారు. పరిశుద్ధాత్మ నడిపింపు గొప్పది కాగా ఎన్నో యూట్యూబ్ సందేశాలు దేశ విదేశాలలో మన్ననలందుకుంటున్నాయి. నాన్నగారు మాతంగి తిమోతి పాస్టరుగారు, తాతగారు కారు చీకట్లో కాంతిరేఖగా స్ఫూర్తిదాతగా విలువైన జీవితాన్ని జీవించి అనేక సంఘాలు స్థాపించగా, నాన్న, దేవిడ్ మార్కు గారు ఆ సేవను అధిక వుత్సాహంతో కొనసాగించుచూ దేవుని ఘనపరచుచున్నారు.

41. **శ్రీ విక్టర్ వేదనాయకం గారు, కర్నూలు :**

ఉత్తరప్రదేశ్‌లో జన్మించినను విశ్వాసుల ద్వారా భక్తసింగ్ సహవాసుల ప్రభావము వల్ల అల్లరి జీవితాన్ని విడిచి రక్షణను స్వీకరించారు. మంచి ప్రవర్తన వల్ల దేవుడు వాడుకొనునని నిరూపణగా ఎన్నో శోధనలనెదుర్కొన్నారు. ఉద్యోగాన్వేషణలో దైవ చిత్తాన్ని గ్రహించి ముందుకు సాగిపోయేవారు. రక్షణకు ముందు కపట జీవితాన్ని వదిలి నిర్మలమైన మనస్సాక్షి కల్గి అనేకులకు ఆదర్శంగా



నిలచి క్రీస్తుకు మహిమ తెచ్చారు. భార్య సహకారంతో సంపూర్ణ సేవ చేయుట కాశిస్తూ ప్రార్థిస్తున్నారు.

42. **బ్రదర్ గిడియన్ గారు, యెహోవా షమ్మా మినిస్ట్రీస్ :**

భక్తిగల తల్లిదండ్రులకు జన్మించారు. ఉన్నత విద్యగా డాక్టరు చదువు ధన్యత నిచ్చారు. దేవుని యందలి భయభక్తులు కల్గియుండుట జ్ఞానమునకు మూలమని నమ్మారు. చాలాసార్లు కృంగుదల బాధలు ఎదుర్కొన్ననూ శోధనలలో నిలబడ్డారు. దైవచిత్తంలో మరొక భక్తి గల డాక్టరును భార్యగా పొందారు. అనేకులకు ఆధ్యాత్మిక సహాయము వైద్య చికిత్సనందిస్తూ దేవుని సేవిస్తున్నారు.

43. **బ్రదర్ సైమన్‌పాల్ గారు : 7674890763**

క్రీస్తు అద్భుత స్వస్థత ద్వారా మిరకిల్ చైల్డ్ అని పిలువబడ్డాడు. అగ్ర కులంలో జన్మించాడు. కాళ్ళు, చేతులు పని చేయని అంగవైకల్యంతో 5 సంవత్సరాలు గడిచాయి. తల్లి ఓర్పుతో సేవ చేసింది. ప్రార్థనాత్మ గల దైవజనుడు ప్రవచనాత్మకంగా బాగుపడునని అభయం తెల్పి ప్రార్థించగా దేవుని కనికరంతో తల్లి నమ్మి ప్రార్థించింది. అద్భుత స్వస్థత తర్వాత విద్యాభ్యాసంలో విజయము బైబిలు ట్రయినింగు పూర్తి చేసి ఒక సంఘ సహకాపరిగా నుంటూ దేవునికిష్టమైన సాక్షిగా జీవిస్తున్నారు.

44. **బ్రదర్ ఎమ్. జాన్ గారు : 7506305052**

నిష్ఠ గల ముస్లిం కుటుంబములో జన్మించాడు. అల్లా భయంతో పెరిగిననూ చెడు అలవాట్ల వల్ల చెడిపోయాడు. కాలేజీకి క్రమంగా వెళ్ళలేదు. చదువు మాన్పించి పనిలో పెట్టారు. స్నేహితుని సత్ప్రవర్తన ప్రేమ ద్వారా క్రీస్తును గూర్చి తెలిసికొని ఆయన పాపాలకు సిగ్గుపడి క్షమాపణ కోరి మారుమనస్సు పొందాడు. ఆయనను పెంచు అత్తయ్య కొట్టి బాధించినా సహించాడు. క్రీస్తు ప్రేమను గూర్చి గొప్ప సాక్షిగా జాన్‌ను మార్చి ఘనమైన సేవలో లీనమయి యువతకు మాదిరిగా జీవిస్తున్నారు, ఆనందిస్తున్నారు.

45. **బ్రదర్ ప్రభు కుమార్ గారు : 9948370062**

హిందూ సాంప్రదాయ కుటుంబంలో జన్మించి క్రైస్తవులను చిన్న చూపు

చూచేవాడు. మతంపట్ల కులం పట్ల అతిశయపడేవాడు. అతని తల్లి స్నేహితుల ద్వారా క్రీస్తును నమ్మినందుకు తల్లిని ద్వేషించాడు. తల్లి ప్రార్థించేది. తల్లి మార్పుచే ఆకర్షించబడి క్రీస్తును నమ్మాడు. అతనిలో మార్పు వల్ల స్నేహితులు కూడా క్రీస్తే రక్షకుడని గ్రహించుట వల్ల క్రీస్తు కొరకు బలమైన పాత్రగా వాడబడుచున్నారు.

46. **బ్రదర్ జాషువా చేగూడి గారు : 9948370062, 9502162257**

బాల్యం బాధగా గడిచింది. తల్లిదండ్రులు విడిపోగా అమ్మమ్మ పెంచింది. బాల్యంలో సినీ యాక్టర్లను గమనిస్తూ డాన్సులు నేర్చుకున్నారు. వివాహమయ్యాక చాల కష్టాలు ఎదుర్కొనగా ప్రాణాపాయ స్థితిలో ఎలుగెత్తి ప్రార్థించగా దీన ప్రార్థన లాలకించి సమయోచిత సహాయం చేయగా దేవుని స్థిర విశ్వాసంలో నమ్మాడు. ఆస్పత్రిలో భార్య కష్టంలో ఆర్థిక సహాయం ప్రార్థన ద్వారా పొందాడు. ఎందరో విశ్వాసులకు ప్రోత్సాహనిస్తూ క్రీస్తే గొప్ప దేవుడని ప్రతిచోట సాక్ష్యము చెప్పుచూ క్రీస్తును ఘనపర్చుటలో ఆనందిస్తున్నారు.

47. **బ్రదర్ జాన్‌స్టీవెన్ గారు : 7672001887**

బాల్యంలో విగ్రహారాధన చేసేవాడు. క్రీస్తును తెలిసికొని పేరు మార్చుకున్నాడు. ఒక పల్లెటూరిలో వ్యవసాయం చేసేవారు. కాని చదువుపై ఆసక్తి వల్ల శ్రద్ధగా చదివేవాడు. గొప్ప విద్యాభ్యాసం చేసాడు. ఎమ్. ఎస్.సి ఫిజిక్స్ పూర్తి చేసాడు. భయంకర ఫిట్స్ వ్యాధి బాధించగా విశ్వాసిగానున్న సోదరి క్రీస్తు స్వస్థతనిస్తాడని తెల్పింది. పూర్తిగా నమ్మి ఆశ్రయించి రక్షణ పొందగా అద్భుత స్వస్థత లభించింది. పనికిరాని జీవితం ద్వారా క్రీస్తు నామములో అనేకులకు ఆశీర్వాదకరంగా మారి దేవుని సేవిస్తున్నాడు.

48. **సిస్టర్ రూతు గారు : 7675839541**

అన్య కుటుంబంలో రుక్మిణి అనే పేరున బాల్యం గడిపింది. ఆమె క్రీస్తును నమ్మిన తర్వాత రూతుగా పేరు మారింది. తల్లికి రూతు నల్లగా పుట్టినదని సరిగా, ప్రేమగా పెంచలేదు. తండ్రి ఆదరించాడు. చదువుకోలేదు. అక్క కూడ సరిగా చూచేది కాదు. మేనరికం పెండ్లి చేయగా వారు దయ లేకుండా గర్భవతిగా



నున్న ఆమెను వదిలిపెట్టినను కుమార్తెను పొందింది. ఆమె క్రీస్తును ఆశ్రయించి నందుకు ప్రవచనాత్మకంగా క్రీస్తు వాడుకుంటారని నెరవేర్చారు. అనేక ప్రాంతాలలో శ్రావ్యంగా పాటలు పాడి స్తుతిస్తూ వాక్య పరిచర్యలో క్రీస్తు సేవలో సాగిపోవుట ధన్యతగా భావిస్తుంది.

49. **బ్రదర్ సురేష్ గారు, కర్నూలు : 9948698108, 9505200430**

బాల్యంలో కష్టాలవల్ల చదువు ఆగింది. అక్కగారే పోషించారు. అక్క క్రీస్తును నమ్మిన విశ్వాసిగా భక్తిని నేర్పినా అందుకోలేదు. ఒక గ్రుడ్డి పాస్టరు సందేశము ద్వారా రక్షణ వార్త ఆయనను ఆకర్షించింది. రక్షణ పొంది నీటి బాప్తీస్మం పొందారు. సాత్వీకుడయ్యాడు. ఆధ్యాత్మిక సందేశాలలో నుండే మాధుర్య విలువ గ్రహించి, వాక్యము ప్రార్థన, సహవాసంలో సాగిపోతున్నారు. తగిన సమయాల్లో సాక్షిగా నుండి దేవుని ఘనపర్చుచున్నారు.

50. **శ్రీమతి సుజాత గారు, కాకినాడ : 9010446420**

విగ్రహాలు పూజలో వీరభద్రుడిని ఆరాధించేవారు. అత్తగారు క్రీస్తును నమ్మి ఆమె ప్రార్థనల వల్ల ఆమె జీవితాన్ని గమనించి క్రీస్తు విలువ తెలిసికొని సాక్షిగా జీవిస్తూ ఆనందంగా సాక్షిగా నున్నారు.

51. **శ్రీ చంద్రారెడ్డి గారు, శంషాబాద్ :**

హిందూ సమాజంలో క్రైస్తవులను హీనంగా చూచే కుటుంబంలో జన్మించారు. బాల్యంలో స్కూల్లో క్రీస్తును గూర్చి విన్నారు గాని నమ్మలేదు. ఉద్యోగ సమయంలో హెబ్రోను సహవాసినితో పరిచయం ద్వారా క్రీస్తు ఔన్నత్యాన్ని శక్తిని గ్రహించి అమితాసక్తితో వెంబడించి రక్షణ బాప్తీస్మం, తర్వాత దైవపిలుపునందుకొని, విశ్వాసితో వివాహం కాగా సేవలో ప్రభుని ఘనపర్చుచున్నారు.

52. **సోదరి బ్లెస్సీ గ్రేస్ గారు, శ్రీకాకుళము :**

తల్లిదండ్రులు గొప్ప విశ్వాసుల కుటుంబములో జన్మించినది. క్రైస్తవులపై తక్కువ అభిప్రాయంలో సణుగుచూ గడిపేది. దుష్టశక్తులు ఆవరించాయి. తల్లి ప్రార్థన ద్వారా వాటిని జయించారు. తర్వాత శరీరంలో గడ్డలు, చీము కారుట ద్వారా

చాల శారీరక బాధలు పొందింది. ఆత్మహత్యా ప్రయత్నాలలో 27సార్లు కూడా దేవుడు రక్షించారు. అద్భుత స్వస్థత లభించగా బలమైన సాక్షిగా దేవుని ప్రేమను చాటుచున్నది.

53. **బ్రదర్ తిమోతి గారు, తుని : 9553141004**

తిమోతిగారు అన్యుల కుటుంబములో జన్మించారు. గొర్రెల కాపరుల వంశంలో జన్మించారు. ఆయన తల్లికి క్రైస్తవులు ఆయనకు కల్గిన ఆటలమ్మ బలహీనత వ్యాధిబాధలకై క్రీస్తును నమ్ముకోమని తెలుపగా ఆమె నమ్మి భారంతో ప్రార్థించింది. నేను నామకార్థ స్థితి నుండి శరీర బాధ తట్టుకోలేక ఆత్మహత్య ప్రయత్నంలో దేవుడు రక్షించారు. క్రీస్తును నమ్మి గొప్ప సాక్షిగా జీవిస్తున్నారు.

54. **బ్రదర్ సామ్యూల్ గారు, చాగల్**

క్రైస్తవుడను కాదు గాని, హిందువుగా నుండి అనారోగ్యం కల్గి ప్రాణాపాయములో క్రైస్తవుని ప్రార్థన ద్వారా స్వస్థత నొందగా హిందువులము గాని క్రీస్తును నమ్మి వెంబడించారు. చాల శ్రద్ధగా చదివి డాక్టరు చదవాలన్న ఆశతో నుండగా ప్రభువు రక్షణ బాప్తీస్మము అనుభవం ద్వారా సూటిగా వాక్యం ద్వారా అతనిని కోరుకొని తన సేవ చేయాలని కోరగా సంఘ పాస్టరుగా సేవిస్తున్నారు.

# 1. దైవ వాక్యమే నన్ను రక్షించి, బలపరచి స్థిరపరచి ముస్లిం జనాంగంలో నుండి ఎన్నుకొని అనేక ప్రాంతాలలో ఆత్మల జాలరిగా నిలిపిన ప్రభువుకు మహిమ కలుగును గాక

డాక్టర్ గఫూర్ షేక్ గారు, రాజమండ్రి,
ఫోన్ నెం. **8309220322**

**"సమస్తము పరిశీలించి మేలైన దానిని చేపట్టుడి". – 1థెస్స 5:21**

**1. పరిచయం :**

ప్రభువు నామములో శుభములు మహాఘనుడు మహోన్నతుడైన యేసు క్రీస్తు నామమునకు ఘనత మహిమ ప్రభావములు కలుగును గాక.



ఈ కార్యక్రమములో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు. దేవాది దేవుని సన్నిధానములో కొంత సమయం గడిపి ప్రభువు నాపట్ల చేసిన కార్యాలను బట్టి దేవుని స్తుతించుటకు అవకాశమిచ్చారు. నా పేరు డాక్టర్ గఫూర్ షేక్ ఒక ముస్లిం కుటుంబంలో నుండి క్రీస్తును రక్షకునిగా విశ్వసించు ధన్యత పొందాను. ఆకాశము క్రింద భూమిపైన మరి ఏ నామమున రక్షణ లేదని విశ్వసించిన దివ్య నామాన్ని భూదిగంతముల వరకు ప్రకటించుటకు ఇచ్చిన మహా కృపను బట్టి ప్రభువును స్తుతిస్తూ కీర్తిస్తూ ఘనపరుస్తున్నాను. నేనేమైయున్నానో ఆయన కృపవలనే అయిఉన్నాను.

నాన్నగారి పేరు షేక్ మసాద్ గారు, అమ్మ గారి పేరు షేక్ నూర్జహాన్‌గారు నేను మొదటి కుమారునిగా జన్మించాను నాకు ముందుగా ఇద్దరు అక్కలున్నారు మాది ముస్లిం కుటుంబం మానాన్నగారు వైద్య వృత్తిలో ఉండేవారు. మేము నివసించే ప్రాంతంలో 50 సంవత్సరాలుగా వైద్య రంగంలో ప్రముఖ వైద్యునిగా అనేక మంది వ్యక్తులకు వైద్యం చేసేవారు. అట్టి ధన్యత మానాన్న గారు పొందారు. మా కుటుంబం ముస్లిం మతంలో ఉన్ననూ ప్రతి శుక్రవారం నమాజు చేయు క్రమం లేకున్ననూ ప్రతి రంజాన్, బక్రీద్ పండుగలకు తప్పని సరిగా మసీదుకు వెళ్ళేవారము. కొన్ని మసీదులు నిర్మాణం చేయుటకు మానాన్నగారు సహాకరించారు. అట్టి పరపతి గల కుటుంబీకులుగా గౌరవముతో జీవించాము. నేను ఇంటరు వరకు చదివే వయసులో క్రీస్తును గూర్చి తెలుసుకున్నాను. తర్వాత యం.యస్సి ఫిషరీస్ కోర్సు చేశాను ఫారసి చదివి హిందీ



పండిట్ కోర్సుతో పాటు యం.టి.హెచ్ బైబిలు కోర్సు చేశాను. అది పెనుమార్పును తెచ్చింది, ఫీజు చెల్లించాను గానీ పరీక్ష వ్రాయలేకపోయాను. ఆ సంవత్సరం చాలా వృథా అయింది. గానీ జీవాధిపతియగు క్రీస్తును తెలిసికొనుటకు ప్రభువు నాకు సహాయము చేసారు. మీరు క్రీస్తును అంగీకరించారు కద ఎన్నో విదేశాలలో సాక్షిగా వాడబడుచున్నారు కదా ముస్లిం మతం నుండి క్రైస్తవ్యములోకి చేరుటకు ఏ అద్భుతాన్ని ఎదుర్కొన్నారో చెప్పగలరా? అని ప్రశ్నిస్తూనే ఉంటారు సూటిగా నేను చెప్పే జవాబు ఏదనగా ఏదో అద్భుతము జరిగిందని క్రీస్తును విశ్వసించలేదు గానీ వాక్యమును బట్టి క్రీస్తును విశ్వసించాను. ఆదరించిన వాక్యమును బట్టి క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను. ఒకపుడు నిరాశలో ఉండి ఆత్మహత్య ప్రయత్నం చేసాను ఎవరికి ముఖం చూపించలేక జీవితంలో ఓడిపోయాననే స్థితికి చేరాను. అప్పటి వరకు లోకంలోనే జీవించాను దైవత్వమును గురించి పరలోకముందని ఆలోచన నాలో లేదు. నా చేతికి బైబిలు గ్రంథము వచ్చిన తరువాత నేను ఇంటికి తీసుకొని వెళ్ళిన ఆ బహుమతిని మా నాన్నగారు చూచారు. మా నాన్నగారికి చాలా కోపం వచ్చింది బాబు మన ఇంటిలో ఉండవలసిన గ్రంథము కాదు కద ఎందుకు తెచ్చుకున్నావని ప్రశ్నించారు. ఇప్పటికీ మానసికంగా చాలా కృంగిపోయావు కదా ఇటువంటి మతగ్రంథము నీకు ఎవరిచ్చారు. ఆ మతంవైపు నిన్ను ఆకర్షించుటకు ఎవరైనా ప్రయత్నిస్తున్నారేమో ఇది మన ఇంటిలో వద్దు అని ప్రతి ఒక్కరు దానిని వ్యతిరేకించారు. అంతే కాదు బయటకు విసిరేసారు తిరిగి దానిని చాటుగా తెచ్చి పెట్టుకున్నాను. అందరు నిద్రపోవు వేళలో చాటుగా మౌనంగా ఆ బైబిలు తీసి శ్రద్ధతో చదువుటకారంభించాను, వాక్యమే నన్ను మార్చిందని ధృఢంగా ధైర్యంగా చెప్పుటకు కారణమేమనగా నా జీవితంలో అద్భుతాలెన్నో జరిగాయి. అద్భుతాలను బట్టి ప్రభువులో లేను గానీ వాక్యమును బట్టి రక్షింపబడిన వ్యక్తి నిరంతరం దేవుని రాజ్యమును బట్టి అంతం వరకు అత్యాసక్తి కల్గియుండుట నిశ్చయమని నా గాఢ నమ్మకము. నేను దొంగ చాటున చదివిన బైబిలులో ఒక వాక్యమును బట్టి ఆకర్షించబడ్డాను. మరలా మరలా చెప్పగలను ప్రపంచంలో కొన్ని దేశాలు తిరిగి వాక్యం చెప్పుటకు ప్రభువు కృపనిచ్చారు.

1థెస్స 5:21 సమస్తమును పరీక్షించి మేలైనదానిని చేపట్టుడి.

చాలా మంది మతంలోకి లాగారు అంటారు, మతం మార్చారు అంటారు వాక్యాన్ని శ్రద్ధగా చదువుట మాత్రమే గాక ధ్యానించసాగాను. ఇంటరు చదువు పూర్తి

చేసుకున్నాను. ఆ రోజుల్లో బైబిలు సవివరంగా చదివాను. వాక్యం నన్ను ఆకర్షించింది, పాపమనగానేమి? శాపమనగానేమి? క్రీస్తు ఎందుకు భూలోకానికి రావల్సి వచ్చింది. ఒక వ్యక్తి మార్చబడాలంటే, పరలోకంలో చేర్చబడాలంటే యేసు ప్రభువే ఏకైక మార్గమని పాపంలో ఉన్న వ్యక్తి, చీకటిలో ఉన్న వ్యక్తి వెలుగులోకి రావాలంటే యేసే మార్గము, సత్యం జీవమైయున్నాడు క్రీస్తు బోధించాడు వాక్యం ద్వారా గ్రహించగలిగాను. చాలా మంది నన్ను వాక్యం చెప్పడానికి ఆహ్వానిస్తారు వ్యక్తిగత సాక్ష్యం చెప్తుంటాను ఈ రోజు కేవలం సాక్ష్యం మొత్తం చెప్పడానికి నిర్ణయించుకున్నాను.

ఈ వాక్యము ధ్యానించినపుడు జీవాధిపతియైన క్రీస్తును రక్షకునిగా గ్రహించాను నేను ఈ నమ్మకాన్ని చాటుగానే కొనసాగించాను. నా పరిస్థితి గమనించిన నాన్న గారు బాబు నా పరువు తీయవద్దు మనం ముస్లిము మతస్తులము నీవు న్యూట్రల్‌గా ఉండు గానీ క్రైస్తవ మతంలోకి దిగవద్దన్నారు. అప్పటికే నేను రక్షణానుభవం పొంది క్రీస్తును ప్రేమించసాగాను.

ఇంటరు పూర్తయ్యాక ఆ నియామాక సమయాల్లో 1989 లేదా 1990 సంవత్సరంలో నేను దేవుని సన్నిధికి ఆలయానికి వెళ్ళుటకారంభించాను. నేను తన్మయము చెందుతూ ఆనందించేవాడిని. వాక్యం ధ్యానించుట కొనసాగించాను. ఒక రోజు ధైర్యం చేసి మా నాన్న గారితో చెప్పేసాను నాన్నగారు నేను దేవుని వాక్యమును బట్టి యేసు క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించాను. పరలోకం నుండి భూలోకానికి దిగివచ్చిన రక్షకుడు ఆయనే అని స్పష్టంగా తెలిపాను. నాన్న మీరు చెప్పు ప్రతి మాట వింటాను. గీసిన ప్రతి గీతను దాటకుండా ఉంటాను. గానీ ఈ ఒక్క విషయంలో తప్పు అని చెప్పాను. చాలా కోపంతో నాదగ్గర బైబిలును బురదలో విసిరేసారు. ఆ బురద నుండి బైబిలును తిరిగి తెచ్చుకున్నాను గానీ బైబిలు బురదవంటి నా జీవితాన్ని తుడిచి పరలోకానికి వారసునిగా చేసింది. నేను ప్రభువులో జీవిస్తున్నానంటే కేవలము వాక్యమును బట్టియే జీవిస్తున్నాను. వాక్యంలో స్థిరపడి సాగి పోతున్నాను. నీవు చాలా ఎక్కువగా మాట్లాడుతున్నావు నా ఇంటిలో ఉండ తగవు అన్నారు. చాలా బాధకరమైన స్థితిలో నాన్నతో చెప్పాను నేను సంపాదించుకోవాల్సింది దేవునిలో ఉంది ఆయన ఒక మంచి ఆణిముత్యము అని చెప్పాను. మా నాన్నకు ఆనాడు అర్థం కాలేదు నేను విశ్వాసం కాపాడుకొని నా ఇంటిలో నిలబడ్డాను. నిలువ నీడ లేని స్థితి ఇంకా చదువాల్సినదేదో ఉంది ఇంటరులోనే ఉన్నాను.



నన్ను జ్ఞాపకం చేసుకొని ఆదుకో ఆదరించు అని ఏడ్చి దేవునికి ప్రార్థన చేశాను. మా అమ్మకు రక్తస్రావం రోగం వల్ల చాలా బలహీనంగా ఉండేది. ఆ సమస్యను నాన్న బాగుచేయలేకపోయారు. అమ్మా నేను నమ్మిన దేవుడు స్వస్థపరచు దేవుడు నేను వాక్యాన్ని నమ్ముతున్నాను నేను ధ్యానించిన వాక్యం సజీవమైనది నీవు నమ్మిన యెడల నీ కొరకు ప్రార్థన చేస్తాను అని తెలిపాను వద్దు బాబు నాన్నగారుకోపంతో నిన్ను నన్ను ఇంటి నుండి బయటికి పంపేస్తారు అని భయపడింది. వంట గదిలో ఉండగా చిన్న ప్రార్థన చేస్తాను అని అడిగాను ఎంతో మంది డాక్టర్లకు చూపించుకుని విసిగిపోయినందున అంగీకరించింది. ఒక్క నిమిషము మాత్రము ప్రార్థన చేశాను. ఒక్క నిమిషం దాటితే నాన్న గారికి తెలిసిపోతుందన్న భయం, ప్రమాదం సంభవించగలదని ఆందోళనలో త్వరగా ముగించాను. ఆ రోజు నుండి ఆమె రక్తస్రావం ఆగిపోయి పరిపూర్ణ ఆరోగ్యవంతురాలయింది. ప్రభువా నా కుమారుని ప్రపంచ దేశాలలో సాక్షిగా వాడుకో అని ప్రార్థన చేసింది. అట్టి ప్రార్థనా పరురాలైన తల్లి ప్రార్థనలు ఫలించాయి. అనేక ప్రాంతాలలో ప్రభువు నన్ను సాక్షిగా వాడుకుంటున్నారు ఈ అద్భుతాలను బట్టి కాదు వాక్యమును బట్టి ప్రభువులో జీవిస్తున్నాను. వాక్యము నన్ను సజీవునిగా చేసింది. వాక్యమును బట్టి మీ అందరి మధ్య రక్షకుని ప్రేమను అనుభవించిన ఒక సేవకునిగా నిలిచాను. పరిస్థితులు క్లిష్టంగా ఉండేవి. అమ్మ నాన్న గారితో మంచిగా మాట్లాడింది. గఫూర్‌ని బెదిరించకండి మరొక సారి బెదిరిస్తే ఇంట్లో నుండి వెళ్ళిపోతాడు అన్నది మనకు దక్కడు అన్నది. ఆరోజుల్లో అమ్మ నేను ప్రార్థించుకునేవారము. నేను మందిరములో సేవకునితో సంప్రదించాను. అయ్యా నాకు దేవుని వాక్యం బాగా అర్థమయింది. నమ్మి బాప్తిస్మం పొందినచో రక్షింపబడతాము నమ్మాను గనుక నాకు బాప్తీస్మము కావాలని అడిగాను. రేపు తీసుకోవచ్చు అన్నారు అప్పటి వరకు నేను మరణిస్తే మీరు జవాబుదారిగా ఉండగలరా అన్నాను సరే అని బాప్తిస్మమిచ్చుటకు సమ్మతించారు. నాతో పాటు ఏడుగురు నీటి బాప్తీస్మం పొందారు. ఆ దినం నుండి నేటి వరకు ప్రభువు కాపాడుతునే ఉన్నారు. అమ్మ నేను మాత్రమే విశ్వాసులుగా క్రీస్తు ప్రేమలో కొనసాగుచుండెడివారము. ఈలోగా నాది డిగ్రీ పూర్తయింది. వాక్యం ఆయా ప్రాంతాలలో విన్నపుడు అమ్మతో పంచుకునే వాడను. ముస్లిం కుటుంబంలో మేము క్రీస్తును నమ్మాము అని తెలిస్తే చాలా అవమానిస్తారని భయం ఉండేది. అప్పటికే నేను చాలా ప్రాంతములలో సాక్ష్యం చెప్పుట, పాటలు పాడుట గురించి మా నాన్న గారిని ఇతరులు అడిగేవారు. వైద్యం చేయించుకొనుటకు వచ్చినవారే చెప్పేవారు. నాన్నగారు కొట్టకపోయినా కఠినమైన మాటల ద్వారా

దండించేవారు. నాకు ఇద్దరు అక్కలుండేవారు. మా చిన్న అక్కకు పిచ్చి పట్టింది. మానసిక వ్యాధితో తీవ్రంగా బాధపడేది. చాలా వేదనను అనుభవించాము. ఆమె యవ్వన వయసులో బట్టలు చింపుకొని నడివీధిలో పరుగెత్తేది. అవమానకరంగా తోచేది. కొందరు మీ అబ్బాయి మతం మారాడు అంటారు, మతం పుచ్చుకోవడానికి అది టీ లేదా కాఫీ కాదు కదా. క్రీస్తునందు మనం ఉన్నాము. నర్సాపురంలో పి.జి చదివాను. మా విశ్వాసానికి పరీక్షగా మిగిలింది. పెనుసవాలుగా అక్క స్థితి మారింది. నిద్ర మాత్రలు వేసి అక్కను పడుకోబెట్టేవారము. ఇరుపక్కల అమ్మ నేను కలిసి ప్రార్థించేవారము. దయగల దేవుడు అద్భుతంగా స్వస్థత ఇచ్చాడు. అదే అక్క వేలాది మందికి ప్రిన్సిపాల్‌గా పని చేస్తుంది. వైద్యులు, డాక్టర్లు, ప్రొఫెసర్లు తయ్యారవుతున్నారు. అక్క క్రీస్తుకు సాక్షిగా జీవిస్తుంది. క్రీస్తు కృపను ఇస్తున్నాడు. వాక్యమైన క్రీస్తు అమ్మను, అక్కను స్వస్థపరిచారు. వాక్యం పంపి స్వస్థపరిచారు. మీ జీవితంలో సమస్యలున్నాయా వాక్యం ఏదైనా చేయగలదు. నిరాశలో ఒత్తిడిలో ప్రభువు చేయు అద్భుతాలు కృపా బాహుళ్యము ఔన్నత్యము గొప్పది. యంయస్సి పూర్తి చేసాను. షిప్‌లో ఉద్యోగం చేయు రోజుల్లో భూమిపై సముద్రంలో దేవుని అద్భుత అందాలను చూసినపుడు అందాలను తిలకించి చాలా పాటలు వ్రాసాను. గూగుల్ గఫూర్ షేక్ అని సర్చ్ చేస్తే నా పాటలు, సందేశాలు మీరు వినవచ్చు. దేవుని సన్నిధిలో సేవ చేయాలన్న పిలుపు అందుకున్నాను. నా  ఉద్యోగమునకు రాజీనామా చేసాను. నా పరిచర్య సాఫిగా సాగలేదు. జెమిని న్యూస్ రీడర్తో నాకు వివాహమయింది. జీవితం సాఫీగా కొనసాగలేదు. ప్రభువు మాటకు లోబడ్డాను. సేవ కొనసాగించాను. ముళ్ళ మధ్య ఎత్తుపల్లాల్లో సేవ కొనసాగింది. పాస్టర్ల యూనియన్ ప్రెసిడెంట్‌గా నన్ను ఎన్నుకున్నారు. ముస్లిముగా ఏ మాత్రము బాక్‌గ్రౌండులేని వ్యక్తిని బైబిలు తెలియని వారి మధ్య ముస్లిం జనాంగములో బైబిలు పరిచర్య నా చేతికి అప్పగించారు. ప్రభువు ఎన్నుకొని ఏర్పాటు చేసుకొని నన్ను కోరుకున్నారు. ఆయనకే మహిమ కలుగును గాక. నా తల్లి కన్నీటితో ప్రార్థిస్తునే ఉంది. నిరాశలో ఉన్నవారు పరిచర్యలో సజీవులుగా సాక్షులుగా జీవించాలని కోరుకునేది. నా భార్య ఉద్యోగం రిజైన్ చేసి నా సేవలో సహకారిగా ఉంది. అనుకోని రీతిగా విషాదం ముంచివేసింది. నా భార్య అకాల మరణం పొందింది నా భార్యకు నేనే బాప్తిస్మమిచ్చాను. ఆమె స్వకీయులంతా ముస్లిం మతంలోనే ఉన్నారు. ఆమె మరణం తరువాత నా జీవితం తారుమారయింది. అనేకులు విమర్శించారు. నీకు ఏమయింది, అన్ని కష్టాలు వచ్చాయి తిరిగి ముస్లిం మతంలో చేరు అన్ని మంచిగా జరుగుతాయి అన్నారు. నా జీవితం కుప్ప కూలిపోయింది. ఒంటరిగా



మిగిలిపోయాను. చాలా ఇబ్బందులు పెట్టి పోలీసుకేసు పెట్టారు. ఒంటరిగా ఉండి రాసిన పాటలు యూట్యూబులో ఉన్నాయి. 5 సార్లు జీవితంలో ప్లాటు ఫారం పాలయ్యాను. నా కుమారుడు, కుమార్తె ఇద్దరిని తీసుకొని ప్లాటు ఫారము చేరాను. అందరు దూరమయ్యారు ఒంటరిగా ఉన్న నన్ను బలపర్చి నిలబెట్టారు. సిగ్గు అవమానము తలపై దాటిపోవచ్చును. క్రీస్తు సాక్షిగా చెప్పునదేమనగా ఒంటరితనంలో ఆదరణ, రుచి చూపించారు. ఈ రోజు సమస్యలలో జయించు క్రీస్తు మనకు తోడైయున్నాడు. నా జీవితంలో ప్రభువు నన్ను ఆశీర్వదించారు. ఎవరైతే నన్ను హింసించారో వారికి నా చేతులతో బాప్తిస్మమిచ్చాను. నా కుటుంబ సభ్యులందరికీ నేనే బాప్తీస్మం ఇచ్చాను. చివరి క్షణాల్లో మరణ పడకలో ఉన్న మా నాన్న గారితో మాట్లాడాను. బాతురూమ్‌లో పడిపోయి వెన్నెముక విరిగింది. ఎన్నో సార్లు ముస్లింవారు బాధించి క్రీస్తునందలి విశ్వాసాన్ని వదిలి పెట్టమన్నారు. ప్రాణాలు లెక్క చేయక ప్రభువు కొరకు నిలిచి యుంటే ప్రభువు మన పక్షంగా ఉండుటకు సమర్థుడు. మోడు బారిన జీవితాన్ని చిగురింపచేశాడు. నేడు అనేక కుటుంబాలకు ఆదరణనిచ్చి సేవకునిగా నిలబెట్టారు.

అపజయాలు ఎదురయ్యాయి యెషయా మొద్దు నుండి చిగురు పుట్టించిన నా దేవుడు మీ జీవితాలను చిగురింపచేయగలడు. అనేక కార్యాలు నా జీవితంలో చేసారు. ప్రభువు నన్ను రక్షించారు. ఆయన కృపలో నన్ను జ్ఞాపకం చేసుకున్నారు. ఆయన రాకడ వరకు నేను సువార్త ప్రకటిస్తూ ముందుకు సాగిపోతాను. మరణిస్తే నిత్య రాజ్యములో దేవుని స్తుతిస్తాను.

పాస్టర్ల సహవాస ఎక్సిక్యుటివ్‌గాను పాస్టర్ల ఫెలోషిప్ కోఆర్డినేటర్‌గాను దేశవ్యాప్తంగా ముస్లిం జనాంగానికి సెక్రెటరిగా బాధ్యతలనిచ్చారు, అన్నింటికంటే ముఖ్యంగా ప్రభువు కొరకు సాక్షిగా జీవించుటయే నా జీవిత గమ్యం ఆదర్శం మనము ఒక్క ఆత్మనైనా సంపాదించాలి, నా కొరకు ప్రార్థన చేయండి. మీకు నా దీవెనలు ఆమెన్.

## 2. క్రీస్తు తెలియని హైందవ కుటుంబములో జన్మించాను. ధనవంతులముగా బాల్యంలో జీవించినను దారిద్ర్యం చేరి పూజలు వల్ల నష్టపడిన మమ్ము క్రీస్తు దర్శించారు. క్రీస్తేరక్షకుడని నమ్మి క్రీస్తు అనుచరుడనై భక్తుల జీవితాల అనుభవాలతో క్రీస్తు సేవ చేస్తూ ఆత్మల జాలరిగా ప్రభుని సేవించు ధన్యత పొందాను

బ్రదర్ షాలేము రాజు, C/o. Mr. K. Vijay
'తండ్రి సన్నిధి', చిలకలూరిపేట
ఫోన్ నెం. 9912407669

"నేనెల్లప్పుడు యెహోవాను సన్నుతించెదను. నిత్యము ఆయన కీర్తి నా నోట నుండును" – కీర్తనలు 34:1

**పరిచయం:**

యేసుక్రీస్తుని శుభమైన నామములో మీకు శుభము కల్గుగాక రక్షణ పొందిన పుట్టుక రోజు నా సాక్షము వివరించు కృపకై దేవునిని స్తుతిస్తున్నాను. నా పేరు షాలేం రాజు. గతంలో నా పేరు వీరయ్య. బ్రహ్మంగారి పూజలు నా తల్లిదండ్రులు చేసేవారు. మా నాన్నగారి పేరు బ్రహ్మయ్య. మా తాతగారి పేరు వీరప్పన్ అయితే నాకు వీరయ్య అని నామకరణం చేసారు. ఆ తరువాత మా బాల్య కాలం ఆనందంగా సజావుగా సాగింది. చిలకలూరిపేట, నరసరావుపేట మధ్య దూరము 20 కిలోమీటర్లు. దానికి 15కి.మీ దూరంలో మా నాన్న పుట్టి



పెరిగారు. ఆ తర్వాత 40సంవత్సరాల క్రితము చిలకలూరిపేటకు మా నాన్న వలస వచ్చి స్థిరపడ్డారు.

మేమప్పటికి పుట్టలేదు. రోడ్డు ప్రక్క గవర్నమెంటు స్థలములో యిల్లు కట్టాము. పట్టా యిచ్చిన తర్వాత తాత్కాలికంగా రేకులు వేసిన యింటికి స్లాబు వేయదలిచాము. యిల్లు గట్టిగనే నిర్మించుకున్నాము. మేము పాలు, నెయ్యి వ్యాపారము చేసేవారము.



కుటుంబము వర్థిల్లుట చూచిన వారంతా "వారికేమి? వారి సంసారము మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉంది", అనేవారు మా కుటుంబమయితే ముప్పయి మూడు పువ్వులు, అరవై ఆరు కాయలుగా నుండేది. వారానికి వేల రూపాయల సంపాదన వుండేది. ఐదుగురు ఆడపిల్లల పెండ్లిండ్లు సవ్యంగా జరిగాయి. ఒక అక్క చనిపోగా నలుగురు వివాహితులుగా స్థిరపడ్డారు. వారి తర్వాత అన్నయ్య, చివరిగా నేను జన్మించాము. మేమిద్దరము యవ్వనంలో అడుగుపెట్టినప్పుడు అగచాట్లు తప్పుతాయి అని పెద్దలంటూ వుంటారు. పరిస్థితులు మారాయి. ఆస్తులు తాకట్టు పెట్టి చదివించాక దూరమయిపోతారు. చివరకు పోలీస్ స్టేషన్‌లో కన్పించగా ప్రక్కన స్వంత నిర్ణయాలతో చేర్చుకున్న అమ్మాయి కన్పిస్తుంది.

ఉద్యోగం చేసి కన్న తల్లిదండ్రులను కనిపెట్టి చూస్తావని తలస్తే యీ స్థితి యేమిరా అని ప్రశ్నించే స్థితి కల్గుతుంది. గతంలో పెద్దవారు వెదకి సంబంధాలు చూచి పెండ్లి చేస్తూ వుండేవారు. కాని నేడు ఆడపిల్లలు కూడా కొందరు స్వంతంగా వివాహాలను నిర్ణయించుకుంటున్నారు. తల్లిదండ్రులకు విధేయత చూపుట యేసు మనకు చూపిన మాదిరి అయి వున్నది. మరణ సమయంలో తన ప్రియ శిష్యునికి తల్లిని అప్పగించాడు. అమ్మా అని ఆప్యాయంగా బాధలోనే పిలిచి ఇదిగో నీ కుమారుడు అని చూపి, ఇక నీ బాధ్యత అతనిదేనన్నట్లు సూచించాడు. బాధ్యత నెరిగిన మహోన్నతుడు క్రీస్తు. మేము పెద్దయిన తర్వాత మా తల్లిదండ్రులకు హింస ఆరంభమైనది. మా అన్నయ్య కోరికను తీర్చదలచి, పొలము అమ్మిన సొమ్ముతో టి.వి. కొన్నారు. తర్వాత చదువు ఆపు చేయించి పాల వ్యాపారములో నుండాలని నాన్న ఏర్పాటు చేసారు. అప్పటి వరకు అప్పు అనగానేమో తెలియని మా కుటుంబము చిన్నగా లాభములు లేక అప్పులు ఆరంభమై రెండింతల అప్పు చేకూరింది.

మా జీవితంలో అప్పులు యిచ్చేవారిగా నుండేవారము పరిస్థితులు తారుమారై మేము అప్పులు చేయు స్థితికి చేరాము. చిన్నవాడినైన నేను సరిగా వ్యాపారము చేయు జ్ఞానము గలవాడినని ఎంచి నన్ను వ్యాపారములోకి దించారు. అనుకోని రీతిగా రెట్టింపు అప్పులపాలయ్యాము. ఒక్కరోజే మా పాడి జంతువులన్నీ మరణించాయి. పచ్చగా పాలపొంగు లాంటి మా కుటుంబము యీ రీతిగా దిగజారి పోవుటకు కారణము అసూయతో చేతబడి చేసారన్న అనుమానం కల్గింది. చేతబడికి

విరుగుడుకై చాల ఖర్చు పెట్టాము. ఎక్కడ పూజలు జరగాలో మూడుసార్లు చేసిననూ ఏమి మార్పులేదు. అమ్మ, నాన్న, అన్న, నేను నలుగురమూ కలిసి గొడవగా అరచుకొనేవారం. వెంటనే ఎందుకీరీతిగా జరుగుతుందని దిగులుపడే వారము. యింటి ప్రక్కవారు వాస్తు దోషముందన్నారు. ఫలానా చోట సిద్ధాంతి వున్నాడని తెలిస్తే అప్పుచేసి వెళ్ళి రప్పించి పూజలు చేయించి, కిటికీస్థలం మార్చమనేవారు. అమాయకంగా నమ్మి ఫీజు చెల్లించేవారము.

ఒకే యింటికి పదిమంది సిద్ధాంతులను పిలిస్తే అన్ని మార్పులు చేయిస్తూ డబ్బులు ఖర్చు చేయిస్తూనే వుండుట పరిపాటి. చివరకు వాస్తులతో విసిగిపోయాము. అప్పులు యిచ్చే వారు తగ్గిపోయారు. కంటి బాధకు కాలికి మందు వాడుట తగదు. యేసుక్రీస్తు మాటలు వినబడితేనే విసుక్కొనేవారము. మా అన్నయ్య ఒకసారి చర్చిలో ఆంప్లిఫయర్ దొంగతనం చేసి అమ్మేసాడు. రక్షింపబడిన తర్వాత సేవలో ఆంప్లిఫయర్ సరిచేస్తున్నాడు. వాస్తు గూర్చి తెలిసికొన్నాను. ఆ రోజుల్లో ఒకచోట మాంత్రికుడు, సిద్ధాంతి ఉన్నాడని తెలిసి అప్పు చేసి వెళ్ళాము. మేము నలుగురము ఎదుట నిలిచి మీరే కాపాడాలి అని అడుగగా త్రిప్పి వేస్తానని అభయమిచ్చాడు. డబ్బు తీసికొని యిల్లు సరిచేస్తానన్నాడు. ఆయన దారిన వెళ్ళిపోయాడు. మరలా మా స్థితి మారలేదని చెప్పగా గ్రహదోషము ఉందని ఏడురకాల దారాలతో అఖండ జ్యోతి వెలిగించాలని నవగ్రహా పూజలు చేయాలని వివరించారు.

41 రోజులు 5రకాల నూనెలతో 7రకాల దారాలతో జ్యోతి వెలిగించమన్నారు. అప్పటికే మాకు వివాహాలయ్యాయి. దేవుని పటాలు కన్పిస్తే తీసి దాచిపెట్టి పూజించేవాడిని. నేనే అన్ని పూజలు చేయవలసి వచ్చింది. ఆవాలు యింటి చుట్టు జల్లాము. జనాలు రావడం తగ్గింది. మా చిన్నమ్మ యింటికి కూడా జల్లాము. వారి దరిద్రం మాకు వచ్చిందని భ్రమ పడ్డాము. కొద్దిగా మార్పు వచ్చింది కదా ! అని అమ్మ చెప్పింది. మా స్థితి మారుతుందని విశ్రాంతి తీసికొన్నాము. మా యింటి ప్రక్క శబ్దం వినబడింది. చేయి ఎత్తిన వ్యక్తి చెప్పిన సత్యము యిల్లు పడగొట్టాలన్నారు. అప్పుల వాళ్ళు వచ్చి టివి తీసికొని వెళ్ళారు. చిలకలూరిపేట నుండి మకాము మార్చి నరసారావుపేట చేరాము. పిల్లలకు కడుపునిండా భోజనం పెట్టలేని స్థితి. వ్యాధుల కన్నా భయంకరస్థితి అప్పుల బాధ. అప్పుల వారి బాధ, నిరంతర భయాలు వెన్నంటాయి. చాల బాధలలో నలిగి పోయాము. మరొక కష్టము ఎదురైంది.



అయినవారంతా దూరమయ్యారు. నాకున్న నలుగురు అక్కయ్యలలో చిన్నక్కయ్య 2002 జనవరి 14 సంక్రాంతి పండుగరోజు అమ్మవారికి పూజ చేసి పిల్లలకు పిండివంటలు చేసి పెట్టింది. గాలిపటాలు పిల్లలు ఎగరవేస్తూ ఇనుపచువ్వతో గాలిపటము తీయ ప్రయత్నించగా కరంటు అంటుకొని క్రిందపడి ముగ్గురి పిల్లలను చూస్తూ ఆమె మరణించింది. మా బిడ్డలకు పట్టెడన్నం పెట్టలేని స్థితిలో ముగ్గురి బిడ్డల భారం వహించవలసి వచ్చింది. అక్క భర్త ప్రమాదంలో మరణించాడు. ఆ ముగ్గురు పిల్లలు అనాధలుగా నా యిల్లు చేరారు. అందరము విషం తీసికొని మరణించాలని తలంచాను. మా నాన్న నివారించారు. కష్టాలు కలకాలము వుండవు బాబూ, దేవుడున్నాడు ఏదో దారి చూపుతాడన్నాడు. అప్పులు తీర్చే దారి లేదు. వారు బజారుకు ఈడ్వక ముందే చనిపోవాలని తలస్తూ ఎలా చనిపోవాలని తలస్తూ ఎలా చనిపోతే నా కుటుంబానికి డబ్బులు ఎలా వస్తాయా అని ఆలోచించసాగాను. ఎంతోమందికి పూజలు చేసాను.

ఎందుకీ స్థితి కల్గిందని దుఃఖపడసాగాను. నా బంగారు తండ్రి నన్ను దర్శించారు. నేనారాధించిన దేవతలెవరూ సహాయపడలేదు అని దుఃఖించాను. తిరుపతిలో మ్రొక్కుబడి చేసికొన్నాను. ఒక స్వప్నము ద్వారా ప్రభువు చూపించారు. బ్రహ్మంగారు అద్భుతం చేస్తారా? నా కుటుంబము గట్టెక్కే మార్గం లేదా అని ఏడ్చాను. గడ్డం, జుట్టూ పెంచుకున్నాను. మాల వేసుకున్నాను. ఆదమరిచి నిద్రలో నుండగా అద్భుతాన్ని చూపారు. వెంకటేశ్వర్లు చేస్తాడా, సాయిబాబా, బ్రహ్మంగారా? ఏ స్వామి? యిట్టి కార్యములు చేయగలవాడు నజరేయుడగు యేసు ఒక్కడే అన్న స్వరము విన్పించింది. ఒక్కసారైనా చర్చికి వెళ్లలేదేమి? అని తలంచి నా తల్లితో చెప్పాను. సరే బాబు ఆ దేవుడు సహాయం చేస్తాడేమోనని సమ్మతించింది. నాకసలు ప్రార్థించుట తెలియదు. ప్రార్థన అనగా గుండెల్లో భారాన్ని ఆ ప్రభువుకు విన్నవించుకొనుట అని గ్రహించాను. క్రీస్తు కరుణామయుడు, సజీవుడు ఆయన మాట్లాడు దేవుడన్నారు.

వినయముతో దీనస్థితిలో దుఃఖములో ప్రార్థించగా ఎన్నో రకాలుగా ప్రభువు మాట్లాడారు. మరొకసారి 11రకాలుగా మాట్లాడిన అనుభవాలు తెల్పగలను. ఆ రోజు దేవాలయములో ప్రవేశించి దుఃఖభారంతో కుప్పగా కూలిపోయాను. మనస్సారా ఏడ్చుటకు అవకాశం కల్గింది. ప్రభువా నిన్ను అనరాని మాటలతో దూషించిన

దౌర్భాగ్యుడనని పశ్చాత్తాపంతో దేవుని సన్నిధిలో ఒప్పుకున్నాను. అటు చూడు అన్న స్వరం విన్పించింది. నాతో మాట్లాడు ప్రభువా అని అడిగాను. 2 రాజులు 20:8 "నీవు కన్నీళ్ళు విడుచుట చూచితిని. నిన్ను బాగు చేసెదను". ఆ రోజు మొదలు బైబిలు చదువుట కారంభించాను. ఒక్కొక్క మాట నా చెంప పగులగొట్టు భావం కల్గింది. అమూల్యమైన సందేశాలను కనుగొన్నాను. చూపు చెడుగా చూస్తే అది పాపము. 2 లక్షలిచ్చినా కుడి చేతితో యిచ్చిన దానము ఎడమచేతికి తెలియనివ్వరాదని ఉంది. భక్తి చేసేది జనం చూచేలా వేషధారణగా చేయరాదు. నాకు మాత్రమే తెలియాలి. నేను చూడాలని మాత్రమే భక్తి చేయాలి అని తెల్పారు.

వాక్యధ్యానము ప్రార్థన నాకు యిష్టంగా మారింది. ప్రభువా, నేనీ శ్రమలు పడుటకు కారణమేమి? వాస్తు దోషమా అని అడిగాను. చేతబడి గ్రహదోషము కాదు అన్నిటికంటె ముఖ్యంగా పాపదోషముందని తెల్పారు. నీకే కాదు సర్వమానవాళికి పాపదోషముందని తెల్పారు. ఆ పాప యిహలోక శ్రమ, నరకం తప్పించుటకే నేను వచ్చానన్నారు. నీవు రా నా దగ్గరకు రమ్ము. నీ పాప జీవితాన్ని మార్చివేస్తానన్నారు. నేను గతంలో పదునాలుగు ప్రసంగాలేమి వినలేదు. నాలుగు వారాలు చర్చికి వెళ్ళాను. 5వ వారం బాప్తీస్మము కోరువారున్నారా అని అడిగారు. నేను అప్పటికే పశ్చాత్తాపముతో క్రీస్తు రక్తములో కడుగబడిన అనుభవంలో క్రీస్తు నాకందించిన రక్షణానుభవంను బట్టి నీటి బాప్తీస్మము పొందుటకు నా కుడి హస్తము చూపాను. ప్రభువు మహా దయను బట్టి షాలేము రాజును పేరు ప్రభువిచ్చారు. వీరయ్యగా నా జీవితం పూర్తిగా మారింది. క్రైస్తవుడనై విశ్వాసిగా జీవించుట కారంభించాను.

**క్రీస్తును స్వీకరించిన తర్వాత జీవితం :**

నేను రక్షింపబడిన రోజుల్లో వాక్యపరిచర్య చేసిన దైవజనుల ప్రసంగాలు విన్న రోజులు అపూరూపమైన అనుభవం. వారంతా యీ లోకంలో లేరు. పరలోకంలో సదా స్తుతించుచు ఆరాధిస్తూ వుంటారు. ఆ 2002వ సంవత్సరం అక్కడే కాలం ఎందుకు ఆగిపోలేదు? అనే ప్రశ్న నాలో చెలరేగుతుంది. చాల దుఃఖపడుతాను. అప్పుడే చాల బాగుంది. ఆ మాధుర్యం వేరు, ఆ ఆనందం వేరు, ఆ పరవశం వేరు. కొంతమందికి వారు నచ్చకపోవచ్చు అయిననూ భూమి మీద భక్తులే శ్రేష్టులు. వారంతా నాకిష్టులు. నేను అందరినీ ప్రేమిస్తాను. నన్ను ప్రభావితం చేసిన దైవ జనులందరి



ఫోటోలు వారి వివరాలన్నీ సేకరించి లైబ్రరీగా సిద్ధపరిచాను. మ్యూజియంగా ఉంది. గతంలో నరసరావుపేట ప్రార్థనా సమావేశంలో క్రొత్త ప్రపంచంలో ఆ పాటలు ఆ ఆరాధన పరలోక ఆనందం కల్గిన అనుభవం. గతంలో అమ్మ నాకు భక్తి నేర్పింది. ఎక్కడా పొందని మధురమైన అనుభవం మీటింగ్స్‌లో నేను అనుభవించానని సాక్ష్యమిస్తాను.

ఆర్.ఆర్.కె.మూర్తిగారు రాజబాబన్న డి.జి.ఎస్. దినకరన్‌గారు వీరంతా 8 గంటలు ప్రార్థనలో గడిపేవారట. కుటుంబ సభ్యులు కాళ్ళు సరిచేసేవారట. ఆత్మల భారంతో ప్రార్థించేవారట. భక్తసింగ్ మహానీయుడు పడక ప్రక్కన మోకరించగా అనుచరుడు పండుకొని నిద్రపోయి లేచి చూడగా యింకా ప్రార్థిస్తూనే వుండేవాడట. రాత్రి 2గంటల వేళ మరలా పండుకొని లేవగా 4 గంటల వేళయినా ప్రార్థిస్తూనే ఉండేవారట. వీరంతా గొప్ప ప్రార్థనా వీరులు. మనుష్యులు మెచ్చుకొనే తలాంతులు కన్పించవు. చేసిన ప్రసంగము మరలా మరలా చెప్పేవాడట. నూతన జీవం కన్పించేదట. చమత్కారంగా మాట్లాడేవారు కారు. మోకాళ్ళ మీద వుండి ప్రపంచాన్ని ప్రభావితం చేసారు. ఇతర దేశాలలో సంఘాలు కట్టినవారు భక్తసింగ్‌గారు దేవునికి సమీపస్తులుగా నుండి దాటిపోయిన మహనీయులు.

అందరూ మహిమలో చేరారు. నీతిమంతులను జ్ఞాపకం చేసికొనుట ఆశీర్వాదకరం. వారి అభిషేకము మనకు ఆశీర్వాదకరము. వారి సమర్పణ ప్రతిష్ఠ గొప్పది. దేవుని పిడికిలిలో యిమిడిన వారే వీరు. ఎల్.ఇ.ఎఫ్ జాషువా దానియేలు గారు నాకిష్టము. స్టూవర్టుపురం సభలకు వచ్చేవారు. వారికి చెందిన వారి దగ్గర వారి గురించి విషయాలు సేకరించాను. విశ్వాసము భయం కలిసి ఉండలేవని జోగారు చెప్పేవారు. విశ్వాసం గలవాడు ధైర్యంగా ఉంటాడు. విశ్వాసముంటే భయముండదు. కోట్ల రూపాయల మూటలే వారి మాటలని నా నమ్మకము. భక్తుల అనుభవాలు నాకు ఉపయోగపడ్డాయి. లేఖనాలు ధ్యానించుట తెలియదు. సాలమన్ అన్న దగ్గర 3 సంవత్సరాలు తర్ఫీదు పొందాను. దేవుని సంకల్పంలో బాప్తీస్మం యిప్పించారు. దేవుని ప్రేమ సేవ తెలిసికోగల్గాను. సాలమన్ అన్న చేతులుంచి ప్రార్థించి చిలకలూరిపేట పంపించారు. క్రొత్తగా దేవుడు సేవ చేయాలని పిలుపునిచ్చాడు. సేవలో మెళకువలు తెలియదు. లేఖనాలు ఎలా ధ్యానించాలో

తెలియదు. కాని దేవుని సంకల్పములో నేను సేవ చేయవలసి యున్నది. దేవుని ప్రేమ దాని విలువ సాలమన్ రాజు అన్నయ్య నేర్పించారు. చిలకలూరిపేటకు వచ్చారు. సేవకై తీసికొని వెళ్తున్నానని సొలొమోను అన్న ప్రార్థించి సిద్ధపర్చారు. వాక్య పరిచర్య పట్ల అవగాహన లేదు. లేఖనాలు వ్యాఖ్యానించడము, సరియైన నిర్వచనాలు వివరించుట తెలిసేది కాదు. ఒకరోజున ఏకాంత ప్రార్థనలో గడపాలని తలంచి నూజివీడు ప్రాంతములో నున్న ఆగిరిపల్లి ప్రాంతానికి చేరాను. బేతేలు ప్రార్థనా మందిరము దగ్గర మామిడితోట ఉండేది. ఒక్కరోజు కాదు 5 రోజులు ఉపవాస ప్రార్థనలో గడిపాము. అన్నం మాని, పునుగులు తిని టీ త్రాగాము. దేవుని కృప పొందాను. ఒక భక్తుని పుస్తకము చదివి ఆత్మీయ మేలు పొందాను. దైవసేవకులు ఆణిముత్యాలే. కొందరికి నేనొక ఈవినైతే నాకు కొందరు దేవుడిచ్చిన బహుమతిగా నున్నారని చెప్పగలను.

అనేక దైవజనుల జీవితాలన్ని చదివి ఎవరేమి వ్యాఖ్యానించారో సమీక్షించ గల్గాను. ఈ రోజు ఆత్మీయ పుట్టినరోజు సందర్భంలో నా యీ సాక్ష్యము వివరించు భాగ్యము ప్రభువిచ్చారు. ప్రతి మాట విలువైనదే. క్రీస్తు ద్వారా ఉపదేశం పొందిన దైవజనులనెన్నడూ మరువరాదు. అపచారంగా భావిస్తాను. ఈ రోజుకు కూడా గొప్ప దైవజనుల సహవాసము వదలలేదు. నా ఏకాంత ప్రార్థనకు గోరంట్ల వెళ్ళి కాలము గడిపేవాడిని. వారి ఆత్మీయత పరిచర్యలో ఆసక్తి నన్ను ప్రభావితం చేసేది. రక్షణానుభవమిచ్చినది ఒకరైతే, వాక్యము నేర్పేది మరొకరు ప్రేమ నేర్పేది ఒకరు, వాక్యానికి నిర్వచనము నేర్పినది మరొకరు, విత్తినది ఒకరు నీరు పోసినది మరొకరు, వృద్ధి చేసింది ప్రభువే. నేనీస్థితిలో వృక్షంగా శాఖోపశాఖలుగా దీవించబడుటకు ఎందరో సహాయసహకారాలందించిన మేలు నేనెన్నడు మరువలేను. సదా కృతజ్ఞతతో దేవుని స్తుతిస్తాను.

దేవుని కృప నాపై ఎంతో సమృద్ధిగా నుండుట వల్ల అందరి ఆశీర్వాదం పొందాను. నేనేమి స్వయంభవుడను కాదు. నాకు మేలు చేసినవారిని స్మరించాలి. వారందరి ఆత్మీయత గొప్పది. యేసు రక్షకుడని తెలిసికొని, బాప్తీస్మం నిర్ణయించుకొని 2006 వరకు నాలుగు సంవత్సరాలు సేవలో మెళకువలను నేర్చుకున్నాను. ఆరంభములో కొంచెము భయపడ్డాను. తర్వాత ధైర్యము తెచ్చుకున్నాను. సేవలో ఎన్నో నిరుత్సాహాలు తృణీకారాలుంటాయి. ఆవేదనలో తిరస్కారాలుంటాయి.



భాగ్యభోగనిధులు లేని భారభరితసేవ, బాధలను భరించు సేవ, సిలువమూర్తి కృపలు చాటు సేవ, బాష్పసిరులలోన వెలిగి మెలిగి బాధలను భరించు సేవ, సిలువ కొరకు నిందలను భరించుటకు సిగ్గుపడని సేవ, చివరకు శిరస్సు వంచి మురియు సేవ మధుర మధుర సేవ లోకజ్ఞాని అపహసించు సేవ దైవజనుడ మరువకోయి దేవుడు దీవించునోయి దైవజనుడ మరువకోయి దైవపిలుపునోయి దైవ నీతి వదలకోయి దేవుడే దీవించునోయి. అద్భుతమైన మాటల్లో ఆణిముత్యాలే. ఆత్మీయ ప్రగతి గల వారికి వీటి విలువ తెలుస్తుంది. అందరూ అర్థం చేసికోవాలని నా ప్రార్థన. 6 నెలలు సేవ తప్పించుకొని 2006లో పట్టుబడి సేవలో చేరాను. అది సరియైన నిర్ణయంగా తీసికొన్నాను. యీ సందేశము విన్నవారు చదువుచున్నవారు రక్షణ పొందనివారు సేవకై పిలుస్తుంటే తప్పక మార్పు పొందాలి. మంచి నిర్ణయాలు చేసికొనుట ద్వారా అతి తక్కువ కాలంలో ఎక్కువ ఆత్మీయమేలు పొందాను. వ్యర్థ జీవితం తప్పక మార్పు పొందాలి. అనేకమంది ఆత్మీయ మేలు పొందుటకు సహాయపడ్డాను. నిన్ను నన్ను ఎలా పిలుస్తున్నారో కాస్త ఆత్మ భారము కల్గి ఉండండి. ఆస్తుల భారం వదులుకోండి. స్త్రీ, డబ్బు జీవితం కాదు. ప్రభువు నిమిత్తం దేవుని కోసం మనముండాలి. దేవునికై పాటుపడితే లోకం నీ కాళ్ళ క్రిందకు తెస్తాడు.

ప్రభువా, నా జీవితం వ్యర్థం చేసినందుకు మన్నించు. నేను నీ సేవ చేస్తాను అదే ప్రభూ నా జన్మకు సార్థకత అని గ్రహించాను. సేవ మాత్రమే కాదు. ప్రార్థనా సేవ చేయాలి దినకర్‌గారు ప్రకటించిన సేవ వల్ల దైవజనులై నేటికి సేవ చేస్తున్నారు.

ప్రార్థన చేసేవారు దీనులు, చేయనివారు గర్వ స్వభావులుగా జీవించగలరు. దేవుని మాటలో జీవము వున్నది. అది హృదయాన్ని మండిస్తుంది. నా జీవితంను క్లుప్త సాక్ష్యంతో వివరించాను. లోకానికెలా వున్నా కొందరికి మాదిరిగా చేసి పాదిరిగా చేసారు. నేను నమ్మిన ప్రభువు అపరాధిని నన్ను ప్రేమించి తన దివ్య రక్తముతో నిలువెల్లా కడిగావు. నా అడుగెల్లా గమనించి నన్ను ఆదుకొన్నావు. నీ జీవగ్రంథములో నా పేరు వ్రాసావు. నీతిపరుల రాజ్యములోన నాకు స్థలమునిచ్చావు. ఊహించలేదయ్యా జీవితం, వర్ణించలేనయ్యా ఈ జీవితం, వర్ణించలేనయా యీ భాగ్యము ప్రభువు అందరినీ దీవించుగాక ఆమెన్.

# 3. తల్లి గర్భములో నుండి దైవ పిలుపును పొంది దేవుని చిత్తములో ఆయన స్వరాన్ని నడిపింపునందుకొని గొప్ప మిషనరీ కుటుంబంలో సేవించి ఆత్మల జాలరిగా నిలపిన క్రీస్తుకే స్తుతులు

**లేటు శ్రీ జోసఫ్ మోజెస్ గారు,**
**శ్రీమతి ఆనీ జోసఫ్ మోజెస్ గారు,**
**ఫోన్ నం. 9441924164**

**"పర్వతములు తొలగిపోయిననూ మెట్టలు తత్తరిల్లిననూ
నా కృప నిన్ను విడిచిపోదు" – యెషయా 54:10**

**1. పరిచయం:**

దైవజనుడు రెవ. గఫూర్ షేక్ గారు దైవజనునితో ముఖాముఖి కార్యక్రమంలో సేకరించిన అద్భుత సాక్ష్యం

అందరికి ప్రభువు నామములో శుభములు రెవ. గఫూర్ షేక్ గారు నన్ను కనుగొని నా జీవిత సాక్ష్యం మీకు తెలియ జేస్తున్నందుకు ఆయనకు నా నిండు కృతజ్ఞతలు. నా పేరు జోసఫ్ మోజెస్ విజయవాడలో దేవుని సేవ చేస్తున్నాను. గాస్పెల్ టార్చ్ చారిటబుల్ మిషన్ సేవలో కొనసాగుచున్నాను. దేవుడిచ్చిన దర్శనము మేరకు సేవను కొనసాగిస్తునే ఉన్నాను. నేను చేయగలిగిన సేవ ఇతరులకు సహాయాన్ని చేయుటకు సంసిద్ధంగా ఉంటాను. మా నాన్నగారిది గుంటూరు దగ్గర సత్తన పల్లి దగ్గర గోసూరు మండలంలో గుడిపాడు అనే చిన్న గ్రామం మా అమ్మగారిది మంగళగిరి. నాన్న పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో సబ్ ఇన్‌స్పెక్టరుగా పని చేశారు. అమ్మ నర్సుగా పని చేసారు. బాల్యంలో 1, 2 తరగతులు విజయవాడలో చదివిన తరువాత 3వ తరగతికి ఏలూరుకు వచ్చాను. తరువాత మచిలీపట్నంలో 10వ తరగతి పూర్తి చేశాను. తరువాత విజయవాడ చేరాము, డిగ్రీ విజయవాడ లయోలా కాలేజిలో బి.ఎ పూర్తి చేశాను. యం.ఎ ఆంధ్ర యూనివర్సిటీలో పూర్తి చేశాను. పోలీస్ డ్రస్సులో మా నాన్న గారిని చూస్తే ఇతరులు భయపడతారు గానీ నేను నా స్నేహితులు నాన్నతో కలిసిపోవుట పరిపాటి. డిపార్టుమెంట్‌లో పెద్దమనిషిగా డిగ్నిటిగా ఉండేవారు. చాలాసార్లు అవార్డులు పొందారు. 8 సార్లు ప్రముఖ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నేను ఒక స్నేహితునిగా





మెలిగేవాడిని. నాన్నగారి పేరు మురళీ గారు, అమ్మ పేరు వజ్రమ్మ గారు, మేము 6 మంది సంతానము 5 మంది సోదరులము ఒక చెల్లి ఉంది. నేనే ప్రథమ సంతానము.

నా తండ్రి హిందూ కుటుంబం తల్లి నామాకార్థ క్రైస్తవురాలు. మొదటిగా మా తల్లి 7వ నెల గర్భవతిగా ఉన్నపుడు మా తల్లిగారు 7వ నెలలో గుండె చప్పుడు సరిగ్గా లేదని డాక్టర్లు తెలిపారు. అమ్మ వెంటనే జీవం గల బిడ్డ కావాలి ప్రభువా అని ప్రార్థించింది. నేను ఆరోగ్య స్థితిలో ఉండుట గమనించిన జయ సింగ్ డాక్టరు గారు నన్ను చూచి నీవు ప్రిమెచుర్డ్ బిడ్డని నమ్మలేకపోతున్నా అన్నారు. ఆశ్చర్యంగా నన్ను బ్రతికించారు, అమ్మ చర్చికి వెళ్ళేది, నన్ను దేవుని సేవకు సమర్పించింది. ఉదయాన్నే అమ్మ లేచి కన్నీటితో ప్రార్థించేది, నాన్న కోపపడేవారు బందరులో ఉండగా ఎల్.ఇ.యఫ్‌లో గంటా ఏబెల్ గారి సహవాసానికి వెళ్ళేవారము. నాకు సండేస్కూలు పునాది ఆమందిరంలోనే సంభవించింది. పాస్టరుగారు నాన్న గారితో మాట్లాడాలన్నారు, దేవుని గురించి ఆయన దగ్గర ముచ్చటించారు. పులిలాగ ఉండే నాన్న తగ్గించుకొని బాప్తీస్మం తీసుకున్నారు.

**యవ్వనంలో నా జీవితం :**

నా జీవితంలో రౌడిగా జీవించాను, ఎవరైనా రోడ్డుపై ఒకరిని అన్యాయంగా బాధించారంటే నేను వెంటనే కలుగజేసుకొని బాధపడే వ్యక్తి పక్షంగా వాదించేవాడిని. బాధించి వారి డబ్బులు వారికి ఇప్పించేవాడిని. సి. ఆర్ రెడ్డి కాలేజిలో రాడికల్ గ్రూపు నుండి ప్రభువే నన్ను తప్పించారని తరువాత తెలుసుకున్నాను. ఉద్యోగ ప్రయత్నంలో ఉద్యోగం వచ్చినా వయసు తక్కువైనందున చేరలేకపోయాను. ఇంటరులో ఉన్నపుడు పాస్టరు హెన్రీ గారి ద్వారా రక్షణ పొందాను. మా నాన్నగారు తన కుమారుడు ఐ.పి.యస్ ఆఫిసరుగా సర్వీసు చేసాక రిజైన్ చేసి సేవ చేయాలని కోరుకున్నారు మా మాస్టారు ఆనందరావుగారు యస్పి అని పిలిచేవారు. ప్రకాశరావుగారు యస్పి అని పిలిచేవారు నాకు కూడా అదే ఆశ ఉండేది. మార్కెటింగు మేనేజరు పోస్టు వచ్చింది, అమ్మ మాటగా అంగవైకల్యంతో పుట్టవలసినవాడిని నన్ను బ్రతికించినందుకు దేవుని సేవ చేయాలని ఆశగా ఉండేది. 1999లో మా ప్రాంతంలో తుఫాను వచ్చింది. భయంకర స్థితికి ఆ ప్రాంతం చేరింది. మోటరు సైకిల్ మీద వెళుతుండగా దొర్లిపడ్డాము. ఆకస్మాత్తుగా కళ్ళు కనబడలేదు. వెంటనే దేవుని ప్రార్థన చేశాను నాకొక అవకాశం ఇవ్వండి ప్రభువా నీ సేవ చేస్తాను అని అడిగాను దేవుని స్వరం విన్నాను మాటకు లోబడ్డాను ఆ రీతిగా దేవుని స్వరానికి లోబడి సేవకునిగా సిద్ధపడుట సంభవించింది. వెంటనే నా శరీరంలో అద్భుత మార్పు కలిగింది. కళ్ళు కనిపించాయి. పాస్టరు గారు చెప్పినట్లు సిలువను గూర్చి ధ్యానించాలని కోరాను,

క్రీస్తు స్వభావం నాలో ఆపాదించుకోవాలని దేవుని ఆత్మ సహాయంతో ఆత్మ ద్వారా కృప ద్వారా రక్షణ పొందుకున్నాను. ద్రాక్షతీగ ద్రాక్షవల్లిలో అంటుకట్టబడితేనే ఫలిస్తాయన్న సత్యమును క్రీస్తుతో సన్నిహితంగా జీవించాలన్న స్వరమును విన్నాను.

**రక్షణ తరువాత సేవలో కొనసాగుట :**

1993లో వివాహమయింది. తాడేపల్లిలో యం.డి. ఇశ్రాయేలు గారి చిన్న కుమార్తె ఆనీతో వివాహం జరిగింది. మా సేవలో విజయవాడలో 3 సంఘాలు స్థాపించాలని సువార్త ప్రకటించి సంప్రదించేవారము, ఒక వారంలో 8 ప్రాంతాలలో సువార్త కూటాలు జరిగేవి, బుధవారం వ్యక్తిగత ఉపవాస ప్రార్థన జరిగేది. పల్లెటూరులో ఆరాధనలు జరిగేవి. ఉద్యోగస్తుల మధ్య సేవ చేసేవాడిని. 8 మంది సభ్యులతో పొందిన అనుభవం ద్వారా మరొక సంఘం ఆరంభించి కొనసాగించే కృపను దేవుడిచ్చారు. ప్రభువు దర్శనముకూడా పొందాను. ఇద్దరు అమ్మాయిలను దేవుడిచ్చారు. మేము చిన్న ఇంటిలో ఉండేవారము అద్దె కట్టుట చాలా కష్టమయ్యేది. ఎవ్వరిని యాచించకుండా ప్రభువును అడిగేవారము.

విశాఖలో బంధువులు ఉండగా పాడేరు వెళ్ళి, చింతపల్లి వెళ్లి స్నేహితుని ఇంటికి నర్సీపట్నం వెళ్ళాము. కారులో వెళ్తుండగా రోడ్డు బాగాలేనందున కారు దారిలో ఆగిపోయింది. రొండ మీద మీరు ఎవరు అని గొడుగుతో ఒకతను వచ్చాడు, వర్షం పడుతుంది, పాస్టరుగా పరిచయం చేసుకున్నాకా దగ్గరలో మందిరం కూడిక జరుగుతుంది రండి అని తీసుకెళ్ళాడు, ఇక్కడ ప్రార్థనా మందిరాలు ఉన్నాయా అని ఆప్రాంతం పట్ల ఆసక్తి కలిగింది. 1997వ సంవత్సరం జనవరిలో శ్యామ్ కమలేషన్ గారు విజయవాడ మీటింగులో నన్ను తర్జుమా చేయడానికి పిలిచారు. చాలా చిన్న సేవ చేయాలని ఆరంభించాలనే నా ప్రయత్నంలో శ్యామ్ కమలేషన్ ప్రసంగం సారాంశం మాకు ప్రోత్సాహాన్నిచ్చాయి. అరకు వేలిలో సేవ చేయు స్ఫూర్తి ఈ రీతిగా ఆరంభము చేయుట దేవుని నడిపింపుగా నమ్ముతాను. మా విలాసవంతమైన జీవితాన్ని పక్కన పెట్టి తండాల మధ్య అద్భుత సేవనిచ్చి దీవించారు. నాసేవకు నా భార్య సహకారం ఉందని దృఢంగా చెప్పగలను. నా భార్య సహకారం లేకపోతే నేను ఈ స్థాయికి వచ్చేవాడిని కాదు. తన బంగారము అమ్మి సేవ కొరకు ఇచ్చింది.

**అరకులో దేవుని సేవ :**

1996 తర్వాత 1997లో మా సేవ వార్షికోత్సవంలో 150 మందికి మీటింగు



ఏర్పాటు చేసాను, ఆ హోటల్ మేనేజరు నా స్నేహితుడయినందున నేను అన్ని సమకూరుస్తాను మీరు 2-3 నెలల్లో సొమ్ము చెల్లించండి అన్నాడు ఘనంగా మీటింగు నిర్వహించాను. దేవునికే మహిమ కలిగింది. నాకు మంచి భార్యనిచ్చినందుకు దేవుని స్తుతిస్తున్నాను. మా సన్నిహితులు, సంఘాలవారు అందరు వచ్చారు చింత పల్లి కేంద్రంగా వెళ్ళి చూచాను. కఱ్ఱ పెండలం కొని తినేవాళ్ళము. కత్తి దానియేలుగారని లెక్చరరు ఉండేవారు కొయ్యూరులో 1999లో సువార్త సభలు చేయదలిచాము. దేవుడు భారమిచ్చారు అపుడే నాన్న గారిని ప్రభువు పిలిచారు చాలా నిరుత్సాహపడ్డాను, నీ తండ్రిని పిలిచినా నీకు పరమతండ్రిగా ఉన్నాను అని అభయమిచ్చారు. అమ్మ ఇచ్చిన సొమ్ముతో మీటింగులు జరిపాము. జ్యోతి బ్రదర్స్ వర్షిప్ టీమును విజయవాడ నుండి ఆహ్వానించాము. 500 మందికి భోజనం కావాలని అడిగాను 2 నెలలలో తీర్చగలను అన్నాను. మీటింగుల ఫలితంగా కొందరు రక్షణపొందుట స్వస్థతలు జరిగాయి. సంఘం విస్తరించింది 46 చిన్న సంఘాలు 30 మంది పాస్టర్లతో సేవ కొనసాగుతుంది. ఖమ్మం ప్రాంతంలో కూడా సేవ ఆరంభమయింది. సౌకర్యాలు లేని ప్రాంతంలో ఎలా జీవించానో నాకు ఆశ్చర్యంగా ఉంది. నేను ఒక మిషనరీని అని గుర్తుంచు కున్నాను, వసతులు లేని పరిస్థితుల నెదుర్కొన్నాను. చిన్న పూరింట్లో ఉండగలను, పెద్ద భవంతిలో వసతి పొందాను. విదేశాల్లో చాలా మంచి గదులలో విడిది పొందాను. దేవుని ఆత్మచే వాడబడు అనుభవం నాకిచ్చారు అనాగరికులతో సేవ చేసే బాగ్యమిచ్చినందుకు దేవుని స్తుతిస్తున్నాను. పరిచర్య పట్ల తపన ఉండేది, యువతరానికి మీరు ఇచ్చే సలహా ఏమి అని అడుగగా నేటి దినల్లో సుఖాలకు అలవాటుపడిన విశ్వాస సమాజంలో దేవుని సేవను విశాల దృక్పథముతో గమనిస్తే కొన్ని ప్రాంతాల్లో సాతాను కుయుక్తితో ప్రవేశిస్తున్నాడు. ఆత్మల భారము, ఆత్మల వేదన, విశ్వాసము తెలియక హైక్లాస్ సేవ కావాలి డబ్బు సంపాదించాలని బ్యాంకు అకౌంటు నంబర్లు ఇవ్వాలి విలాసవంతమైన జీవితాన్ని గడపాలని కోరికలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వీటి మీద మనసు పెట్టడం ద్వారా సువార్తీకరణ మారిపోవచ్చునని నా అభిప్రాయం. పేదవాడయినా, గొప్పవారయినా, గిరిజనులైనా ప్రతి ఆత్మకు ఒకే విలువ ఉంటుంది. లోకం పోకడలో చూడకుండా దేవుని చిత్తానుసారంగా సేవ చేస్తే వేలాది మందికి ప్రయోజనకారులమై సేవ కొనసాగించవచ్చును. సువార్త విన్నవారంతా సువార్త చాటి చెప్పాలి అని నాభావము. భారత దేశ ప్రజలంతా రక్షణ పొందాలని, నాయకులంతా రక్షణ పొందాలని ప్రార్థించుట అత్యవసరము. దేవుని దీవెన అందరికి ఉండు గాక. ఆమెన్ !

# 4. ఆకలి నుండి గొప్ప ఆశీర్వాదానికి నడిపించబడిన గొప్ప దైవ సేవకు నన్ను పిలిచి, బాల్యంలో రోగము ద్వారా స్వస్థతనిచ్చి నిజ దేవుడు దర్శనమిచ్చి అంతర్జాతీయ సేవకునిగా నిలిపిన క్రీస్తుకే స్తుతి.

శ్రీ మోజెస్ కొల్లిపర, నర్సాపురం
ఫోన్ : 8309220322

"నేను ఉన్నవాడను అనువాడనై యున్నాను". నిర్గమ 3:14

**1. పరిచయం:**

మహోన్నతుడు మహాఘనుడైన యేసు క్రీస్తు నామమునకు ఘనత మహిమ ప్రభావము కలుగును గాక. దైవజనునితో ముఖాముఖి కార్యక్రమంలో ఇద్దరి దైవజనుల మాటల ద్వారా సాక్ష్యము సేకరించబడింది. రెవరెండు గఫూర్ షేక్ గారు పాస్టర్ మోజెస్ గారి సాక్ష్యం సేకరించగా స్వీయ కథనము ప్రభువు నామమునకు మహిమ చెల్లించుచున్నాను. నా అసలు పేరు పరుశురాం చౌదరి, పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంనకు 3 కి.మీ దూరంలో దర్భరేవు అనే చిన్న పల్లెటూరు, మా నాన్న గారి పేరు సూర్య నారాయణ తల్లి పేరు లక్ష్మి, మా ఇంటి పేరు కొల్లిపర. మా కుటుంబంలో నేను రెండవ సంతానము. అన్నయ్య పేరు రాంప్రసాద్



**బాల్యము :**

పరిచయం: నేను క్రైస్తవుడిని కాదు క్రీస్తు తెలియని బాల్యం గడిపాను. మా ఊరిలో సువార్త వినిపించింది. సాదారణముగా పూర్వకాలంలో సేవకులు మాట్లాడే మాటలను హేళనగా మాట్లాడేవాడిని. మామత పరమైన పుస్తకాలు చదివేవాడిని. బోధలు విన్న పట్టించుకోలేదు. చదువులో ఆసక్తి గనుక ప్రతి పుస్తకం నాతో చదివించుకునేవారు. మా ఊరిలో రామాలయం ఉండేది. ఆంజనేయ స్వామికి భక్తునిగా ఉండేవాడిని కొంత మంది బోధకులు క్రీస్తును గూర్చి బోధించగా కొంత నవ్వుగాను కొంత ఆసక్తిగాను ఉండేది. స్కూల్లో టీచరు తన తప్పుడు క్రైస్తవ బోధను అనుకరించి నవ్వించేవాడిని. బాల్యంలో విగ్రహాల భక్తి యధార్థంగానే అవలంబించాను.



**విద్యాభ్యాసం :**

నా గ్రామములో ఎలిమెంటరీ స్కూల్లోనే ముగించాను. 5వ తరగతి 10 లేదా 11 సంవత్సరాల వయసులో నాకు తెలిసిన సోదరి నేను నిజంగానే ఆసక్తి చూపిస్తున్నానని భావించగా బాబు నేను మా చర్చికి తీసుకొని వెళ్తాను వస్తావా అని అడిగింది. నేను ఆ పాస్టరు గారి ఉచ్చారణను అనుకరించి హేళన చేయుటకు నేర్చుకోదలచి వస్తానని తెలిపాను. అందరికంటే ముందుగా వెళ్ళాను అది గృహ కూడిక గనుక ఆయన సాధారణంగా నవ్వుతూ మాట్లాడేవాడు. ఆ దినం 115 కీర్తన బాగా వివరించాడు. అన్య విగ్రహాలు నోరుండి మాట్లడలేవు అనే మాట నాకు ఇష్టం లేదు. నేను పూజించి గౌరవించే దేవున్ని ఎందుకు తిడుతున్నారనే ఆవేశం కలిగింది. కోపం వచ్చి బయటకు వెళ్ళిపోయాను. నీకు చదువు బాగా వస్తుంది బాబు లోపలికి వెళ్ళి పాస్టరు గారితో ప్రార్థన చేయించుకో అన్నది. పాస్టరు గారితో వాదించాలనే కోరికతో పాస్టరు గారి దగ్గరకు వెళ్ళాను. ఊరంతా ఎక్కువగా మాకులస్తులే ఉండేవారు. నాలో కాస్త కుల గర్వం, ధన గర్వం ఉండేది. పాస్టర్లు బియ్యం కొరకు, బహుమతులు, చందాలు ఆశించేవారనే చులకన ఉండేది. పాస్టరు గారు మా దేవుని గురించి చెప్పి ఎందుకు విమర్శిస్తున్నారు మీ దేవుని గురించి చెప్పుకోవచ్చు కద అని అన్నాను. ఆయన ఒక ప్రశ్న వేసారు

నిన్ను చేసిన వారిని దేవుడంటావా? నీవు చేసిన వాటిని దేవుడని అంటావా ఆ ప్రశ్నకు ఆలోచించలేదు. మనం సృష్టికర్తను ఆరాధించాలి ఆయనే మనలను సృజించాడు నాకు అర్థమయ్యే రీతిగా బోధించారు. నాతో ఆయన చెప్పిన మాటలు మనసులో నాటుకున్నాయి. విద్యా భ్యాసం కొరకు నర్సాపురం వచ్చాము. ఆ దైవజనుని తిరిగి కలుసుకునే అవకాశం కలగలేదు. మా నాన్న గారు వ్యవసాయం వ్యాపారం చేసేవారు. నాకు సోదరీలు లేరు, అన్నయ్య ఉన్నాడు. అన్నయ్య నేను ఒకే తరగతి చదివేవారము. నాన్నగారు పశువుల వ్యాపారం చేసేవాడు. ఎక్కువ చదువుకో లేదు వ్యవసాయం చేసేవారు. నర్సాపూర్ వచ్చాక చాలా గుడులు ఉండేవి. అన్ని గుడులకు వెళ్ళి శుభ్రం చేస్తూ భక్తిని కనబరిచేవాడిని. ఆంజనేయుని, శివుని పూజించేవాడిని. చవితి, నవరాత్రులు ఆచరించేవాడిని. యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలుసుకొనుడి అనే మాట విన్నాను. 1983 9వ తరతగతి చదివే రోజుల్లో నాకు కుడి మోకాలు వెనుక దెబ్బ తగిలిన మచ్చ ఉండేది. ఆసుపత్రిలో చూపించుకోమని అమ్మ హెచ్చరించింది. బెతెత్స లెప్రసీ అనే ఆసుపత్రిలో చూపించుకున్నాను. ఆ డాక్టరు పరీక్షించి పిన్నుతో గుచ్చారు. చర్మం పరీక్షించి మందు ఇస్తాను అన్నారు. మా ఊరి

డాక్టరు దగ్గరకు వెళ్ళాను. అవే పరీక్షలు చేసారు. మా తండ్రిని పిలిచి మీ అబ్బాయికి కుష్టు వ్యాధి లక్షణాలున్నాయి వారికి సున్నితమైన భావాలుంటాయి వారికి చెప్పకండి అని డాక్టరుగారు హెచ్చరించారు. రోజు 7 రకాల మందులు 5 సంవత్సరాలు వాడాలన్నారు. ఇతర భాగాలకు వ్యాపించకపోవచ్చు అని అన్నారు. మా తల్లిదండ్రుల సంభాషణ ద్వారా ఇంట్లో తెలిసింది. నాతో పాటు చదివే విద్యార్థులకు నాకు ఈ వ్యాధి ఉందని తెలిస్తే ఏమగునో అనే భయం ఆవరించింది. నేను ఈ వ్యాధితో బ్రతుకుట కన్నా మరణం మేలని తలంచాను. రైలు క్రింద పడిపోవాలని జన సంచారం లేని చోట 1983 సం॥లో ప్రయత్నించాను, విఫలమయ్యాను. తిరిగి మందులు వాడదలిచాను. ఆ రాత్రి జరిగిన ఒక సంఘటన నా జీవితంలో గొప్ప మార్పు తెచ్చింది. ఏ సమస్యకు మరణం జవాబు కారాదు. అన్నయ్య నేను ఒకే గదిలో పండుకునేవారము నన్ను చూచి అమ్మ ఏడ్చేవారంటా. అన్నయ్యకు నా వ్యాధి సోకుతుందని అమ్మకు భయంగా ఉండేది. గోడ మీద పటాలకు పూజిస్తూ నా బాబును రక్షించండి అని పూజించేది. మా అమ్మకు ఆ దినాల్లో యేసు క్రీస్తు గుర్తుకు వచ్చాడు. ఆమెకు బోద కాలు ఉండేది భీమవరంలో శ్రీ రామకృష్ణ రాజు ఉండేవారు, పెరుగకుండా బ్యాండేజి వాడమని సలహా ఇచ్చాడు. మా అమ్మ అక్క క్రీస్తును నమ్మినందున నా తల్లికి సలహా ఇచ్చింది. యేసు ప్రభువును నా గురించి అడగాలని ప్రార్థన చేసింది. ఓ యేసు ప్రభువా అక్క నమ్మిన దేవుడా మా కుమారుని బాగు చేస్తావా? అని అడిగింది. మాకు ప్రార్థించుట రాదు యేసు క్రీస్తు పటము లేదు, ఆయన సిలువ కూడ లేదు. ఎపుడయితే ఆమె యేసు ప్రభువును తలంచిందో యేసు ప్రభువు వెలుగుతో గది నింపారు. నాకు కుష్టు వ్యాధి ఉన్న భాగాన్ని చేయి తాకింది. ఆ చేయి అదృశ్యమగుట మా తల్లి చూచింది. ఎందరో దేవుళ్ళను పూజించాను స్వస్థపరచమని అడిగాను కాని స్వస్థత రాలేదు, ఒక్కసారి యేసు ప్రభువు పేరు తలంచగానే గొప్ప స్వస్థత కలిగిందని చాలా ఆశ్చర్యపడ్డారు. యేసు ప్రభువులో శక్తి ఉందని అమ్మ గ్రహించింది. ఉదయాన్నే చర్చికి వెళ్తే బాగుంటుందని తెలిపింది. మా ఊరిలో క్రైస్తవుల చర్చి ఎక్కడుందో నాకు తెలియదు. మా దగ్గర పని చేసే వ్యక్తి నన్ను అమ్మను చర్చికి తీసుకొని వెళ్ళాడు. చివరి ప్రార్థన సమయంలో వెళ్ళాము నేల మీద మోకరించాను. కన్నీరు ఆగలేదు, నా తప్పులు, పాపాలన్నీ గుర్తుకు వచ్చాయి. నాన్న దగ్గర డబ్బులు తీసుకున్నవి. పూజలు చేసినవి కంటి ముందు కనిపించాయి. తెలియకుండానే నా పాపాలన్నీ ఒప్పుకున్నాను. ఆ తరువాత నా మనసు చాలా ప్రశాంతంగా మారిపోయింది. యేసును నమ్మితే మీకేమి లభిస్తుందని కొందరు ప్రశ్నించవచ్చు కానీ నా గుండెల్లో వింత శాంతి లభించింది. నా గుండె భారం



తొలగిపోయినట్లు అనిపించింది. అది నా మొదటి అనుభవం, పాస్టరు గారితో ప్రార్థన చేయించుకున్నాము. మందులు వాడకుండ ప్రార్థన చేసుకుంటానని నిర్ణయించుకుని అమ్మతో చెప్పాను. దేవతల పటాలన్నీ తీసేసింది. మేము ఇద్దరము ప్రార్థన చేయుటకు ఆరంభించాము. ఉపవాసంతో ప్రార్థించాలని పాస్టరు గారు తెలుపగా అలానే చేసి గురువారము చూడగా నా కాలి మచ్చలో రంగు తగ్గింది. నా తల్లి నా కొరకు ప్రార్థన చేసేది. ఆమె బోద కాలు క్రమంగా తగ్గుముఖం పట్టింది. 3 దినాల్లో తగ్గిపోయి అద్భుత స్వస్థత పొందింది. సాక్ష్యం చెప్పడము అంటే ట్రైనింగు ఇప్పిస్తారని తలంచేవాడిని. డాక్టర్లను ప్రశ్నించగా ఈ వ్యాధి ఉంది కానీ ఎలా నయం అయిందో తెలియదు అన్నారు. యేసు ప్రభువు నన్ను ముట్టారు సంపూర్ణంగా స్వస్థపరిచారు. నీ నమ్మిక చొప్పున నీకు కలుగును అన్నట్లు జరిగింది. పక్షవాయువు గలవాడు ప్రభువు దగ్గరకు వచ్చినపుడు మొదట పాపాలు క్షమించబడును గాక అన్నారు పాపక్షమాపణ ద్వారా స్వస్థతకాదు మారుమనసు కలుగుతుంది దాని ద్వారా మనకు ఆరోగ్యం మంచిదవుతుంది. వేరు మంచిదయితే ఫలం మంచిగా ఉంటుంది. స్వస్థత ఒక భాగము మాత్రమే అని తెలుసుకోవాలి. రక్షణానుభవం ముఖ్యమైనది. ప్రభువు గురించి లోతైన అనుభవం తెలియదు 1984 నుండి 1986 వరకు నామాకార్థ క్రైస్తవునిగా ఉండేవాడిని. ఇంటరు మొదటి సంవత్సరం అక్టోబరు 18వ తేది రేడియోలో పాట విన్నాను రేపని ఎల్లుండని వాయిదా వేస్తావు రేపే నీ ప్రాణం పోతే ఏమైపోతావు. ఆ పాట వినగానే నిద్ర పట్టలేదు. నేను చనిపోతే ఎక్కడికి వెళ్తాను అని సందేహం కలిగింది. నా జీవితంలో రక్షణ గురించి క్రీస్తుకు సమర్పించుకున్నాను. 16వ యేట క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను.

అక్టోబరు 19వ తేదిన బాప్తీస్మము తీసుకోదలిచానని నాన్నతో తెలిపాను. మాంసం తిన్నానని ఎముకలు మెడలో వేసికోలేము కద రహస్య విశ్వాసిగా జీవించగలవు కద. అందరికీ తెలియచేయాలన్న అవసరత ఏమి అని నాన్న చెప్పగా నేను ఏ మాట కాదనలేదు కాని చర్చికి వెళ్ళి పాస్టరు గారితో చెప్పాను అమ్మ నేను కొందరము ముందుకు వచ్చాము. నలుగురము బాప్తీస్మం పొందాము. ఈ నిర్ణయం పరిశుద్ధాత్మ ప్రేరణ ఫలితమే.

**క్రైస్తవ విశ్వాస యాత్ర :**

నేను రక్షణ పొందిన సంవత్సరములోనే ప్రభువు తన సేవకు పిలిచాడు. నాకు వచ్చిన దర్శనములో ప్రభువు నన్ను తైలముతో అభిషేకించుట చూచాను. 30 సంవత్సరాల తరువాత కూడ ఆ దర్శనమునకు విధేయుడనై జీవిస్తున్నాను. మా

పాస్టరుకు చెప్పగా కొంత కాలము తరువాత నన్ను అభిషేకించారు. నేను సేవకు సహకరించగలనని తలంచేవాడిని. ఇంటరు రెండవ సంవత్సరంలో లెక్కలు ఫెయిల్ అయ్యాను నాకు వేరుగా ఉండి మీరు ఏమి చేయలేరు అను వాక్యం ద్వారా ప్రభువు మాట్లాడారు. నా చదువు అంతటితో ముగించాను. బాప్తీస్మం తరువాత మోజెస్‌గా పేరు మారింది. గతంలో పరశురాం అయితే మోజెస్‌గా మారాను. నాన్న ద్వారా ఆటంకాలు వచ్చాయి చదువుకోవా అని అడిగారు. నీవు ఏమి సంపాదించగలవు అన్నారు. నాన్నగారు నేను ఆత్మలను సంపాదించగలను అన్నారు. నాన్నగారికి అర్థం కాలేదు.

**దేవుని సేవలో ప్రవేశము :**

చదువు ఆపి సేవలో ప్రవేశించాను. నాన్న వ్యతిరేకించగా దేవుడే చూసుకుంటాడు అన్నాను. నా ఆస్తిలో నీకు భాగము ఇవ్వను అన్నాడు సర్వలోకమును సంపాదించుకొని తన ఆత్మను పోగొట్టుకుంటే ఏమి ప్రయోజనం అన్నాను. ఆస్తి అంతా కలిసి ఒక్క ఆత్మను సంపాదించడానికి సమానం కాదు అన్నాను. ప్రభువా ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ ఇతరులతో చెప్పుకోను నీవే తీర్చు ప్రభువా అన్నాను. మా తల్లిదండ్రులు బ్రతికే ఉన్నారు నమ్మకస్తులను దేవుడు తప్పక ఆశీర్వదిస్తాడు. ఒక సువార్తీకునిగా సాక్ష్యం చెప్పుట వాక్య పరిచర్యలో కొనసాగాను. సండే స్కూలు యవ్వనస్తులతో కాలం గడిపాను. యవనస్తులు రక్షణ పొందిన తరువాత బాప్తీస్మం పొందగా 1991లో 21 సంవత్సరములో సేవ పరిచర్య ఆరంభించాము. చిన్నగదిలో ప్రారంభించాము. వివాహము కొరకు పాస్టరు గారిని అడిగాను. పాస్టరు గారి అమ్మాయిని వివాహం చేసుకున్నాను. కరువైనా, శ్రమఅయినా సేవ చేయదలిచాను. దేవుని చిత్తానుసారంగా జత కలిస్తే కుటుంబం సంతోషంగా సాగిపోతుంది. నా భార్య సాటియైన సహకారిణిగా నాతో ఉన్నది. నాకు వివాహం అయిన 4 సంవత్సరాలలో ముగ్గురు బిడ్డలు కలిగారు. ఆదివారం చందా 9, 11 రూపాయలు పొందాము. నర్సాపురంలో వారు బియ్యం తెచ్చేవారు ఒక్కొక్క సారి మూడు దినాలు ఉపవాసముండేవాడిని. ప్రతి విశ్వాసి జీవితంలో ఇబ్బందులు తప్పవు. మనం కోరిన విధంగా జవాబులు రావు. దేవుని అనుగ్రహం వెంటనే కలుగకపోవచ్చు. ప్రతి పరీక్ష ఉన్న పరిస్థితి కంటే మరి ఉన్నత స్థితిని కలిగిస్తుంది. నా జీవితంలో 3 సంవత్సరాలు కష్టపడుతూ సేవ చేసాము. ఒకసారి అన్నం తిన్నాను అని నాకు పెట్టింది. నేను తిన్న తరువాత ఒక ముద్ద మిగిలితే తాను తిన్నది అది చూచి చాలా కన్నీరు కార్చాను. ఆ తరువాత ఏనాడు



ఇబ్బంది పడలేదు. రెండు కాటన్ చొక్కాలు ప్యాంటులు ఉండేవి. పేదరికం సమృద్ధి కొందరికి తెలుసు.

**సేవ విస్తరించుట :**

1991 నుండి 2001 వరకు 10 సంవత్సరాల కాలంలో చిన్న సంఘాలు స్థాపించాము. నాకు 2002లో ఒక దర్శనం కలిగింది. ఒక ప్రవక్త ద్వారా అంతర్జాతీయంగా సేవ చేస్తావు. విమానం ఎక్కుతావు అన్నారు, నాకు ఇంగ్లీషు ఇష్టం ఉండేది. ఇంగ్లీషులో బైబిలు చదివేవాడిని. అనువాదకుడిగా ఉండేవాడిని. ఒకసారి ప్రసంగంలో సహోదరుడు ప్రవక్త చెప్పిన మాటలు గుర్తుకు చేశాడు. ప్రత్యేక పిలుపుగా గ్రహించాను.

ప్రపంచ వ్యాప్తంగా చెదిరిపోయిన భారతీయులకు దేవుని వాక్య పరిచర్య చేయుట ప్రభువు తెలిపారు. అమెరికాలో, మలేషియా, సింగపూర్‌లో 2002లో సింగపూర్ వెళ్ళాను సంఘం లేదు, సంఘం ఆరంభించాము. బలపర్చుట వంటి పరిచర్యలో నిమగ్నమయ్యాను. నేటి వరకు అదే పరిచర్యలో 23 దేశాలలో 3 ఖండాలలో పరిచర్య చేయగలిగాను. ఉపదేశకునిగా, పాస్టరుగా, బైబిలు కాలేజిలలో బోధించాను. హార్వెస్టు బైబిలు ఇన్సిస్ట్యూషన్లు కొనసాగించాను. ఈ దినాల్లో 10 సంవత్సరాల తర్వాత మా ఆస్తి నష్టం వచ్చింది. నీ దేవుడు నిన్ను బలపర్చారని నీ దేవునినే నమ్ముతాము అన్నారు మా నాన్న గారు. రక్షణ పొందాక నీటి బాప్తీస్మం ఇచ్చాను. అమ్మ నాన్న క్రీస్తు విశ్వాసులు ప్రస్తుత సమాజంలో రాకడ కొరకు ఎదురు చూడాలి. కన్యక గర్భవతి అంటే నమ్మలేదు అది జరిగింది. రాకడ వస్తుంది అది జరుగుతుంది. ముగింపులో నా మాట పరిచర్య కొరకు ప్రార్థించండి. బైబిలు స్కూలు పరిచర్య, ప్రార్థనా పరిచర్య, విజ్ఞాపన కర్తలు లేవాలి. యోహాను 4:17 భూమి మీద దేవుడు నాకిచ్చిన చిత్తాన్ని నెరవేర్చి దేవుని మహిమపరచాలి. నాకు ఏ పని ఇచ్చారో దానిని పూర్తి చేయాలి. దేవున్ని ఘనపర్చాలన్నది నా జీవిత ఆశయం. నా జీవితంలో విశ్వాసం మీద ఆధారపడి నర్సాపురం నడిరోడ్డులో సంఘం స్థాపించి కాపరిగా ఉన్నాను. దేవునికే స్తుతి కలుగును గాక. ఇంత గొప్ప సేవ చేసిన పాస్టర్ మోజెస్ కొల్లిపర గారు అమెరికాలో ఆయా సంఘాలలో గొప్పగా వాడబడి కదిలించే ఉజ్జీవం గల ప్రసంగాల ద్వారా అనేక ప్రాంతాల్లో ఎందరో భారతీయుల హృదయాల్లో చెరగని ముద్రగా నిలిచారు. కరోనాకు బలైపోయి జూన్ 8వ తేదిన నర్సాపూర్‌లో 51వ యేట అకాల మరణం పొంది ప్రభువును చేరారు. ఆమెన్.

## 5. క్రీస్తు సజీవుడు సర్వశక్తిగలవాడని గుర్తించలేని నామకార్థ జీవితంలో నన్ను వెదకి రక్షించి ఆత్మీయ వరాలనిచ్చి మారుమూల గ్రామంలో సేవచేస్తూ ఆత్మల జాలరిగా నిలిపిన క్రీస్తుకు మహిమ కలుగును గాక

సిస్టర్ కల్పన గారు, పెనుమాక, బెంగళూరు,
ఫోన్ నం. **9448969057**

**“సమస్తము పరిశీలించి మేలైన దానిని చేపట్టుడి”. 1థెస్స 5:21**

**1. పరిచయం:**

ప్రభునందు ప్రియులైన దైవజనమా ప్రభు నామములో మీకు వందనములు చెల్లించు చున్నాను.

ఈ సాక్ష్యము వ్రాయుటకు నన్ను ప్రోత్సహించిన గ్రేస్ విజయమ్మగారికి నా హృదయపూర్వకమైన వందనములు.



నేను క్రైస్తవ కుటుంబములో జన్మించాను. మా తల్లి గారు మమ్ములను ఎంతో భయభక్తులలో పెంచారు. ప్రార్థన యొక్క ప్రాముఖ్యతను చిన్నవయస్సు నుండి మాకు నేర్పించారు. చిన్న వయస్సులోనే నాకు వివాహము జరిగింది. నాకు ఇద్దరు సహోదరులు మరియు ఒక సహోదరి ఉన్నారు. మా భర్తగారు మల్టీనేషనల్ కంపెనీలో ఇంజినీరుగా ఉద్యోగము చేయుట వలన, మాకు నార్త్ ఇండియాలో పలు ప్రాంతములలో నివసించవల్సి వచ్చింది. ప్రభు మమ్ములను దీవించి మాకు ఇద్దరు ఆడపిల్లలను అనుగ్రహించాడు. చిన్నప్పటి నుండి ఆడపిల్లలను తక్కువగా చూసే సమాజములో పెరిగిన నాకు, నా బిడ్డలను మగపిల్లల కంటే మిన్నగా చదివించాలని, సమాజమునకు ప్రయోజకులుగా వారిని పెంచాలని నా ఆశ. నా సమయాన్ని అంతా వారికొరకు వెచ్చిస్తూ, వారినే నా జీవిత ఆశయంగా పెట్టుకొని బ్రతుకుట అలవాటు చేసుకున్నాను. ఉదయ సాయంకాలములు నామకార్థముగా ప్రార్థన చేసుకొనేదాన్ని, చిన్న వయస్సులో పొందిన మారుమనస్సుకి గాని, దేవునితో సహవాసము కలిగియుండుటకు కానీ నా జీవితంలో ఎటువంటి ప్రాధాన్యత లేదు. ఉద్యోగరీత్యా నార్త్ ఇండియాలో వివిధ ప్రాంతములలో



పర్యటించుట వలన, రకరకాలైన సంస్కృతులు మరియు బాషలు నేర్చుకొనుటకు మాకు అవకాశము దొరికింది. దాదాపు 15 సంవత్సరముల తరువాత బెంగుళూరు పట్టణమునకు వచ్చి స్థిరపడ్డాము. మా భర్త గారు వారి ఉద్యోగమునకు రాజీనామా చేసి, స్వంత వ్యాపారమును చేయుట ప్రారంభించారు.

ఏమాత్రము దేవునితో సహవాసము లేకుండా విలాసవంతమైన జీవితము జీవించుటకు అలవాటుపడ్డాను. బెంగుళూరు పట్టణములో ఎంతో మంది స్నేహితులు ఉండుట వలన, ప్రభుని గుర్తు తెచ్చుకొనుటకు ఒక్క నిమిషము కూడా తీరిక లేని పరిస్థితిలో నేను జీవించుచుండేదాన్ని. అయినప్పటికీ, “ నీవు నా కుమార్తెవి, నీవు నా సేవ చెయ్యాలనే” ఒక మెల్లని స్వరము ఎల్లప్పుడు నా చెవుల్లో నాకు వినిపిస్తూ ఉండేది. అది దేవుని స్వరము అని కాని, వినిపించుకొనే సామర్థ్యము కానీ ఆ సమయములో నాకు లేదు.

ఆదివారము ఆరాధనకు వెళ్లడం, మిగిలిన సమయమంతా లోకరీత్యా జీవించుట నాకు అలవాటు అయింది. ఒక దినము బంధువుల గృహములో ఒక స్మారక కూటమునకు హాజరగుట కొరకు, బెంగుళూరు నుండి రాజమండ్రి విమానములో నేను నా భర్తగారు ఉదయకాలము విమాన ప్రయాణము చేయుచున్నాము. విమానము టేక్ ఆఫ్ అయిన కొద్ది నిమిషములలోనే, విమానము ప్రమాదమునకు గురైయ్యింది. కాసేపట్లో వాతావరణము ప్రమాదకరముగా మారింది. ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితిలో ఉన్న ఆసమయంలో, తిరిగి ఆ మెల్లని స్వరము నాకు వినిపించసాగింది. తప్పని పరిస్థితులలో, దేవా ఈ విమాన ప్రమాదము నుండి నన్ను తప్పిస్తే నేను నీ సేవచేస్తాను అని ఒప్పుకున్నాను. అనుకోకుండా కొన్ని సెకన్లలో ఎమర్జెన్సీల్యాండింగ్ చేయుట వలన మేము క్షేమముగా క్రిందకు వచ్చి, మరొక విమానములో రాజమండ్రి వెళ్లాము.

ప్రమాదము జరిగిన ఆ సమయంలో నా హృదయం తీవ్రమైన గలిబిలికి గురైయ్యింది. నేను నా భర్తగారు ఇద్దరము ఆ విమానంలో ఉన్నాము. ఒకవేళ ఇద్దరికి ఏమైనా అయితే నా బిడ్డలు అనాధలు అవుతారన్న ఆలోచన నన్ను భయభ్రాంతులకు గురిచేసింది. దేవునికి అవిధేయరాలిగా జీవిస్తున్న నేను చనిపోతే పరలోకమునకు చేరుతానా లేదా అనే అనుమానం కూడా నన్ను వేధించింది. ఆ సమయంలో ఒప్పుకున్నప్పటికీ, తిరిగి నా హృదయాన్ని నేను కఠినం చేసుకున్నాను. ఒకవైపు లోకంలో జీవిస్తున్న నాకు లోక స్నేహాన్ని విడిచిపెట్టుట అంత తేలిక కాదని నేను భావించాను.

క్రీస్తు కొరకు పనిచేసే వాళ్లు చాలా మంది పరిశుద్ధులు ఉన్నారు, నేనే ఎందుకు దేవుని సేవ చెయ్యాలి అనేది నా వాదన. సహజంగా నేను పిరికిదాన్ని. నాకు మనుషులతో మాట్లాడాలి అంటే చాలా భయంగా ఉండేది. ఒక్కదాన్నే ప్రయాణం చెయ్యలేను, వేదికల మీద ప్రసంగాలు చేసే ధైర్యము నాకు లేదు, నా వల్ల కాదు నన్ను విడిచిపెట్టమని ప్రభుని కోరుకున్నాను. కానీ ఆ సంఘటన జరిగిన తరువాత నాలో దేవుని భయము ఎక్కువ అయింది. ఉదయకాలము 3 గంటలకి లేచి నా కుమార్తెల కొరకు ప్రార్థన చేసేదాన్ని. క్రమం తప్పకుండా వాక్యము చదివేదాన్ని. కొంచెము నాలో మార్పు రావడము ప్రారంభమైనది.

బెంగుళూరు పట్టణంలో పేరు గాంచిన దైవసేవకులందరితో మాకు పరిచయాలు ఉన్నాయి. కొంతమంది దైవసేవకులకు వారి పరిచర్యలో సహకరించుట ప్రారంభించాను. అదే దేవుని సేవ అను భ్రమలో నేను జీవించసాగాను. ఒక వైపు లోకము మరొక వైపు ఆదివారము పరిచర్య నా జీవితము కొంచెము దేవునికి కొంచెము లోకమునకు అన్నట్లు చాలా సాఫీగా కొనసాగుచున్నది.

నా కుమార్తెలిద్దరు నేను ఆశించినట్లు చక్కగా అన్ని తరగతుల్లో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత చెందుతూ, ఇద్దరు ఇంజినీరింగు చదువుతున్నారు. అనుకోకుండా నేను ఒకదినము బెంగుళూరు నుండి నల్గొండ ప్రయాణము చెయ్యవలసి వచ్చింది. హైదరాబాద్ ఎయిర్ పోర్టులో దిగిన తరువాత, ప్రైవేట్ కారులో నల్గొండ వెళ్లుచుండగా మా కారు చాలా భయంకరమైన ప్రమాదమునకు గురైయింది. ఎదురుగా వస్తున్న లారీ నేను ప్రయాణము చేయుచున్న కారుని ఢీకొనుట వలన కారు వెళ్లి డివైడర్ కి తగిలి ఒక ప్రక్కకు పడిపోయింది. మరొక ప్రక్క కారు పూర్తిగా దెబ్బతిన్నది. వెనుక సీటులో కూర్చొని ఉన్న నన్ను, అకస్మాత్తుగా ఒక ఆకారము లోపలికి వచ్చి రెండు చేతులతో పట్టుకున్నట్లు ఒక స్పర్శని నేను అనుభవించాను. నా ముఖము అంతా మొద్దుబారి పోయింది. నా ముఖము ముందు ఉన్న సీటుకి వేగంగా కొట్టుకున్నట్లు నాకు తెలిసింది కానీ, చిన్న దెబ్బకూడా నాకు తాకలేదు. కొంచెము మతిస్థిమితము అయ్యాక నేను అనుభవించినది దేవదూత స్పర్శ అని నాకు అర్థమయింది. ఇంత భయంకరమైన ప్రమాదము నుండి తన దేవదూతను పంపి నన్ను కాపాడిన ప్రభువు ప్రేమకు నా హృదయము ద్రవించిపోయింది. నన్ను ఇంతగా ఎందుకు ప్రేమిస్తున్నావు దేవా అని ఆయన్ని ప్రశ్నించగా, నీవు నాకు కావాలి. నిన్ను నేను ఎన్నుకున్నాను, నా సేవ చెయ్యాలి అనే ఒక్కటే సమాధానం నేను పొందుకున్నాను.



ఈ షాక్ నుండి తేరుకొనుటకు కొంత సమయము పట్టింది, క్రమక్రమంగా తిరిగి నా పిలుపుని నేను మర్చిపోయాను. నన్ను పట్టి పీడిస్తున్న భయము, పిరికితనము ప్రభుసేవ చేయుటకు ఆటంకములుగా నిలిచాయి. అనుకోకుండా ఇంగ్లీషు పుస్తకములను తెలుగులోకి అనువదించ వలెననే ఆలోచనను ప్రభువు మాకు అనుగ్రహించారు. నాకు ఆ పనిలో అంతనైపుణ్యము కూడా లేదు. నా భర్తగారు నాకు తెలుగుటైప్ చేయుట నేర్పించారు. నిదానంగా ప్రభు ట్రాన్సిలేషన్ చేయుటలో నాకు నైపుణ్యతను ప్రసాదించారు. అనేక బైబిల్ కాలేజ్ కి చెందిన అనేక వ్యాఖ్యానములను అనువదించే కృపను నాకు ఇచ్చారు.

ఈ నేపథ్యంలో అనేక గ్రంథములను, మాసపత్రికలను ఇంట్లో ఉండి అనువదించుట వలన ప్రభువు నాకు మంచి తర్ఫీదుని ఇచ్చారు. నాకు ఈ పని చేయుట చాలా ఉల్లాసముగా అనిపించింది. ఇదే ప్రభువు నాకు ఇచ్చిన అమూల్యమైన సేవ అనుకొని మరొక భ్రమలో నేను జీవించసాగాను. అనుకోకుండా దేవుని వాక్యమును నా వ్రేళ్లతో వ్రాయుటవలన, నా నోటితో పలుకుట వలన నా జీవితంలో మార్పురావటము నేను గ్రహించాను. లోకము నుండి నేను ప్రత్యేకపరచబడ్డాను.

కానీ నాహృదయములో ఉన్న భయము నన్ను ఒక్క అడుగు కూడా ముందుకు వెళ్లనిచ్చుట లేదు.

నేను ఏ పని చేస్తున్నా నా అంతరంగములో నుండి వినిపించే స్వరము నన్ను తీవ్రమైన భయానికి గురిచేయసాగింది. దేవా నీకొరకు ఏమయినా చేస్తాను కానీ, ఇల్లువదిలి నా సౌకర్యములను విడిచిపెట్టి సేవ చేయుటమాత్రము అసాధ్యమని నన్ను నేను సమర్థించుకొనే దానిని. ఈ విధముగా కొన్ని సంవత్సరములు గడిచిపోయినవి. నా ఆరోగ్యమును కూడా నేను తీవ్రంగా నిర్లక్ష్యము చేసాను. నా గర్భసంచిలో ఫైబ్రాయిడ్ చాలా పెద్దగా పెరిగిపోవుట వలన, బెంగుళూరులో మణిపాల్ హాస్పటల్ లో నాకు ఆపరేషన్ చేసి ఫైబ్రాయిడ్ని తొలగించారు. ఇంటికి వచ్చాక నాకు క్రమంగా జీవితం మీద విరక్తి కలుగుట ప్రారంభమయింది. నాకెందుకు ఈ కష్టాలు? చక్కగా స్నేహితులతో సరదాగా సమయాన్ని గడిపే నాకు ఇన్ని శ్రమలు పరీక్షలు అవసరమా అని ప్రభుతో వాదించుట మొదలుపెట్టాను. ఏది ఏమైనా ఇంట్లో ఉండి సేవచేయాలన్న నా ఆలోచన విధానాన్ని ఎట్టి పరిస్థితులలో నేను మార్చుకోదలచుకోలేదు.

నాకు ఆపరేషన్ అయిన 7 దినముల తరువాత, ఆ రాత్రి నేను నిద్రపోవుచుండగా మధ్యరాత్రి సమయంలో నాకు ఆపరేషన్ అయి కుట్లు వేసిన ఎడవైపు నుండి నొప్పి కలుగుట మరియు రక్తము కారుట నేను గమనించాను. ఎవ్వరికి చెప్పకుండా మేనేజ్ చెయ్యాలని అనుకొని వాష్ రూమ్ కి వెళ్లాను. బయటికి రాగానే, ఒక ఫౌంటెన్ లాగా ఆ కుట్లు వేసిన ప్రాంతమునుండి రక్తము కారుట నా కుటుంబసభ్యులు అందరూ చూసారు. అప్పటికప్పుడు నన్ను తిరిగి మణిపాల్ హాస్పటల్ కి తీసుకొనివెళ్లారు. ఎంతో తర్జనబర్జన జరిగిన తరువాత, తిరిగి నాకు ఆపరేషన్ చెయ్యాలని వైద్యులు నిర్ణయించారు. రక్తము చాలా తక్కువగా ఉన్నందు వలన, ఇతర కారణముల వలన నేను బ్రతుకుతాను అనే నిశ్చయితను వైద్యులు ఇవ్వలేకపోయారు. అప్పటికే నా హృదయము ఎంతో గాయపడింది. చుట్టు వైద్యులు నిలువబడి ఉన్నారు బయట నా బిడ్డలు, మా అమ్మగారు, మా అక్కయ్య మరియు వారి బిడ్డలు నిలువబడి విలపిస్తున్నారు. ఒక్కసారి బహుశ చివరిసారి అనుకుంటా, హృదయపూర్తిగా దేవునికి ప్రార్థన చేసాను. “ తండ్రీ ఎన్నోసార్లు మరణము అంచులకు వెళ్లిన నన్ను నీవు కాపాడావు. ఈ ఒక్కసారి నన్ను జ్ఞాపకము చేసుకోండి. ఈ సారి నన్ను కాపాడితే, తప్పకుండా నీ సేవ చేస్తాను అని కన్నీటితో ప్రార్థన చేసాను.” అప్పటి వరకు ఆపరేషన్ చెయ్యాలి అని నిర్ణయించిన వైద్యులు, మరొక సీనియర్ డాక్టరు గారి సలహాతో, రేపు ఉదయము ఒక స్కానింగ్ చేపించిన తరువాత ఆపరేషన్ అవసరమో కాదో చెపుతాము అని నన్ను ఆపరేషన్ థియేటర్లో నుండి బయటికి పంపించారు. ఆ రాత్రే ప్రభువు నన్ను స్వస్థపరిచారు. ఆపరేషన్ అవసరము లేకుండానే నేను ఇంటికి వచ్చేసాను.

నా జీవితంలో నేను విసికిపోయాను. ఎప్పటికప్పుడు మరణము నుండి నన్ను తప్పిస్తున్న దేవునికి కృతజ్ఞతలు చెల్లించుచున్నాను, కానీ ఏదో భయము నన్ను వెంబడిస్తుంది. సేవ ఎలా చెయ్యాలి? ఎక్కడికి వెళ్లాలి? నాకు ఎవరు సహకరిస్తారు? నా నీడకే భయపడే నేను సేవకు పనికివస్తానా? నాకు తెలివిలేదు. బైబిలు ప్రావీణ్యత లేదు. ఒక స్త్రీని నేను. ఎలా బోధించాలి ? నిజంగా దేవుడు నన్ను పిలిచాడా ? అనే అనేక సందేహములతో ఒక నిర్ణయం తీసుకున్నాను. కొన్ని దినాలు ఉపవాసముండి ప్రార్థన చేసుకొని అసలు నా పిలుపు నిజమా కాదా అని ప్రభువు నుండి జవాబు పొందుకోవాలనుకున్నాను. ఆదివారము సంఘానికి కూడా వెళ్లకుండా నన్ను నేను ఒక గదిలో బంధించుకొని ప్రార్థించుట ప్రారంభించాను. ప్రభువు నా పిలుపుని నిర్ధారించుటతో పాటు, నాతో ముఖాముఖిగా మాట్లాడారు. అప్పటి వరకు ఉన్న పిరికితనము నాలో నుండి పారిపోవుట నేను గమనించాను.



ఒక దినము ఒక పాస్టరుగారు మాయింటికి వచ్చారు. ప్రార్థన ముగించిన తరువాత, నా జీవితంలో మొదటిసారిగా నా అహంకారాన్ని విడిచి పెట్టి, పాస్టరుగారూ నేను మీ చర్చికి వచ్చి స్త్రీల కూటము తీసుకుంటాను అని అడిగాను. ఆ పాస్టరు గారు సంతోషంగా ఒప్పుకున్నారు. నా సేవా జీవితము ఈ రీతిగా ప్రారంభమైనది. ఆస్త్రీల కూటమునకు కేవలము ముగ్గురు స్త్రీలు మాత్రమే వచ్చేవారు. కొంచెములో నమ్మకముగా ఉండుట ప్రభువు నాకు నేర్పించారు.

క్రమంగా స్త్రీల కూటమునకు వచ్చిన వారి స్వస్థతల కొరకు ప్రార్థన చేయుట ప్రారంభించాను. చిన్న చిన్న సాక్ష్యములు మొదలైనాయి. నా పరిచర్య ప్రారంభములో జరిగిన రెండు అద్భుతములను ఈ దినమునకు నేను మర్చిపోలేదు. మొట్టమొదటిగా ఒక స్త్రీకి రెండు కిడ్నీలు చెడిపోవుట వలన బెంగుళూరు లో ఒక హాస్పటల్ లో చేర్పించారు. వైద్యులు ఆమె బ్రతుకుటకు ఎటువంటి అవకాశము లేదు, ఖచ్చితంగా చనిపోతుందని చెప్పారు. ఒక స్నేహితురాలు అడిగారని నేను ఆమె కొరకు ప్రార్థన చేయుటకు వెళ్లాను. వాస్తవానికి అంతకు ముందు ఎన్నడూ నేను ఈ విధముగా వెళ్లలేదు గనుక, నాకు భయము వేసింది. ఆమె ఒక్కరే ఐసియులో ఉన్నారు. నేను నా చేతిలో ఉన్న బైబిలు మీద ఆమె చేతులు ఉంచమన్నాను. ఆమె చేతులు ఉంచగా, ఆమెతో యేసుక్రీస్తు ప్రభువా నిన్ను నేను నా రక్షకునిగా అంగీకరిస్తున్నాను అనే రక్షణ తీర్మానమును చేయించాను. ఆమె స్పష్టంగా మాట్లాడలేక పోయారు, అయినా నేను చెప్పినవన్ని నా వెనుకే పలికారు. ఆమె స్వస్థత పొందుకున్నట్లు నాకు ఎటువంటి సంకేతము లభించలేదు. ప్రార్థన చేసి నేను మాగృహమునకు చేరుకున్నాను. మరుసటి దినము నా స్నేహితురాలు ఫోను చేసి ఆమె సంపూర్తిగా స్వస్థత పొందారని, హాస్పటల్ నుండి క్షేమముగా ఇంటికి వెళ్లారని చెప్పారు. నా ఆశ్చర్యమునకు అంతులేదు. నాకు చాలా వింతగా అనిపించింది. నేను సర్వశరీరులకు దేవుడను. ఆమెను స్వస్థపరిచింది నేను, నువ్వుకాదు, ఇటువంటి ఆశ్చర్యకార్యములు నా తరుపున చేయుటకు నిన్ను నేను నా సాధనముగా పిలుచుకున్నాను, అని ప్రభువు నాకు చెప్పారు. అప్పటి నుండి ఒక పసిబిడ్డ తల్లి మీద ఆధారపడినట్లు నేను సంపూర్ణముగా దేవుని మీద ఆధారపడుట నేర్చుకున్నాను. స్వస్థతలు జరుగుతాయని ఏమాత్రము నమ్మని ఒక చిన్న ప్రార్థనా కూటమునకు నేను ఆహ్వానించబడ్డాను. ఆ కూటమునకు వచ్చిన ఒక స్త్రీ హృదయవిదారకముగా ఏడుస్తున్నారు. నా హృదయము కనికరముతో నిండి పోయింది. ప్రభువా నీకు సాధ్యమేనని నేను నమ్ముచున్నాను, ఆమె బాధ ఏమైనా సరే ఇక మీదట

ఆమె ఇంతగా విలపించుటకు వీలులేదని ప్రార్థన చేసాను. కూటము అయిన తరువాత ఆమె సమస్య ఏమిటని ఆమెను అడిగాను. ఆమె భర్తకి షుగరు వ్యాధి వలన ఎడమకాలి వ్రేళ్లు కుళ్లిపోయాయి, కాలు మొత్తము ఆపరేషన్ చేసి తీసి వేస్తారని వైద్యులు చెప్పారని ఆమె చెప్పారు. ఆమె భర్తని నేను చూడలేదు కాని, ఆమె మాత్రము బాధపడకూడదని నేను ప్రార్థనచేసాను. మరుసటి వారము ఆమె భర్త స్వయంగా వచ్చి స్వస్థపరచబడిన తన కాలుని చూపించి సాక్ష్యము చెప్పారు. దేవుని నామమునకు మహిమకలుగునుగాక . అదే కూటమునకు వచ్చిన మరొక స్త్రీకి దాదాపు 16 సంవత్సరముల నుండి పిల్లలు లేరంట, విశ్వాసముతో చేసిన ప్రార్థన వలన ఆమె గర్భము తెరువబడినది. తరువాత అద్భుతములను నమ్మని ఆ సంఘము వారు నన్ను పూర్తిగా ఆహ్వానించకూడదని నిర్ణయించుకున్నారు.

నేను ముందుగా వెళ్లుచున్న ప్రార్థనా కూటములో కూడా బహు ఆశ్చర్యకార్యములు ప్రభువు చేయుట ఆరంభించారు. ముగ్గురు వచ్చే ఆ కూటము క్రమంగా అభివృద్ధి చెందసాగింది. నా జీవితములో నేనెప్పుడూ దురాత్మలు పారద్రోలుట గురించి ఎక్కడా చదవలేదు, దాని గురించి అంతగా నాకు అవగాహన లేదు. అది చిన్న కూటమైనా ఉపవాసముండి ప్రార్థన చేసుకొని వెళ్లుట ప్రభువు నాకు నేర్పించారు. ఆ దినము కూడా ఉపవాసముతో నేను ప్రార్థనా కూటమునకు వెళ్లాను. ఆ మందిరము రైల్వే ట్రాక్ ప్రక్కన ఉన్నది, నలుగురు మనుష్యులు కలిసి ఒక యౌవ్వనస్తురాలిని మోసుకొని వస్తున్నారు. ఆ బిడ్డ నేను మందిరములోనికి రాను అని ఎదురుతిరుగుతుంది. నాకు ఏమి చెయ్యాలో అర్థము కాలేదు. స్వస్థత ప్రార్థనలైతే చేసాను కానీ, దురాత్మలని ఎలా వెళ్లగొట్టాలో నాకు తెలియదు ప్రభువా అని ఆ ప్రాంతము నుండి ఎలా బయటికి వెళ్లాలి అని నేను ఆలోచిస్తూ ఉండగా, లోపల నుండి, శత్రుబల మంతటి మీద నీకు అధికారమును నేను ఇచ్చాను గనుక, నా నామంలో గద్దించు. నీవు భయపడితే వారి యెదుట నీకు భయము పుట్టింతును అని ప్రభువు నన్ను హెచ్చరించారు. వెంటనే ప్రభువు ఇచ్చిన ధైర్యముతో అపవాదిని గద్దించాను. ప్రభువు ఆ దినము ఆబిడ్డను విడుదల చేసారు. నేను నమ్మకస్తురాలిని కాకపోయినా, నన్ను పిలిచిన నా దేవుడు నమ్మకస్తుడని, అడుగడుగునా ఆయన నిరూపించు కుంటున్నారు.

ఈ విధముగా ప్రారంభమైన నా పరిచర్యని ప్రభువు క్రమక్రమముగా దీవించారు. బెంగుళూరులో చిన్న చిన్న మందిరములలో వాడబడుచున్న నన్ను నిదానంగా పలు



ప్రాంతముల నుండి ఆహ్వానించుట ప్రారంభించారు. నేను ఎన్నడూ ఎవ్వరినీ నన్ను ఆహ్వానించమని అడగలేదు. ఎవరైనా కూటమునకు ఆహ్వానిస్తే, ప్రార్థన చేసుకొని వారికి వస్తాను అని చెప్పేదానిని. ఆ దినము ముగ్గురితో ప్రారంభమైన ఈ పరిచర్యను దేవుడు నేను ఊహించనంతగా ఆశీర్వదించాడు. వేల కొలది స్వస్థతలు, విడుదలలు నేను నమ్మలేనన్ని గొప్ప కార్యాలు ప్రభువు నా పరిచర్యలో చేసారు. ఎన్నో వేల మైళ్లు కారు ప్రయాణాలు, విమాన ప్రయాణాలు, బస్సుల్లో ప్రయాణాలలో ప్రభువు నాకు తోడుగా ఉన్నారు. ఎన్ని గ్రామాలకు వెళ్లానో, ఎన్ని కూటాలలో ప్రసంగించానో లెక్కలేదు. ఈ దీనురాలిని ఉపయోగించుకొని ప్రభువు చనిపోయిన వారిని లేపారు, గ్రుడ్డివారి కన్నులు తెరిచారు, కుంటివారిని నడిపించారు, మూగవారికి మాటలిచ్చారు. భయంకరమైన చీకటి శక్తులతో పీడింపబడుచున్నవారిని విడిపించారు. వాటన్నిటిని వ్రాయటానికి నా తెలివి చాలదు. ఈ పరిచర్యలో ప్రభువు అడుగడుగునా నా చెయ్యిపట్టుకొని నన్ను నడిపిస్తున్నారు.

ముఖ్యంగా సంపూర్ణమైన విధేయతను ప్రభువు నాకు నేర్పించారు. నీ స్వంత శక్తితో ఒక చిన్న చీమను కూడా నీవు బ్రతికించలేవు. నా శక్తి మీద ఆధారపడినప్పుడు, నా కార్యములను నా ఆత్మ ద్వారానే నేను చేసుకుంటాను అనే వాస్తవాన్ని ఆయన నాయెడల రుజువు చేసారు. పరిచర్యలో ఆయన నన్ను ఎంతగా వాడుకుంటున్నారో, అంత తగ్గింపు ఆయన నుండి నేను నేర్చుకున్నాను.

ప్రారంభములో నేను నా పరిచర్య గురించి కొన్ని స్వంత నిర్ణయాలు తీసుకున్నాను. ప్రభువు బలిపీఠము మీద పని చేసినందుకు ప్రభువు నాకు ఇచ్చిన బహుమానములను కానుకలను నేను తిరస్కరించి, పూర్తిగా నా భర్త వ్యాపారము మీద ఆదారపడి పూర్తిగా నేను కానుకలు తీసుకోను అనే పేరు తెచ్చుకోవాలని తాపత్రయపడ్డాను. ప్రభువు చాలా సార్లు గద్దించారు. నేను ఆ విషయంలో ప్రభువుకి పూర్తిగా లోబడలేదు. క్రమంగా వ్యాపారంలో అనేకరకములైన ఇబ్బందులు ఎదురయ్యాయి. అప్పటి వరకు సమృద్ధిగా ఉన్న మా కుటుంబంలో ఆర్థిక సమస్యలు ఎదురగుట మొదలయింది. చెప్పుకోలేని ఎన్నో విచిత్రమైన సమస్యలు మేము ఎదుర్కొన్నాము. మీరు దేవుని ఆశీర్వాదములను తృణీకరిస్తున్నారని అనేక మంది దైవసేవకులు నన్ను హెచ్చరించారు. ఈ విషయము కొరకు ప్రార్థన చెయ్యగా ప్రభువు నన్ను మందలించి అనేక రీతులుగా నాతో మాట్లాడారు. దేవునికి ఇచ్చుట గురించి ప్రజలకు నేర్పించాలని, వారు ఇచ్చేది నాకు కానీ, నీకు కాదని ప్రభువు ఇచ్చిన

హెచ్చరికను స్వీకరించి, ఇప్పుడు నా ప్రతి ఆర్థిక అవసరత కొరకు ప్రభువు మీద సంపూర్ణముగా ఆధారపడుట నేను నేర్చుకున్నాను.

నా జీవితములో ఒక సంఘటనను నేను ఎన్నడూ మరువలేను. ఒక దినము కూటము కొరకు కారు దిగి స్టేజి మీదకు వెళ్లుచుండగా, బిక్షటన చేసే ఒక స్త్రీ పరుగెత్తు కుంటూ నా దగ్గరికి వచ్చి నా కొరకు ప్రార్థన చెయ్యమన్నది. నేను ప్రార్థన చెయ్యగానే తన జోలిలో నుండి ఒక పదిరూపాయిల నోటు తీసి నా చేతిలో పెట్టింది. నాకు చాలా బాధ అనిపించింది. ప్రభువు తీసికొని ఆమెను దీవించమని చెప్పారు. ఆ నోటు ఈ దినముకి నేను భద్రముగా దాచిపెట్టుకున్నాను. అది నా మొదటి కానుక. దేవుడు ఈ రీతిగా నా అహంకారాన్ని తగ్గించి నాకు వినయవిధేయతలను నేర్పించారు. ఆయన అహంకారులను ఎదిరించి దీనులకు కృపచూపును అను వాక్యమును నా జీవితములో నెరవేర్చారు.

ప్రతిదినము ఆయన సన్నిధిలో కనిపెట్టి ప్రార్థన చేయుట ప్రభువు నాకు నేర్పించారు. నా ఆహారపు అలవాట్లు అన్ని ప్రభువు మార్చివేసారు. పట్టువిడువని ఉ పవాస ప్రార్థనలు చేయుట ఆయన నాకు నేర్పిన ఉన్నతమైన విద్య. పబ్లిసిటీలకు, ప్రలోభాలకు దూరంగా ఉండమని ప్రభువు నాకిచ్చిన హెచ్చరికను ఈ దినము వరకు నేను పెడచెవిన పెట్టలేదు.

పరిచర్యలో నాకు తెలియని అనేక విషయాలను నేను నేర్చుకున్నాను. పరిచర్య ఎప్పుడూ పరిశుద్ధాత్మ దేవుడు నేను ఎక్కడికి వెళ్లాలో, ఎక్కడికి వెళ్లకూడదో, ఎలా బోధించాలో మొదలగు అనేక విషయములను బయలుపరుస్తూ, నాకు ఆలోచన చెపుతూ నన్ను నడిపిస్తున్నారు. ఆయన పనిలో ఉన్నంత వరకు నన్ను కంటికి రెప్పలా కాపాడుచూ, అనేక మంది గొప్ప దైవజనులతో పాటు ఆయన పరిచర్య చేయుటకు కృప చూపిస్తున్నాడు.

ఎవరైతే నా పరిచర్యలో నాకు తోడుగా ఉంటారు అనుకున్నానో వారందరూ నాకు దూరమయ్యారు. ఎన్నో అవమానాలు, తృణీకరణలు, అపనిందలు నేను ఎదుర్కొన్నాను. నీవు పరిచర్యకు పనికిరావు, అని పలికిన వారు అనేక మందిని నా జీవితంలో నేను చూసాను, " ఏ శరీరియు దేవుని యెదుట అతిశయింపకుండునట్లు, జ్ఞానులను సిగ్గుపరచుటకు లోకములో నుండు వెర్రి వారిని దేవుడు ఏర్పరచుకున్నాడు. బలవంతులైన వారిని సిగ్గుపరచుటకు లోకములో బలహీనులైన వారిని దేవుడు



ఏర్పరచుకున్నాడు . ఎన్నికైన వారిని వ్యర్థము చేయుటకు, లోకములో నీచులైన వారిని, తృణీకరింపబడినవారిని, ఎన్నికలేని వారిని దేవుడు ఏర్పరచుకొనియున్నాడు" అని 1కొరింథీయులకు 1: 27-29 లో వ్రాయబడిన వాక్యము ప్రభువు నా జీవితములో ఖచ్చితంగా నెరవేర్చారు. ఏ వేదిక మీద ప్రసంగించుటకు నేను ఎంతమాత్రము ఒప్పుకోలేదో, అదే వేదిక మీద ప్రభువు నన్ను బహు బలంగా వాడుకుంటున్నారు. భయంకరమైన చీకటి శక్తుల మీద విజయాన్ని ప్రభువు నాకు అనుగ్రహించాడు. " ఈ బండమీద ( నా మీద ) నా సంఘమును కట్టుదును. పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువ నేరవని " మత్తయి సువార్త 16:18లో వ్రాయబడిన వాక్యమును ప్రభువు నాజీవితములో నెరవేర్చుచున్నాడు.

ప్రకటన 12:11 లో వ్రాయబడిన " గొర్రెపిల్ల రక్తమును బట్టియు, తామిచ్చిన సాక్ష్యమును బట్టియు వానిని (అపవాదిని) జయించియున్నారు, మరణము వరకు తమ ప్రాణములను ప్రేమించినవారు కారు " అను వాక్యము నా పరిచర్యకు ఆధారము. నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తు చావైతే లాభము అని చెప్పే గొప్ప ఆధిక్యతలోనికి ప్రభువు నన్ను నడిపించారు. ప్రభువు నందు విశ్వాసముంచుట మాత్రమే కాదు కానీ, ఆయన కొరకు శ్రమ అనుభవించుట నా భాగ్యమని నేను ఎంచుకుంటున్నాను.

నన్ను తృణీకరించిన వారిని, నా వెనుక నా గురించి చెడు మాటలు మాట్లాడుచున్న వారందరీ క్షమించుట ప్రభువు నాకు నేర్పించారు. నా పరిచర్యలో సహకరించుటకు, నన్ను ప్రేమించుటకు ఎంతో మంది సహోదరి, సహోదరులను ప్రభువు నాకు అనుగ్రహించారు. అన్నిటి కంటే ముఖ్యముగా సువర్ణము వలే అగ్నిలో కాల్చి నన్ను ఆయన స్వరూపములోనికి ప్రభువు మార్చుకున్నారు.

ప్రభువు మా పెద్ద కుమార్తె జీవితము లో గొప్ప కార్యములను చేసారు. విద్యాభ్యాసము ముగించిన తరువాత, మంచి ఉత్తముడైన దైవసేవకునితో ఆమెకు ప్రభువు పరిశుద్ధ వివాహమును జరిగించెను.

ప్రభువు వారిని ఆశీర్వదించి ఒక కుమార్తెని, కుమారుడుని అనుగ్రహించి దీవించెను. మా చిన్న కుమార్తె తమ విద్యాభ్యాసమును ముగించుకొని సాఫ్ట్ వేర్ ఇంజినీరుగా క్యాంపస్ సెలక్షన్ లో సెలక్ట్ అయి ఉద్యోగము చేయుచున్నారు. నా భర్తగారు కూడా దేవుని సేవచేయుచూ ప్రభువు కొరకు వాడబడుచున్నారు.

దేవుని సేవ ఎప్పటికీ ఒక పూలబాట కాదు. సువర్ణమును అగ్నిలో కాల్చి

ఆభరణముగా మార్చినట్లు ప్రభువు ఇబ్బంది కొలిమిలో మనలను కాల్చకుండా ఎంతమాత్రమూ ఆయన పరిచర్యకు ఆమోదించడు. అనేక మారుమూల గ్రామాలకు ప్రభువు నన్ను తీసికొని వెళ్లారు. అనేక అవరోధములు మరియు వ్యతిరేకతల మధ్యలో నేను పయనిస్తున్నప్పటికీ ప్రభువు నన్ను ఎన్నడూ చేయి విడువలేదు. అన్నిటి కన్నా ముఖ్యముగా అపవాది యొక్క ప్రలోభములకు లొంగకుండా ఆత్మబలముతో ఆయన నన్ను నింపుచున్నాడు. గత రెండు సంవత్సరములు కరోనా కాలములో, కూటములు లేకపోవుట వలన సమయమును వృధా చెయ్యకుండా ప్రభువుతో వ్యక్తిగత సంబంధము కలిగి యుండుటకు ప్రభువు నాకు సహాయము చేసారు. ఈ సమయములో ఎంతో మంది కరోనా రోగుల కొరకు ప్రార్థన చేయుటకు ప్రభువు అవకాశము కల్పించారు. ప్రభువు వేలకొలది ప్రజలను స్వస్థపరిచారు, చీకటి శక్తుల నుండి విడుదల చేసారు.దేవుని నామమునకు మహిమ కలుగును గాక.

నా సాక్ష్యము ద్వారా, అనుభవము ద్వారా నేను మీ కిచ్చే సందేశము ఒక్కటే. ఈ లోకంలోనికి మనల్ని దేవుడు మంచి ఉద్దేశముతో తీసుకొనివచ్చారు. ప్రతి ఒక్కరి పట్ల ప్రభువు ఖచ్చితంగా ప్రత్యేకమైన మంచి ఉద్దేశములు కలిగి యున్నాడు. మనుషులు మిమ్మల్ని తృణీకరించినంత మాత్రమున కృంగి పోవద్దు. తృణీకరించబడిన రాయిని తలరాయిగా మార్చే శక్తి మన పరమ కుమ్మరికి ఉన్నది. ఎన్నడూ నిరాశపడవద్దు. క్రీస్తుని తన స్వంత వారితో సహా అందరూ తృణీకరించారు. మనకు కూడా కొన్నిసార్లు క్రీస్తు నడిచిన బాటలో నడచుట తప్పదు. ఈ భూమి మీద ఏ మానవుడినీ అనుకరించ వద్దు. క్రీస్తు జీవితమే మనకు మాదిరికరము. క్రీస్తుని పోలి నడచుట మన అంతిమ లక్ష్యము. తగ్గింపు, వినయ విధేయతలే మన ఆయుధములు. ఎంతగా దేవునికి లోబడతామో అంతగా ప్రభు మనలను వాడుకుంటాడు. ఎంతగా తగ్గించు కుంటామో అంతగా హెచ్చించబడతాము. దేవుని నామమునకు మహిమ కలుగును గాక !



## 6. యోగ్యుడను కాను, జ్ఞానిని కాను గాని నన్ను ప్రత్యేక ఉద్దేశ్యముతో పుట్టించి అనేక భక్తుల సహకారంలో ఘనసేవ చేయు దైవసేవకునిగా నిలిపారు. దేవునికి స్తుతి కలుగు గాక

రెవ. డాక్టర్ సి. హెచ్. సాల్మన్ రాజుగారు
మన్నాచర్చి, సూర్యాపేట
ఫోన్ నెం. 8184835617

"నీతి మార్గము అనుసరించి నడుచుకొనునట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రముల వలె నిరంతరము ప్రకాశించెదరు" – దానియేలు 12:3

**పరిచయం :**

దేవుని నామమునకు మహిమ కల్గుగాక. యేసు ప్రశస్త నామములో మీకు వందనములు శుభములు తెలియజేయుచున్నాను. నా పేరు సాల్మన్ రాజు. నేను దేవుని సేవకుడిగా పాస్టరుగా సూర్యాపేట మన్నా చర్చిలో పని చేస్తున్నాను. ప్రత్యేక సందర్భములో నా జీవితానుభవాలు, అనగా ప్రత్యేక మేలులు దేవుడు నాపట్ల జరిగించినవి వివరించాలని ఆశిస్తున్నాను. నన్ను ఏ రీతిగా సేవకు పిలిచారో, నా జన్మము, నా జీవిత గమనము తెలియజేస్తాను. జగత్తు పునాది వేయబడకముందే నేను తల్లి గర్భంలో రూపించబడక ముందే నన్ను ఏర్పాటు చేసికొన్నారు. 1963లో జన్మించాను. నా సాక్ష్యము ప్రార్థనాపూర్వకంగా వివరించగలను.



**బాల్యము :**

నేను బాల్యంలో తుని అనే పట్టణము వద్దనున్న పాతేరు గ్రామంలో జన్మించాను. నా తల్లిదండ్రులకు కుమార్తె తర్వాత యిద్దరు కుమారులు కల్గినను మరణించగా రోదించారు. మరొక కుమారుడు పుట్టగా దేవదాస్ అని పేరు పెట్టారు. దేవదాస్ పుట్టాక మరొక బిడ్డ మరణించాడు. పాస్టరమ్మగారు పరంజ్యోతమ్మగారు భర్తగారు జాన్ 1990వ సంవత్సరంలో ఉండేవారు.

రంగూనులో జీవించు వాస్తవ్యులు. రంగూను నుండి పోలీసుగా

ఉండేవారు. వారు క్రీస్తును తెలిసికొని భార్య ద్వారా రక్షణ పొందారు. పోలీసు ఉద్యోగం మానుకొని సేవలో లీనమయ్యారు. వారు కాలినడకతో యింటింటికి వెళ్ళి అందరి అవసరతలు తెలిసికొని ప్రార్థించేవారు. వారి పరిచర్యలో పాల్తేరు వచ్చి మా తండ్రికి తల్లికి సువార్త బోధించేవారు. మా తల్లిదండ్రులు ప్రప్రథమంగా వీరిద్వారా క్రీస్తును గూర్చి విన్నారు. పిల్లలు చనిపోతారనే భయంతో మా నాన్నకు 5గురు అన్నదమ్ములు, 3గురు అక్కాచెల్లెళ్ళు ఉండేవారు. ఒక కుమారునికి వ్యాధి కలుగగా ప్రార్థన ద్వారా స్వస్థపర్చారు.

మా నాన్నగారి తమ్ముడి సీమోను స్వస్థతను చూచాక తన బిడ్డల కొరకు ప్రార్థించాలని కోరుకున్నారు. యేసుదాసుగారు, పుష్పమ్మగారు నా తల్లి దండ్రులిద్దరూ క్రీస్తును నమ్మారు. నాకు అన్న ఉండేవాడు. యేసును నమ్మి మందిరానికి క్రమంగా వెళ్ళారు. బిడ్డలను కోల్పోకుండా శాపం పోవాలంటే దేవుని వాక్యం నమ్మి పాల్తేరు నుండి టౌనుకు వెళ్ళి వాక్యం వినేవారు. ఒక సందేశంలో దేవుడు యిచ్చిన దానిలో మగదానిని గొర్రె అయిన మనిషి అయినా సంతానం కూడా వాక్యం ఆధారంగా దేవునికివ్వాలని తెల్పారు. నా తల్లిదండ్రులు నమ్మారు. వారు ప్రార్థించారు. నేను తెలిసికొన్న సత్యమును బట్టి నాకు కుమారుని యిస్తే నీకే యిస్తామని అడిగారు. హన్నా మ్రొక్కుకున్నట్లు నా తల్లిదండ్రులు ఒక ఒప్పందము చేసికొని దైవజనులకు చెప్పారు. పాస్టరుగారు ప్రార్థించారు. నేను వారికి బిడ్డగా పుట్టాను. దేవుడు నా తల్లిదండ్రుల ప్రార్థన ఆలకించి నన్ను భూమి మీదికి పంపారు. మ్రొక్కుకున్నాక దేవునికిస్తే అన్న ఒక్కడే అయిపోతాడని మాటపై నిలబడలేదు. దేవునికి యివ్వకుండా ఆగిపోయారు.

గతంలో నా అన్నలు చనిపోయిన రీతిగా అదే రోగం నాకు సంభవించింది. దేవునికిచ్చిన మాట తప్పారు. నా తల్లిదండ్రులు కల్లు తీసి బ్రతికేవారు. ఇకమీదట కల్లు గీయను. నా బిడ్డ లేచి బ్రతికితే, వారికి నా బిడ్డను యిచ్చేస్తాను అని నిబంధన చేసికొన్నాడు. అద్భుతంగా నేను మంచం మీద లేను. నాన్న చేసిన శపథమును బట్టి ప్రభువు ఆలకించగా నేను ఆడుకొనుచూ నాన్నకు కన్పించగా ఆశ్చర్యపడి స్తుతించాడు. నాన్న క్షమాపణ ప్రార్థన ఫలించింది. అందరూ ఆశ్చర్యపడ్డారు. దేవుడిస్తే సేవకిస్తామని చెప్పి మాట తప్పాము. మరలా తప్పు క్షమించి ఈ బిడ్డను బ్రతికించాడు. యిపుడు సేవార్థం యిస్తానన్నట్టు యిచ్చేశాడు. నన్ను పెంచిన తల్లిదండ్రులు ఏలీ యింటికి సమూయేలు అప్పగింపబడిన రీతిగా ఈ తరంలో ఆయన కథ వలె జరిగింది.

దాదాపు 40 గ్రామాలలో అద్భుత సేవ జరిగించి వేలాది మందికి రక్షణ



కల్పించారు. నన్ను కన్నతల్లి వలె పరంజ్యోతి అమ్మగారు గొప్ప ప్రేమ పంచి యిచ్చారు. అన్ని అవసరాలు చక్కగా తీర్చేవారు. నేను ఏనాడు వారి ప్రేమ మరువలేను. 15 సంవత్సరాల వరకు దైవభక్తిలోనే పెరిగాను. కొన్నిసార్లు ఆలస్యంగా యిల్లు చేరేవాడిని. తల్లి ప్రార్థించేవారు. నాన్న నన్ను కొట్టేవాడు. క్రమము నేర్పేవారు. బైబిలు తర్ఫీదుకు పంపే వయస్సు వచ్చింది. బావగారు మర్రి దానియేలుగారు తండ్రి సేవ చేయలేనపుడు బావగారు మన్నా మినిస్ట్రీస్‌లోనే సేవ చేసారు. నాకు బైబిలు ట్రయినింగ్‌కు వెళ్ళడం యిష్టంలేక 1979లో హైదరాబాదు పారిపోయాను. యింటింటికి తిరిగి వారి కానుకలతో జీవించాలనే అనాలోచన ఉండేది. మరొక రీతిగా జీవించాలని ఆశించాను. నా లోక సంబంధమైన స్నేహితుల ద్వారా లోకం నన్ను బలవంతం చేసేది.

ఏ నిర్ణయము తీసికోలేక పోయాను. స్వేచ్ఛగా ఉండాలి ఆనందంగా లోకంలో అనుభవించాలనే ఆలోచన కల్గింది. సికిందరాబాదు నుండి హైదరాబాదు కాలినడకన చేరాను. ఆకలి, చలి, ఒంటరితనము అనుభవించాను. హొటలులో పని చేస్తానని వెళ్ళి చేయలేక బాధపడ్డాను. బెత్లేహేము వంటి రొట్టెల యిల్లు వదిలానా అనిపించింది.

డ్రయివింగు నేర్చుకున్నాను. ఆ తర్వాత నాగపూరు, చెన్నై వెళ్ళాను. అపుడు 16 సంవత్సరాల వయస్సులో ఉన్నాను. దొంగచాటుగా రైలు ఎక్కాను. దొర్లి పడ్డాను. రైలు దూకేసాను. ఎవరో నన్ను ఆస్పత్రికి తీసికెళ్ళి డబ్బులిచ్చారు. నా చేయి విరిగింది. 3 రోజులున్నాను. సిమెంటు కట్టు వేసారు. టికెట్టు కొని యిల్లు చేరగా పరంజ్యోతి అమ్మగారు బిగ్గరగా ఏడ్చి చేర్చుకొని నన్ను వదిలి పెట్టలేదు. చాల ఆదరించి ఆమెతో పరుండజేసి కొన్నది.

దేవుడు నిన్ను వదిలి పెట్టలేదు. సేవ తప్ప వేరే పని చేయరాదు. నీకు బుద్ధి రావాలని మరణానికి అప్పగించలేదు. అని రోజూ ప్రార్థిస్తూ హితోపదేశం చేసేది. దేవుడు నిన్ను కనిపెడ్తున్నాడని చెప్పేది. అమ్మా, నీవు చెప్పినట్లే చేస్తానన్నాను. నన్ను బైబిలు స్కూలుకు పంపాలని వారు ప్రయత్నించారు. నాకు 17 సంవత్సరాల వయస్సులో పిలుపు లేకపోయినా వారు బాధపడతారని నేను బైబిలు తర్ఫీదుకై బైబిలు స్కూలుకు వెళ్ళాను. అక్కడ ట్రయినింగుకు వచ్చానన్నాను. బిషప్ స్పర్జన్‌రాజు గారి ద్వారా ఉపదేశాలు, బోధలు నేర్చుకొన్నాను. దైవిక విద్యా బోధన నేర్పారు. నేను మధ్యలో వెళ్ళిపోదలిచాను. కాని అక్కడే మొదటిగా ఒక శనివారం ప్రార్థనలలో ఫిలిప్పుగారు

పెద్దవారు ప్రార్థనాపరులు పరిశుద్ధ కూటం నడిపించేవారు. ఆ రోజు దేవుని ఆత్మ బలంగా దిగింది.

నా పాపాలన్ని ఒప్పింపజేసాడు. చాల కన్నీరు కార్చాను. ఆత్మ నింపుదల కల్గింది. నాలో బరువు పోయింది. వాక్యం బాగా నేర్చుకో దలిచాను. తర్వాత బాప్తీస్మం తీసికొన్నాను. నాకు పిలుపు సమర్పణ లేకుండా బైబిలు ట్రయినింగుకు చేరాక గొప్ప అనుభవాలు పొందాను. ఆ తర్వాత యింటికి వెళ్ళగా బావగారు నీటి బాప్తీస్మం యిచ్చారు. ఇక దేవుని చేతి నుండి పారిపోలేదు. కన్న తల్లిదండ్రులు అడిగితే నేను పుట్టాను. దైవజనులు శ్రద్ధగా పెంచారు. స్పర్జన్‌గారి వద్ద 1982 సంవత్సరం ట్రయినింగు పూర్తి చేసాను. కారల్ కోమానపల్లిగారికి బావగారు స్నేహితులు. విశాఖ పట్నంలో నిర్మాణం దగ్గర నన్ను పెట్టారు. తర్వాత మంగవరంలో మందిరం కట్టిన 1986లో ఎలిజబెత్తుతో వారి వివాహం జరిగింది. నా తల్లిదండ్రులు కట్టిన మందిరంలో 4సం. ఒంటరిగా సేవ చేసాను. నా సేవలో నా భార్య ఆమె బాగా పాటలు పాడేది. ఆమె ఆరాధన ద్వారా సేవ వృద్ధి అయింది. 22 సంవత్సరాల వయసులో అమలాపురంలో 5సం. సేవ చేసాను.

షారోను కారల్‌గారు ప్రేమగా చూచారు. పాప పుట్టింది. షారోను అని పేరు పెట్టాము. మరొక కుమార్తె మేరీ లిలియన్. మూడవ కుమార్తె నిచ్చారు. తర్వాత కుమారుడు పుట్టి 28సం. గడిచాయి. ఏమి చేయలేడు, నడువలేడు, మాట్లాడలేడు. అలా పుట్టిననూ బాధ పడలేదు. మా పరిచర్యలో అతని రాక ద్వారా సేవను బట్టి మార్చాడు. కష్టం వెనుక ఆశీర్వాదం సంతోషం దాచి యిచ్చాడు. బాబుకై ప్రార్థించండి. ఎన్నో మెళకువలు సేవలో తెలిసికొన్నాము. రేచెల్ జ్యోతి, ఎర్నెస్టు కోమానపల్లి గారు మమ్ములను చూచారు. అక్కడ నుండి సూర్యాపేటలో సేవ వుందని పిలిచారు. సేవలేని ప్రాంతం చేరాము. చిన్న పిల్లలతో ఆ ప్రాంతం చేరాము. కీబోర్డు, గిటారు నేర్పాలని ఆశించాను. వారిని భయభక్తులతో పెంచాను. షారోను మేరీ లిలియన్ కీబోర్డు వాయించుట. చిన్న పాప డ్రమ్స్ వేసేది. కారు నడుపుట వాయిద్యాలు వాయించే తలాంతులు కల్గి వున్నారు.

షారోనుకు ఫిలిప్పుగారు పాటలు బాగా పాడే వ్యక్తితో వివాహం చేసారు. ప్రప్రథమంగా వచ్చిన సంబంధాన్ని చేసాము. మేరీలిలియన్‌కు డిగ్రీ పూర్తి కాగానే 20సం.లో సంబంధాలు వచ్చాయి. జె.కె. క్రిష్టాఫర్ సంగీత రత్న గారితో వివాహం చేసాము. సంగీత దర్శకులు. యిద్దరు కీబోర్డు వాయించే తలాంతు గలవారు. అందరినీ



దేవుడూ వాడుకుంటున్నారు. హేనజోయిస్ నిస్సీ, ఎం.బి.ఎ చదివింది. శ్రీకాకుళం జాన్ గోడీ గారు లిడియా గారి కుమారునితో వివాహం చేసాము. కీస్టోన్ చర్చిలో అద్భుత పరిచర్యలో జోయల్‌గార్ని వాడుకుంటున్నారు.

సువార్త, సంగీత పరిచర్య ద్వారా వారి స్వరాన్ని అభిషేకించారు. ఆశతీర, చిరకాల స్నేహం, నీ రాజ్యం, సంతోష వస్త్రము ప్రేమకు ప్రతిరూపం యేసే, 20పైన ఆల్బమ్స్ చేసాము. 5మంది మనుమలు, మనుమరాళ్ళ నిచ్చారు. వారు పాడుచున్నారు. వరాలనిచ్చారు. నా ప్రతి ఆశీర్వాదాల వెనుక దేవదూతల వలె దైవ జనులను వాడుకొన్నారు. నా పిల్లలు సత్యము ననుసరించి నడుచుకుంటున్నారన్న వార్త మాకు ఆనందం. వారంతా దేవుని మహిమ పర్చుచున్నారు. సూర్యాపేటలో పెద్ద మందిరము నిర్మించుటకు ఎర్నెస్టుగారు రేచెల్ అమ్మగారు సహకరించారు.

ప్రతికూల పరిస్థితుల్లో సేవ చేయాలని బెదిరింపుకు భయపడగా రేచెల్ అమ్మగారు అక్కడే ఉండమన్నారు. పెద్దల సలహా పాటించేవాడిని. అనేక వందల మందిని రక్షణలోనికి నడిపించాను. మమ్ములను ప్రోత్సహించిన దైవజనులకు నా కృతజ్ఞతలు. అందరికీ వందనాలు. స్పర్జన్‌గారు, కారల్ కోమానపల్లిగారు చాల ప్రోత్సహించారు. మమ్ములను ముందుకు నడిపించి గుర్తింపునిచ్చారు. బిషప్పు మహంతిగారితో కలిసి విశాఖలో సేవ చేసాను. ఎంతోమందితో కలిసి సేవ చేయు నాయకులతో, మన్నా అధికారులతో సేవ చేస్తూ ధన్యతనిచ్చారు. ఆయనకే స్తుతి మహిమ కల్గు గాక. నేటికి సూర్యాపేటలో 40సంవత్సరాలు, సేవ చేయు కృపనిచ్చారు. కాలేబు శక్తినిచ్చారు. నా భార్య సహకారం ఉంది. చివరిగా దేవుడిచ్చిన ఆత్మలు సేవను బట్టి స్తుతిస్తూ, ప్రార్థిస్తున్నాను. ఆమెన్.

# 7. బాల్యము నుండి భక్తిలో పెరిగాను. సంగీతం పట్ల ఆసక్తితో అన్ని వాయిద్యాలు వాయించే సమర్ధత గల తలాంతుల కల్గి ప్రాణాపాయములో లోకంవైపు చూడరాదని నమ్మి స్వస్థత పొందగానున్నాను

బ్ర. క్రిస్టోఫర్ జె.కె.
మ్యూజిక్ డైరెక్టర్, హైదరాబాద్
ఫోన్ నెం. 9849128143

**"ఒక తల్లి వానిని ఆదరించినట్లు నేను మిమ్మును ఆదరించెదను. యెరూషలేములోనే మీరు ఆదరించబడెదరు" – యెషయా 66:13**

**పరిచయం :**

ప్రభువు నామములో అందరికీ వందనాలు. నా పేరు క్రిస్టోఫర్ జె.కె. మ్యూజిక్ డైరెక్టరుగా నున్నాను. నాకు బాల్యము నుండి సంగీతమంటే చాల యిష్టంగా ఉండేది. మంచి క్రైస్తవ కుటుంబమున జన్మించాను. మా నాన్నగారు సంగీతంలో ఆ పరిచర్యలో ఉండేవారు. ఆదివారం సంఘంలో సంగీతం నాన్నగారితో పాటలు, వాయిద్యాలు వాయించు పరిచర్యలో లీనమయ్యే వారము. నాన్నగారి ప్రోత్సాహం అధికంగా ఉండేది. నేను బాల్యంలో 2 సంవత్సరముల వయస్సులో మరణకరమైన రోగంలో అతి ప్రమాదస్థితికి చేరానట. నా తల్లిదండ్రులు శ్రీ జె.కె. ప్రసన్నకుమార్‌గారు, అమ్మగారు కృపమ్మ గారికి నేను జ్యేష్ఠ పుత్రుడను. వారు చాల భక్తి గలవారు. వారు శ్రద్ధగా ప్రార్థించేవారు. ప్రమాదస్థితిలో వారు ప్రార్థించారు. "ప్రభువా, యీ బిడ్డను మాకిమ్మని మేము అడుగలేదు. మీరే మాకు ప్రేమతో దయ చేసారు. మీకే వందనాలు. నేడు చాల ప్రమాదస్థితికి చేరాడు. మీ చిత్తమయితే బ్రతికించండి. లేనిచో మీ సన్నిధికి చేర్చుకొనండి. మీరు బ్రతికిస్తే నీ సేవలో వాడుకొనండి". యీ ప్రార్థన ఆలకించి నన్ను బ్రతికించారు. నాకొక తమ్ముడున్నాడు. నా తలాంతులను బాల్యంలో నాన్నగారితో కలిసి చర్చిలో వాడబడిన రీతిని బట్టి బహుగా దీవించారు. దేవునికి అసాధ్యమైనది లేదు. ఆయన సేవ చేయాలని మా తల్లిదండ్రుల ఆశయంగా ఉండేది. నా పట్ల దేవునికి గొప్ప ప్రణాళిక ఉన్నది. నా విద్యాభ్యాసం కొనసాగే రోజుల్లో సభలలో డ్రమ్స్ వేసేవాడిని.





కీబోర్డు వాయించేవాడిని. ఒక సందర్భంలో హైదరాబాద్‌లో కీబోర్డు వాయించిన ప్రతిభను గమనించి నన్ను ప్రశంసించి అక్కడే ఆపివేసారు. చాలా అద్భుతంగా వాయిస్తున్నావు. ఏదో అసాధారణమైన సృజనాత్మకత నీలో ఉంది. ఆ మాట విని భయపడ్డాను. నేను ఎక్కడా నేర్చుకోలేదు. చిన్న సంఘంలోనే వాయించాను. వాడబడ్డాను. మీటింగ్స్‌లో దేవుని ఘనపర్చాను. విడిగా సెక్యులర్ మ్యూజిక్‌లో పని చేయగలనా అని భయపడ్డాను. మ్యూజిక్ ఎంతైన వరం. డివైన్, ఆధ్యాత్మికతతో కూడినది. అందరూ ఆనందించేది. తప్పు లేదని నమ్మించారు. ఎందరో డాక్టర్లు థెరపీగా మ్యూజిక్‌ను వాడుతున్నారు. గొప్ప మ్యూజిక్ డైరెక్టర్లు సమక్షంలో కీబోర్డు ప్లే చేయాలని కోరారు. ఆ ప్రేరేపించిన రీతిని బట్టి చాల బిజీగా ఉండే డిమాండ్ వచ్చేరీతిగా వాడబడ్డాను. దేవుని భక్తిని వీడలేదు. సంఘములు దర్శించుట మానలేదు. 2000 నుండి 2008 వరకు అన్ని ఆల్బమ్స్ చేస్తూ కొనసాగాను.

లిలియన్ అనే మంచి గాయనితో వివాహం జరిగింది. 2009 సెప్టెంబరు 20న కుమార్తె జన్మించి, నా భార్య పుట్టింటికి వెళ్ళిన రోజుల్లో నా స్వేచ్ఛా జీవితంలో ఆల్బమ్స్ బాగా చేయుటకారంభించాను. భక్తికి దూరంగా ఆల్బమ్స్ లోకానుసారంగా నున్నాయని భక్తి గల నా భార్య గుర్తించి నన్ను సూటిగా ప్రశ్నించింది. "మనము విశ్వాసులము. మన తలాంతులన్ని దేవునికిచ్చి ఆయనను ఘనపరచి మహిమపర్చ వలసి యుండగా దానికి దూరంగా డబ్బు కొరకు సెక్యులర్ ఆల్బమ్స్ చేయుటకు లొంగవద్దని" వారించింది. వేరే మ్యూజిక్ విన్నది. అప్పటికీ హెడ్‌ఫోన్స్ వాడేవాడిని. మా యిద్దరి తల్లిదండ్రులు విశ్వాసులే. మనకు తగదని నా భార్య పదేపదే హెచ్చరించింది. 3 రోజులకు ఒక పాట పూర్తి చేయవలసి యుండగా నాకున్న సమర్ధత, ప్రతిభను బట్టి కేవలము 3గంటలలోనే ముగించగల్గే వాడిని. నా పనికై నాకు చాల ధనం చేకూరేది. లెక్కించలేనంత డబ్బు పొందాను. ఏ జేబులో ఎంత డబ్బు ఉందో తెలిసేది కాదు. ఎవరు తీసికుంటున్నారో గ్రహించేవాడిని కాదు. ఆ రోజుల్లో దేవుడు వాక్యం ద్వారా నన్ను హెచ్చరించేవారు. నాకున్న డబ్బు ఆశ బట్టి ఆదాయముండుట మంచిదనిపించింది. 2010లో దేవుని వాక్యం దర్శనం వచ్చింది.

యెష. 66:13. " ఒక తల్లి ఆదరించునట్లు నేను మిమ్ములను ఆదరించెదను". ఆదరణ అనేమాట స్వస్థపరచెదను అనే మాటలు వస్తే ఏదో రోగం రాబోతుంది. దేవుని ఆదరణ దాగి ఉంటుంది అని నమ్మక ముండేది. ఆ రోజుల్లో మా నాన్నగారు బలహీనస్థితిలో ఉండేవారు. ఆయన బ్రతకాలి, ఆరోగ్యంతో ఉండాలని బాగా ప్రార్థించేవాడిని. నా భార్య పాపతో నేనున్న హైదరాబాదు చేరింది. ఆ రోజుల్లో వాంతులు, విరేచనాలు వల్ల చాల నీర్సమయ్యాను.

**భయంకరమైన ప్రాణాపాయమెదుర్కొనుట :**

నా పని చేసే రికార్డు గది విడిగా ఉండేది. వినయ్, శ్రీను, సౌండు ఇంజనీరు నా దగ్గరకు వచ్చారు. చాల ప్రమాదంలో డిహైడ్రేషన్ వల్ల కళ్ళు తేలిపోసాగాయి. భయంతో దగ్గరున్న చిన్న ఆస్పత్రికి తీసుకొని వెళ్ళారు. నాకు ఏ మందూ ఇంజెక్షను పని చేయనందున, సెలైన్‌ను ఎక్కించుటకు నరాలు దొరకనందున మల్టీఫెసిలిటీ ఆస్పత్రికి తరలించారు. వారు ముందుగా పరీక్షించి, ఒకరోజు ముందుగా తెచ్చి వుంటే బ్రతికించే వారము చాల ప్రమాదస్థితికి చేరాడన్నారు. పల్స్ దొరకలేదు. వేరే ఆస్పత్రికి తీసికొని వెళ్ళినా బ్రతికే స్థితి లేదని యింటికి తీసికొని వెళ్ళిపొండి అన్నారు. నా స్నేహితులంతా బాగా ఏడ్చి ఏదో రీతిగా ప్రయత్నించండని అన్ని భాగాలలో మందు ఎక్కించే ప్రయత్నాలు చాల చేస్తూనే ఉన్నారు. బంధువులకు చెప్పండి. ఇక బ్రతుకడు అన్నారు. నా తల్లి, నా భార్య ప్రార్థించుటకారంభించారు. తెలుగు రాష్ట్రాలలో దైవజనులంత ఆసక్తితో ప్రార్థించారు. ఆ ప్రార్థన సమయంలో వెయిన్ దొరికింది. జ్యోతిరాజుగారు, మోజెస్ చౌదరి గారు రేచెల్ కోమానపల్లి గార్లు మోకరించి ప్రార్థించారు. ఆ ప్రార్థన శక్తి గలది. ఆ అన్య డాక్టరు ఆశ్చర్య పడ్డారు. ఈ క్షణం సూదులు ఎక్కుచున్నాయి. పల్స్ కూడా పునరుద్దీకరించ బడింది. ప్రాణం నాలో పోశారు. అన్ని రకాల వైద్యం జరగసాగింది. నాకు యిచ్చిన వాక్యం జ్ఞాపకం వచ్చింది. దేవుడే తల్లి వలె ఆదరించి మారగా ప్రాణంపోసి జీవితం యిచ్చారు. కన్నీటితో స్తుతించాను. ఆ రోజుల్లో నాకొక మేల్కొలుపు వచ్చింది. క్రీస్తు కొరకు మాత్రమే జీవిస్తూ, నా తలాంతులను మరే యితర ప్రోగ్రాములకు వాడరాదని చాల స్థిరంగా నిర్ణయించుకున్నాను. దీనివల్ల ఆర్థికంగా నాకు చాల లోటు కల్గింది. గతంలో ఏ సొమ్ము ఎంత వచ్చినా అది చిల్లు సంచిలో వేసినట్లు ఏదీ నిలకడగా ఉండేదికాదు. యిల్లు కట్టే ప్రయత్నంలో ఆ డబ్బులన్నీ వేరే పనులకు ఖర్చయిపోయాయి. సంఘం కొరకు జీవించుటకారంభించాక నేను ఆర్థికంగా క్షీణించే స్థితికి చేరాను. దేవుడు నమ్మదగిన దేవుడు. నేను నమ్మిన దేవుడు నమ్మకంగా దీవించు వాడని నమ్మాను. సమస్త మహిమ ఘనత దేవునికే కల్గుగాక. ఆర్థికంగా ఇబ్బందులు ఏర్పడ్డాయి. నాపట్ల అద్భుతం చేసి బ్రతికించారు. నా ప్రాణమిచ్చిన దేవుడు నా ఆర్థిక విషయాలు ఎట్టివైనా భరించగలనని తలంచాను. దుష్టుడు చాల శోధించాడు. ఎన్నో డబ్బులు వచ్చే ఆఫర్‌లు చాల వచ్చాయి. నేను ఒప్పుకోలేదు. నా తండ్రిని, మామగార్ని అడగదలచలేదు. నాకు చాల అవకాశాలు వచ్చాయి.

అన్ని సున్నితంగా తిరస్కరించి యేసు కొరకు మాత్రమే జీవిస్తాను, ఆయన కొరకే నా మ్యూజిక్ తలాంతును ఉపయోగించాలని దృఢంగా నిర్ణయించుకున్నానని



ధైర్యంగా చెప్పాను. నా స్టార్ మారిపోతుందని తెలిసినా నేటికీ ఆఫర్లన్నీ తృణీకరించిన తర్వాత కేవలము క్రీస్తు గూర్చి సాక్ష్యము చెప్పుటకు, క్రీస్తు పాటలకు మాత్రమే సంగీతం సమకూర్చి ఎందరివో మన్ననలు పొందు అవకాశం కల్గించిన దేవునికే స్తుతి కల్గుగాక. ఆర్థికంగా నిలబెట్టి దీవించారు. నాన్నగారు బాప్తీస్మం యిచ్చారు. ఎందరినో రక్షణలోనికి నడిపించారు. ఆ శ్రీనన్నగారి పరిచర్యలలోనే నేను మారుమనస్సు బాప్తీస్మమును యవ్వనకాలంలో తీసుకొని నమ్మకమైన విశ్వాసాన్ని నాటి నుండి నేటి వరకు కొనసాగిస్తున్నాను. నాన్నగారి వలె ఆత్మజాలరిగా ఒక్క ఆత్మనైనా సంపాదించే తృప్తి కావాలని ప్రార్థించేవాడిని.

దేవుని కొరకు ఎన్ని ఆత్మలను తెస్తే అన్ని కిరీటములు లభిస్తాయని నాకు తెలుసు. నా సాక్ష్యము విన్నవారు సి.బి.యస్‌లో చెప్పిన సాక్ష్యం అనేకులకు అందించాను. ఒక్క ఆత్మ కాదు అనేక ఆత్మల రక్షణకై నా సాక్ష్యమును ఉపయోగించారు. నాకసలు మాట్లాడుటకు వాక్చాతుర్యం లేదు. మ్యూజిక్ చేయగలను కానీ నా సాక్ష్యమును ఉపయోగించి నన్ను బలమైన ఆత్మ జాలరిగా మార్చుట నాకే ఆశ్చర్యం కల్గిస్తుంది. మీటింగ్స్‌లో కూడా నేటికీ సాక్ష్యం వివరించగలను. ఎందరినో నా ద్వారా ప్రభావితం చేయగల్గాను. మనము సామాన్యులమే గాని మనం నమ్మిన దేవుడు అసామాన్యమైన ప్రజ్ఞ, ప్రతిభ గలవాడు. మనము ఒక పద్ధతిలో ఒక క్రమములో ఒక ప్రణాళికలో జీవిస్తే దేవుని దీవెన సమృద్ధిగా మనకు లభిస్తుందని నమ్మండి. క్రీస్తు గొప్ప దేవుడు సర్వశక్తిమంతుడు.

గతంలో నేను ఒక గృహం కొనాలని చాల కోరుకున్నాను. కాని నేను పాటల ద్వారా సంపాదించిన సొమ్ముతో ప్రతి వస్తువు అన్ని వనరులు యథార్థంగా సంపాదించు కృపనిచ్చారు. నాకు లభించిన ప్రతి సొమ్ములో 10వ వంతు దేవునికిచ్చి ఆనందించాను. మంచి స్టూడియో దేవుడిచ్చారు. నేను నా భార్య అనేకచోట్ల ఆరాధన నడిపిస్తూ సాక్ష్యమిస్తూ మా విశ్వాసయాత్ర కొనసాగిస్తున్నాము. నా తల్లిదండ్రుల భక్తి జీవిత ప్రభావము నా ఆత్మీయ జీవితానికి బలమైన పునాదిగా పడింది. భక్తి గల విశ్వాసుల కుటుంబంలో గొప్ప పాటలు పాడు తలాంతుగల సొలమన్ గారి ముగ్గురు కుమార్తెలు షారోను సిస్టర్స్‌లో రెండవ అమ్మాయి లిలియిన్ నాకు దేవుడిచ్చిన గొప్ప దీవెనగా భావించి స్తుతిస్తున్నాను. మంచి బిడ్డలనిచ్చి దీవించారు. నమ్మకంగా యథార్థంగా జీవించు వారికి దీవెనలు మెండు అన్న వాగ్దానం నా పట్ల నెరవేరింది. ఈ నా సాక్ష్యము అనేకులకు మేలు కల్గాలని ప్రార్థిస్తున్నాను. ఆమెన్.

## 8. కటిక పేదరికంలో ఆత్మహత్య తప్పదని భావించిన నాకు తల్లికి క్రీస్తు విశ్వాసి ప్రేమ చూపి రక్షణ మార్గమునకు నడిపించారు. సేవ చేసి స్తుతిస్తున్నాను. నేడు అద్భుత దీవెన పొందాము.

అపొస్తలుడు సుధాకర్ ఆర్ గారు
ఇసుకపల్లి, కాకినాడ
ఫోన్ నెం. 9494817799

**"కష్టకాలమందు వారు యెహోవాకు మొఱ్ఱ పెట్టిరి. ఆయన వారి ఆపదలలో నుండి వారిని విడిపించెను" – కీర్తన 107:19**

### 1. పరిచయం:

ప్రభువైన యేసుక్రీస్తు పరిశుద్ధ నామమునకే మహిమ కల్గు గాక. గతంలో నా నివాసము తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ. మా నాన్నగారి పేరు రావుల సత్తెబాబు, అమ్మ భాగ్యవతి. తల్లిదండ్రులు హిందువులు. నా తల్లిదండ్రులు వంశపారంపర్యంగా వ్యవసాయ వృత్తి. హిందువులుగా జీవించారు. వ్యాపారాలు చేసేవారు. మోటారు ఫీల్డులో ఫోర్‌మెన్‌గా ఉండేవారు. నాన్నగారు నాస్తికుడు. అమ్మ విగ్రహారాధికురాలు. నేను ప్రథమ సంతానము. నాకు ఇద్దరు తమ్ముళ్ళు, యిద్దరు చెల్లెళ్ళు ఉండేవారు. నేను బాల్యం నుండి దేవుడెవరో తెలియక అమ్మద్వారా యిష్టంగా విగ్రహారాధన ఎక్కువగా చేసేవాడిని.



### 2. బాల్యం విద్యాభ్యాసము:

మా నాన్నగారు త్రాగుడు వ్యభిచారాలకు బానిసగా నుండి కుటుంబ వ్యవహారాలు పట్టించుకోలేదు. నానమ్మ, అమ్మమ్మ యింటి దగ్గర గడిపాను. నేను 7వ తరగతి వరకే చదివాను. 14వ సంవత్సరం నుండే పనులు చేసి యిల్లు గడిపేవాడిని. క్రీస్తు తెలియని సమయంలో చాల క్లిష్టంగా గడిపేవారం. మాకు భోజనానికి డబ్బులు లేక యింట్లో సామానులన్ని అమ్మి వేసే వారం. ఎక్కడ విగ్రహం కన్పించినా గుంజీలు తీస్తూ నమస్కరించి ప్రదర్శనలు చేస్తూ ఒక్కొక్క దేవతకు ఒక్కొక్క రంగు విభూదితో



బొట్టు పెట్టుకొనగా స్కూల్లో నన్ను పూజారి అనేవారు. కాని నేను క్రీస్తుకు ఈనాడు పూజారినయ్యాను.

అన్ని విగ్రహాల చరిత్ర తెలిసికొన్న తర్వాత అసలు సృష్టికర్త ఎవరు? భూమి ఆకాశాన్ని సూర్య చంద్రులను ఎవరు సృష్టించారో తెలిసికోవాలనే ప్రశ్న ఉండేది. నా మనస్సులో అన్వేషణ ఆరంభమయింది. ఆది 1:1 – "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృష్టించాడన్న" వాక్యం చదువగానే ఉప్పొంగిన ఆనందం కల్గింది. మన కోసం 19 కీర్తనలో వివరణ చాల ఆనందం కల్గిస్తూ బుద్ధిహీనులకు జ్ఞానం కల్గిస్తుందన్న మాట చాల నమ్మదగినది. దేవుని వాక్యంలో శక్తి జీవముంది. ఆ వాక్యం లభించుట గొప్ప ధన్యతగా మేము భావించాము. యేసుప్రభువు నామములో ప్రార్థించుట కారంభించాము. అయితే మా నాన్నగారికి దేవుడంటే అసలు యిష్టం వుండేది కాదు. మా బంధువులంతా మా నాన్నకు చాడీలు చెప్పగా ఈ మతంలోకి వెళ్ళవద్దని అన్నారు. కులాలకు, ప్రాంతాలకు విభిన్న దేవుడని గతంలో నమ్మాము గాని యేసుక్రీస్తు అందరికీ దేవుడని నమ్మాను. మేము అభ్యంతరపడలేదు. శ్రద్ధగా క్రీస్తును సేవిస్తూ ప్రార్థించుట మా నాన్నకు తీవ్ర కోపమునకు దారి తీసింది. మా అమ్మ రక్షణానుభవం ద్వారా రహస్యంగా బాప్తీస్మం తీసికొన్నది. తమ్ముడి ద్వారా రహస్యంగా బట్టలు నాన్నగారి షెడ్డులో దాచి బాప్తీస్మం పూర్తి చేసుకొన్నది. అమ్మ రహస్యంగా దేవుని సేవించేది. పెద్ద చెల్లి నాన్నతో చెప్పేసింది. నాన్న బైబిలు చింపి నా చేత పారవేయించారు. కొంత మైలుగుడ్డల సంచిలో దాచి పెట్టాము. బాత్‌రూమ్‌లో రహస్యంగా ప్రార్థించే వారం. గతంలో విగ్రహం చూచి ముద్దు పెట్టుకొని లేచే అలవాటుగా బైబిలును చూచి ముద్దు పెట్టుకొని లేచేవారం. ప్రతిరోజు క్రీస్తు ప్రేమ గ్రహించాము. దేవుడు చాల సమీపంగా ఉండి మా ప్రార్థనలన్నీ ఆలకించే వాడు. ఆయనను బాగా హత్తుకొని ప్రేమించి సేవించుట కారంభించే వారము.

మేమంతా మనస్సు నిండా క్రీస్తును గూర్చిన ఆలోచనతో ఉండే వారము. అమ్మ నేను మొదటగ నమ్మగా మిగిలిన వారంతా నమ్మారు. నాన్న నమ్మక పోవటమే గాక చాల శ్రమ పెట్టాడు. విగ్రహాలకు మ్రొక్కుమని, నదులలో మునగమనేవారు. ఆచారంగా చేసినా క్రీస్తు నామములో ప్రార్థించుకొనేవారం. నాన్న పగపట్టి చాల బాధించి చివరకు ప్రార్థించుట చూస్తే చాల క్రూరంగా హింసించేవారు. ఒకసారి నాన్న వస్తే చెప్పండని ప్రార్థిస్తూ ఉండగా మేము ఆటల్లో పడి నాన్న గూర్చి చెప్పలేదు. అకస్మాత్తుగా నాన్న చూడగా ప్రార్థన చేస్తూ కనబడిన అమ్మ జుట్టు కోసేశారు.

క్రీస్తును గాడిద మీద ఊరేగిస్తాను. నిన్ను, నీకు క్రీస్తును గూర్చి చెప్పిన టీచరుని కలిపి సిలువ వేస్తానని చాల అపవిత్రమైన మాటలతో గాయపరుస్తూ హింసకు గురి చేసేవారు. అన్ని మౌనంగా సహించింది.

ఒకరోజు వారం రోజులు ఊరు వెళ్తానని చెప్పినపుడు అమ్మ ఆదివారం చర్చికి వెళ్ళింది. యింటిప్రక్క పేరంటమునకు వెళ్ళిందని చెప్పి చాటుగా బొట్టు పెట్టి యిక్కడికే వెళ్ళిందని అమ్మను నాన్న కోపం నుండి తప్పించాము. అమ్మ చనిపోతే పిల్లలు క్రీస్తును నమ్మరని తలంచారు. ఉరిత్రాడు కట్టారు. నీకు నీవే ఉరి తీసికో. నేను చస్తే పిల్లలకు దిక్కుండరు అన్నారు. అమ్మ ఆస్పత్రికి వెళ్ళాలని అడిగింది. ఎందుకో నాన్న ఒప్పుకున్నారు. అమ్మ చిక్కి శల్యమై ఎముకల గూడుగా నున్నపుడు ఆ టీచరు చూచి చాల ఏడ్చింది. అమ్మ తన పరిస్థితి చెప్పి, చంపదలస్తున్నారని తెల్పింది. మూడు రోజులు గడువిచ్చారు. "భాగ్యం నీవా పని చేయకు. నీ పిల్లలను రక్షింపదలిస్తే పిల్లలను తీసికొని పారిపో. బైబిలులో క్రీస్తును చంప దలిస్తే ఐగుప్తుకు పారిపోయినట్లు వెళ్ళు తిరిగి వెళ్ళకు అన్నది. ఆ రీతిగా పారిపోక పోతే దేవుడు మమ్ములనీ స్థితిలో ఉంచేవారు కాదు. నాకు 21సం. తమ్ముడికి 15సం. మిగిలిన వారు చిన్నవారు. మేము అందరము కలిసి చదువుకొని పాస్టరుగారు మత్తయిగారిని చేరాము. ఆయన మమ్ములను సమూయేలుగారు ఎస్తేరు గారనే దంపతులకు పరిచయము చేసారు. ఆ సహవాసానికి వెళ్ళసాగాము. గతంలో కేవలము క్రీస్తు సువార్తను గూర్చి విన్నాము గాని పరిశుద్ధాత్మను గూర్చి స్పష్టంగా తెలిసికోగల్గాము. అన్య భాషలు, ప్రవచనాలన్నీ క్రొత్త అనుభవంగా భావించాము. నాకు వివరంగా చెప్పారు. ఒకసారి మత్తయిగారు మా యింటికి వచ్చారు. కొన్ని వాక్యాలు జ్ఞాపకం చేసికొని చెప్పేవారు. ఆయనకు చదువురాదు. నేను తమ్ముడు పని చేసి సంపాదించేవారము.

మత్తయి 7:21 వచనం మత్తయి పాస్టరుగారు చదవమన్నారు. నన్ను చదవమన్న వాక్యంలో ప్రభువా ప్రభువా అని పిలుస్తున్నారు కాని దేవుని చిత్తం చేయాలి.

యోహాను 3:4 - దేవుని చిత్తం చేయకపోవుట పాపము. నాలో త్రాగుడు సిగరెట్లు వంటి అలవాట్లు లేవు. నాన్న మాత్రమే పాపి అని తలంచేవాడిని. ఆయన చెప్పింది చేయుట లేదు గనుక నేను పాపినన్న గ్రహింపు వచ్చి జీడిమామిడి తోటకు వెళ్ళి ఏడ్చి పశ్చాత్తాపంతో ప్రార్థించాను. రక్షణ నిచ్చాడు. ఆనందమిచ్చాడు. ఆనాటి



నుండి ఆయన ఐశ్వర్యం చొప్పున మహిమలో మా అవసరాలు తీర్చుచున్నారు. రక్షణ తర్వాత పరిశుద్ధాత్మ కావాలని అడిగినపుడు ప్రార్థించమన్నారు. పరిశుద్ధాత్మకై పట్టుదలతో ప్రార్థించగా ఆత్మతో నింపబడ్డాను. అందరూ రక్షణ పొందారు.

### 4. నాన్నగారు దర్శించుట :

మేమంతా కట్టుబట్టలతో యిల్లు వదిలి వచ్చాము. దేవుడు సదా తోడుగా ఉండేవారు. మేము పనిచేసే కంపెనీలో ఒక సూపర్‌వైజరుగారు సిగరెట్టు తెమ్మన్నారు. మేము ప్రభువుని నమ్మాము గనుక అది ముట్టమన్నాము. అందరికి డబ్బులిచ్చాడు. మాకివ్వలేదు. ఆయన బండి స్టార్టు చేస్తూ మమ్ములను ఎక్కించుకొని హోటలుకు తీసుకెళ్ళాడు. తమ్ముడు మాత్రం ఏం కావాలో చెప్పాడు. అన్ని తెప్పించి తినమన్నాడు. మా డబ్బు ఖర్చుపెట్టి తిందామనేవాడు. నేను తీసికొని వెళ్ళి నా డబ్బుతో అమ్మ, మిగిలిన వారు భోజనం చేయుటకేమి ఉండదని తలంచి జాగ్రత్తగా తీసికెళ్ళే వాడిని. దేవుని నమ్ముకున్నారా? అని యజమాని అడిగి తన కోసం ప్రార్థించమన్నాడు. మాకు 200రూ. యిచ్చాడు. ఆనాటి నుండి ఎంతో దయగా చూసేవారు. యీ రీతిగా దేవుని దయతో మనుష్యుల దయతో కాపాడుచునే వున్నారు. మంచి మంచి జీవితాలనిచ్చి దీవించారు. సంతానమిచ్చారు. ఆశీర్వదించారు. ఒక 10 సంవత్సరాల వరకు బంధువులెవరికీ మా ఉనికి తెలియదు. పెదనాన్న కొడుకు కన్పించగా మా సంగతి తెల్పవద్దన్నాను.

మా మేనత్త కొడుకు ఎం.ఆర్.ఓగా వచ్చి చూచి నాన్నకు చెప్పాడు. నాన్న వచ్చాడు. "ఎవరిని గూర్చి అడుగలేదు. కాని క్రీస్తు పరిచారకు లయ్యారా" అన్నాడు. మరలా మా నాన్న వచ్చి సిగరెట్లు తెమ్మన్నాడు. తేము అన్నాము. 5సం. తర్వాత వచ్చాడు. మాతో ఉండమన్నాము. మాకు కుల బేధాలు లేవన్నాము. టీ కూడ తీసికోలేదు. మేము బంధువులతో కలిసి ఉండలేము. రెండుసార్లు వచ్చినా సరియైన ప్రేమ చూపలేదు.

### 5. సేవలో ప్రవేశము:

ఒకరోజు కంపెనీలో పని చేస్తూ వుండగా కరెంటు పోయింది. ఆఫీసు గదిలోకి వెళ్ళి ప్రార్థించసాగాను. "నా కుమారుడా, నీవు నా పని చేయి" అన్న స్వరం వినిపించింది. చర్చిలో ఎవరో అదే ప్రవచించారు. దేవుడు నా పని చేయాలని చెప్తున్నారన్నారు. అప్పటి నుండి నశించు ఆత్మల పట్ల భారం ఉండేది. బిచ్చగాళ్ళ

దగ్గరకు, గుడిసెలలో ఉండే వారిని సమీపించి సువార్త బోధించి ప్రార్థన నేర్పించి అవసరాలు గుర్తించి క్రీస్తు ప్రేమను కనపర్చేవాడను. వారి మాలలు త్రాళ్ళు తెంపి వేయించి రక్షణ బాప్తీస్మ విలువలను తెల్పేవాడిని. ఆ రీతిగా రెండు సంఘాలు కట్టాను. మా అల్లుడుగారు నడిపిస్తున్నారు. నేను సువార్త చేయుట మా పాస్టరుగారు అంగీకరించలేదు. మా పాస్టరు పైన పెద్దగా నున్న పాస్టరుగారు ఒకసారి దర్శించారు. ఆయనతో చెప్పించారు. మీకు రెక్కలు వచ్చి ఎగిరిపోతున్నా రన్నారు. నాకు అభ్యంతరం పెట్టినందున ప్రార్థించాను. ఆ రోజుల్లో సెమినెరీ పెట్టగా వారి సందేశాలలో సువార్త చెప్పాలి. ఆటంకం కల్గించరాదని విన్న మా పాస్టరుగారు చివరకు నేను చేయు సువార్తను సమ్మతించారు. బైబిలు కోర్సు చేయు అవసరత తెల్పారు. వారి ప్రోత్సాహంతో మన్నా మినిస్ట్రీలో బైబిలు కోర్సు దైవజనుడు స్పర్జన్‌రాజుగారి ఆధ్వర్యాన నడిపించబడిన సంస్థలో చేరాను. అది భీమవరము. తూర్పు గోదావరి జిల్లాలో ఉంది. అక్కడ నేర్చుకొనుటకు వచ్చిన వారిలో కొందరికి సరియైన మారుమనస్సు లేదు. మేము అక్కడే వుండేవారం. కొందరు ప్రముఖులు వచ్చారు. వారితో నా మనస్సులో మాట చెప్పి వారు విశాఖలో మిషనరీగా ఉంచమని కోరాను. అమ్మగారి అనుమతితో నేను, మా చెల్లి వారితో ఆ సంస్థలో చేరాము. విశాఖలో మాట తర్ఫీదు పొందాము. ఆ సంస్థ హెడ్ ఆఫీసు ఉత్తర ప్రదేశ్‌లోనే ఉండేది. ఆయా ప్రాంతాలకు సేవకు పంపేవారు. ఒక్కొక్క పట్టణంలో టీములో ఉండి సేవ చేసాను. ఉపవాస ప్రార్థనలో నుండగా నన్ను బయటకు రమ్మని ప్రభువు తెల్పారు. దేవుని పట్ల మా అమ్మకు చాల విశ్వాసముండేది.

దేవుడు మాకు చెప్తే వెళ్ళవచ్చునన్నారు. నేను చెల్లి వారణాశి నుండి వచ్చి ప్రార్థించాము. దర్శనాల ద్వారా సేవకు వెళ్ళునట్లు చెప్పాలని ప్రార్థించాను. ఒక స్థలంలో సేవకులు లేరు నన్ను వెళ్లమన్నారు. మా పాస్టరు ఇసుకపల్లిలో సువార్తకు ఎవరూ లేరు. ప్రార్థించాను. మీరు వెళ్ళవచ్చునని హెచ్చరించారు. దేవుని చిత్తము యిదేనని తలంచా ఆ వూరు వెళ్ళదలచి, ఆ పాస్టరు గారి కుటుంబముతో పాటు మా కుటుంబము కూడా ఇసుకపల్లిలో చేరి ఆ రాత్రి వాక్యబోధన చేయగా 31మంది రక్షింపబడి వారు కట్టుకున్న తాయత్తులన్నీ తీసి వేసుకున్నారు. మేమంతా ఆ మంచి సేవకై దేవుని స్తుతించి ఆనందించాము. త్రాగే చుట్టలు సిగరెట్లు పారవేసారు. ఆదివారము వస్తానని పనులు మాని వచ్చారు. అప్పటి నుండి అదే ప్రాంతం కాక చుట్టు ప్రక్కల ప్రాంతాలలో యాకోబు కిచ్చిన వాగ్దానము ప్రకారము నా సేవ తూర్పు,



పడమర, ఉత్తర, దక్షిణము వ్యాపింపజేస్తానన్న ప్రమాణం నా పట్ల నెరవేర్చారు. కాకినాడ నుండి వెళ్ళి ఇసుకపల్లి వచ్చి సేవ కొనసాగించాము. ఇసుకపల్లెలో యిళ్ళు అద్దెకు యివ్వరు. చాల పల్లెటూరు గనుక అక్కడ ఒక తాటాకు యిల్లు నిర్మించుకున్నాము. అక్కడ స్థిరపడ్డాము. నన్ను చాల మంది ఇసుకపల్లి సుధాకర్ అనేవారు. ఏది తెచ్చుకోవాలన్నా దూరమే. పిల్లలకు విద్యాభ్యాసం కోసం చాల కష్టపడేవారము.

## 6. ఇసుకపల్లిలో సేవ :

నా సాక్ష్యంలో కులము గాని యింటి పేరుతో గాని జీవించుటకిష్టపడలేదు. అలాగే ప్రార్థించుకున్నాను. ఒక్కొక్క పాస్టరుగారికి అక్షరాలలో ఊరు చూపించే వారు. నాకు ఈ ప్రాంతం తెల్పారు. పిఠాపురంలో ఒక యిల్లు అద్దెకు తీసికొన్నాము. యింట్లో ముగ్గు పెడ్తేనే యింట్లో ఉండాలన్నారు. పాస్టరమ్మ ముగ్గు పెట్టుట అన్యుల ఆచారం అన్నారు. క్రైస్తవుల యింటికి వెళ్ళాము. 400రూ యిల్లు చూపారు. తర్వాత 30 రూపాయల యిల్లు చాలు అన్నాము. ఒక నెల తర్వాత వస్తామన్నాము. ప్రార్థించుచునే వున్నాము. 10మంది పనివారితో పని చేయిస్తూ ప్రార్థనా గదిలో ప్రార్థించింది. మేఘాలు ఆపితే దేవుని సేవకులకు అద్దె తీసికొనని దేవుని ముందు ప్రమాణం చేసి దయ చూపారు. ఇసుకపల్లి దేవుడు సూచనగా చూపాడని అక్కడే ఉండిపోయాము. బస్సులు కూడా తిరగవు. శ్రమ అయినా అన్నిటిని వెళ్ళి తెచ్చుకోవలసి వచ్చినా పెద్ద మందను కట్టుటకు కారణం ఆ వూరంతా నాకు కావాలి దేవుని బిడ్డలు కావాలని ఆశించాను. పద్మ కుమారి అనే సోదరి మా యిల్లు కట్టుటకు సొమ్ము అందించారు. ఈ రీతిగా దీవించారు.

### నా బంధువులందరు లేనపుడు మా వివాహములు దేవుడు జరిగించుట.

మా వివాహాలు దేవుని దర్శనము ఆధారముగా జరిగినవి. 5 మందిని మంచి కుటుంబాలుగా కట్టాడు. దేవుడు చెప్పాడని వివాహాలకు ముందుకు వచ్చారు. నా బిడ్డలకు కులాంతర వివాహాలు చేయదలిచాము. కట్నం తీసికోలేదు. చెల్లెళ్ళకు యివ్వలేదు. మా అబ్బాయికి తీసికోలేదు. అందరూ సేవకుల కుటుంబాల్లోనే కుదిరాయి. ప్రేమ వివాహం కన్న దేవుని చిత్తానుసారంగా చేసికొంటేనే మేలు. యాకోబు ప్రేమ వివాహంలో కొనసాగలేదు కదా ! బాల్యంలో స్కూలుకు వెళ్ళే రోజుల్లో మీ ప్రార్థనలో పిల్లలను కూడా సేవకు ప్రోత్సహించరెందుకు? అని మా బిడ్డలు ప్రశ్నించేవారు. మా

కుటుంబాల్లో ఎవరూ సేవకులు లేరు. చాల దీనస్థితిలో నుండి ఎంతో శ్రద్ధ తీసికొన్నందుకు ప్రతిగా ఆయనకే సేవ చేయాలని నాకు అమ్మకు అదే ఆశయం. ఎన్నడో అమ్మ మమ్ములను చంపి ఆమె చనిపోవాలని తలంచింది. దేవుడే మమ్మును రక్షించారు. అందుకే అందరినీ సేవకే నడిపించాను అన్ని సేవల్లో ఘనమైన సేవ యీ పరిచర్య అని నమ్ముతాను. 32 మందిని మా ఊరినుండి సేవకు తర్ఫీదు చేసి పంపాను. అనేకులను ప్రోత్సహించే సేవ చేస్తున్నాను. తెల్ల బట్టలు ధరించుట అన్నం తినుట మానివేసాను. ప్రార్థన, సేవ, ప్రార్థన గోపురాలు కట్టించుట ఎందుకని ప్రశ్నించారు. సార్డిస్ సంఘ తెలుపు బల్లలు అని ఉంది. క్రీస్తుకు చేపలంటే యిష్టం. అది వండమంటాను. పైనున్న వాటినే మనస్కరించాలి. నాలో పరిశుద్ధత ప్రవేశించగానే విజ్ఞాపన ప్రార్థన కన్నీటి ప్రార్థన భారం నాలో పెట్టారు. మన దేశ రక్షణ చాల ప్రాముఖ్యమైనది. అందరినీ ప్రేమించాలి. దేవుడు సిద్ధపర్చిన రక్షణ అందరూ పొందాలని వాచ్ టవర్ కట్టాను. యాచన, కృతజ్ఞత, విజ్ఞాపన, ప్రార్థన మొదలగు నాలుగు గదులు కట్టించాను. ఏకాంత ప్రార్థనకై స్థలము ప్రత్యేకించాను. చర్చి నిర్మించాక పరిశుద్ధ ప్రార్థనా మందిరం అని పేరు పెట్టాము.

నా పరిచర్యలన్నింటిని కలిపి ఒక పేరు ఉండాలని ప్రార్థించగా ఒక గ్రాఫ్ కాగితంపై దైవ సన్నిధి అని వ్రాసి చూపారు. ఆ పేరు పెట్టి ఆ బేనర్‌పై పరిచర్యలు కొనసాగిస్తున్నాను ఈ తరంలో యవ్వనస్తులకు సందేశాలు యివ్వాలని ఆశిస్తున్నాను.

గత 34 సంవత్సరాలుగా సేవ కొనసాగిస్తున్నాను. గతంలో కలిగినదంతా యిచ్చి సేవ చేసారు. ఈనాటి వారు డబ్బు, స్థలాలు సంపాదన పట్ల ఆశ కల్గి యున్నారు. పరలోకంలో ధనం సంపాదించు కోవాలి. ఆత్మలను సంపాదించుట చాల ముఖ్యమైనది. ఎన్నిక లేని నన్ను దీవించి గొప్ప పరిచర్యను మంచి కుటుంబాన్నిచ్చి దీవించారు. నా జీవిత కాలమంత నేను నా కుటుంబము యెహోవాను సేవిస్తాము. ఆమెన్.



## 9. కన్నీటిలోయలో, కష్టాలలో కీర్తించి పాడే ధన్యత నిచ్చారు. బిడ్డలిద్దరి మరణము భర్తను కోల్పోయి ఒంటరినై క్రీస్తు మాట ప్రోత్సాహంతో సేవచేయు ధన్యతనిచ్చారు

**శ్రీమతి సుమ సునీల్,**
**రంప చోడవరం,**
**ఫోన్ : 9182033228**

**"నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడియున్నాను ఇకను జీవించువాడను నేను కాదు". గలతీ 2:20**

**1. పరిచయం :**



ప్రభువు నామములో నా స్వీయ సాక్ష్యాన్ని చదువువారికి శుభములు. నా పేరు సుమ వల్లభనేని నా స్వగ్రామము విజయవాడ సమీపాన గన్నవరం దగ్గర ఆతుకూరు నా భర్త కీర్తి శేషులు సునీల్ గారు ఆతుకూరు వాస్తవ్యులు, మా కుటుంబ స్నేహితులు మా నాన్న గారు కాకినాడలో ఉండేవారు, నాకు 2016లో వివాహమయింది. నేటికి 5 సంవత్సరాలయింది నేను ఎన్నడు నా సాక్షాన్ని పంచుకోలేదు ప్రముఖ దైవజనులు ఫిన్నీ అబ్రహాము గారు నన్ను ప్రోత్సహించారు.

**రంప చోడవరంలో నా భర్త కుటుంబ సేవ :**

నా భర్త సునీల్ గారి తల్లిదండ్రులు ఏజెన్సీ ప్రాంతాలలో సమీప గ్రామాలకు సువార్త అందించేవారు. ఆ ప్రాంతంలో ఎత్తైన కొండ ఉండేది ఆ దినాలలో నరబలి ఇచ్చేవారు సునీల్ గారి తాత గారు వారి పరిస్థితిని చూచి దు:ఖంతో ప్రార్థించి ఆ ప్రాంతంలో మందిరముతో పాటు సిలువను నిలుపు భారము వహించారు. ఆ దిన ప్రార్థనల ఫలితంగా ఆ ప్రాంతంలో నరబలి నిర్మూలమైనది. అందరము దేవుని స్తుతించాము. ఆ తాతగారు దేవునిలో 2009లో ప్రభువునందు నిద్రించారు. నా భర్త కాకినాడ పోర్టులో పని చేసేవారు. మా మామయ్య సంపూర్ణ సేవలో ఉండి నా భర్త కూడ సేవ చేయాలని ప్రార్థించేవారు హైదరాబాదులో ఉద్యోగం చూచుకోవడానికి ప్రయాణమైనపుడు ప్రభువు ఆయనతో మాట్లాడారు దేవుని కొరకు సంపూర్ణ సాధనంగా వాడబడాలంటే దేవుని స్పష్టమైన పిలుపు ఉండాలి. గతంలో నా భర్త సేవకు ఇష్టపడేవారు

కాదు, ప్రభువు పని చేయకుండా ఉంటే ఎలా దారికి తెచ్చుకోవాలో దేవునికి తెలుసు అని ప్రభువు మాట్లాడారు. ఆ మాట విన్నాక సునీల్ గారు పరిచర్యలో లీనమయ్యారు. అప్పుడాయనకు 19 సంవత్సరాల వయసు ఉండేది. నరమాంస భక్షకుల మధ్య మిషనరీలు ఎంతో మంది సేవ చేశారు. జాన్ పీటర్ గారు ఒకరు. అట్టి ప్రాంతంలో నా భర్త పనిని ఆరంభించారు. వారు మనుషులను పట్టుకొని వారి రక్తము తాగేవారు. ఆ తాతగారు తాటాకులతో కట్టిన మందిరములో ప్రార్థించేవారు. ఏకాంత ప్రార్థన చేయుటకు అనువైన స్థలము ఏడంతస్తుల ఎత్తులో ఉండేది. నా భర్త మరణం తరువాత ప్రభువు నాతో మాట్లాడారు.

ఫిలిప్పి 3:13,14 వెనుక ఉన్నవి మరచి ముందున్నవాటి కొరకు వేగిరపడాలి ఈ వాక్యం నాకు స్ఫూర్తిని బలాన్ని అందించింది. ఒంటరిగా 40 దినాలు ప్రభువుతో గడపాలని నిర్ణయించుకొని ముందుకు సాగాను దేవుని హస్తము తోడుగా ఉండేది. ఆ అనుభవం చాలా క్లిష్టమైనది అక్కడ దురాత్మలతో పోరాటము. లోపల ఉండేదాన్ని పౌలు ద్వారా మాట్లాడారు. ఇపుడు అనుభవిస్తున్న శ్రమలను బట్టి పరిచారకుడనైతిని అన్న మాట నాకు ధైర్యమిచ్చింది.

**నా భర్తతో నా జీవితం :**

నా వివాహం తరువాత ఏజెన్సీ ప్రాంతంలో సేవ యెడల ఇష్టమయితే ఉండేది గానీ అక్కడే నివాసముండాలని ఆశ లేదు 2016 వివాహం తరువాత 20 రోజులు కాకినాడలో ఉండి పరిచర్యకు నన్ను తీసుకొని వెళ్లారు. ఇల్లు తాటాకులతో చేయబడింది. దర్శనములో ఈ ప్రాంతం దేవుడు చూపించారు. ఇదే స్థలం చూపించారని ఆశ్చర్యం కలిగింది. ఆ తరువాత ఒక సంవత్సరానికి నేను గర్భవతినయ్యాను. నేను ఏజెన్సీలో ఉండగా నాన్న లారీ ప్రమాదములో మరణించి ప్రభువు చెంతకు చేరారు. నేను విజయవాడ చేరుకున్నాను. నాన్న సమాధి కార్యక్రమము తరువాత మరలా ఏజెన్సీ ప్రాంతము చేరుకున్నాను. నెలలు నిండాయి ఆరోజుల్లో గుఱ్ఱపువాతం వల్ల ప్రమాద స్థితికి చేరాను. నాకు మరణం తప్పదని అందరూ గ్రహించారు శరీరమంతా నీరు చేరింది. నా భర్త నన్ను రాజమండ్రి తీసుకెళ్ళారు. ఎవరూ ఆసుపత్రిలో చేర్చుకోలేదు కాకినాడలో చేర్పించాక నాకు నార్మల్ డెలివరీ అయింది పాప పుట్టింది. బిడ్డ చనిపోయింది. డాక్టర్లు చెప్పినట్లే తల్లి గానీ బిడ్డ గానీ బ్రతకదు అన్నారు. నేను బ్రతికినందుకు సంఘస్తులు దేవుని స్తుతించారు. తిరిగి ఏజెన్సీ ప్రాంతం చేరాను ఆ తరువాత 2 సంవత్సరాలకు తిరిగి గర్భవతినయ్యాను.



2017లో అన్నయ్య వచ్చి వాగ్దానమిచ్చి బాబు పుడతాడని చెప్పారు. నాకు ఆరోగ్యం సరిగ్గా లేనందున రాజమండ్రిలో ఉండమన్నారు ఆ ప్రాంతంలో జాన్ వెస్లీ మొదలగు సేవకులు ప్రార్థించి ధైర్యం చెప్పారు. మార్చి 5వ తేదిన డెలివరీ అవుతుందన్నారు. సునీల్ గారు ఆదివారం ఆరాధన అయిన తరువాత ఇంటికి వచ్చారు. ఒక సంవత్సరం దూరంగానే ఉన్నాము ఆ తెల్లవారు జామున ఆసుపత్రికి వెళ్ళాము. డాక్టర్లు పరీక్ష చేసి బేబి కదలుట లేదు అన్నారు సునీల్ గారితో బాబు లోపలే మరణించాడని చెప్పగా అందరూ ఆశ్చర్యపడ్డారు. పెద్ద ఆపరేషన్ చేసి 4 కేజిల బాబును బయటకు తీశారు. నా కడుపుపై పాట పాడితే కదులుతాడని భర్త అన్నారు. దేవుడిచ్చినా ఇవ్వకపోయినా దేవుని చిత్తమని చెప్పాను. నా భర్తగారు ఏడ్చారు. కడుపులో బిడ్డ విషపూరితమైంది ఆలస్యమైతే తల్లి మరణించేదన్నారు. నా భర్త ఆనందం హరించుట వల్ల చాలా దు:ఖ పడ్డాను. నేను ప్రార్థన చేస్తుండగా నా బిడ్డలిద్దరు అడవిలో సేవలో ఉన్నారు తోడుగా ఉండాలని ప్రార్థించుట చూచాను. ఆ ఉదయాన్నే నా భర్త నా పడక పక్కన పండుకొని మరొక దర్శనం చూసారు. ఎందరో జనసమూహం మధ్య మూలన నిలిచి ఉన్నట్లు చూచాను. ఇద్దరు స్త్రీలు నా దగ్గరకు వచ్చి పిల్లలు లేకపోయినా మీరు ధైర్యంగా సేవ చేస్తున్నారమ్మా అని చెప్పుట విన్నాను. నా భర్త మరణిస్తారని చాలా దు:ఖం ఆందోళనతో నా భర్తను లేపాను. మీరు చనిపోయారని నేను పరిచర్య చేస్తున్నాను అని తెలిపాను నాకు జరిగిన దర్శనాలు నెరవేరుతాయని చెప్పాను. అలాగయితే నీవు సేవ చేస్తావన్నమాట అని నవ్వారు. నిజానికి మా వివాహంలో చాలా ఆటంకాలు ఎదురయ్యాయి. వివాహం జరుగకూడదని, ప్రేమ వివాహమా అని అడిగేవారు కుదిర్చిన వివాహం అని చెప్పాను. సుమా నేను ప్రేమకు నోచుకోలేదు నీవు వచ్చాక ఎంతో ఆనందంగా తృప్తిగా సేవ సాగిస్తున్నాను. నాలుగు సంఘాలలో సేవ కొనసాగించగలుగుతున్నాను. నూతనంగా 6 సంఘాలున్నాయి నీ సపోర్టు గొప్పది. నీవు లేకపోతే నేను ఉండలేనమ్మా అని చెప్పి చాలా దు:ఖపడి కన్నీరు కార్చారు. అప్పటికీ బాబు మరణించి 7 నెలలు అయింది. నా భర్త 3 రోజులు మీటింగులు సిద్ధపర్చారు స్వంత ఇల్లు పట్టించుకొనేవారు కారు. ఆ ప్రాంతమంతా జీడిపప్పు తోటలుంటాయి, సంవత్సరానికి ఒకే పంట పండేది. చర్చి నిర్మాణము చేయాలని ప్రార్థించగానే ఆ పేద ప్రజలు ఒక్కొక్కరు పది ఇరవై వేలు విరాళాలు అందించేవారు. 2 లక్షల 50 వేలతో వస్తువులు కొన్నారు మరొక నర్సు లక్షలలో విరాళమిచ్చారు. నా భర్తకు ఆధార్ కార్డు కూడ లేదు ఆ రోజుల్లో కల వచ్చిన తరువాత మేము ఘోర ప్రమాదము ఎదుర్కొన్నాము.

## ప్రమాదములో నా భర్త మరణము :



నా భర్త తన కోసం ఖర్చు పెట్టేవారు కాదు వ్యవసాయం పట్ల ఆసక్తిగా ఉండేది. మాకొక గేదె ఉండేది. పాలు ఆయనే తీసేవారు. ఒక రోజు ట్రాక్టరుతో జనరేటరు తీసుకొని వెళ్ళే సమయంలో 70 కి.మీ దూరం వెళ్ళారు. ఆయన వెళ్ళేముందు సెప్టెంబరు 8వ తేది మంగళవారం తేరి చూస్తే మీ ముఖంలో కాంతి కనిపిస్తుందన్నాను. యవ్వనస్థులిద్దరిని తోడు తీసుకొని వెళ్ళారు. దారిలో అడ్డుగా చెట్టు ఉందని వేరే దారిలో రమ్మని అక్కడివారు సలహా ఇచ్చారంటా ఆ దారిలో వాగు నీరు చాలా పొంగుతుంది. రోడ్డుపై మట్టి ఉంది కింద నీరు ఉంది ట్రాక్టరుతో నడిపించుటకారంభించారు. ఫోను పక్క అబ్బాయికి అందించారట ట్రాక్టరు ఎదుటి చక్రం సాగిపోతుండగా ట్రాక్టరు దొర్లిపోయింది. సునీల్ గారు లోయలో పడి బండ మీద శరీరం తాకింది. ట్రాక్టరు ఆయన మీద పడింది ఆయనను బయటికి తీసుకొని వచ్చుట కష్టమయింది. ఆయనతో ఉన్న అబ్బాయి క్షేమంగా ఉన్నారు. ఆ ప్రమాద సమయంలో వర్షం వచ్చింది ఆకస్మిక మరణ వార్త నాకందించారు అవాక్కయ్యాను. ఆయన పడిన స్థలంలో ఆయనతో ఉన్న కుర్రవాడికి గాయమయిందంట. 4 కి.మీ పరుగెత్తి ఊరివారికి తెలిపారు. 50 మంది అక్కడికి చేరారు, తోడుగా వెళ్ళిన యవనస్థులు చాలా బాధతో ఏడుస్తున్నారు. నన్ను అభిమానించే అన్నయ్య చూచి సునీల్ గారు ఇక లేరమ్మా అన్నారు. యేసయ్యా అని అరిచాను. దయ ఉంచి నన్ను తీసుకొని వెళ్ళండని ఏడుస్తూ ప్రాధేయపడ్డాను. ఆయన శరీరం కనిపించలేదు గానీ చేయి కనిపించింది. వెస్లీ అన్నయ్య నాతో మాట్లాడి ధైర్యంగా ఉండమన్నారు నాకు అమ్మ అన్న వదిన కన్నా ముందు దైవజనుడికే చెప్పాను. నా స్వంత అన్నయ్య నా దగ్గరకు వచ్చారు. నా ఇద్దరు పిల్లలను కొల్పోయాను నాకు ఉంటానన్న నా భర్త లేరు నా పరిస్థితి ఏమిటి అని ప్రార్థించాను. నాకు ప్రజలతో సన్నిహిత సంబందాలు లేవు, కేవలం వివాహం అయి 5 సంవత్సరాలు అయింది. నాకు ఏమి చేయాలో అర్థం కావడం లేదు నిశ్చయముగా నేను నీకు తోడైయున్నాను భయపడకు అని వాగ్ధానమిచ్చారు. చాలా ఆటోలలో చర్చివారంతా వచ్చి చాలా మంది చేరారు. ఎవరు ఏడ్వవద్దు ఆయన పరలోకం చేరారు ధైర్యంగా ఉందాం అన్నాను. లోకుల మాటలు వింతగా ఉంటాయి గనుక పాస్టరు గారి భార్య పాపాల వల్ల ఇద్దరు బిడ్డలను కొల్పోయారు. పాస్టరు గారు మరణించారని చర్చించుట వెస్లీ గారు విన్నారు. ప్రభువా సమస్త ఘనత నీకే చెందాలని ప్రార్థిస్తునే ఉన్నాను. వెస్లీగారు మైకు తీసుకొని



ప్రపంచంలో ఘోర మరణము ప్రభువు పొందారని తెలుసు ఈ విధంగా మాట్లాడరాదు అన్నారు. నేను మైకు తీసుకొని అందరి సమక్షంలో నేను ఎక్కడికి వెళ్ళను నా మరణ పర్యంతరం చివరి శ్వాస విడిచే వరకు మిమ్ములను విడిచి పెట్టను అని చెప్పాను. నా స్వకీయులు నన్ను తీసుకొని వెళ్ళదలిచారు గానీ అన్ని వదులుకొని వచ్చాను ఇప్పుడన్నీ కొల్పోయాను విశ్వాసులతోనే మీ బిడ్డగా, అక్కగా, చెల్లిగా ఉంటానని ఏడ్చి చెప్పాను. దేవుని చిత్తంలో ఈ ప్రాంతంలో సమాధి జరగాలని నేను నా భర్త చెప్పుకున్నామని ధైర్యంగా తెలిపాను. చుట్టు పక్కల గ్రామాల నుండి నడిచి సమాధి కార్యక్రమాన్ని వీక్షించాలని ఏడుస్తూ వచ్చి ఆదరించారు. కరోనా సమయంలో ఎందరో వచ్చారని పోలీసులు కూడా వచ్చారు. నా మాటల్లో అందరిని ధైర్యపరుస్తూ నేను మిమ్ములను వదిలిపెట్టనని పదే పదే అభయమిచ్చాను. నాటికి నేటికి వారంతా చాలా ప్రేమతో చూసుకుంటున్నారు. వారింట్లో ఏది జరిగినా నాకు ప్రాధాన్యత ఇస్తున్నారు. నేను నా భర్తను శ్రమపెట్టి చంపానని ఇప్పటికీ కొందరు మానసికంగా గాయపరుస్తున్నారు. మరలా వివాహం చేసుకొని నా దారి నేను చూసుకోవాలని ఉచిత సలహాలిస్తున్నారు. నన్ను ప్రేమించిన నా ప్రభువు నాకు ధైర్యం ఇచ్చి నడిపిస్తున్నారు. నా భర్త చూపిన ప్రేమ, సేవ నేను చేయాలి నా 5 సంవత్సరాల అనుభవంలో భర్తకు సేవపై ఆసక్తి, అచంచల విశ్వాసం అంకిత భావం, సంఘస్తులపై ప్రేమను నేను గమనించాను.

దేవుని మాటల్లో సుమీ నీవు ప్రేమను విత్తితే ప్రేమనే కోస్తావు అన్నారు. కొంతమంది కుటుంబాన్ని పోషిస్తున్నదని విమర్శించారు. ఆ వ్యక్తిని ప్రభువు నాకు చూపారు. అప్పటికి నా భర్త మరణించి 2 వారాలు అయింది. నేను అన్నయ్య కారు తీసుకొని వెళ్ళాను. నిస్వార్ధ ప్రేమను చూపాను. నా స్వకీయులు విమర్శించినా ప్రభువు మాటలు మర్చిపోలేదు. దేవుని ఒక్క వరం అడుగు సుమా నాతో ఉండు నాతో రండి యేసయ్యా అని అడుగు దేవుడు అండగా ఉంటారని జాన్ వెస్లీ అన్నయ్య తెలిపారు. నేను వేదిక ఎక్కి మాట్లాడలేదు నేడు నా భర్త వదిలిపెట్టిన 6 సంఘాలలో పరిచర్యను ధైర్యంగా కొనసాగిస్తూ దేవుని ఆనుకొని జీవించగలుగుతున్నాను. దేవునికే సదా మహిమ కలుగును గాక. ప్రభువు నాకు గొప్ప భాగ్యమిచ్చారు. ఏజెన్సీ ప్రాంతానికి ఒక్కసారి వెళ్తే మళ్లీ రారు ఫిన్నీ అబ్రహాము అన్నయ్య ఒక ప్రాంతం వచ్చి పరిచర్య చేసారు. ఒక ప్రాంతంలో ప్రజలకు చేతబడి విద్యలుంటాయి అనాగరికులు కళ్ళలో కళ్ళు పెట్టి చూస్తే ఆ శక్తి ఆవరించగలదు. ఇటీవల మా చర్చికి చెందిన వ్యక్తి ఒక మీటింగుకు వెళ్ళాడు అతనిపై చేయి వేసాడంట ఆ చేయి తగిలిన ప్రాంతం కాలిపోయిందట చేతబడిప్రభావమని తెల్సింది. సంఘస్తులమంతా 3 రోజులు ఉపవాసముండి ప్రార్థన చేసాము. వసతులుండిన ప్రాంతం కాదు. 10 కి.మీ వెళ్ళి

నీరు తెచ్చుకోవాలి. ఫోను వసతి ఉండదు. రక్తం తాగే వ్యక్తులు మాకు సమీపంగా ఉంటున్నారు. ఇటీవల 40 దినాలు ఉపవాస ప్రార్థన కొండపై గడిపాము. ఆ ప్రాంతంలో ఒక స్త్రీ తన భర్తను చంపేసింది. రాత్రి 12 సమయంలో స్త్రీలు చురుగ్గా ఉండి నగ్నంగా ఉండి ఒక్క చూపు చూస్తే వెంబడిస్తారంటా శరీరం మైకంలో ఉన్నపుడు శరీరంలో రంధ్రం చేసి రక్తం పీలుస్తారంటా. నన్ను వదిన అని పిలుస్తూ ఒంటరిగా తిరుగవద్దు, మా బావ గారు బయటపడుకున్నపుడు రక్తం తాగిన స్త్రీ వచ్చిందట, ఆయన మత్తులో అరిచాడట, అతని భార్య రాగానే వంటి నిండా రక్తంతో పడిఉన్నాడంటా, ఆ స్త్రీ పారిపోయిందంటా, కొన్ని సార్లు నాలుకను బయటికి లాగి చంపేస్తారంటా, సమాధి చేసిన శరీరాన్ని వారు తినుట పరిపాటి. నేను అబద్ధము చెప్పదలచలేదు వాస్తవ గాథ ఇది. ఆ ప్రాంతం భయంకరమైనదని నేను వివరించుట మొదటి సారి. మాకు ప్రార్థనలు చాలా అవసరం. నా బాల్యం నుండి మిషనరీ జీవితాలను గూర్చి చదివేదాన్ని దాన్ని బట్టి దేవుని కొరకు ఏదో ఒకటి చేయాలని చేసేవారికి చేయుత నివ్వాలని నా అన్నయ్య ఇల్లు పని మానుకొని నాతో సహకరిస్తున్నాడు. అమ్మతో అన్నయ్య భార్య చెల్లి నాతోనే ఉంటూ ఆదరిస్తూ సేవలో లీనమయ్యారు. ఈ ప్రాంతం మా తల్లికి అలవాటు లేదు. మలేరియా వచ్చి మా వదినకు అనారోగ్యం కల్గింది. నాకు అలవాటయింది. జమ్ము కాశ్మీర్‌లా రాత్రి పూట చాలా చల్లగా ఉంటుంది. దమ్ము ఎలర్జీతో బాధపడ్డారు పౌలు కూడా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాడు మేము ఎదుర్కొన్నాము. నా తల్లి తలలో నరాలు వాచాయి చాలా నిరాశకు గురయ్యారు. నా భర్త మరణం ఆమెను బాధించేది. ఆ ప్రాంతం లోయ ఉన్నందున అమ్మను అన్న తీసుకు వస్తుండగా కింద పడింది. తలకు గాయమయింది. ఒక హిందు స్త్రీ నన్ను చూచి ఇన్ని చావులు, బాధలు చవిచూచిననూ ఈ దేవుడెందుకు వదిలిపెట్టండి అన్నది. నిజానికి మేము హిందూ సంప్రదాయంలో పెరిగాము. నిజ దేవుని శక్తిని కనుగొని ఆశ్రయించాము. ఏమి జరిగినా దేవుని చిత్తమని నమ్ముతాము. మీరు కూడ నమ్మండి అని అమ్మ ధైర్యం చెప్పారు. శ్రమ అనుమతించినా అది దేవుని చిత్తమే. మనం అంత్య కాలంలో ఉన్నాము. ఇది అది చేద్దాము అని ఆలోచిస్తుంటాము. దేవుడు మనలను ఏమి చేయాలని కోరుకుంటున్నాడు, ఏమి పాటించాలని ఆశిస్తున్నాడు కుటుంబ సమస్యల వల్ల దేవునికి దూరమవుతున్నామా? నా జీవితంలో దేవుడు నాతో చెప్పిన మాట ఏదనగా నిన్ను ఎన్నడు విడువను ఎడబాయను తలగా ఉంచుతాను తోకగా ఉంచను అని సెలవిచ్చాడు. దేవునికే సదా మహిమ కలుగును గాక. ఆమెన్.



## 10. బాల్యంలో హైందవ వేదాంతం, యవ్వనంలో నాస్తిక సిద్ధాంతాలతో గడిపిన నన్ను వెదకి రక్షించి ఆయన సేవకు పిలిచారు. ఆయనకే సదా స్తుతి కలుగును గాక.

**శ్రీ బెల్లంకొండ శివాజి రాజు గారు, విజయవాడ**
**ఫోన్ : 7207207281**

**"నేను లోకమునకు వెలుగును నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు కల్గియుండును" – యోహాను 8:12**

**1. పరిచయం:**

ప్రభువు నామములో మీకు శుభములు. నా పేరు బెల్లంకొండ శివాజి రాజు. నేను హైందవ కుటుంబంలో జన్మించాను. నా తండ్రి గారు బెల్లంకొండ వెంకటరాజు గారు. నాన్నగారు పోడూరు ఆసుపత్రి రాజుగారి వద్ద కాంపౌడర్ పని చేసేవారు. 1962వ సంవత్సరంలో ప॥గో॥జిల్లా పోడూరులో నా తల్లి నాకు జన్మనిచ్చింది. మా తల్లిదండ్రులకు ముగ్గురు మగ పిల్లలు ఇద్దరు ఆడ పిల్లలు కలిగారు. మగబిడ్డల్లో నేను మూడవవాణ్ని. అన్నయ్యలు దైవ సేవకులు బంగారురాజు గారు. రెండవ దైవ సేవకులు సుబ్బరాజు గారు.



మా తల్లి రుద్రరాజు సోమరాజు గారి సంతానము సూరమ్మ గారు. మను ధర్మ శాస్త్ర కుల విభజనలో రెండవ జాతికి చెందిన పూర్తి సనాతన విగ్రహారాధికుల క్షత్రియ కుటుంబం మాది. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం విస్సాకోడేరు వద్ద వేగిరాజు రామకృష్ణం రాజు ప్రకృతి ఆశ్రమం వద్ద సనాతన విద్యనందించే రఘు గురుకులంలో నా తల్లి నన్ను చేర్పించారు. సనాతన విద్య, సూర్య నమస్కారాలు, యోగా అభ్యాసాలు, కూరగాయల పంటలు పండించుటతో పాటు ఆటలు, పాటలు, కర్రసాము, కోలాటము, భజనలతో 30 మంది విద్యార్థులమంతా కలిసి మెలిసి ఆనందంగా కాలము గడిపేవారము. గురుకుల నిర్వాహకులు శ్రీ స్వామి చైతన్యానంద సరస్వతి. మాతోపాటే సంస్కృతం, తెలుగు, హిందీ, ఆంగ్ల భాష పండితులు శ్రీ కలిదిండి నరసింహరాజుగారు కూడా ఉండేవారు. రమారమి 1970 నుండి 1977 వరకు జీవన ప్రస్థానం గురుకులంలోనే జరిగింది. అక్కడ స్వామిజీ గారు నన్ను ఇంటర్వ్యూ చేసారు. ఒక పద్యం చెప్పమని అడిగిన వెంటనే నాటి ఎక్కాల పుస్తకంలో అడుగున



ఉన్న పద్యాలలో ఒకటి చెప్పాను. ఆయన నన్ను అభినందించారు, నా చేతికి, మెడకు తాయిత్తు కట్టి ఉండటం చూచి ఎందుకు కట్టారని అరిచారు. టైఫాయిడ్ జ్వరం వచ్చినపుడు కట్టారని చెప్పాను. నాతో పాటు వచ్చిన మరొక విద్యార్థిని నిరాకరించి నన్ను చేర్చుకున్నారు. గుండు కొట్టించుకొని వచ్చి చేరమన్నారు. గురుకులంలో నా వయసువారు 15 మంది ఉన్నారు. మొదటి రెండు రోజులు ఇబ్బంది పడినా తరువాత వారితో కలిసిపోయాను. నన్ను వైద్య పరిక్షలకు అప్పగించగా డాక్టరుగారు నాగుండె బలహీనంగా ఉందని చెప్పగా ఒక నెల రోజులు క్లాసులకు హాజరు కావద్దు అన్నారు.

నెల రోజులు తోటపనితో పాటు వ్యాయామం కూడా చేయించేవారు. మూడు వంతులు ఆకు కూర, ఒక వంతు రైస్ పెట్టేవారు. నెలరోజుల తర్వాత డాక్టరుచే మళ్ళీ పరీక్షించారు. గతంలో ఉన్న బలహీనత లేదన్నారు. ఒకటవ తరగతి క్లాసులో కూర్చోమన్నారు. సంవత్సరానికి రెండు క్లాసుల చొప్పున పదవ తరగతికి సరిపడు సమయానికి సెక్యులర్ విద్య పూర్తి చేశాను. ఆ విద్యతో పాటు ఓరియంటల్ సనాతన విద్య ప్రథమంగా ఉండేది. దినచర్య ఉదయం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అవిరామంగా సాగేది. ఉదయాన్నే మా ప్రార్థన గీతాపారాయణంతో ఉండేది. ఒక గంట చదివిన తరువాత సూర్య నమస్కారాలు, యోగాసనాలు చేసేవారము. పాడి పశువుల పెంపకము, కూరగాయల పంటలు పండించేవారము. విద్యలో భాగంగా వేద శ్లోకాలు, భగవద్గీతలో కొన్ని అధ్యాయాలు కంఠత చేయించేవారు. సంస్కృత పాఠాలు నేర్పేవారు గానీ ఇంగ్లీషులో వెనుకబడ్డాను. ఆ తరువాత ఏడు సంవత్సరాలు ఇంటికి వెళ్ళనీయలేదు. పంజరంలో పక్షుల్లా పెరిగాము. ఆ రోజుల్లోనే మా నాన్న గారు మరణించారు. ఇంటికి పంపితే తిరిగి రానని స్వామీజీ పంపలేదు. నాటి ప్రముఖులతో స్వామీజీకి సత్సంబంధాలుండేవి. పదవ తరగతి పరీక్షలు భీమవరంలోని ఒక కాన్వెంటు ద్వారా పరీక్షలు వ్రాయించి మా గృహాలకు పంపారు. అక్కడనుండి విజయవాడ రైలెక్కాను. రైల్ కిటికి ప్రక్కగా కూర్చున్నందున కిటికీ షట్టర్ నా చేతిపై పడి చేతికి గాయమైనందున నా తోటి ప్రయాణికులు ఫస్ట్ ఎయిడ్ చేశారు. విజయవాడ చేరి రిక్షా ఎక్కేవరకు తోడున్నారు. రిక్షాలో తిన్నగా చుట్టు గుంట ప్రాంతంలో అన్నయ్యగారి ఇంటికి వచ్చి ధైర్యపడ్డాను. మా అన్నయ్య గారి పేరు బంగార్రాజు గారు, నాకొక ఉద్యోగం చూపాలని నాటి ప్రింటింగ్ ప్రెస్‌లో హ్యాండ్ కంపోజ్ పనికి కమ్యూనిస్టు పార్టి దినపత్రిక కార్యాలయానికి తాత్కాలికంగా పంపారు.



అరవై రూపాయల జీతం అందుకునేవాడిని. కమ్యూనిస్టు భావజాల పుస్తకములు చదివేవాడిని. కమ్యూనిస్టు బావాలకు చేరువయ్యాను. శ్రీ శ్రీ మహా ప్రస్థానం నన్ను ప్రభావితం చేయగా మొత్తం బట్టీ పట్టేసాను. కొంతకాలానికి అక్కడే మరోప్రాంతంలో మా రెండవ అన్నయ్య సుబ్బరాజుగారింటికి చేరాను.

**క్రైస్తవులతో పరిచయం :**

నేను పెద్దన్నయ్యగారింటిలో ఉండగా నేను ఎరుగని, నాకు తెలియని క్రైస్తవ ప్రార్థనా కూటము అన్నయ్యగారి వరండాలో జరుగుట నాకు నచ్చేది కాదు. ఒక రోజు అన్నయ్య నన్ను చర్చికి తీసుకొని వెళ్ళారు. ఆ పాస్టరుగారు నేను దేవునిగా భావించేవ్యక్తిని విమర్శించారు. అదే నా మొదటి చర్చి అనుభవం. కమ్యూనిస్టు సాహితీ వేత్త శ్రీ ఏటుకూరి బలరామమూర్తి గారి రచన భారతదేశం మతాలు గ్రంథంలో పేద వారికి బట్టలు, రొట్టెలు, గోధుమలు ఇచ్చి క్రైస్తవులుగా మార్చినట్లు చదివి క్రైస్తవ్యంపై వ్యతిరేకత పెంచుకున్నాను. కమూనిస్టు సాహిత్యం, నాస్తిక సాహిత్యం, సమసమాజ స్థాపన భావాలపై ఆసక్తితో స్థానిక యువ కమ్యూనిస్టు నాయకునిగా ఎదిగాను. పేదలకు ఆక్రమిత స్థలాలందించి సహాయపడేవాడను. కొన్ని సంవత్సరాలు గడిచాక స్వయంగా చిన్న ప్రెస్ ప్రారంభించాను. అదే సమయంలో కొందరు క్రైస్తవులు వచ్చి సువార్త కరపత్రాలు అచ్చు వేయించుకునేవారు. కొందరు క్రైస్తవులు మిత్రులయ్యారు. కొందరు నన్ను బైబిలు చదవాలని ప్రోత్సహించేవారు అప్పటికే అన్నయ్యగారి కుటుంబం క్రీస్తును అంగీకరించిన కారణాన నాకొక కొత్త నిబంధన గ్రంథము ఇచ్చారు. ఆ బైబిలులో మత్తయి సువార్త మొదటి అధ్యాయంలో వంశావళి నాకు చదివే ఆసక్తిని ఇవ్వలేదు. క్రైస్తవుడైన నా మిత్రుడు పెద్ద బైబిలు ఇచ్చారు. సామెతలు చదవమని ప్రోత్సహించారు. తెలుగులో కొన్ని నీతి పద్యాల భావాలు సమాంతరంగా సామెతల గ్రంథంలో ఉండుట చేత సామెతల గ్రంథం నన్ను విపరీతంగా ఆకర్షించింది. ఆ తరువాత సువార్తలు చదువుట ఆరంభించాను మత్తయి 5,6,7 అధ్యాయాలలో క్రీస్తు కొండపై చేసిన ప్రసంగం నన్ను ఆకర్షించింది. నాలో కొత్త మార్పు కలగటం ప్రారంభమైంది. సువార్త కూటాలకు వెళ్ళుట ఆరంభించాను. క్రైస్తవుల సహవాసంతో నా అనుబంధం పెరిగింది.

**మా పెద్దన్నయ్య గారు క్రీస్తును నమ్ముట :**

మా పెద్దన్నయ్య వదిన గార్లకు వివాహాము తరువాత సంతానము లేనందున ముక్కోటి దేవతలకు మొక్కుకున్నారు. అయినా ఫలితం లేదు. వారు పిల్లలులేని

విచారములో ఉన్న సందర్భంలో ఒక క్రైస్తవ సోదరి క్రీస్తు సువార్త తెలిపి అవసరంలో ప్రార్ధిస్తే దేవుడు జవాబు ఇస్తాడని తెలుపగా వదినగారు క్రీస్తును ప్రార్ధించుటకు ప్రారంభించారు అన్నయ్యగారికి ఇష్టం లేకపోయినా సంతానం పొందాలనే కోరికతో క్రీస్తును ఆశ్రయించారు. తత్ఫలితంగా మొదట మగ బిడ్డను తరువాత ఆడబిడ్డను సంతానంగా దేవుడు అనుగ్రహించాడు. ఆ కారణంగా క్రీస్తును నమ్ముకున్నారు. ఈ సందర్భంలోనే నా చిన్ననాటి పద్యం జ్ఞాపకం వచ్చింది. “అక్కరకు రాని చుట్టము, మ్రొక్కిన వరమీని వేల్పున్, మోహరమున తానెక్కిన బారని గుఱ్ఱం గ్రక్కున విడువంగ వలయు గదరా సుమతీ.” ఈ పద్య భావార్ధం ద్వారా క్రైస్తవ్యాన్ని స్వీకరించటానికి గల కారణం నాకు అర్ధమయ్యింది. నాటి నుండి వరాలు ఇచ్చే దేవుడు అని సాక్ష్యం చెప్పగల ధైర్యం మా కుటుంబంలో కల్గింది.

అన్నయ్య వదిన నీటి బాప్తీస్మం తీసుకొని సంఘ సభ్యులై క్రీస్తు ప్రేమలో సాగిపోయారు. బైబిల్ గ్రంథంలోని సామెతలు 17:12లో పిల్లలను పోగొట్టుకొనిన యెలుగుబంటినైన ఎదుర్కొనవచ్చుగాని, మూర్ఖపు పనులు చేయుచున్న మూర్ఖుల్ని ఎదుర్కొనరాదు. ఈ వాక్యానికి సరిపడు విధంగా “తివిరి ఇసుమున తైలంబు తీయవచ్చు, దవిలి మృగ తృష్ణలో నీరు ద్రావవచ్చు, తిరిగి కుందేటి కొమ్ము సాధించవచ్చు, జేరి మూర్ఖుని మనసు రంజింపరాదు” అన్న తెలుగు పద్యం జ్ఞాపకం వచ్చింది.

సామెతలు 17:18 తన పొరుగువానికి జామీను ఉండి పూటపడువాడు తెలివిమాలినవాడు అన్న నేటి సామాజిక స్థితికి ఈ వచనం దగ్గరగా ఉండుట ఆశ్చర్యం కల్గించింది. 1 థెస్స 5:21లో అన్నింటిని పరిశీలించి మేలైన దానిని చేపట్టుడి. వాక్యం ఆధారంగా నేను క్రీస్తును అంగీకరించాను. ఇక అప్పటినుండి క్రైస్తవ మిత్రులతో దగ్గరగా ఉంటూ వారితోపాటే క్రైస్తవ కూడికలకు వెళుతుండేవాడిని. నా స్నేహితులు నాలో మార్పును గమనించి నా ప్రెస్‌లో శనివారం ఒక గంట ప్రార్ధన చేసుకుందాము అన్నారు. ఒక రోజు నన్ను కూడా ప్రార్ధించమని కోరారు. నేను వారితోపాటే మోకరించి ప్రార్ధించుట ఆరంభించాను. అసంకల్పితంగా అవిరామంగా కన్నీరు కార్చాను. ప్రార్ధనలో అనేక విషయాలు నాకు చేదు జ్ఞాపకాలిచ్చాయి. నా హృదయ వేదనను కుమ్మరిస్తూ మొఱ్ఱపెట్టసాగాను. కొన్ని అనుభవాలను బట్టి దీనంగా క్షమాపణ కోరాను. నా కన్నీటిధార నాముందు సాక్ష్యం పలికింది. నేను ప్రార్ధన ముగించి ఆమెన్ అని తల పైకి ఎత్తాను. నాతో పాటు ఉన్నవారంతా పాస్టర్లే నాకు పాప క్షమాపణ వల్ల మారుమనసు కలిగిందని నమ్మారు.



నా మనసు శాంతితో వింత ఆనందంతో నిండింది. నా హృదయభారమంతా తొలగిపోయిందని పించింది. నా మిత్రులు పాస్టరు రెవ. జోసఫ్ మోజెస్‌గారు ఉ దయాన్నే 10 గంటలకు ఆయన చర్చికి రమ్మని ఆహ్వానించారు. విజయవాడ బందరు కాలువలో నాకు బాప్తీస్మ మిచ్చారు. నమ్మి బాప్తీస్మం పొందుట ఆవశ్యమని బైబిలులో చదివాను. క్రీస్తు బోధల భావాలు నిత్య జీవం కలదని, క్రీస్తే పరలోకానికి దారి అని గుర్తించాను. బైబిలు పఠించుట అనగా జ్ఞానాన్ని చిలకరించడమే అని అర్ధమయ్యింది. గతంలో క్రైస్తవునిగా మారకముందుగానే సమాజ సేవ చేయగలిగాను. క్రైస్తవుడినయ్యాక నేను ఏమి చేయాలి అని ఆలోచనలో పడ్డాను. క్రీస్తు భౌతికంగా ముప్పైమూడున్నర సంవత్సరాలు బ్రతికి, దేవుడే నరావతారిగా యేసుక్రీస్తు రూపంలో భూమి మీదకు వచ్చి జీవించిన చివరి మూడున్నర సంవత్సరాలలో అవిరామంగా సమాజంలో సేవలందించి పరలోకం నుండి తనను పంపిన తండ్రి చిత్తం నెరవేర్చి పరలోకం చేరాడు. విశ్వ మానవ సమాజంలో నాటినుండి నేటి వరకు ఆయన చిరస్థాయిగా దైవంగా నిలిచి యున్నాడు.

**పత్రిక ఆరంభించుట :**

ఆ రోజుల్లో విజయవాడలో సింగ్‌నగర్ ప్రాంతానికి చెందిన నా మిత్రులు పాస్టర్ బాబురావుగారు నా ప్రెస్‌కు వచ్చినపుడు సీటి ఎడిషన్ సైజులో న్యూస్ పేపరు వంటి క్రైస్తవ పత్రిక నడపాలనే సలహాకోసం నన్ను అడిగారు. దీనికి నేనైతేనే సరిపోతాను. మీరు సరికాదు. అని నేరుగా ఆయనతోనే చెప్పాను. వెంటనే నన్ను ప్రోత్సహించారు. ప్రార్ధనా పూర్వకంగా మూడు టైటిల్స్ నిర్ణయించాను. వాటిలో మొదటిది స్వర్ణదీపిక. 1993 అక్టోబరు 3వ తేది ఆదివారం నీటి బాప్తీస్మం తీసుకున్నాను. ఆలస్యం చేయకుండా రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ ఫర్ ఇండియాలో (ఆర్ఎన్ఐ) రిజిస్టరు చేశాను. ఆ తరువాత రోజు 1993 అక్టోబర్ 4 సువార్త వాణి హాలులో “స్వర్ణదీపిక” పత్రిక ఆవిష్కరణ జరిగింది. ఆంధ్రరాష్ట్రంలో నాటి పేరెన్నిక గల దైవజనులు, నర్సాపురం జీవనజ్యోతి పబ్లిషర్ శ్రీ. కె. విల్సన్, రచయిత, కవి శ్రీ ఎండ్లూరి సుధాకర్ ఇ.హెచ్.సి ఇంటింటి సువార్త సేవకులు శ్రీ యం.యం. ప్రసాద్, వేదపథం ఎడిటర్ శ్రీ జి. ఆర్. ప్రకాష్, శ్రీ కె. జోబ్ సుదర్శన్, ప్రముఖ నాటి సువార్త గాయకులు శ్రీ రాజబాబు, ఐపిసి నాయకులు శ్రీ నోయల్ శామ్యూల్ మరియు అన్ని డినామినేషన్ల సంస్థల నాయకులు పాస్టర్లు పెద్ద మొత్తంలో హాజరయ్యారు.



విజయవాడలో అంతటి ఆర్భాటంగా అన్ని సంఘాలను సమైఖ్యపరచి అట్టహాసంగా జరిగిన గొప్ప సభ స్వర్ణదీపిక ఆవిష్కరణగా ఎందరో ప్రశంసిస్తూ ఆశీర్వదించారు. నా ఈ కృషిలో అహరోను, మోషేలు విజయం సాధించినట్లు ఇందుపల్లి శ్యాంబాబు, పాస్టరు మోజెస్, పాస్టరు బాబురావు, ప్రముఖ సువార్త గాయకులు జి.జానీతో పాటు ఎడిటోరియల్స్ అందించిన బ్రదర్ పి. విల్సన్ గార్లు సహకారం అందించారు. ప్రతి పదిహేను రోజులకొకసారి (పక్షపత్రికగా) ప్రజల చేతుల్లోకి వెళ్ళేది.

వివిధ కోణాల్లో క్రైస్తవ సంఘాలకు బలహీన వర్గాలను ఆత్మీయంగా చైతన్యపరచడంలో నా వంతు కృషి శక్తి వంచన లేకుండా చేశాను. పత్రిక క్రైస్తవ్యంపై దాడులను ఖండించింది. క్రైస్తవ వ్యతిరేక శక్తుల పట్ల అధికారులకు వినతి పత్రాలు అందించింది. కొన్ని విమర్శలు బెదిరింపులు ఎదుర్కొన్నాను. స్వకీయులు కూడా నిరసన తెలిపారు. నాకున్న ఆత్మీయ విశ్వాసముతో కూడిన తెగింపును నేను నమ్మిన ప్రభువు నుండి పొందాను. ఎవరినీ ఆర్థిక సహాయం కోరలేదు. శివాజీ రాజు దర్జాగా, హుందాగా ఉంటాడని నన్ను విమర్శించేవారు. ఈ ఘనత, ప్రశంసలన్ని నా సతీమణి పద్మావతి గొప్పతనమని చెప్పక తప్పదు. సామెతలు 31వ అధ్యాయంలో దీవెనలు నా భార్యకు చెందగలవని చెప్పగలను. నన్ను నా పిల్లలిద్దరినీ ఆప్యాయతగా, భక్తితో సంరక్షించుచున్నది. ఆమె నిరంతర ప్రోత్సాహం, ప్రార్థన, నా ప్రగతికి మూలం.

నాకు స్వంత ఇల్లు అమర్చుకొనక కనీసం 20 ఇండ్లు మారానని విమర్శించారు బంధువులు. కానీ క్రైస్తవ ప్రజలలో సామాజిక స్పృహను , రాజకీయ చైతన్యాన్ని జాగృతిని పెంచగలిగాను అనే సంతృప్తి పొందాను. తమ హక్కుల కొరకు ఉద్యమించే ప్రేరణను బలంగా తెచ్చింది. ఆ మేరకు స్వర్ణదీపిక ద్వారా నా సంకల్పాన్ని నెరవేర్చగలిగాను. నా స్వర్ణదీపిక పత్రిక ద్వారా నా సాక్ష్యాన్ని నిలబెట్టుకోకలిగాను. క్రీస్తును ప్రేమించే ధన్యత పొందాను.

**నా ముగింపులో నా సేవా ఫలితాలు :**

నా ఆశయంలో చేసింది చెప్పాలి, చెప్పింది చేయాలి. ప్రభువు ప్రతి వ్యక్తికి ఇచ్చిన తలాంతులను వరాలను గుర్తించాలి. దానిని నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించాలి. వారి క్షేమము చూడాలి, నీ స్వంత కార్యాలు కాక ప్రభువు పేర అందరి కార్యాలు చూడాలి, అందరి క్షేమం కోరాలనే ఆశయంతో నా జీవితాన్ని కొనసాగిస్తూనే ఉన్నాను. దానికై అవిరామంగా శ్రమించాలి.

పత్రికొక్కటున్న పదివేల సైన్యంబు, పత్రికొక్కటున్న మిత్ర కోటి, పత్రిక లేకయున్న



ప్రజకు రక్షలేదు. అంటారు ప్రముఖ పాత్రికేయులు నార్లవారు. ఈ మాటల్లో అసలు పత్రిక అంటే ఇలా ఉండాలన్నది నాకెంతో ప్రోత్సాహాన్నిచ్చింది. కొవ్వొత్తి చిన్నదే అయినా దాని వెలుగు విస్తృతము, స్వర్ణ దీపిక అట్టిదే. నా యీ కృషి వల్ల క్రైస్తవ బడుగు బలహీన వర్గాల జనచైతన్యం కోసం అహర్నిశలు కృషి చేస్తూనే ఉన్నాను. దేవుడిచ్చిన ప్రేరణ నడిపింపుతో మహోన్నతమైన ఆశయంతో నడిపిస్తున్న ఈ పత్రికకు ఎందరో కవులు, రచయితలు, రచయిత్రులు వారి కలము స్వర్ణదీపికకు వెన్ను దన్ను. ఎందరో రచయితలను ప్రోత్సహించి రచయితలుగా తీర్చిదిద్ది క్రైస్తవ కవి సమ్మేళనాలు, సాహితి సదస్సులు, క్రైస్తవ శంఖారావాలు ఘనంగా నిర్వహించింది. క్రైస్తవ ప్రముఖులనెందరినో సన్మానించింది. ఆధ్యాత్మికంగా ఉజ్జీవం రగిలించే ఆధ్యాత్మిక, సామాజిక ప్రయోజన రచనల్ని ప్రచురించింది. స్వర్ణదీపిక లేకుండా నేను లేను. నా కన్నీటి జలధారల సుఖం ఎవరికి తెలుసు. నాకు తప్ప. అందుకే సంతోషంగా ఉంటాను. స్వర్ణదీపిక పద్య రచయిత శ్రీ బూదాల ఆదాము కవి గారు తన చివరి మజిలీలో బ్రతుకలేనివాడు బడిపంతులన్నట్టే కాలమానమందు గడిపినాను. నా ముగింపు కథకు నాంది పల్కినయట్టి స్వర్ణదీపికకు వందనంబు అంటూ తన ఆవేదనతో కూడిన ఉత్తరం నన్నెంతో వేదనకు గురిచేసింది. ఆయనకు చివరి రోజుల్లో క్రైస్తవ వేమన బిరుదిచ్చి సత్కరించింది స్వర్ణదీపిక.

1995 నుండి అనేక గౌరవ సత్కార సన్మానాలు అవార్డులు పొందింది స్వర్ణదీపిక. 1993 అక్టోబర్ 4వ తేదీన ప్రారంభించబడిన దైవసన్నిధి సేవను మా రెండవ అన్నగారైన సుబ్బరాజుగారి (ఆత్మానందరాజు) కుమార్తె జ్యోతమ్మ ద్వారా ఏర్పాటు చేసిన సంఘానికి నన్ను పాస్టర్‌గా 2015 నుండి ఏర్పాటు చేయటం దేవుని చిత్తం. ఇది ఒక మరపురాని ఘటన. పత్రిక సేవతో పాటు రమారమి 2015 నుండి గుంటూరుజిల్లా, తాడేపల్లి, సుందరయ్య నగర్ కట్టమీద దైవసన్నిధికి సంఘకాపరిగా కూడా కొనసాగుతున్నాను. ఒక చిన్న సంఘానికి కాపరిగా ఉండటం నాకెంతో సంతృప్తినిచ్చింది. పేద ప్రజలతో కలిసి వారి సామాజిక, ఆధ్యాత్మిక అభివృద్ధిలో భాగస్వామిగా ఉంటూ ప్రస్తుతం దైవ సన్నిధి సంఘానికి నేను నా భార్య పద్మావతితో కలిసి సేవ చేస్తున్నాము. ఒక మార్గదర్శకమైన క్రైస్తవ సంఘ సేవలో ముందుకు వెళ్ళాలని నా ప్రార్థన. నా తలపుకు ఆర్థిక సమస్యలు పీడిస్తున్నా దేవునిపై భారం వేసి పెనుగులాడుతూ సాగిపోతూ ఉన్న దేవుని సేవలో మీ బెల్లంకొండ శివాజి రాజు దంపతులు. మా యీ సేవాదర్శనం కొరకు ప్రార్థించండి. అందరికీ దీవెనలు ఆమెన్!

## 11. ఎన్నిక లేని నా జీవితంలో ఉన్నత విద్యనిచ్చి దీవించిన నా ప్రభువు భయంకర వ్యాధి వల్ల మూడు ఆపరేషన్లు కాలములో క్రీస్తు దర్శించి అద్భుత స్వస్థతతో పాటు దీవించిన రక్షకునికి సదా స్తుతి కలుగును గాక


**శ్రీ యం రాజేష్ జి, ముంబాయి**

**ఫోన్ : 7780286001**


**"భూధిగంతముల వరకు నాకు సాక్షులై యుందురు". అపో 1:8**

### 1. పరిచయం :

ప్రభువు నామములో వందనములు నా పేరు రాజేష్ చెన్నైలో నివసిస్తున్నాను. పుట్టి పెరిగింది దిప్ప కొయలపాడు కొయ్యల గూడెం పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. నా విద్యాభ్యాసం బిటెక్ ఇంజనీరింగు గనుక ఉద్యోగ రీత్యా కుటుంబంతో అక్కడనే ఉన్నాను. నేను రక్షణ పొందిన తేదీ ముఖ్యమని భావిస్తున్నాను. 2013 ఫిబ్రవరి 7వ తేది రక్షణ పొంది పూర్తి స్థిరతతో 2017 నుండి కొనసాగించాను. నా తండ్రి పేరు శ్రీ వెంకట రత్నం గారు. అమ్మ హైమావతి గారు, నా భార్య పేరు కరుణ, నా బిడ్డలు విక్రాంత్, విశ్రాంత్.



నాకొక తమ్ముడున్నాడు అతని పేరు నరేష్ భార్య నిర్మల దేవుని కృపవల్ల నేను సాక్షిగా ఉన్నాను. నా సాక్ష్యమునకు పునాది నా కుటుంబ సభ్యులు, దైవజనులు నా సంఘస్తులు దేవునికి చేసిన ప్రార్థనల ఫలితమని రూఢిగా నమ్ముతాను. ఈ సాక్ష్యములో దేవుడు నా పట్ల చేసిన కార్యములను మాత్రమే చూడండి. ఆయన ఒక్కడే మహా ఆశ్చర్య కార్యములు చేయుచున్నవాడు, ఆయనను నా ప్రభువుగా నమ్మాను. ఈ సాక్ష్యము వ్రాయుటకు ముందు నేను ప్రార్థించి పొందిన బైబిలు వాక్యం నాకు ధైర్యమిచ్చింది.

నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము. కీర్తన 103:2



నా దృక్పథములో సాక్ష్యము చెప్పుకున్న గొప్ప విలువలు గమనిస్తే అనేకములు వాటిలో కొన్ని వివరించగలను.

1. సాక్ష్యము అనేది బలమైన సందేశము అది గొప్ప సువార్త
2. యేసు ప్రభువు చేసిన కార్యములు పంచుకొనుట
3. యేసు ప్రభువు నామము స్తుతించి ఘనపరచు
4. విశ్వాసులను ఆత్మీయంగా బలపర్చుట
5. అన్యులు క్రీస్తు ప్రేమను కనుగొని రక్షింపబడుట
6. అపవాదిపై జయము జీవితాలలో మార్పు కలుగును

సాక్ష్యము చెప్పువారి జీవితాలలో

1. రక్షించబడినపుడు సాక్ష్యం ఉంటుంది
2. అనేక రోగాల ద్వారా విడుదల స్వస్థత పొందుట
3. విభిన్న శ్రమలలో విజయం పొందుట
4. మరణము నుండి సజీవముగా లేపబడుట

నా జీవితంలో ప్రభువు చూపిన మరొక వాక్య భాగము కీర్తనలు 103:4

సమాధిలో నుండి నీ ప్రాణమును విమోచించుచున్నాడు. కరుణా కటాక్షములను నీకు కిరీటముగా ఉంచుచున్నాడు.

### నా జీవితంలో భయంకర వ్యాధి సంభవించుట :

2011వ సంవత్సరములో నా శరీరములో అరుదైన వ్యాధి ఉన్నదని గ్రహించాను. నా ఇంద్రియాలు విచిత్రంగా పనిచేయసాగాయి. అధిక నిద్ర, అధిక ఆకలి, విపరీతమైన తలనొప్పి, చెవినొప్పితో బాధపడేవాడిని. 2 నిమిషాలు జీవితం స్తంభించినట్లుగా ఏమి జరుగుతున్నదో అర్థం అయ్యేది కాదు. మా అమ్మమ్మ తాతయ్యగార్లు గతంలో నమ్ముకున్న క్రీస్తు ద్వారా అమ్మ నాన్నలతో మాకుటుంబం క్రీస్తును వెంబడించేది. నేను బాల్యం నుండి క్రీస్తునే నమ్ముకున్నాను.

అన్ని అవసరాల్లో బాధలు, కష్టాలు, పరీక్షా సమయాల్లో ప్రార్థించుకునే వాడను. నా శ్రమలో ప్రార్థించిన ఫలితంగా మంచి జ్ఞానవివేకము ఇచ్చి ఒక మంచి డాక్టరును సంప్రదించు మార్గము పొందాను.

ఆ డాక్టరు గారిలో ఉండిన గొప్ప లక్షణం ఏమనగా వైద్యంతో పాటు ప్రేమగా మాట్లాడేవారు. ఆదరణ చూపిస్తూ దేవునిపై ధైర్యం ఉంచమని చెప్పేవారు. మెడికల్ గా జ్ఞానం గలవారు దొరుకుట దేవుని కృపగా భావించి దేవుని స్తుతించాను. అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నాను. యం.ఆర్.ఐ ద్వారా నా మెదడులో 4 సెం.మీ. కణితి ఉందని తెలిసింది. ఆపరేషన్ చేయాలన్నారు. అతి కష్టంగా ఆపరేషన్ చేసి 2 సెం.మి కణితి తీశారు మెదడుకు ఉన్నందున మొత్తం తొలగించలేకపోయారు. అది తీసినచో వేరే భాగాలు దెబ్బతింటాయి అన్నారు. రేడియేషన్ చేయాలన్నారు. ప్రభువుకు ప్రార్థించుట మానలేదు. రేడియేషన్ చికిత్స జయకరంగా జరిగింది. మరలా ఆరోగ్యం ఇచ్చినందుకు దేవునికి కృతజ్ఞతలు తెలిపాను. ఆపరేషన్ తరువాత జ్ఞాపక శక్తి కొల్పోయాను. మెదడు గురించి ప్రార్థించగా ఆయన కృపతో జ్ఞానాన్ని ఇచ్చారు. ఉద్యోగం చేయుటకు సమర్థతను ఇచ్చారు. నాకు సంబంధించిన వారికి సహాయం చేసే సమర్థత ఇచ్చారు. ఇంతగా దీవించిన దేవుని నిర్లక్ష్యం చేయసాగాను. లోకాశలలో మునిగి పాపస్థితిలోకి దిగజారాను. నేను చేసిన పెద్ద తప్పు దేవుడు చేసిన మేలులను స్వస్థతను గురించి ఎవరితో పంచుకోలేదు. కృతజ్ఞతలు చెల్లించి సాక్ష్యము చెప్పుట విశ్వాసి కర్తవ్యమని గుర్తించాలి.

నేను దేవుని పట్ల నమ్మకస్తునిగా లేనప్పటికీ ఆయన నన్ను వదిలిపెట్టలేదు. నాకు తోడుగా నీడగా ఉండి మంచి ఆరోగ్యం ఇచ్చి కాపాడారు. నా ఉద్యోగ విషయంలో, వివాహ విషయంలో పిల్లల విషయంలో చాలా అభివృద్ధి ఆశీర్వాదాన్ని ఇచ్చారు.

**నా ఆరోగ్యం మరలా క్షీణించుట :**

2019 సంవత్సరములో అపాయకరమైన స్థితికి చేరుకొనగా డాక్టరు గారిని సంప్రదించాను. వెన్నుపూస వద్ద విపరీతమైన నొప్పి ఆరంభమయింది, డాక్టరు గారు వైద్య పరీక్షలు చేయించారు. వెన్నుపూసలో ట్యూమరుందని చెప్పారు నేను మామూలుగా నడచి రావడం చూచి డాక్టర్లు ఆశ్యర్యపడ్డారు. నడుము నుండి క్రింది భాగము ప్రమాద స్థితికి చేరలేదని ఆశ్చర్యం కలిగించింది అన్నారు. ఆ స్థితిలో మంచము పై బ్రతుకవల్సిన స్థితిలో సాధారణ స్థితి కనిపించగా నన్ను చూచి డాక్టరు ఆశ్చర్యపడి చికిత్స ఆరంభించారు. వెన్నుపూస భాగంలో ఆపరేషన్ చేశారు. దేవుడు నన్ను జ్ఞాపకం చేసుకొని కనికరించి స్వస్థత ఇచ్చారు. ఆయన ఉపకారములకై దేవుని స్తుతించి అనేకులతో అద్భుత స్వస్థత గురించి వివరించగా అనేకులు సాక్ష్యం విని సంతోషించారు.



**మూడవసారి నా ఆరోగ్యము క్షిణించుట :**

2021 సంవత్సరంలో తిరిగి పూర్తి ఆనారోగ్య స్థితికి చేరక ముందే నాకు అవగాహన ఇచ్చిన దేవుడు గొప్ప జ్ఞానవంతుడని స్తుతించాను. విపరీతమైన తలనొప్పి కళ్ళు తిరగడం వలన కలవరం కలిగింది. వైద్యులను సంప్రదించాను నేనున్న స్థితిని చూచి మరలా డాక్టర్లు ఆశ్చర్య పడ్డారు. నా ఆరోగ్య స్థితి నేను ఉన్న స్థితి వేరేగా ఉంది. మెదడులో ఉన్న కణితి మరలా 4 సెం.మి అయింది. నేను ప్రభువుపై ఆధారపడి ప్రార్థించుట మానలేదు. నాకే పద్ధతిలో వైద్యము చేయాలో దేవునికే తెలుసు. డాక్టర్లకు జ్ఞానమిచ్చి హైదరాబాదులో చికిత్స చేయాలని సూచించారు. ఏది ఉత్తమమో దానిని కొనసాగించాలని దేవుని ప్రార్థించాను. నా పరిస్థితిని గమనించి నా కుటుంబ సభ్యులు, సంఘస్తులు ప్రార్థిస్తునే ఉన్నారు. దాని ఫలితంగా డాక్టరు సమయోచితంగా ఆపరేషన్ పూర్తి చేశారు. నా జీవితంలో దేవుడు చేసిన అద్భుతములు లెక్కించగా కృతజ్ఞతలు తెలిపాను.

**దేవుడు చేసిన మేలులు :**

1. నాకు మూడు సార్లు పరీక్షలు, ఆపరేషన్లు, ఖర్చులో 97% ఇన్సురెన్సు ద్వారా లభించింది. దేవుడే సహాయపడ్డారు

2. నా కష్టార్జితము నష్టపరచలేదు. పరుల పాలు చేయలేదు

2011, 2019, 2021 సంవత్సరాలలో వైద్య చికిత్సలకై ఖర్చు 16 లక్షలు అయింది. 3% నా స్వంత డబ్బులు ఖర్చు చేశాను. ఇది దేవుడు చేసిన రెండవ అద్భుతము.

3. హాస్పిటల్ అధికారులు వైద్య సిబ్బంది అన్యులు నేను నమ్మిన యేసు ప్రభువును గుర్తించి గౌరవించారు. నా విశ్వాసాన్ని గమనించారు. నా ప్రార్థనా అనుభవం సాక్ష్యముగా చూచారు.

4. హాస్పిటల్‌లో కొన్ని ఇబ్బందికరమైన పరిస్థితులవల్ల చాలా మంది పేషంట్లు బాధపడుతున్నారు గానీ అధికారులకు తెలియనందున మానవతా విలువలు లోపించినందున కృంగిపోయి యేసు నామములో ప్రార్థించాను. ప్రభువు నాకిచ్చిన జ్ఞానయుక్తమైన ఆలోచన వల్ల ఆధారాలతో విన్నపాలు అధికారులకు అందజేశాను.

నా పరిస్థితి తెలిసి నన్ను గౌరవించేవారు. అన్యులలో దేవున్ని ఘనపరిచే కృపను దేవుడిచ్చారు. ఆస్ప్రత్రిలో నర్సులు నా అద్భుత స్వస్థత గమనించి నమ్మలేకపోయారు. నాకు కలిగిన స్వస్థతను బట్టి దేవుని స్తుతించారు.

నాకు ట్రీటుమెంటు చేసిన డాక్టరు గారితో సంప్రదించినపుడు నేను ఒక ప్రశ్న అడిగినపుడు ఆయన ఆశ్చర్యపడ్డాడు.

నా స్నేహితుని ద్వారా 10 సంవత్సరాలుగా అనారోగ్యం కలిగిన నాకు దేవుడు చేసిన మేలులు జ్ఞాపకం చేశారు. నాకు మేలు కల్గించే చికిత్సవివరాలు ప్రభువు నాకు చూపించారు, ప్రభువు తన ప్రేమను ఎంతగానో చూపారు. దైవజనులు, విశ్వాసుల ప్రేమ వర్ణణాతీతము వాక్యము ప్రార్థనలలో బలపర్చారు.

**నా జీవితంలో ముఖ్యమైన ఘట్టం దేవుని దర్శనం :**

ఫిబ్రవరి 23వ తేది నా శారీరక బాధను తట్టుకోలేని స్థితిలో యేసు ప్రభువును ప్రార్థన చేసుకున్నాను. ఎవరో నా గది తలుపులు తట్టిన శబ్దం విన్నాను. వెంటనే నా భార్య కరుణను పిలిచాను. తలుపు దగ్గర ఎవరో ఉన్నారు చూడు అన్నాను. యేసు ప్రభువు దర్శనమిచ్చి లోనికి వచ్చి ఒక చేతిలో గిన్నె పట్టుకొని కనిపించారు. ఆ గిన్నెలో రక్తముతో నిండిన మాంసపు ముద్దలు ఉన్నాయి. ఆ మాంసపు ముద్దలను తీసుకొని నా గాయాలపై పూసినట్లుగా దర్శనములో చూచాను. నా శరీరంలో గణనీయమైన మార్పు సంభవించింది. గతంలో చచ్చిన శవంలాగ పడియున్న నేను చైతన్యవంతుడనై లేచాను. ఎంతో ధైర్యంతో లేచి నడచి నా పనులు చేసుకొనుటకు ఆరంభించాను. అందరు ఆశ్చర్యపడ్డారు ప్రభువును నిండు మనస్సుతో ఆరాధించి స్తుతించాను. ప్రభువు నాకు వాక్యం దర్శనంలో చూపారు.

సమాధిలో నుండి నా ప్రాణమును విమోచించి యున్నాడు.

ఆయన పొందిన గాయముల చేత నాకు స్వస్థతనిచ్చాడు.

ఉద్యోగ రీత్యా ప్రభువు చేసిన అద్భుతములు :

సదా ప్రభువును స్తుతిస్తూ కృతజ్ఞతతో ప్రార్థించేవాడిని నా ప్రార్థనా ఫలితంగా అధికారులు మంచి మనసుతో కోవిడ్ 19 పరిస్థితులలో కూడా నాకు పూర్తి జీతం బోనస్‌లు ఇచ్చారు. నా పట్ల కనికరం చూపారు. దేవుడు వారి హృదయాలలో దయ



పుట్టించాడని నా నమ్మకము. 2020లో వేల మందిలో వందల మందిలో బెస్ట్ పెర్‌ఫార్‌మెన్స్ అవార్డ్ ఇచ్చారు. యేసు ప్రభువుకు వందనాలు తెలిపాను.

**ప్రతిచోట సాక్షిగా ప్రభువు నన్ను నిలిపారు :**

అనేక సంధర్భాలలో యేసు ప్రభువు నాకిచ్చిన అవకాశాన్ని బట్టి ఆసుపత్రిలో ఒక ముస్లిం డ్రైవరుతో, డాక్టర్లతో, పక్క ఇంటి వారితో నా సాక్ష్యం పంచుకున్నాను. వారంతా ఆసక్తిగా విని సంతోషించారు.

**యేసు ప్రభువుతో ముఖాముఖి అనుభవాలు :**

నా ప్రియ బంధువుగా ప్రభువు నాతో ఉండి ఆదరించేవారు, అన్ని విషయాలలో సహాయపడేవారు. నన్ను చూచుకొనుటకు ఎంతో మంది ఉన్ననూ వారి వారి పనులలో బిజీగా ఉండేవారు. నేను ఏమి చేయాలో దేవుడు నాకు ప్రార్థన చేయగా తెలిపారు. ఎవరిమీద ఆధారపడకుండా నేను నా పనులను చేసుకొనుటకు దేవుడు సహాయం చేసేవారు. దేవునికే స్తోత్రములు

మేలు కలుగుటకై సమస్తం సమకూడి జరిగించేవారు. ట్రీటుమెంటు సమయంలో గది అవసరమైనపుడు అన్యుల ద్వారా సహాయాన్ని అందించారు డాక్టరుగారు బిల్లు చేయునపుడు దేవుడు 10% డిస్కౌంటు ఇప్పించారు. నేను నమ్మిన క్రీస్తు ఆదరించి సహాయం చేసే దేవుడు.

**నేను అనారోగ్య స్థితిలో నా స్థితిని చూపించిన అనేక విషయాలు :**

1. చాలా సార్లు తెలిసి తెలియని స్థితిలో నేను చేసిన తప్పులన్నీ వివరంగా తెలిపారు. నేను తగిన రీతిగా క్రీస్తును గురించి సాక్ష్యం ఇవ్వకపోయినా లోకానుసారంగా నడచుకున్న సంఘటనలన్నీ చూపారు. ఇన్‌కమ్ టాక్స్ తగ్గించి చూపాను. అది దేవుని నీతికి వ్యతిరేకమైనది. ఈ లోపాలు ప్రార్థనలో కనిపెట్టినపుడు ప్రభువు తేటగా చూపించారు.

2. దేవునితో గడిపే సమయాన్ని దొంగిలించి ఈ లోక పనులకు కేటాయించుట తప్పని చూపించారు.

3. స్వకీయులైన నా తల్లిదండ్రులు తమ్ముడు రక్షణ పట్ల నిర్లక్ష వైఖరి చూపి శ్రద్ధతో భారంతో గురితో ప్రార్థించాలని సూచించారు.

4. అనేక సార్లు అనేక విశ్వాసులు పాస్టర్లు, సంఘాలు వారి పనులలో లోపాలను బట్టి వ్యసనపడ్డాను గాని వారి కొరకు భారంతో ప్రార్థించలేదని చూపారు.

కాలయాపన సంగతులన్నీ సరిచేసుకొని సంప్రదించగా వారు కొన్ని బైబిలు వాక్యాలు వివరించారు.

మీకా 6:8. మనుష్యుడా, యేది ఉత్తమమో అది నీకు తెలియజేయబడి యున్నది న్యాయముగా నడుచుకొనుటయు, కనికరమును ప్రేమించుటయు, దీనమనస్సు కలిగి నీ దేవుని యెదుట ప్రవర్తించుటయు, ఇంతేగదా యెహోవా నిన్నడుగు చున్నాడు.

నూతన హృదయము మీ కిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగ జేసెదను, రాతిగుండె మీలోనుండి తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను. నా ఆత్మను మీయందుంచి, నా కట్టడల ననుసరించువారినిగాను నా విధులను గైకొను వారినిగాను మిమ్మును చేసెదను. యెహెజ్కేలు 36:26

లోకానుసారంగా జీవించుట పాపమే. అన్యులవలె ఆలోచనలు, మాటలు, చూపులు, ప్రవర్తన, క్రియలు దేవునికి ఇష్టమైనవి కావు. ఫోనులో కాలయాపన చేయుట, కోపము, ద్వేషము, గర్వము, అసూయ, కుళ్ళు, కుట్ర, కుతంత్రాలు, క్షమించలేకపోవుట, అవసరతలో ఉన్నవారిని ఆదుకొనలేకపోవుట చూపారు. ఆ తరువాత గలతీ 5:16 ఆత్మీయ వరాలను కల్గి ఉండాలని చూపారు.

అనేక ప్రశ్నల ద్వారా జవాబు కోరి సరి చేసారు.

1. నీ అవసరాలన్నీ తీర్చాను నా అవసరాలు తీర్చవా?

ఏమి అవసరాలు అని అడుగగా సంఘ అవసరాలు నేను ఆకలిగా ఉన్నపుడు భోజనం పెట్టావా?

నీవు అనుదినం ప్రార్థించావా అని అడిగారు. వెంటనే నా మనో నేత్రములు తెరువబడగా భారంతో ప్రార్థించాను.



నీవు నీ హృదయంలో ప్రభువుకు స్థానమిస్తే అన్ని సమయాల్లో ప్రభువును ఘనపరుస్తావు. యేసు ప్రభువు ప్రేమను నీ ద్వారా అందరు పొందగలరు.

నా ఆలోచనలు, మాటలు ఎలా ఉన్నవో ప్రశ్నించారు.

విస్తారమైన మాటలలో దోషముండక మానదు. దేవుని చిత్తము ప్రతి విషయంలో కనుగొనుచున్నావా అని ప్రశ్నించారు. నా రాజ్యాన్ని నీతిని వెదకు చున్నావా? నేను నీకిచ్చిన కష్టార్జితమును నీ అవసరాలకు ఉపయోగిస్తున్నావా? లేదా నీ ఆశలు తీర్చుకుంటున్నావా? నీవు మారుమనసు పొందాలి, రక్షణానుభవాన్ని బట్టి క్రియా రూపకమైన విశ్వాసం ఉందా? వాక్యానుసారంగా జీవిస్తున్నావా? ఇతరులను క్షమించకపోతే వాక్యానుసారమైన విశ్వాసం ఉన్నట్లు కాదు, వారి కొరకు ప్రార్థించకపోతే విశ్వాసం లేనట్లే, రేపటిని గురించి ఆలోచించినా విశ్వాసం లేనట్లే?

నీ ధనాన్ని చెత్తగా ఎంచుకుంటున్నావా? అవసరంలో ఉన్న వారికి సహాయం చేస్తున్నావా? ఇవన్నీ ఆలోచించి ఆచరించు అని నేర్పారు.

ప్రభువు నేర్పిన అనేక పాఠాలను బట్టి దేవుని స్తుతించుటలో ఆయనను అధికంగా ప్రేమిస్తున్నాను. నా అనుభవంలో సాక్ష్యమనగా బలమైన సువార్త సందేశం.

నా జీవితాన్ని మార్చాడు గనుక నేడు సాక్షిగా ఉండి అనుభవాన్ని అందిస్తున్నాను. ప్రభువు కృప మనతో ఉండును గాక. ఆమెన్ !



# 12. జపాలు వల్లించే భక్తిలో నుండి నిజ దేవుని ఆరాధించే సంఘమునకు పరిచయం చేసిన నా రక్షకుడు గొప్ప ఉద్యోగం ఇప్పించి వాక్యం ద్వారా నడిపించారు.

బ్రదర్ రాజారెడ్డి గారు,
పెనుమాక, బెంగళూరు,
ఫోన్ నం. 8688132758

"దేవునియందు భయభక్తులుగలవారలారా, మీరందరు వచ్చి ఆలకించుడి ఆయన నా కొరకు చేసిన కార్యములను నేను వినిపించెదను". - కీర్తనలు 66:16

**పరిచయం :**



ప్రభువు నామములో శుభములు, వ్యక్తిగత సాక్ష్యమును మీతో పంచుకొనుటకు దేవుడు సహాయం చేయును గాక. నా పేరు రాజారెడ్డి మా తల్లిదండ్రులకు నేను 2వ సంతానము ఒక అన్న ఒక తమ్ముడు ఉన్నారు.

అందుకు యేసు అతనితోఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పు చున్నాననెను. అందుకు నీకొదేము ముసలివాడైన మనుష్యుడేలాగు జన్మింపగలడు? రెండవమారు తల్లి గర్భమందు ప్రవేశించి జన్మింపగలడా అని ఆయనను అడుగగా

యేసు ఇట్లనెనుఒకడు నీటిమూలముగాను ఆత్మమూలము గాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింప లేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. యోహాను 3:3-5

ఈ వాక్యం ద్వారా దేవుడు నాతో మాట్లాడారు. ఒకరు మారుమనసు పొందినపుడే వాక్యం అర్థమవుతుంది.

**నా వివరాలు :**

కర్నూలు జిల్లా నంద్యాలలో జన్మించాను. అమ్మమ్మ గారి ఇంట్లో పెరిగాను. 3వ తరగతి వరకు చదివిన తరువాత నాన్న అమ్మ దగ్గరకు చేరాను. కొన్ని పరిస్థితుల వల్ల మా నాన్న మమ్ములను విడిచిపెట్టి వెళ్ళిపోయారు



మా తల్లి కూలిపని చేసి కష్టపడి మమ్ములను పెంచింది. చదువుకొనుటకు మావద్ద సొమ్ము లేదు. మా కుటుంబం రోమన్ కాథలిక్ విశ్వాసమునకు చెందినది. స్థానిక చర్చి ఫాదర్ గారికి మా పరిస్థితి వివరించాము. కొయ్యం గుంట అనే ఊరిలో చదువుకోగలవా అని అడిగారు. బాప్తీస్మం తీసుకున్నావా అని అడిగారు తీసుకోలేదన్నాను. నేను బాప్తీస్మం తీసుకొని ఆ ఊరు వెళ్లి చదువు ఆరంభించాను. చర్మ వ్యాధి వల్ల బాధపడ్డాను. ఆ పరిస్థితిలో మరొక ప్రాంతానికి పంపారు. మా నాన్న తిరిగి ఇంటికి వచ్చి హాస్టలు వార్డనుగా పని ప్రారంభించారు. పిల్లల కష్టాలను గమనించేవారు. మా ఊరు కవులూరు చేరి 7వ తరగతిలో చేరాను. నంద్యాలలోనే నాన్నకు ఉద్యోగం వచ్చింది. నేను శ్రద్ధగా చదివేవాడిని స్కూలులో ప్రథమ స్థానం పొంది అందరి ప్రశంసలు అందుకున్నాను. నాన్నకు త్రాగుడు వ్యసనము ఆరంభమై అమ్మను బాధించే వాడు. చాలా బాధపడ్డాను. బెంగళూరు వెళ్లి ఉద్యోగం కొరకు చాలా శ్రమించాను. ఆ సమయంలో కాథలిక్ చర్చికి వెళ్ళి వినయంతో ప్రార్థన చేశాను. దేవా నాకు బెంగళూరులో ఉద్యోగం దయచేయండి లేదంటే మా ప్రాంతం చేర్చండి అని ప్రార్థన చేశాను. మా అన్న ఖర్చులకు డబ్బులు పంపేవాడు. చిన్న ఉద్యోగంలో చేరాను. మంచి ఉద్యోగం లభిస్తే పాత అలవాట్లు మానేస్తానని ప్రార్థన చేశాను. వెళాంగని చర్చిని దర్శించుకున్నాను చెన్నైలో ఉద్యోగం వచ్చింది. మరలా స్నేహితులతో కలిసి త్రాగుడు ఆరంభమైనందున దేవునితో చేసిన ప్రమాణం గుర్తుకు వచ్చి కథలిక్ చర్చి ఫాదర్ దగ్గరకు వెళ్ళి పశ్చాత్తాపపడ్డాను. మారుమనసు పొందాను. సాతాను మరలా నన్ను శోధించాడు. 10వ తరగతిలో మంచి మార్కులు వచ్చినందున ఇంటరులో లెక్కల గ్రూపులో చేరాను. మా ఇంటి పరిస్థితుల వల్ల బాధల వల్ల మామూలు మార్కులు సాధించాను. లెక్కలలో మంచి మార్కులు రాలేదు నా హృదయంలో చాలా వేదనగా ఉండేది. నాతోటి స్నేహితుడు నాకు దురభ్యాసాలు నేర్పించాడు నా దిగులు మర్చిపోవాలని మరలా త్రాగుడు, సిగరెట్లు అలవాటు చేసుకున్నాను అబద్ధాలు చెప్పి ఎక్కువ డబ్బులు తీసుకొనుట చాలక నాన్న జేబులో డబ్బులు కొట్టేసేవాడిని. రెండవ సంవత్సరంలో సిగరెట్ త్రాగుచుండగా మా అన్నయ్య చూసి చెంప మీద కొట్టి గద్దించాడు. చిన్న ఫాక్టరిలో ఉద్యోగం ఆరంభించాను. అప్పటికే అన్నయ్య ప్రొఫెసరుగా స్థిరపడ్డారు. తర్వాత యం.సి.ఎ లో చేరి మంచి ప్రగతి సాధించాను. పాత అలవాటు ప్రకారం అపుడపుడు తాగేవాడిని. కానీ అపరాధ భావం ఉండేది. కొత్త అలవాటు స్త్రీ లోలుడుగా శోధించబడ్డాను ఒక స్నేహితుడు నన్ను కలిసాడు నా వివరాలు అడిగాడు నాకు సమీపంగా అపార్ట్‌మెంటులో

నివసించేవాడు. అతడు వెళ్ళు ఎ.జి. చర్చికి ఆహ్వానించాడు. ప్రార్థన ఆరంభించిన పాస్టరుగారు నాతో వాక్యం చదివించారు.

నీ దుర్గమునకు కావలి కాయుము మార్గములో కావలి యుండుము నడుము బిగించుకొని బహు బలముగా ఎదిరించుము. నహూము 2:1

దేవుడు మమ్ములను ఎన్నుకున్నాడు దేవునికి విధేయత చూపాలని చెప్పారు. మారుమనసు పొందారా? అని అడిగారు, నాతల్లిదండ్రులకు డబ్బులు పంపుతూ జాగ్రత్తగా జీవిస్తున్నాను.

యోహాను 3వ అధ్యాయం చదవమన్నారు. దేవుని ఉగ్రత అతనిపై నిలచును కుమారునికి విధేయత చూపాలని ఉంది. ఆ వాక్యం నాలో బలంగా పని చేసింది. ఉగ్రత తప్పించుకోవాలని దేవునికి నన్ను నేను సమర్పించుకున్నాను నా హృదయములో పాపాలన్నీ ఒప్పుకున్నాను. బైబిలు చదవాలని హెచ్చరించారు బైబిలు చదువుతూ బాప్తీస్మముకు సిద్ధపడ్డాను. 3వ తరగతిలో బాప్తీస్మము తీసుకున్నాను ఎందుకులే అనుకున్నాను. ఒకనాడు భక్తసింగ్ గారి సాక్ష్యం పుస్తకం చదివాను ఆయనను కొందరు క్రొత్తగా బోధిస్తున్నారేమి అని అడిగారట చిన్న పిల్లలకు బాప్తీస్మం గురించి బైబిలులో ఉన్నదా అని అడిగారట. మత్తయి 3:15 నీతియావత్తు కానిమ్ము అన్నారు. క్రీస్తు బాప్తిస్మం 30 సంవత్సరాలలో తీసుకున్నాడు అందరికి మాదిరి చూపాడు.

అక్టోబరు 14 2007లో బాప్తీస్మం తీసుకొని సాక్ష్యమిచ్చాను. క్రీస్తు బాప్తీస్మ సమయంలో తెరువబడిన ఆకాశం కనబడింది. కానీ నాకు చెప్పనశక్యము కాని ఆనందం లభించింది. క్రీస్తుతో చనిపోయి తిరిగి లేచానన్న సంతోషం కలిగింది. అద్భుత అనుభవం రక్షణానందం పొందాను. చాలా రోజులు ఒక పూట ఉపవాసం ఉన్నాను. దేవుడు అనేక విషయాలు బోధించసాగారు. మంచి అనుభవంతో కొనసాగించేవాడిని. నీవు చాలా మారావు నీ సాక్ష్యం చెప్పు అన్నారు. నేను బైబిలు పూర్తిగా చదువలేదు హిందువులకు ఎట్లు జవాబివ్వాలని ప్రార్థించాను.

అపో 17:29, యోహాను 14:6 లో వాక్యాలు అందించారు.

అపో 17:29 కాబట్టి మనము దేవుని సంతానమైయుండి, మనుష్యుల చమత్కార కల్పనలవలన మల్చబడిన బంగారమునైనను వెండినైనను రాతినైనను దేవత్వము పోలి యున్నదని తలంపకూడదు.



యోహాను 14:6 యేసు నేనే మార్గమును, సత్యమును, జీవమును నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు.

ఈ రీతిగా రెండు మాటల సారాంశం వారితో చెప్పగా కొందరు కొట్టుటకు లేచారు. మీరు నన్ను ఏమి చేసినా పర్వాలేదు క్రీస్తును నమ్మితే పరలోకం చేరగలరని చెప్పాను. ఒకసారి ప్రార్థనలో ప్రభువు మాట్లాడారు.

మార్కు 13:13 నా నామము నిమిత్తము అందరిచేత మీరు ద్వేషింప బడుదురు అంతమువరకు సహించినవాడే రక్షణ పొందును.

ఈ మాటతో కాస్త ధైర్యపడ్డాను. మరింత ఆసక్తితో సాక్ష్యమిచ్చుటకు బలపడ్డాను. మనం రెడ్డి కులం వారము ప్రొటిస్టెంట్లు తక్కువ జాతివారు వారిని కలవద్దు అని అన్నారు. నాపై మా తల్లిదండ్రులకు చాడీలు చెప్పారు. నాకు పిచ్చిపట్టి యేసు క్రీస్తు గురించి మాట్లాడుతున్నాను అన్నారు. నేను భయపడలేదు, ధైర్యంగా నిలిచాను. నేను రోజు ప్రార్థన చేసి స్వంత సాక్ష్యం వివరించేవాడిని నా విశ్వాసంలో నాకు ఆనందముండేది. కీర్తన 37:1 చెడ్డవారిని చూచి వ్యసనపడకుము, దుష్కార్యము చేయువారిని చూచి మత్సరపడకుము.

ఈ మాటలో నా స్వభావమును సరి చేసి నా వైఖరి మార్చుకున్నాను. ఎటువంటి వారితో కలిసినా ప్రేమతో ఉండాలని గ్రహించుకున్నాను.

**వివాహానుభవం :**

నా దృక్పథంలో రక్షణ పొందిన వనితతో వివాహం కోరుకున్నాను నేను ఎవరినీ తృణీకరించలేదు. నాకు నచ్చనందున 10 మంది సంబంధాలు దూరమయ్యాయి. మా నాన్నకు బాధ కల్గింది. మీరు వెళ్ళి చూడండి నేను తాళి కడతాను అన్నాను. నీవు రా అని తీసుకెళ్ళారు. అమ్మాయితో మాట్లాడమన్నారు. నేను 3వ తరగతిలో బాప్తిస్మం తీసుకున్నాను అంటే నవ్వింది. క్రీస్తును నమ్మింది గనుక 45 నిమిషాలు మాట్లాడాము. ప్రార్థన చేసి సమాధానమిస్తే వివాహం చేసుకుంటానని చెప్పాను.

ఎఫెసి 1:12 దేవుడు తన చిత్తప్రకారమైన సంకల్పమునుబట్టి మనలను ముందుగా నిర్ణయించి, ఆయన యందు స్వాస్థ్యముగా ఏర్పరచెను. ఆయన తన చిత్తాను సారముగా చేసిన నిర్ణయముచొప్పున సమస్తకార్యములను జరిగించుచున్నాడు.

ఈ మాట ద్వారా దేవుడు జవాబిచ్చాడని నమ్మాను. ప్రార్థన చేసుకున్నాను. మరొకసారి వాక్యంతో మాట్లాడారు.

మరియు ఆయన వచ్చి దూరస్థులైన మీకును సమీపస్థులైన వారికిని సమాధాన సువార్తను ప్రకటించెను. ఎఫెసి 2:17

నా కొరకు వివాహం సిద్ధపరిచాడని అర్థమయింది. నేను ఆమెకు ఫోను చేయగా నాకు సమయం కావాలని చెప్పింది.

లూకా 8:48లో అందుకాయన కుమారీ, నీ విశ్వాసము నిన్ను స్వస్థపరిచెను సమాధానము గలదానివై పొమ్ము అని సెలవిచ్చెను.

లూకా 10:42 మరియ ఉత్తమమైనదానిని ఏర్పరచుకొనెను, అది ఆమె యొద్దనుండి తీసివేయబడదని ఆమెతో చెప్పెను.

ఆమె పేరు మేరి గనుక ఆ వాక్యం ద్వారా ఆమె వివాహమునకు సిద్ధపడింది. అందరి సమ్మతితో 2008లో ప్రధానము చేసుకున్నాము. జూన్ 14వ తేది వివాహం జరిగింది. కొన్ని ఘర్షణలు జరిగాయి దేవుడే వాటిని సరిచేశాడు.

నా కృప నీకు చాలును. 2 కొరింథీ 12:9

వాక్యం ద్వారా ఆదరణ లభించింది. మా అన్న సింగపూర్‌లో రక్షణ పొందాడు. అన్న దగ్గర హెబ్రోను వాళ్ళు రోజు వచ్చి హెచ్చరిస్తున్నారు ఏమి చేయాలని అడిగాడు. వాక్యం ద్వారా మాట్లాడాను.

ఫిలి 3:16 ఇప్పటివరకు లభించిన దానిని బట్టి క్రమంగా నడుచుకుందము.

మా వివాహం తరువాత క్రమంగా ప్రార్థన చేసుకునేవారము. వాక్యం ద్వారా ప్రతి అనుభవంలో దేవుడు నడిపించేవారు. మార్కు సువార్తలో చాలా విషయాలు దేవుడు నేర్పించారు.

మార్కు 1:17 మనుషులను పట్టు జాలరులనుగా చేస్తాను అన్నాడు. 2 వారాలలో అమెరికా వెళ్ళాను. విమానాశ్రయంలో ఇద్దరు వచ్చి సహాయపడ్డారు ఒక్కరిని అడిగితే ఇద్దరు వచ్చారు. తరువాత రోజు ఆదివారం నా భార్య హోటలు వారితో సంప్రదించింది. చర్చికి రమ్మని ఒకరు ఆహ్వానించారు. ఆశ గల ప్రాణమును తృప్తిపరచువాడని ఆశ్చర్యపడ్డాను.



లూకా 1:50 ఆయనకు భయపడువారి మీద ఆయన కనికరము తరతరము లకుండును. మొదటి రోజు హెబ్రోను సభలో కోషిగారు ప్రసంగించారు. దేవుని విడిచిపెట్టరాదని నేర్చుకున్నాను. అక్కడ నేను సాక్ష్యము చెప్పగా కొందరు ఆసక్తితో విన్నారు. సంతోషించారు. ఆ తరువాత బెంగళూరు వచ్చాము. యూత్ మీటింగులో నా సాక్ష్యము పంచుకున్నాను. 50 మంది యవ్వనస్థుల మధ్య గొప్పగా పరిచర్య చేయు ధన్యత పొందాను. ప్రతి పనిని నేర్చుకొని చేసేవాడిని. సంఘం కొరకు సరైన స్థలం కావాలని ప్రార్థన చేసాను

కీర్తన 132:3 యాకోబు యొక్క బలిష్ఠునికి మ్రొక్కుబడిచేసెను. ఎట్లనగా యెహోవాకు నేనొక స్థలము చూచువరకు యాకోబుయొక్క బలిష్ఠునికి ఒక నివాసస్థలము నేను చూచువరకు నా నివాసస్థానమైన గుడారములో నేను ప్రవేశింపను నేను పరుండు మంచముమీది కెక్కను నా కన్నులకు నిద్ర రానియ్యను నా కన్ను రెప్పలకు కునికిపాటు రానియ్యననెను.

ఈ మాట ద్వారా దేవుడు మాట్లాడారు. అమెరికాలో పొందిన సొమ్ము దేవునికి ఇస్తానని మొక్కుకున్నాను. ఈ విషయం స్థానిక సేవకులతో సంప్రదించి ప్రార్థన అవసరత అడిగాను.

కీర్తన 63:2 ద్వారా జవాబిచ్చారు. నీ బలమును నీ ప్రభావమును చూడవలెనని పరిశుద్ధాలయమందు నే నెంతో ఆశతో నీతట్టు కని పెట్టియున్నాను.

వాక్యమును బట్టి నేను నిర్ణయించుకొనగా డబ్బు చాలలేదు, ఉద్రేకములో నిర్ణయించానా అని యోచించాను.

యెహోవా ఇశ్రాయేలీయులనుగూర్చి మోషేకు ఇచ్చిన కట్టడల ప్రకారముగాను ఆయన తీర్చిన తీర్పుల ప్రకారముగాను జరుపుకొనుటకు నీవు జాగ్రత్తపడిన యెడల నీవు వృద్ధిపొందుదువు, ధైర్యము తెచ్చుకొని బలముగా ఉండుము, భయపడకుము దిగులుపడకుము. ఇదిగో నేను నా కష్టస్థితిలోనే ప్రయాసపడి యెహోవా మందిరము కొరకు రెండులక్షల మణుగుల బంగారమును పదికోట్ల మణుగుల వెండిని తూచ శక్యముకానంత విస్తారమైన యిత్తడిని యినుమును సమకూర్చియున్నాను, మ్రానులను రాళ్లను కూర్చియుంచితిని, నీవు ఇంకను సంపాదించుదువుగాక. 1దిన 22:13

దేవుడే వాక్యం ద్వారా నన్ను బలపర్చారు. భయపడకు దిగులుపడకు అన్నారు మరొక సహోదరుడు సేవ కొరకు కొంత సొమ్ము ఇస్తాను అన్నాడు. మాలోనే

కొందరు ఈవిషయం తెలుసుకొని నీవు సంపాదించినదంతా దేవునికివ్వడ మెందుకు? అన్నారు. సాతాను నిరాశ కల్గిస్తాడు. మంచి పనికి పూనుకుంటే దగ్గర వారి ద్వారా సేవకుల ద్వారా శోధన ఎదురయింది. మరోసారి ఆలోచించండి హెబ్రోను పరిస్థితులు సరిలేవు కదా అన్నారు.

**2 దిన 20:15 :** యెహోవా సెలవిచ్చునదేమనగా ఈ గొప్ప సైన్య సమూహమునకు భయపడకుడి, జడియకుడి ఈ యుద్ధము మీరు కాదు. దేవుడే జరిగించును.

నా సమస్యను దేవుడే పరిష్కరిస్తాడని నెమ్మది పొందాను. తరువాత రిజిస్టరు ఆఫీసుకు చేరాము. నీవు ఇస్తున్నది దేవునికే భయపడకు అని ప్రభువు చెప్పారు అనుకున్న రీతిగా స్థలము రిజిస్టరు అయిపోయింది. అందరము ప్రార్థన చేసి ఎవరి ఇంటికి వాళ్ళము వెళ్ళిపోయాము. ప్రాజెక్టు పూర్తిచేయు ధన్యత ఇచ్చారు. యెహోవా షమ్మా మందిరము దూరం అవుతుందని తలంచి హోరేబు చర్చికి క్రమంగా వెళ్తున్నాము. తరువాత ఇల్లు మారాము ఇల్లు అద్దెకు తీసుకుని సువార్త కూడికలు జరిగించాము. సంఘ బాధ్యతలు నిర్వహించు కృప దేవుడు ఇచ్చారు. ఆఫీసు పనిపై ఆస్ట్రేలియా వెళ్ళాను. అక్కడ దైవ సేవకులతో పరిచయం ఏర్పడింది. ఆనందకరమైన సహవాసం అక్కడ తెలుగు వారి సహవాసంలో మంచిగా గడిపాము. చివరకు హైదరాబాదు చేరాము. దైవదాసులు వాక్య పరిచర్య కొరకు వస్తూనే ఉంటారు. అనేక ప్రాంతాలలో సాక్షులుగా మమ్ములను వాడుకున్నారు. నామకార్థ జీవితంలో 3వ యేట తెలియని వయసులో బాప్తిస్మము తీసుకొని బైబిలు చదివే ఆసక్తి లేక బైబిలులో గొప్ప నిధులను గురించి రుచి చూచి తెలుసుకోలేని వయసులో నన్ను క్రీస్తు ప్రేమించి స్నేహితుల ద్వారా క్రీస్తును ప్రేమించి గొప్ప సాక్షులుగా ఉన్న సంఘమునకు పరిచయం చేసిన విశ్వాసులకు కృతజ్ఞతలు తెలుపుచున్నాను. ప్రార్థనా, వాక్యము, సహవాసము ప్రాముఖ్యత ద్వారా వాక్యానుసారంగా జీవించుట రక్షణానుభవమిచ్చి ప్రభువే నేర్పించారు. సంఘ నిర్మాణమునకు నన్ను నా కుటుంబాన్ని వాడుకున్నారు. ప్రతి చోట సాక్షిగా నిలిపారు. నేను నమ్మిన క్రీస్తు స్తుతికి పాత్రుడు, ఆయనకే మహిమ కలుగును గాక. ఆమెన్!



## 13. అన్యుల కుటుంబంలో జన్మించాను. మా తల్లి క్రీస్తును నమ్మి భక్తిలో పెంచి మరణించగా మరలా హిందువుగా మారిననూ క్రీస్తు వెదకి రక్షించి సాక్షిగా ఆత్మల జాలరిగా దీవించారు.

బ్రదర్ ముత్యాల రావు గారు, హైదరాబాదు
ఫోన్ నం. : **9246806056**

"మనము కట్టుటకు పూనుకొందము రండని చెప్పి ఈ మంచి కార్యము చేయుటకై బలము తెచ్చుకొనిరి". – నెహెమ్యా 2:18

**1. పరిచయం:**



ప్రభువు నామములో మీకు శుభములు నా సాక్ష్యం వివరించుటకు అవకాశమిచ్చిన దేవునికి సభ్యులకు కృతజ్ఞతలు. ఎంతో గొప్ప రక్షణ ఇచ్చి సాక్షిగా నిలిపిన రక్షకునికి స్తుతి మహిమ కలుగును గాక. నా పేరు కొనగాల ముత్యాల రావు. మా తల్లిదండ్రులు సత్యనారాయణ మరియు లీలావతి గార్లు. అన్యులుగా ఉండేవారము. ఆంధ్ర ప్రదేశ్‌లో మామిడి కుదురు మండలంలో ఒక చిన్న గ్రామం. నాన్న ఎక్కువ కాలం జీవించలేదు. మా తల్లి తెలిసిన వారి ద్వారా సువార్త విని రక్షణ పొందారు. మంచి విశ్వాసిగా జీవిస్తూ క్రమంగా ప్రార్థించుకునేవారు. మాకు ప్రార్థన చేయడం నేర్పారు. నా తల్లి సాక్ష్యము చాలా గొప్పది. ప్రతి ఆదివారం మమ్ములను ఆరాధనకు తీసుకొని వెళ్ళేవారు. అనుకోని రీతిగా మా తల్లి 1997 జనవరి 17 తేది ప్రభువునందు నిద్రించారు. ఆమె అనేకులకు దేవుని గురించి తెలిపి ఆత్మల జాలరిగా జీవించింది. ఆమె లేని లోటు తీర్చలేనిది. నాకు ఇద్దరు అక్కలు ఒక సోదరుడు ఉన్నారు. నేను మా అక్క దేవుని తెలుసుకొని సేవలో ఉన్నాము. ఒక సోదరి, సోదరుడు దేవుని తెలుసుకోలేదు. నేను 1997లో పెద్దక్క ఇంటికి వెళ్ళాను అక్కడ నాకు వివాహం జరిగింది. నా భార్య పేరు వీరవేణి, అక్కడ నుండి 2000లో హైదరాబాదు చేరాను. అక్కడ దేవుని సేవకునితో పరిచయం ఏర్పడింది. బాల్యంలో తల్లిద్వారా క్రీస్తు ప్రేమలో పెంచబడ్డాను గానీ సరైన సహవాసం లేక ప్రోత్సహించువారు లేక హిందూ పద్ధతిలోనే వివాహం జరిగింది. కానీ ప్రభువు ప్రేమ నన్ను వెంబడించింది. చల్లారిన స్థితి నుండి ప్రభువు లేవనెత్తారు. దేవుని సేవకుల సందేశాల ద్వారా వాక్యం

విని దేవునిని తెలుసుకొని రక్షణానుభవం పొందాము. 2006లో మార్చి 14వ తేది బాప్తీస్మం పొందాము. సేవకుని ద్వారా గృహ కూడికలలో పాల్గొని ఆత్మీయంగా మేలు పొందాను. ప్రభువు దీవించగా 2008లో స్థలము కొన్నాము. గృహ నిర్మాణములో దేవుడు సహాయపడ్డారు ఆశీర్వదించగా దేవుని స్తుతించాము.

యెహోవా ఆశీర్వాదం ఐశ్వర్యమిచ్చును అనే మాట నెరవేరింది. 2009వ సంవత్సరంలో క్రీస్తు ఐశ్వర్యం ప్రతి అవసరం తీర్చును అనే వాగ్దానం నెరవేరింది. మేమున్న ప్రాంతంలో ఒక చర్చి నిర్మించుకోగలిగాము. నేను సేవలో సేవకునితో పాటు తిరుగుతూ ఆయా ప్రాంతాలలో సాక్ష్యం చెప్పుటలో వాక్యంలో లోతైన అనుభవాలు పొందగలిగాను. మాలో కొందరిని వాక్య పరిచర్యలో తర్ఫీదునిచ్చి విదేశాలలో పరిచర్య కొరకై సేవకునితో పాటు ఎన్నికలేని విద్య లేని నన్ను ఎన్నుకున్నారు. అది దేవుని చిత్తముగా భావించి సౌత్ ఆఫ్రికా ప్రాంతంలో ఉన్న తెలుగు వారు ఇంగ్లీషులో నుండి ఆయా భాషలోకి తర్జుమా చేయుటకు దేవుడు వాడుకునేవారు. విమాన ప్రయాణాలలో దేవుడు సహాయపడ్డారు. దేవునికి కృతజ్ఞతలు చెల్లించాను. నేనొక మిషనరీగా సేవకునితో మరొక స్నేహితుడైన భాను గారితో నవీన్ కాంత్ గారిని మా కొరకు నిలబెట్టారు. ఏమి రాకపోయినా దేవుని చిత్తములో దేవుడు వాడుకోగలడని స్థిరంగా నమ్మి విశ్వాసముతో ముందుకు వెళ్ళాము. మాకు ఇంగ్లీషు మాట్లాడుట రాదు ఆ కాగితాలు పూర్తి చేసే ఇమిగ్రేషన్ పద్ధతి మాకు రాదు ఆ రోజు అది లేకుండా దేవుడు సహాయం చేశాడు. అడ్డుగా వచ్చు ఎత్తుపల్లాలన్ని దేవుడే సరి చేసి సహాయము చేసారు. 2013లో మేము విదేశాలు వెళ్లాలన్నా ఆలోచన లేదు. పాస్‌పోర్టుకై ప్రోత్సహించారు. బహిరంగ సేవలో దేవుని సేవకుని వెంబడిస్తే అత్యధిక దీవెన పొందాను. 2016లో దైవ సేవకుని అకాల మరణము మమ్ములను కృంగదీసింది. మహారాష్ట్ర ప్రాంతం భానుమూర్తి గారితో వెళ్ళగా మారుమూల ప్రాంతానికి కారులో వెళ్తుండగా నక్సలైట్లని అనుమానించి చంపజూచారు. వెంటనే స్థానిక క్రైస్తవుడు దేవుని సేవకులమని చెప్పగా విడుదల చేశారు. వనస్థలిపురంలో సురేష్ పాస్టరుగారు బలపర్చిన సంఘస్తులతో నిరీక్షణ సువార్త సంఘస్తులు క్రీస్తు ఎరుగని ప్రజలకు సువార్త అందించుట, కరపత్రాలు, బైబిళ్ళు అందించేవారు. నేనొక కాపరిగా సేవ చేస్తున్నాను. మారుమూల ప్రాంతానికి వెళ్ళి సేవ చేస్తున్నాను. విశాఖపట్నం దగ్గర నర్సీపట్నం కు 150 కి.మీ. దూరంలో ఒక చిన్న సంఘము ఆరంభించాము. కొంత మంది బాప్తీస్మం కొరకు సిద్ధపడ్డారు. నా భార్య నాకు సహకారిగా



ఉంటుంది. నా సేవ కొరకు బిడ్డల కొరకు ప్రార్థనలో జ్ఞాపకం చేసుకోండి. రక్షణ లేనివారు ఇంకా కొందరు ఉన్నారు మా స్వకీయుల రక్షణ భారము నాపై ఉంది. నాన్నగారి మరణ సమయంలో నేను లేను అమ్మ మరణించగా విశ్వాసిగా ఉన్ననూ దహనం చేయబడింది. కానీ నాన్న మరణం తరువాత క్రైస్తవ పద్ధతిలో సమాధి చేయబడింది. అందరు సమ్మతించారు. ఆత్మీయంగా సంతృప్తి చెంది దేవుని ఘనపర్చాము. అందరూ పూజలు చేయువారే సమాధికి సమ్మతించారు. నాన్న గారి సమాధి మొదటి అనుభవంగా సాక్షిగా ఉన్నారు. కొన్ని రోజులుగా మా గ్రామంలోకి వచ్చి పలుకరించేవారు. మీటింగు సిద్ధపరిచాను. మారుమనసు పొందిన నాన్న పరలోకం చేరునన్న విశ్వాసంతో ఉన్నాను. జెకర్యాలో మురికి వస్త్రములు తీసి ప్రశస్త వస్త్రములు ఇచ్చుట గురించి తెలియచేశారు. నా జీవితంలో లెక్కించలేని మేలులు దేవుడు చేశారు. పాప బియస్సి చదువుతుంది. బాబు ఇంజనీరింగు చదువుతున్నాడు. భయంకర విగ్రహారాధన నుండి క్రీస్తును నమ్మి ఆయనను వెంబడిస్తున్నాము. అనేక ఆత్మలను సంపాదించాలనే ఆసక్తి ఉంది మా సేవ కొరకు ప్రార్థించండి, ఈ సాక్ష్యం ద్వారా ఆత్మీయ మేలు పొందాలని ప్రార్థిస్తున్నాను. ఆమెన్ !

## 14. హిందూ సాంప్రదాయ కుటుంబంలో జన్మించిననూ సజీవుడగు క్రీస్తునన్ను రక్షించి వాక్యం ద్వారా వాగ్దానాలిచ్చి నెరవేర్చినందుకు ఆయననే సేవిస్తూ మహిమ పరచుచున్నాను

**రమేష్ గుళ్లం, హైదరాబాదు**
**ఫోను : 9603855940**

**"యేసు క్రీస్తు అందరికి ప్రభువు" – అపో 10:36**

**1. పరిచయం:**

ప్రభువు నామంలో అందరికి వందనాలు. ఈ దినం నా సాక్ష్యం మీకు తెలియజేయడానికి ప్రార్థన చేసి మీకు అందిస్తున్నాను. నా పేరు రమేష్. నాన్న పేరు నరసింహా రావు గారు తల్లి పేరు కుమారి గారు నేను 1992లో తూర్పు గోదావరి జిల్లా ముత్యపల్లె అనే గ్రామంలో జన్మించాను. నేను అక్క తోబుట్టువులము. అక్కకు వివాహమయింది ఇద్దరు పిల్లలున్నారు నాకు వివాహమయింది కుమార్తెను దేవుడు అనుగ్రహించాడు. నా భార్య పేరు జెరూషా. నేను బాల్యంలో 5 సంవత్సరాల వయసులో కుటుంబంతో హైదరాబాదు వచ్చి స్థిరపడ్డాము. నిరీక్షణ సువార్తిక సంఘం సహవాసమునకు 2001వ సంవత్సరం నుండి వెళ్ళుచున్నాను. దేవుని సంకల్పముతో వాక్యం, ప్రార్థన, సహవాసము, ఆత్మీయంగా నడిపించే దైవజనుడు సురేష్ గారి ద్వారా నీరు కట్టిన తోటలో పచ్చగా యూత్ గుంపులో చేర్చాడు.



ఆ సంఘంలో పాటలు పాడుట ఉజ్జీవంతో పాల్గొనే ధన్యతనిచ్చి నాటినుండి నేటి వరకు నడిపిస్తున్నారు. యవ్వనస్థుల మధ్య సేవ చేయు భాగ్యంతో పాటు ప్రత్యేక తలాంతునిచ్చాడని గ్రహించి దానిని శ్రద్ధగా నిలబెట్టుకోవడానికి కృపనిస్తున్నాడు. హల్లెలూయా

**రక్షణానుభవం :** నేను అన్య కుటుంబం నుండి క్రీస్తును తెలుసుకొని రక్షించ బడ్డాను. దేవుడు మనుషులను వెదకి రక్షించాడు. తన్నుతాను ఏ విధంగా ప్రత్యక్ష పరచుకున్నాడో వివరించగలను. చాలా మంది జీవితాలలో విభిన్న రీతులుగా



దర్శించగలరని గ్రహించాను. వాక్యం ద్వారా, స్వప్నతల ద్వారా స్నేహితుల ద్వారా, శ్రమ బాధల ద్వారా ఏదో రీతిగా ఆయనను ఆశ్రయించుట తప్పదని నమ్ముతాను. మా పెద్దమ్మకు సంతానము లేనందున బాధలో ఉండగా తన తోటివారితో ఒకరు క్రీస్తును నమ్మినందున ఆమె సమస్య క్రీస్తు పరిష్కరించగలడని చెప్పగా నమ్మి క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించింది. ఆమె ద్వారా మా తల్లి నమ్మింది. మేము అందరికి మంచివారమని పేరుంది. క్రీస్తును వెంబడిస్తున్నామని తెలిస్తే చులకనగా చూస్తారని చర్చికి వెళ్ళుటకు సాహసించలేదు. ఆమెతో రహస్యంగా అమ్మ మందిరం దర్శించేది. నాన్నగారు వ్యతిరేకించలేదు గానీ అమ్మ, అక్క, నేను క్రమంగా మందిరానికి వెళ్ళి ఆరాధించుకునేవారము. నాన్నగారు పెయింటింగు కాంట్రాక్టరుగా పని చేసేవారు మేము 5వ యేట నుండి చర్చికి వెళ్ళుటకారంభించాము. ఈ ప్రాంతంలో దేవుని వాక్యం వినేవారము. నేల మీద కూర్చొని నేను ఆ సేవకుని మాటలు విను వేళలో దేవుని సన్నిధి అనుభవించేవాడను.

దేవుని గురించి నెమ్మదిగా అర్థమయిన తరువాత శ్రద్ధగా ఆయనను తెలిసికోగలిగాను. అయితే నాకు 12 సంవత్సరాల వయసులో నాన్న గారికి త్రాగుడు అలవాటు ఉండేది. అనుకోని విధంగా ఆయన తలలో రక్తము క్లాట్ అయింది. చివరకు మరణ పడకలో ఉండగా మెదడుకు ఆపరేషన్ చేయాలన్నారు జయవంతం కాగలదని చెప్పలేము అన్నారు. ఆ రోజుల్లో మా స్వకీయులు సహాయం చేయలేదు. అందరు సంఘస్తుల ప్రార్థనల ఫలితంగా నాన్నగారికి ఆపరేషన్ ప్రమేయం లేకుండా దేవుడు స్వస్థపరిచాడు. నేను చిన్న వయసులో క్రీస్తు అద్భుతాలు చేయువాడని గ్రహించగా ఆయన పట్ల గౌరవం భక్తి పెరిగాయి. ఏ పరిస్థితినైనా దేవుడు మార్చగలడనే నమ్మకంతో 12 సంవత్సరాల వయసులో మంచి భక్తితో దేవునివైపు చూచుటకు ఆరంభించి ఆనందించాను. దేవునికే స్తోత్రము. యవ్వనంలో బైబిలు స్టడీ, ప్రార్థన యందు ఆసక్తితో ముందుకు సాగేవాడిని.

**ఆత్మీయంగా బలపడుట :**

ప్రతి శుక్రవారం గృహ కూడికలు జరుగుచుండుట వలన నేను వెళ్ళె మందిరంలో యువకులు కొద్ది మంది ఉండేవారు ఆ వయసులో రాత్రి1 గంట సమయంలో భయం కల్గినా ఇల్లు చేరేవాడిని. కూడికలు ఎన్నడూ మానుకోలేదు. చాలా విషయాలు నేర్చుకున్నాను. నేను 10వ తరగతి చదువుతున్నపుడు క్రైస్తవ

మతం గురించి సోషల్ స్టడీసులో చదివాను. భారత దేశంలో ఎందరో దేవుళ్ళున్నారు కద నేను క్రీస్తును నమ్మినందున అందరు చిన్న చూపు చూస్తూ వేలెత్తి చూపుతున్న భావన కలిగేది. మా స్వకీయులు క్రైస్తవ్యాన్ని ఇష్టపడరు గనుక మేము బైబిలు చేతపట్టుకొని కనబడరాదని కాగితాల్లో చుట్టి పట్టుకునేవారము. ఎవరైనా చూచి బాధిస్తారనుకొని చాలా భయపడేవారము. స్నేహితులను బట్టి నాలో క్రీస్తు పట్ల శ్రద్ధ తగ్గింది. ఏ దేవుడైనా ఒక్కటే కావచ్చు ప్రతి దేవునికి శక్తి ఉంటుందని తలంచి మందిరానికి దూరమయ్యాను. ఒక విశ్వాసి మల్లిఖార్జున అన్నయ్య నన్ను కలిసి చర్చికి రావడం మానకు దేవుడు శక్తి గలవాడు ప్రార్థనలకు తిరిగి రా చెప్పాడు. ఎందుకు క్రీస్తును నమ్మాలనే సంశయం నాలో ఉండేది. నా ప్రశ్నలకు ఓర్పుతో ప్రేమతో జవాబిచ్చాడు. ప్రతి వ్యక్తి తన జీవిత కాలంలో ఏదో తప్పు చేస్తూనే ఉంటాడు కద. తప్పు జరిగినపుడు శిక్ష భరించుట తప్పదు. ప్రతి వ్యక్తి తగిన శిక్షను అనుభవించాలి కద అనగా అందరు నరకానికి వెళ్ళాలి నా బదులు ఆ శిక్ష తీసివేసి నా స్థానంలో మరణించగల దేవుడెవరనిఆలోచిస్తే ఒక్క క్రీస్తే అని తెలుసుకున్నాను. నా పాప భారం సిలువపై మోసాడు. 2000 సం॥ క్రితం భూలోకానికి వచ్చి మంచి బోధలు చేసి సిలువలో అమూల్యమైన రక్తము ద్వారా అందరి పాపాలకు విమోచన దయచేసారని ధృఢంగా నమ్మాను. నిత్యరాజ్యానికి వారసులుగా చేసారు. ఏప్రిల్ 1 తేదిన 2010లో అందరి సమక్షంలో నీటి బాప్తిస్మం తీసుకున్నాను. విశ్వాసిగా సంఘంలో సభ్యునిగా స్థిరపడ్డాను. క్రీస్తు తెలిపిన జీవ గ్రంథంలో నా పేరు ఉంటుందని నమ్మాను. నా బాల్యం ఈ విధంగా గడిచింది.

**బాప్తిస్మం తరువాత శోధనలెదుర్కొనుట :** మా కటుంబం నాన్న గారి అనారోగ్యం వల్ల ఆర్థిక సమస్యలను ఎదుర్కొన్నది. ఉద్యోగం మానేసారు. నా కాలేజి ఫీజుకు మా తల్లిగారు చాలా కష్టపడ్డారు. కుట్టు మిషను ద్వారా పని చేసి మా అవసరాలు తీర్చేది. ఇంటి అవసరాలకు డబ్బు చాలని స్థితిలో దేవునికి దగ్గరయ్యాను క్రీస్తును నమ్మిన తరువాత ఎన్ని శోధనలు వచ్చినా దేవుని కొరకు నిలబడాలని ఎన్ని సమస్యలున్న ఎదుర్కొని నిలబడ్డాను. దేవుని మహా కృపతో 2013లో నా డిగ్రీ పూర్తి చేసాను. తరువాత ఆర్థిక ఇబ్బందుల వలన ఉద్యోగం కొరకు ప్రయత్నించసాగాను.

**ఉద్యోగం ద్వారా దేవుని దయ పొందుట :**

ప్రభువు దయ మాపై ఉంది గనుక మా పక్క ఇంటి అంకుల్ గారు ఉద్యోగం ఉందని నోటిఫికేషన్ ఇచ్చారు. చాలా మంది ఇంటర్వ్యూకు వచ్చారు. నేను ఇంటర్వ్యూకు



వెళ్ళి వచ్చిన మూడు రోజులకు నాకు ఉద్యోగం వచ్చినట్లు ఉత్తరం అందింది. దేవుని స్తుతించాను. నాకున్న పరిస్థితుల్లో ఉద్యోగం చేయుట అవసరం గనుక వెంటనే జాయిన్ అయ్యాను. మా ఆఫీసు మేనేజరుగారు హిందువు. క్రైస్తవులు, ముస్లిం అనగా ఇష్టం ఉండదట. ఆయన హిందుమత విశిష్టత, యోగా గురించి పదే పదే చెప్పేవాడు. నేను హిందువునే గానీ క్రీస్తును నమ్మి క్రైస్తవుడనయ్యానని తెలిపాను. నీవు క్రైస్తవుడవైనా నిన్ను ఎందుకు ఎన్నుకున్నానో తెలుసా ఆదివారం పని చేయాలా అని అడిగావు ? చేయాలి అనగా నేను ఖచ్చితంగా మందిరాని వెళతాను అన్నావు నీలో మంట నాకు కనిపించింది అని ఒప్పుకున్నాడు. నేను నమ్మకంగా పని చేసేవాడిని కాబట్టి నా పని మెచ్చుకొని సింగపూర్‌కు వెళ్లగలవా అని అడిగారు. కొంత మంది టీమును తీసుకొని వెళ్ళమన్నారు. కానీ ఆదివారాలు కష్టమని తలంచి 13 వేల జీతం వదులుకొని 10 వేల ఉద్యోగం ఎన్నుకున్నాను. దేవునికే ప్రాధాన్యత ఇచ్చాను.

నేను క్రైస్తవ వివాహం చేసుకుంటే బంధువులెవరు రారని తల్లి చెప్పింది. పర్వాలేదని ఇద్దరము ప్రార్థించాము. చాలా సంబంధాలు వచ్చినా దేవుడు ఏదో ఒక సూచన ఇస్తాడని నా నమ్మకము అమ్మా అని తెలిపాను. ఇద్దరము ధైర్యంగా ముందుకు కొనసాగాము. నాకు మంచి ఉద్యోగము కావాలి అది వచ్చాక మాత్రమే వివాహ ప్రయత్నాలు చేద్దామని నా తల్లితో చెప్పాను. అద్భుత రీతిగా నా పాత కంపనీలో ఒక స్నేహితుని ద్వారా ఇంటర్వ్యూకు వెళ్ళాను. నేను వెళ్ళిన కంపనీలో పని చేయగల సామర్థ్యం నాకు లేదు. నీవు అనుకున్నంత ఈజీ కాదు మేము చెప్పిన ఫిల్డులో పని చేయుట అన్నారు. నేను సెలెక్టు కాలేనని తలంచాను. బయట కూర్చోని కనిపెట్టమని చెప్పారు. చాలా మంది అనుభవం ఉన్నవారు ఉన్నారు. నా ఫోనులో వాక్యం కనిపించింది. భయపడకుము నీ ముందెవరు నిలువజాలరు ఈ వాక్యం ధైర్యమిచ్చింది. దేవుని వాగ్దానాన్ని నమ్మాను. నాకు పసుపు చీటీ ఇచ్చారు అది సెలెక్లుకు గుర్తు అన్నారు. నాకన్నా గొప్పగా చదువుకున్నవారు ఉన్నారు కానీ దేవుడు నాకు దయచేసాడు. మంచి జీతము మంచి ఉద్యోగముతో దీవించారు. వివాహమునకు సిద్ధపడి దేవుని సన్నిధిలో ప్రార్థించాను.

ఇస్సాకు వివాహం కొఱకు ఎలియాజరును స్వస్థలానికి పంపాడు. నాకు కూడా మా ఊరి నుండి ఒక సంబంధం వచ్చింది. అది చూడడానికి నేను అమ్మ ఊరు వెళ్ళాము. 4 రోజులలో ఉద్యోగములో ప్రవేశించవలసి ఉంది. మరలా ప్రార్థన చేసాను. ఆయనను ఆశ్రయించువారికి ఏది కొదువ ఉండదు అనే వాక్యం వచ్చింది.

ఆ వాగ్దానం మరలా నమ్ముకున్నాను. అదే వాక్యం మేము పెళ్ళి చూపులకు వెళ్ళిన గృహంలో కనిపించింది. అది మరొక సూచనగా బలమిచ్చింది. ఆ తరువాత రోజు ఇంటికి వచ్చాము. నా తల్లి నేను సంప్రదించుకొని సమ్మతించాము. నాకు సెలవు లేదు తరువాత నిశ్చితార్థం చేసుకుందామన్నారు అనుకోని రీతిగా ఎవరికి చెప్పుకునే సమయం లేదు. ఆ రోజే నిశ్చితార్థం జరిగింది. ఫిబ్రవరి 20 తేది 2020లో ఘనంగా పరిశుద్ధ వివాహం జరిగింది.

నా భార్య గర్భవతిగా ఉండగా లోపల శిశువుకు మూత్రపిండాలు వాచాయన్నారు కరోనా వచ్చి బాధపడినా దేవుడు సుఖమైన ప్రసవం దయచేసారు. అనుదిన ప్రార్థన బలము విజయంనిస్తుంది. నేడు హైదరాబాదులో మా సంఘంలో ఉండి ఆత్మీయంగా బలపడుతున్నాము. దేవుడు నా కుటుంబంలో గొప్ప కార్యాలు చేసారు. ఆయన కృపలో భద్రపరిచారు. నా స్వకీయుల రక్షణ కొరకు ప్రార్థించండి.

చాలా మంది అవసరత కొరకై దేవునిని సమీపించుట పరిపాటి కానీ దేవుడిచ్చిన మేలులకంటే ఇహపరమైన ఆశీర్వాదాల కంటే విలువైనది కావాల్సినది ఆత్మల రక్షణ. నిత్య జీవంలో చేరు అర్హత, జీవ గ్రంథంలో పేరుండుట అని గ్రహించి యేసు నామంలో నమ్మి బాప్తిస్మం పొంది మంచి సహవాసంలో చేరాలి. రక్షణ పొందినవారు స్థిరంగా విశ్వాసంలో ఎదగాలి. లేనిచో ఈ లోకంలో ఉన్నవారి కంటే దౌర్భాగ్యులమువుతాము. ఈ లోకంవైపు చూడక దేవునివైపు మాత్రమే చూడాలి. మానాన్న గారి రక్షణ కొరకు ప్రార్థించండి. రక్షణ విలువైనదని తెలుసుకున్న తరువాత నిర్లక్ష్యం చేయరాదు. ప్రియ చదువరీ ! మీరంతా క్రీస్తును నమ్మి మేలులు పొందాలి. నా సాక్ష్యం ఆశీర్వాదకరంగా ఉండాలని నా ప్రార్థన. ఆమెన్.



## 15. ముస్లిం మతంలో ఉండగా క్రీస్తును బాల్యంలోనే రక్షకునిగా నమ్మి ఎన్నో శ్రమలను ఎదుర్కొనగా దేవుడు వాగ్దానాల ద్వారా ధైర్యపరిచారు. ముస్లిం మతం నుండి క్రైస్తవునిగా మారిన వ్యక్తితో వివాహం జరిగించారు దేవునికే మహిమ కలుగును గాక.

**సిస్టర్ మేరీ అబ్రహాం గారు, హైదరాబాదు,**
**ఫోను : 8790599657**

**“జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని” – యిర్మియా 1:4**

**పరిచయం :**



ప్రభువు నామంలో అందరికి వందనాలు నా పేరు మేరి మా తల్లిదండ్రులకు ఇద్దరు అన్నలు మొత్తం 7 మంది సంతానము. ప్రకాశం జిల్లా చిన్న గ్రామంలో ఉండేవారము. నాన్న వ్యవసాయం చేసేవారు. ఆయా పనుల కొరకు వ్యాపారం కొరకు చెదిరిపోయినా నాన్న అక్కడే ఉండేవారు. నేను పుట్టకమునుపు 5 మంది పుట్టారు. ఒక నర్సు ఆపరేషన్ చేయించుకో అన్నది. అమ్మ భయపడగా నాన్నకు కోపం వచ్చి నేను పెంచుకుంటాను నీకు ఎందుకు అన్నాడు. ఆ తరువాత నేను పుట్టాను. సాతాను అడ్డగించిననూ ఈ లోకానికి రాగలిగాను. 6 సంవత్సరాల వయసులో స్కూల్లో చేర్పించారు. ఒక విశ్వాసి పాస్టరు మరియు టీచరు పని చేసేవాడు. రోజు పాటలు పెట్టేవారు. నడిపించు నానావ నాకిష్టమైన పాట మూడవ తరగతిలో నా స్నేహితురాలు క్రీస్తును గురించి వివరించేది. మీ దేవుడు మీకు ఉన్నాడు మా దేవుడు మాకున్నాడు అనేదానిని. నాన్న పండుగలు బాగా ఆచరించేవాడు. ఖురాను నాన్నకు కంఠత వచ్చేది. భక్తిగా జీవించేవాడు. సోషల్‌లో క్రీస్తు గురించి వ్రాయబడింది. అందరిని నావైపు ఆకర్షించుకొందును అనే మాట వ్రాయబడింది. క్రీస్తుకు బట్టలు లేవు సిలువలో వికారంగా ఉన్నాడే అని భావించేదాన్ని. సిలువ నన్ను ఆకర్షించింది. అదే నా రక్షణకు కారణమయింది. కుంటి గుడ్డివారిపై ఉండే సానుభూతి క్రీస్తు పట్ల ఉండేది. నాన్న రేడియోలో ప్రేమ ధారలో వాక్యం వచ్చేది. యేసు క్రీస్తు అందరికీ ప్రభువు అనే మాట విన్నాను. క్రీస్తు నిజమైన దేవుడని తెలిపారు. ఆయనే జీవం గల దేవుడని ఉంది. మా దేవుడు ఎలాంటివాడు, ముక్కోటి

దేవతలు ఎలా ఉంటారని ఆలోచించేదాన్ని. జీవముంటే మాట్లాడగలము అన్ని పనులు చేయగలము. మా దేవుడు చనిపోయినవాడా? నా వయసు అపుడు 9 సంవత్సరాలు నాన్నను అడిగితే చిరాకు పడేవాడు. బ్రిటిష్ వారు అందించిన వాక్యం నీకెందుకు అనేవారు. క్రిస్టమస్ 25 తేదిన కరుణామయుడు సినిమా ప్రదర్శించారు.

వినుట వలన విశ్వాసం కలుగును, క్రీస్తును గురించి మాట వలన కలుగును ఆ మాట నచ్చింది. సత్యాన్వేషణ నా హృదయంలో ఆరంభమయింది. యెహోవాను వెదకుడి ఆయన బలమును వెదకుడి ఆయన సన్నిధి నిత్యం వెదకుడి. కీర్తన 105:4

యెషయాలో ఆయన దొరుకు కాలంలో వెదకుడి.

మత్తయి 7 లో అడుగుడి మీకియ్యబడును, వెదకుడి దొరుకును.

నన్ను తిట్టలేక అమ్మను బాధించేవాడు, నాన్న వల్ల అమ్మ బాధపడేది. నేను అమ్మ సినిమాకు వెళ్ళాము నేను అమ్మ కరుణామయుడు సినిమా చూడడానికి వెళ్ళాము. నేను కూడా ఆనందంతో వెళ్ళి కూర్చున్నాను. ఈ దేవుడు ఎవరు? మా దేవుడు ఎవరు? అనే ప్రశ్న ఉండేది. ఈయన అందరికి దేవుడు ఎలా అవుతాడని మొత్తం సినిమా చూసాను. ఆయన జన్మ గురించి నాలుగు సువార్తలలో అద్భుత ఘట్టాలు వివరంగా చూపించారు. లాజరును 4 రోజుల తరువాత లేపాడు. రక్త స్రావం గల స్త్రీ బాగు పడింది. ఈయనే నిజదేవుడా అని తలంచాను. సిలువ శ్రమలు చూచి చాలా దు:ఖపడ్డాను. ఏ తప్పిదము చేయలేదు కద ఎందుకు బాధిస్తున్నారు అని బాధగా ఏడ్చాను. ప్రభువు చనిపోయి తిరిగి లేచి ఆత్మలను రక్షిస్తాడనే సత్యం తెలిసి నీవెందుకు మౌనంగా ఉన్నావు అని ప్రశ్నించాను. ఆ రాత్రి తెల్లని వస్త్రములు ధరించిన ప్రభువు కనిపించి నీ పాపముల కొరకై నేను సిలువలో మరణించాను. అన్నమాట తెలిపారు. రక్తం చిందించకుండ పాప క్షమాపణ కలుగదు అని ఆయన చెప్పాడు. బట్టలు మురికిగా ఉంటే ఉతుకుతాము అలాగే పాపం పోవాలంటే రక్తం కావాలి అన్నారు. పాపా ! నీవు మీ నాన్నను అడుగు అల్లా పాపాలు క్షమించగలడా, అల్లా పాపాలకొరకు చనిపోయాడా అని చెప్పాడు. అయితే క్రీస్తే గొప్ప అని తలంచి ప్రార్థన నేర్చుకొని నా పాపాలు క్షమించమని అడిగాను. ఆ మాస్టరు బదిలీ అయినపుడు క్రొత్త నిబంధన ఇచ్చారు. నేను రక్షించబడ్డాను అనే ధైర్యం వచ్చింది. మత్తయి, మార్కు చదువుటకు ఆరంభించాను. రక్షణకు గుర్తుగా వాక్యం కావాలని తెలిసింది. పాపములను రక్షించుటకు మనుష్యకుమారునికి అధికారము కలదు. మన పాపముల



కొరకు చేతులు, కాళ్ళు, శిరసు వరకు గాయపర్చబడ్డాడు. మనకు మారుగా పవిత్ర రక్తం కార్చి పాపములను క్షమించే అధికారం దేవుడైన క్రీస్తు ప్రభువుకే ఉంది. వాక్యం నాకు అర్థం అవ్వడం చూచాను. రక్షణ స్థిరత పొదాను. అనుమానం లేకుండా రక్షణ స్థిరత పొందాను.

నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు ఈ లోకానికి వచ్చాడు లూకా 19:10 దృఢంగా నమ్మాను.

గొంతెత్తి మనసారా సాక్ష్యం చెప్పే ధన్యత ఇచ్చారు.

భూదిగంతముల వరకు సాక్షులుగా ఉండాలని ప్రభువు కోరుతున్నాడు.

**రక్షణ తరువాత నా జీవితం :**

మా గ్రామంలో 7వ తరగతి వరకు ఉన్నది. అమ్మమ్మ గారి ఊరు కనిగిరి దగ్గర వెనిగండ్ల మాకు 5 మామయ్యలు ఒక మామయ్య మా అక్కను వివాహం చేసుకున్నాడు. అక్కడే ఉండి మేము చదువుకోవచ్చని నాన్న అనుమతి ఇచ్చారు. సంతోషంగా వెళ్ళాను. నేను బెల్లము అరిసెలు ఇష్టపడేదాన్ని. అమ్మమ్మ ప్రేమతో చూచేది. హెబ్రోను మందిరానికి వెళ్ళేవారు. చర్చి ఊరి బయట చిన్న పాక ఉండేది. తాటాకుల గుడిసె ఉండేది. లోపల చాలా క్రమం ఉండేది. యేసు ప్రభువు కనిపిస్తాడు అని చూడగా అన్ని వాక్యాలు రాసి ఉన్నవి. దేవుని సన్నిధి పాటలు ఆకర్షించాయి. ఒకామె నాకు వాగ్ధానం ఇచ్చి దీనిని బట్టి నీవు నీ ఇంటివారు రక్షణ పొందాలని కోరుకో అన్నది. మేలు చేసి విస్తరింప చేస్తాను అనే వాక్యం బట్టి ప్రార్థించుకునేదాన్ని. 50 మంది విశ్వాసులు భాగ్యవంతులని నమ్మాను. ఆ పేదవారి ప్రార్థన నన్ను బలమైన విశ్వాసిగా చేసింది. 3 సంవత్సరాలు వారి దగ్గరే ఉన్నాను. అక్క అవిశ్వాసి గనుక నేను చర్చికి వెళ్ళుట ఇష్టపడేది కాదు. నేను ఒక స్నేహితురాలితో చర్చికి వెళ్ళేదాన్ని ఎవరితో ఎక్కడికి వెళ్తున్నావని కొట్టినా బాధ కలిగేది కాదు.

పాపములు క్షమించుటకు భూమి మీద మనుష్యకుమారునికి అధికారం కలదని మీరు తెలుసుకోవాలి. మార్కు 2:10

యేసే నిజ దేవుడని రక్షణ స్థిరత కొరకు వాగ్ధానం. శ్యామలా విజయా రెడ్డి నాకు తోడుగా మందిరానికి వచ్చేవారు. బాప్తిస్మం తీసుకుంటానని అమ్మకు ఉత్తరం రాసాను. ఇపుడు వద్దు వివాహం అయిన తరువాత తీసుకో అని ఉత్తరం రాసింది.

శ్యామల బాగా నిద్రపోయేది. నాకు మధ్య రాత్రి వేళ నల్లని ఆకారం పైబడి తొక్కేది. యేసు రక్తమే జయం అని చెప్పగా వెళ్ళిపోయేది. ప్రభువు నాతో మాట్లాడారు.

అపో 8:26లో నపుంసకునికి బోధ చేయు సంఘటనలో బాప్తిస్మంకు ఆటంకమేమి అని వెంటనే ఎందుకు ఆలస్యం చేస్తున్నావని అడిగారు. నాకు ఇష్టమైన సినిమా చూచి తరువాత ప్రార్థించుకుంటాను అన్నది నా ఫ్రెండ్.

ఇదే అనుకూల సమయం నేడే రక్షణ దినము గనుక అవకాశాలు ఉపయోగించుకోవాలి అన్నారు. సినిమా చూచి క్రీస్తును తరువాత అంగీకరిస్తాను అన్న అమ్మాయి ఆ రోజే మరణించింది. ఆ అనుభవం నాలో చలనం కలిగించింది. పాస్టరు గారు బాప్తిస్మం కొరకు చేయి ఎత్తమనగా నా చేయి ఎత్తాను. మీ ఇంట్లో ఎవరికి రక్షణ లేదు కద ముస్లిం వారు కత్తులతో ఎదురు వస్తే ఎట్లా అన్నాడు. నేను బాగా సిద్ధపడ్డాను జత బట్టలు తీసుకెళ్ళాను. హస్టలు నుండి వచ్చి అమ్మమ్మ దగ్గర ఉన్నాను. కనిగిరిలో బాప్తిస్మం తీసుకోవలసిన స్థలము తిరిగి అదే బట్టలతో రావచ్చు అని నిర్ణయించుకున్నాను. మౌలాలీ అనే పేరు మారుగా మేరి అని పెట్టారు.

అలంకరించబడిన రాజును కన్నులారా చూచెదవు. యెషయా 33:17

మంచి భర్త వస్తాడని చెప్పారు. అమ్మమ్మ నా బాప్తిసం విషయం తెలుసుకున్నది. అమ్మ నన్ను చూడడానికి ఆ రోజే అమ్మమ్మ దగ్గరకు వచ్చింది. నా విషయం తెలిసి మతంలో దిగింది అన్నారు. బావిలో దిగుట కాదు పరలోకం చేరుట అన్నాను. ప్రభువును విశ్వసించాలి. రెండవదిగా నమ్మి బాప్తిస్మం పొందాలి. లోకానికి చనిపోయి పరలోకానికి సిద్ధపడాలి.

నమ్మనివానికి శిక్ష విధించబడును. మార్కు 16:17

మా తల్లి బాప్తిస్మం తీసుకొనుటకు నిరాకరించింది. నేను ఆమె మాటను వ్యతిరేకించాను. గనుక అమ్మ బాధపడింది. నేను దేవుని మాటకు లోబడి తీసుకున్నాను. ముఖాన ఉమ్మివేసి అసహ్యించుకున్నది. అలంకరణ ఇష్టం  ఉండేది కాదు. నా తల్లి తిరిగి ఇంటికి వెళ్ళిపోయింది.

క్రీస్తు వధకు తేబడు గొఱ్ఱెపిల్లవలె బాధింపబడి నోరు తెరువలేదు. యెషయా 53:7 ఈ వాక్యం ఆధారంగా నోరు తెరువవద్దు అని దేవుడు మాట్లాడారు. మా అన్న హైదరాబాదులో పని చేసేవాడు. కాలేజిలో మొదటి సంవత్సరం గడిచింది. మా



అన్నకు నా విషయం తెలిసింది. కాలేజికి వెళ్ళకుండా పుస్తకాలు కొని ఇంట్లో చదివేదాన్ని. మోజస్ పద్మ అనే దంపతుల ద్వారా దానియేలు సేవకుని మందిరానికి వెళ్ళేదానిని. నన్ను ఆపుటకు అన్న ప్రయత్నించేవాడు. నన్ను వెంబడించి అన్న వెనుకకు తీసుకెళ్ళేవాడు. పాలుపోసే అమెకు సువార్త చెప్పేదాన్ని ప్రైవేటుకు వచ్చే విద్యార్థులకు సువార్త బోధించేదాన్ని.

అందము మోసకరం సౌందర్యము వ్యర్థము నాకు అలంకరణ ఇష్టం ఉండేది కాదు. సామె 31:30 దేవుడు మంచి అందమిచ్చాడు అది చాలని తలంచేదాన్ని. అన్నయ్య వినకపోయినా దేవుని వాక్యం అనే విత్తనం విత్తేదాన్ని. చిరాకు పడేవాడు. ఎంత చదివినా ఇంటరులో ప్రథమంగా ఉండేదాన్ని. రెండవ సంవత్సరం చదువు అర్థమయ్యేది కాదు. 1998లో హెబ్రోను వెళ్ళదలిచాను. నేను ఏడ్చాను అన్న ఒప్పుకున్నాడు. దేవా నన్ను ఇంత వరకు సిగ్గుపరచలేదు నేను నీ సేవకు రావాలని ఉంది నీ చిత్తమయితే చదువు రాక పోయినా సరే నీ నామముకు అవమానం రానీయకు అని ప్రార్థించాను. మార్కు 11:3 అది ప్రభువుకు కావాలసియున్నదని చెప్పుడి. గాడిదకు తిరుగుబాటు స్వభావం అయినా దేవునికి లోబడింది. మనుషులకు సాదృశ్యంగా గాడిదను ఎన్నుకొనగా అది లోబడింది.

అది బట్టలపై చెట్టు కొమ్మలపై నడిచి ఘనత పొందింది. నీ జీవితంలో నీవు కూడా ప్రభువుకు అవసరం, సువార్త చెప్పే వారము కావాలి అని సేవకుడు బోధించాడు. మా ఇంటిలో ఎవరికి రక్షణ లేదు అయినా నేను దేవుని సేవ చేయాలని నిర్ణయించుకున్నాను. నేను చదివినా నాకు అర్థం కాలేదు. నేను సేవ చేస్తాను అనగా చాలా నవ్వాడు. చదువు రాక సేవకు వెళ్ళావు అంటారు బాగా చదివిన తరువాత చూద్దాము అన్నాడు. ప్రార్థన వాక్యంలో లీనమయ్యాను. నాన్నకు చెప్పి వివాహనికి సిద్ధపర్చాలని అన్నయ్య తలంచాడు. ప్రభువా నేను సేవకు వచ్చే వాగ్దానం కావాలని అడిగాను. విశ్వాసంతో డిసెంబర్ 31 తేది వాగ్దానం తీసుకున్నాను.

జనములలో వారి సంతానము తెలియబడును. యెషయా 61:9

పరదేశులు నీ ద్రాక్షతోటలో కాపరులు, దేవుని పరిచారకులందురు. జనముల ఐశ్వర్యమును అనుభవిస్తారు. ఈ వాగ్ధానం ద్వారా సేవకు పిలిచాడు. నేను దేవునికి సమర్పించుకున్నాను. నన్ను అమ్మ నాన్న దగ్గర వదలి వెళ్ళాడు. బాల్యంలో వాక్యం విని పాడయింది. చిన్నపుడు వదిలేసాను అని అమ్మను నాన్నను బాధించేవారు.

చదువు వదిలేసి బాప్తిస్మం తీసుకొని సేవకు నిర్ణయించు కున్నాను. ఇంట్లో గొడవలు నా వల్ల కలిగాయి. ఉపవాస ప్రార్థన ఆరంభించాను దీనివలన అసాధ్యమైనవి సాధ్యం కాగలవు.

మూగ దయ్యం శిష్యులు వదిలించలేకపోతారు. యేసు ప్రభువు ఉపవాస ప్రార్థన వలననే సాధ్యం అన్నారు. మార్కు 9:14

అమ్మ యేసును వదిలిపెట్టు అనేది నేను చాలా బాధపడ్డాను. క్రీస్తునందు విశ్వాసముంచితే ఇంటివారు కూడా రక్షణ పొందుతారు. నేను సేవ చేయదలిచాను అని సంఘంలో ప్రకటన చేయమన్నాను. బాప్తిస్మమిచ్చిన సేవకునికి ఫోను చేసి చెప్పాను. మద్రాసులో సేవకునికి ఫోను చేయగా నా దగ్గరకు చెన్నై తీసుకొని రండి అన్నారు. అప్పటికి నా వయసు 19 సంవత్సరములు గనుక నేను వెళ్తే అమ్మను చంపుతాడు మా నాన్న కోపిష్టి అని ఆయన కొరకు ప్రార్థిస్తున్నాను. మా చెల్లి కూడా ప్రభువును నమ్ముకున్నది. బాప్తిస్మం తీసుకున్నాది. నాన్న అడిగాడు. నా స్నేహితురాలు ఉత్తరం వ్రాసింది అన్నాను. దేవుని కృపవల్ల తప్పించారు. నేను మద్రాసు వెళ్తే అమ్మను గాని నన్ను గాని చంపుతాను అన్నారు. నా చెల్లికి మనోహర అని పేరు పెట్టారు. నాన్న పొలానికి వెళ్ళినపుడు నేను వెళ్ళాలా అని తలంచాను. నా చెల్లి పాస్టరు గారు ఇచ్చిన ఉత్తరము ఇచ్చారు. వాగ్ధానము వ్రాసి మద్రాసు తీసుకొని వెళ్తాను అన్నారు. అక్కడ యెహోవాషమ్మా మందిరం ఉంది తన సహవాసమునకు పిలిచినవాడు నమ్మదగిన దేవుడు. 1కొరిం 1:9

మత్తయి 25లో బుద్ధి గల కన్యకల గురించి విన్నాను. తలుపు వేసాక మూయబడుతుందని చెల్లి ప్రోత్సహించింది. చాలా ఏడ్చాను. బస్సులో ఏడువగా ఎవరైనా మరణించారా అని అడిగారు. అమ్మను నాన్న ఏమి చేస్తారోనని భయపడ్డాను. అమ్మనాన్నకు చెప్పకుండా వస్తే సంఘం సాక్ష్యం పోతుంది. 10 రోజులు మందిరం దగ్గర ఉండు అన్నారు. కనిగిరి వచ్చి అక్కడే ఉన్నాను. నాన్న అక్కడకు గొడ్డలితో వచ్చారు నిన్ను చంపేస్తానన్నారు. నీవు క్రీస్తును వెంబడించుట మానుకో లేదా ఇల్లు విడిచి వెళ్ళిపో అన్నారు. అమ్మ నాన్నచాలా బాధపడ్డారు. ఊరంతా ఎవరినో ప్రేమించి వెళ్ళిపోయిందనే పుకారు వచ్చింది. మా చెల్లి భయం ప్రార్థించి అమ్మను నాన్న కొట్టకుండా చేయండి అని ప్రార్థించింది. దావీదు యోనాతాను కుమారులకు సహాయం చేస్తాను అన్నట్లుగా దేవుడు నాకు సహాయం చేస్తాడనే మాటలు ధైర్యమిచ్చాయి. తరువాత నా స్వకీయులు మారి రక్షణ పొంది బాప్తిస్మం తీసుకున్నారు. పాస్టరు



గారితో నాకు దేవుడిచ్చిన వాగ్ధానం గురించి చెప్పాను. నాన్న దిగులుపడి ఏడ్చేవాడు అని చెల్లి చెప్పింది. బ్రతికి ఉన్నానా లేదా అని దిగులు పడ్డారంటా. నాకు కొత్త ప్రాంతం భాష తెలియదు మరలా దు:ఖపడ్డాను. ఫిలిప్పు అన్న ఉన్నారు నాతోపాటు ఒక తెలుగు సోదరి ఉన్నది.

నా కృప నీకు చాలును 2 కొరింథీ 12:9 నేను నాలుగున్నర సంవత్సరాలు గడిపాను అదే వాగ్ధానం చేపట్టాను. నాన్న అన్న మందిరానికి వెళ్ళారు పోలీసు కేసు పెడ్తామన్నారు. నా బిడ్డ బ్రతికి ఉందా లేదా అన్నారు. ఫిలిప్పు అంకుల్ భార్యకు ఫోన్ చేసారు. క్రీస్తును నమ్ముకున్న వారు ఆత్మహత్య చేసుకోరని తెలిపింది. అన్న నా దగ్గరకు వచ్చి వాక్యం విని రక్షింపబడ్డాడు. అన్నకు వివాహం కూడా చేసారు.

**నా వివాహం విశ్వాసితో జరుగుట:**

నాకు ముస్లిం వ్యక్తితో వివాహానికి సిద్ధపరిచారు.

మీ దినములలో నేనొక కార్యము జరిగింతును. హబ 1:5

నీ విశ్వాసం గొప్పది నీ కోరిక చొప్పున జరుగును గాక.

నమ్మిన యెడల గొప్ప కార్యాలు చూస్తావు. ప్రభువు ఎవరిని చూపిస్తే వారిని వివాహం చేసుకుంటానని తెలిపాను. తిరుపతిలో సేవ చేస్తున్న అబ్రహాము అనే వ్యక్తి ఉన్నాడు అని తెలిపారు. కులం ఎన్నుకున్నాను అనుకుంటారని భయపడ్డాను. దేవుని చిత్తం కొరకు కనిపెట్టాను. పెద్దలు నిర్ణయించిన వివాహం జూన్ 11 తేది 2003 బంధువులందరు వచ్చారు. నేను మారుమూల పల్లెటూరులో జన్మించినా 4000 సభ్యుల మధ్య నా బంధువులందరి సమక్షంలో అమ్మ, నాన్న తోబుట్టువులంతా ఉండగా వివాహం ఘనంగా జరిగింది దేవుడు మహిమ పొందాడు దేవునికే స్తుతి కలుగును గాక. అందరు చాలా ఆనందించారు. మా నాన్న నెమ్మదితో ఉండి ఆశ్చర్యపడ్డారు. నమ్మితే మహిమను చూస్తావన్న వాగ్ధానం నెరవేర్చారు. వివాహం తరువాత తిరుపతిలో కొంత కాలం తరువాత కాజిపేటలో ఉన్నాము. ఆయా ప్రాంతాలలో సేవ చేసాము. ఒక పాప, బాబును ప్రభువిచ్చారు. పాప ఐఐటికి ప్రయత్నిస్తుంది. బాబు 10వ తరగతి చదువుతున్నాడు. నాన్నకు భర్త గారు బాప్తిస్మం ఇచ్చారు. నాన్న మరణించి సమాధి చేయబడ్డారు.

నన్ను నా చెల్లిని రక్షించుకొని కుటుంబంలో 13 మంది రక్షణ పొంది బాప్తిస్మం

తీసుకున్నారు. నేను ఎన్నో కష్టాలు ఇబ్బందులు పడి బాల్యం నుండి క్రీస్తును నమ్మి దేవుని కొరకు సాహసించినపుడు దేవుని మహిమను చూపారు. నాకొరకు ఒక ముస్లిం వ్యక్తి అబ్రహాం గారిని సిద్ధపరిచారు. ఒకే సహవాసంలో ప్రేమను పొందుకొను భాగ్యమిచ్చారు. నా సాక్ష్యం అనేకులను ఇట్టి విశ్వాసంలో బలపర్చి గొప్పగా క్రీస్తు ప్రేమలో నిలిచి శ్రమలు సహించి వాగ్ధానాలు నమ్మి క్రీస్తులో జీవించాలని ప్రార్ధిస్తున్నాను. ఆమెన్ !



## 16. ఎన్నిక లేని నన్ను ఆర్థికంగా దీన స్థితిలోనున్న నన్ను క్రీస్తు ఎరుగని జీవితంలో నన్ను నా కుటుంబాన్ని శ్రమల నుండి వెదికి రక్షించి నన్ను దేవుని సేవకునిగా స్థిర పరిచారు. దేవునికే మహిమ కల్గుగాక.

బ్రదర్ రమేష్ గారు, కాకినాడ,
ఫోన్ నంబర్ **9542604085**,

యేసు క్రీస్తు అందరికి ప్రభువు. అపో. **10:36**

**పరిచయము :**

ప్రభువు నామములో మీకు నా శుభాభివందనాలు. నా సాక్ష్యము మీకు వివరించు గొప్ప భాగ్యమిచ్చిన దేవునికి ఎంతగానో కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. గతంలో యేసు దేవుడని చెప్పగలనని తలంచ లేదు. క్రీస్తునన్ను తన బిడ్డగా మార్చిన తర్వాత గొంతెత్తి చెప్పగలను ఏమనగా క్రీస్తు నిజదేవుడు, క్రీస్తు లోక రక్షకుడు. లోకంలో ఎన్నో దేవతలున్నారు గాని క్రీస్తు ఏకైక దేవుడని నమ్ముతున్నాను. నా తల్లిది వెస్ట్ గోదావరి ప్రాంతము. అమ్మ పేరు అమ్మాజీ గారు, నా అక్క హేమ. నా అమ్మకు క్రీస్తు దేవుడని చెప్పగా ఆమె నమ్మింది. అమ్మకు క్రీస్తుపై విశ్వాసము కల్గింది. అమ్మమ్మకు 6 మంది సంతానము అమ్మ సంరక్షించేది. అమ్మకు వివాహము అయిన తర్వాత అజ్రము అనే వూరు వెళ్లి నాన్నతో స్థిర పడింది.



అమ్మ ఒంటరితనంతో బాధలతో క్రీస్తును ప్రార్ధించి, అమ్మకు తోడుగా ఒక ఆడపిల్ల సంతానంగా కావాలని దేవునిని ప్రార్ధించింది. ఆమెకు కలలో రెండు జడలున్న పాప కన్పించింది తర్వాత ఆమె గర్భం ధరించింది ఆడపిల్లను మా అక్కయ్యను పొందింది. ఆమె అనాడు విగ్రహాల జోలికి పోలేదు. ఆ తర్వాత నాన్న వ్యసనాల వల్ల మేము అప్పులపాలయ్యాము సరియైన ఆర్ధిక స్థితి లేక కువైట్ లో ఏదైనా పని చూచుకొనుటకై పాస్ పోర్టుకై ప్రయత్నించింది. అమ్మమ్మ ఇంటికి చేరాము. అప్పుల పాలయ్యాము వీసా వచ్చే సమయానికి నేను అమ్మ గర్భంలో పిండంగా దేవుడునన్ను ఉంచాడు. పది రోజుల్లో సమస్యలు తీరాలంటే గర్భం అడ్డువస్తుందని గర్భస్రావముకై బొప్పాయికాయ మొదలగు వస్తువులు తిన్నది. ఆ గర్భము పోకుండా నిల్చింది. ఇది

దేవుని చిత్తమని గ్రహించి, ప్రార్ధన చేసుకుంటూ మందిరానికి వెళ్ళింది అద్భుతాలు జరుగుతాయని క్రీస్తు కనికరంకై అక్కడ దైవ జనుని ప్రార్ధనలు ఆశ్రయించింది.

ఒక దైవజనుని ప్రార్ధనల ద్వారా అద్భుతాలు జరుగుతాయని తలంచి అమ్మ 12 కిలో మీటర్లు నడిచి వెళ్లి ప్రార్ధించింది. నాకు కుమారుడే పుట్టాలి, తన గర్భస్థితికి అంతరాయము రాకుండా, భయంతో ఎక్కువగా ప్రార్ధించింది. తనకు సుఖ ప్రసవం వల్ల కుమారునిపొందితే, ఆ బిడ్డని దైవసేవకై అప్పగించ గలనని నిబంధన చేసుకొన్నది. మామయ్య మా పరిస్థితి చూచి హైద్రాబాదు పంపాడు. మాకు ఆ రోజుల్లో ఇల్లు లేదు. డబ్బులేదు. తెలిసిన వారింటిలో ఉంటూ బయట పండుకొంటూ, అమ్మానాన్న ఆకలితో ఉంటూ హొటల్లో అన్నం తెచ్చి మాకు పెట్టి వారు ఉపవాసాలుండే వారు. సరియైన వస్త్రాలు ఉండేవి కాదు. క్రిస్మస్ సమయంలో కొత్త బట్టలు కొనలేని స్థితిలో చిరిగిన బట్టలతో పిన్నులు పెట్టుకొని చర్చి కార్యక్రమములో డాన్సులు వేసేవాడిని. ఎవరో ఇచ్చిన పాత బట్టలు ధరించే దుస్థితిలో గడిపాను.

మా కుటుంబ స్థితి సరిలేదు. నాకు తెలియకుండా బలమువస్తుందని కనిపించే టాబ్లెట్స్ మింగేసాను చాల భయంకర స్థితికి చేరాను. చాల ఆసుపత్రులకు నన్ను తీసుకొని వెళ్లారు. చనిపోయే స్థితిలో ఉన్నాడు కప్పిపెట్టేసేయండి అని పంపేశారు చివరిగా ఒక ఆస్పత్రిలో చూపించగా అదే మాట చేప్పి నిరాశ కల్గించారు,అద్భుతంగా దేవుడు పంపిన దూత వలె ఒక విశ్వాసి కన్పించారు. నిరీక్షణ సువార్తక సంఘ సభ్యుడు. ఆ సంఘం పాస్టర్ సురేంద్ర గారి ద్వారా చాల అద్భుతంగా దేవుడు జరిగిస్తాడని పేరుంది. ఆయన మన పాస్టరును దర్శించి ప్రార్ధన కోరండి అని చెప్పాడు. అమ్మ చర్చికి వెళ్ళింది. నాన్న చర్చికి వచ్చేవారు కాదు గాని విపరీతంగా విగ్రహాలను పూజించేవారు. ఆ పాస్టర్ గారిని నాన్న చాల కోప్పడ్డారు. నన్ను చూపించి అమ్మ వడిలో ఉండగా నా పేరు అడిగి పాస్టరుగారు ప్రార్ధించారు.

"బాబు రమేష్ లే అన్నారు. వెంటనే దిగ్గున లేచి నాన్న బండివెనుక కూర్చున్నాను. పూర్తి స్వస్థత పొందాను. నన్ను అమ్మ దేవునికి పుట్టినప్పుడే సమర్పించింది. తర్వాత ఈ ప్రమాదం నుండి నన్ను బ్రతికించారు గనుక ఆయన కొరకై జీవించాలని అమ్మ కోరుకున్నది. నేను కూడా సేవలో స్థిరపడి అనేకులకు ఆశీర్వాదకరంగా అద్భుతాలు చేయువానిగా దేవుడు మార్చనైయున్నాడని ఎంచి సాతాను నన్ను బ్రతకనీయరాదని గర్భంలో నుండినప్పటి నుండి తీవ్ర ప్రయత్నాలు చేసాడు. క్రీస్తు పట్లకూడా పుట్టిన సమయంలో 2 సంవత్సరాల లోపు మగశిశువులను చంపించారు కదా! ఆ తర్వాత మూడవ ప్రమాదంగా కామెర్లు తీవ్రమై మరణపు అంచు చేరాను. నేను చిన్ననాటి



నుండి పాపంలో పడి పోయేవాడిని. ఒక వైపు చర్చికి వెళ్తూ సండే స్కూల్ లో బోధలు వినేవాడిని బయటికి రాగానే లోకంలో జీవించేవాడిని.

అమ్మ నాన్న కొట్టి తిట్టుట తప్పదని చర్చికి వెళ్ళేవాడిని. ఇష్టత లేదు. బైబిలు కాగితాలు చించి పడవలు చేసి ఆడుకొనే వాడిని. చర్చిలో పాటలు నేర్చుకొని డ్రమ్స్ వాడాలని కోరుకొనే వాడిని. సినిమాలకు వెళ్లాలని పాటలు నేర్చుకొని దేవునికి విరుద్ధంగా భయంకరపనులు చేశాను.

**తల్లికి తీవ్రంగా చేతబడి ద్వారా శ్రమ :**

నా తల్లి పై చేతబడి ప్రయోగించగా మాంత్రికులకై చాల లక్షలు ఖర్చు చేసే వారము మామూలుగా నుండగా అమ్మ చాలా ప్రార్ధనలు చేసుకునేది. యేసును ఎందుకు ప్రార్ధిస్తావు ఆయనకు బలము శక్తి లేదు అనేవాడిని. నా కాళ్లుచేయి పడిపోయింది, నన్ను ఐ.సి.యూ లో చేర్చారు. గంటకొక సారి వచ్చి బ్రతికానో, మరణించానో చెక్ చేసేవారు. ఒక రోజు అమ్మ నా ఆసుపత్రి బెడ్ ను సమీపించి " బాబు శక్తిగల దేవుడిని తూలనాడి తిట్టావు అది తప్పుకాదా !" అన్నది.

క్రీస్తు నిజమైన దేవుడు. నమ్మాలి దేవుని సేవకై అప్పగించాను నీవు దేవున్నీ ప్రార్ధించు నీవు చనిపోతవంటున్నారు నీవు ప్రార్ధించుకో బ్రతుకుతావు అన్నది. డాక్టర్ చికిత్స చేస్తూ మీ బాబుకి కాళ్ళు చేతులు సరిగ్గా వస్తాయని చెప్పలేను. ఎప్పుడు వస్తాయో తెలియదు. మీరు మీ ఇష్ట దైవాన్ని ప్రార్ధించుకొండి అన్నారు. నాకు భయం దుఃఖం ఆవరించింది. పశ్చాత్తాపంతో క్రీస్తుని అమ్మ చెప్పినట్టు ప్రార్ధించి, "ప్రభువా నీవు నన్ను బ్రతికిస్తే బాప్తీస్మం తీసుకొని నిన్ను సేవిస్తానని ఏడ్చి ఆ రాత్రంతా ప్రార్ధించాను. సజీవుడైన క్రీస్తు స్వస్థపరిచే దేవుడు. నన్ను బాగు చేయగా ఉదయాన్నే లేచాను. నాకాళ్ళు చేతులు నిస్సత్తువ నుండి విడుదల పొందగా నడిచాను. వెంటనే నార్మల్‌గా గదికి వెళ్ళాను. జూన్ 18వ తేదీ బాప్తీస్మం తీసుకొన్నాను. మానాన్న దేవుడు దేవుడే మంత్రాలూ మంత్రాలే అని నమ్మేవాడు. ఒక పంతులు మాతో క్రీస్తే నిజ దేవుడు ఆయనే నమ్ముకో స్వస్థత వస్తుందన్నాడు.

అమ్మకు చేతబడి శక్తుల ప్రభావంతో అతి బలహీనతతో బాధ పడేది. ఇంట్లో దయ్యాలు స్వేచ్ఛగా తిరిగేవి. అల్లరి చేసేవి మేము నల్గురము ఏడుస్తూ రాత్రిళ్లు గడిపేవారము. ఆదురాత్మలు పాస్టర్ గారిని బాధించాయి. అందరూ భయపడి మమ్ములను వదిలి పెట్టేసారు. అమ్మ బాధలో ఉండగా అన్నం సమృద్ధిగా ఉండినను ఆకలి ఉండేది కాదు. అమ్మ మరణిస్తుందన్న భయంతో అక్క నేను చేయి పట్టుకొని ఏడుస్తూ కాలము గడిపేవారము. దేవునికి మాపై దయ రాలేదు ఎందుకనగా మా

పాపస్థితి అంతగా దిగజారినదని గ్రహించి ఓర్చుకొనేవారము. నన్ను సేవకు పిలిచాడు ఆ సంఘముకు దూరమైయ్యాక. భయంకర శ్రమలపాలయ్యాము. సైతాను చేతిలో చిక్కుకొని వింతైన శ్రమలను అనుభవించాము. దేవుడు దయగలవాడు ప్రేమామయుడు.

చివరకు దేవుడు పంపిన రీతిగా యవ్వనంలోనున్న ఒక పాస్టరుగారితో పరిచయము కల్గింది. దయ్యాలు వదలాలంటే ఉపవాస ప్రార్ధన అవసరమని వాక్యాధారంగా తెల్పాడు. నాకైతే వాక్యము సరిగ్గా తెలియదు గాని ఆ పాస్టర్ గారు బైబిలులో ఒక సంధర్భములో శిష్యులు దయ్యమును మేము వేళ్ళ గొట్ట లేక పోతున్నాము ఎందువలన? అని ప్రశ్నించగా ఉపవాసముతోనే సాధ్యమని తెలిపారు. ఆ పాస్టర్ గారు మా కొరకు ఉపవాసముండి ఇంటికి వచ్చి ప్రార్ధించే వారు. ఒక్కొక్క దుష్ట శక్తి మాటలాడుచూ, "మీ అమ్మను చంపివేస్తాను. అమావాస్యనాడు చేస్తానని బెదిరించింది. నాన్న అమ్మ , అక్కా , నేను కఠినమైన ఉపవాసంతో ప్రార్ధించాము. అమావాస్య రోజు జాగ్రత్తగా కనిపెట్టి ప్రార్ధించే వారము. కొన్ని పనుల వల్ల మరొక ఊరు వెళ్ళాము. అక్కడ మరొక పాస్టర్ దొరుకుతాడని నమ్మాము గాని అమ్మకు గతం కంటే తీవ్రంగా సైతాను శక్తి పీడించగా బలహీనురాలైంది. నేను బైబిలు చదువుటకలవాటు చేసికొనగల్గాను.

దేవుడు వాక్యం ద్వారా నాతో మాట్లాడారు. ఎక్కడ నీవు అవమానించబడ్డావో అక్కడే నిన్ను స్థిరపరుస్తానన్నారు. అనగా అక్కడే స్వస్థత లభించగలదని నిరీక్షించాను. నా మాటలు వారు లక్ష్య పెట్టలేదు. నేనొక సారి ఒక మందిరానికి వెళ్లి ప్రార్ధించాను. నాకు దురాత్మలపై జయము కల్గు జీవితం కోరలేదు గాని ప్రార్ధించాను. నన్ను, అమ్మను, బ్రతికించమని ప్రార్ధించాను. ఒక పాస్టరుగారు ప్రవచనాత్మకంగా మాట్లాడారు. "బాబు, నీవు యవ్వనంలో ఉండి ప్రార్ధిస్తున్నావు. నీవు శక్తి తో ప్రార్ధించగా భూమి ఆకాశము వణుకుతాయి సుమ అన్నారు. మేమంతా ఆ పాస్టర్ గారితో ప్రార్ధన చేయించుకొని మా ప్రాంతము తిరిగి రాదలచాము. వెంటనే ఆ పాస్టర్ గారు బాబు, ఇది నీ వలనే జరుగుతుందేమో అన్నాడు. ఒకరి పాపం మరొకరికెలా సంక్రమిస్తుంది అని ఆలోచించాను. ఇక పాస్టర్ ప్రార్ధనతోనే సాధ్యమా ? నేను ప్రార్ధిస్తే జయంరాదా? అని కలిసి భారంతో బాధ్యతతో ప్రార్ధించాను.

అమ్మకు తల నొప్పితో నుండగా దురాత్మ బయటకు వచ్చి మాట్లాడింది. నేను సహజంగా పిరికి వాడిని గాని దేవుని మాట వినిన వెంటనే ఆ దురాత్మలన్ని వెళ్లిపోయాయి. నోట మాటరాలేదు. ఆయన నామము బలమైనది, ఆయన శక్తి, స్వయంగా చూచాను, 30 పైగా దురాత్మలు వాటి పేరు చెప్పాయి. నీవు నరకానికి



వెళ్ళు అని దయ్యాలతో చెప్పాను. ఎక్కడ యేసు ఉంటాడో ఆయనే శక్తి గల దేవుడని ఆ దయ్యాలన్నీ ఒప్పుకున్నాయి. ఆ క్రీస్తు బలమైన శక్తి గల దేవుడు అగ్నివంటి దేవుడని సాక్ష్యమిచ్చాయి. ఆ క్షణములో వాక్యం ద్వారా నన్ను పిలిచారు. మా నాన్న అమ్మ వెళదామని చర్చి కోరుకున్నారు. ఆ సంఘస్థులు మాకు సహాయపడినను ఆచర్చి ఇష్టపడలేదు. నిన్ను వాక్యంతో పిలిస్తే సేవ చేస్తావా? దర్శనం లేదంటున్నారు. నన్ను వాడుకుంటారా? సేవ నావల్ల కాదని నిరుత్సాహపడేవాడిని. ఇంటరు సెకండ్ ఇయర్ చదివాను. మొద్దువాడిగా ఉండేవాడిని.

ఉపవాసముండి జ్ఞానం కావాలని ప్రార్ధించగా దేవుడే నాకు పరిశుద్ధాత్మ ద్వారా చదువుట, అర్ధంచేసికొనే జ్ఞానము సమృద్ధిగానిచ్చారు. ఇపుడు చాలా బాగా చదువగలను. వాక్యము వివరించు నేర్పునిచ్చారు. యవ్వనంలో సంతోషించుటకు, క్లబ్స్, సినిమాలు, సిగరెట్లు, అమ్మాయిల స్నేహము సంతోషాన్నిస్తాయని తలంచేవాడిని. నాకు గతం లో కోపం ఎక్కువ ఉండేది. నిరీక్షణ సువార్తిక సంఘంలో పని చేయాలనీ లేదు. నాకు ఏమి తెలియదని నన్ను దేవుడి సేవకు వాడుకోలేదని తలంచేవాడిని. దేవుని ప్రార్ధించగా దేవుడు చాల సమర్ధునిగా మార్చారు. నేను ప్రార్ధించగా పరిశు ద్ధాత్మ వ్యక్తిగా ప్రార్ధన వింటున్నట్లు చల్లని హస్తం స్పర్శ, ఆ అగ్ని తాకిడిని అనుభవించాను. ఎన్నో అద్భుతాలు చూచాను అవిశ్వాసి భయం ఆవరించేది. ఉ పవాసం చేయు సమయంలో నాద్వారా యేసునామములో స్వస్థతలు జరుగు చున్నట్లు గాను, నేను వేదిక ఎక్కి ప్రసంగం చేస్తునట్లు నేను స్పష్టంగా దర్శనం లో చూచాను. నాకు చాలా ధైర్యం కల్గింది. నాకు నోటా మాట సరిలేదు. ధైర్యం లేదు కానీ ఆయన కృప వల్ల నా కుటుంబంలో అందరిని ఆరోగ్యంగా ఉంచాడు. నేను ఆ తర్వాత మంచి బైబిలు కాలేజీలో చేరాను. దేవుని మందిరంలో సేవ చేయనన్నాను అని ప్రార్ధించగా అక్కడే సేవ చేయుటకు దర్శనం ఇచ్చారు. నిరీక్షణ సువార్త మందిరములో పని చేయాలనీ దర్శనంలో చూపారు. నా స్నేహితులంతా దేవుని పని చేస్తూ ఉండగా నాకు పని లేదని భాధపడగా నాకు సన్నిధిలో పని చేయు అవకాశం ఇచ్చారు.

**నా దేవుని పిలుపు ఆధారంగా సేవచేయుట.**

దేవుడు నాకు పెండ్లిని చూపారు నేను ఒప్పుకోలేదు. ఒంటరిగా సేవ చేయాలనీ కోరాను. అనుకోని రీతిగా మా స్వగ్రామము వెళ్ళాము. ముందుగా అక్కకు పెండ్లి ప్రయత్నాలు చేయుటకారంభించగా మామయ్య ను కలిసాము. ఆయన దైవ సేవలో నుండేవారు. మామయ్య సంఘపెద్ద. విశ్వాసిగా ఉండేవారు. నా మామయ్య కూతురికి 5 మంది పెండ్లికొడుకులను చూచి నిరుత్సాహంతో ఉండేవారు. మామయ్య తన కుమార్తెను నాతో పెండ్లి చేయుటకు అసలు ఇష్టత చూపేవాడు కాదు. తర్వాత నేను

భక్తి పరుడని గుర్తించి. నా కోసం మామయ్య ప్రార్థించాడు. ఆ రాత్రి దర్శనంలో నన్ను చూపించారట. తర్వాత మరల ప్రార్థించగా నాతల్లిదండ్రులను దేవుడు మామయ్యకు చూపారట. పరిశుద్ధాత్మ ద్వారా ఆయన కుమార్తెకు నాతో పెండ్లి చేయుట దేవునిచిత్తమని గ్రహించారు. ఆయన అమ్మతో చెప్పాడు. నాకు ఇష్టం లేదు. అమ్మాయికి కూడా ఇష్టంలేదు. అయినా ఒక అనాథ పిల్లను చేసుకొని సేవలో ఉందామని తలంచాను. ఎలాగో అన్నయ్య బాధ పడతాడని మామయ్య కూతుర్ని అడిగింది. ఆ అమ్మాయి నన్ను వివాహము చేసుకొనుటకు సమ్మతించింది. ఆ వారంలో నాకు వాక్యం ద్వారా తల్లిదండ్రులను సన్మానించుము అని వచ్చింది.

దేవుడెందుకిట్లా సందేశమిస్తున్నారని ప్రార్థించాను. మా అమ్మ నన్ను సూటిగా అడిగింది. నీకు పెండ్లి చేయదలిచానంది, సరే అమ్మ నీవెవరిని చూపినను చేసుకొనుటకు మీమాటకు లోబడుటకు నా కిష్టమే అన్నాను. నాకు దేవుడే ఒకరిని నిర్ణయించి ఉంటారని నా నమ్మిక అన్నాను నాకు దర్శనం ఇవ్వండీ. ఒక సూచనా ఇవ్వండి అని ప్రార్థించాను. నీ సంతానం విస్తరింపజేస్తానన్నారు. తర్వాత దర్శనములో మా మామయ్య కుమార్తె కన్పించింది. వీరిద్దరు జతపర్చబడుదురని విన్నాను. పెండ్లి జరిగింది. అమ్మ నాన్న బలవంత పర్చారన్నారు. ఎన్నో విమర్శలు వచ్చాయి. 5సంవత్సరముల తర్వాత పెండ్లవుతుందని తలంచాను. ఇవన్నీ జరుగుట సేవకొరకేనని అందరు స్థిరపడ్డారు. సంఘములో అందరికి సాక్ష్యం చెప్పదలచాను ప్రార్థించి దర్శనము పొందాను. సంఘంలో చెప్పి అనేకరకాలుగా దేవుడే వాడుకుంటున్నారు. సంఘంలో మంచి సాక్షిగా జీవిస్తున్నాను.

చివరిగా నా జీవితమే ఒక గొప్ప సాక్ష్యముగా దీవించారు. దేవుని సేవకు వచ్చాక సంఘ సేవకులను. పెద్దలను విమర్శించేవారం. మేము సరి చేసికోవాలని కనపరిచారు. మా కోసం సంఘంలో పెద్దలు ప్రార్థించారు. వారికీ నా కృతజ్ఞతలు. ఎన్నికలేని నన్ను, చదువురాని నన్ను, అనేక ఆర్థిక ఇబ్బందులలో, ఎన్నో అవమానాల పాలైనను ఎన్నో అనారోగ్యాలతో కృంగినను వెదకి రక్షించారు. అమ్మకు చాల సైతాను శక్తులు ఆవరించగా నన్ను రక్షించి స్థిరపర్చి నా ప్రార్థన ద్వారా ఆ చీకటి శక్తులను పారద్రోలు దివ్య శక్తి ఆయన నామశక్తిని అందించి గొప్ప విడుదలనిచ్చారు. వివాహవిషయాలు దర్శనమిచ్చి నిలబెట్టారు. బైబిలు కోర్సును చేయించి గొప్పగా సాక్ష్యం వాక్య పరిచర్య బాల్యంలో అమ్మ చేసిన నిబంధన స్థిరపర్చారు. ఆ దేవునికే స్తుతి కల్గుగాక ఆమెన్.



## 17. తిరుపతి దేవస్థానంలో హరిదాసుగా హరి కథలు చెప్పచూ ఎన్నో ప్రాంతాలలో హిందు మత ప్రచారం చేసినా క్రీస్తు రక్షించి క్రీస్తును ప్రకటించే బాగ్యమిచ్చారు.

**పాస్టరు లక్ష్మణాచారి గారు, విశాఖపట్నం,**

**ఫోను : 9494669417**

**"నేనెల్లపుడు యెహోవాను సన్నుతించెదను**
**నిత్యము ఆయన కీర్తి నా నోట ఉండును" – కీర్తనలు 34:1**

**స్వీయ పరిచయం :**

రక్షకుడైన క్రీస్తు నామములో మీకు శుభములు నాది మచిలీపట్నం అసలు నివాసం కృష్ణాజిల్లా నిడుమోలు గ్రామము యన్టి రామారావు గారి పక్కఊరు నిమ్మకూరు నిడుమోలు పక్కపక్కనే ఉంటాయి.



నా భార్య బిడ్డలతో గడిపిన ప్రాంతం అదే. బేతేలు సంస్థ దైవ సేవకుడు దేవ సహాయం గారు నాతో కలిసి మీరు చెప్పుచున్న గాథలన్ని కల్పితాలే నిజమైన సృష్టికర్త యేసు క్రీస్తు ఒక్కరే అని తెలిపారు. మీ బ్రతుకు మార్చుకోండి అని చెప్తుండగా బస్సురాగానే నేను వెళ్ళిపోయాను. ఆ భక్తుడు రెండు బైబిళ్ళు తీసుకొని మా ఇంటికి వెళ్ళి నాభార్యకు ఇచ్చి చదువుకోండి క్రీస్తే నిజమైన దేవుడని చెప్పి వెళ్ళినాడు. మేము విగ్రహారాధికులమని చెప్పినా చదివి నమ్మండి అని చెప్పగా నా భార్య బిడ్డలు క్రమంగా బైబిలు చదివారు వారికి యేసు మీద విశ్వాసం కలిగింది. నాతో ఏమి చెప్పలేదు నేను తిరిగి ఇల్లు చేరి మడి కట్టి శ్లోకాలు వల్లించాను. కొబ్బరికాయ కొట్టి గంట కొట్టి పూజ పూర్తి చేసాక ఫలాహారం తీసుకోమనగా కళ్ళకు అద్దుకొనేవారు. లోపలవారంతా యేసు రక్తమే జయం అని ప్రార్థించుకొనేవారు. నా పిల్లలకు విద్యాభ్యాసానికి అనుకూలంగా మచిలీపట్నం అనుకూలమని ఇల్లు అద్దెకు తీసుకొని మచిలీపట్నంలో స్థిరపడ్డాము. నేను హరికథ చెప్పడానికి బయటకు వెళ్ళి వచ్చేవాడిని. ఒకసారి బళ్ళారి వెళ్ళాను 10 రోజులు బ్రహ్మంగారి చరిత్ర చెప్పు అవకాశం ఇవ్వబడింది. సిద్ధపడి అన్ని సర్దుకొని వెళ్ళు సమయంలో వారి బంధువులు మరణించారని ప్రోగ్రాము ఆగిపోయింది

తిరిగి మచిలీపట్నం వచ్చాను. మా కుటుంబికులంతా నేను లేనని క్రీస్తును ఆరాధించి సేవకుని సందేశం కొరకు వేచియున్న భార్యబిడ్డలను చూచి అవాక్కయ్యాను. క్రైస్తవ విశ్వాసులు కూడా వచ్చారు. లోపల ప్రవేశించలేకపోయాను. మా దేవుళ్ళ భజనలా అని ఆలోచించాను. నా భార్య చేస్తున్న ప్రార్థన విన్నాను. స్తుతి దేవా ఇన్నాళ్ళు నా గృహంలో ప్రార్థన జరుపుకునే ధన్యత ఇచ్చినందుకు వందనాలు అని చెప్పుట విన్నాను. మా పాప కూడా మా నాన్న చుట్టు కంచె వేయండి మా ప్రార్థనలకు ఆటంకం రాకుండా చేయండని ప్రార్థించింది. అంతా వింటూ బయటనే ఉన్నాను. అంతలో నా కుమార్తె కన్నులు తెరచి చూడగా నేను కనిపించాను. నాన్న వచ్చాడమ్మా అన్నది కలవరపడ్డారు కుర్చీ వేసింది ఏం భజన అని అడిగాను. కూడిక పెట్టుకున్నాము అన్నది. క్రీస్తు అగ్రజాతి వారికి తగడు అని అరిచాను. అందరిలో కూర్చోకుండా వెనుక కూర్చున్నాను. పాస్టరు గారు వాక్యం చెప్పిన తరువాత ప్రార్థన ముగించి కానుక తీసుకొని నన్ను సమీపించి నాన్నగారు మీరు కూడా మందిరానికి రండని చెప్పి వెళ్ళిపోయారు. మీ అమ్మకు బుద్ధి లేదని చాలా కోపపడ్డాను. అనరాని మాటలు అనగానే నీవు మనిషిలా బ్రతుకు నీవు నీచకులస్తుల మతాన్ని గౌరవిస్తున్నావు గనుక నీవు పెట్టిన అన్నం తినను నా అవసరాలన్ని నాకుమార్తె చూడగలదని చాలా విసుక్కున్నాను. నా భార్య అరగంటలో వచ్చి తనకున్న అభరణాలు తీసివేసింది. మెడలో మంగళ సూత్రాలు కూడా తీసేసింది. నా యెదురుగా నిలిచింది. నేను బయట పడుకున్నాను. నా భార్య పిల్లలు లోపల పడుకున్నారు. ఏదో మంచంపై ఉన్న పాప ఏమిటో చెంగుపై పడింది వెంటనే ఆక్రిమి దగ్గర ఉన్న ఎలుక దూరిపోయింది. అప్పటికే నోటిలో నురగలు గక్కుతున్నది. నా భార్య పరమ డాక్టరు ప్రభువున్నాడు మందిరాన్ని ఆశ్రయించగా అందరూ చేయి చేయి పట్టుకొని గొలుసు ప్రార్థన భారంతో కన్నీటితో చేయుట చూచాను. పాస్టరు గారు కూడా ప్రార్థించారు. నీవే మా దేవుడవు పరమ వైద్యుడవు మా రక్షకుడు నీలాంటివారు లేరు, నీవు కొదమ సింహముగా రానున్నావు, మధ్యాకాశం నుండి నీ స్వరం వినగానే అందరు లేపబడుదురు సమాధుల నుండి లేచి నిన్ను చేరుదురు. ఆరాధనకు అర్హుడవు యెహోవా తనయుడవు నీవే నీ బిడ్డలమునాతో గడిపే భాగ్యమునీయండి దేవా ఈ విధంగా స్తుతించి ఆరాధించి పాప కదలగా పాపను చూచి ధైర్యం తెచుకున్నారు. నా భార్యతో నాకు మాటలు లేవు. మంత్రాలకు చింతకాయలు రాలవు అన్నాను. దైవజనులు కొబ్బరి నూనె



రాసిన స్థలం చూపింది. మనసులో ఆ దేవునికి కృతజ్ఞతలు తెలిపాను. నాలుగు రోడ్ల కూడలిలో వేదాంత గానం వినబడింది. దేవునిపై పాట రాయాలని తలంచగా అసంకల్పితంగా సిలువ గుర్తు వేసాను. నా కుమార్తెను బ్రతికించిన క్రీస్తుపై పాట రాసాను. సాహిత్యము వికసించే రాగంలో రాసాను.

నమ్మదగినవాడు మన దేవుడు ఎవరిని విడువడు
దేవాది దేవుని ప్రియ కుమారుడతడు నీ కొరకు మానవుడయ్యాడు
యేసుకన్నా గొప్ప ఇహపరములో లేడు. నజరేయుడితడే
రేపు నీది కాదు యేసుని నమ్ముకో బాప్తీస్మము తీసుకో
రాయిరప్ప మొక్కి నరకము చేరవద్దు హల్లెలూయా
మారుమనసు లేదు రక్షణ లేదు నేను తప్ప అందరూ క్రీస్తును నమ్మారు.

**నా భార్యకు అనారోగ్యం సంభవించుట:**

నా భార్యకు అనారోగ్యం వాటిల్లింది. నిలబడలేదు, కూర్చోలేదు బాధతో విలవిలలాడగా ఆసుపత్రిలో చేర్పించాము. నీవు కూడా క్రీస్తు దేవుడని ఒప్పుకో అని నా కుమార్తె నన్ను హెచ్చరించింది. అమ్మ నీవు వేరు వేరు దేవుని నమ్ముట వలన అమ్మకు స్వస్థత కలుగదు అని చెప్పింది. గోడకు ఆనుకొనగా పాట నాలో నుండి వచ్చేసింది. రాయివి కాదు రప్పవు కాదు మా ప్రధాన కాపరివి నీవు చెట్టువు కాదు పుట్టవు కాదు సృష్టికర్తవు నీవు నీ ప్రేమ మధురం నీ కరుణ మధురము నీ నామము రోగులకు అమృత హస్తము నీ దక్షిణ హస్తముతో ఆదరించు మా అపవాది బారి నుండి కాపాడు మాట్లాడే దేవుడవు నీవు, లాజరు మరణించగా 4 రోజులలో తిరిగి లేపావు. యేసు అనగా రక్షకుడు అని అర్థమయింది. ఇంటికి వెళ్ళి తలుపులు వేసి ప్రార్థన చేయి అని సలహా ఇచ్చాడు. ఆ విధంగా ఇంటికి వెళ్ళి సాష్టాంగ నమస్కారము చేసి ప్రభువుతో మాట్లాడాను. ఎందరితోనో మట్లాడావు కదా నాతో కూడా మాట్లాడు ప్రభువా అని మొఱపెట్టాను ఏదేను తోటలో గంభీరముగా మాట్లాడావు. హాగరుతో మాట్లాడి కన్నీరు తుడిచి ఆదరించావు. ఆశీర్వదించావు కదా. అతి చిన్నవాడైన దావీదు సింహం బారి నుండి గొఱ్ఱెపిల్లను కాపాడాడు. రాజుగా చేసావు. నాతో మాట్లాడవా చర్చిలో పెద్ద వయసున్న స్త్రీ ప్రవచనాత్మకంగా మాట్లాడింది. నీకు

కాన్సరు వ్యాధి గనుక నీవు ఉపవాస ప్రార్థన చేసుకుంటే స్వస్థత లభిస్తుందని తెలిపింది. నా భార్యను మందిరంలో పడుకోబెట్టారు. మీరు కూడా అడగండి దేవుడు స్వస్థత ఇస్తాడు అన్నారు, ఆ మందిరంలో 500 మంది ఉన్నారు. మందిరం చేరి ప్రార్థన చేసాను.

కలుషం బాపవయా, కనికరం చూపు దేవాది దేవుడవు ఆది సంభూతుడవు పరలోక వైద్యుడవు నీవే. పరిశుద్ధుడవు దేవా దూతలచే కొనియాడబడు మహా దేవుడవు అని ప్రార్థించాను. నా ప్రాణం ఉన్నంత వరకు నీ పాటలే పాడతాను, నీ దివ్యనామమును కొనియాడుతాను ఇశ్రాయేలీయులకు ఇలవేల్పు నీవేయని ఇలలో సాక్షిగా జీవిస్తానయా. ఈ విధంగా మనసులో మాటలు చెప్పుకున్నాను దేవుని ఘనపరచి ఆరాధించి సేవిస్తాను. నా భార్య పూర్తి స్వస్థత కల్గి ఇంటికి చేరింది. క్రీస్తే ఎన్నో అద్భుతాలు చేశాడు. నిజ రక్షకుడు, సజీవుడు హిందూ మతాచారాలలో లీనమై విగ్రహాల వద్ద పూజారిగాఉన్న నాలో క్రీస్తు జన్మించారు. నాలో జీవిస్తూ సాక్షిగా నడిపిస్తున్నారు. ఇది మతం కాదు దివ్య మార్గం. మోక్ష మార్గం చేర్చేదని చదువరులు నమ్మాలని ప్రార్థిస్తున్నాను. ఆమెన్



# 18. చెత్త నుండి లేవనెత్తి పరిశుద్ధుని పరిచర్యకు పిలిచి కమ్యూనిష్టు బారినుండి రక్షించి దర్శనాల ద్వారా ప్రభువు బలపరచి ఆత్మల జాలరిగా నిలిపినందుకు దేవుని మహిమపరచుచున్నాను.

బ్రదర్ లాజరన్నగారు, ఒంగోలు, షాలోమ్ మినిస్ట్రీస్
ఫోను : 7780332851

**"యెహోవాను స్తుతించుడి. నా ప్రాణమా, యెహోవాను స్తుతింపుము నా జీవితకాలమంతయు నేను యెహోవాను స్తుతించె దను నేను బ్రతుకుకాలమంతయు నా దేవుని కీర్తించెదను" - కీర్తనలు 146:1**

**1. పరిచయం:**



ప్రభువు నామంలో శుభములు. నా పేరు లాజరన్న నా గతం చాలా బాధపూరితమైననూ నన్ను రక్షించిన ప్రభువుకే స్తుతి కలుగును గాక. నా మనసులో పాటను పాడి వినిపిస్తాను.

ఎన్నిక చేయలేదే నావారు ఎవరైనా
పిలువలేదే ఏ ఘనుడైన నన్ను పిలువలేదే
ఏ ఘనుడైన నన్ను పిలిచితి నిన్ననూ
రాజా నిలిపితిని నిన్నురా రాజా సీయోను రాజా

దావీదు మహారాజు యెహోవాను స్తుతిస్తాను అన్న మాట నాకు స్ఫూర్తి నన్ను చావు గోతి నుండి లేవనెత్తి బండపై నా అడుగులు స్థిరపరచి క్రొత్త గీతాన్ని నా నోట ఉంచిన ప్రభువు స్తుతికి పాత్రుడు.

నా బ్రతుకులో దేవుడు చేసిన విలువైన అద్భుతమైన విషయాలు వివరించుటకు నా సాక్ష్య రూపములో మీకు తెలిజేయుభాగ్యముకై దేవుని స్తుతిస్తున్నాను. లాజరన్న పేరుతో ఆంధ్ర తెలంగాణలో సుపరిచితునిగా నేడు బైబిలు చేపట్టి సంచరిస్తున్న నేను క్రీస్తు చేసిన త్యాగాన్ని ఎరుగక జీవించిన వాడిని. గుంటూరు జిల్లా వినుకొండ పట్టణంలో రత్తయ్య శేషమ్మ గార్లకు జేష్ఠ కుమారుడను ఇద్దరికీ చదువు లేదు. నాకొక అక్క ఉంది. క్రైస్తవుడనని లోకానికి చెప్పుకున్నాము గానీ ప్రార్థన చేసుకున్న అనుభవం లేదు. నాన్నను తాగుబోతుగానే చూచాను. సారా తాగేవాడు. వినుకొండలోనే మేస్త్రీగా

టేకు, నాపరాళ్ళు అమ్మే షాపులో పని చేసేవాడు. అక్కకు వివాహమయింది. నాకు ముగ్గురు తమ్ముళ్ళు 6 మందిమి కలిసి జీవించేవారము. మా నాన్న త్రాగుడు అమ్మ కన్నీరు బాధ కలిగించేది. నాన్న మంచివాడే గానీ సంపాదించినది సగం ఖర్చు పెట్టేసేవాడు. మిగిలిన డబ్బు అమ్మ చేతికిస్తే అదే సర్ది భోజనం చేసేది. నాన్న తాగి వచ్చేసరికి అన్నం కూర వడ్డించేది. మాది మట్టి గోడలు గల ఇల్లు నివాసంగా ఉండేది. ప్రతి రోజు 25 పైసల వ్యయంతో కిరసనాయిలు కొని దీపంలో పోస్తే రాత్రి గడిపేవారము. అమ్మమ్మకు అమ్మకు నత్తి ఉండేది. నాకు మాటలు సరిగా రావు నేనొక జోకరుగా మారాను. బడికి వెళ్ళినా చదువు అబ్బలేదు. నాలోపం కారణంగా ఎవరు నన్ను ప్రశ్నించేవారు కాదు. అందువల్ల చదువుట మానివేసాను. దరిద్రతలో పుట్టాను. 9వ తరగతి వరకు చెప్పులు లేవు. 70 రూపాయలతో ఒక ప్యాంటు కొని ఇచ్చాడు. చిరిగిపోయినా దానినే కుట్టుకొని వేసుకున్నాను. కోడికూర, మాంసం వండుకునేవారము కాదు బొంబాయి రవ్వ తినేవారము. తోటి వారు మంచి వస్త్రములు ధరించినా చూచి బాధపడేవాడిని. ఎందుకింత పేదరికంలో పుట్టాను దేవుడున్నాడా వారిని ధనవంతులుగా ఉంచి నన్ను నిరుపేదగా ఎందుకు చేసాడు కులం లేదు, డబ్బులేదు ఎందుకీ స్థితి అని బాధపడేవాడిని. చిత్తుకాగితాలు ఏరి అమ్మి వచ్చిన డబ్బును అమ్మకు ఇచ్చేవాడిని. నేను కాగితాలు ఏరుతుండగా ఇద్దరు టీచర్లు, తోటి విద్యార్థులు చూచారు తరువాత రోజు బడిలో నన్ను హీనంగా చూసి ఏడిపించారు. కేజి చిత్తుకాగితాలు ఎంత అని ఎగతాళి చేసేవారు. అమ్మ మంచి మాటలు చెప్పి ఓదార్చింది. బాబు దొంగతనం చేస్తే తప్పు కానీ కష్టపడి పని చేస్తే తప్పు కాదు అన్నది. అబద్ధాలు చెప్పరాదు, మోసం చేయరాదు కుటుంబం పోషించడానికి పని చేసుకోవచ్చున్నది. 7వ తరగతి నుండి 10వతరగతి వరకు అదే పనిలో ఉన్నాను. ఊరిలో వివాహం అయితే రికార్డు డాన్స్ చేసి వారు పెట్టిన అన్నం అంగిలో దాచి ఇంటికి తెచ్చేవాడిని. వేసవిలో ఐస్క్రీం అమ్ముతూ ఇంటిలో ఖర్చులకు ఇచ్చేవాన్ని. నాన్న తాగుడు బలహీనత వల్ల డబ్బులు చేతికి అందేవి కాదు. నేనే ఎందుకు పేదవాడిగా పుట్టానని బాధ ఉండేది. వెలివేయబడిన కులములో పుట్టాను.

**అవమానాల మధ్య జీవితం :**

ఒక రోజు ఎండలో వెళ్తుండగా ఒక అమ్మను దాహానికి నీరు అడిగాను. చెంబులో నీరు తెచ్చి నీ కులం ఏదని అడిగింది. చెప్పగా కాలితో తన్ని పో అన్నది. అదే చెంబుతో పైనుండి పోసి తాగు అన్నది. ఎందుకీ నాకు ఈ స్థితి అని పదే పదే



బాధపడేవాడిని. నా బ్రతుకులో నెమ్మది ఉండేదికాదు. నేను పనికి రాని వాడిని చదువు లేదు. మాటలు సరిగా రావు నాపై నాకు అసహ్యత కలిగేది. పుట్టకపోయినా పర్వాలేదనిపించింది. కమ్యూనిష్టు వారి మాటలు విన్నాను. దేవుడు లేడని ఎర్రజెండ పట్టుకున్నాను. ఎర్రజెండ నినాదాలు చేసాను రౌడిగా మారాను. చందాలు పోగు చేసేవాడిని. ఇంటిలో మంచివాడిగా బయట దుర్మార్గుడుగా కపట జీవితం జీవించేవాడిని. సినిమాలు చూచేవాడిని.

ప్రధానులతో వారిని కూర్చుండబెట్టుటకు నేల నుండి దరిద్రులను లేవనెత్తువాడు పెంట కుప్ప నుండి బీదలను పైకెత్తువాడు. కీర్తన 113:8

**క్రీస్తులో కొత్త జీవితం :** నా జీవితంలో అట్టి మాటలెన్నడు వినలేదు. ఏ విప్లవ నినాదాలు నా జీవితాన్ని మార్చలేదు. వాక్యం వినగా ఆ మాటలు నా కొరకే అనుకొని రోడ్డు మీద ఆగిపోయాను. భగవంతుడా బీదలకు ఆధారం ఇవ్వగలిగితే నేను నీ యెదుట నిలిచానయ్యా నన్ను మార్చు నీ సేవ చేస్తానని నిబంధన చేసుకున్నాను. ఆ రోజు జాన్‌గారు సుశీలమ్మ గారు సత్తెన పల్లి నుండి వచ్చారు. 30 మంది కూడుకునేవారు. ఆత్మీయ తండ్రి అబ్రహాము సుధాకర్ గారు సతీమణి మేరి గ్రేస్ గారు ఆత్మీయంగా బలపర్చారు. వారి దగ్గరకు వెళ్లగా ఏదో బరువు తీసేసినట్లు అనిపించింది. నాలో చెత్త అంతా తీసి శుభ్రపర్చబడిన అనుభవం పొందాను. హల్లెలూయా.

ఆ సుశీలమ్మగారికి నామీద అనుగ్రహం కలిగింది. నన్ను క్రీస్తు చెంతకు నడిపించి రక్షణానుభవం అందించాలన్న భారం ఆమెకు కల్గింది. ఆమె పాట పాడగలదు. నన్ను పిలిచి ఆ పాట నేర్పించి ప్రార్థన నేర్పించింది. రౌడీ జీవితం పూర్తిగా మారలేదు. ఒక రోజు రౌడీలకు పని అప్పగించేవాడిని, మారణాయుధాలు ఉండేవి. అబద్ధాలు నేర్చాను, ఇవన్నీ ఎవరివి వారికి ఇచ్చేదామని వెళ్తున్నాను. హనుమాన్ నగర్‌లో ఒకరిని చంపాలని వచ్చానన్నాడు ఆ గాయపర్చిన వ్యక్తిని చంపాలనుకున్నాను. ఆ క్షణంలో మా తల్లి అడ్డం వచ్చింది. ఆమె మాటలు విని షాకులో కిందపడిపోయింది. తరువాత వద్దని చాలా ఏడ్చింది. నాన్న గురించి కూడా అంతగా ఏడ్వలేదు. నీ రహస్య జీవితం ఇంత దారుణంగా మారిందా అన్నది. ఆమె ఏడ్చుట నేను వేదనకు గురయ్యాను నా ఆత్మీయ తల్లి దగ్గరకు తీసుకొని వెళ్ళింది. చాలావిషయాలు వివరించారు ఆ దినం స్థిరమైన నిర్ణయం తీసుకున్నాను. దౌర్జన్యం చేయు జీవితానికి స్వస్థి చెప్పాలనుకున్నాను. సినిమాలు మానలేదు. మందిరంలో ప్రతి రాత్రి సంపూర్ణ

ఆరాధన జరిగేది. నా ఆత్మీయ తల్లి పరిశుద్ధాత్మ పూర్ణురాలై ప్రవచనం తెలిపింది. నా కుమారుడా నేను నిన్ను వాడుకొనబోవుచున్నాను. నీవు నా సేవకుడివి అని ప్రభువు నిన్ను కోరుకున్నాడని చెప్పింది. ఆ మాటలు వేరే వారి కొరకు అని తలంచాను. నాకుమారుడా లాజరస్ అని పిలుపు వినిపించింది. నా సేవకు ప్రతిష్ఠించానని వినిపించింది. శారావలె నవ్వుకున్నాను. పొరపాటున నన్ను పిలిచారా అన్నాను.

దేవుడు నేనే కదా నోరు ఇచ్చింది నిన్ను వాడుకుంటాను అన్నాడు. ప్రభువా నేను కడుపేదను బట్టలు సరిగా లేవు. సరైన స్థితి లేదు. ఆహారము సరిగా లేదు అన్నాను. రాబోవు కాలంలో అనేకులకు ఇచ్చే విధంగా నిన్ను దీవిస్తాను అన్నారు. ప్రభువు కొరకు జీవించాలని నిర్ణయించుకున్నాను. మా పాస్టరు గారు బైబిలు స్టడీకి పంపుతాను అన్నారు. 10వ తరగతి 3 సార్లు తప్పాను కానీ బైబిలు కాలేజిలో ప్రథమ శ్రేణిలో పాసయ్యాను. 1994 డిసెంబరు 19వ తేదిన ఫుల్ గాస్పల్ పరిచర్యలో సుదాకర్ అయ్యగారు వివాహ వేడుకకు రమ్మన్నారు. మొదటిసారిగా ఒంగోలులో అడుగు పెట్టాను. నిన్ను ఈ జిల్లాలో వాడుకుంటాను అనే స్వరం విన్నాను. వినుకొండలో నా పరిస్థితి ఎరిగినవారి మధ్య సేవ చేయదలిచాను. 1995 ఆగష్టు 24వ తేదిన మేరి అనే యువతితో వివాహం జరిగింది. 1996లో గుంటూరులో ఉండి ప్రార్థన చేయగా ఒంగోలు పట్టణం చూపించారు. నాకిష్టం కాలేదు. 2 సంవత్సరాలు దర్శనం ఇచ్చి మాట్లాడేవారు. నేను వెళ్ళుటకు ఇష్టమైతే ఆత్మీయ తండ్రితో మాట్లాడాలి అన్నాను దైవజనుని కుమారుడు రవిని సంప్రదించాను. ఒంగోలులో గోపాల్ నగర్లో సేవ ఆరంభించాను. దేవుడు ఇద్దరు మగబిడ్డలనిచ్చారు. సేవలో ప్రేమించే విశ్వాసులనిచ్చారు. ప్రభువా ప్రేమిస్తావని తెలుసు గానీ ఇంతగా ప్రేమిస్తావని తెలుసుకోలేకపోయానయ్యా అని దేవుని స్తుతించాను. పాటలు వ్రాయుట, పాడుట వరంగా ఇచ్చాడు. దేనికి పనికి రాని నన్ను అనేకులకు ఉపకారిగా మార్చారు. నా కుటుంబం కొరకు, పరిచర్య కొరకు ప్రార్థించండి. బహుజనములకు నన్ను శోభాతిశయంగా మార్చారు. అనేకులకు నా సాక్ష్యం ఉపయోగకరం కావాలి. ఏ దిక్కు లేని నాకు దేవుడు కోటగా, కొండగా నిలిచారు నా జీవితాంతం క్రీస్తు ప్రేమను కొనియాడగలను.

**సేవా ఫలితాలు :**

రెట్టింపు ఉత్సాహంతో రెట్టింపు ఆధ్యాత్మిక అనుభవాలతో కొనసాగు



కృపనిచ్చారు. లేపబడిన దర్శనముతో సాగిపోవాలని తలంచాను. ఒంగోలులో లోతైన శ్రమలు, ఆర్థిక ఇబ్బందుల నుండి లేపాడు వివరిస్తాను.

**అపో 26:19**

కాబట్టి అగ్రిప్ప రాజా ఆకాశము నుండి కలిగిన ఆ దర్శనమునకు అవిధేయుడను కాక అని పౌలు లోబడిన రీతిగా ఒంగోలులో రఫాయేలు గారి పెద్ద కుమారుని వివాహం కొరకు మొదటిగా ప్రవేశించే సమయంలో నాలో ఒక స్వరం విన్నాను. ఒంగోలు పట్టణస్తులను దీవించు పరిచర్య చేయు ధన్యతనీయండని ప్రార్థించుట ఆశ్చర్యం కలిగించింది. తర్వాత మేరి అనే వనితతో వివాహం జరిగింది. తరువాత గుంటూరులో పాస్టరుకు సహకారిగా ఉన్నాము. రోజు ఆత్మీయంగా బలపడ్డాము. నేనెక్కడ సేవ చేయాలని ప్రార్థన చేసాను. నేను మాటలాడు సమయంలో స్వస్థతలు చూసాను. ప్రభువు ఒంగోలు అని చూపించారు. 18 నెలలు గుంటూరులోనే సేవ చేయగలిగాను.

యిర్మియా 20:7 ప్రభువా నీవు నన్ను ప్రేరేపింపగా నీ ప్రేరేపణకు లోబడితిని నీవు బలవంతం చేసి నన్ను గెలిచితివి. పరిశుద్ధాత్ముని ప్రేరణ నన్ను బలవంతం చేసింది. ఒంగోలులో పరిచర్య ఇష్టం లేనప్పటికీ సుధాకర్ గారు డబ్బులిచ్చి ఒంగోలు పంపారు. 1997 జూన్ 30వ తేదిన వెళ్ళాను సంఘం చూపకుంటే రిక్షా తోలుకుంటాను అని చెప్పగా నెలకు 600 రూపాయలు 6 నెలల వరకు సహాయం చేస్తాను అన్నారు.

**సేవా ప్రారంభం :** ఒక ముసలామె కనిపించింది గది అద్దెకు కావాలని అడుగగా నా సామాను చూచి 220 అద్దెకు ఒక రూము ఇచ్చింది. ఒక ఇంట్లో కుటుంబ ప్రార్థన చేసి తిరిగి వచ్చేసరికి ఇంట్లో నీళ్ళు వచ్చాయి. 50 కిలోల బియ్యం తడిచిపోయాయి. బియ్యం పడేసాను. తినుటకు ఆహారం లేకుండా బాధపడ్డాము. నాకు కండక్టరుగా ఉద్యోగం వచ్చింది కానీ సేవ కొరకు సమ్మతించలేదు. వినుకొండలో 21 రోజులు ప్రార్థన చేసాను. ప్రభువా నన్ను అభిషేకించి వాడుకో మండుచున్న హృదయంతో పరిశుద్ధాత్మ నాలుకతో పట్టువిడువక ప్రార్థన చేయసాగాను. ఒక వ్యక్తి ఉద్యోగం కొరకు ప్రార్థించమని అడిగారు. ప్రార్థించగా ఉద్యోగం లభించింది. నేను కూడా ఉద్యోగం చేయాలనే ఆశ కలిగింది. ఉద్యోగం ఇప్పించండి ఉద్యోగం చేసుకుంటూ సేవ చేస్తాను అని అడిగాను ప్రభువు నా ప్రార్థన నిరాకరించారు.

ప్రభువు నన్ను ప్రశ్నించారు ఆకలి అయినా, శ్రమయైన, మరణమైనా సేవలో

ఉంటానని మాట ఇస్తావా? అని అడిగారు. నేను మూడు విషయాలు చేయమని అడిగాను సరే అన్నారు. నా వెంట మీరు ప్రతి క్షణం ఉండాలి, నేను చేయి పెట్టిన చోట మీరు చేయి పెట్టాలి, నాఅడుగు కంటే మీ అడుగు ముందు ఉండాలి. నా మనోనేత్రములు వెలిగించబడ్డాయి. నీకు నాకు మధ్య ఒక నిబంధన కావాలి. ఆకాశం నుండి ఒక కాగితం దిగింది. మా మాటలన్ని వ్రాయబడ్డాయి. నా పేరు సంతకం చేసాను. నా చేవ్రాలుపై నజరేయుడైన యేసు అని సంతకం పెట్టారు. ఒక ఉద్యోగస్తునికి లేని సంతోషం నీకిస్తాను నిన్ను పోషిస్తానని తెలిపారు. నీ సేవకు వచ్చాను 2 నెలల్లో చాలా నష్టం అనుభవించాను అని అన్నాను. నేను నా భార్య భోజనం చేసిన రోజులు లెక్కించగలము. ఇల్లు మారాము పాస్టరు గారు పిలిస్తే బెల్లంకొండ వెళ్ళాము. వర్షం రావడం వల్ల ఇల్లు తడిచిపోయింది. ఇంటి పక్కనవారు బియ్యం ఇస్తే వద్దన్నాము. దేవా నేను నీచేత పంపబడ్డాను ఆహారం మీరే పంపాలని ప్రార్థన చేవాను. సాయంత్రం ప్రార్థించిన వేళలో ఒక యవ్వనస్థుడు సైకిల్‌పై వచ్చి అమ్మ పంపింది 5 కేజిల బియ్యం సరుకులు అని ఇచ్చి వెళ్ళాడు. మా విశ్వాసం అధిక మయింది. తరువాత కిడ్నీ బాధితురాలి కొరకు ప్రార్థించాను. స్వస్థపరచి దేవుడు మహిమ పొందాడు. లెక్కించలేనన్ని అద్భుతాలు చేస్తూ వాక్యం స్థిరపరుస్తూ చిన్న పరిచర్యలో తోడుగా ఉండి నడిపించారు. మాకు 4 సంవత్సరాల వరకు పిల్లలు లేరు. ఆత్మీయబిడ్డలనీయమని అడిగాను. 1999 సంవత్సరం ఫిబ్రవరి 18వ తేది కొంత మందికి బాప్తీస్మం ఇచ్చాను.

ఆ తరువాత నాకు మొదటి బిడ్డను దేవుడిచ్చారు. ఆ బాబు 2వ సంవత్సరంలో అస్వస్థతకు గురయ్యాడు. చివరకు మందులతో బాగయింది. రెండవ బాబు పుట్టాడు. బాబుకు అస్వస్థత కలగగా చిన్న పిల్లల డాక్టరుకు చూపగా ఆక్సిజన్ పెట్టాలి అన్నాడు. డబ్బులు లేవు మందులు రాసి పంపాడు. సంఘం పెద్దది కాదు ఆదాయము లేదు. ఆటో కావాలని ఒక వ్యక్తిని అడిగి తీసుకొని 4 నెలలు ఆటో తోలాను. రాత్రి సేవలో ఉండేవాడిని. సేవ అన్నాడు దర్శనమన్నాడు అని సణిగారు. పౌలు డేరాలు కుట్టిసేవ చేయలేదా అని ప్రోత్సహించారు.

ఒకసారి ఆటోలో యవ్వనస్తురాలు వృద్ధురాలిని ఇంటిలో దించగా మీరు దైవ సేవకులా దేవుడు మిమ్ములను అధికంగా వాడుకుంటారు అన్నది. చాలా పేద స్థితిలో చలికి వర్షానికి ఇబ్బందులు ఎదుర్కొన్నాము. ఒక అమ్మాయి చీటి వేస్తున్నాను మందిరానికి ఒక చీటి ఇస్తానన్నది. దేవుని నడిపింపు నుండి బయటకు వచ్చాను. ఈ విషయంలో దేవుడు సహించడు ఒప్పుకోడు, జాగ్రత్త వహించండి పాడుకున్నవారు



మానుకున్నారు నన్ను పిలిచి జైలు పాలు చేస్తారని ఆ చీటి నా పేరున నిలబడమని తప్పించుకోగ 8 లక్షలు కట్టవలసి వచ్చింది. డబ్బు వద్ద ప్రేమ పనికి రాదని గుణపాఠం నేర్పారు. అప్పులవారు భయంకరంగా నిందించేవారు. బిడ్డలను దూషించారు, క్షమించమని ప్రార్థించాను. శ్రమలు కలుగగా ముందు త్రోవ విడిచాను అని గోజాడి ప్రార్థించాను. అవమానాలు, ఆర్థిక పరిస్థితుల వల్ల నాలాటివాడు దేవునికి పనికి రాడు నా బ్రతుకు వ్యర్థమని ఎంచాను. లారి కింద పడి మరణించదలిచాను. పిల్లలు అస్వస్థతకు గురికాగా అప్పుల పాలయ్యాను. ఒంటరినయ్యాను. నన్ను మర్చిపోయావా ప్రభు అని తలంచగా నేనెరుగని వ్యక్తితో హెచ్చరించావా అని స్తుతించాను. నేను నీతో ఉన్నాను, నీవు నా సొత్తు, ముద్దు బిడ్డవు అన్నాడు. నా భార్యకు కడుపు నొప్పి రాగా ఆసుపత్రిలో చూపించగా కడుపులో గడ్డ ఉంది అన్నారు. నా భార్యను ప్రార్థన ద్వారా దేవుడు బ్రతికించారు. నన్ను బలపరుస్తూ నిలబెట్టారు. నన్ను వృద్ధి చేయి ప్రభువా అని అడిగాను. ఏడుగురి ద్వారా స్థలము ఇస్తాను అని సెలవిచ్చారు. నూతనంగా వచ్చినవారు ఒకరు 25 వేలు ఇచ్చారు, మరొకరు ఉద్యోగం వస్తే 50 వేలు ఇచ్చారు కానుక ఇచ్చింది. మేము ఉన్న స్థలము కొన్నాము. గుడిసె తీసేసి సిమెంటు రేకులతో కప్పి మందిరముగా వాడు కున్నాము. ఆ క్షణంలో పరిశుద్ధాత్మ దేవుడు మాట్లాడాడు. వేదన పొందిన దేశం మీద మబ్బులు నిలువవు, మేఘాలు గాలి వీచగా సూర్యకాంతి వస్తుందన్నారు భార్యతో కలిసి ప్రార్థన చేసాను. ఏ ప్రజలమ ధ్య ఉన్నావో నిన్ను చూచి భయపడు స్థితికి రప్పిస్తాను, లెమ్ము తేజరిల్లుము అన్నాడు. 2 సంవత్సరాలలో అప్పులు తీర్చాను. మంచి మంచం, మోటరు సైకిలు ఇచ్చాడు

**రెండవ బాబుకు డెంగు జ్వరం ద్వారా శ్రమ సంభవించుట :**

బాబు బలహీనత వల్ల అంబులెన్సులో గుంటూరు ఆసుపత్రికి చేరాము దారిలో వర్షము బాధించింది. దర్శనములో తెల్లని చొక్కా చూచాను మరణిస్తాడా అని భయపడ్డాను. ఆసుపత్రిలో ఇనుప మంచం లభించింది. రక్తపు వాంతి చేసుకున్నాడు. సెలైన్ ఎక్కించారు. అలసట వల్ల నేను నిద్ర పోయాను. నన్ను ఎవరో తల కొట్టినట్లు భావించి నల్లని ఆకారం దాటినట్లు భావించాను. సలైన్ పెట్టిన దానిని బాబు పీకేసాడు. చేయి నుండి రక్త కారి గడ్డ కట్టింది. ఏడుస్తూ నీవిచ్చిన బిడ్డ కావాలని ప్రార్థించాను. మరణ దర్శనం కలిగింది. తెల్ల వస్త్రాలలో ప్రభువు వచ్చి కళ్ళు తుడుచుకొని చూడు అన్నారు అదే బిడ్డ తెల్లని వస్త్రములతో స్కూలుకు వెళ్తున్నట్లు దర్శనంలో చూచాను. నీ బిడ్డ బ్రతుకుతాడు నా సేవ చేస్తాడు అన్నారు. వెంటనే ఆరోగ్యం పొందుకున్నాడు.

గతంలో నన్ను మోసగాడు అని నిందించేవారు. పరిశుద్ధాత్ముడు నాతో మాట్లాడగా యోబుకు రెండింతలు ఇవ్వగా కృప కాలంలో మూడు రెట్లు దీవెన కావాలని అడిగాను. 2005లో విశాలమైన స్థలం తీసుకున్నాము. పేద స్థితిలో ఉన్న నన్ను పైకి తీసుకువచ్చి ఇంతటి భాగ్యమా అని ఆలోచించాను మరొక దర్శనం చూచాను. సముద్రం దగ్గర రాళ్ళ మీద ఒక పక్షి కనిపించింది. ఈ పక్షి ఆవతలి ఒడ్డుకు ఆగకుండ ప్రయాణం చేస్తుందని ఒక వ్యక్తి చెప్పాడు. రెక్కలు గల పక్షికి శక్తినిచ్చిన నేను దేశాలు తిప్పలేనా అన్నాడు. 2005వ సంవత్సరంలో దర్శనం ఆధారంగా ఇశ్రాయేలు దేశంలో ప్రవేశించాను. క్రీస్తు సంచరించిన ప్రాంతాలలో తిరిగాను. 8 సార్లు విమానం ఎక్కాను. నీకృప నన్ను విడువదు ప్రతి పాటలో వివరిస్తాను.

నన్ను బలపర్చువానియందే నేను సమస్తము చేయగలను. నా సాక్ష్యం చదివి ఆత్మీయంగా బలపడి మంచి సాక్షులుగా జీవిస్తూ దేవుని ఘనపర్చాలని ప్రార్థిస్తున్నాను. దేవుడు మిమ్మును దీవించును గాక. ఆమెన్ !



## 19. క్రైస్తవ కుటుంబంలో జన్మించిననూ లోకాశలతో ఉప్పొంగుచూ మార్గం తప్పిన వేళ నాన్న గారి ప్రార్థన ద్వారా రక్షించబడ్డాను. వేదాంత విద్యను పొందాను. ప్రమాదంలో కాలు పోగొట్టుకున్ననూ ఆత్మల జాలరిగా మార్చి మహిమ పర్చబడుతున్నారు.

శ్రీ జాన్ పరంజ్యోతి గారు, మైలవరం,
ఫోన్ నం. 9133201201,

"ఆకాశపక్షులను చూడుడి, అవి విత్తవు కోయవు కొట్లలో కూర్చుకొనవు, అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించు చున్నాడు, మీరు వాటికంటె బహు శ్రేష్టులు కారా?" – మత్తయి 6:26

**పరిచయము :**



దేవునికి స్తుతి కల్గుగాక. దేవుడు నా పట్ల చేసిన గొప్ప కార్యాలను వివరించే అవకాశము కలిగినందుకు ఆ దేవునికే స్తుతి స్తోత్రములు. నా జీవిత కాలమంతా దేవునినే మహిమ పర్చాలని నా ఆకాంక్ష నా బాధలలో, శోధనలలో ఆదరించారు. సాక్ష్యము సేకరించి మీకందించు అవకాశమిచ్చిన నెహ్రూ సోదరుడు, గొప్పవిశ్వాసి గానున్న సేవకునికి నా కృతజ్ఞతలు. నా పేరు కొరకొప్పుల జాన్ పరంజ్యోతి మాతల్లిదండ్రులు శ్రీ జోసెఫ్ శాస్త్రి. తల్లి కె. మార్తమ్మ గార్ల ప్రథమ కుమారునిగా జన్మించాను. నాన్న గారు రెవరెండుగా దైవసేవ చేసేవారు. బాల్యంలోనే మా తల్లిదండ్రులు మైలవరం సమీపంలో నున్న చిన్న గ్రామానికి తీసుకొని వచ్చారు.

నాన్న గారి సువార్త సేవార్ధం ఆ గ్రామము తరలి వెళ్ళాము. బాల్య జీవితంలో భక్తి గల తల్లిదండ్రుల పెంపకంలో దేవునికి అతి సమీపంగా ఉండేవాడిని. భయము భక్తితోనే జీవించాను. నాకు యవ్వన ప్రాయము వచ్చేవరకు ఏ మాత్రమూ దురలవాట్లకు చోటివ్వలేదు. ఎందువలన అనగా ప్రార్ధనలో భక్తి వాతావరణములో నన్ను పెంచారు. 6 వ తరగతిలో గుడివాడలో మన్న యు.పి. స్కూల్ లో చేర్పించారు. వరల్డ్‌విజన్ హాస్టల్లో ఉండి విద్యాభ్యాసం కొనసాగించాను క్రైస్తవ బోర్డింగ్‌లో నుండగా ప్రార్ధనలు

నిర్వహించేవారు. దానితో పాటుగా స్వేచ్ఛ లభించుట, స్నేహితుల పరిచయం వల్ల నాలో లోకం ప్రవేశించింది.

**భక్తిలో దిగజారుట :**

ఒక సందర్భంలో మంచి శుక్రవారం వేళ హాస్టల్‌లో కరుణామయుడు సినిమా చూపించారు. అప్పటివరకు సినిమా అనగా ఏమిటో నాకు తెలియకుండా పెరిగాను. ఆ సినిమా తరువాత చిరంజీవి గారి సినిమా అభిలాష అనే సినిమాను కూడా చూపించారు. క్రొత్తగా సినిమా లోకంలో అడుగు పెట్టిన ఆ అనుభవం తర్వాత నాలో సినిమాల పిచ్చి ఆరంభం అయింది. టీవీ కూడా చూచే అలవాటు లేని నాకు నా స్నేహితులు సినిమాలకు ప్రోత్సహించారు నాలో ఆసక్తి పెరిగింది. ఆమాటలు, జోక్స్, నృత్యాలు నచ్చాయి. సినిమా హాలుకు వెళ్ళుటకు అలవాటయ్యాను. సినిమా డాన్సులు ,డైలాగులు నేర్చుకొని ఆడపిల్లలను అల్లరి పెట్టసాగాను. ఆ రోజుల్లో ప్రేయర్ లీడరుగా పెట్టారు. ఆ లీడరుతో అందంగా ప్రార్ధన చేయించి వారు పండుకొనునట్లు చూచే భాధ్యత నాకుండేది. అందరూ నిద్రపోయిన తర్వాత చొక్కతీసి గోడదూకి సినిమాకి సెకండ్ షో చూచుటకు పారిపోయేవాడిని స్కూలుకు వెళ్ళి హాజరు వేయించుకొని ఉదయకాలము కూడా సినిమాకు వెళ్ళుటకు అలవాటు చేసుకొని విచ్చలవిడిగా జీవించుటకు అలవాటయ్యాను. దొంగతనాలకు పాల్పడ్డాను. ఆడపిల్లలను అల్లరి పెట్టుట నేర్చుకున్నాను. దురలవాట్లు అలవాటుగా మారాయి.

నా పరిస్థితి వార్డెనుకు తెలిసి ఆయన నన్ను వెంబడించాడు. నన్ను పట్టుకొని లోపల ప్రశ్నించారు. నన్ను స్వయంగా చూచినందువల్ల నాన్న వచ్చి చెప్పు తీసుకొని కొట్టారు. తాత్కాలికంగా మార్పు చెందినను 9వ తరగతిలో నన్ను మైలవరములో మరొక స్కూల్లో చేర్చినారు. స్థలం మారినా బుద్ధి మారలేదు. సినిమా పిచ్చి పోలేదు మరలా నాన్న వచ్చి కొట్టారు. నా పరిస్థితి చూచిన మానాన్న ఒక సంవత్సరము తొమిది నెలలుగా ఉపవాసంతో ప్రార్ధించారు. ఒక మర్డరు కేసులో ముద్దాయిగా ఉండవలసి ఉండగా నేను మైలవరం వచ్చినందున అద్భుతంగా దేవుడే నాన్న ప్రార్ధనల ఫలితంగా తప్పించారు. ఆ తర్వాత యూత్ క్యాంపుకు నాన్న నన్ను వెళ్లాలని నిర్ధారించారు. నా పరిస్థితి ఆత్మీయంగా చాల దిగజారింది.



సినిమాలు, దుష్ట స్నేహితుల సాంగత్యం నన్ను పాడు చేసింది. తాత్కాలిక తీర్మానాలు చేసికొని కొంత భక్తి జీవితం కొంత లోకంలో పెనుగులాడాను. ఒకసారి రాజమండ్రి దగ్గర రామేశ్వర పేట ఊరిలో బెత్లహేము ఆశ్రమముండేది.

**క్రీస్తుతో క్రొత్తజీవితము ఆరంభం :**

ఆ ఆశ్రమంలో 8వ తరగతి నుండి పీజీ వరకు నెల రోజులు వారి సమక్షంలో క్యాంపు నిర్వహించగా నేను హాజరయ్యాను ఒక దైవజనుడు వాక్య పరిచర్య చేసేవారు. ఆయన తరగతుల వారికీ కావాల్సిన సబ్జెక్టులు భోధించేసారు. ఏ ప్రాంతము వెళ్లిన కుక్కతోక వంకర అన్న సామెత ఆధారంగా నా వంకరజీవిత అలవాట్లు మారలేదు. చాలా తక్కువ ఫీజు మాత్రమే కట్టించుకునేవారు. మూడు దినాలు మంచి వర్తమానికులు, గాయకురాలైన అంశుమతి మేరి గారు జైపాల్ గారు వచ్చి మంచి సందేశాలు పాటలతో మంచి ఉజ్జీవ ప్రార్ధనలు జరిగాయి. అందరం ఆనందంగా పాల్గొన్నాము.

భీమవరం నుండి కొందరు యువకులు సభలకు వచ్చి పాటలు డ్రమ్స్ వాయిద్యాలతో పాడి వినిపించేవారు. నేను కాంగో కొట్టాలని ఇద్దరమూ పోటీ పడ్డాము అపుడు టీచర్లు వీడి పేరు పరంజ్యోతి కాదు పరంకోతి అని పెట్టారు. సబ్బులు కొని తీసి బావిలో పడవేసి అల్లరి చేసేవాడిని అందరూ తిట్టేవారు. గొడవలు చేస్తూ రాళ్ళు విసిరేవాడిని. ఆయ్యగారి కుమార్తె మాకు లెక్కలు చెప్పేది. కోపంతో అక్క కాళ్ళు విరగొట్టాలి అనిపించేది. ఒక సారి 30 మంది యవ్వనస్థులలో ఇద్దరం పక్కన కూర్చున్నాము. అమ్మగారు నిర్మలమ్మగారు పాట నేర్పించి "పోయెనే పోయెనే నా పాపా భారమంతా పోయెనే నేర్చుకున్నాము. అంతలో పాస్టరుగారు వచ్చి మీలో ఎంతమందిలో నున్న పాపభారము పోయిందో చెప్పగలరా అని ప్రశ్నించారు. ఆ తరువాత పాపము దాని ఫలితాలు భోదించుట ఆరంభించారు. పాపమునకు జీతము మరణము ఈరోజుల్లో యవ్వనస్తులు పాపమునకు పరిగెత్తుచున్నారు

యవనుడా, నీయవనమందు సంతోషపడుము, నీ యవనకాలమందు నీ హృదయము సంతుష్టిగా ఉండనిమ్ము, నీ కోరిక చొప్పునను నీ దృష్టియొక్క యిష్టము చొప్పునను ప్రవర్తింపుము. అయితే వీటన్నిటిని బట్టి దేవుడు నిన్ను తీర్పులోనికి తెచ్చునని జ్ఞాపక ముంచుకొనుము. ప్రసంగి 11:9

ఆయన మాటలు కొంత భాగం ఇష్టం వచ్చినట్లు జీవించు అన్న మాట నచ్చింది కానీ తర్వాత భాగము తీర్పు గూర్చి వివరించగానే నా కండ్ల వెంబడి

ఆవిరామంగా నీరు ప్రవహించసాగింది దుఃఖం ఆగలేదు ఆయన నాతో మాట్లాడినట్లుగా భావించాను అకస్మాత్తుగా వేడి ఆవిరి నాపై ఆవరించింది గట్టిగా ఏడ్చేస్తున్నాను. బయట నిలిచిన వారు అంతలోనే పరుగెత్తుకుని వచ్చారు ఎందుకనగా పరంజ్యోతి ఏదో అల్లరి పని చేసి ఉంటాడు అందువల్ల అయ్యగారు కొడుతున్నారని తలంచారు నేను కిందపడి దొర్లి దొర్లి ఏడ్చుచుండగా నన్ను తట్టిన బాబు కూడా పశ్చాత్తాప పడసాగాడు. పరిశుద్ధాత్మ ప్రభావం క్రమంగా 18 మందిని తాకింది. 18 మందిలో ఆ రోజు రక్షణానుభవాన్ని అందుకున్నాము వెంటనే అందరి దగ్గరకు వెళ్లి క్షమాపణ అడిగాను. లెక్కలు చెప్పిన అక్కను కూడా నీ కాళ్ళు విరగొట్టే చెడు ఆలోచన చేశాను క్షమించు అని అడిగాను.

అమ్మాయిల గూర్చి చెడు ఆలోచించానని పశ్చాత్తాప పడి క్షమాపణ అడిగాను. ఇంకెవరికి చెప్పాలో క్షమాపణ చెప్పగలవా అని అయ్యగారు అడిగారు అవునండి, అమ్మ నాన్నలకు విరోధంగా పాపంలో జీవించాను. క్షమాపణ అడగాలన్నాను. ఒక కవరు ఇచ్చి ఉత్తరములో వ్రాయి అన్నారు " నాన్న , ఒక మీటింగులో బోధించగా నా పాపాలకై పశ్చాత్తాప పడి మరుమనస్సు పొందాను. మీకు విరోధంగా చాలా పాపాలు చేశాను. క్షమించండి అని ఉత్తరము వ్రాసి పోస్టు చేసాను. నాన్న 2 ఇడ్లిలు తిని దాదాపుగా 2 సంవత్సరాలుగా చేస్తున్న ఉపవాసాన్ని ఆపివేశారు. ఆ తర్వాత కేరళలో బైబిలు సెమినార్‌కి వేదంత విద్యకై పంపారు. అలా సంవత్సరం డిప్లొమా చేసాక నాన్న సేవలో పాల్గొని సహకరిస్తూ పాటలు, సండే స్కూలు యవ్వనస్తుల సందేశాలలో సహకరించు చుండగా వివాహం చేయాలని నాన్న గారు ఆశించారు.

**వివాహానుభావం :**

వివాహ విషయము దర్శనము ఇచ్చారు. మేనమామ కుమార్తె తో వివాహము చేసారు. వివాహము తర్వాత నా భార్యతో ముందుగా బైబిల్ చదివి ప్రార్ధన చేయించాను. కొంత కాలము తర్వాత ఒక దైవ జనుడు నన్ను కొఫ్ఫి హొటల్‌కు పిలిచి, ఇదిగో బాబు, భక్తిలో పడి ఉపవాసాలు చేస్తూ భార్యను పట్టించుకొనుట లేదని గ్రహించాము. అది మంచిది కాదని హెచ్చరించారు. ఉపవాసాలు ఆపమన్నారు. నిజమేకదా అని పించింది బైబిలు చదువుట తగ్గించాను లోకము నాలో ప్రవేశించింది. నా భార్య ప్రార్థించుట కూడా సహించలేక పోయాను. దేవునితో సహవాసం దూరమగుట



వల్ల సైతాను ప్రవేశించింది. సైతాను ప్రవేశించుట వల్ల నాలో పాత అలవాట్లు ప్రవేశించ సాగాయి. మరల పూర్తిగా పాడయిపోయాను సిగరెట్లు త్రాగి పాపం చేసాను.

**ఉజ్జీవము ప్రవేశించుట :**

రెడ్డి పాలెంలో ఉజ్జీవ సభలకు వెళ్ళుట సంభవించగా అక్కడ దైవజనుని వాక్యము తిరిగి నాలో భక్తి భావాన్ని రేపింది. ఆవాక్య భాగము రూతుగ్రంధం లోని మాట ప్రభావితం చేసింది.

అతడు నా కుమారీ, యెహోవాచేత నీవు దీవెన నొందినదానవు, కొద్దివారినే గాని గొప్పవారినే గాని యవనస్థులను నీవు వెంబడింపక యుండుటవలన నీ మునుపటి సత్ ప్రవర్తనకంటె వెనుకటి సత్ ప్రవర్తన మరి ఎక్కువైనది.

**రూతు 3:10**

ఆ వచనము ఆధారంగా క్రైస్తవ జీవితంలో రానురాను ఆధ్యాత్మికత పెరగాలి కానీ దిగ జారిపోరాదు. అని వాక్యం బోధిస్తూ ఏడు దయ్యాలు పట్టిన వాడిగతి కూడా మొదటి స్థితి కంటే ఘోరమైనదని కూడా వివరించారు. 1994 సంవత్సరము మే 24 వ తేదీన రక్షణలో కి నడిపించిన డేవిడ్ మరలా నన్ను తాకారు. నా భార్యను చేరి కాళ్ళు పట్టుకొని క్షమాపణ అడిగాను. నా ఆత్మీయ జీవితం పునరుద్ధరించబడింది. నన్ను సలోమిని సేవకై అభిషేకించారు దైవసేవకు సిద్ధపడ్డాము.

**విజయవాడలో సేవ ఆరంభము :**

నేను నా భార్య చిన్న ఇల్లు తీసుకొని సేవను ప్రారంభించాము. ఉదయాన్నే అల్పాహారం తీసుకొని కరపత్రాలతో బయలుదేరేవారము పంచిన ప్రాంతమంతా ప్రార్ధన చేస్తూ సాగిపోయాక 11 గంటలకు ఇల్లు చేరి వంట చేసుకొని కాస్త విశ్రాంతి తీసుకొని నాలుగు గంటలకు బయలుదేరి మరలా కరపత్రాలు పంచుచు సువార్త ప్రకటించేవారము. నెమ్మదిగా చిన్న మందిరాన్ని ఏర్పరుచుకోగలిగాము. 30మంది సమకూడారు. 1999 లేదా 2000 సంవత్సరములో నాన్నకు కాలు విరిగింది. నాన్న సేవ బలహీనమగుతుంది నీవు రావాలని వార్త వచ్చింది. నా వద్దనున్న 30 మంది సభ్యులను వేరే సేవకునికి అప్పగించి నేను నాన్న పరిచర్య చేయు సంఘము చేరాను. సమీపంలో గ్రామాలల్లో 70 కి.మీ సైకిల్ ద్వారా ప్రయాణించి సేవచేసేవాడిని.

నాన్నసేవ వుంది గాని నీకు వేదాంత విద్య కావాలి. సేవకులను నడిపించాలంటే ఉన్నత విద్య కావాలన్నారు.

నా చెల్లి హేప్సిబా అప్పటికే బైబిల్ కాలేజీ చదువుచు ఉండేది ఆ తర్వాత బి.టి.హెచ్ కోర్స్ కై భారత్ బైబిల్ కాలేజీలో చేరాను. వివాహమైన వాడినని ఇద్దరు బిడ్డలు ఉన్నారని నాకు ఒక చిన్న సంఘపరిచర్య అప్పగించారు. ఆ పరిచర్య కొనసాగిస్తూ కోర్సులో నుండేవాడిని. మేడి చెర్ల టౌన్ దగ్గర బాప్టిస్టు చర్చిని అప్పగించారు. చివరి సంవత్సరము పూర్తయిన రోజులో గ్రీకు సబ్జెక్టులో మార్కులు సరిలేవు మరలా వ్రాయాలన్నారు. నాన్న చర్చిలో మరణము తప్పించుట యెహోవా వశము అన్న అంశంపై ప్రసంగించి తిరిగి ప్రయాణమైయ్యాను. గ్రీకు సబ్జెక్టు పరీక్షా వ్రాయుటకై ప్రయాణమైన దారిలో చాల పెద్ద వర్షము వచ్చింది.

**భయంకరమైన లారీ ప్రమాదము ఎదుర్కొనుట :**

దారిలో వర్షంలో బాగా తడిచి పోయాను ఏ బస్సు ఆగలేదు. ఒక వ్యాను కూరగాయలతో హైదరాబాదు వెళ్లుచుండగా ఆపి అడిగాను. నన్ను ఎక్కించుకున్నాడు. మినీలారీలో అలసిన నేను నిద్రలో దిగిపోయాను.

కొద్ది సమయము తర్వాత అరుపులు, కేకలు విన్పించాయి. ఎక్కడున్నానో తెలియలేదు. ఇక్కడ ప్రమాదము జరిగిందని తెలుసా? మీకాళ్లు చూచుకున్నారా? అన్నారు నా కాళ్లు లారీలో ఇరుక్కుపోయాయి తలుపు దగ్గర ఎడమ పక్క డోర్ ఊడిపోయి కోదాడ దగ్గర వ్రేలాడిపోయాను వెనుకనుండి బండి గుద్దగా ఎడమ కాలు ఎముక పూర్తిగా విరిగిపోయి ఎముక రెండుగా విడిపోయింది. లోపలి బాల్ చిదికింది కుడికాలు పూర్తిగా చిదికి పోయింది రక్తం మొత్తం కారింది వెంటనే డ్రైవరు పోలీస్ స్టేషన్ కు పారిపోయి వివరించాడు. ప్రమాదం తర్వాత పోలీస్‌వారు ఒక గంట ప్రయాస పడి నన్ను భద్రంగా పైకి తీసి అంబులెన్సులో మోసుకొని వెళ్లారు. అబాధలో ఫోన్ చేయగా నాన్న ప్రార్ధించు చుండగా "నాన్న నా రెండుకాళ్లు విరిగిపోయాయి అని చెప్పాను. నాన్న కొందరి పెద్దలతో కోదాడ వచ్చారు. రక్తం ఎక్కించి పెద్ద హాస్పటలుకు వెళ్లామన్నారు. ఎమ్ .జి.నాయుడు ఆసుపత్రికి విజయవాడ చేర్చారు.

తరువాత ఏమి జరిగిందో తెలియలేదు. కుడికాలు తీసివేయలి విషమెక్కుతుంది కాలు లేక పోయినా పర్వాలేదు తీసివేయండన్నారు కాలు తీసివేసి కుట్లు వేశారు.



రక్తము 25 గ్రాములుంది. ఊపిరితిత్తులోకి రక్తము చేరుట వలన ఊపిరి పీల్చలేకపోయేవాడిని. లక్షమంది రోగులలో ఒకరిద్దరికి సంభవించే ప్రమాదము నాకు సంభవించిందన్నారు. డాక్టరు గారు బ్రతుకుట అసాధ్యము నా దగ్గర తగిన పరికరాలు లేవు అన్నారు. డాక్టరు బాలు దగ్గర చూపమన్నారు. ఊపిరితిత్తులో రక్తం గడ్డ గట్టినపుడు తీసివేయుట అసాధ్యము గనుక మరణము తప్పదన్నారు. మానాన్న గారిది చాల అచంచల విశ్వాసము అనగా మొండి విశ్వాసము "అయ్యా, నా దేవుడు పరమ వైద్యుడు. అసాధ్యాలను సుసాధ్యం చేయువాడు. నా బిడ్డను బ్రతికిస్తాడనే నమ్మకము నాకుంది అని చెప్పి ప్రార్ధించసాగాడు.

ఇక రెండు రోజుల్లో చనిపోగలనన్నారు నాన్న ధైర్యం చెప్పారు "మీరు చేయగలిగిన వైద్యం చేయండి డాక్టరు గారు, బ్రతికిస్తే సరి, లేదా తీసుకొని వెళ్ళిపోతామన్నారు. మీ మొండి తనమును బట్టి ప్రయత్నిస్తాము 50వేలు కట్టండి, ప్రయత్నిస్తామన్నారు ఆ రోజుల్లో విశ్వాసులిచ్చింది తిని బ్రతికే వారికీ అంత డబ్బు ఎక్కడ తేగలము? నా స్నేహితుడు డేవిడ్ తన అక్కను అడిగి 20వేలు తెచ్చి డాక్టరుకిచ్చాడు. వెంటిలేటర్‌పై ఉంచారు. అద్భుతంగా బ్రతికే ఉన్నాను. నాలుగు రోజులు అలాగే ఉన్నాను. పరంజ్యోతి తాలూకు ఎవరైనా ఉన్నారా అని మైకులో చెప్పగానే మా స్వకీయులంతా ఏ వార్త వినాలోనని భయపడేవారట. 5వ రోజు నేను కళ్ళు తెరిచానని చెప్పగానే ఆనందించి స్తుతించారట. ఆ సమయంలో నా వయస్సు 29 సంవత్సరాలు మాత్రమే. నాకు ఊహ తెలిసి నాకాలు లేదని గ్రహించి ఆ నిజాన్ని జీర్ణించు కొనలేక చాలా బాధపడ్డాను.

మరణము తప్పిందని సంతోషించు కాలుకై బాధపడొద్దని డాక్టరు చాల కౌన్సిల్ చేసి ధైర్యం చెప్పారు. ఆ తర్వాత విరిగిన ఎముకల్ని సెట్ చేసి స్టంట్ రాడ్ వేసి ఎమ్. జె.నాయుడు గారు తిరిగి ఆపరేషన్ చేసారు గాని నేనిక సేవ చేయలేను, కుటుంబాన్ని పోషించలేననే భావంతో చాలా నిరాశలోకి దిగిపోయాను జీవించాలన్న ఆశలేదు. మరణమే గతి అని భావించాను నా భార్య పిల్లలను ఎవరు పోషిస్తారు. నా జీవితం ఇతరులపైన ఆధారపడి బ్రతకలేను చనిపోదలచాను.

**మరణము తప్పదనే ప్రయత్నం విఫలమగుట.**

నా బాధలో నా వద్ద ఖరీదైన టాబ్‌లెట్లని కలిపి మ్రింగుటకు సిద్ధపడ్డాను.

నాన్నకు మెలుకువ వచ్చి దగరకు వచ్చాడు "నాన్న ఈ జీవితము నాకు వద్దు" అన్నాను.

"బాబు, అమ్మ నేను బ్రతికినంత కాలము పోషిస్తాము అన్నారు మీరు మరణించాక నాకెవరు గతి అన్నాను. నాన్న ఓదార్చారు. ఆ తర్వాత నాన్న చాలా ధైర్యం చెప్పారు. నీవనుభవించిన ప్రతి శ్రమకు రెట్టింపు ఘనతనిస్తారు. దేవుడు నిన్ను మంచి స్థానములో ఉంచుతారని తెలిపారు. నా మనస్సు కుదుట పడలేదు. నాకు సరియైన ఊరట ఓదార్పు లభించలేదు. "నేనొక మాట నీతో చెప్పలేదని నాన్న నాతో మాట్లాడారు బైబిలు వాక్యం నీవు బోధించినదే గుర్తుచేస్తానని మత్తయిలో ఆకాశపక్షులను దేవుడు పోషిస్తున్నాడు. మనము వారికంటే శ్రేష్ఠులమే కదా! సింహము పిల్లలు ఆకలిగొనినను దేవుని బిడ్డలను పోషిస్తున్నాడు. నిన్ను పోషిస్తాడు" అన్నాడు. మాత్రలను పడవేసి దేవునిని క్షమాపణ కోరాను "ప్రభువా నీవు నన్ను బ్రతికించావు గాని ఆత్మహత్య ప్రయత్నం చేసాను నన్ను క్షమించు. నీ కోసం బ్రతుకుతానని ప్రార్ధన చేశాను. ఎక్కడికో వెళ్లి సేవచేయలేనని భాధవుంది సామ్యూల్ పేరుగల పెదనాన్న గారు జోనీ జీవిత చరిత్ర పుస్తకం ఇచ్చారు.

ఆ పుస్తకం అనుభవం నాకు సరిపోయింది. ఆసుపత్రిలో ఒక విశ్వాసి సాక్షం ద్వారా రక్షణ పొందింది. మెడక్రింద భాగంలో ఏ అవయవమైన పనిచేయలేదు. రోడ్డుపై బోర్డు పెట్టి నోటిలో తల కష్టంగా కదుపుచు పెయింట్ చేసే సమయంలో చూచేవారికి సువార్త భోధించగా లక్షల మంది క్రీస్తును అంగీకరించే వారట ఆమె జీవితం నన్ను చాల ప్రభావితం చేసి బ్రతికి సేవ చేయాలనే ఆశతో నిలిచాను. మూడో బిడ్డకు ఆడపిల్ల అయినా మగ పిల్ల వాడైనా జోని పెట్టుకోదలచి బాబు పుట్టాక ఆ పేరు పెట్టుకున్నాను ఆ పేరు పిలిచినపుడు ఆమె జీవితం స్ఫూర్తినివ్వాలని ఆశించాను. నన్ను బలపరిచారు, ఒక సంవత్సరము మంచము మీద ఉండేవాడిని జారుడు కుర్చీలోనే సేవచేయ దలిచాను. గవాస్కరు అనే విశ్వాసి ఎముకల నర్స్ వద్దకు వచ్చి పరిచర్య చేసేవాడు. నీవు బాగయితే అనేక మందికి సేవచేస్తావని నిరీక్షణతో సేవచేస్తున్నానన్నాడు.

గవాస్కరు సహాయముతో అటు ఇటు తిరిగి కదులుచు నెమ్మది పొందాను. కృతిమ కాలుతో సువార్త ఆరంభించాను బైబిలు కాలేజీలో చదవాలన్న ఆశ పోలేదు. గుడ్‌న్యూస్ బైబిలు కాలేజిలో చేరి బి.డి కోర్స్ చదివాను. ఫీజులు కట్టలేక పోయేవాడిని.



పిల్లలు భార్యతో చిన్న గదిలో ఉండి కాలేజీలో చదువుకునే వాడిని. దేవుడు అక్కడ మేనేజరుగారి భార్య నా కాలు కుంటుట గమనించింది ప్రశ్నించి, ఒక బ్యాంకు మేనేజరును సంప్రదించి, బి.డి.కి కావలసిన ఖర్చులు భరించుటకు ప్రోత్సహించి సహాయపడింది. ఎమ్.టీ.హెచ్ కూడా చదివాను ఆమె సహాయపడింది. నాకున్న తలాంతును భక్తిని గుర్తించి అదేకాలేజిలో టీచింగ్ చేయు ఉద్యోగమిచ్చారు. నా సెలవుల్లో నాన్న దగరకు వచ్చినపుడు నాన్న సేవ కొనసాగించాలని వృద్ధుడయ్యా నన్నారు. నా బంధువులంతా కలసి నాన్న సేవ కొనసాగించాలని బలవంతపెట్టారు కాదనలేక చేరిపోయాను.

2011లో నాన్న పరిచర్య చేపట్టినప్పుడు కేవలము 30 మంది సభ్యులుండేవారు ఆసక్తితో కొనసాగిస్తున్న సేవలో పెద్ద మందిరాన్ని నిర్మించగలిగాను 200 మంది పైగా సభ్యులతో కొనసాగుచున్నది గాని కొందరిని బ్రతికించే స్థాయిని ప్రభువు నన్ను నిలబెట్టారు. క్రీస్తుకే మహిమకలుగుగాక నా జీవితంలో మరొక వ్యక్తి నాకు ఆత్మీయ బలానందించారు. గతంలో బ్రతుకుతానని తలంచగా వాక్యం ద్వారా బలపరిచారు.

భక్త సింగు గారి సాక్ష్యం నన్ను బలపర్చింది. భక్తసింగుగారి జీవితంలో ఒక కప్పు టీ కావాలంటే దేవుని ప్రార్ధించేవారట. అయన కాలములో ఒక రూపాయి ఉండేది. ఒక కప్పు అలాగే పంపేవారట. ఆ పుస్తకంలో నేను గుర్తుపెట్టుకొని నమ్మాను "ప్రభువా ఇదే నిజమైతే నా అవసరత ఎవరికి చెప్పరాదు, కాలులేని వాడు దిక్కులేక అడుక్కుంటున్నాడు అనే స్థితి రారాదు.

వాక్యం ద్వారా బలపర్చినన్ను నిలబెట్టారు. గతంలో 120రూ చందా వస్తే వారమంతా తిని బ్రతికే వారము నేడు ఇతరులకు ఇచ్చే వ్యక్తిగా దీవించారు. ఆయన మాట వలన అద్భుతాలు జరుగుతాయి. వాక్య ప్రకారం జీవించి విశ్వాస యాత్రలో సాగిపోవాలి.

**పాటల పరిచర్య ద్వారా దేవునిని మహిమపరుచుట :**

అనేక ప్రాంతాలు పర్యటిస్తూ సాక్షం ద్వారా వాక్య పరిచర్యలో కొనసాగుచున్నాను. నేను 10 వ తరగతి 4 సార్లు ఫెయిల్ అయ్యాను కానీ నేడు ఎమ్.టి హెచ్ చదువగల్గాను. గతంలో 10వ తరగతి చదువుకోమని నాన్న కొట్టారు. అప్పుడు పాట వచ్చింది నా చిన్న దోనెలో యేసు ఉండగా భయపడను అని వ్రాసాను. నాన్న కూడా పాటలు వ్రాసేవారు ఆయన కృపా వరం నాకిచ్చారు.

**మొదటి పాట :**

నేనెన్నడూ జడియను యేసునా కాపరి, నా ఊపిరి. నా చిన్న దోనెలో యేసు ఉండగా నేను ఎన్నడూ భయపడను, జడియను కష్టాలలో, కన్నీటిలో బాధలలో వ్యాధులలో యేసు నాకు తోడుండగా భయపడను.

**రెడ్డి గూడలో పశ్చాత్తాప గీతము.**

**రెండవ గీతము :** మొర లాలించవా మోక్షాధిపతి , జీవాధిపతి నేను గర్వాంధుడనై అంధుడనై నీ సహవాసం విడిచితిని.

**మూడవగీతము :** అబ్రాహాము గారి సేవతో చాల ఇష్టపడేవారు 70 కిమీ సైకిలుతో ప్రయాణించి సేవచేసే వాడిని పల్లెటూర్లలో పయనము యెర్రిపాలెం మండలంలో కుగ్రామంలో రాత్రి ప్రార్ధనా కూటము పెట్టేవాడిని నా స్నేహితుడు జోన్ మార్కు ఉండేవాడు. నేను భార్య  నానమ్మ ఉండే రోజుల్లో దారిలో అడవి ప్రాంతం ఉండేది. ఒక అక్కయ్య విశ్వాసి స్థలమిచ్చారు. దొంగల ప్రాంతము జాగ్రత్త అని అక్కయ్య నివారించేవారు. ప్రభువున్నాడు కదా! అనే  ఆలోచన వచ్చింది, వచనం వ్రాసాను. తర్వాత పల్లవి వ్రాసాను. దీనికి రాగము పదాలు కేవలము దేవుడిచ్చాడు. పరలోకంలో పాటలు వినే భాగ్యం నాకిచ్చారు. పరలోకంలో పరిశుద్ధులు పాడేపాటను విన్నాను. ఆరాగం నాలో నిలిచి పోయింది.

**నా జీవిత కాలమంతా నా ప్రభువులో నుండినను**
**నన్ను పిలిచిన ప్రభువులో నేను సాగిపోదును.**
**కొండలలో కోనలలో తిరిగిన వేళలో**
**అండగానుండి మెండుగా నన్ను నడిపేవాడు.**

బ్రతికినా ప్రభువు కొరకే చావైతే మరి లాభము. స్థానిక చర్చిలో ఆంధ్రసభలకు వెళ్ళాము. ఆ మీటింగులో 5 రోజులున్నాము. జ్యోతిర్మయుడా నా ప్రాణ ప్రియుడా అనే పాట పాడగల్గినవారు వచ్చి పాడమని వేదికలో అడిగారు. ఆ తర్వాత నేను పాట వ్రాసాను పాడమంటారా అని అడిగాను. గొప్ప గాయకులు వచ్చారు. నా పాటను మరొకరు పాడారు. పాట పబ్లిక్‌గా ప్రచారంలోకి  వచ్చింది. మరొకసారి సిలువను గూర్చి ధ్యానము చేయునపుడు పదాల రాగము రాసాగింది. నాల్గవపాట వ్రాసాను. గతంలో క్రూరంగా ప్రవర్తించిన అనుభవం గుర్తుకు వచ్చింది. మరణించగలనని తెలిసి ముందుకు కొనసాగాను. ఒకడు వందమందిని చంపితే



మగధీరుడు అని చెప్పుచుండగా క్రీస్తు మరణం జయించిన క్రీస్తు మగధీరుడని చెప్పగల్గాను. ప్రపంచంలో అందరికై ప్రాణం పెట్టాడు.

నీ ప్రాణ త్యాగము తలపోయుచునే కమ్మని గీతం నే పాడనీ

నీ ప్రేమ చూడ ఆశ్చర్యమయం క్రూరాత్ముల చేతులలో ఈ క్రూరునికై ఘోరమైన కొరడాలను భరించితివి. నా నేరము దాచుటకు నేరస్తునిగా ధీరుడవై నిలిచినావు మరణమునొంద ఇది చాల అద్భుతమైన పాటగా గుర్తించారు.

ఈ సాక్ష్యం విన్నవారు ఆశీర్వదించబడాలని విశ్వాసంతో ప్రార్ధన పూర్వకంగా పంచుకోగల్గుతున్నాను. గతంలో తల్లిదండ్రులకు దేవునికి వ్యతిరేకినై జీవించగా నాన్నగారి ఉపవాసప్రార్ధన శక్తి నన్ను రక్షణానుభవంలోకి నడిపించింది. భయంకర ప్రమాదం ద్వారా సంవత్సరం పడకపై దీనస్థితిలో నుండగా దేవుడే బలపరిచి ధైర్యపరిచి, సేవలో గొప్పగా కొనసాగు ధన్యతనిచ్చారు. అనేక ప్రాంతాలలో సాక్షిగా జీవించే తరుణాలనిస్తున్నారు.

ప్రియ చదువరీ ! ఏనాడూ నిరాశతో కృంగిపోరాదని నా జీవితం నేర్పగలదు. క్రీస్తుకై జీవించాలని నా ప్రార్ధన ఆమెన్.

## 20. అమూల్యమైన రక్షకుడు నన్ను వెదకి రక్షించారు. క్రీస్తు ప్రేమను రుచి చూచి, నేను నా కుటుంబము విగ్రహాలను వదిలి ఆయననే సేవిస్తూ ఆత్మజాలరులుగా క్రీస్తు సాక్షులమయ్యాము దేవునికే మహిమ కల్గుగాక.

అమూల్య శుభాకర్ గారు, జీసస్ టెంపుల్ మినిస్ట్రీ, విశాఖపట్నం,
ఫోన్ నంబర్ 8143235839

"యెహోవావాక్కు నాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను గర్భములో నేను నిన్ను రూపింపక మునుపే నిన్నెరిగితిని, నీవు గర్భమునుండి బయలుపడక మునుపే నేను నిన్ను ప్రతిష్ఠించితిని, జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని". – యిర్మీయా 1:4,5

**పరిచయము :**

శక్తి గల యేసు నామములో అందరికి వందనాలు. దేవునికే స్తుతి మహిమ కలుగుగాక. నా పేరు అమూల్య శుభాకర్ ప్రభువు నా పట్ల తన ప్రణాళిక చొప్పునవాగ్దానం ఆధారంగా నన్ను ఏర్పరుచుకొని అమూల్య అనే పేరు సార్ధకము చేసికొని సేవలో నిలబెట్టారు. నాకు స్వంత తల్లిదండ్రులు పెట్టిన పేరు శాఖమూరి హేమలత , మా నాన్నగారి పేరు శాఖమూరి రమణనాయుడు. స్వంతంగా వ్యాపారం చేసేవారు. నాకొక అన్నయ వున్నారు. నేను రెండవ సంతానంగా జన్మించాను. మా పూర్వికులంతా నెల్లూరు వాస్తవ్యులుగా వలసగా మద్రాసు చేరి జీవించాము.



మా నాన్న గారు మా బాల్యంలోనే మరణించారు. మా నాన్నమ్మ గారి వద్ద నేను అన్నయ్య పెరిగాము. వారంతా విగ్రహారాధనలో నుండినందున నేను కూడా విగ్రహారాధనలో బాల్యం గడిపాను. నేను,బి.ఎస్.సి చదివే రోజుల్లో యుక్త వయసులో 2009 వ సంవత్సరంలో విశాఖ పట్నమునకు చెందిన శుభాకర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీరు గారితో వివాహము చేసారు. కొంత కాలము మా జీవితం ప్రశాంతంగా కొనసాగింది. నా భర్తకు అనారోగ్యం కలిగింది.

**నా భర్త అనారోగ్యం, క్రీస్తు పరిచయం :**

ప్రభువు దీవెనలో 2012 వ సంవత్సరము నాకు కుమారుడు జన్మించాడు.



ఆనందములో నుండగా ఆ తర్వాత 3 నెలలకు నా భర్తకు నడుములో నొప్పి విపరీతంగా రావడము మూలంగా నడవలేకపోయేవారు. మా మామగారు మెడికల్ డిపార్ట్మెంట్ వారైనందున ఎం.ఆర్. ఐ తీయుటకు సిద్దపరిచారు. ఆ రోజు 2013 వ సంవత్సరము జనవరి 26 వ తేదీన మా అత్తగారి గృహములో అందరి దేవుళ్లతో పాటు క్రీస్తు కూడా ఒక దేవుడని నమ్మేవారు ఎవరికీ రక్షణానుభవం లేదు. నా భర్తకు క్రైస్తవుల దేవుడంటే ద్వేషంగానే ఉండేది. నాకు క్రీస్తును గూర్చి ఏమి తెలియదు పుస్తకాల్లో జీసెస్ గురిచి తెలుసు, అంతే గాని నమ్మకం లేదు.

క్రిస్మస్ పండుగ క్రైస్తవులు ఆచరించేదని తెలుసు నాతో చదువుకున్న స్నేహితురాలు క్రైస్తవ కుటుంబీకురాలైననూ ఏనాడూ తన దేవుని గూర్చి చెప్పలేదు. నేను పెరిగిన హిందువుల ప్రాంతంలో క్రైస్తవులుండే వారు. వారి వస్త్రధారణ విభిన్నంగా ఉండేది. మా ప్రాంతములో కృష్ణాలయము ఉండేది. తెల్లవారిన వెంటనే గోదర్శనమునకై వెళ్లి చాలా పూజలు చేసేదాన్ని. ఇంటి ప్రక్కనున్న ఒక సోదరి, మా అమ్మ కూడా పూజలు చేయమని ప్రోత్సహించే వారు. వేదాలు వంటివి చదివేదానను. నా అత్త ఇంటివారు కూడా యేసును గూర్చి తెలుపలేదు. నా భర్త చాలా బాధలో నుండి అన్ని దేవతలను తలంచుకుంటూ తన స్నేహితుడిచ్చిన కీచైనులో నున్న చిన్న సిలువను నా భర్త తలచుకొని కనీసం యేసుప్రభువైన నా వ్యాధి బాగుచేయునని తలంచారు ఎం.ఆర్.ఐ జరిగే సమయంలో యేసు అనే పదంతో తలంచారు గతంలో నా భర్త అనేక పూజలు చేసేవారు. మా ఇంట్లో శ్రీ చక్రము శివలింగము ఉండేది. ప్రతి రోజు పశుపతిస్తోత్రం చదివి అభిషేకము చేసేవారు.

నేను కూడా శ్రీ చక్రానికి లలిత సహస్ర నామము చదివి మట్టమువేసికొని కూర్చుని గర్భముతో నుండగా రోజుకు ఇరవైఒకసార్లు కుంకుమతో అభిషేకము చేసేవారము. నా భర్త స్నేహితుడు క్రైస్తవుడు దేవుని మందిరానికి ఆహ్వానించాడు. ఆ క్రైస్తవులున్నా ప్రాంతాలకు రమ్మని చెప్పారు. గతంలో నా భర్త చెన్నైలో విద్యాభ్యాసం చేసారు ఎం.సి.ఏలో తర్ఫీదు పొందారు. ఒకసారి రైలు ప్రయాణములో నుండగా కీచైన్ అమ్ముచుండగా కీచైన్ కొన్నారు. అది బ్యాగ్లో పెట్టి మర్చిపోయారు. దానిని పట్టించుకోలేదు. ఎన్నో పూజలు చేసిన నా భర్తకు ఎవరు సరిగ్గా జవాబుగా స్వస్థతనీయనందున ఆ సమయంలో కీచైన్ గుర్తుకువచ్చి సిలువను బట్టి యేసును ధ్యానిస్తూ తన గదిలో ప్రార్ధించాడు. ప్రభువా, నేను నిన్ను నమ్మి ప్రార్ధిస్తున్నాను. నీవు నాకు స్వస్థతనిస్తే నా భార్య బిడ్డలతో నిన్నే సేవిస్తాము అని ప్రార్ధించారు. ఆ

తర్వాత రెండవ పర్యాయము స్కానింగు చేయించుకొన్నారు. నా భర్తకు చాల దుఃఖము కల్గి కన్నీరు కార్చారు. బైబిలు వాక్యము తర్వాత మేము కనుగొని స్తుతించాము .

నీవు కన్నీళ్ళు విడచుట చూచితిని నీ ప్రార్థన అంగీకరంచియున్నాను. 2 రాజులు 20:5

హిజ్కియా ప్రార్థన ఆలకించిన దేవుడు నా భర్త ప్రార్థన అంగీకరించారు. ఆ వాక్యాధారంగా అక్షణమే అద్భుత స్వస్థతని ప్రసాదించారు. ఆయన ఉచిత కృప ద్వారా ఆయనను రక్షించారు. యెహోవా ఉత్తముడని రుచిచూచి తెలిసి కొనుడని తెలిపిన రీతిగా మేమంతా దేవుని ప్రేమను రుచిచూచి తెలిసి కొన్నాము. ఆనాటి నుండి నేటి వరకు మేము మా కుటుంబము దేవుని వెంబడిస్తూ ఆరాధిస్తున్నాము. క్రీస్తులో రక్షణానుభవాన్ని పొందాము.

**క్రీస్తులో బలపడుట :**

నేను మద్రాసులో పెరిగినందున, నాకు తెలుగు భాష సరిగ్గా రాదు. నా భర్త ప్రార్థించుచుండగా ఆమాటలు వల్లించి ప్రార్థన నేర్చుకున్నాను. ఒకసారి టి.వీ ప్రసంగములో పరిశుద్ధాత్మ పొందుట అవసరము గనుక ప్రార్థించి పొందుకోండని తెల్పింది. మాకు అప్పటివరకు ఏ సంఘముతో పరిచయాలు లేవు. ఆమె అడుగమన్నారని నా గది తలుపులు మూసి పరిశుద్ధాత్మ అభిషేకముకై ప్రార్థించాను. తెలియని రీతిగా నా ప్రార్థన మారింది. నా పాపములు క్షమించిన యెడల నన్ను అభిషేకించు ప్రభువా అని ప్రార్థించి వెళ్లి పడుకున్నాను.నా భర్త ప్రార్థించిన వెంటనే బైబిలు తెరిచి వాక్యము చదువుకొనేవారు. నేను అట్లే చేశాను.

ఆ రోజు ఉదయాన్నే బైబిలు తెరిచి చూడగా పెద్ద అక్షరాలతో “నేను నిన్ను అభిషేకించుచున్నాను “ అనే మాట నా కంటికి కన్పించింది. నేను ప్రార్థించుటకు మోకరించగానే పరిశుద్ధాత్మ అభిషేకము నాపైకి వచ్చింది. గొప్ప దర్శనాలు కన్పించాయి. అన్య భాషలవరం నాకందించారు. స్వస్థతనిచ్చి దీవించిన దేవుడు నా భర్త సహకారంతో ఎన్నో అనుభవాలను పొందుకొని దేవుని స్తుతించాను. ఆ తర్వాత మా అత్తగారు మమ్ములను దర్శించారు. ఆమె చేయి నొప్పితో బాధలో నుండగా మా ప్రార్థన వల్ల స్వస్థత పొందారు మా ద్వారా జరిగించిన మొదటి అద్భుతము మాఅత్తగారి స్వస్థతయే. ఆమె నేటికీ ఆరోగ్యంతో ఉన్నారు. ఆ రోజు ఆమె నొప్పితో నుండగా నేను నా భర్త కలిసి ప్రార్థించాము. నూనె రాసి ప్రార్థించి బైబిలు తెరువగా “ఆమెను స్వస్థపరచెదను” అనువాక్యం చూచాము వెంటనే నా అత్తగారు స్వస్థత పొందారు.



**దైవ పరిచర్య కై దేవుని పిలుపు అందుకొనుట:**

ఒకసారి టి.వి.లో ప్రసంగికుని చూచి ఆయన మీటింగులు వెళ్లాలని నా భర్తతో చెప్పి వెళ్ళాము. అక్కడ ప్రవచనము ద్వారా ఆ దైవ జనుడు “మీరు సేవకు సిద్ధపడాలి, దేవుడు పిలుచుచున్నాడని తెలిపారు.

మీ భర్తతో మీరు దేవునిని దర్శనములో చూస్తారని తెల్పారు. తెలుగు సరిగ్గా మాట్లాడలేని నేను ఎలా సేవ చేయగలను? నాకు వచ్చింది దైవజనుని ప్రవచనము నిరర్ధకము కానేరదు గనుక సరిగా రెండు నెలల తర్వాత ఆ ప్రవచనము నెరవేరింది.

**సేవ ఆరంభించుట :**

మాకు సమీపంగానున్న లూథరన్ చర్చికి వెళ్లి ప్రసంగము విన్నాము. చాల చిన్నగా చెప్పిన వాక్యము విని ఆ సేవకుని ప్రశ్నించగా నేను చెప్పనమ్మా, మీరు ప్రసంగము చేస్తారా అని నన్ను అడిగారు క్రొత్త వారు వచ్చారని మాఇంటికి వచ్చి నీవు చెప్పాలమ్మ అన్నారు. నాకు బైబిలు చదువుట కూడా సరిగ్గా రాదు. అయినను ప్రార్థించాను. “నీ యందు నేను సంతోషించుచున్నాను. నిన్ను విడువను ఎడబాయను అని చెప్పారు”. బైబిలు వాగ్దానము ఆధారంగా సరే రెండు మాటలు చెప్తానండి అని జవాబిచ్చాను. ఆ తర్వాత క్రమంగా మొదటి ఆరాధనలో వాక్య పరిచర్య ఆరంభించాను. ఆ రీతిగా నా పరిచర్య ఆరంభమైయింది.

**నా కుమారుని పట్ల అద్భుత స్వస్థత :**

నాకు బాబు పుట్టినపుడు నా పాలు ఇవ్వరాదని డాక్టర్లు తెలిపారు. నేను వెంటనే విశ్వాసంతో ప్రార్థించి, పాలతో ఒక బొట్టు నూనె వేసి యేసు రక్తం అని చెప్పి త్రాగించాను వెంటనే ఆ బాటిల్‌లో రక్త బిందువును చూచాను. నా అత్తగారి కుంకుమరంగు చేరిందని భయపడ్డాను. క్రీస్తు రక్తపు చుక్క వేశారని నమ్మి స్తుతించాను. బాబు ఆరోగ్యంగా పాలు త్రాగి మామూలయ్యాడు

**రెండవ అద్భుతము :**

మా ఇంట్లో పని చేసే అమ్మాయి ఇంటి ప్రక్కగా నివసిస్తున్న స్త్రీ కి అనారోగ్యం అని ప్రార్థించాలని అడిగింది. వెళ్లి చూడగా క్షీణదశలో బోన్ కాన్సర్‌తో చిక్కి శల్యమైయింది. నా భర్త బాధపడకు ప్రార్థించి వద్దామన్నారు అలానే ప్రార్థించి వచ్చాము. ఉదయానికల్లా ఆమె కురుపులు తగ్గాయట. మెల్లగా క్రమంగా కోలుకొని

నడుస్తూ ఆమె పనులు ఆమె చేసి కొనగల్గుట ఆశ్చర్యం కల్గించింది. దేశ విదేశాలనుండి ప్రార్థన చేయమని కోరుచుండగా మేము విశ్వాసంతో ప్రార్థించి విజయాలు పొందుకొని దేవునికి మహిమ చెలిస్తున్నాము.

**నా భర్త కోవిడ్ పాజిటివ్ తో బాధపడుట :**

ఈ సంవత్సరము నా భర్త కోవిడ్ బారినపడి భయంకర ప్రాణాపాయ స్థితికి చేరారు. ప్రార్థన ద్వారా, దర్శనాల ద్వారా అద్భుత స్వస్థత పొందారు. నా సేవ చేయాలనీ ప్రభువు హస్తము కన్పించి చెప్పగా తన ఉద్యోగం వదిలి నాతోపాటు ప్రార్థనలు చేయుటకు ఆరంభించారు. ఆర్థికంగా ఇబ్బందైనను ప్రభువుమాట విని అన్ని వదులుకున్నాము. ఆయనే పోషిస్తానని అభయమిచ్చారు, ఈ పరిస్థితులలో మా మామగారు మాకు ఆర్థిక సహాయమందించే సమయంలో కోవిడ్ వల్ల అకస్మాత్తుగా మరణించారు. వెంటనే ఆస్తి లావాదేవీలలో మేము క్రీస్తును నమ్మినందున బ్యాంకు అకౌంట్లన్నీ ఆపివేశారు. "నేనే నిన్ను పోషించగలనని మేము నమ్మిన ప్రభువు అభయమిచ్చారు. దేశవిదేశాల నుండి ప్రార్థనలు కోరి కొంత సహాయమందించినా లేకపోయినా తృప్తిగా ప్రభుసేవ కొనసాగిస్తున్నాము. మా యెడల జాలి పడిన యేసయ్య కృప ద్వారా ఎన్నిక లేని మాకు తోడుగా నున్నారు.



దురాత్మల విడుదల గూర్చి తెలియని మాకు బోధించి అనేకులకు విడుదల ప్రసాదిస్తూ ఘనవిజయాలనిచ్చి ఆయన మహిమ పరుచుకొనుచున్నారు. మేము క్రీస్తు పై ఆధారపడి క్రీస్తు ద్వారా పోషింపబడుచూ, ఆయన చేత నడిపించబడి జీవిస్తున్నాము. ప్రభువుని గూర్చి ఏమి తెలియని మాకు ప్రభువా అని ప్రార్థించగానే సజీవునిగా కనపరుచుకొని రక్షణనిచ్చి, దర్శనము ద్వారా, వాక్య బలము ద్వారా మమ్ములను ఆత్మీయ బలంతో నింపి అనేకులకు ఆశీర్వాద కరంగా వాడుకొనుచున్నారు. అనేక విశ్వాసుల సహవాసాన్ని అందిస్తున్నారు. రోజు వాట్సాప్ ద్వారా చిన్న సందేశాలను పంపుట ద్వారా ఎందరో ఆత్మీయ మేలు పొందుచున్నామని జవాబులు ఆనందాన్నిస్తున్నాయి. అట్టి సందేశాల ద్వారా పుస్తకాలు వ్రాసి సాక్షాలను సేకరించి గ్రేస్ విజయమ్మ గారి పరిచయము వల్ల నేడు ఈ సాక్ష్యాన్ని మీకందిస్తున్నారు. ప్రభువుకే స్తుతి మహిమ కలుగుగాక. మా పరిచర్యలకై ప్రార్థించండి. ఫోన్ ద్వారా మీ అవసరతలు తెలపండి. ప్రార్థిస్తాము ఆమెన్.



## 21. ఆడుతూ పాడుతూ బాల్యం గడిపినను క్రీస్తు నన్ను యవ్వనంలో వెదకి రక్షించి సేవకు పిలిచారు. క్రీస్తు ప్రేమ నన్ను ప్రభావితం చేయగా నేడు కొన్ని వేల సంఘ కాపరిగా ఆత్మ జాలరిగా క్రీస్తును సేవిస్తున్నాను.

పాస్టర్ జ్యోతి రాజు, ఏలూరు
ఫోన్ : 8008777333, 8008777444

"క్రీస్తు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును"
– 1 యోహాను 1:9

**పరిచయము :**

ప్రభువు నామములో అందరికి శుభములు. బాల్యంలో చదువు పట్ల నిరాశక్తి ఉండేది. సభలు, దబ్బులు, సరదాగా ఉండేది. 10వ తరగతి 4 సార్లు ఫెయిల్ అయ్యాను. అందరూ చదువుకో అనేవారు. ఏలూరులో యువతను నవ్విస్తూ, పెద్దలను ఏడిపిస్తూ ఉండేవాడిని. చివరకు 10వ తరగతి పాస్ అయ్యాను. నాన్నగారు. ఏలూరులో 30 మందిని వదలుట లేదని భీమవరం వెళ్లి చదువుతాను అన్నాను. భీమవరం చిన్నపిల్లలు కూడా వచ్చారు. అంతగా ఆకర్షించేవాడిని. నేను ఒక పాస్టర్ గారి కుమారుడిని. పిల్లలతో చాలా పాటలు పాడి సరదాగా గడిపాక ఏదో వాక్యం నేను చెప్పేస్తే బాగుంటుందని 1 యోహా 1:9 వాక్యం గూర్చి క్రీస్తు ప్రేమ, పాపం, రక్షణ గూర్చి ఎవరో బోధించినట్లు చెప్పి ఆరోజే సమర్పించు కున్నాను.



ఆ రాత్రి నిద్ర రాలేదు ప్రభువు మెల్లని స్వరం విన్నాను. "బాబు జ్యోతి రాజు, నా ప్రేమ సిలువత్యాగం గూర్చి ఎంత బాగా చెప్పావు? నేను నిన్ను ప్రేమించి ప్రాణం పెట్టాను కదా! నా కొరకు నీవేమి చేస్తావు?" ప్రభువా నీ కొరకై జీవిస్తాను అని నా చిన్న హృదయాన్ని దేవునికి సమర్పించాను. నాపెట్టె భీమవరంలో పెట్టి ఇల్లు చేరాను. ఇక చదవను ప్రభు సేవ చేస్తానన్నాను. మా నాన్నగారు పరమానంద భరితుడయ్యాడు. నేను 5 ఛానెళ్ళలో వాక్యం బోధనలోను వేలాది మంది మధ్య వేదిక ఎక్కి శ్రావ్యంగా పాడుచు నా తలాంతును వాక్య బోధ సమర్థవంతంగా కిటకిటలాడే ప్రజలు, వేలాది మంది మధ్య ఉన్నత విద్యలేని నన్ను నా హృదయము దేవునికిస్తే దేవుని ప్రభావము నాకు తగినట్లు దీవిస్తూ రాజులతో అధికారుల మధ్య బోధిస్తూ విదేశాలకు ప్రయాణం

చేస్తున్నాను. ఇంగ్లీషు రాదు. ఎవరూ అడిగేవారు కాదు, నేను దేవుని ప్రభావమును బట్టి ప్రయాణము చేసేవాడిని.

నేడు 3 వేల మంది సంఘస్థులకు కాపరిగా దీవించాడు. గొప్ప ప్రముఖులు విద్యావంతులు వాక్యము వినుటకు వస్తున్నారు. ప్రభువు నాకిచ్చిన వాక్యమును క్లుప్తంగా వివరించాలని నా ఆశ. యోహాను 15:4 నా కిష్టమైన వాక్య భాగము నా యందు నిలిచియుండుడి. దేవుని మాటల వల్ల అద్భుతాలు సంభవిస్తాయి. దేవుని యందు నిలిచి ఉంటే విశ్వాస జీవితంలో లేనివాటిని ఉన్నవాటిగా చేస్తాయి. అసాధ్యాలు సుసాధ్యాలు చేయగలడు. మన జీవితంలో పెద్దల వెనుక ఉండు. నేను చూచుకుంటాను నా పక్షంగా ఉండి నమ్ముకో అని వారి మీద ధ్యాస ఉంచుకోవాలని కోరుకుంటారు. కానీ మనుష్యులపై ఆధారపడితే సగములో కూలిపోతాయని నమ్మాలి. క్రీస్తు ను నమ్మి వెంబడిస్తే అన్ని అనుగ్రహించగలడని నా అనుభవము. ఎవరో చేరదీసి అర్థం చూపుతారని మనుషులపై ఆధారపడరాదు. ప్రేమ గల పిలుపు లోకంలో వినలేని పిలుపు దేవుడు నా యందునిలిచి ఉండమని చెప్తున్నారు.

ఆయన యందు నిలిచి యుండే వారికీ మంచి లక్షణాలు ఉండాలి, ఆయన యందు నిలిచి ఉంటే పొందు దీవెనలు ఉంటాయి. దేవునిలో నిలిచివుంటే మనకిష్టమైనది అడిగితే తప్పక యిస్తారు. నిలిచివున్న అనుభవం కావాలి ప్రార్థనలలో నిజాయితీగా, న్యాయంగా అడగాలి. భోగేచ్ఛలకై అడుగరాదు. నా సేవా పరిచర్యలో కుటుంబపరంగా ఏదడిగినా దేవుడిస్తున్నాడు. నా మార్గాలు ప్రక్కకుతొలగి పోకుండా అడుగుతాను.

యోహాను 15:5 ఆయనలో నిలిచి ఉంటే బహుగా ఫలిస్తారు. ఎవని యందు నేను నిలిచి ఉంటానో, మీరు నాలో ఉంటే ఇతరులకు పెట్టేవారిగా దీవిస్తాడు. అది బహుగా ఫలించుట. నాకు వేరుగా ఉండి ఏమి చేయలేరు. అని ప్రభువు చెప్తున్నారు. ఆయన సన్నిధి కావాలని కోరేవారు బహుగా ఫలిస్తారు. ఇటీవల కరోనా బారికి గురైచాలా కాలము ఆస్పత్రిలో కోలుకొనే రోజుల్లో కొన్ని వేలమంది కన్నీటి ప్రార్థనల ఫలితంగా అద్భుత స్వస్థత పొందిన దైవ జనుడిగా నిలిపిన క్రీస్తుకే ఘనత మహిమ సదా కల్గుగాక. ఆమెన్.



## 22. ప్రేమలేని బాల్యము, ఆర్థికంగా శూన్యమైన జీవితగమనంలో గమ్యం లేక పూజలు చేస్తూ గడిపిన నన్ను క్రీస్తు వెదికి రక్షించారు. క్రీస్తు తప్ప ఏ ఆధారము లేనప్పుడు వాక్యం ద్వారా నన్ను నడిపించి మంచి జీవితాన్నిచ్చి సాక్షిగా నిలిపినందున దేవుని స్తుతిస్తున్నాను.

శ్రీమతి శోభారాణి
ఫోను : 9010446420

**"నేనే మార్గమును సత్యమును జీవమునైయున్నాను నా ద్వారా తప్ప ఎవడు తండ్రి యొద్దకు రాడు". – యోహాను 14:6**

**పరిచయము :**

ప్రభువు నామములో శుభములు. వరంగల్ జిల్లాలో కోకిలాబాద్ లో బాల్యం గడిపాము. నాపేరు బోయిన శోభారాణి. విగ్రహారాధన మా స్వగ్రామములో నుండగా చేసేవారము. నాన్న బాల్యంలో తమ్ముడు, చెల్లి అక్క నేను నలుగురినీ వదిలి వెళ్లి పోయారు. నా తల్లి మమ్ములను పిలిచి అందరము చనిపోదలిస్తే, అక్క బ్రతుకుదామన్నది. అమ్మ స్కూల్లో పని చేసేది. ఒక గది స్కూల్లో మాకిచ్చారు. మా అమ్మకు పని దొరికింది అదనంగా పని చేస్తూ ఇళ్ళలో పాచిపని చేసి తెచ్చిన అన్నము తమ్ముడు తినేసేవాడు, మాకు చాలేదికాదు. హాస్టలులో చేరితే భోజనం లభిస్తుందని చేరాము. అక్కడ విగ్రహారాధన ఉండేది.



బాల్యంలో చాలా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాము. ఇద్దరు హాస్టలులోను ఇద్దరం అమ్మతో ఉండేవారం. అది హిందూ టెంపుల్ హాస్టలులో విగ్రహారాధన అధికంగా ఉండేది. నేనొక పూజారిగా పూజలు చేస్తూ ఆనందంగా ఉండేదాన్ని. పట్టుదలగా చదువుకొనేదాన్ని. నాన్నకు కళ్ళు కనబడనందున అమ్మను తీసుకొని వెళ్లారు. నేను పూజలు చేస్తునందుకు వేదాలు తెలిసినందుకు పుస్తకాలు బాగా చదువుచున్నందుకు విభిన్న పేర్లుపెట్టి పిలిచేవారు. భక్త మీరాబాయి, వేదవతి, సరస్వతి అనేవారు. మాకు సమీపంలో బెరాకా చర్చి ఉండేది. అది హెబ్రోను బ్రాంచి. దేవుడు క్రీస్తు అని తెలియదు. ఆదివారాలు దేవాలయం వెళ్లి భజనలు చేసేవారము. మా

నాన్న క్రీస్తును నమ్మినందున నన్ను కూడా క్రీస్తును నమ్ముకో అనేవారు. పాపాలు ఒప్పుకోమనేవారు. మా మామయ్య కూడా క్రీస్తును నమ్ముకో అని చెప్పేవారు. నా స్నేహితురాలి ద్వారా మంచి పాట నేర్చుకున్నాను. "పాపిని యేసు ప్రభో నీ రక్తపు ధారాలతో నన్ను కడుగుము యేసు ప్రభో"

నేను యేసును నమ్మాను అని చెప్పాను. యేసును నమ్మితే లాభములు పొందాలని ఆశిస్తూ నమ్ముతారు. నాకిష్టముండేది కాదు. నేను బాగా చదివి ఉద్యోగిని కావాలని కోరేదాన్ని. లాకోర్స్ చదివాను. పూజలు కొనసాగించే దాన్ని. నా స్నేహితులంతా నా విగ్రహారాధన చూచి ఆశ్చర్య పడేవారు. నేను చదివే రోజుల్లో అమ్మ నాన్న నన్ను వదిలి వేశారు. నాకు డబ్బు లేదు. నాకెవరు లేరు. తల్లి దండ్రుల ప్రేమ లేదు. ఒంటరిగా ఏదో పని చేసికొని నా కన్నీరు పై కవితలు వ్రాసేదాన్ని. ఒక సారి చర్చికి వెళ్లాలనిపించి వెళ్ళాను. హెబ్రోను చర్చిలో ఒక పాట విన్నాను. "తల్లి విడిచినా నేను నిన్ను విడువను, నేను తోడుగా వుంటా" నన్న భావం గల పాట విని ఆదరింపబడ్డాను. అక్కడ ఒక తల్లి పాపాలు ఒప్పుకో అన్నారు. నాకేమి పాపాలు లేవన్నాను గాని తర్వాత ఆలోచించసాగాను. ప్రతి మంగళవారం క్రైస్తవులు ప్రార్ధన చేసుకునేవారు. క్రీస్తు మాట్లాడు దేవుడు అని ధ్యానించాను కీర్తనలు 91 చదివాను, చాల మంచి మాటలు ఆకర్షించాయి. తీర్పు తీర్చుట నా పని నీకంటిలో దూలముంచు కొని ఎదుటి వారిలో నేరాలు ఎంచరాదు.

ఆ మాటలు నచ్చాయి. నా కిష్టమైన వ్యక్తి కలవాలని ప్రార్ధించగా 3వ రోజు ఉపవాసంతో ప్రార్ధించగా నాకు ఎదురైంది. నాకు విశ్వాసం కల్గింది ఓ వ్యక్తి మరణమును బట్టి దేవుడు మాట్లాడతాడని ప్రార్ధించాను. అతని తప్పు అని దేవుడే మాట్లాడాడు. యేసు మాట్లాడే దేవుడే నన్న నమ్మకం కల్గింది గాని కొన్ని ప్రశ్నలుండేవి. దేవుడుంటే అరాచకాలెందుకు? భక్తి సింగ్ గారి గూర్చి ప్రశ్నించాను. చాల మందిని ప్రశ్నించి విసిగించేదాన్ని. ఉద్యోగానికి ప్రయతించ సాగాను. చాల అబద్దాలు చెప్పగా ఒక ఉద్యోగం దొరికింది. దేవుడు నన్ను వదిలి పెట్టలేదు. ఆకాశ పక్షులను దేవుడు పోషిస్తున్నాడు. నన్ను పోషించగలడని నమ్మాను. ఇక అబద్ధం చెప్పకుండా ఉద్యోగం చేయాలనీ నిర్ణయించుకున్నాను. ఉదయము, సాయంత్రము ఉద్యోగం చేస్తూ కాలేజీలో చదువుకోవచ్చు అన్నారు. మాకులంలో చదివిన వారెవరూ లేరు నా కన్నా చిన్నవారంతా



వివాహం చేసికొన్నారు. నా తల్లి దండ్రులు నన్ను ఎటైనా వెళ్ళిపో అన్నారు. వారికీ కూడా ఆర్ధికంగా ఏమిలేదు.

నేను ఉద్యోగములో చేరాను. ఎందరో కనిపెట్టినా నాకు లభించింది. నాకెలా లభించిందో అని అందరు ఆశ్చర్యపడ్డారు. నేను క్రీస్తును నమ్మానని చెప్పాను. నేను మనుషులను ఆశ్రయించలేదు. దేవుడే నాకు ఆధారము అని నమ్మాను. కొన్ని ఆటంకాలు అద్భుతంగా సరి చేసి స్థిరపర్చాడు. డిగ్రీలో 63% వచ్చింది. మరొక డిగ్రీలో 67% వచ్చింది. నా వివాహముకై చర్చి వారు బాగా ప్రార్ధించారు. నీ చిత్తములో నున్నవారిని రప్పించమని అడిగాను. నేనొక గది అద్దెకు తీసుకొని ఉద్యోగిగానున్నాను. నా ప్రక్కనున్న ఇంటిలో ఒక అంటి వున్నారు. ఆమెతో పరిచయంగా ఉండే దానిని. నా ఫొటో అడిగింది. అమ్మ అక్క నా దగ్గరకు వచ్చారు. నా బాధ్యతలు స్వకీయులు తీసుకోలేదు, ప్రేమ చూపలేదు గాని ప్రక్కింటి అంటి, ఆమె భర్త బాధ్యత వహించి వివాహం ఒక వ్యక్తితో జరిపించారు. నాకు బిడ్డ పుట్టినపుడు కూడా అత్తగారు బాధ్యత వహించారు. నా అత్తా మామ ప్రేమ గొప్పది, వారు చాల శ్రద్ధగా నన్ను నా బిడ్డను చూచేవారు. దేవుడే నా చేయి పట్టుకొని నిన్ను విడువను ఎడబాయను అన్న వాగ్ధానము నెరవేర్చారు.

క్రీస్తు ను నమ్మిన వెంటనే హిందూ సంప్రదాయాలన్ని వదులుకున్నాను. బొట్టు విగ్రహారాధన దూరమయ్యింది. నాలో చాల గర్వముండేది. నా పాపాలన్నీ ఒప్పుకొన్నపుడే నాకు రక్షణ నిచ్చారు. నాలో తగ్గింపు స్వభావము క్రమంగా నేర్పారు. శరీర విషయంలో ఆత్మలో పోరాటముంటుంది. నాలో ఈ పోరాటాల ద్వారా వాస్తవంగా గతములో ఏదో ఆందోళనతో ఉండేదాన్ని. రక్షణ స్థిరత కల్గిన తర్వాత నా కన్నా భక్తి గల వ్యక్తి భర్తగా కావాలని ప్రార్ధించాను. నా కోరిక ప్రభువు నెరవేర్చారు. అద్దెకున్న స్థితిలో నుండి నాకు స్వంత గృహానిచ్చారు. సాక్ష్యము అనేకులకు స్ఫూర్తినిస్తుందని ప్రార్ధిస్తున్నాను. ఏ పరిస్థితిలోనైనా క్రీస్తు చాలిన దేవుడని క్రీస్తులో నిజమైన శాంతి ఆనందం పొందాను. ఏకాగ్రతతో ప్రార్ధించినచో వాక్యం ద్వారా మాట్లాడినట్లు అందరికి ప్రభువుతోడుగా నుండుగాక ఆమెన్.

## 23. క్రీస్తు ప్రభువు కేవలము క్రైస్తవుల దేవుడా? అని ప్రశ్నించినను సజీవుడు, అందరకూ ప్రభువు ఆదుకొని ఆదరించు రక్షకుడని తెలిసికొని సాక్షినయ్యాను

శ్రీమతి తేజు జనార్ధన్, సంగారెడ్డి గూడెము
పరిశుద్ధ ప్రార్థనా సహవాసం, జహీరాబాదు
ఫోన్ నెం. 9441688534

**"యెహోవా నామము బలమైన దుర్గము. నీతిమంతుడు అందులోనికి పరుగెత్తి సురక్షితముగా నుండును" – సామెతలు 18:10**

**పరిచయం:**



ప్రభువు నామమునకే సదా స్తుతి మహిమ కల్గుగాక. మీకందరకు నా వందనములు. నా పేరు తేజు. నా భర్త పేరు జనార్ధన్. మేము బాల్యము నుండి చాల పూజలు చేసేవారము. ప్రతిరోజూ పూజలు, నైవేద్యము అర్పించకుండా లేము. సోమవారాలు శివుని పూజ, మంగళవారాలు రేణుకా దేవి పూజ, బుధవారము వినాయకుని పూజ, గురువారము లక్ష్మి పూజ, శుక్రవారము దేవివేజులు, శనివారము వెంకటేశ్వరుని పూజలలో లీనమయ్యే దానను. పాపకు $2^{1/2}$ సంవత్సరాల వయస్సులో చాల పేద స్థితిలో జీవించాము.

నా భర్త గవర్నమెంటు ఉద్యోగములో 15 సంవత్సరాలుగా పని చేసిననూ ప్రమోషను రాలేదు. జీతము చాలేది కాదు. స్నేహితుని నమ్ముకొని హైదరాబాదులో చిన్న పని ఆరంభించదలచి వచ్చేసాము. స్నేహబంధము రక్తబంధమని నమ్మి ఏదో పని చూపమని స్నేహితుని అడిగాము. ఆయనకే చిన్న యిల్లు వున్నదని మమ్ములను ఆహ్వానించలేదు. ఎక్కడ పండుకో గలమని ప్రశ్నించగా స్టూడియో చూపాడు. చిన్న యిల్లు అద్దెకై వెదికాము. నా భర్త అయ్యప్ప మాల వేసి పూజలు చేసారు. ఏదో రీతిగా చిన్న యిల్లు వసతి తక్కువగా నున్నను చేరాము. ఎలా యీ యిబ్బందులలో జీవించాలి అన్నయ్యా అని నా భర్త స్నేహితుని ప్రశ్నించగా, యిదే హైదరాబాదు జీవితమమ్మా, సర్దుకోవాలి అన్నాడు. మా బంధువుల అక్క దగ్గరలో ఉండేది. వారింటికి వెళ్ళినపుడు



బయటపడవేసి వున్న మడత మంచం కన్పించింది. ముందుగా సరేనన్నది. వెళ్ళి అడిగేసరికి నా పిల్లలకు కావాలని నిరాకరించింది.

నా తల్లి అద్దె డబ్బులు సహాయపడతానంది. నేను మా అక్కను పిల్లలను ప్రేమతో చూచాను గాని నా స్థితి సరి లేనప్పుడు ప్రేమించలేక పోయింది. మా యింటి ప్రక్కనే క్రైస్తవులుండేవారు. కుటుంబ ప్రార్థన చేసికుంటూ పాటలు పాడేవారు. మా బాబు పాపను తల్లి దగ్గర ఉంచేసి చిన్నపాప నేను నా భర్త సర్దుకుందామని ఆ చిన్న యిల్లు చేరాము. క్రీస్తు పాటలు ఎంతో ఆకర్షణీయంగా ఉండేవి. యింట్లో లక్ష్మి దేవి పూజలో డబ్బులుంచి ముట్టుకొనే దాన్ని కాదు. మా స్థితి సరిలేదు కదా ! సాయిబాబా దేవాలయము వద్ద ఒక పంతులు పంచాంగం చెప్పేవారు. అవసరమైన వారు ఆయన యింటికి రమ్మన్నారు. భక్తుల పాదాభివందనం చేసేదాన్ని ఎన్ని శ్రమలు పడినా నా స్థితి మారలేదు. క్రీస్తు కేవలము క్రైస్తవులకే సహాయము చేస్తాడా అని ప్రశ్నించుకున్నాను. ఒకమ్మాయి మా యింటికి వచ్చి మా యింట్లో ప్రార్థనలు జరుగుచున్నాయి. భీమవరం నుండి ఒక దైవజనుడిని అయ్యగారంటాము ఆయన వస్తారు. ప్రార్థన చేస్తారు రండి అని ఆహ్వానించింది. మీరు మీ మతంలోకి మార్చేస్తారని వారితో పరిచయము వద్దని మా వారు చెప్పారన్నాను.

మా వారికి చెప్పి వెళ్ళమంటే వస్తానని తర్వాత చెప్పాను. మాకు మరొక యిల్లు దొరికింది. నా అక్క యింటికి దగ్గరగా దొరికింది. అక్క దగ్గరకు వెళ్తే టివి చూచుకో నాకు పని ఉందని నిర్లక్ష్యంగా చెప్పింది. నాకు కావలసినది టివి కాదు. కాస్త ప్రేమ, ఓదార్చేవారు, ఆదరించేవారు. దారి చూపి దయతో మాట్లాడి ఊరటనిచ్చేవారికై తపించాను. అట్టివారే లేరు. అక్క కూడ నిర్దయగా నుండేది. ఒక్కసారి క్రైస్తవుల ప్రార్థనకు వెళ్దామండి. అంటీగారు భోజనము చేయమని ఆహ్వానించారని నా భర్తతో చెప్పాను. ముందుగా వద్దన్నారు. ఎందుకంటే క్రైస్తవులు మతము మార్చేస్తారు అన్ననూ, ఆ దైవ సేవకుడు వచ్చింది మా మార్పు కోసమేనన్నట్లు అక్కడ వారింట్లో గొప్ప అనుభవాల్ని ఎదుర్కొన్నాము. యిద్దరము క్రైస్తవుల యిల్లు చేరాము. ఆ దైవజనులు ప్రార్థించుట ఆరంభించగానే కొందరు పడిపోయారు. నాకు చాల దుఃఖం వచ్చింది.

అమ్మా, ఎందుకేడుస్తున్నావు? అని ఎంతో ఆప్యాయంగా భుజము తట్టి

పలుకరించారు. “మీయేసు ప్రభువు మీ క్రైస్తవులకే సహాయం చేస్తాడా? మాకు చేయడా? అని ప్రశ్నించాను. అమ్మా, క్రీస్తు అందరికీ ప్రభువు. సజీవుడు అందరిని ప్రేమించే ప్రేమామయుడు అని చెప్పారు. పాస్టరుగారి ప్రేమ, ఆదరణ ఆయన స్పర్శ నాకెంతో ఊరట కల్గింది. తల్లి రెంటు పంపగా బ్రతుకగల్గుచున్నాము. నాకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. యేసుప్రభువు అసలైన నిజదేవుడు అని చెప్పి అమ్మా నీకు డిసెంబరు 10వ తారీఖున నీవు సంగారెడ్డి ఊరు వెళ్తావు. అక్కడ ఉద్యోగం లభిస్తుందని ప్రవచనం తెల్పారు. నీ భర్తకు ప్రమోషను లభిస్తుందని ఒక శత్రువుగా నున్న వ్యక్తి ఫోను చేసారు. ఆశ్చర్యంగా దైవజనుడు వచ్చినపుడు చెప్పి కృతజ్ఞత తెల్పాను.

అమ్మా, నీకు దీవెన ఉంది. అనేకులకు సహకారిగా నిన్ను దీవిస్తారమ్మా అని తెల్పారు. అక్కడకు వెళ్ళాక మంచి మడత మంచము కొన్నాను. అక్క నా యిల్లు చూచి, మంచం చూచింది. నా జీవితంలో ఎంతో మార్పు జరిగింది. విగ్రహాలు, కుంకుమ డబ్బా అంతా పడవేయమని చెప్పి వదిలించుకున్నాము. సంగారెడ్డి తిరిగి వెళ్ళాము. నా భర్త తనతో ఎవరూ పలుకలేదు. రానివ్వలేదు అని యింటికి వచ్చి పండుకొన్నారు. భీమవరములో  ఫోను చేసి దైవ జనుడితో మాట్లాడాను. అమ్మా భయపడకు. 12గం.లకు మీ భర్త కుర్చీలో ఉంటారు అని అభయవాక్కులు చెప్పారు. నేను యింటికి వచ్చి మోకరించి ప్రార్థించాను. మా వాళ్ళందరికీ క్రీస్తు అనుచరుల పట్ల మంచి అభిప్రాయం లేదు. నమ్మికోవద్దన్నారు. నా ద్వారా, నా నమ్మకం ద్వారా నీకు మహిమ దీవెన కావాలి. అటెండరు ఉద్యోగము కావాలి దేవా, ఆఫీసరు పోస్టు కావాలయ్యా. తీవ్రంగా జీవన పోరాటాలలో అలసిపోయి వున్నాను. అవమానాలు, నిరాదరణలెన్నో ఎదుర్కొన్నాను.  ఈసారి నన్ను దయతో కనికరించండని ఎంతో దీనంగా వినయంగా ప్రార్థించాను. నీ బిడ్డను అయ్యా అని విన్నవించాను. ఆఫీసులో లిస్టులో లేదని దిగులు పడు సమయంలో జనార్ధన్ అని లోనికి పిలిచి రెవెన్యూ ఆఫీసరు పోస్టులో నీ పేరు వుందని తెల్పారట. చాల ఆనందము ఆశ్చర్యంతో నింపబడ్డారు. నా పేరు కాదని అనుకున్నారు గాని వారు నీవే నన్నారట. దర్శనంలో బల్లపై కాయిల్స్ ప్రక్క కుర్చీలో కూర్చున్న దర్శనాన్ని స్పష్టంగా దేవుడు చూపించారు. నా దీన ప్రార్ధన ఆలకించి కోరిన అద్భుతం చేసారు. నా భర్త ఇంటరు పూర్తి చేయలేదు. ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లు చేయు దేవుడు మనకున్నారు. హల్లెలూయ. మనస్సారా దేవునికి కృతజ్ఞత తెల్పుచూ స్తుతించాము. తర్వాత ఆంటీ వాళ్ళకు తెలిపాము. మొదటిగా



క్రీస్తు పరిచయమయిన స్థలము ఆంటీ యిల్లు కద ! తర్వాత భీమవరం దైవజనుల దగ్గరకు వెళ్ళాము. ఆకివీడు దగ్గర చిన్న గ్రామంలో సాక్ష్యం చెప్పాను.

నిజదేవుని చూపింది మీరే కద ! అన్నాను. నాకొక గూడు కావాలి. యిల్లు దర్శనంలో చూపింది. ఆ దైవజనుడు చెప్పారు. లక్షలతో యిల్లు కట్టగలమా? అనగా తప్పక యిల్లు కట్టగలరు తిరిగి యిక్కడ సాక్ష్యం చెప్తారన్నారు. ఆ తర్వాత నా భర్త పని పటానుచెరువు అని మార్చారు. అక్కడ అమ్మకు చాల ఆస్తి ఉంది. నాకు ఆ స్థలాలలో నాలుగు అన్నకిచ్చేసి రెండు నాకివ్వమంటే నిరాకరించారు. ఫర్వాలేదని తిరిగి వచ్చేసాను. మందిరము ముత్తంగిలో వుందన్నారు. అక్కడకు వెళ్ళాము. చాల ఆదరణ లభించింది. ఒక గంట ఏడ్చి ప్రార్థించగా దేవుడు రహస్య ప్రార్ధనను ఆలకించాడు. సంగారెడ్డిలో రెండు ప్లాటులిస్తానని అమ్మ చెప్పింది. నాకు ఆదరణ యిచ్చింది యేసే. అమ్మ యిల్లు స్థలమిచ్చింది. అమ్మ లక్ష డబ్బులిస్తాను ఆరంభించమంది. ఆ డబ్బుతో ఆరంభించాము. సంగారెడ్డిలోని యిల్లు అడవి వంటి ప్రాంతంలో 30మందిని పిలిచి భోజనం పెట్టి సువార్త బోధించేదానిని. ఆ రాత్రంతా ప్రార్థించాము. పాములకు భయపడలేదు. యేసు రక్తంనకే జయమని ప్రార్థించాము. నా మోకాళ్ళు అరిగే వరకు భారంతో ప్రార్థించాను.

దేవుడే నన్ను శ్రద్ధగా నడిపించారు. సిమెంటు వస్తువులు జాగ్రత్త అని యిరుగు పొరుగువారు సలహా యిచ్చారు. ఆ యింటికి కాపుదల క్రీస్తే. మా యిల్లు అంత పెద్దది అవసరమా అని నిరుత్సాహపర్చేవారు. లోనుకై ప్రార్థించాము. అనుకోని రీతిగా అమ్మ పక్షవాతం వల్ల క్షీణించి మరణించింది. ఆమె మరణించగా నిరుత్సాహము ఆవరించింది. అన్నయ్య నేను ఉన్నాము. ఉద్యోగం లేదు. చాల డిప్రెషన్ ఆవరించింది. డాక్టరు చికిత్స చేసేవారు. సిటీ వెళ్దామని నా భర్త చెప్పారు. దారిలో ముత్తంగి చర్చికి వెళ్ళి ఒక గంట ఏడ్చాను. ఎవరూ ఆదరించే వారు లేరు. చాల ఏడ్చాను. దేవుడే కనికరించాడు. దాదాపు టాబ్లెట్లు వాడవలసి వచ్చేది చర్చిలో ప్రార్థించాక అన్ని మందులు పారవేసి దేవునిపై ఆధారపడ్డాను.

అన్నయ్య సలహా మేరకు ఆలోచించక యేసుపై ఆధారపడ్డాను. యిల్లు కట్టే సమయంలో అర్ధరాత్రిలో పాటలు వింటూ గడిపేను. అమ్మ లేదు ఓదార్చువారు లేరు. లోను వచ్చింది. యిల్లు పూర్తి చేసారు. దేవునిపై విశ్వాసమే నాకు ఆస్తి. నా యింటికి తండ్రి వచ్చి యింత పెద్ద యిల్లు అవసరమా? అన్నాడు. కన్నతండ్రి విమర్శించినా

తన రక్తంలో కొన్న నా ప్రభువు యిల్లు కట్టించారు. నేను నా భర్త కష్టించి పని చేసాము. పని అమ్మాయికి 2000రూ యిచ్చే స్థాయికి ఎదిగించారు. డ్వాక్రా గ్రూపు ద్వారా 50వేలు డబ్బు వచ్చాయి. అందరికీ భోజనం సిద్ధపర్చాము. మా బంధువులంతా పెద్ద ఉద్యోగస్తులు విమర్శించారు.

నాన్న తిరిగి వచ్చి యేసయ్య జబ్బు పట్టిందన్నాడు. రక్తం చిందించి కొన్న క్రీస్తు నా చేయి వదలలేదు. తిరిగి భీమవరం వెళ్ళి ప్రార్థించుకున్నాను. సాక్ష్యం చెప్పి కృతజ్ఞత తెల్పాను. ఆ దైవజనుడు స్తుతించి ప్రార్థించారు. నన్ను దీనస్థితి నుండి గొప్ప స్థితికి మార్చారు. అమ్మ 50రూ. చీరకు  ఇస్తే దాచుకొన్నాను. నేడు 20వేల ఖరీదు గల చీరెలు కొనే స్థాయికి మార్చారు. నా సమీపంలో పేదవారికి సహాయపడి ఆదుకొనే స్థాయికి మార్చారు. పాటలు పాడే కుమార్తె, భర్త కూడా పాటలు పాడగలరు. బాబు కీ బోర్డు వేస్తాడు. నా కుటుంబాన్నంతా దేవుడే వాడుకుంటున్నారు. ఆయననే సేవిస్తున్నాము. నా పరిచర్యకై ప్రార్థించండి.

దేవునికే సదా మహిమ కల్గును గాక. ప్రేయిస్ ది లార్డ్. ఆమేన్.



## 24. గుర్తింపులేని గిరిజనులగు చెంచు జాతిలో భూత వైద్యం చేయు స్థితి నుండి క్రీస్తే రక్షకుడని తెలిసికొన్నాను. క్రీస్తు సేవలో స్వకీయులను రక్షించు కృప పొందాను

పాస్టరు బర్నబాసు

జె.యం.పురం, గురజాల మండలం, గుంటూరు

ఫోన్ నెం. : **9704663220**

"వారికి భయపడకుము. నిన్ను విడిపించుటకు నేను నీకు తోడై యున్నాను"

**- యిర్మియా 1:8**

**పరిచయం:**

దేవుని బిడ్డలకు ప్రభువైన యేసు నామములో శుభములు. నాకీ సమయమిచ్చిన లోక రక్షకునికి వందనాలు సమర్పించుకుంటున్నాను. నా పేరు



సి. హెచ్ బర్నబాస్. పల్నాడు ప్రాంతములో సేవ చేస్తున్నాను. క్రీస్తును తెలిసికొనక ముందు హిందువుగా జీవించే రోజుల్లో నా పేరు చేవూరు భద్రయ్య. మాది గుంటూరు జిల్లా తెనాలి పట్టణము. చెరూరుపాలు వారసులం. ఇందిరా కాలనీ గిరిజనులమైనందున అనేక అనాగరిక పద్ధతులను అవలంభించే వారము. మా కులంలో వారితో పాటు మా కుటుంబీకుల మంతా కుల వృత్తిగా భూత వైద్యము చేసేవారము. మా తాతగారు భూత వైద్యులు. చాల ప్రావీణ్యత పొందినవారు.

మా తాత తన తదనంతరము భూత వైద్యంలో మెళకువలన్నీ ఎవరికి నేర్పగలననే తీవ్ర ఆలోచనలో నుండేవారు. ఈ విద్య నేర్చుకొనుటకు పిల్లలను పాడు చేయవద్దు. శ్రద్దగా చదువుకుంటున్నారు. వారిని అభ్యంతర పెట్టవద్దన్నారు. ఒకరోజు నన్ను మాత్రమే ఈ విద్య నేర్పుటకు ఎంచుకొని ఎవరికీ తెలియకుండా నన్ను పిలిచి నీకు కొనుక్కొనుటకు డబ్బులిస్తాను. నేను నీకు చెప్పు క్రొత్త పాఠాలను తెలిసికొని అప్పగించాలి. క్లాసులో నీ పాఠాలు నేర్చుకొనునట్లే నా పాఠాలు నేర్చుకుంటే చాలులే అన్నారు. బాల్యంలో ఆయన డబ్బుకాశపడి ఆయన చెప్పు విద్య నేర్చుకొనుటకు సమ్మతించాను.

నీవు యింటిలో ఎవరికీ చెప్పరాదు అని చెప్పారు. నేనా రోజుల్లో తెనాలిలో కోగంటి శివయ్యగారి స్కూలులో చదువుకొనే వాడిని. ఆ రోజుల్లో చిన్న వయస్సులోనే ఉన్నాను. ఆ విద్యలన్ని మళయాళంలో నుండేవి. వాటిని తెలుగులోనికి తర్జుమా చేసినాడు. కొంచెము కొంచెము నేర్పించుట కారంభించాడు. ఈ రీతిగా 6 నెలలుగా కొనసాగించాను. శారీరకంగా నాలో మార్పులు కల్గాయి. నేనే ఒక దేవుడనని భావించేవాడిని. మిగిలిన వారిని చిన్నవారిగా గమనించేవాడిని. నాలో జరిగిన క్రొత్త మనస్సు గూర్చి తాతగారితో చెప్పాను. ఆయన, “మంచిది బాబు, మన కుల దేవత నిన్ను కరుణిస్తుంది” అన్నాడు. నా స్కూలులో లెక్కల టీచరు నా పుస్తకంలో నున్న పుస్తకాల్లో మంత్రాలుండుట గమనించి హెడ్‌మాస్టారుగార్కి రిపోర్టు యిచ్చారు. వెంటనే నన్ను పిలిచి మా నాన్నగారిని తీసికొని స్కూలుకి రమ్మన్నారు. మా నాన్నతో స్కూలుకు వెళ్ళాను. “మీ బాబు చదివేది గమనించారా, ఈ పుస్తకాలు చూడండి”. ఆయనకు మంత్రాలు నేర్చుకొనుటలో శ్రద్ధ చూపుట అర్థమయింది.

యింటికి వచ్చిన తర్వాత నాన్న అందరితో చెప్పాడు. స్కూలులో నన్ను చదువుటకు అర్హత లేదని పంపి వేసారని చెప్పాడు. నీకీ విద్యలెందుకు? యింకా యీ మంత్రాల గోల యింట్లో కావాలా? అని అంతా బాధతో చిరాకు పడ్డారు. అంతటితో 6వ తరగతిలో నా చదువు ఆగిపోయింది. నేను మంత్ర విద్యలు అలవరచుకున్నాను. మా తాత వారందరితో చెప్పాడు. వీడు అన్ని విద్యలు నేర్చాడు. మీకే హాని కల్గించగలడని బెదిరించగా భయపడి మౌనము వహించారు. నేను చదువు అంతటితో మానివేసి తాతగారితో కలిసి ఇంద్రజాలము మహేంద్రజాలాలన్ని ప్రయోగించసాగాను. అనేకమైన క్షుద్ర విద్యలను చేయుటకు ఆరంభించాము. తెనాలికి 25కి.మీ దూరంలో నున్న కొల్లిపర సమీపాన వల్లభాపురమను గ్రామము చేరాము. అక్కడ స్థలములు కనుగొని స్థిరపడి పోయాము.

మేము నివాసమున్న స్థలములకు సమీపంగా క్రైస్తవులుండేవారు. వారు క్రిస్‌మస్ వేడుకలు చాల బాగా జరిపేవారు. వారు ప్రతిరోజు ఉదయం మైకు పెట్టి ప్రార్థనలు చేసేవారు. వారు పాటలు పాడినను ప్రార్థన చేసినను కంపరము కల్గేది. ఆ క్రీస్తు విదేశీ మతమని చాల కోపంగా ఉండేది. ఎందుకనగా వారి దేవుడే గొప్ప దేవుడని వాదిస్తారు. నాకు ద్వేషంగా ఉండేది. ఆ దైవసేవకుడినితో మాట్లాడి పాస్టరుగారు



మీ కేకలు ఎక్కువగా వున్నాయి. స్వరం తగ్గించుకొండి అన్నాను. ఓరీ, సైతానా నీవు సహించలేవు అన్నాడు. నా పిన్నితో చెప్పాను. ఆయనను వదలద్దు అని నన్ను పిన్ని రెచ్చగొట్టింది. మా విద్యలకు అవమానంగా తోచి నిర్ణయించుకున్నాము.

ఒక తాయిత్తు తయారు చేసి తగిన సమయంకై ఎదురు చూచాను. రోజూ యింటింటికి వచ్చి సువార్త చెప్పి బోధించుట ఆ క్రైస్తవులకు అలవాటుండేది. నా తాయత్తు చర్చికి వెళ్ళి సిలువ మెడలో వేసాను. వారి ప్రార్థన క్రమము కొనసాగించారు. యేసు నోరు కట్టలేదా? అని తలంచాము. నేను పూనకం వచ్చే శక్తినే ప్రశ్నించాలని తలంచాను. ఆ దయ్యం మాట్లాడింది. నా తాయెత్తు పని చేయలేదేమి? అడిగాను. అపుడామె “అయ్యా, ఆ దేవుడు రాళ్ళు రప్పలు చెట్లలో ఉండడు” అన్నది. నిజం తెలియలేదు. రాత్రి 12 తర్వాత గ్రామ దేవతలు ఊరి విడిచి వెళ్ళిపోతాయి. మా కులములోని ఒక స్త్రీ ప్రార్థనకు వెళ్ళుట చూచాను. ఆమె వృద్ధురాలు. ఆమె మాంత్రికులకు పరలోక రాజ్యంలో స్థానం లేదు అని సూటిగా తెల్పింది.

మేమయితే నాటు వైద్యం చేస్తాము. పాము, తేళ్ళు హాని చేస్తే మంత్రం వేసే శక్తి వుంది. నైవేద్యాలతో పూజలు చేసేవారం. మాకు పరలోకం లేదంటున్నదేమి? నేనంటే అందరికీ భయం. నాలో దుష్టశక్తులుండేవి. కోడి తల నోటితో కొరికి రక్తంతో పూజ చేసేవాడిని. నా మనస్సు చాల ఆందోళనగానే ఉండేది. పరలోకం గూర్చి ఎవరు చెప్పగలరు? నేను నాలో దయ్యాన్ని ప్రశ్నించాను. ప్రధాన దేవదూతలు ముగ్గురిలో నేనొకదాన్ని అన్నది. అయితే నేను నీలో ఒక భాగమే కద అన్నాను. నేనుంటే నీవుంటావు. ఆ దేవత అన్నది. ఆ తర్వాత ఒక ఆదివారం పూజగదిలో ఉండగా ఆ వృద్ధ స్త్రీ పిలిచింది. కాస్త భయపడ్డాను. మాంత్రికులకు అగ్ని గుండము దాచబడింది. జాగ్రత్త అన్నది. నేను బైబిలు గ్రంథంలో చూచి నమ్మాను అన్నది. క్రొత్త నిబంధన గ్రంథం నాకొకటి యిచ్చింది. కొంత చించి కాల్చాను. అంతా కాలలేదు. కొంత మిగిలింది. ఆమె తిట్టునేమోననగా ఆ తల్లి చాల ఏడ్చింది. నీవు చింపింది పుస్తకము కాదు. అది యేసే. పర్వాలేదు. నీ కోసం ప్రార్థిస్తాను అని ప్రవచనాత్మకంగా నాతో మాట్లాడింది. “ ఏ దేవుడైతే నీవు కాదని తలుస్తున్నావో ఆ బైబిలును నీవు చేతితో పట్టుకొని క్రీస్తే దేవుడని పిచ్చిపట్టినట్లు ఊరురా తిరిగి ప్రకటించగలవని ధైర్యంగా అరచి చెప్పింది. ఆ వృద్ధురాలికి బి.పి. వచ్చిందని తలంచాను. వెళ్ళిపోయాను.

1998 ఆగస్టు 17-18లో దేవునిచే వాడబడిన ఒక దైవజనుడు బహిరంగ ఉజ్జీవ సభలు నిర్వహించగా స్వస్థత మహా సభలు అమెరికా నుండి విచ్చేసారన్నారు.

నేను బుక్ మీద మాటలు చదివాను. తెనాలి వరకు ఉచితంగా వాహనాలపై ప్రయాణించవచ్చును. సభలకు ఉచితంగా వచ్చి మేలు పొందండి అని వ్రాయగా సరేనని కనీసము సినిమాకు వెళ్దామని ఒక్క ట్రక్కు డ్రైవరును అడిగాను. అతను నేను మాంత్రికుడనని గుర్తించి అరె నీవు క్రైస్తవ సభలకు రావడం వింతగా నున్నదన్నాడు. వెనుకగా ఎక్కాను. మా గ్రామస్తులు ఆశ్చర్యంగా చూచారు. నాకు స్థలమిచ్చారు. ముందు భయపడ్డారు. నేను సినిమా హాలుకు వెళ్ళగా టిక్కెట్లు అయిపోయాయి. తిరిగి మా వూరు వెళ్ళే బస్సు లేదు. నేను వచ్చిన ట్రక్కు గురించి చెప్పాను. మీటింగులో ఆ ట్రక్కువారు ఉంటారు. తిరిగి వారితో ఊరు వెళ్దామనుకున్నాను.

అక్కడ ఎన్నో లక్షల జనమున్నారు. ఎన్నో ట్రక్కులున్నాయి. ఒకసారి మా ట్రక్ వారిని అడిగి చూద్దాం. గుర్తు పడదామని అడుగు పెట్టాను. తెల్లవారి దేవుడిని నమ్మితే డబ్బులిస్తారని తలంచే వాడిని. నన్ను చూచి ఆశ్చర్యపడ్డారు. దైవజనుడు వ్యాధి గలవారి కొరకు దురాత్మలచే పీడించబడితే ప్రార్థిస్తానన్నాడు. ఏదైనా సమస్యలు బాధిస్తే ప్రార్థిస్తానన్నాడు. దురాత్మలకై ప్రార్థన ఆరంభించగానే శరీరమంతా వణుకుతో స్వాధీనంలో లేకపోయింది. ఆ స్టేజీ మీద వ్యక్తి వల్ల యిది సంభవించిందని తెలిసింది. 550 క్షుద్ర దేవత శక్తులను ఆ సేవకుని పడవేయమన్నాను. దివ్యదృష్టి ద్వారా గమనించగా అవి తిరిగి వచ్చాయి. ఆయనను కొట్టాలని పిలిచాను. తరతరాల దేవతలను బ్రతిమిలాడాను. ఆ దైవసేవకుని చేతినుండి కాంతి మహా జ్యోతిగా ప్రకాశిస్తూ గొప్ప శబ్దం వెలుగులో ఆవరించింది. నన్ను రక్షించండని పిచ్చివానిలాగా కేకలు వేయుటకారంభించాను. ఒక శక్తివంతమైన మెరుపు నాలో ప్రవేశించింది. క్రింద పడిపోయాను. కాసేపటికి స్పృహ వచ్చింది. చాల కొట్టుకున్నావు. అరిచావు అన్నాడు. నాకు రెండు విషయాలు అర్థం అయ్యాయి. నాలో కాంతి ప్రవేశించింది. రెండవది నాలో క్షుద్ర శక్తులన్ని పారిపోయాయి. అది గమనించి ధూపద్రవ్యాలతో పూజలు మాని వేసాను. క్రమంగా అంత్రాలు తంత్రాలు భూత వైద్యాలు వివరాలు చెప్పలేను. శకున రహస్యాలనే పుస్తకము వ్రాయదలచాను. నాలో ప్రవేశించిన జ్యోతి ఏమి అనే గొప్ప వేదన నాకు కల్గింది. తరతరాల నుండి ఆరాధించే కులదేవత నాతో



చెప్పలేక చెప్పింది. ఆ రాత్రి పొలిమేరకు వెళ్ళగా నీకు కన్పించింది ఏమనగా నా అనుభవంలో కల్గిన సత్యం స్పష్టంగా దేవుడు అన్నట్టు అసలు నీకు దేవుడు తెలియదు అన్నది. ఆ తల్లి నాతో నీవు చూస్తున్న భూమి, ఆకాశములను అందలి నక్షత్రములను సమస్తమును చేతితో తాకకుండా కేవలము నోటితో పలికాడు. ఒక్కమాట కలుగుగాక అన్నాడు. యివన్నీ అవే కల్గినవి. ఈ మాట విని చాల ఆశ్చర్యపడ్డాను. తరతరాలుగా ఆరాధించే కులదేవత మాటల్ని నమ్మాను. ఆమె చల్లని నామాన్ని మానవాళిని ఉద్ధరించగల నామము ఎవరనగా ప్రభువైన యేసు, నజరేయుడగు క్రీస్తు ప్రభువు. ఆ నామము నా చెవులను తాకగానే నాలో వింత ఆనందము నెమ్మది కల్గింది. ఆ దేవతను వదిలి పొమ్మనగా వెళ్ళిపోయింది.

నీకు దయ్యం పట్టిందన్నారు. నాకు దయ్యం ఎలా పడ్తుందని? నేనే దయ్యాలు వదిలించే క్షుద్ర శక్తులు గల మాంత్రికుడనని తెలియదా. యేసే నిజమైన దేవుడని మొదటిగా నా యింటివారితో క్రీస్తే నిజదేవుడని తెల్పాను. తర్వాత ఒక నిర్ణయము తీసికొన్నాను. నమ్మితే క్రీస్తునే నమ్ముకోవాలని దృఢంగా నిర్ణయించుకున్నాను. నేను కేవలము వ్యాధి పోవాలనిగాని అవసరాలు తీరాలని గాని మరి ఏ అవసరము కోసమో దేవునిని చేరి వెంబడించదలచలేదు గాని ఎవరో బోధ చెప్తే వినలేదు. నేను పరలోక రాజ్యంలో చేరాలంటే సృష్టికర్త ఎవరో తెల్సిన తర్వాత క్రీస్తే రక్షకుడని నమ్మాను. తాతగారిచ్చిన గ్రంథాలన్ని నదిలో పడవేసాను.

నేను ఒక చర్చిని వెదకుకొని వెళ్ళగా చర్చి పాస్టరు నా దగ్గరకు రావద్దు. నా చర్చి వారు సమ్మతించరన్నాడు. మరొక చర్చికి వెళ్ళగా, సరే రమ్మన్నాడు. వెంటనే చర్చి సభ్యులు పాస్టరుగారిని బాగా బెదిరించారు. నేను ఆ చర్చికి వస్తే పాస్టరు గారిని మార్చేస్తామన్నారట. ఎవరూ చేర్చుకొనుట లేదని ఒంటరిగా ఒక పొద దగ్గర చేరి రోజు 6 నెలలుగా ప్రార్థించాను. నా ప్రార్థన ఆలకించి చిన్న పాప నాకొక బైబిలు యిచ్చింది. తెనాలిలో అన్నవరపు మోజెస్‌గారిని పరిచయం చేసింది. అన్ని పరిచర్యలు గల సంఘం 1999లో చేరాను. నీటి బాప్తీస్మం తీసుకొన్నాను. తల్లితో చెప్పగా అర్థం కాలేదు. పశ్చాత్తాపంతోనే మారుమనస్సు అని గ్రహించి సాక్షిగా మారాను. నన్ను యింటి నుండి వెళ్ళిపోమన్నారు.

వ్యాధి వస్తే సోది చెప్పించుకోవచ్చు. పెనుమూరు గ్రామంలో మా అమ్మమ్మ

సోదితో బొట్టులేని దేవుడు మీ కొంపలో చేరి ముప్పతిప్పలు పెడ్తున్నాడు. ఆయన పేరు పలుకుటకు చేత కాదన్నది. యేసు నామము ఘనమైనది. అది యేసు ప్రభువే ఆ దేవుడని తెల్పింది. నా తల్లికి వచ్చిన రోగం నా వల్ల అని రోగాలు పాలు చేసి మా మతం మార్చదలిచేవా అని నిందించారు. నా దేవుడు రోగాలు బాగు చేసేవాడు గాని రోగాలు తెప్పించే వాడు కాదని తెల్పాను. ఆ తర్వాత మరొక గొప్ప భూత వైద్యుని దగ్గర చేరారు. ఆ గొప్ప భూత వైద్యుడు సోదిలోకి రాడని తెలిసికొన్నారు. నా తల్లికి దర్శనం ద్వారా క్రీస్తు ప్రత్యక్షపరచుకొని రోగము పోగా యేసునురక్షకునిగా స్వీకరించింది.

1999లో బాప్తీస్మం పొందాను. గతంలో దుగ్గిరాల పెనుమూరులో సోది అడిగారు. మా నాన్న తర్వాత నమ్ముకున్నారు. మా చెంచు జాతి నుండి 90% క్రీస్తును నమ్మి క్రీస్తుకు సాక్షులుగా జీవిస్తున్నారు. నెమ్మదిగా వాక్యం ప్రార్థన సహవాసంలో ప్రభువు బలపర్చారు. నావల్ల డబ్బు పోయిందని పొలం పనులకు పంపారు. చాల శ్రమలు పడిననూ ప్రార్థనలో ఆదరణ పొందాను. భూతవైద్యులకు ఏ శక్తి లేదని తర్వాత నా స్వకీయులంతా గ్రహించారు. రక్షణ పొంది బాప్తీస్మం పొందారు. గతంలో మొదటిగా నేను ఒంటరిగా క్రీస్తును నమ్మాను. పల్నాడు జె.యు పురము గురజాల మండలం, గుంటూరు జిల్లాలో సేవ చేస్తున్నాను. నా భార్య పేరు హన్నా. నాకొక కుమారుడు. నేను ఆ ప్రాంతంలో సేవ చేస్తూ దేవునిని ఘనపర్చు భాగ్యమిచ్చారు. క్రీస్తే సజీవుడు రక్షకుడు. అందరూ నమ్మి సేవించాలని ప్రార్థిస్తున్నాను. ఆమెన్.



# 25. భయంకర వ్యసనాలలో చిక్కుకున్న నన్ను క్రీస్తు వెదకి రక్షించి, విలువైన భక్తుని హెచ్చరికల ద్వారా ఆత్మీయంగా బలపర్చి దీవించిన క్రీస్తుకే సదా స్తుతి కలుగు గాక

రవి రంజోలు
హోలీ ప్రేయర్ మినిస్ట్రీ, జహీరాబాదు
ఫోన్ నెం. 9441688534

**"మీరు బ్రతుకునట్లు కీడు విడిచి మేలు వెదకుడి. అలాగు చేసినయెడల మీరనుకొనునట్లు దేవుడును సైన్యములకధిపతియగు యెహోవా మీకు తోడుగా నుండును" - ఆమోసు 5:14**

**1. పరిచయం:**

దేవుని నామమునకు వందనములు. నా పేరు రవి. నేనున్న ప్రాంతము జహీరాబాదు సమీపంలో గల గ్రామము రంజోలు. నా బాల్యంలో చెడు అలవాట్లకు బానిసగా మారాను. చదువు పట్ల ఆసక్తి ఉండేది కాదు. బయటకి వెళ్ళి బీడీలు త్రాగాలనే ఆశ ఉండేది. తోటి స్నేహితులతో ఆనందంగా ఉండాలనే ఆశ కల్గి ఉండేది. టీచర్లు దయతో పాస్ చేస్తూ 7వ తరగతిలో ఫెయిల్ అయ్యాను. ఊహ తెలిసినప్పటి నుండి దురభ్యాసాల పాలయ్యాను. పేకాట కూడా ఆడేవాడిని. తల్లిదండ్రులు చదువు రాని నన్ను పొలం పని చేయించేవారు.



ఎనిమిదవ తరగతి వయస్సులోనే నా తోటి స్నేహితులు వ్యభిచార పాపానికి నన్ను పరిచయం చేసారు. లోకాశలులోనే మునిగి పోయాను. చర్చి పట్ల ఆసక్తితో చర్చి కడిగించి చాపలు వేస్తూనే ఆచారంగా జీవించాను. అమ్మ, నాన్న, అక్క, అన్నలు చాల బుద్ధి చెప్పిననూ, నా అలవాట్లు మానుకో లేక పోయాను. 2004వ సంవత్సరములో చిన్న ఉద్యోగం వచ్చింది. ఉద్యోగంలో జీతం రాగానే త్రాగుడు ఆరంభించేవాడిని. చాలా పాపాలు కొనసాగించాను. తల్లిదండ్రులకు తెలియకుండా పాపం చేస్తూ రాత్రి 3గంటలకు పాపంకై ఆశిస్తూ రాత్రి గడిపేవాడిని. ఎన్నో రీతులుగా

నన్ను కనిపెట్టి చూచి చాల హెచ్చరించేవారు. వయస్సు పెరిగే కొలది పాపము వదులుకోవాలని ఆశ ఉండేది, కాని నా పాపాలు నాకు ఆనందం కల్గించేవి. నాకు 2008లో పెండ్లి చేసారు. ఈ రీతిగా నా పాపములు తగ్గించుకోగలనని ఆశించారు. బాల్యంలోనే చెడు సహవాసంలోనికి నడిపించారు అది వదులుకోలేక పోయాను.

భార్య, తల్లిదండ్రులు చెప్పినను నా వ్యభిచార పాపములు వదలలేదు. నా భార్య విసిగి పోయి పుట్టింటికి వెళ్ళిపోయింది. నా వ్యభిచారంలో మునిగి యున్న ఒక స్త్రీ ద్వారా చేతబడి ప్రభావమును బట్టి నా కాళ్ళు చేతులు నిస్సారమయి పోయాయి. నా జీవితం యింతేనని నా పాపాలకు ప్రతిఫలమని నమ్మాను. దేవునిపై ఏనాడూ భక్తి చూపలేదు. నా పరిసర ప్రాంతాలలో మంత్రాల వారిని చేరి తల్లిదండ్రులు సంప్రదించారు. అందరూ నాకు మరణము తప్పదని తలంచేవారు. తప్పు చేయరాదని నన్ను దూరంగా ఉంచారు. నాకు 2009లో కుమారుడు జన్మించాడు. చిన్న పెట్రోలు బంకులో 600రూ॥ జీతమిచ్చేవారు. నాకిద్దరు కుమారులు కల్గారు. పెద్ద బాబుకు కూడా అనారోగ్యం వాటిల్లింది. వైద్యం ఖర్చులకే సరిపోయింది. అప్పు కూడా చేసేవాడిని. నా తల్లి దండ్రులు, భార్య నన్ను గూర్చి దుఃఖపడేవారు. నేను వ్యభిచారం చేస్తున్న ఒక స్త్రీ యింటికి తరచుగా వెళ్ళుట నచ్చని ఆమె తల్లిదండ్రులు చేతబడి చేయించారు.

నాకు స్థలము మార్పు అవసరమని మరొక ఊరిలోనికి పంపారు. నా పాపం వదులుకోలేకపోయాను. ఒక్కొక్కసారి పశ్చాత్తాపపడే వాడిని తిరిగి పాపం మానలేదు. సరిగ్గా అమావాస్య సమయంలో నా కాళ్ళు చేతులు పడిపోగా నిస్సత్తువగా మారేవాడిని. ఇబ్బందుల వల్ల ఆధారం లేక నేను నా భార్యతో కలిసి ఏడ్చుకొనేవారం. పిల్లలు రాత్రివేళ ఏడ్చేవారు. నా కుటుంబమును రక్షించు అని దేవుని దగ్గరకు వచ్చి ఎన్నడూ ప్రార్థించేవాడిని కాదు.

కేవలము మాంత్రికుల చుట్టూ తిరిగి డబ్బు సమయం వ్యర్థపరిచాను. నేను, నా భార్య చనిపోదామని తలంచాము. పిల్లలు అనాథలు అవుతారని బాధపడే వారము. ఈ శోధనలు గమనించి ఒక వృద్ధురాలు కలిసి పుట్టింటి వెంట్రుకలు తీయమని సలహా యిచ్చింది. ఏదో ఒక మూల దైవజనుల సందేశాలు వినాలనే కోరిక ఉండేది. అనుకోని రీతిగా దూరం నుండి ఒక దైవజనుని పిలిపించాలని



ఆశించాము. నా భార్య అత్తగారు ఎలిజబెత్తుగారి దగ్గరకు అల్లపూర్ వచ్చాము. మా సమస్యలు వివరించాము.

ఒక దైవజనుడున్నాడు పరిచయము చేసింది. ఒక యింటిలోనే ఆరాధన జరిపించిన సమయంలో ఆగస్టులో రాత్రి ఒక పుట్టినరోజు వేడుకలో పాల్గొన్నాను. ఆ పాస్టరుగారు నన్ను తిరిగి రమ్మని పిలిచాడు. ఆయన దృష్టిలో నేను పడ్డాను. ఆయన నా ఆత్మీయ తండ్రిగా నిలిచారు. నా భార్య, తల్లిదండ్రులతో ఆయన మాట్లాడారు. నా పాపాలన్నీ ఆయనతో వివరించాను. "నీవు యిప్పటికైనా విశ్వాసంతో ప్రార్థించుకో, నీ సమస్యలన్ని పోవునని అభయమిచ్చాడు. ఈ రీతిగా నా బాధలు 2012లో పోవునని ఆశించాను. 2012వ సంవత్సరములో విశ్వాసంతో పాటు చిన్నపాటి ఆశ కల్గింది. అవిశ్వాసం కల్గిననూ దేవుని నమ్మదలిచాను. ఆయన వాక్యంలో ప్రార్థనలో నన్ను నడిపించారు.

గతంలో ప్రార్థన వాక్యం జోలికి పోలేదు. పాపపు ఆలోచనలలో నిండుగా గడిపాను. నాకున్నదంతా చెడు నేర్పిన స్నేహితులే. ఈ మందిరానికి రావడం ఆరంభించిన తర్వాత నా అంతము ఎట్లుండునోనన్న మరణ భయం కల్గింది. డిసెంబరు 31వ తేదీ వాగ్దానాలు తీసికొను సమయంలో మౌనంగా ప్రార్థించాను. "నాకు తగిన మాట యివ్వండి దేవా" నా పాప జీవితంలో 12 సంవత్సరాలు గడిపిన జీవితం నుండి దేవుడు నన్ను తప్పించగలడా అని బాధ పడునపుడు దైవజనుడు వెన్నంటి నాకు బోధించి పశ్చాత్తాప ప్రార్థన నేర్పించి వాక్యం చదువుటకు అలవాటు చేయించి సహవాసంలో ఆసక్తిని పెంచారు. నన్ను పాపానికి వెళ్ళే అవకాశమును దూరపర్చి ధైర్య పరిచారు. "నీ తల్లి మరచిన నిన్ను మరువను. నా అరచేతిలో నిన్ను చెక్కి యున్నాను". ఈ వాక్యం తీసి ఆత్మీయ తండ్రి చూపగా, నీ పాపం తుడిచి వేసాడు. ధైర్యంగా ఉండు. క్రమంగా ఆరాధనకు రావాలని ప్రోత్సహించాడు.

నా జీవితంలో నా శోధలనన్నిటిని నుండి తప్పించారు. 2012 మార్చి 29, నా పశ్చాత్తాప ప్రార్థన ద్వారా నన్ను పాపము నుండి విడిపించి రక్షణానుభవము యిచ్చి నీటి బాప్తీస్మంకై నడిపించారు. ఆ తర్వాత 2017లో కుమారునికి లివరులో వ్యాధి వచ్చింది. చాల ఏడ్చాను. నన్ను రక్షించింది దేవుడు తర్వాత రక్షణకు ఎంతో వెన్నంటి హెచ్చరించి సహకరించిన ఆత్మీయ తండ్రి గారికి ఫోను చేసి నా కష్టము

వివరించాను. నేను కూడా నా కుమారుని రక్షించమని కన్నీటితో ప్రార్థించాను. డాక్టర్లు బాబు పరిస్థితి సరిలేదన్నారు. నా బాధ విని నా ఆత్మీయ తండ్రి వారి కుటుంబము బాధపడి ప్రార్థించారు. మా అందరి ప్రార్థనల ఫలితంగా దేవుడు నా బాబును స్వస్థపరిచారు. నా దేవుడే రక్షించాడని అందరూ గుర్తించారు. నా తోటి వ్యక్తి 4 లక్షలు దొంగతనం చేయగా నాకు కూడా భాగముందని జైలు జీవితం తప్పదన్నారు.

నా మీద మోపబడిన నేరమును బట్టి దేవుడే తప్పిస్తాడని పాస్టరుగారు చెప్పారు. పోలీసు వారు మమ్ములను జైలుపాలు చేయుటకు సిద్ధపడ్డారు. ఇది చాల భయంకర స్థితి. 4 లక్షల వివరాలు చెప్పమన్నారు. అసలు తీసిన వ్యక్తి అబద్దాలు చెప్పాడు. తగిన సమయంలో తప్పిస్తాడు. ఆపత్కాలములో నమ్ముకొనదగిన సహాయకుడు దానియేలును సింహపు బోనులో నుండి తప్పించిన రీతిగా తప్పిస్తారు నమ్ము అని ధైర్యం చెప్పిన పాస్టరుగారి మాటలు విశ్వాసం కల్గించాయి. మౌనంగా నేను కూడా ప్రార్థన చేసాను. ఈ శోధన నుండి తప్పించాలి ఆత్మీయ తండ్రికి ప్రార్థనలో నిశ్చయత కల్గిందన్నాడు.

ఏ దేవుడో నిన్ను కాపాడుతున్నాడు. పేర్లు నేరస్తులవి చెప్పండి అన్నారు. ఆ క్షణంలో అసలు నేరం చేసిన వ్యక్తి నేను 4లక్షలు తీసానన్నాడు. నన్ను అద్భుతంగా తప్పించాడు. నిత్య జీవానికి వారసునిగా నేను ఆత్మీయ తండ్రి సహవాసంలో ప్రార్థన వాక్యంలో వర్థిల్లు ధన్యతనిచ్చారు. నా సాక్ష్యమును దేవుడు దీవించు గాక. ఆమెన్.



## 26. గతంలో హిందువుగానున్న తల్లి క్రీస్తును నమ్మినందున బాల్యం నుండి క్రీస్తును నమ్మాను. వివాహము తర్వాత సైతాను కలవరపర్చగా అనేక కఠిన పరీక్షలు ఎదురైనను రక్షించి సాక్షిగా నిలిపిన క్రీస్తుకే నా నిండు కృతజ్ఞతలు.

సోదరి ప్రసన్న రాజ్
**ఫోన్ : 9390553298**

**"నా కృప నీకు చాలును, బలహీనతయందు నాశక్తి పరిపూర్ణమగుచున్నదని ఆయన నాతో చెప్పెను". - 2 కొరింథీ 12:9**

**పరిచయము :**

ప్రభుని శక్తిగల నామములో మీకు వందనములు. నా జీవిత సాక్ష్యం వివరించు ధన్యతనిచ్చిన నా రక్షకుడగు యేసు ప్రభువునకు స్తుతి మహిమ కలుగుగాక. నా జీవితంలో నేను పొందిన కఠినశ్రమలు శోధనలు బాధలు నిండిన అనుభవాలను తెలియజేస్తూ ప్రభువుతో మాట్లాడి నిబంధన చేసికొనగా నేడు మంచి ఆరోగ్యముతో ముచ్చటైన ఇద్దరు బిడ్డలతో ప్రేమించే భర్తతో సుఖజీవనం చేయగలుగు ధన్యత ప్రభువు ఇచ్చారు. చేతబడుల ప్రభావం వెన్నంటే కొన్ని సుదీర్ఘ సంవత్సరాలు బాధించాయి.



నేను 1976 వ సంవత్సరము జులై 9వ తారీఖు జన్మించాను. నా జీవితములో చేసినవి వివరిస్తాను. 2002లో వివాహము జరిగింది. వెంటనే 3 నెలలకు గర్భవతినయ్యాను. డాక్టర్ లలితగారి దగ్గర చూపించుకొని వైద్య సహాయం కోరాను. ఒకసారి నాకు స్కానింగ్ రక్త పరీక్షలు చేసారు. 12 రోజుల ముందే గర్భములో బిడ్డ చనిపోయినట్లు తెలిపారు. గర్భము తీసివేయ దలిచారు. ఆ సమయంలో నా ఆత్మ పరలోకము చేరింది. మత్తు ఇచ్చారు. సముద్రంలో అలలు నీలి రంగుల వలయంలో నాఆత్మ నిలిచింది. భయంకర శబ్దాలు విన్పించాయి. నా జీవితంలో మొదటి దర్శనము. దేహము, ప్రాణము, ఆత్మ వివరంగా చూపారు. ఇల్లు మారుచున్నామని మా బంధువులు మాకు శ్రమ పడకుండా భోజనము తెచ్చినపుడు అది తిన్నందున అబార్షన్ జరిగినదని తలంచాము. నిజానికి నా పేరు లక్ష్మి ప్రసన్న. నేను పుట్టక ముందు నా

తల్లి దండ్రులు హిందువులుగా నుండి క్రీస్తు సువార్త విని నమ్మి క్రైస్తవులైయ్యారు. నేను బాల్యము నుండి, ప్రభువు ప్రార్థనలు చేయు అలవాటులోనే ఉండే దాన్ని బైబిలు పఠనం ప్రార్థనా క్రమం ఉంది.

మరలా 3వ నెలలో తిరిగి గర్భస్రావము సంభవించింది. మరలా మూడవ సారి గర్భము ధరించినపుడు గీతా హరిప్రియగారు, విజయ ఆస్పత్రికి వస్తారని, ఇందిరా స్కానింగుకు వెళ్లేదాన్ని. బొట్టు పెట్టుకొని తలస్నానం చేసి వచ్చి భోజనం తెచ్చారు. నాకు అనుమానం కల్గింది ఆరోజుల్లో సోఫాలో నుండగా ఒక ఎఱ్ఱని చీరతో పెద్ద బొట్టుతో నా సోఫా వెనుకగా నన్ను నొక్కి పట్టింది. నేను వివరాలు చెప్పలేదు గాని, స్వంత ఇల్లు వదిలి అద్దె ఇంటికి చేరాము, మూడవ గర్భము సమయంలో బాడి స్కానింగ్ చేయించుకోవాలి మద్రాసు పంపారు. ఎఱ్ఱ చీర సైతాను నా భర్తను తీసికొంటానన్నది యేసు నామంలో గద్దించాను. గీతా డాక్టరు స్కానింగ్ రిజల్ట్ ను బట్టి వెన్నుపూసలో దోషం వుంది గుండెలో కూడా దోషముందన్నారు. ఒకసారి దినకరన్ గారితో ప్రార్థన చేయించుకొందామని ఆటోలో బయలుదేరాము. ఇక ఈ బిడ్డ దక్కదని నిబ్బరంగా కూర్చున్నాను.

**గర్భంలో శిశువు మానవ స్వరంతో మాట్లాడు అద్భుతము.**

నేను నా భర్త దినకరన్ గారి ప్రార్థన గోపురమునకు వెళ్లే దారిలో నా గర్భంలో పిండము నాతో మాట్లాడింది. "అమ్మ, అమ్మ నా చేయి వదిలి వేసావా? ఆమాట విని లేదు బాబూ, అన్నాను. 8వ నెలలో ప్రార్థన పెట్టుకొన్నాను. నెల్లూరులో భారతి డాక్టరుగారు ఆసుపత్రిలో ఉమ్మనీరు కారసాగింది. బలంగా గడ్డలు వచ్చాయి. మేము 10 రోజులు తర్వాత డెలివరీ చేస్తాము అన్నారు. మరొక చోటికి వెళ్ళాము. డాక్టర్ మమతా వెంటనే ఆపరేషన్ చేయాలి ప్రమాదమన్నారు. సంతకాలు పెట్టించు కొన్నారు. నా తల్లి ప్రార్థించింది. పాస్టర్ గారు కూడా వచ్చి ప్రార్థించారు. నాకు ఈ వివరాలు తెలియ లేదు. నా తల్లి నా భర్త దుఃఖ పడ్డారు కృప, కనికరములు రెండు చేతుల్లో ఉంటాయి. ఈమాటే చెప్పుకో అని పాస్టరు గారు ధైర్య పర్చారు.

నాకా సమయంలో రెండవ దర్శనం కల్గింది. నాకు చేతబడి ప్రభావము అని ఒక దూత తెల్పింది జల నిర్బంధము చేసారు. నాలుగు దిక్కులలో నాలుగు నాలుకలు కన్పించాయి. భూమికి ఆకాశమునకు ముగ్గురు వ్యక్తులను నిలువ బెట్టారు. ఒక



పురుషుడు ఇద్దరు స్త్రీలు కన్పించారు. గతంలో ఎఱ్ఱ చీరలో నున్న ఆకారము సోఫాలో నొక్కిన వారే ఒకరిని గూర్చి మర్చిపోయాను 8 సంవత్సరాలు ఆ దుష్ట శక్తి బాధించింది. చేత బడి చేసిన వారిని గుర్తించాను. నేను నిరాశతో డిప్రెషన్‌కు చేరాను. సైకియాట్రిస్టు ఉదయకుమార్ గారిని సంప్రదించాను. నాలుగు సంవత్సరాలుగా ప్రార్థనలు చేసినా తగ్గలేదు. రాధా మాధవి గారితో చికిత్స చేయించుకొన్నాను. సాక్ష్యము చెప్పాలని కోరి ప్రార్థించగా 30 అంశాల ప్రార్థన చూపారు. వస్త్రము పిండినట్లు నన్ను 8 సంవత్సరాలుగా పడిన బాధలు వివరించగలను కొన్ని విషయాలను చూడ లేక పోయేదాన్ని.

ఎవరైనా జాగ్రత్త అనే మాట వినలేక పోయే దాన్ని. చివరి, అయిపోయింది అనే మాట వింటే సైతాను నను భయపెట్టించేది. ఘోరుమ్నుకి ఆసుపత్రికి వెళ్ళలేను. త్వరగా చూపించుకొని త్వరగా బయటకు వచ్చేసేదాన్ని. ప్రజలు కంప్యూటరు వ్యక్తులుగా కనిపించేవారు. నిద్ర పోవాలంటే భయం. "ఈ రోజు నీవు బ్రతికి ఉంటావా ? అని మాట వినిపించేది. గదిలో పొగ కన్పించేది. ఎవరితో మాట్లాడాలనిపించేది కాదు. హిందూ దేవాలయం, సమాధులు దాటలేను. నిన్ను అంబులెన్సులో తీసికొని వెళ్తారని వినిపించేది. నా చెవిలో ఒక చెవిలో సిస్టరీ పెట్టాడు. ఒక కోణంలో గాలిమూడునుండి బయటకు పంపితేనే వినిపించేది. గతం వింటే భయపడేదాన్ని. బాల్యంలో ఫిట్స్ వచ్చాయని చెప్పగానే చాల భయపడేదాన్ని. పూలవాసన రోజూ సువాసన మరణ భయం కల్గించేది. నా భర్త తిరిగి వస్తే నీవు మరణిస్తే ఎలా అని విన్పించేది. నా భర్త నన్ను ఉద్యోగ స్థలానికి అన్ని స్థలాలకు ఆయనతోనే వెళ్లేదాన్ని. లోన్ స్టార్ మీటింగుకు వెళ్ళాము ఒక వ్యక్తి సాక్ష్యం చెప్పారు. అది విని భయపడ్డాను.

నాకు 10 అబార్షన్‌లు చేయించుకున్నాను. బేబీ కన్పించగా ఏడ్చే దాన్ని. డిప్రెషన్లో అలా చేశాను. ప్రయోగించబడిన సైతాను శక్తి నా పై ప్రభావం చూపగా 8 సంవత్సరాలుగా శ్రమ పడ్డాను. ప్రతి రోజు చనిపోతానని సైతాను మాట్లాడేది దేవుడు వస్త్రం పిండి దాచినట్లు నన్ను వదిలి పెట్టలేదు. నేలమీద నిలిచి భోజనం చేయ వలసి వచ్చేది. చర్చిలో గంటలు వినలేక పోయేదాన్ని. ఆలయాలకు వెళ్లి ఆరాధనలో పాల్గొనలేక పోయేదాన్ని. ఒక వ్యక్తి సాక్షంలో రెండు అబార్షన్ల తర్వాతమూడవ అబార్షన్ సమయంలో అతని భార్య మరణించిందని విని, నేను అలా మరణిస్తానా అనేదాన్ని. నా బిడ్డలను దుష్ట శక్తి తినివేసింది. 2010 లో

దీనంగా ఆయన సన్నిధిలో చేరి నా హృదయం కుమ్మరించి ప్రార్థించాను పిచ్చిదాన్నయ్యాను. నా భర్తను మరొక వివాహానికి ప్రోత్సహించాను. "వద్దు, నీ ద్వారానే నాకు బిడ్డ కావాలి దేవుడిస్తాడని ప్రేమతో చెప్పి ధైర్యం చెప్పారు. ప్రభువు తనతో నిబంధన చేసుకొన్నాను. మూడు విషయాలు అడిగాను. నాకు నా కుటుంబానికి దీర్ఘాయువు కావాలి ముందుగా సంతానం కావాలి చనిపోయిన బాబు మానవ భాషతో మాట్లాడిన బిడ్డకు పేరు పెట్టారు.

వసంత్ అనే పేరు పెట్టాను. ఆ బిడ్డ పేరు మీద ట్రస్ట్ అభివృద్ధి చేయాలనీ, నా మెడలో గొలుసు ఉంచి మిగిలిన ఆభరణాలన్నీ తీసి వేసాను. నా బాబును 9 వ సన్నిధిలో తీసికొని వెళ్లి వసంత్ పేరున పెట్టిన ట్రస్ట్ 41 వ కీర్తన మొదటి వచనము పేరున పెట్టాను. వాడు 2వ ఏటనే బలంతో గ్యాస్ సిలిండర్ జరుపగలిగేవాడు. ప్రభువు దీవించి పూర్తి స్వస్థతనిచ్చేవాడు. బాబు తర్వాత పాపనిచ్చారు. ఇద్దరు అందమైన ముచ్చటైన బిడ్డలనిచ్చి కుటుంబాన్ని దీవించి ఆయన కు సాక్షులుగా నిలిపారు. అనేక మంది విశ్వాసులతో సహవాసము కల్గి అనేక చోట్ల నా సాక్ష్యమును ప్రకటించు చున్నాను. నా భర్త నేను సంపూర్ణ సేవలో నెల్లూరులోనే మా జీవితం కొనసాగిస్తూ ఉన్నాము. యూట్యూబ్ ద్వారా సేవ చేస్తున్నాము మేము నమ్మిన ఆ ప్రభువు మా సేవను దీవించు లాగున ప్రార్థించండి. ఆమెన్.



## 27. క్రీస్తు తెలియని హిందు కుటుంబంలో అతి పేదగా జన్మించి భజనలు చేస్తూ గడిపాను. దుష్ట శక్తులు ఆవరించి బాధించగా క్రీస్తు నన్ను నా భార్యను రక్షించి సాక్షిగా నిలిపారు.

బ్రదర్ ఇశ్రాయేలు
చిన సందాల గ్రామం
**ఫోను : 9848623863**

"ఎవనిమనస్సు నీమీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణశాంతిగలవానిగా కాపాడుదువు. ఏలయనగా అతడు నీయందు విశ్వాసముంచి యున్నాడు".
**- యెషయా 26:3**

**పరిచయము :**

ప్రభువు దివ్య నామములో మీకు వందనములు. నా సాక్ష్యము వివరించు అవకాశమిచ్చిన దేవునికి వందనములు. నేను చిన సందాల గ్రామ వాస్తవ్యుడిని. అగ్ర కులంలో జన్మించాను. ఇద్దరము అన్నదమ్ములం. నా తమ్ముడు నెలల పిల్లవాడు, నేను మూడు సంవత్సరాల వయసులో తమ్ముడిని కోల్పోయాను. అమ్మ మమ్ములను తీసుకొని పుట్టింటికి వెళ్ళింది. అది పెదలంక పంచాయితిలో పెద పుట్ల పాలెము అనే గ్రామము. నా తల్లి పొలములో పని చేసేది. నేను బాల్యంలో 4వ తరగతి వరకు చదివాను మమ్ములను పెంచిన అమ్మమ్మ తాతయ్య మరణించారు.



నేను పెద్దయ్యాక మా అమ్మ నాకు వివాహం చేసారు. నాకు ఇద్దరు పిల్లలు కలిగారు. మూడవ బిడ్డ మగపిల్లవాడు కలిగాడు. 8వ నెలలో నా భార్య అనారోగ్యం పాలయింది. ఇంటి స్థలం గురించి మామీద దాడి చేసారు. ప్రక్కింటి స్త్రీ అతనిని బెదిరించగా మీ అంతు చూస్తానని బెదిరించాడు. నా భార్య బలహీనురాలయింది. కొన్ని పాటలు నేర్చుకొని ఇతరుల ఇంటి దగ్గరకు వెళ్ళి పాటలు పాడేవారము. మందు త్రాగించేవారు, ఆ రీతిగా కాలం గడిపేవారము. నవ రాత్రుల కాలంలో

చాలా బిజీ అయ్యేవాడిని. చుట్టలు, బీడీల జోలికి పోలేదు. పరిమితిలో మందు త్రాగేవాడిని. నా భార్యకు చలి జ్వరం వచ్చింది. ఒక రోజు సినిమాకు వెళ్ళాము, సంగ సినిమా చూసి ఇంటికి వచ్చాము. దారిలో చెట్టు మీద నుండి ఒక ఆకారము నా మీద పడింది. ఇంటికి వచ్చాక అందరం పడుకున్నాము. ఆ ఆకారము కాలు తినుటకారంభించింది. ఆ ఆకారము పంది గనుక కాలు తినివేస్తుందని ఏడ్వసాగాను. కోరలు కలిగిన పంది కాలు తినుట వల్ల రక్తం కారసాగింది. అది దర్శనం. అదే సమయంలో నా భార్యకు చలి జ్వరం వచ్చేది. పగలు పనికి వెళ్తు రాత్రివేళ ప్రక్క ఊరికి వెళ్ళి పాటలు పాడేవాడిని. నా భార్య జ్వరం వల్ల అన్నం తినేది కాదు. మంచము పట్టింది. నేను నా భార్యను అసహాయ స్థితిలో తిట్టేవాడిని. పిల్లలకు పాలుండేవి కాదు. గంజి త్రాగించేవారము. ఎవరో చేతబడి చేసారు బాగు చేయించుకో అన్నారు. పౌరాణిక నాటకాలు వేసేవాడిని. భజనలు, నాటకాలు వేసేవాడిని. నరసింహ స్వామి పేరు గల నేను ఒక పాత్ర వేయమనగా వేస్తున్నాను. నన్ను యాక్టింగు చేయమని రికార్డు చేయదలిచారు. నా గురువు ద్వారా నలుగురుతో నేర్చుకున్న కార్యక్రమం జరపగా స్వల్ప ఆదాయం వచ్చేది అది చాలేది కాదు. నా భార్య ఆరోగ్యం క్షీణించింది. భీమవరం ఆసుపత్రికి నా భార్యను తీసుకొని వెళ్ళాము. మా బంధువులు 20 వేల రూపాయలు ఇచ్చారు. ఏమి వ్యాధి లేదు చికిత్స చేయము అన్నారు. ఊరిలో అప్పారావుగారు తెలుసు రెకమెండేషన్ తెచ్చుకున్నాము. కొన్ని నెలలుగా భోజనము లేదు. ఉమ్మి బదులు రక్తము వచ్చేది. తల్లి చనుపాలు కూడా రక్తమయ్యాయి. యూరిన్‌లో రక్తము కనిపించేది. నా తరువాత భజనలు చేయుటకు నా అనుచరులకు అప్పగించాను. డాక్టరు గారు సోమవారం రమ్మన్నాడు. నర్సులు క్రీస్తును నమ్మినవారు. మా బంధువులు డబ్బులిచ్చి వెళ్ళిపోయారు. నేను పేదవాడిని డబ్బు లేదు అన్నాను. మోడు గ్రామంలో గణాచారి ద్వారా చేతబడి వివరాలుతెలుసుకోదలిచాను. కేసు ముదిరింది. ఆసుపత్రి నుండి వచ్చాక నిమ్మకాయ తాయత్తు ఇచ్చింది. ఇవ్వన్నీ వాడమని చెప్పారు. పోతపాలు బాబుకు త్రాగించేవారము. నా భార్య స్థితి చాలా దీనస్థితికి చేరింది. చాలా ఇబ్బందిలో ఉంది. డాక్టరు గారు నా భార్యను చూచారు. నా బంధువు ఉన్నారా? అన్నాడు. దగ్గరకు పిలిచి నీ భార్య ఒక వారం మాత్రమే బ్రతుకుతుంది అన్నాడు. పిల్లలు జాగ్రత్త అన్నాడు కుప్ప కూలి ఏడ్చాను. అంతా గొల్లుమంటారు అందరు ఏడుస్తారు ధైర్యంగా ఉండు అన్నారు. బ్రాంది తెచ్చుకొని



త్రాగి మూలన కూర్చున్నాను. ఒక స్త్రీ వచ్చి బాబు ధైర్యంగా ఉండండి అని నా బిడ్డకు పాలిచ్చింది. సంతోషంగా పాలు ఇవ్వవలసిన భార్య చావు గోతికి దగ్గరయింది. ఎవరో వ్యక్తి నన్ను ఓదార్చాడు. పెరుగుడుము ఊరి దగ్గర ఉంది. అన్నయ్య ఉద్యోగ రీత్యా వచ్చాడు. నా పరిస్థితి చెప్పాను. నా భార్య మరణావస్థలో ఉందని చెప్పాను. సాయిబు మంత్రము వేయించగలనన్నాడు. అందరు వరుసలో ఉన్నారు. వారంలోపు బాగు చేసినా బ్రతకదు అన్నారు. అందరు చనిపోతుందని చెప్పారు. డాక్టరు ద్వారా వ్యాను తెచ్చారు మాకు సామాను ఏమి లేదు. నా భార్యను ఎత్తుకొని తెచ్చాము. శవాన్ని తెస్తున్నారనుకొని భయపడి తిరస్కరించాడు. బ్రతిమిలాడి ఇల్లు చేరాము.

చుట్టు పక్కల వారు వచ్చి ఆదరణ మాటలు చెప్పారు. నా భజనలకు అందరు అభినందించేవారు. నా గతి ఈ స్థితికి చేరింది. పెద లంకలో గణాచారితో పరిచర్య చేయించాము. ఒదుగు వెంకటేశ్వర రావు గారు తెలిసిన వ్యక్తి పరామర్శించారు. నరసింహ స్వామి నేనొక మాట చెప్పనా మరొకసారి గణాచారిని సంప్రతించు అన్నారు. 250 రూపాయలు ఇచ్చాడు. నేను కూడా బలహీనుడిగానే ఉన్నాను. ఆయన దగ్గరకు వెళ్ళి కాళ్ళు పట్టుకొని నా భార్యను బ్రతికించు అన్నాను. నేను వారు కోరిన వస్తువులన్నీ తెచ్చాను. కోడి, కొత్త చీర, పసుపు, కుంకుమ తెచ్చాను. భజన చేయువారందరు వచ్చారు. 10 లీటర్ల సారా కూడా తెచ్చారు. గణాచారి మంత్రాలు చదువసాగింది. ఆ రాత్రి అక్కడే గడిచింది. బ్రతికి ఉన్న కోడిని తీసుకొని వెళ్లారు. తాగుడు బదులు వేరే మందు త్రాగేసాను. మరణము తప్పదని అందరు ఒకరినొకరు పట్టుకొని ఏడ్చి ఆఖరి మాటలు చెప్పి కోమాలో చేరాను. నా భార్య వల్ల పిశాచి రూపం వచ్చింది. నా పిల్లలను మా తల్లికి అప్పగించాను. డాక్టరు నన్ను మందు కక్కించారు. దేవుని చిత్తములో బ్రతుకుతాడు అన్నారు. రెండు శవాలు సిద్ధంగా ఉన్నాయి అన్నారు. మూడు దయ్యాలు మాట్లాడాయి ఇంకా మరణం రాలేదా అన్నాయి.

నిమ్మకాయలున్నాయి. స్మశానానికి వెళ్దామా అని అడిగేవాడినట. నన్ను కొట్టారు గుండెల్లో దడ ఉండేది. బాల్యం నుండి భజనలు పూజలు చేసాను. నన్ను బ్రతికించండి అని ఏడ్చేవాడిని. అందరు చూచి వెళ్ళిపోయేవారు కానీ రక్షించేవారు లేరు. భయంకర శబ్ధాలు వినిపించేవి. ఆ రోజుల్లో దానియేలు గారు మా బంధువు వచ్చి అసహాయ స్థితిలో ఉండగా చూచారు. యేసు ప్రభువు గురించి నీ అభిప్రాయం ఏమిటి? నేను

చెప్పేది విను. యేసు ప్రభువును నమ్ముకో నీవు వస్తేనే ప్రార్థించే శూన్యంలో అందంగా తీర్చగలవాడు యేసయ్య అని చెప్పాడు. నీ భార్య చనిపోయిందని తలంచినా చనిపోయిన వారిని బ్రతికించగలడని తెలిపాడు.

ఎవనిమనస్సు నీమీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణశాంతిగలవానిగా కాపాడుదువు. ఏలయనగా అతడు నీయందు విశ్వాసముంచి యున్నాడు.

**యెషయా 26:3**

వాక్యం విన్న వెంటనే నా గుండె దడ తగ్గిపోయింది. గట్టిగా చదవమని అడిగాను నా శరీరంలో వణుకు తగ్గింది. నా పరిస్థితి నా భార్య పరిస్థితి అతి దారుణంగా మారిపోయింది. ఈ దేవుడు సామాన్యమైనవాడుకాదని నమ్మాను. ఆత్మీయంగా దేవుడు నాపై చేయి పెట్టి స్తుతి చెప్పమన్నాడు. ఈ దేవుడు కాపాడగలడనే భరోసా వచ్చింది. అమ్మ కూడా ప్రార్థన చేసింది. 15 నిమిషాలు చేసాము భగభగ మండే అగ్నిని చూసాను. నేను గజగజ వణుకుతూ యేసు రక్తమే జయం అని చెప్ప సాగాను. యేసు రక్తము నన్ను తాకింది వెంటనే అన్య భాషలలో మాట్లాడసాగాను.

నా పశ్చాత్తాప ప్రార్థన ద్వారా ప్రభువుకనికరించి దర్శనమిచ్చి నన్ను అభిషేకించి నా జీవితాన్ని మార్చారు. నీవు నా కుమారుడవు నీ భార్యను బ్రతికిస్తాను అన్నాడు. ఆ రోజు స్థిరపడ్డాను. నా భార్య దేవుని సేవిస్తూ ఆత్మీయ తల్లిగా నిలిచింది. నేడు ఆయన గురించి ఆయన ప్రేమ ప్రభావం గురించి సాక్ష్యమిస్తూ అనేక ప్రాంతాలలో క్రీస్తే నిజ రక్షకుడని మరణము నుండి రక్షించువాడు ఎట్టి వ్యాధులనైన స్వస్థపరచువాడు, మాట్లాడే దేవుడు అని చెప్తున్నాను. క్రీస్తు సిలువలో కార్చిన రక్తము ప్రభావము గలది. భయంకర పూజలు, దయ్యాల ప్రభావాన్ని గణాచారులను ఆశ్రయించి దిగజారిపోయి అసహాయంగా పడిన నన్ను వెదకి రక్షించారు. చచ్చిన స్థితిలో ఉన్న నా భార్యను బ్రతికించారు. ఇట్టి గొప్ప రక్షకుని సేవిస్తున్నాను. ఈ సాక్ష్యము చదివి మీరు కూడా క్రీస్తును నమ్మి సాక్షులుగా మారాలని నా ప్రార్థన. ఆమెన్.



## 28. అన్యుల కుటుంబీకుడుగా విద్యనభ్యసించు బాల్యంలో విశ్వసి హెచ్చరించి నేర్పిన సువార్త ద్వారా క్రీస్తును అంగీకరించాను. గొప్ప శ్రమల శోధన లేమితో క్రీస్తు ఆదరించి మిషనరీగా నిలిపారు.

బ్రదర్ రాంబాబు
మిషనరీ, నార్త్ ఇండియా
హిమాచలప్రదేశ్

**"ఇదిగో తోడేళ్లమధ్యకు గొఱ్ఱెలను పంపినట్టు నేను మిమ్మును పంపుచున్నాను గనుక పాములవలె వివేకులును పావురములవలె నిష్కపటులునై యుండుడి".**
**– మత్తయి 10:16**

**పరిచయము :**



ప్రభువు నామమునకు మహిమ కలుగుగాక. నా పేరు రాంబాబు. మా స్వగ్రామము ఆంధ్రప్రదేశ్ లో కృష్ణ జిల్లాలో మచిలీ పట్నం సమీపంలో పెనుమల్లి అనే చిన్న గ్రామము. గత 15 సంవత్సరాలు ఉత్తర ఇండియాలో మిషనేరిగా ప్రభు సేవలో హిమాచల్ ప్రదేశ్‌లోనున్నాము. దేవుడు అద్భుతంగా నడిపిస్తున్నారు సురేష్ సేవ చేస్తూ నన్ను క్రీస్తుకు పరిచయం చేసాడు. 14 సంవత్సరముల వయసులో రక్షణ పొందాను. 2000 సం॥లో బాప్తిస్మం తీసుకున్నాను.

2001 సం॥లో హైద్రాబాదు వచ్చాను. ఒక విశ్వాసి జాన్ క్రిస్టోఫర్ గారు హిమాచల్ ప్రదేశ్ నుండి వచ్చారు. ఆ ప్రాంతంకై ప్రార్థించాము ఇ.యు సంస్థలో ప్రార్థనలలో పాల్గొనేవాడిని. మార్కు 10:29,20 ప్రభువు ఈ వాక్యం ద్వారా మాట్లాడారు. సెంట్రల్ గవర్నమెంటులో ఉద్యోగం చేసి 2 సంవత్సరములు గడిపాను. నాకు నెమ్మదిలేదు. బైబిలు ట్రైనింగ్‌లో చేరాను. హిమాచల్ ప్రదేశ్ లో సేవ చేయదలచాను 2000 సంవత్సరము మార్చి 17 ఆ ప్రాంతం 20వేల రూపాయిలతో గిటారు, బట్టలతో చేరాను. తెలుగు పాస్టరుగారికి తెలిపాను. ఢిల్లీ చేరి, అక్కడనుండి హిమాచల్ ప్రదేశ్ వెళ్లాలి. ప్రక్కవారు నాకు చాక్లెట్ ఇచ్చారు. అది తీసుకొని

తిన్నాను. మత్తుగా ఉండగా వారంతా దోచుకున్నారు. డబ్బు, చెప్పులు, బట్టలు అన్ని తీసికొన్నారు. నేను పడిపోయి ఉన్నాను. నాకు పెద్ద వాంతి అయింది. ఆసుపత్రికి చేర్చారు రైల్వే స్టేషన్‌లో చేర్చారు. అన్ని వివరించాను రిపోర్టు వ్రాసుకున్నారు. ఫ్రీగా వెళ్ళవచ్చునన్నారు. ఒక విశ్వాసి నన్ను చేర్చుకొన్నారు.

యోషేయ 54:7 "నిమిషమాత్రము విడిచితిని గొప్ప వాత్సల్యములో నిన్ను సమకూర్చెదను అన్న వాక్యం బలపరిచింది. నా బంధువు ఢిల్లీ నుండి మాట్లాడి నా పరిస్థితి గ్రహించి వెంటనే నన్ను చేరి కొంత డబ్బు ఇచ్చి ఆదరించారు. 2006సం॥ 17వ తేదీన కొందరు దుండగులు వచ్చి మత మార్పిడి చేస్తున్నానని నేరం మోపి 27 మంది 2 గంటలు కర్రతో బాదారు. నేను ప్రార్థిస్తూనే ఉన్నాను. నొప్పి తెలియకుండా ప్రభువు కాపాడారు. ప్రభువా బ్రతికితే నీ కొరకే లేదా మరణిస్తానని నేను కన్నీటితో ప్రార్థించాను.

తరువాత రోజు పేపరులో ప్రచురించారు. మరల తిరిగివచ్చి సేవ ఆరంభించాను 2006, డిసెంబర్‌లో వివాహము జరిగింది. తిరిగి వచ్చి సేవకొనసాగించేనాటికి 15 సంవత్సరాలుగా పని చేస్తున్నాను. 2014 మార్చిలో ఒక సంఘటన జరిగింది. ప్రార్థనకు బయటకు వెళ్లగా నా భార్య బిడ్డలు ఇంట్లో వున్నారు. నా భార్య నోరు మూసి కత్తితో బెదిరించి వెళ్లిపోయారు. రక్తము తుడిచి ఆదరించి ధైర్యపర్చాను. ఎన్నో శ్రమలు శోధనలు బెదిరింపులు ఎదుర్కొన్నాము. సంఘల్ ప్రాంతంలో సంఘం ఏర్పర్చాము. నమ్మదగిన దేవుడు నడిపిస్తున్నారు. ప్రభువు ఎన్నో శ్రమలు లేమి ఎన్నో, బాధలలో నేను నిన్ను విడువను ఎడబాయనని వాగ్దానమిచ్చి ఆదరించి అద్భుతాలు చేయిస్తూ కాపాడుచున్నారు. మా సేవకై ప్రార్థించండి ఆమెన్.



# 29. ముస్లిం కుటుంబికుడనై ఖురానును శ్రద్ధగా పాటించాను. కుక్క కాటు వల్ల విషపూరితమై మరణం చేరు సమయంలో క్రీస్తు పరిచయం కాగా నేను రక్షింపబడి నేడు శ్రమలు భరించి సాక్షిగా జీవిస్తున్నాను.

**బ్రదర్ ఖురాన్ ఆలీ, షాద్ నగర్ / మహబూబ్ నగర్**
**ఫోను : 9963683278**

**"జయించువానిని నా దేవుని ఆలయములో ఒక స్తంభముగా చేసెదను".**
**– ప్రకటన 3:11**

**పరిచయము :**



ప్రభువునామంలో మీకు వందనములు. క్రీస్తును నమ్మిన నా సాక్ష్యము మీతో పంచుకొను ధన్యతనిచ్చారు. షాద్‌నగర్, మహబూబ్ నగర్‌లో బాల్యం గడిపాము. ముగ్గురు అన్న దమ్ములుగా జన్మించాము. 30 సంవత్సరాల క్రితము ఆప్రాంతం వదిలాము. మెట్రోసిటీకి వచ్చాము. ముస్లింవారంతా అల్లాను మాత్రమే ఆరాధించుచూ వుంటారు. నాన్న అమ్మ ముస్లిము పద్ధతులలోనే పెంచారు. ఉదయకాలంలో అరబిక్ నేర్చుకొనేవారము. భక్తితోనే గడిపాము. 12వ ఏట హాస్టల్‌లో చిన్నప్పుడే అరబీలో ఖురాను కంఠతా పెట్టి నేర్చుకొని అంకితమైపోతానని అడిగేవానిని, వద్దని చెప్పారు.

బాల్యంలో ఒక కుక్క కరిచింది. 7 ఇంజెక్షన్లు తీసుకొన్నాను. పెద్దయ్యాక చెడు స్నేహితుల సహవాసంతో తల్లి దండ్రులకు తెలియకనే చాల తప్పుపనులు చేస్తూ దురలవాట్లకు బానిసనైయ్యాను. మరలా 16వ ఏటా కుక్క కరిచింది. పళ్ళుదిగి చాల బాధ కల్గిననూ గాయము గూర్చి ఎవరితో చెప్పలేదు. నాకు సరియైన మతిలేక ఆరునెలల తరువాత చాల బాధ కలిగింది. నారాయణగూడ ఆసుపత్రిలో విషము పాకి పోయిందన్నారు. ఇక వైద్య చికిత్స చేయలేము. త్వరలో మరణిస్తాడని తెలిపారు. 30 సంవత్సరాల క్రితం జరిగిన స్థితిలో నా తల్లిదండ్రులు బాధ పడుతున్నప్పుడు ఆసుపత్రిలో క్రీస్తు ను నమ్మిన విశ్వాసులు క్రీస్తు గూర్చి సువార్త తెల్పి వారి సాక్ష్యాలు చెప్పారు. ఖురానులో క్రీస్తు గురించి ప్రవక్త అని వ్రాసి ఉంది. ఆయన క్రియల వివరాలున్నాయి. తల్లి దండ్రుల ప్రయత్నాలన్నీ అయిపోయాక నిరాశలో వారి మాటలు విన్నారు.

నాకెట్టి వైద్యం చేయలేదు. కొందరు విశ్వాసులు వచ్చి ప్రార్ధించారు. నా బాధ తగ్గుట ఆరంభించింది. బాగవుతానని నా తల్లిదండ్రులు గ్రహించారు. విశ్వాసులంతా స్వంతవ్యక్తులుగా మమ్ము ఆదరించారు. మా అమ్మ నాన్న మెడికల్ ఆఫీసు పనిలో ఉండేవారు. మూసాపేట్ చర్చిలో కేవలము ప్రార్ధనలు జరిగేవి. నన్ను వదిలి విశ్వాసుల పరిచర్యకై అప్పగించి నా తల్లిదండ్రులు ఉద్యోగం చేయసాగారు. ఆ రోజుల్లో సంపూర్ణ స్వస్థత అలభించింది. నాకు కొంత అవగాహనా కల్గింది. నా జీవితములో అందరూ పాపముచేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేని వారిగా నున్నారనియు. పాపమునకు జీతం మరణము అనియు, లోకానికి రక్షణకై ఆయనే పాపమును భరించి సిలువ మరణం పొంది రక్షించగలరని నమ్మాను, నేను పాపినని గ్రహించి పశ్చాత్తాపపడి ప్రార్ధించాను.

విశ్వాసుల ప్రేమ నన్ను ఆకర్షించింది, క్రీస్తును నమ్ముటకు ప్రోత్సహించింది. విషపూరితమైన నా శరీరాన్ని ప్రార్ధనల ద్వారా మరణము నుండి సంపూర్ణ స్వస్థతనిచ్చారని. కృతజ్ఞతతో నా పాపమును గుర్తించాను. నా తల్లి దండ్రులు నన్ను చూచి సంతోషించారు. నా ఆరోగ్యంలో మార్పులు చూచారు. నా విశ్వాసం కూడా గుర్తించి, మనము ముస్లిం జాతికి చెందాము వేరే క్రైస్తవ మతంలో  చేరుట వద్దు అని తెలుగులో ఖురాను చదువు అని తెచ్చి, క్రీస్తు ప్రవక్త గనుక నేను తప్పిపోయానని జాగ్రత్త పడమన్నారు. గతంలో నా పాప జీవితం గూర్చి నాకే తెలుసు తల్లిదండ్రులకు తెలియదు. నాకు ఆరోగ్యము శారీరక ఆత్మీయ స్వస్థత నేను మాత్రమే అనుభవించాను. నాలో క్రొత్త ప్రశ్నలు రేకెత్తాయి తర్వాత అర్ధం అయింది గనుక మహ్మద్ అల్లా దేవుడంటారు కదా, మొదట మానవుని మట్టితో తాయారు చేసి ఆత్మను ఊపిరిగా ఊదాడు. దూతలున్నారు. ఆదాముకే దూతలు సేవించాలని ఆజ్ఞయిచ్చారు. అందువల్ల ఆదాముకు అట్టి గౌరవాన్నివ్వాలి. లూసిఫర్ మ్రొక్కనందువల్ల సైతానుగా మారడం. ఇది ఖురాన్లో ఉంది ఆదామును వనంలో హవ్వతో ఉన్నాడు. సైతాను శోధనకు గురి అయ్యారు. వీరిని వనమునుండి త్రోలివేయగా అల్లా వచ్చి క్షమాపణ నేర్పిస్తాడు. దేవుడు క్షమించడు.

క్షమించిన దేవుడు తిరిగి వనములో ఎందుకు చేర్చుకోలేదు ? నా తల్లి దండ్రులు జవాబివ్వలేదు. బైబిలు చదువరాదు, ప్రార్ధించరాదు. ఇలా చేస్తే మాయింటిలో ఉండవద్దని నిరాకరించారు. దేవుడు న్యాయవంతుడు గనుక బయటకు పంపాడు మానవుని ఉన్నతంగా సృష్టించేసాడని గ్రహించాను. నా తల్లిదండ్రులు మా మాట



వినాలన్నారు. కృపామయుడు, ప్రేమమయుడని నమ్మాను. నేను క్రీస్తును వదులుకోలేనని చెప్పాను. నా అన్నయ మా మాటలని విన్నాడు. ఆయనలో క్రీస్తు పట్ల ఆసక్తి చూపాడు. బైబిలు లో సత్యాలు అన్నయ్యకు బోధించేవాడిని. హైదరాబాద్ తిరిగి వచ్చాను. నా అన్నను కలిసాను. చర్చి వారితో అన్నయ్యను చేర్చాను అన్నయ్య కూడా బైబిలు చదువుట ఆరంభించాడు. ఒక గది తీసికొనగా నేను డ్రైవింగ్ పని ఆరంభించాను. అన్నయ్య భద్రాచలంలో ఒక దైవజనుని ఆశ్రయించి క్రైస్తవుడైయ్యాడు. అన్న పేరు జహంగీరు గారు నా తల్లి తిరిగి రమ్మని పిలిచింది. పెండ్లి చేసుకోమని తెల్పింది. నన్ను ముస్లిం మతంలో మార్చుటకు ముస్లిం వనిత తో పెండ్లి చేసారు.

ముస్లిం పద్ధతిలోనే పెండ్లి జరిగింది. ఖురానులో కన్యకు పరిశుదాత్మ ద్వారా క్రీస్తు జన్మించాడని ఉంది. ప్రవక్త అని నమ్ముతాము. ఆదాము పుట్టుక లేదు. క్రీస్తు పరిశుద్ధునిగా అసాధారునిగా పుట్టాడు. పసి బాబుగా మాట్లాడి జవాబిచ్చాడని ఖురాన్లో వ్రాయబడింది. పక్షిని మట్టిని చేసి జీవం పోసినట్లు ఖురానులో వ్రాయబడింది. అది ఎగిరిపోయింది. రెండవ ఆదాము క్రీస్తే. ఆదాము పాపం చేసి పవిత్రత పోగొట్టుకున్నాడు. రెండవ ఆదామగు క్రీస్తును పుట్టించాడు. క్రీస్తులో వ్యతిరేకత లేదు. ఇబ్రహీం బక్రీద్లో ఇస్సాకును తప్పించి గొఱ్ఱెను బలియిచ్చారని ఖురాన్లో ఉంది. శిక్షపడాలి పాపంకు శిక్ష ఉంటుంది. క్రీస్తు గొర్రెపిల్లగా వచ్చాడు. మన శిక్ష తప్పించి నరకం తప్పించినది క్రీస్తే. మానవులను రక్షించుటకు దేవుడే క్రీస్తు ను అసాధారణ పుట్టుక కన్యక ద్వారా పవిత్రంగా పుట్టించి పవిత్రులుగా బలి అయినందు వలన విధేయుడైన రెండవ ఆదాము మన శిక్షను భరించాడు. క్రీస్తు గొప్పదేవుని కుమారుడు. క్రీస్తు మనకంటే శక్తి గలవాడు. మనం పవిత్రంగా జీవించాలి, తప్పు చేయకూడదు. దేవునితో సన్నిహితులుగా జీవిస్తే ఆయన లక్షణాలన్నీ మనకు ప్రాప్తిస్తాయి. అట్టి అనుభవం దేవుడు నాకిచ్చాడు. నాకు ఇద్దరు బిడ్డలు కలిగారు. నా తల్లిదండ్రులు మమ్ములను చూచుటకు వచ్చారు. నా పిల్లలు దేవుని పాటలు పాడి ప్రార్ధన చేయసాగారు. రహీము అనే ముస్లిం వ్యక్తి నాతో మాట్లాడాలన్నారు. బైబిలు గురించి 5 గంటలు చర్చలు జరిగాయి. ధర్మ శాస్త్రం, కీర్తనలు వీటిలో లేనిది చూపండి అన్నాను. బైబిలులో ఉన్నది ఖురాన్‌లో ఉంది అన్నాను. చాలా కోపపడ్డారు. తరువాత కలుద్దాము అన్నారు. నా తల్లిదండ్రుల దగ్గర బిడ్డలు పెరిగారు. ముస్లీం పద్ధతిలో పెంచారు. దేవునిలో జీవించడానికి మా కొరకు ప్రార్ధన చేయండి. ఆమెన్.

# 30. తండ్రి ప్రేమతో పెంచలేదు కానీ అమ్మ కన్నీటితో బాధ్యతతో పెంచగా లోకాశలకు లోనై పాపిగా జీవించగా క్రీస్తు తెలియని స్థితిలో ఉండగా వెదకి రక్షించారు కువైటులో స్థిరపరిచారు .

బ్రదర్ తేజా, కువైట్

"ఆత్మ విషయమై దీనులైనవారు ధన్యులు పరలోక రాజ్యము వారిది"
- మత్తయి 5:3

**1. పరిచయం:**

ప్రభువు నామములో అందరికి వందనములు నా పేరు తేజ నాన్న అమ్మ గారు అక్క విజయవాడ దగ్గర ఒక గ్రామంలో నివసించేవారము.



రోమా 5:6 వాక్యం ప్రకారం ప్రభువు నాతో మాట్లాడారు. ఉన్న పది కుటుంబాలు పేరున్న వారితో మేముండేవారము. అమ్మమ్మ ప్రభువును నమ్మినందున ప్రభువును చిన్నప్పటి నుండి తెలుసు కున్నాను. దురభ్యాసాలు లేకుండా ప్రేమతో అమ్మ వద్ద సంతోషంగా జీవించాను. ఇబ్బందులు లేక లోటు లేని రీతిలో 10 సంవత్సరాలలో పరిస్థితి చాలా దిగజారింది. అక్క చేతికి ప్రమాదం వల్ల పేదవార మయ్యాము. అమ్మ నాన్న జీవితాలలో గొడవలు ఆరంభమయ్యాయి నామకార్థ క్రైస్తవులుగా జీవించేవారము. మాకు చాలా బాధ కలిగేది. నాన్న అమ్మను కొట్టి బాధించేవారు. నాన్న బయట తిరిగేవారు పెద్దలు వచ్చి అమ్మ నాన్నను సరిచేసేవారు. నేను 7వ తరగతికి చేరాను అమ్మ నాన్న చాలా ద్వేషించుకునేవారు. ఇంట్లో నుండి నాన్న వెళ్ళిపోయారు. సమాజానికి ఏమి చెప్పాలో తెలియదు మతి స్థిమితం లేక అమ్మ ఏదో మాట్లాడేది. ఎలా ప్రార్థించాలో తెలియదు. చర్చికి అలవాటుగా వెళ్ళేవారము. అమ్మమ్మది అదే ఊరు గనుక అమ్మమ్మ దగ్గరకు వెళ్ళాము. మామయ్యకు ఫోను చేసాము అమ్మ కాస్త స్థిరపడింది. నాన్న తిరిగి వచ్చాడు. ఇక విడిపోక ఆనందంగా ఉంటారు అనుకుంటే అమ్మ మమ్ములను రెక్కలు ముక్కలు చేసుకొని పెంచింది. అమ్మమ్మ ఇల్లు చేరాము. ఆమె ఇల్లు పాడయి పడిపోయింది. ఆధారం లేనివారమయ్యాము. వేసవి కాలం



రాళ్ళపనికి అమ్మ వెళ్ళేది. మేము హాస్టలులోనే ఉండేవారము. అమ్మ బాధలో ఉండగా చూచి ఏడ్చేవాడిని. మా కొరకు చాలా కష్టపడింది. నేను 10వ తరగతి పూర్తి చేసాను నాకు చదువుకోవాలని ఉంది. అమ్మ పని చేయాలన్నది. నాకు చదువకోవడానికి ఆధారం లేదు. మామయ్య నేను చదివిస్తాను అన్నాడు, బిటెక్ వరకు చదివాను. సెలవులలో పని చేసేవాడిని ఒక అన్నతో పరిచయమయింది ప్రార్థన చేసుకునేవాడు నేను కూడా నెమ్మదిగా ప్రార్థన చేయడం ఆరంభించాను అమ్మకు చాలా సహాయపడేవాడిని. యవన కాలంలో లోకంలో పడిపోయాను. బూతులు నేర్చుకున్నాను. సాతానుకు లోబడి చెడు పని చేస్తూ అమ్మను కొట్టి బూతులు తిట్టేవాడిని. ఏది మంచి ఏది చెడు అనే విచక్షణ కొల్పోయాను. నేను చేసిన పాపం ఫలితంగా చనిపోవు స్థితికి చేరాను. పాపము పరిపక్వమై మరణమును కనును. ఆత్మహత్య చేసుకోవాలని లెటరు రాసాను అక్కబావ అమ్మను బాగా చూసుకోండని రాయదలిచాను. కానీ 2017లో పాపం చేయను ప్రభువుతో ఉంటానని నిబంధన చేసుకున్నాను జూన్ 18 2017న ప్రభువును అంగీకరించాను. మరలా తిరిగి పాపం చేయసాగాను. పాప స్థితి జ్ఞాపకం చేసి ఆదరించారు. అనుకోని రీతిగా ఉద్యోగ రీత్యా సౌది వెళ్ళాను. ఒంటరినయ్యాను. ఎక్కడ పడిపోయానో అవన్నీ దేవునితో ఒప్పుకొని పశ్చాత్తాపపడ్డాను మంచి సంఘం పరిచయమయింది. వారంతా నన్ను ప్రేమించి ఎంతగానో ఆదరించి హెచ్చరిస్తూ ఆత్మీయంగా నిలబెట్టుటకు సంఘ సహవాసం ప్రేమతో ఆదరిస్తూ ఉంది. అమ్మకు క్షమాపణ చెప్పాను ఆమె ఏడ్చింది. అమ్మను ప్రేమగా చూస్తానని మాట ఇచ్చాను. దేవుడు కొత్త జీవితమిచ్చి కొత్త వ్యక్తిగా తీర్చి దిద్దాడు. శారీరక కోరికలు జయించే శక్తినిచ్చాడు. యవ్వనంలో ప్రతి పాపం నుండి విడిపించి విడుదల విమోచన కలిగించారు. నేడు అందరితో సమాధానం కలిగి జీవిస్తున్నాను. గతంలో నిద్ర పట్టేది కాదు నేడు దేవునిలో ఆనందంగా ఉంటూ సంతోషంగా హాయిగా నిద్రపోతున్నాను. ఇహలోక తండ్రి దూరమయినా పరలోక తండ్రి ఆదరిస్తూ ప్రేమిస్తూ నడిపిస్తున్నాడు. నా డబ్బులు గతంలో పోగొట్టుకునేవాడిని. మామయ్యలు ఆర్థిక సహాయం చేసి ఆదరించారు.

మన క్రియలనుబట్టి కాక తన స్వకీయ సంకల్పమును బట్టియు, అనాది

కాలముననే క్రీస్తుయేసునందు మనకు అనుగ్రహింపబడినదియు, క్రీస్తు యేసను మన రక్షకుని ప్రత్యక్షతవలన బయలుపరచబడి నదియునైన తన కృపనుబట్టియు, మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో ఆయన మనలను పిలిచెను. ఆ క్రీస్తుయేసు, మరణమును నిరర్థకము చేసి జీవమును అక్షయతను సువార్తవలన వెలుగులోనికి తెచ్చెను. 2తిమోతి 1:9

పరిశుద్ధమైన పిలుపుతో ఆయన మనలను పిలిచెను. త్యాగపూరితమైన ప్రేమతో క్రీస్తు మనలను ప్రేమించాడు. ఆ ప్రేమకు గుర్తుగా నీ కొరకు నా కొరకు ప్రాణం పెట్టాడు. మీరందరు క్రీస్తును నమ్మండి. అందరం క్రీస్తును నమ్మి పరలోకానికి వారసులం కావాలని ప్రార్థిస్తున్నాను. ఆమెన్ !



## 31. హిందువుగా జన్మించి చెడు సహవాసంలో నేరాలు చేసి జైలు పాలయ్యాను.క్రైస్తవులను ద్వేషించాను జైలులో క్రీస్తు ప్రేమను కనుగొని రక్షించబడ్డాను దేవుని సేవలో స్థిరపరిచారు.

బ్రదర్ గోపి, తాడేపల్లిగూడెం

ఫోను : 9010446420

**"నేనే మార్గం సత్యం జీవమునైయున్నాను" – యోహాను 14:6**

**1. పరిచయం:**

ఈ సాక్ష్యం భాను ప్రకాష్ గారి ద్వారా సేకరించబడింది. ప్రభువు నామములో అందరికి శుభములు నా పేరు గోపి నేను ఏకైక పుత్రుడిని నాన్న ఎరువుల వ్యాపారం చేసేవాడు నాకు క్రైస్తవులంటే బాల్యం నుండి ఇష్టం లేక ద్వేషించేవాడిని. యేసు ప్రభువు పటం బిచ్చగాడు చాక్‌పీసుతో వేసేవాడు అతనికి వేసిన చిల్లరనేనుతీసుకొని సిగరెట్లు కొనేవాడిని. చర్చికి వెళ్ళేవారిని బాధించేవాడిని. బాగా త్రాగేవాడిని. గొడవ చేస్తూ బాధించేవాడిని. కుల పిచ్చి ఎక్కువగా ఉండేది.



నాయుడు కులంపై అభిమానంతో మా కులంలో విజయవాడలో ఒకరు మరణించగా బస్సులు కాల్చేసాను. మా నాన్న వ్యాపారిగా ఉండేవాడు. 10వ తరగతి చాలని వ్యాపారం పనిలో పెట్టాడు. డబ్బులు వసూలు చేసేవాడిని. 1983లో జాబులో చేరాను. చాలా మంది స్నేహితులుండేవారు. నీవు కొంత డబ్బు తెస్తే సినిమాలు చూస్తూ కొత్త బట్టలు కొనుక్కొని జల్సాలు చేస్తూ తాగవచ్చని ప్రోత్సహించేవారు. నాన్నకు తెలిసి పని ఆపేసారు. నా దగ్గర డబ్బులు లేనపుడు నాన్న ఇచ్చేవారు. నా ద్వారా అందరికి పార్టీ ఇవ్వాలనిపించింది. ఆ రోజుల్లో యజ్ఞం చేసి బంగారు పతకం బహుమతిగా ఇచ్చేవారు. నాన్నకు లభించిన బంగారు పతకం దొంగతనం చేసి అమ్మేసాను. నాన్న బాధపడుతారని అమ్మకు చాలా బాధ కలుగుతుందని పక్క వారిపై వస్తుందని భయపడ్డాను. ఇంటి పక్కన పండితుడు ఉండేవాడు అతడు అన్ని చెప్పగలడని అడుగుగా నేను దొంగను పట్టుకోగలనని అమ్మకు అభయమిచ్చాడు. నేనే ఆ దొంగను అని వేరే ముగ్గురు ఉన్నారని తెలిపాడు. నేను తట్టుకోలేక నేనే దొంగతనం చేసానని ఒప్పుకున్నాను ఒక హత్య కేసులో నిందితుడనయ్యాను. తల్లిదండ్రులు చాలా దుఃఖ పడ్డారు. మా తల్లిదండ్రులు శివ భక్తులు. ఆ శివాలయం పూజారి మాకు సన్నిహితుడు

నాన్న అతనితో నా బిడ్డ పాడయిపోతున్నాడు అతను జాతకం చూచి మీ అబ్బాయిలో సాతాను శక్తి ఉంది శని ఏడు సంవత్సరాలుంటాయి నేను అభిషేకం చేస్తాను ఏడు వారాలు క్రమం పాటించాలి అన్నాడు. మున్సిపల్ చైర్మన్ అబ్బాయి నాకు స్నేహితుడుగా ఉండేవాడు. లక్ష్మీ టాకీస్ ఓనరు ఒక స్నేహితుడి తండ్రిపై పోట్లాడగా తాగిన మత్తులో ఓనరును చంపదలిచాము. టాక్సీలు వాడి కిరాయిలు ఇచ్చేవారము కాదు. ఆయుధాలు లేవు సోడా బుడ్డి ఉంది. ఆ సమయంలో చైర్మన్ కొడుకు చూచాడు ఆయన తుపాకీ తెచ్చి బెదిరించాడు. తర్వాత రోజు షాపులు బంద్ చేసారు. మా అల్లర్లు తెలిసి గొడవ పెట్టారు. అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టి జైలు పాలు చేసారు. నా తల్లిదండ్రులు బాధపడి పెండ్లి చేస్తే బాగుపడతాడని తెలిసి మా బంధువుల కుమార్తెను నాకిచ్చి చేయలేదని బాధపడ్డాను మరొక చిన్న పల్లెటూరు అమ్మాయితో పెండ్లి చేసారు.

నాపై కేసులు ఎక్కువయ్యాయి. నాకు కుమారుడు కలిగాడు. నా స్నేహితుడు నాతో కలిసి వచ్చాడు ఒక వ్యక్తిని హత్య చేసాము. 18 కేసులు ఉన్నాయి 9 నెలలు రాజమండ్రి జైలులో ఉన్నాను. వాయిదాలకు తిరిగేవాడిని. హత్య కేసులో యావజ్జీవ కారాగార శిక్ష పడింది. నాతో పాటు మరో ఇద్దరు ఉన్నారు గనుక నాకు శిక్ష తగ్గుతుందనుకున్నాను. సుప్రీం కోర్టులో అప్పీలు చేసాము. లాకప్ ఉండి నేను మరణిస్తానా? అని అన్నం తినేవాడిని కాదు. నా కుమారుడు 4 సంవత్సరాల వయసులో భార్య బిడ్డను అన్యాయం చేసావని ఏడ్చాడు. సుప్రీకోర్టులో కేసు తిరస్కరించారు రాజమండ్రిలో ఉండాలన్నారు. మానసికంగా కృంగిపోయాను. ఆ బ్లాకులో రాజశేఖర్ అనే ముద్దాయితో పరిచయం కలిగింది. యావజ్జీవ కారాగార ఖైదీగా ఉండి నన్ను పలుకరించాడు. నిద్ర లేదని తెలిపాను చర్చిలో యేసు మాటలు సమాధానం ఇస్తాడంటా అని సువార్త తెలిపాడు. జైలులో కూడా క్రీస్తు మాటలే అన్నాను. మనకు సూర్యుడు ఒక్కడే కదా సృష్టికర్త కూడా ఒక్కడే మనకు తండ్రి ఒక్కడే అన్నాను. ముక్కోటి దేవతల పేర్లు చెప్పగలవా అన్నాడు. ఆలోచనలో పడ్డాను. జైలులో నాలుగు సంవత్సరాలలో వ్యాధులతో ఆత్మహత్యలతో మరణించినవారే ఎక్కువ ఉంటారు. కాస్త మార్పు ఉంటుంది విడుదల లేదు. దేవుని నమ్ముకో అని సలహా ఇచ్చాడు లోబడదామని ఆలోచించాను.

**మోసపోకుడి మనుష్యుడు ఏ పంటను విత్తునో అదే కోస్తాడు. గలతీ 6:7**

నీవు విడుదల కావచ్చు కానీ అసలైన జైలు పాపముంది. చచ్చిన తరువాత రెండు స్థలాలుంటాయి పాపాలు నీవెంట వస్తాయన్నాడు. క్రీస్తు పాపం నుండి రక్షించగలడు.



దుష్టులు మరణము నొందుటచేత నా కేమాత్రమైన సంతోషము కలుగునా? వారు తమ ప్రవర్తనను దిద్దుకొని బ్రదుకుటయే నాకు సంతోషము ఇదే ప్రభువగు యెహోవా వాక్కు. యెహె 18:23

శ్రీ ఆరార్కే మూర్తి గారు బైబిలులో తప్పులు పట్టాలని చూడగా అదే అతనిలో తప్పులను ఎత్తి చూపింది. క్రీస్తును నమ్మాడు. క్రీస్తును అవమానం చేసినా మృత్యుంజయుడయ్యాడు. మన పాపాల కొరకు సిలువను మోసాడు. నా తలిదండ్రులు విసిగిపోయి నిన్ను ఎవరైనా చంపేస్తే బాగుండేది అన్నారు. స్నేహితుల వల్ల పాడయ్యాను త్రాగుడు పాపమని, హత్య పాపమని తెలియలేదు. చివరకు పశ్చాత్తాపపడి క్రీస్తును రక్షకునిగా అంగీకరించాను. మత్తయి 5వ అధ్యాయంలో నీ సహోదరునితో సమాధానపడు అని ఉంది. నాలో అపరాధభావం పోయింది. మా మామను చంపదలిచిన పాపం గురించి ఒప్పుకొని పశ్చాత్తాపపడ్డాను. 10 సంవత్సరాలు రాజమండ్రి జైలులోనే ఉన్నాను. 6 సంవత్సరాలు క్రీస్తు తెలియనివాడిగా ఉన్నాను. రాజశేఖర్ బైబిలులో మాటలు చెప్పేవాడు. ఆ పద్ధతి నచ్చింది. జైలులో 22 సార్లు బైబిలు చదివి పూర్తి చేసాను. కొన్ని వేల వాక్యాలు కంఠత పెట్టాను. తోటి ఖైదీలకు సువార్త బోధించాను. జైలులో ఇద్దరు ఒకే ఇంటికి చెందినవారున్నారు వారు అధికారులతో గొడవ పడ్డారు. వాక్యం ద్వారా దేవుడు మాట్లాడగలడని అర్థమయింది. ముఖ్యమంత్రి ఆర్డరు ప్రకారం 10 సంవత్సరాలుగా మంచి ప్రవర్తన కల్గి ఉంటే విడుదల పొందగలరు అన్నారు. జానారెడ్డిగారు అధికారిగా ఉండేవాడు 1800 మందిలో 10 సంవత్సరాలు పూర్తయ్యాయి 205 మందిలో నేను కూడా ఉన్నాను. ఇంత మందిని ఒకే సారి పంపలేమని కొంత మందిని వేరే బ్లాకులో పెట్టారు. చాలా ఆనందంగా ఉన్నాము. గవర్నరు నుండి జి.ఓ కొరకు ఎదురు చూస్తుండగా 205లో 8 మందిని తృణీకరించాడని పేర్లు చెప్పలేదు ఒక గంట సేపు మానసిక క్షోభకు గురయ్యాను. డి.ఐ.జి మహేందర్ రెడ్డి పేర్లు చెప్పాడు. గుండా బత్తుల గోపి పేరు పిలిచి కేసు వివరాలు చెప్పి విడుదల పొందుతావన్నాడు. నీవు కేసులో లేవని చెప్పాడు. దేవుని వాక్యం నన్ను రక్షించింది. ఆగష్టు 15 2000 లో విడుదల చేసారు. నేను చిన్న సహవాసంలో దేవుని సేవకునిగా జీవిస్తున్నాను. 14 సంవత్సరాలు రౌడీషీటరుగా పేరుండేది. పోలీసు వారికి నా స్థితి తెలిసి అందరు పాస్టరు గారని గౌరవించేవారు దేవుని బట్టి ఘనత ఇచ్చారు. గొప్ప దీవెనకరంగా నా జీవితం మార్చారు. ప్రభువు మిమ్ములను మార్చగలడు. ప్రభువు దీవించును గాక. ఆమెన్ !

## 32. క్రీస్తు తెలియని కుటుంబంలో జన్మించి దుర్మార్గులైన స్నేహితుల వల్ల దొంగతనాలు హత్యలకు పాల్పడి జైలులో క్రీస్తును కనుగొని సిలువ సాక్షిగా ఆత్మ జాలరిగా జీవించు కృప ఇచ్చారు .

బ్రదర్ కొండా శ్రీనివాస రావు, కాకినాడ

ఫోను : 9704305721

**"పాపులను రక్షించుటకు క్రీస్తుయేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మతగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్య మైనదియునై యున్నది. అట్టి వారిలో నేను ప్రధానుడను". 1 తిమోతి 1:15**

**1. పరిచయం :**



ప్రభువైన యేసునామములో వందనాలు. యేసుతో నూతన జీవితం కార్యక్రమములో మై విట్నెస్ టీవీ నిర్వహిస్తున్న రెవరెండ్ భాను ప్రకాష్ గారు ఇంటర్వ్యూ చేసి సేకరించిన అద్భుతమైన సాక్ష్యమును వివరించుటకు దేవుని అనుగ్రహమును బట్టి పరిశుద్ధ దేవునికే స్తుతి మహిమ కలుగుగాక .

ఈ సాక్ష్యము ద్వారా దేవుని ఎలా అంగీకరించారో, దేవుని సేవలో అంకితమై జీవిస్తున్న జయపాల్ గారి సాక్ష్యము వివరణ శ్రీ శ్రీనివాసులు గారు రక్షణ పొందిన తర్వాత జయపాల్గా పేరు మార్చినారు.

అసలు పేరు శ్రీనివాసులు. మాది కాకినాడ మా నాన్న గారు నివసించిన ప్రాంతము కాకినాడ సూర్యనారాయణ పురము మేము నలుగురము సంతానము మేము విగ్రహారాధికులము. బాల్యంలో అన్యులుగానే జీవించాము నేను ఆఖరి సంతానము. తాతగారి పేరు పెట్టారు.

నాన్నగారు బాగా పెంచారు. నేను అనేక స్నేహితులతో బాల్యం నుండి స్కూల్లో చేర్పించిన చదువు రాలేదు. అఆలు కూడా రావు తల్లిదండ్రులతో నేను నివసించాను. యవ్వనమంతా నా స్నేహితులతో చెడు అలవాట్లు వచ్చాయి. నా తల్లిదండ్రులు చెడిపోతున్నాడు అని చాలా ప్రాధేయపడి బోధించారు. వారికి తెలియకుండా చాలా దురలవాట్లు నేర్చుకున్నాను మాతల్లికి నా దినచర్య తెలియక పోయినను నా



తండ్రిగారు కొంత గ్రహించారు. మా నాన్న చాల మంచి ఆశయాలున్న వ్యక్తి సంఘంలో గౌరవ మర్యాదలందుకునేవారు ఏదేమైనా గొడవలకు దూరంగా ఉండేవారు . నా చెడుస్నేహాలు భయంకర పాపిగా మార్చాయి నాన్న చాల గద్దించారు నీ వయసు వారందరు మంచి ఉద్యోగాలలోనున్నారు.

నీవు వ్యర్ధ జీవితం జీవిస్తున్నావు నీబ్రతుకు మార్చుకో అని పదే పదే హెచ్చరించారు వారిమాట వినేవాడినికాదు. నాతల్లి విపరీతంగా పూజలు చేసేది 12 సం॥కొకసారి సంబరాలు జరిగేవి. ఆ దేవతా పూజలకు పూజారి నా తల్లి నాగమణమ్మ. నా జీవితం మారాలని అన్ని దేవతలకు పూజలు చేస్తూ తాయత్తులు కట్టించేది. భవానిమాలవేసి యాత్రచేసింది. పెండ్లి చేస్తే బాగుపడగలనని నేను ప్రేమించిన అమ్మాయితో నాకు వివాహము జరిపించారు. నేను సకాలమునకు ఇల్లు చేరేవాడిని కాదు. చాల అల్లర్లలో గొడవల్లో చిక్కుకునేవాడిని.

జైలుకు వెళ్ళేవాడిని బెయిలు మీద తెచ్చేవారు. కాకినాడలోనే రౌడీషీటరుగా పేరు పొందిన వ్యక్తితో స్నేహం చేసాను, చాలా స్నేహితులు ఉండేవారు. అతనికి కుడిభుజంగా ఉండేవాడిని. తలిదండ్రులు ఆస్తి అంత పోగొట్టుకొన్నారు కాకినాడలో వ్యాపారం జరిగేది. లారీలలో లూటీ చేసి అమ్మి ఆ డబ్బును ఖర్చు పెట్టుకునేవారం. నా స్నేహితుని ఒకసారి కొట్టాను. నా తలిదండ్రులపై తిరుగుబాటు చేసాను. బాబు, నువ్వు స్నేహాలు మానాలి లేదా మాఇంటికి రావద్దు. నీవల్ల మేము అవమానాల పాలగుచున్నామని తెలిపారు. నా భార్యకేమి తెలియని అమాయకురాలు. నేను నా స్నేహితులని ప్రశ్నించాను. సహనాన్ని కోల్పోయి అతనిని చంపాలని తలంచి అతనిని చంపాను. చాల గొడవలు జరిగాయి కాకినాడలో 3 టౌన్ పోలీసుస్టేషన్లో పెట్టారు. నా తల్లిదండ్రులు చాల ఏడ్చారు. నాలో పగ తగ్గలేదు నా తల్లిదండ్రులను కూడ చంప చూచాను అప్పటికే 7 కేసులు ఉన్నాయి అతి కష్టం మీద నన్ను బెయిల్ ద్వారా జైలునుండి బయటకు తెచ్చారు నాపై కేసులు పెరిగాయి డబ్బు సంపాదించాలనే దురాశ నాలో కలిగింది.

నా జీవితంలో మార్పు లేదు నా స్నేహితులందరూ వచ్చారు, వ్యాపారవేత్తను చంపి డబ్బు పొందాలని ఆశించాము. బ్యాంకు లూటీ చేయాలనీ తలంచాము స్నేహితుడు అప్పారావు రామకృష్ణ బంగారు షాపు దోచుకుందామని తలంచి పిఠాపురంలో క్రొత్త బంగారము షాపులో చేరి వెండి బంగారం దోచుకొని కాకినాడలో అమ్ముకొని తిని త్రాగేసాము. 3 నెలల్లో అంత ఖర్చయిపోయింది కేసులు చాల

పెరిగాయి. మరల మాస్నేహితునితో మరొక షాపులో బంగారం దొంగిలించాలని ఆలోచించాము. పాతబస్తీలో షాపుకు వెళ్లి చొరబడి బంగారం చూచాక సంచిలోకి బంగారము తీసుకున్నాము. ఆ బిల్డింగ్‌లో ఉన్న వ్యక్తి అరిచారు. ఒక వ్యక్తి లోనికి వెళ్ళిపోయాడు, కావలసిన బంగారము తీస్కొని బయటికి వచ్చాము దారిలో లైట్లు తీసివేసాము. ముగ్గురిలో ఇద్దరం త్రాగాము ఒకడు తాగలేదు. ముగ్గురము బండి ఎక్కినాము దొంగ అని అరచిన వ్యక్తి ఉపాధ్యాయుడు. వెంటనే పోలీసులకు ఫోన్ చేయగా వెంటనే వచ్చేసారు మా వెంట పడ్డారు. మమ్ములను లొంగిపోమన్నారు. మాలాగే బలవంతులు యవ్వనస్తులు గనుక నా స్నేహితుడు కత్తితో బెదిరించదలిచాడు అనుకోని రీతిగా కత్తి చేతికి తగిలిన వెంటనే పోలీసు చేయి తెగిపోయింది అతను పోలీసు విజిల్ వేయగానే మరికొందరు పోలీసులు చుట్టుముట్టారు. భయంకర పరిస్థితిలో బాధిస్తున్నారు బంగారము సంచి పడవేసి నా స్నేహితుడు బైకు మీద పారిపోయాడు. నా దగ్గర ఒక పెద్ద ఇనుపరాడ్డు ఉంది గనుక పోలీస్‌పై విసరగా పోలీస్ కాలులో దూసుకొని వెళ్లగా భయంకరమైన కేకలు అరుపులు వినిపించాయి నాకేమి అర్థం కాలేదు.

నా స్నేహితుడు తన వద్ద నున్న కత్తితో బెదిరించినను మేము తప్పించుకోలేమన్న నిజము మాకర్థమైంది. వీరిని చంపాలని చూచాను. నా కత్తి జారిపడిపోయింది వెంటనే బండి ఎక్కి వెళ్లుచుండగా నా వీపుపై గట్టిదెబ్బ తగిలింది. నా స్నేహితుడు నేను పరిగెత్తుచుండగా నావెంట పోలీసులు రాళ్లతో కొడ్తూ మమ్ములను తరుముచు వెంబడించే సమయములో సర్కిల్ ఇన్స్పెక్టరుగారు జీపులో వచ్చేసారు, రివాల్వరు గురిపెట్టి కాల్చుటకు ప్రయత్నించగా నేను సందులోకి పరుగెత్తాను. మేమెవరికి దొరకలేదు, తర్వాత పేపర్లలో బంగారుషాపును లూటీ చేసిన వారు ఈ రాష్ట్రానికి చెందిన వారు కాదు ఒరిస్సా, బీహార్ రాష్ట్రానికి చెందిన దొంగలయి వుంటారని తలంచారు క్రమంగా సరిగ్గా శోధించి మాలో ఒకరిని పట్టుకొన్నారు. నా పేరు చెప్పగా కొండాశ్రీనివాస్ త్రాగినపుడే పట్టుకోగలమని చెప్పాడు. కొట్టినా నిధులు పట్టుకోవాలనే కఠిన నిర్ణయము తీసుకొని సిద్ధంగా ఉన్నారు. నాకొక కుమారుడు, నా భార్య మరల గర్భవతి పోలీసులు ఇంటికి వచ్చి నా భార్యతో నన్ను పట్టించమని అడిగారు. నాకు తెలియదన్నది. నా చేతిలో బంగారం వున్న సంచితో ఇల్లు చేరేసరికి ఇంటి చుట్టూ లోపల పోలీసులున్నారు. నాకు బేడీలు వేసి తీసుకొనివెళ్ళారు. నా మనసులో శాంతి లేక సమాధుల వద్దకు వెళ్ళి బ్రాందీ త్రాగేవాడిని. నాతో కత్తి బ్రాందీ ఎపుడు వుండేది. నన్ను జీపులో విసిరివేసారు. కొనప్రాణంతో జైలుకు చేర్చారు.

తునినుండి సర్కిల్ ఇన్స్పెక్టర్ కూడా వచ్చారు. కొండాశ్రీనివాస్ నీవేనా అన్నారు.



నీవు అదృష్టవంతుడవు ఏ దేవుడు నిన్ను కాపాడాడో నువ్వు ఆక్షణంలో నా రివాల్వర్ గురి నుండి తప్పించుకొని ప్రక్క సందుకు తిరిగావు కదా ! అన్నాడు నాపై 18 కేసులు నమోదు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపారు ఆతర్వాత 3 నెలల తర్వాత నా భార్య నా తలిదండ్రులు చూచుటకు వచ్చారు. 2000 మంది ఖైదీలు ఉన్నారు. అధికారులను ఎదిరించిన వారిని, తీవ్రంగా నేరాలు చేసిన వారిని సింగల్ సెల్‌లో ఉంచారు. లోపల కటిక చీకటిగా ఉంటుంది. కటకటాల తర్వాత మెష్ ఉంటుంది. మనిషి పూర్తిగా కనిపించడు నేనాస్థలంలో నుండి నా స్వకీయులను చూచుటకు అనుమతి పొందాను. నా తల్లి నన్ను చూచి భోరున ఏడ్చింది "శ్రీను, నేనెవరికి అన్యాయము చేశాను? ఎవరి కడుపు కొట్టాను, నాకిదుర్గతి ఏమి? ఎవరి కాపురాలు విడదీసిన పాపం వల్ల నీకీ స్థితి ఏమి? నీకోసం ఎన్నో దేవుళ్ళకు మ్రొక్కాను పుణ్యకార్యాలు చేశాను అసలు దేవుడుంటే ఈ స్థితి వచ్చేదా? నా తండ్రి నా దగ్గరకు వచ్చి ఒక మాట అడగనా అన్నారు " శ్రీను, నీవు యిక ఎన్నటికి బయటకురాలేవని, ఒక వేళ వస్తే నిను కాల్చి చంపాలని ఉత్తరువులు జారీ చేసినట్లు విన్నాను నిజమేనా అని దుఃఖపడ్డారు ఈసారి ఎందుకో చాల భయపడ్డాను నాభార్య కూడా నిన్ను నమ్మి వచ్చాను నాకన్యాయం చేసావని బాబును పట్టుకొని ఏడ్చింది.

నేను పాపిని నావలన నావాళ్లందరికి దుఃఖం అవమానము తెచ్చానని తీవ్రవేదనతో చచ్చిపోవాలన్న కఠిన నిర్ణయము తీసుకొన్నాను. నాతోపాటు జైలులో నాయక్ అనే వ్యక్తి ఉండేవాడు కేరళనుండి వచ్చాడు. అతనికి తెలుగు రాదు నాకు అతని భాష రాదు. అతను తెలుగు నేర్చుకొని తెలుగు బైబిలు చదివి క్రీస్తును స్వంతరక్షకునిగా స్వీకరించి జైలులో నున్నవారికి సువార్త బోధిస్తు ఆత్మజాలరిగా జీవిస్తున్నాడు. నాకు తెలియలేదు క్రీస్తును గూర్చి తెలిసికొనుట జైలులో ప్రతి ఆదివారము మసీదు, గుడి, చర్చి ఉంటుంది. నాయక్ మధ్యాహ్నం వేళ భోజన కాలంలో నన్ను చేరేవాడు. పడకదగ్గరకు వచ్చేవాడు. నాయక్ అందరి పడక వద్దకుచేరి క్రీస్తు గూర్చి చెప్పేవాడు. అప్పటికి నా ముఖం వికారమై సిగరెట్లు త్రాగు సమయంలో నాయక్ నన్ను సమీపించి "అన్న నీ పేరు శ్రీను కదా! ఎందుకి సిగరెట్లు త్రాగుతున్నావు?

ఎవరో విశ్వాసి నాయక్‌ని విశ్వాసిగా మార్చాడు. నా స్థావరం మార్చి అందరితో ఉండే గదికి మార్చారు. మాకు సమాధి వంటి దిమ్మలు పడక ఉండేది. నీవు చేసిందే నీనెత్తిమీదికి వస్తుందని తర్వాత గ్రహించాను. అలాగైనా మరణం కావాలని

కనిపెట్టేవాడిని నాయక్ వచ్చి మాట్లాడే వేళలో చాల చిరాకు కోపం ప్రదర్శించే వాడిని. ఒకరోజు తీరిగ్గా మాట్లాడాడు. కఠినంగా మాట్లాడాను. అన్న, మనమీ స్థలమునకు రావడం మన పాపమే కారణం కదా! మన కుటుంబంకు చాలా దూరమైనాము అంటే మనం చేసిన పాపాలే కదా! మనమిలా మృగాలను బంధించిన రీతిగా బంధించబడుట మన పాపమే కదా! నీపై చాలా కేసులున్నాయని చాలామంది చెప్పారు. నీ కేసులు కొట్టేస్తారు, నీవు విడుదలైపోతావని నేను చెప్పలేను గాని, నీ పాపాల నుండి విడుదల పొందే మార్గం యేసును నమ్ముకో అన్నాడు.

నాలో అకస్మాత్తుగా భయం కలిగింది ఎందుకలా చెప్పాడో? నా తల్లిదండ్రులు పూజలు చేసిన చాల దేవుళ్ళు ఉన్నారన్నాను. ఉంటె ఉండనీయి. పాపులను రక్షించుటకు క్రీస్తు వచ్చాడన్న మాట సత్యము. అది నమ్మదగినది పూర్ణాంగీ కారమునకు యోగ్యమైనది పాపంలో చనిపోతె నిత్యనరకమే అగ్నిగుండము నుండి ఎవరు తప్పించుకోలేరు. యేసుప్రభువును ప్రార్ధించుకో నీకు శాంతి సమాధానం నెమ్మది లభిస్తాయి. నా మాట నమ్ము అని చాల వివరంగా ప్రేమతో బోధించాడు. ఇక నేను ఒంటరిగా నా కుటుంబం కోసం దుప్పటి కప్పుకొని ఏడ్చేవాడిని, అయితే, క్రీస్తు గూర్చి మాటలు నాలో పని చేయగా చాల దుఃఖము కల్గించి రాత్రంతా ఏడ్చాను.

ఆ రాత్రి ఆమాటలు నా ఆలోచనలలో కదిలాయి. నా పాపాల వల్ల చాల పతనమైపోయాను. నా కుటుంబానికి దూరమయ్యాను, అందరికి ద్రోహము చేశాను. చనిపోవాలని ఉంది ప్రభువా అని ఏడ్చుకున్నాను. మోకరించి తల నేలకు తాకి తెలిసీ తెలియని ప్రార్ధన చేశాను. ఇక తెల్లవారింది జింక వలె డ్యూటీలోకి వెళ్ళిపోయాను నా హృదయంలో నెమ్మది కల్గింది నాలో ఎవరో ప్రవేశించిన భావం, నాతో ఎవరో వున్నారని నమ్మాను. నాతో ఎవరో మాట్లాడిన అనుభవం ఏదనగా "భయపడకు, నేను నిన్ను రక్షిస్తాను" నాయక్ మరల వచ్చాడు. నాలో గణనీయమైన మార్పును చూచి దేవునిని ప్రార్ధించానని గ్రహించి తనతో పాటు క్రైస్తవుల చర్చి జైలులో ఉంది పాస్టరు దగరకు నడిపించాడు.

నేను మొదటి సారిగా చర్చిలో క్రైస్తవుని మాటలు విన్నాను. "దుర్మార్గత చేత చనిపోవుట నాకు ఇష్టములేదు. అతను మారుమనస్సు పొంది దేవుని తట్టు తిరుగుటయే నా అభిలాష అని దేవుడు చెప్పుచున్నాడని బైబిల్లో మాటలు వివరించాడు నీవు మరణించనవసరంలేదు. నీ పాపాలకు ఒకరు చనిపోయారు ఆయనే క్రీస్తు. తిరిగి లేచాడు మరణం జయించిన దేవుడు. నీ పాపాల వినయంలో పశ్చాత్తాపంతో



ఒప్పుకొంటే నిన్ను క్షమిస్తాడు. "నేను నిన్ను నమ్ముకుంటాను నన్ను క్షమించు రక్షించు" అని ప్రార్ధించాను. క్రమంగా ఆదివారాలు చర్చికి వెళ్తూ భక్తుల సహవాసంలో ఉంటూ దేవుని పట్ల గాఢ నమ్మకంతో నావిశ్వాస యాత్ర కొనసాగించాను. నూతన వ్యక్తిగా మారిపోయాను

**క్రీస్తుతో నా కొత్త జీవితము :**

నేను దేవుని దగ్గర పశ్చాత్తాపంతో ప్రార్ధించాను, పాపభారాన్ని తొలగించుకొని వెంటనే నాలో మార్పు వచ్చినందున ఎవరితో ఎలా మాట్లాడాలో ఎలా ప్రవర్తించాలో మర్యాదగా మంచి వ్యక్తిగా జీవించుట ఎట్లా నెమ్మదిగా తెలుసు కోగలిగాను. అందరూ బైబిలును పరిశుద్ధ గ్రంథము అని పిలుస్తుంటే ప్రార్ధించాను. ప్రభువా నేను చదువుకోవాలని ఆశ ఉంది నాకు బైబిలు చదువుకొనుటకు చదువు కోరుకున్నాను. నా గర్వమును అహంకారమును వదులు కొన్నాను. అందరి ముందు, పాత ఖైదీల సమక్షంలో ఒకటవ తరగతిలో అ ఆ లు నేర్చుకొనే పరిస్థితి తోటి ఖైదీలు చదువు నేర్పు వారివద్ద అఆలు శ్రద్ధగా దిద్దేవాడిని. నాకున్న ఆసక్తితోపాటు నాప్రార్ధన జీవితమును బట్టి త్వరగా బైబిలు చదువు సమర్ధత పొందాను.

శ్రీనివాసు చిన్న పిల్లవాడి వలే నిక్కరు వేసుకొని పలకా బలపం పట్టాడని హేళన చేసారు. "నీవెవరివి? నీపేరు" అని అడిగేవారు. వినయంగా చదువు నేర్చుకున్న తర్వాత మొదటిగా బైబిలు మాత్రమే చదివాను. నా జ్ఞానములో చెప్పే ఒక సత్యమేమనగా యధార్ధంగా బైబిలు చదివిన ప్రతి వ్యక్తి, వారి జీవితాన్ని మార్చుకోగలరు. నేనలాగే మారాను. నేను బైబిలు చదివినపుడు క్రీస్తు యేసు ఈలోకానికి ఎందుకు వచ్చారు? ఎందుకు మరణించారు? ఎందుకు తిరిగి లేచారని స్పష్టంగా తెలిసికోగల్గాను ఆయన తిరిగి రానైయున్నారు అనే వివరాలని అర్ధం చేసుకోగల్గాను. దేవుని చిత్తము తెలుసుకొను విధము అర్ధం చేసుకొని బైబిలును గంటల తరబడి చదువుట ఆరంభించాను నాలాగా కొత్తగా జైలులో ప్రవేశించిన వారు ఆదరణ లేక శాంతికరువైన వారికీ సువార్త చెప్పి ఆదరించి ప్రేమతో పలుకరించే వాడిని.

నేను చేసిన పాపాలకు నా శిక్ష తగినదని తెలిపి నేనెలా క్రీస్తును నమ్మానో తెలిపేవాడిని. సినిమా పోస్టర్ల వార్తల పట్ల అసహ్యత కలిగింది. బురదలో దొర్లిన పందివంటి జీవితాన్ని పూర్తిగా మార్చి గొర్రెపిల్లవంటి సాధువుగా మార్చారని నాసాక్ష్యము వివరించేవాడిని. వారిలో కొందరు మారుమనసు పొంది క్రీస్తు ప్రేమలో సాగిపోవుట ఆనందం కల్గించేది.

**కోర్టు తీర్పు ఆరంభము :**

నేను చేసిన దుష్టకార్యాలకి 18 కేసులు నమోదు చేసారు . తీర్పు ఆరంభ మయినది. 307 నంబరు ఖైదీగా నున్నాను. మనుషులు చేయు ప్రతి పాపమునకు లెక్క అప్పగించవలసి ఉంటుంది అని బైబిలులో ఉంది. ఏ మతము, జాతి, ఏ కులము వాడయినా పాపములకు ఫలముంటుంది. నా పనులకు విచారణకై రెండు సంవత్సరాలు గడిచాయి. నాపై పెట్టబడిన 17 కేసులు కొట్టివేయబడ్డాయి. ఒక పోలీస్ వారిని గాయపరిచిన కేసు మిగిలింది. నా కేసు పర్యవేక్షణ భారము ఈశ్వరరావు గారు వహించారు నాపై పెద్ద పుస్తకం వ్రాయబడింది. నా గూర్చి విచారణ చేసిన లాయరు క్రైస్తవుడు సామేలు విక్టరుగారు. నేనుచేసిన నేరాలకి శిక్ష తప్పదని తలవంచాను. క్రైస్తవులెవరు నన్ను తప్పించలేదు గాని జడ్జిగారి తీర్పు వచ్చింది. ఈతీర్పురాకముందే దేవునిని ప్రార్థించాను. "ప్రభువా నా ఉద్దేశాలు మార్చావు. నా హృదయము మార్చావు నీకొరకు జీవించాలనే ఆశను పుట్టించావు. అయితే నీ సాక్షిగా నేను జీవిస్తాను నాకు విడుదల కలిగినను లేదా శిక్షభరించవలసి వచ్చినను నీకొరకు నేను ఆనందంగా భరిస్తాను. నా తల్లిదండ్రులకు దేవునికి విరుద్ధంగా ఘోరమైన నేరాలు చేశాను. చివరకు హత్య చేశాను దొంగతనాలు చేసాను, గాయపరిచాను ఏ శిక్ష వేసిన భరించుటకు సిద్ధంగా ఉన్నానని ప్రార్థించాను. నాకు బేడీలు వేసి కోర్టుకు చేర్చారు. నీవు నేరాలు చేసావని కోర్టు నమ్మింది నీవు చెప్పుకొన వలసినదేమైనా ఉన్నదా? అని ప్రశ్నించారు.

నా బాధలు చెప్పాను, నాకు వృద్ధులైన తల్లిదండ్రులున్నారు, భార్య ఇద్దరు పిల్లలున్నారని చెప్పాను. నాతో పాటున్నా నేరస్తులతోకలిపి మాకందరికి 21 సంవత్సరాల జైలు శిక్ష విధించారు ఈ తీర్పును నా తల్లిదండ్రులు, నా భార్య కూడా విన్నారు, నాకు చిన్నపిల్లలున్నారు నాన్న లేకుండా పిల్లలు బ్రతక లేరు, నా యవనకాలమంతా జైలులో బ్రతకాలి, జడ్జి ఏకకాలంలో 500 రూ జరిమానా విధిస్తు చివరకు 5 సంవత్సరాల శిక్ష వేస్తూ రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. చివరకి అక్కడ నా శిక్ష భరిస్తూ క్రీస్తు ప్రభుని ప్రార్థిస్తూ బైబిలు పఠనంలో సహ ఖైదీలతో సాక్ష్యం పంచుకుంటూ సంపూర్ణంగా క్రీస్తు స్వరూపంలోకి మార్చబడుతూ శిక్షణలో లీనమయ్యాను హల్లెలూయా.

**రాజమండ్రి జైలులో చేరిన తర్వాత నా జీవిత యాత్ర :**

నా జీవితంలో తోటి క్రైస్తవులు 1000 మంది విడుదల పొంది వెళ్లిపోగా



నేను మిగిలియుండి దిగులుతో ఆకాశమందు నీవు తప్ప నాకెవరున్నారు దేవా అని ప్రార్థించే వాడిని. ఈ పరిశుద్ధ గ్రంథము తోడుగా లేకపోతే రాజమండ్రి జైలు మాత్రమే కాదు ఏ జైలు అయినా మరణించక తప్పదు. నా సాక్షం వంటి సాక్షాలు కొన్ని వందల మంది వద్ద సేకరించి తేగలను. మానసిక ఒత్తిడిలున్నప్పటికి ఊరట కల్గించేది ఉజ్జీవ పరిచేది బైబిలు గ్రంథము మాత్రమేనని ధైర్యంగా చెప్పగలను. ప్రపంచంలో మరి ఏ గ్రంథమైనా ఇవ్వలేని నెమ్మది శాంతి నిరీక్షణ ఇచ్చేది పరిశుద్ధ గ్రంథమే. అధిక శక్తి గలది. నాజీవితాను భవము చదువులేని నాకు ఆశకల్గించి చదువునేర్చుకొన ఆశ్రయించిన గొప్ప గ్రంథము బైబిలు.

జైలులో ఆదరించే మాటలు కేవలం క్రీస్తు జీవిత గాథ, బోధలు, పలు పత్రికలు అని చెప్పగలను. బైబిలు ఆత్మహత్యా ప్రయత్నాలనుండి బ్రతికించిందని నా సాక్ష్యంతో పాటు ఎందరో చెప్పగలరు. కొన్ని సంవత్సరాలుగా బైబిలుపై ఆధారపడి ఆధారాన్నిచ్చిన స్నేహితులు మమ్మును విడిచి వెళ్లినపుడు చాలా క్రుంగిపోయేవారము. యేసయ్య బైబిలు పొందాము స్తుతించేవారము. అద్భుతంగా మరో జీవో వచ్చింది మీలో ఎవరైనా సత్ప్రవర్తనగలవారిని జైలు అధికారులు సిఫారసు ఉత్తరమిస్తే విడుదలకు అర్హులు అన్న జీవో నాకు వర్తిస్తుందనిపించింది. సీనియర్ ఖైదీలు వెళ్లిపోగా ఏడుగురిలో ఒకరిగా బాధితునిగా నిలిపారు. బైబిలు బోధించగా మేము నీ జీవితం మారుట చూచి నీ జీవితం వింతగా మారింది యేసును నమ్ముట వలన నీవు చెప్పగా మేము కూడా ఆ యేసునే నమ్మి మా జీవితం మార్చుకుంటామన్న అద్భుతమైన దీవెన లభించుట చూసాను.

ఒకరోజు నేను చర్చిలో వాక్యము బోధించు సమయంలో నాకొరకు మైకులో పిలుపునిచ్చారు. కొండాశ్రీనివాసులు ఎక్కడ ఉన్నారు అర్జంటుగా టవర్ దగ్గరకు రావలిసినది అన్న మాట విన్నాను అక్కడ అధికారులు ఉంటారు. నన్ను టవర్ దగ్గరకు రమ్మని తెలిపారు. ఖైదీలందరు ఖంగారు పడి "శ్రీను నీవేమైనా పొరపాటు చేసావా? అని ప్రశ్నించారు. అది 550 ఎకరాల గ్రౌండ్ లో జైలు ఉంది మైకు వాడతారు. అన్నయ తప్పు చేయుట మానివేసాడు. సామెత 23లో సత్యాన్ని అమ్మివేయకు దానిని కొనాలి అనే వాక్యము బోధించుచుండగా పిలుపువచ్చింది నా అధికారి విశ్వేశ్వరరావు గారు అడిగారు నా కాగితంపై 5సంవత్సరాలు శిక్ష ఉందని చూచి, నీవుమారి మంచివాడ వయ్యావని అధికారులు తెలిపారు.

విడుదల మంజూరు చేస్తున్నామని తెలిపారు. అవాక్కయ్యాను. ఇది ఊహించని కార్యము. 5 సంవత్సరాలుగా రాజమండ్రి జైలులో 18 నెలలు శిక్ష ముగించవలసి

ఉంది, ఆనందముతో పాటు భయపడ్డాను. ఒక తోటి ఖైదీ చాలా సత్యాన్ని చెప్పాడు. తమ్ముడు శ్రీను ఇది చిన్న జైలు. ఈ బయట లోకము పెద్ద జైలు. లోకం మరల నిన్ను దేవుని నుండి దూరం చేయగలదు. జాగ్రత్త అని హెచ్చరించాడు. వారి సాక్ష్యము కూడా త్వరలో భానుప్రకాష్ గారు సేకరించదలచారని తెలిసింది. అన్న పేరు గోపిగారు, తాడేపల్లి గూడెంలో నేడు దైవ సేవలోనున్నారు. ఎంతపాపినైన క్రీస్తు రక్షించి తన సేవకు పిలిచిన ఆ సాక్ష్యం ద్వారా రక్షణ కార్యం చేయగలరు, మా జీవితాలే సాక్ష్యాలు. నన్ను చాల ఆదరించి బలపరిచాడు. గోపి అన్న నేను కృంగి పడిపోయినపుడు లేవనెత్తిన గొప్ప విశ్వాసి. గుండా బత్తుల గోపిగారు నాపట్ల దేవుడిచ్చిన కృపావరము. ఆ జైలు లో ఖైదీలతో పని చేయించుకొని జీతము నియమించేవారు బీరువాలు, బల్లలు, కుర్చీలు తయారుచేయు పనిలో నా జీతము 1140 రూపాయలు ఇచ్చారు. నన్ను చూడడానికి ఎవరు వచ్చేవారు కాదు. నేను చేసినది మంచి పనులు కాదు కదా ! నేను సత్ప్రవర్తనగా జీవించానని సర్టిఫికెటు ఇచ్చారు. 2004లో రిలీజు అయ్యాను. కత్తి పట్టుకొని జైలులో ప్రవేశించిన నేను బైబిలు పట్టుకుని బయటకు వచ్చాను. మొదటిగా నాభార్యను చేరాను. నా భార్య నిజాయితీగా కష్టపడి పిల్లలను పెంచింది. నేను యేసును నమ్మాను. పాత శ్రీను మరణించాడు, ఇక జీవించేది నేను కాదు అని చెప్పాను అది నా మొదటి సాక్ష్యము. ఎవరి గురించి అయినా మొదటిగా ఇవ్వవలసిన సాక్ష్యము భార్యకు భర్త ,భర్తకు భార్య అని నమ్మకము నా భార్య వెంటనే యేసును అంగీకరించింది నేను ఏ స్నేహితుల మధ్యలో పాప జీవితం జీవించానో వారిని చేరాను.

**నా గత స్నేహితులు స్వకీయుల మధ్య నా కొత్త జీవిత సాక్ష్యము పంచుకొనుట**

నేను నా బైబిలు పట్టుకొని నా జీవితానుభవం వివరిస్తే నమ్మలేదు. బైబిలు తెరిచి వాక్యము చదివి చెప్పాను తిమోతి 1:15 లో నా తల్లిదండ్రుల పూజలు ధర్మకార్యాలు నా జీవితాన్ని మార్చలేకపోయినా నాకు చదువు వచ్చి బైబిలు చదువుట ఆశ్చర్యం కల్గించినా సాక్ష్యము విని, నన్ను చూచి అందరూ రక్షణానుభవం పొందారు . హల్లెలూయా. అదే స్థలంలో హత్య చేసిన స్థలంలోనే మీటింగ్ ద్వారా దేవుడు దీవెనతో నేను మారాలని పోలీసులు కఠినంగా శిక్షించారు, కోర్టు శిక్షించింది. అవేవి నన్ను మార్చలేదు. బైబిలు నన్ను మార్చింది.

క్రీస్తు నిజ దేవుడు, జీవముగలవాడు అని చెప్పడానికి నా జీవితమే సాక్ష్యము. నన్ను క్రీస్తును నమ్ము అని ఎవరు ప్రలోభపెట్టలేదు అనగా బలవంతము చేయలేదు. నాకు నేనుగా అన్యుడను, హానికారకుడను, హింస చేసిన నన్ను క్షమించి క్రీస్తు తన



సొత్తుగా మార్చారు. నేనీరీతిగా మాటలాడుటకు సమర్థత నిచ్చినది ఆ యేసుక్రీస్తు. క్రీస్తు సిలువలో కార్చిన విలువైన రక్తములో నా గత పాపాలను కడిగి నన్ను పవిత్రునిగా నీతిమంతునిగా మార్చారు. నా పాపాలన్ని ఒప్పుకున్నాను. నా మాటలు విన్న నా తల్లి నా వద్దకువచ్చి, "బాబు నీవంటి దుర్మార్గుడిని మార్చిన దేవుడే మా దేవుడు అని వారు వెంటనే దేవుని రక్షకునిగా స్వీకరించారు, నా స్వకీయ స్నేహితులంతా మారిపోయారు రక్షణ పొందారు. నా పేరు నేడు జయపాల్‌గా రాజమండ్రి సెంట్రల్ జైలు కొండాశ్రీనివాస్ కాదు పాస్టర్ జయపాలుగా నేను జీవిస్తున్నాను అనేక ప్రాంతాల్లో సాక్ష్యము చెప్పుచు సాగిపోతున్నాను, ఒరిస్సాలో అనేక ప్రాంతాల్లో తిరిగాను. ఎందరో గౌరవించారు. నాకున్న పరిచయస్తులందరికి సువార్త బోధించాను. కాకినాడ రాజమండ్రి సభల ప్రాంతాల్లో సాక్ష్యమిచ్చాను.

**ముఖ్య అనుభవము :**

కాకినాడ మెక్లారిన్ గ్రౌండులో 25 వేల మంది క్రైస్తవుల దాడి ఆపడానికి సభలో నేను జండా పట్టుకుని నిలబడ్డాను. అక్కడ మోటర్ సైకిల్ పై ఒక వ్యక్తి కనిపించారు. మీపేరు సమూయేల్ విక్టర్ లాయరుగారు అన్నాను. అతను చాలా పాపి 18 కేసులున్నాయి అన్నాడు ఆయ్యా ఆవ్యక్తిని నేను అన్నాను. నేను క్రీస్తుని నమ్మానని చెప్పగా నన్ను చూచి "శ్రీను, నేను నామకార్థ క్రైస్తవున్ని గాని నీమార్పు నాలో చలనం కల్గించింది ఇంత గొప్ప పాపిని రక్షించిన క్రీస్తును నేను ఈరోజు రక్షకునిగా అంగీకరిస్తానయా అని తెల్పి చాల ఆనందించాడు. మరొక సంధర్భములో ధవళేశ్వరంలో నేను సాక్ష్యం వివరించాను అక్కడ మరొక అనుభవం ఎదురైంది.

నా వెనుక అధికారులలో జైస్పల్ గారు నన్ను గతంలో కాల్చి దయదలచిన సూర్యారావుగారి స్నేహితుడు. ఆయన మైకు తీసుకొని నా మార్పు చూచి ఆనందించాడు. నా డ్యూటీలో నిన్ను చంపాలన్న ఆఫీసర్లలో ఒకడిని. ఇంత సమీపంగా కొండాశ్రీనివాస్‌ను దేవుడు నాకు చూపాడు. అని ఆనందించాడు నా సాక్ష్యం ఆయన చెప్పాడు. క్రీస్తు గొప్పదేవుడు అని మార్పుచాల ఆనందం కల్గిస్తుందన్నాడు. ఈ రీతిగా అనేక ప్రాంతాల్లో సాక్షిగా జీవిస్తున్నాను . సత్యము కొరకు సువార్త కొరకు ముందుకు క్రీస్తు ప్రేమలో సాగిపోతున్నాను. నన్ను మార్చిన క్రీస్తు అనేకులను మార్చాలని నా ప్రార్ధన. హత్యా, దొంగతనాలతో అనేకులకు కష్టం కల్గించిన నేను జయపాల్‌గా మారి నా జీవితం ద్వారా దేవుడు జీవితాలు మార్చేవాడని నా జీవితమే సాక్ష్యము.

చదువరులంతా నా సాక్ష్యము చదివి క్రీస్తు ప్రేమను రుచి చూడాలని ప్రార్థిస్తున్నాను. ఆమెన్ !

## 33. విగ్రహారాధన కుటుంబంలో జన్మించాను. క్రీస్తును ప్రేమించుట ద్వారా హింసలు ఎదుర్కొన్నాను, కేన్సరు 4వ స్టేజిలో ఉండగా క్రీస్తు స్వస్థపరచి సాక్షిగా మార్చారు ఆయనకే స్తుతి కలుగును గాక.

శ్రీ పొట్నూరు నాగేశ్వర రావు గారు, విశాఖపట్నం

ఫోన్ నంబర్ 83429331959,

**“యేసు క్రీస్తు అందరికి ప్రభువు” – అపొ 10:36**



యేసునామంలో మీకు నా శుభములు. కార్నర్ స్టోన్ సహవానం లో సతీష్ గారి ద్వారా పరిచయం చేసుకుంటున్నాను. అన్యుల కుటుంబంలో జన్మించాను. నాకు ఒక అన్న, అక్క ఉన్నారు. నేను పుట్టినప్పుడే కాలిపై గడ్డవచ్చింది. 2వ తరగతిలో గాజువాక లో చదివేరోజుల్లో అక్క నన్ను, అన్నయ్యను బస్సులో తీసుకువెళ్ళింది. నేను చిన్నవాడిని గనుక బస్సు కదలక ముందే ఎక్కాలని పరుగెత్తే సమయంలో ఒక జీపు గుద్దింది, నేను ఎగిరి పడ్డాను.

ఆ జీపు తలపైగా వెళ్ళింది. చనిపోయాడని తలంచగా పోలీసులు చూచి ఊపిరి ఉందని తలంచి ఆస్పత్రిలో చేర్చారు. 7 రోజులు కోమాలో ఉన్నాను 6,7 సంవత్సరాల వయసులో 30 ఇంజెక్షన్లు చేసి బాగు చేసారు. ఇల్లు చేరాను, తలలో చాల నొప్పి వల్ల తట్టుకోలేక ఎగిరిపడి బాధపడేవాడిని. నాలుగవ తరగతిలో స్కూటరు యాక్సిడెంట్ వల్ల కండ్లు పోయాయి. గ్రుడ్డివాడినయ్యాను. దేవుడే రక్షించాడు. అక్క, నాన్న ఆసుపత్రిలో చూపించారు. అద్భుతంగా నా కళ్ళు తెరువబడ్డాయి. ఒక పాస్టరు జోసెఫ్ ఖాన్ గారు ముస్లిం జాతినుండి క్రీస్తును నమ్మిన విశ్వాసిగా ఉన్నారు.

నేను ప్రైవేటు చదివే రోజుల్లో బైబిలు జ్ఞానం పొందాను 2000 సంవత్సరంలో 4వ తరగతి చదివేవాడిని. అక్క అన్నను చర్చికి వెళ్లకుండా ఆపివేశారు. నేను మాత్రం ఎంత కొట్టి బాధించినా వెనుక తలుపు గడివేసి ఉండగా తలుపు తీసుకొని సండేస్కూల్ వెళ్ళేవాడిని. కట్టెతో కొట్టి తక్కువ జాతి దేవుడిని నమ్ముచున్నాడు అని ఇరుగుపొరుగు నా తల్లిదండ్రులు హెచ్చరించే వారు. నాకు చదువుపై ఆసక్తి ఉండేది ఇంజినీరింగ్ పూర్తి చేశాను. నేను క్రీస్తును నమ్మినందున అంటరాని వానిగా చూచేవారు. దేవునికే శ్రమలు తప్పలేదని నేను ఆసక్తితో వెంబడించి ఓర్చుకొన్నాను.



నాకు జ్వరం వచ్చి వాంతులయ్యేవి, బరువు చాల తగ్గాను. రక్తపరీక్షలు, బోన్‌మారో పరీక్షా చేసారు రక్తంలో దోషముందన్నారు. ఒక నెల మందులిచ్చారు. లాక్డౌన్ వచ్చేసింది. బలహీనుడనయ్యాను. చాల సన్నగా మారినందున మందు మార్చాలని కరోనా వార్డులో నన్ను చేర్పించారు. గాజువాకలోని ఆసుపత్రిలో పరీక్షించి ఒకరకమైన క్యాన్సరు ఉందని నిర్ధారించారు. గడ్డ ఉందని ఆపరేషన్ చేస్తామన్నారు. ప్రతి అనుభవంలో దేవుడే నాకు తోడైయున్నాడు. నీవుతప్ప నాకెవరూలేరని అనుకోని జీవిస్తే తప్పక ఆదుకొని, ఆదరిస్తారు ఆయనే దిక్కు అనుకోవాలి.

నా నీరసం తగ్గేది కాదు. 5 బాటిల్స్ సెలైన్ ఎక్కించారు. కుళ్లిపోయాను ప్రక్క తిరుగుట కష్టంగా ఉండేది. నాకు ఆపరేషన్ చేసి గడ్డను బయాప్సి చేసి బొంబాయికు రిపోర్టుకై పంపారు. ఆ ఫలితాలు డాక్టరుకు పంపారు. మహాత్మ గాంధీ ఆసుపత్రికి అర్జెంటుగా వెళ్ళాలి అని హెచ్చరించారు. నా స్నేహితుని సంప్రదించగా, ఏమీ లేదు భయపడవద్దని, క్యాన్సరు ఆసుపత్రిలో చేరిపో అని సలహా ఇచ్చారు. వెంటనే బాగా ప్రార్ధించి ధైర్యం చెప్పారు. పాస్టర్ జానన్న తోడుగా ఉండి ఆసుపత్రికి చేర్చారు. 7 గ్రాముల రక్తం 20 సార్లు పరీక్షించారు.

నాకు రక్త క్యాన్సరు అని నిర్ధారణ చేసారు ఏ స్టేజో తెలియలేదు. విజయవాడ లో అర్జెంటుగా చేర్చారు. ఐవి ఎక్కించుటకు నరం దొరికేది కాదు. 1 గంట మెడిసిన్ కలిపి ఎక్కించారు 3 రోజుల తరువాత రిపోర్టు వచ్చింది. ఆఖరి స్టేజి బ్లడ్ కాన్సర్గా ఉంది 90% బ్రతుకుపై ఆశవదులుకోవాలని నా ముందే తెల్పారు. కీమో కూడా తట్టుకొనే శక్తి లేదని అన్నారు. నాకు బాధ రాలేదు. నా ప్రార్ధన ఏదనగా నేను నిన్ను నమ్ముకున్నాను నీచిత్తం అయితే నన్ను తీసుకో నీ చిత్తం జరిగించు అని ప్రార్ధించాను. తర్వాత 12 కీమోలు నిర్ణయించారు.

4 కీమోలు తరువాత పెట్‌స్కేన్ చేసేవారు మార్పులేదు. 10 కీమోలు తర్వాత కొంత మార్పుకల్గింది దేవుని పై మాత్రమే ఆధారపడ్డాను. నా చేతులు పైకెత్తి కళ్ళు మూసుకుని. నా తప్పులు నా పూర్వీకుల శాపాలు క్షమించమని ప్రార్ధించాను. 12 కీమోలు పూర్తయ్యాయి. పెట్‌స్కేను తీశారు, నా నోటిలో “యేసు రక్తమే జయం “ఆ దేవుని నినాదము మానలేదు. డాక్టరు రిపోర్టు చూచి నీవేనా నాగేశ్వర్ రావు అన్నారు నాకు పెట్‌స్కాన్ తీసిన వారిని పిలిచి ప్రశ్నించారు. నా క్యాన్సరు 4వ స్టేజిలో ఉందన్నారు. నాకు సహాయం చేయడానికి అన్నను దేవుడు వాడుకున్నాడు. ఇక నీకు ట్రీట్మెంట్ అవసరం లేదు నువ్వు బాగుపడ్డావ్. దేవుడు నిన్ను స్వస్థపరిచాడు.

కడుపులో కణితులు ఏర్పడ్డాయి 10 కీమోలు వరకు ఏమార్పూ లేదు అంత

త్వరలో ఇంత గొప్ప మార్పు ఎట్లా జరిగింది? అని అడిగారు ఏ మందు వాడారు? అని అడిగారు నీకేమందు అవసరంలేదు. దేవుడు నాపట్ల చూపిన కృపకై పరమానంద భరితుడనై స్తుతించి కృతజ్ఞత తెలిపాను. మా సంఘంలో నా సాక్ష్యము వివరించాను 4,5 వేలమంది నాకై ప్రార్థించారు. ప్రభువు నాకు నా వ్యాధి గూర్చి వివరించి తెలియజేసారు.

**ప్రభువు తెల్పిన సత్యము .**

ఒక రాత్రి ఇదిగో దేవా నా జీవితం అపాదమస్తకం నీకంకితం అని ప్రార్థిస్తూ ఉన్నాను. నేనొక చర్చికి వెళ్లగా బురదలో రాళ్ళూ పర్చుచుండుట చూచాను. ఆ రాళ్ళూ మీరే. పెట్టేది నేనే అని ప్రభువు చెప్పారు. ఆ రాయిపై చర్చి ముఖం కనిపించింది. నేను ఎప్పుడు కూర్చునే స్థలంలో నా రాయి చూపారు ఆ రాయి ఎంతో అందంగా ఉంది. మిగిలినవన్నీ అసహ్యంగా ఉన్నాయి. నీవు బాల్యం నుండి నన్ను ప్రేమించావు అని స్పష్టంగా చూపారు క్యాన్సరుతో చాలా బాధపడ్డాను. కీమోలో చాల నొప్పితో 14 రోజుల కొకసారి బాధించేది రెండు చేతులతో గుచ్చి పెట్టగా చాల బాధలో ఉండగా జాన్ అన్న నన్ను ఆదరించేవాడు. బాత్రూం తీసుకొని వెళ్లి సహకరించేవాడు నా బాధ గూర్చి చెప్పలేదేమి? అని అడిగాను 2018లో నా పుట్టిన రోజు ఒక బహుమతి ఎరుపు రంగు పుస్తకం ఇచ్చారు ఫోటోలో సిలువ ఉంది. ఇదెందుకు వచ్చింది నాకొక కలవచ్చింది. 2018 లో కాన్సర్ రావడం 2020 సంవత్సరంలో నాల్గవ స్టేజి కాన్సర్ రాగా నన్ను ప్రశ్నించలేదు. నా రూపంలోకి నిన్ను చెక్కుతున్నానని చూపించారు. ఒక్కొక్కరు చేయి పెట్టుకొనుట ప్రయత్నించుట ఆ రాయి దొర్లిపోవుట చూచాను ఆయనకు అందుబాటులో ఉంది. గర్వం అహంభావం చెక్కబడాలి. నా జీవితంలో ప్రభువు చేస్తారు. చెక్కబడిన మమ్మలను ఉన్నత స్థానంలో నిలబెట్టగలనన్నారు. నా అంతరంగమందు విచారములు హెచ్చుగా నీ గొప్ప ఆదరణ నా ప్రాణమునకు నెమ్మది కలుగ జేయుచున్నది. కీర్తనలు 94:19

నా క్యాన్సరు కై ఖర్చు 6,7 లక్షలు కావాలసియుండగా ప్రభువు దయచూపారు సంఘమంతా పాస్టరుగారు, పాస్టరమ్మగారు ఉపవాసముండి ప్రార్థించి ప్రేమ చూపారు. ప్రతి వ్యక్తి క్రీస్తుకు లోబడాలని నేను చెప్పగలను. నా బలహీన స్థితిలో బలమైన క్రీస్తు స్వరూపంలోకి మార్చిన క్రీస్తుకే నా జీవితం అంకితం కృతజ్ఞత తెల్పుచు సాక్షిగా జీవిస్తాను. నా కోసం ప్రార్థించండి ఆమెన్.



## 34. బోయవారి వంశంలో జన్మించి క్రీస్తు తెలియని స్థితిలో ఆర్థికంగా ఏమి లేని స్థితిలో సువార్త విని క్రీస్తును నమ్మాను. క్రీస్తు సాక్షిగా జీవిస్తూ ఘనపరుస్తున్నాను.

**శ్రీ హనోకు గారు, ధర్మవరం**

**ఫోన్ నంబర్ 9000617354**

**"ఎవడైనను దేవభక్తుడై యుండి ఆయన చిత్తముచొప్పున జరిగించినయెడల ఆయన వాని మనవి ఆలకించును" – యోహాను 9:31**

**పరిచయము :**

ప్రభువైన యేసుక్రీస్తు నామములో మీకు వందనములు, నా సాక్ష్యం పంచుకొనుటకు సహాయపడిన విశ్వాసులకు ముఖ్యంగా దేవునికి కృతజ్ఞతలు చెల్లించుచున్నాను. నేను పుట్టినప్పటినుండి అన్యులుగా జీవించాము హిందువులము. యేసుగూర్చి తెలియదు. నేను కర్నూలు జిల్లాలో ఒక చిన్న గ్రామంలో జన్మించాను. బోయకులము అనగా వాల్మీకులము. మా కుల దైవం నరసింహ స్వామిగా ఆరాధించే వారము. నా తల్లిదండ్రులకు ఇద్దరు అక్కలు, అన్న, నేను జన్మించాము. నేను అందరికంటే చిన్నవాడను.



మేము యేసు క్రీస్తుని ఏరీతిగా తెలుసుకోగలిగామో నేను వివరించాలనే ఆశతో ఈ సాక్ష్యము చెప్పుటకు సాహసిస్తున్నాను. నేను ఏడవ తరగతి చదివే రోజుల్లో నా బాల్యములో మా నాన్నగారు త్రాగుడు, వ్యభిచారము, చెడు వ్యసనాలు, స్నేహితుల ప్రభావంతో జీవించేవారు. వడ్డీకి డబ్బులు తెచ్చుకొని భయానక జీవితం జీవించాడు మా నాన్న. రోజు త్రాగి వచ్చి నా తల్లి మమ్ములనందరిని కొట్టి బాధించేవాడు. త్రాగుడు ద్వారా వారేమి చేస్తున్నారో మాట్లాడగలరో వారికే తెలియదు. మేమంతా ఇంట్లో దాక్కునేవారము స్వార్థంతో నాన్న తన కడుపు నింపుకొని మాగూర్చి ఏమాత్రము ఆలోచించేవారు కాదు. ఒకానొక రోజు రోగంతో మరణించాడు. నాకు 12 సంవత్సరాలు ఎవరూ ఆదుకోలేదు. అప్పులన్ని లెక్కించగా 8 లక్షలు అప్పుమిగిలింది. మా పొలాలు, ఇల్లు అమ్ముకున్నాము. చివరకు 2 లక్షలు మిగిలింది, అనాధలమయ్యాము.

ఆ రోజుల్లో కూలి చేయగా 200 రూ మిగిలేవి అప్పులు తీర్చలేక పోయేవారము. ఇంటి వారంతా కూలి చేసేవారు. నేను హైద్రాబాదులో తాపీ పని చేస్తూ వడ్డీ కూడా కట్టలేకపోయాము. ఇల్లులేదు మట్టి ఇంటిలో వర్షం కారేది. గొడుగు పట్టుకొని దాక్కొనేవారము. బట్టలు సరియైనవి ఉండేవి కాదు. సంవత్సరంలో ఒక్కసారి కూడా క్రొత్త బట్టలు కొనలేక పోయేవారం. ఎందుకీ జీవితం? చనిపోవాలని యోచించేవాడిని. అన్నంలో టమాటాలు కారంతో కడుపు నింపుకునే వాడిని కాళ్ళు, చేతులు పనుల భారంతో చాల నొప్పిగా ఉండేవి. మా ఉరికి వెళ్ళగానే అప్పులవారు ఒత్తిడి చేసేవారు. స్వంతవారంతా చాడీలు చెప్పి అప్పుల వారిని మా ఇంటి పైకి పంపి బాధించేవారు. మేమంతా బాధలో ఏడ్చేవారము. మేమంతా కలిసి ఐదు మంది కలిసి అన్నంలో విషము కలిపి తిని అందరము ఒకేసారి మరణించ దలిచాము.

ప్రభువు మమ్ములను కనిపెట్టి చూస్తూ రక్షించాలని తలంచి ఒక క్రైస్తవ విశ్వాసిని మాయింటికి అకస్మాత్తుగా పంపారు. ఆయనవచ్చి “క్రీస్తు సజీవుడైన దేవుడు మిమ్ములను కాపాడి రక్షించగలడు నిజమైన దేవుడు, రక్షకుడని సువార్త చెప్పారు. గొప్పదేవుడు ఎంతో మందిని ఆదుకొని కాపాడాడు. నమ్ముట మీవలనైతే సమస్తము సాధ్యమేనని ధైర్యం చెప్పారు. విశ్వాసముంచి మందిరమునకు వెళ్లండన్న హెచ్చరిక ను నమ్మి అమ్మ మా అప్పుల సమస్య తీర్చుకొనుటకై మందిరమునకు వెళ్ళింది గాని కనీసం చనిపోతే పరలోకం చేరగలమని ఆశించి క్రీస్తును నమ్మి బాప్తిస్మం తీసుకోదలచింది. క్రైస్తవ మతం మనది కాదుకదా భక్తిహీనులు సేవిస్తారని తలంచాము. మమ్ములను లక్ష్య పెట్టలేదు కన్నీరు కార్చి ప్రార్ధించేది.

చర్చివారిని అందరిని హేళనగా నిందించాము. అమ్మ మందిర క్రమము మానుకోలేదు. ఎవరూ ఆదుకోలేని సమయంలో దైవ జనులు కన్నీటితో ప్రార్ధించి ధైర్యపరిచి ఆదరించిన రీతి వారి ప్రేమను గుర్తించి అందరము మందిరానికి వెళ్ళుట ఆరంభించాము. నా రక్షణకై 3సంవత్సరాలు దైవసేవకుడు ప్రార్ధించాడు. నేను సినిమాలు చూస్తూ వ్యర్ధ జీవితం జీవించేవాడిని. చెడు స్నేహితులతో లోకానుసారంగా జీవించాను. సంఘమంతా ప్రార్ధించేవారు. హన్నా స్త్రీని  గూర్చి దైవవాక్యం విన్నాను వెంటనే హన్నాకు గర్భఫలము లేనపుడు సమూయేలును ఇచ్చావు అతనిని సేవకిచ్చింది. నీవు హన్నాకు చేసిన గొప్ప కార్యములు మా పట్ల చేయండి. మాకు చాలా లోటులున్నాయి. ఆర్ధిక ఇబ్బందులు తీర్చండి. నన్ను నా కుటుంబాన్ని బాధలనుండి విడిపించినచో నిన్నే సేవిస్తానని తీర్మానం చేసుకొన్నాను ప్రార్ధించాను.



రెండు సంవత్సరాలలో దేవుడే మా అప్పులన్నీ తీర్చాడు. దేవుడు సహాయం చేసి ఆనందింపచేసాడు 2013లో మరణించ సిద్ధపడగా బ్రతికించాడు దేవుని కృప మాపై ఉంది. ఈ రీతిగా దేవుడు చేసిన మేలును బట్టి 2016లో తోమా గారి వాక్యం ద్వారా మాట్లాడారు. తోమా క్రీస్తును చూస్తే నమ్ముతానన్నాడు కదా! చూడక నమ్మిన వారు ధన్యులన్నాడు. యేసును చూడకపోయినా నమ్మితే ధన్యుడనగుటకిష్టపడి చెడుస్నేహాలు వదిలి నీటి బాప్తిస్మం తీసుకొన్నాను 2016 లో డిసెంబర్ నెలలో సువార్త పరిచర్య ఆరంభించాను నేను 7వ తరగతి చదివినాను. దేవుడు సహాయపడి జ్ఞానమిచ్చి పరిశుద్ధాత్మ సహాయంతో వెట్టివారిని పరిచర్యకు వాడుకొన్నాడనుటకు నా జీవితమే సాక్షము.

మమ్ములను ప్రోత్సహించి బలపర్చువారు కరువైనా యేసు నన్ను బలపర్చి ధైర్యపర్చి ఆయన సేవలో ముందుకు సాగు ధన్యతనిస్తున్నారు. చాలా మంది నిరుత్సాహపరిచేవారే ఉండేవారు. నేనీరోజువరకు దేవునిలో ఉన్నా, అక్క బాప్తిస్మం తీసుకోలేదు అమ్మ, నేను నీటి బాప్తిస్మం తీసుకొని బలమైన సాక్షులుగా ఉంటున్నాము. ఆంధ్ర, తెలంగాణా ఒరిస్సా ప్రాంతంలో, అనేక ప్రాంతాలలో సేవ కొనసాగిస్తున్నాను. మత్తయిలో గ్రుడ్డివాడిగా వుంటున్నపుడు వీడి పాపమా? అన్నారు క్రీస్తు మంచి మాట చెప్పారు. ఎందరో అనారోగ్యాలతో బాధలతోనున్నారు. ఎందుకనగా దేవుని క్రియలు మనలో ప్రత్యక్ష పరచబడుటకేనని తెలుసుకున్నాను.

నీ కట్టడలను నేర్చుకొనుటకు శ్రమనొందుట మేలాయెను అన్నరీతిగా మాకు ఎట్టిశ్రమ కల్గినను దేవునినే నమ్మాలి. చనిపోతే మన వెంట ఏదిరాదని పరలోకం సంపాదించుకోవాలి. ఏ సంపద వెంబడిరాదు. శ్రేష్ఠమైన పని సువార్త పనియే. సువార్త ప్రకటించు పాదాలు సుందరం.

మా కోసం  మా కుటుంబం కోసం అనేక ఆత్మల సంపాదనలో సత్ఫలితాలు పొందాలని దయతో ప్రార్ధించండి. ఎవరూ నిరాశతో ఆత్మహత్య గూర్చి ఆలోచించవద్దు. ఎన్నికలేని కులం బోయవారిమధ్య జన్మించి, అప్పుల బాధలతో చాలాకాలం కృంగి కృశించిన మమ్ములను క్రీస్తు వెదకి రక్షించి ఆత్మజాలరిగా మార్చిన గొప్ప దేవుడు. మిమ్ములను రక్షించి దీవించి సేవలో వాడుకోవాలని ప్రార్ధిస్తున్నాను. ఆమెన్.

## 35. క్రీస్తును ఎరుగని బాల్యంలో తండ్రికి వింత వ్యాధి వల్ల మిషనరి విశ్వాసులనాశ్రయించగా క్రీస్తును నమ్మి అతి భయంకరమైన వెలివేయ బడిన స్థితిలో బాధలు పొందిననూ చెత్తనుండి లేవనెత్తగా క్రీస్తు ప్రేమ ద్వారా కుటుంబమంతా క్రీస్తు పరిచర్యలోఆనందిస్తున్నాము.

బ్రదర్ సాల్మన్
తండ్రి సన్నిధి, రాజబండ పల్లి, కరీంనగర్ జిల్లా

"యెహోవా దారిద్ర్యమును ఐశ్వర్యమును కలుగజేయు వాడు క్రుంగజేయువాడును లేవనెత్తువాడును ఆయనే. దరిద్రులను అధికారులతో కూర్చుండబెట్టుటకును మహిమగల సింహాసనమును స్వతంత్రింప జేయుటకును వారిని మంటిలోనుండి యెత్తువాడు ఆయన లేమిగలవారిని పెంటకుప్పమీదినుండి లేవనెత్తు వాడు ఆయనే"

**– 1 సమూ 2:7, 8**

**పరిచయము :**

ప్రభువు నామములో అందరికి వందనాలు. దేవుడే, ఆదరణ, ఆశ్రయము, మన రక్షణ శృంగము మంటి నుండి కృంగిన వారిని లేవనెత్తువాడు. పనికి రాని జీవితాన్ని ఉద్ధరించు వాడు దేవుడే. ఇదేనా అనుభవం. లేమి తొలగించు వాడు. విలువలేని వారిని సరి చేయువాడు క్రీస్తు. నన్ను నా కుటుంబాన్ని లేవనెత్తాడు. యవ్వనంలో చేతులు వంకర పోయాయి ఎందరో అదే స్థితిలోకి మారుట శాప ఫలితమన్నారు. గుడి దగ్గర పడుండాలన్నారు. ఎందరో కృంగిన స్థితికి చేరి దీనాతిదీనంగా మరణిస్తున్నట్లు చూచి బాధపడ్డాడు. ఆ శ్రమ అర్థం కాలేదు. ఒక టీచరు క్రైస్తవుడుండే వాడు. ఆయన ఆయవ్వనునితో ఆ స్థలం నుండి పారిపో అన్నాడు.



నీ శరీరము స్పర్శ కోల్పోతున్నావు అనగా అయ్యా, నాకు బ్రతకాలని ఉంది అని అడిగాడు. ఇంటి వారు బాధతో ఎక్కడికి వెళ్ళకు, అది శాపమన్నారు. మాస్టరుగారు, బాబు ఇది కుష్టు వ్యాధి. నీవు ఈ డబ్బు తీసుకొని ఆ గ్రామము చేరమన్నారు. ఆ వ్యక్తి చాల బాగుపడ్డాడు క్రీస్తును నమ్మారు. కుష్టు వ్యాధి బాగు చేయు మిషనేరిలు, విశ్వాసుల ద్వారా నా తండ్రి బాగుపడ్డాడు. కుష్టు రోగుల గుడిసెలో జీవించగా



అక్కడ జన్మించాను. బాల్యంలో నాకు పాము నాపై పడినట్లు కలలో కన్పించింది. నిజంగానే పాము కన్పించగా రక్షించబడ్డాను. నన్ను స్కూలుకు పంపాలని ఆశించారు. ఆస్థలము మౌలాలి ప్రాంతము ఆ ప్రాంతీయులలో స్కూలులో తిప్పరి పిల్లలను స్కూల్లో చేర్చుకోలేని స్థితి. నాకు తల్లిదండ్రులుగా క్రొత్తజంటను నా స్వంత అమ్మానాన్న అని చెప్పి స్కూల్లో చేర్పించారు. డబ్బు పంపేవారు కొంతకాలము తర్వాత డబ్బు పంపుట ఆపివేశారు. అమ్మ ముసుకు వేసుకొని బిక్షమెత్తుకొనేది. రోజూ ప్రతి ఇంటి ముందు చేరి, అన్నం ఉంటే వేయమ్మ అని దీనంగా అడిగేవాడినట అమ్మ చెప్పింది.

అక్కడ కుష్టి వారికి ఇల్లు ఇచ్చారు. అమ్మకు పనిమనిషి పని లభించింది. 72 ఇల్లు ఉన్నాయి. చక్కని ఇల్లు కావాలని అధికారులను అడిగాము. ఒక మూలలో పాడుబడిన ఇల్లు వెలివేయబడిన గృహం ఇచ్చారు. నీరు నింపిన బిందెను చాల చివరగా పట్టుకొని ఇచ్చేవారు. నాతో ఎవరూ ఆడుకొనేవారుకారు. చిన్న వయసులో దేవుడంటే చాల కోపము వచ్చేది. అక్కడ చెత్తకుప్పలుండేవి. రకరకాల పాపాలు జరిగేవి. వెలివేయబడిన వారిగా జీవించాము. అదే స్థలం నేడు పరిశుద్ధ సంఘముగా మార్చారు. నాన్న సాక్షముగా మార్చినా, డబ్బు సంపాదించాలంటే రాజకీయాలలో చేరుట గాని, రౌడీ గా మారాలి మూడవదిగా సినిమా ఫీల్డ్ లో చేరాలని తలంచేవాడిని. సినిమాలు రెండు సార్లు చూచేవాడిని. ఎందుకు ఆ సినిమా ఫ్లాప్ అయ్యిందో తెలిసికోదలిచేవాడిని. నా కెందుకీ దుస్థితి అని ఏడ్చేవాడిని.

వేసవి సెలవుల్లో ఎలా వ్యర్థంగా సినిమాల చూస్తూ గడపదలిచాను, కానీ భక్తి గల నాన్న క్రైస్తవులు నిర్వహించే క్యాంపుకు వెళ్లాలన్నారు. నాకు కొద్దిగా ఆశ కల్గింది. అమ్మాయిలు ఉంటారని ఆశించాను. నేను భోజనం కొరకు, తప్పులు పట్టుటకు మీటింగుకు వచ్చేవారుంటారు. భక్తిని కనపరుచు కొనుటకు వెళ్తారా? నాకు నా తల్లి వేయి రూపాయిలు ఇస్తానని ముందు క్యాంపుకు వెళ్ళు తర్వాత నీఇష్టం అన్నది. ఇక అడవిలో క్యాంపులో పాటలు పాడించేవారని నాన్న చెప్పాడు. గాని వారు పని చేయించేవారు. చర్చి బిల్డింగు కట్టించు పనిలో నిమగ్నమైయ్యాను. సినిమాకి వెళ్ళాలని ఆశించాను. కూరగాయలు తేవాలని సిటీకి వెళ్లాలని ఎవరైనా వస్తారా అన్నారు. నేను వస్తానన్నాను. దారిలో లారీ ఎదురైయ్యింది. ఆ ఆపాయకరమైన స్థితిలో "యేసయ్య నన్ను కాపాడు అని అప్రయత్నంగా పిలిచాను. దేవుడే రక్షించిననూ మరణ భయము నన్ను తీవ్రంగా ఆవరించింది.

నాతో కూరగాయలు కొనుటకు వచ్చిన యవ్వనస్థులంతా స్తుతి గీతాలు పాడసాగారు. ఆనందంతో పాడుట నాకు ఆశ్చర్యం కల్గించింది. మీకు భయం లేదా అన్నాను. లేదు ఎందుకంటే మరణిస్తే ప్రభువు చెంత ఉంటాము కదా! అన్నారు. కళ్ళు మూసుకొని ఉన్నాను. భయంతో ఉండగా మీవలె ధైర్యంతో ఉండు మార్గం చెప్పగలరా? అని అడిగాను. వారు సువార్త బోధించారు. నా హృదయాన్ని వాక్యము తాకింది. రక్షణానందం ఇచ్చారు. నేను నా బిడ్డలతో నాగతం చెప్పేవాడిని. మనుషులు వెలివేసినపుడు, హీనంగా చూడగా, పెంట కుప్పల మీదనున్న మన తరల్ని దేవుడు లేపాడు. అందరము పాపులమే. మనలను మనము రక్షించుకోలేము. క్రీస్తు రక్తం రక్షిస్తుంది. చదువురాకపోయినా స్వార్థము, అబద్ధాలు బాల్యము నుండి ప్రతివారికి సహజంగా వస్తుంది. చిన్నపుడు పాట జానీ జానీ ఎస్ పప్పా చక్కర ఉందా ? లేదన్నాడు. నోరు తెరువు అబద్ధాలాడుతున్నావా? అనగానే తప్పు సరి చేసుకొని సారీ అనాల్సింది.

పాపం కప్పుకొనక ఒప్పుకొని విడిచి పెట్టాలి నీ నడక పడక ఎవరూ చూడక పోవచ్చు దేవుడు గమనిస్తాడని గ్రహించాలి. మన పాపస్థితిని ఎవరూ కాపాడలేరు. నిత్య నరకమునకు అర్హులము. మన పాపము మనలను పట్టుకొంటుంది జాగ్రత్తగా జీవించాలి. జగత్తులో ఊబి నుండి తీసి బండపై అడుగులు స్థిరపర్చగలడు. పాపంతో ఆటలాడరాదు. పాపం మజా ఇస్తుంది తర్వాత శిక్ష ఇస్తుంది. ఒక వ్యక్తిని చాలామంది తరుముచు చంపచూడగా ఒక ఇంటిలో చేరి రక్షించండి అని ఒక పెద్ద మనిషిని ఆశ్రయించాడు. అయ్యా, చంపకండి. రక్షించగలనని మాట ఇచ్చానన్నాడు. అయ్యా అతను మీ అబ్బాయిని  చంపాడయ్యా అనగానే కన్నీరు కార్చి నేనొక తీర్పు చెప్తాను ఆగండి అని నేనే క్షమించి నా బిడ్డగా దత్తత తీసికుంటున్నాడట క్రీస్తు చేసింది అదే. మనలను బిడ్డలుగా స్వీకరించాడు. పాపపు ఊబి నుండి తీసి పరలోక భాగ్యమిచ్చు దేవుని ఆశ్రయించండి. అతి దీన స్థితిలో నా తండ్రిని రక్షించిన క్రీస్తు కుష్ఠ వ్యాధి లాభమని సాక్ష్యమిస్తూ ఆవ్యాధి ద్వారా నిజ క్రీస్తును రక్షకునిగా స్వీకరించినా నా జీవితం క్రీస్తుకు అర్పించు భాగ్యమిచ్చి ఆత్మజాలరిగా సాక్షిగా నిలిపిన క్రీస్తుకే స్తుతులు ప్రభువు అందరిని దీవించు గాక. ఆమెన్.



# 36. హిందూ సాంప్రదాయములో జన్మించిననూ సజీవుడని నిజ రక్షకుడని స్నేహితుని ద్వారా క్రీస్తుని నమ్మి సేవిస్తున్నాను.

**శ్రీనివాసులు, హైదరాబాదు**

**ఫోను 9789840343**

**"ఆయన తన పరాక్రమమును ప్రసిద్ధి చేయుటకై ఆయన తన నామమును బట్టి వారిని రక్షించెను" – కీర్తనలు 106:5**

**1. పరిచయం:**

దేవుని నామములో అందరికి శుభములు. నా జీవితంలో క్రీస్తు కలుగజేసిన మార్పులను బట్టి క్రీస్తు నమ్మదగినవాడు గొప్ప వాడని ఒక్క మాటలో చెప్పగలను. నా పేరు శ్రీనివాసులు నేను అన్య కుటుంబంలో జన్మించాను. నా తల్లిదండ్రులు విగ్రహారాధికులు పూజలు చేయు వారి మధ్యలో పెరిగాను. నేను క్రైస్తవ విద్యాలయంలో చదివాను. వారి మాటను బట్టి క్రీస్తు కూడా ఒక దేవుడని నమ్మాను. కాథలిక్ సాంప్రదాయంలో గురువారం చర్చికి వెళ్ళేవాడిని. క్రీస్తును క్రైస్తవులు ఆరాధిస్తారని తెలుసు. క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించలేదు.



**క్రీస్తుతో పరిచయం :**

నేను డిగ్రీ చదివే రోజుల్లో శంకర్ రెడ్డి గారు నన్ను కలిసి మాట్లాడే సమయంలో క్రైస్తవ సమావేశం మీటింగు తరువాత బిరియాని పెట్టి పాలకోవ ఇస్తారు రమ్మని పిలిచాడు. ఆ దినం కానిస్టేబుల్ వాక్య పరిచర్య చేసాడు. నాకు ఒక్క మాట కూడా అర్థం కాలేదు. పొలావు పెట్టారు, పాలకోవ ఇయ్యలేదు నిరుత్సాహం కలిగింది. శంకర్ రెడ్డిగారు మరలా పిలవకుండా ఫోనులో ఆయన నంబరు డిలీట్ చేశాను. మా ఇంట్లో అన్నయ్య త్రాగుడుకు బానియ్యాడు. మాకున్న పొలాలు కొండ ప్రాంతాలలో ఉండేవి. అడవి జంతువులు పొలాలను పాడు చేయకుండా అన్నయ్య అక్కడ పండుకునేవాడు. అన్నయ్య నిద్ర పోయేవాడు, జాగ్రత్తగా చూడనందున పందులు పంట తినిపోయేవి. నేను చదువుకుంటున్నానని నాన్న పని చెప్పేవాడు కాదు గానీ తప్పనందున నాకు పొలం పని అప్పగించాడు. నేను చదువుకుంటు పొలం పని చేయుట కష్టంగా తోచింది. డిగ్రీ ఫేలయ్యాను, మార్చి, సెప్టెంబరు నెలలో వ్రాయు సదుపాయ ముండేది. కొన్ని పరీక్షలు మార్చిలో, కొన్ని సెప్టెంబరులో వ్రాసాను. చిన్న బుడ్డి తయారు చేసుకొని దాని వెలుతురులో చదువుకునేవాడిని. నాకు ప్రోత్సాహం

ఇచ్చేవారు లేనందున చురుగ్గా పైకి రాలేకపోయాను. చివరి సంవత్సరం అన్ని పరీక్షలు వ్రాయవలసి వచ్చింది. సప్లమెంటరీ వ్రాయు అవకాశం లేదు. చాలా కష్టపడి చదివి పాసయ్యానని అబద్ధము చెప్పాను కొందరు విద్యార్థులకు ఇంగ్లీషు టైపింగు నేర్పించుటకు సెంటరు పెట్టారు. దేవుని ప్రేమను బట్టి అందులో ఉద్యోగం చేయగలిగాను. ఆ రోజుల్లో మద్రాసు వెళ్ళవలసి వచ్చింది. నాన్న గారికి ఆ ప్రాంతంలో డిగ్రీ చదివిన వారికి స్కాలర్‌షిప్‌తో యం.సి.ఎ చదువుకోవచ్చని చెప్పారు. నేను బి.ఎ. ఫెయిల్ అయ్యానని నాన్నతో చెప్పలేదు. లోపల బాధ ఉండేది. ఆరోజుల్లో క్రీస్తును నమ్మిన యువకుడు దేవుడు ఆదరిస్తాడని చెప్పాడు. నాతో చాలా చర్చించేవాడు దేవుని గుణ గణాలన్ని వర్ణించేవాడు. నేను కూడా మా దేవుళ్ళ గురించి పొగడి చెప్పేవాడిని. శివుడి, ఆంజనేయులు గురించి చెప్పగా క్రీస్తు మంచి లక్షణాల ముందు ఓడిపోతున్నాననే భావం కలిగింది. ఆ రోజుల్లో నన్ను చూడాలని మద్రాసు వచ్చారు. నేను భయంతో ఉరి వేసుకొని మరణించాలని తలంచాను ఆ రాత్రి క్రీస్తు విశ్వాసిగా ఉన్న యువకుడు అలెక్స్ నా గదికి వచ్చాడు. తీవ్ర నిరాశలో ఉన్న నన్ను పలుకరించి ఆదరించాడు. నా బాధను వివరించాను నాతోపాటు ఫెయిల్ అయిన విద్యార్థులు రివాల్యుయేషన్ పెట్టుకున్నారని విన్నాను. అలెక్స్‌తో సవాలు చేశాను నేను కూడా రివాల్యుయేషన్ పెట్టుకుంటాను నేను పాసయితే మీరు నమ్మిన క్రీస్తును నమ్ముతాను లేనిచో మీ దేవుని పేరు ఎత్తవద్దు అని వాగ్ధానం చేసాను. 118 మందిలో నేనొక్కడినే పాసయ్యాను. సవాలు చేసాను గనుక ఒప్పుకున్న ప్రకారం క్రీస్తే నిజమైన దేవుడని నమ్మకము కలిగింది. నాకు ఎవరో స్నేహితుడు బైబిలు బహుమతిగా ఇచ్చాడు. 2008లో అక్టోబరు 28వ తేదిన బైబిలు తెరచి చదివాను. నాలాంటి అబద్ధికుని దేవుడు క్షమిస్తాడని తెలుసుకొని నా పాపాలన్నీ దేవుని ముందు ఒప్పుకొని పశ్చాత్తాప పడ్డాను. ఎంతో వింత శాంతి, చెప్పనశక్యము గానీ సంతోషం నాలో నిలిచాయి

ఎన్నో దేవుతలను పూజించినపుడు దొరకని నెమ్మది క్రీస్తు ఇచ్చారు. మీ పాపములు రక్తము వలె ఎర్రని వైననూ హిమమువలె తెల్లనివగును. నా మాట వినిన యెడల భూమి యొక్క మంచి పదార్థములను భుజింతురు. నా సందేహాలన్ని వాక్యం ద్వారా తీర్చుకున్నాను. క్రీస్తును నమ్మిన తరువాత ఆరాధించే మందిరానికి వెళ్ళాను. మా తల్లిదండ్రులు చాలా కోపపడ్డారు ప్రార్థించుట, బైబిలు చదువుట సహించేవారు కాదు చాలా వ్యతిరేకించారు. నేను భోజనం చేసే సమయంలో నా పళ్లెములో ఉమ్మి వేసేవారు అలాగే సహించి ప్రార్థన చేసుకొని తినేవాడిని. మేము వేసిన పంటకు నష్టము వచ్చింది. ప్రభువు నాతో వాక్యం ద్వారా నా ప్రార్థనలకు జవాబు ఇచ్చేవాడు.



ఇదిగో నేనొక నూతనక్రియ చేయుచున్నాను ఇప్పుడే అది మొలుచును మీరు దాని నాలోచింపరా? నేను అరణ్యములో త్రోవ కలుగజేయుచున్నాను ఎడారిలో నదులు పారజేయుచున్నాను. నేను ఏర్పరచుకొనిన ప్రజలు త్రాగుటకు అరణ్య ములో నీళ్ళు పుట్టించుచున్నాను ఎడారిలో నదులు కలుగజేయుచున్నాను

**యెషయా 43:19**

పంట కొరకు శ్రద్ధగా ఉన్నప్పుడు కొందరు విమర్శించారు, వాక్యం ఆధారంగా ప్రార్ధన చేసాను, నీపంటకు దేవుడు ఎందుకు నష్టం కలిగించాడని అడిగారు తరువాత పంట మొలకెత్తింది. మా ఊరిలో బైబిలును చేతబట్టి క్రీస్తును వెంబడించినది నేను ఒక్కడినే, పంట పండినపుడు తల్లిదండ్రులు సంతోషించి నా నమ్మకాలకు అడ్డు తొలగారు. నేను దేవుని సేవ చేయాలని పిలుపును గ్రహించాను అదెలా సాధ్యమని ప్రార్థించ సాగాను.

ఒకసారి కలలో బంగారు పుస్తకంలో బైబిలు వాక్యాలు పెన్నుతో వ్రాయుట చూచాను. అవి నాకు గుర్తున్నాయి.

నిర్గమ 18:19 కాబట్టి నా మాట వినుము. నేను నీకొక ఆలోచన చెప్పెదను. దేవుడు నీకు తోడైయుండును, ప్రజల పక్షమున నీవు దేవుని సముఖమందు ఉండి వారి వ్యాజ్యెములను దేవుని యొద్దకు తేవలెను.

ఆది 20:5 అతడు ప్రవక్త, అతడు నీ కొరకు ప్రార్థనచేయును

అపో 3:22 మోషే యిట్లనెనుప్రభువైన దేవుడు నావంటి యొక ప్రవక్తను మీ సహోదరులలో నుండి మీకొరకు పుట్టించును, ఆయన మీతో ఏమి చెప్పినను అన్ని విషయములలో మీరాయన మాట వినవలెను.

నేను ప్రార్థన చేయగా నేను నీకు తోడైయుందును నీవు నడువవలసిన మార్గం చూపగలనని తెలిపారు. క్రీస్తును దేవుడు లేపాడు అందుకు మేము సాక్షులము సాక్షిగా జీవించుట అనగా క్రీస్తు మరణ పునరుత్థానమును గురించి సాక్ష్యం చెప్పుట అని గ్రహించాను.

అనేక వాక్యాల ద్వారా బలపర్చారు. కొందరు బుద్ధిహీనులు నశించు జంతువులను పోలియున్నారు. దేవునికి నన్ను సమర్పించుకున్నాను. ఎందరో యవ్వనస్థులకు మాదిరిగా ఉన్నాను.

**వివాహ విషయాలు ప్రార్థన చేయుట :** దేవుని చిత్తానుసారమైన వ్యక్తి నాకు భార్యగా రావాలని 4 సంవత్సరాలు ప్రార్థనలో గడిపాను. నేను వెళ్ళే మందిరములో అనురాధగారు పరిచయమయ్యారు. ఆమె ద్వారా సంబంధం వచ్చింది. ఆది 33:11 నేను నీ యొద్దకు తీసుకొచ్చిన కానుకను చిత్తగించి పుచ్చుకొనుము ఆ మాటను బట్టి ఆ అమ్మాయిని చూడగా శరీరపరంగా నచ్చలేదు కానీ దేవుడు నన్ను గద్దించాడు.

సామెతలు 31:30 అందము మోసకరం సౌందర్యము వ్యర్థము. మాట ద్వారా మాట్లాడారు. దేవుని మాటకు లోబడ్డాను.

యిర్మియా 32:8 ఈ భూమిని వెల ఇచ్చి కొనుము అని మాట్లాడారు.

మరలా ప్రార్థన చేయగా విడిపించగలవాడవు నీవే వెల ఇచ్చి కొనుముఅని మాట్లాడారు. దేవుని చిత్తముకు లోబడ్డాను.

హగ్గయి 8:4 ధైర్యం తెచ్చుకొని నీ పనిని జరిగించుము అన్నారు.

మా తల్లిదండ్రులతో సంప్రదించగా నాకు కాబోయే భార్య మా భాష, కులం కానందున సమ్మతింపలేదు. ఆ స్థితిలో నా ఉద్యోగములో సంతోషం లేదు. రిజైన్ చేయాల్సి వచ్చింది. దేవుని నమ్మిన విశ్వాసి కంపెనీ పెట్టగా అందులో చేరాను. 8 నెలలు జీతం ఇయ్యలేదు, 18 నెలలు వివిధ ఇంటర్వ్యూలకు హాజరయ్యాను ఫలితం లేదు నా భార్యను పోషించాలి, ఈ సమయంలో వేదికను ఎక్కి ఏమి బోధించగలను, నా భార్య ఇంజనీరుగా విద్యనభ్యసించింది. భక్తి గల స్త్రీ ఇద్దరము కలిసి 27 రోజులు ఉపవాస ప్రార్థనలు చేశాము. దేవుని సవాలు చేసి గిద్యోను వలె గుర్తు అడిగాను నాకు ఇద్దరు అమ్మాయిలను దేవుడు ఇచ్చారు పెద్ద పాప పుట్టిన రోజు నాటికి నాకు ఉద్యోగం రావాలని ప్రార్థించాను నా ప్రార్థన ఆలకించిన దేవుడు ఆ సమయానికి ఉ ద్యోగం దయచేశాడు. బొంబాయిలో ఉద్యోగంలో చేరి చాలా నమ్మకంగా ప్రాజెక్టు మేనేజరుగా పదవి స్వీకరించాను ఆర్థికంగా మేలు పొందాక నా భార్యతో ప్రభువు మాట్లాడారు సంపూర్ణ సేవకు సమర్పించుకోమన్నారు. నేను నా భార్య ఉద్యోగం చేస్తూ యవ్వనస్తుల మధ్య ఘనంగా ఇంటింటికి వెళ్ళి సువార్త బోధిస్తూ సంఘంగా సమకూర్చి ఆరాధనలను నిర్వహిస్తూ ప్రభువును సేవిస్తున్నాము. దేవుడు తన పనిచర్యలో వాడుకొని ఆశీర్వదించారు. అనేకులు రక్షించబడుటకు పాత్రలుగా వాడుకున్నాడు. మా పరిచర్య కొరకు ప్రార్థన చేయండి. ఆమెన్ !



## 37. ఇష్ట దేవునిగా శివుని ఆరాధించు హిందువుగా నుండగా క్రీస్తు ప్రేమ నన్ను ఆకర్షించింది, నా భార్య విశ్వాసి ప్రార్థనలు నాలో సత్యాన్వేషణ ద్వారా క్రీస్తును నమ్మి వెంబడిస్తున్నాను .

బ్రదర్ వెస్లీ, కాకినాడ

ఫోన్ : 9010446420

**"యేసు క్రీస్తు అందరికి ప్రభువు" – అపొ. 10:36**

**పరిచయము :**

ప్రభువుకి స్తుతి కలుగుగాక. హిందువులుగా జీవిస్తూ శివుడిని ప్రేమించే వారము. నాకు పూజలు ఇష్టము. దేవుని నమ్మిన తరువాత నా పేరు వెస్లీగా మార్చుకున్నాను. రోజు 4 గం॥ ఉదయాన్నే శివాలయంలో



ఆరాధించే వాడిని. శ్లోకాలన్నీ వచ్చేవి పూజారి మంత్రాలు నాచే చదివించేవాడు. ఏ వూరు వెళ్లిన శివ దర్శనం చేసే వాడిని. 1986లో అయ్యప్పమాల వేసుకున్నాను. నన్ను కూడా పూజించే వారు. మీరు భక్తి పరులని పొగిడేవారు. అడవిప్రాంతము నడిచివెళ్లాను. స్టువర్ట్ పురము సుధాకర్ గారి సాక్షము కేసెట్లులో విన్నాను. వీరంతా మత ప్రచారం చేస్తున్నారని తలంచాను. యేసు మతంలోకి రాలేము. 1990లో సుధాకర్ గారు దేవునివాక్యం సాక్షం చెప్పారు. నా హృదయానికి తగిలింది. ఏదో పనికి వెళ్తూ ఆవాక్యం వైపువచ్చి ఆగాను.

కొన్ని వేలమంది మధ్య గజ దొంగ మారిన వైనము అబద్ధం కాదు అంటే క్రూర వ్యక్తిని మార్చాడా అని ఆలోచించాను. యేసును నమ్మితే లాభనష్టాలు ఆలోచించాను. మాముక్కోటి దేవతల మాట ఏమి అని ఆలోచించసాగాను. ఒక పెద్దాయన గురుమూర్తి గారు దేవుని నమ్మి మోషేగా పేరు మార్చుకొని ఈ రెండు మతాల తేడా వివరించారు. నాలో కుతూహలం పెరిగింది. 1991లో నాకు పెండ్లయింది. నా భార్య 1992 లో కాపురంలో క్రీస్తును నమ్మినట్లు గ్రహించి ఆయన్ను

నీవు నమ్ముకో, నేను నా నమ్మకంలో ఉంటానన్నాను కానీ నాకు యేసును నమ్ముట ఇష్టమైంది ప్రార్థించుట ఆరంభించాను. 1998లో నీటి బాప్తిస్మం తీసుకోవాలనుకున్నాను. తండ్రి కుమార పరిశుద్ధాత్మ గూర్చి మరొక పాస్టర్ వివరించారు. తర్వాత 2000 సంవత్సరములో నీటి బాప్తిస్మం తీసుకొన్నాను. నా విశ్వాసాన్ని నిలబెట్టుకొని కుటుంబంలో దేవుని సేవిస్తు సాక్షిగా జీవిస్తున్నాను. దేవునికే మహిమ కలుగుగాక.

### శ్రీ బాలయ్యగారు

**పరిచయము :** ప్రభునామముకే మహిమ కలుగుగాక. నా విద్య బాల్యము కాకినాడ పోతుల చెరువు. హిందూ నేపథ్య కుటుంబము. గొప్పగా పూజలు చేయలేదు. అంబేద్కరును గౌరవించేవారు. నాన్నగారు ఆయన ఆదర్శాలు పాటించేవారు. నేను డిప్లొమా చేశాను. ఎన్.సి.సి లో అవార్డు వచ్చింది. కానీ నా స్నేహితుడిని క్యాంపుకు పంపారు. వారు అన్ని రంగాల్లో  పలుకుబడిగల కుటుంబము, నేను షెడ్యూల్ కులస్తుడనైనందున నన్ను అదుకోలేదు. అంబేద్కర్ గారి పక్షంగా  నాన్నకు అణగారిన కుటుంబాలు పైకి రావాలని రాజకీయాలలోకి వచ్చి విప్లవం తేవాలని ఆశయం ఉండేది. నా వివాహము అంబెద్కర్ పద్దతిలో జరిగింది. పాడేరు వెళ్లి అక్కడే కుటుంబంతో ఉండి కాంట్రాక్టర్‌గా చేసేవాడిని. 27 సంవత్సరాల వయసులో ముగ్గురు బిడ్డలతో గడిపే వాడిని. మా నాన్నగారి పేరు వన్యసాహెబ్ మేనత్త తర్వాత పిల్లలు లేరు. అక్కడ వాలియా బాబా బట్టలు లేకుండా పూజలో ఉండేవాడు. నాన్నమ్మ చెప్పిన కథ ఏమనగా బిడ్డలకోసం వచ్చారని దీవించగా నాన్న పుట్టారట. మానాన్న తాత పేరు వాలియాబాబా నాన్నకు పెట్టారు.

కాకినాడ జగన్నాథ పురంలో నాన్న ముస్లిం పేరుతో అమ్మ క్రైస్తవురాలు 1983లో ఒక సువార్తికురాలు నాయుళ్ళ కులంనుండి. క్రీస్తును నమ్మి అవిరామంగా సువార్త బోధించేది. ఆమె ప్రార్ధన ఫలితంగా మేమంతా రక్షణ పొందాము. నాన్న కూడా క్రీస్తును నమ్మారు. మేము క్రైస్తవులము కాదు. సీయోను ప్రార్ధన మందిరంలో కేరళ పాస్టర్ గారు ప్రవచనం చెప్పిన రీతిగా నా దగ్గరకు వచ్చి నేను సేవకుడవుతానని ప్రవచించారు. ఇద్దరు పాస్టర్లు ఒకే మాట చెప్పారు. ఆగస్టు 21 రోజున నాచెల్లి ఉత్తరం వ్రాసింది "మత్తయి గారి ప్రవచనంలో పెద్ద కుమారుడు మరణానికి సిద్ధంగా ఉన్నాడని చెప్పారన్నది.



మా లెక్చరర్ రమా దేవిగారి తమ్ముడు స్కూటర్లో ప్రయణమయ్యే సమయంలో కొన్ని గొడవల వల్ల మమ్ములను గాయపర్చుటకు సిద్ధమయ్యారు పోలీసులు ఫైరింగు చేయవలసి వచ్చింది. నేను తప్పించబడ్డాను. పాడేరులో ఒక చర్చి విశ్వాసి మరొక విశ్వాసితో సంబంధాలు ఉండరాదు అనే నియమముండేది. నాకు యెహోషువ అనే స్నేహితుడు సీయోను ప్రార్ధన మందిరంలో ఆల్బర్టు గారు నాకు నీటి బాప్తిస్మం ఇచ్చారు. నేను నా భార్య రోజు కుటుంబంగా ప్రార్ధించుకొనేవారం. దర్శనంలో డబ్బు కన్పించగా నాకు వద్దు అని దేవునిసన్నిధి కావాలన్నాను. నా దర్శనంలో దేవుడు "నానామ మహిమార్థము నీవు నా సేవ చేయాలి నీవు ప్రవక్త వగుదువు అన్నారు. గతంలో ఇద్దరు పాస్టర్లు చెప్పిన ప్రవచనం క్రీస్తు దర్శనంలో స్పష్టంగా అదేమాట చెప్పారు.

క్రీస్తు స్వయంగా నిజ మార్గం చూపారు. 1993లో నీటి బాప్తిస్మం అయిన వెంటనే వాక్యం విన్నాను. ఆయన బోధ ఆశ్చర్యపరిచింది. సంపూర్ణులుగా మారాలని తలంచాను. రోజు క్యాసెట్ రికార్డు చేస్తూ హైందవ విశ్వాసం ముస్లిం విశ్వాసం తేడాలు ఆయన పాదాల వద్ద చాల నేర్చుకున్నాను. పౌలు గమలీయేలు గారి దగ్గర నేర్చుకున్న రీతిగా భక్తి నేర్చుకున్నాను. దైవ సేవ సామాజిక సేవ కొనసాగిస్తున్నాను. కొందరి భక్తుల పుస్తకాలు చదివాను ఆత్మీయంగా బలపడ్డాను. నన్ను అన్నయ అని పిలిస్తే ఆనందిస్తాను. ఒక భక్తుని సందేశాలు క్యాసెట్ రికార్డు చేయు పరిచర్య చేస్తూ దేవుని దగ్గర ఆ భక్తి విధేయత నేర్చుకున్నాను.

బాలయోగి గారు పెదనాన్న గారి అల్లుడు నాకు పరిచయస్తులు. నాకు ఇద్దరు అబ్బాయిలు ఒక అమ్మాయి. బాబుకు పెండ్లయింది హైదరాబాదులో ఉంటున్నాడు. పాప లండన్‌లో నివసిస్తుంది. చిన్న బాబు బి.ఎ చదివాడు అమ్మ, తమ్ముడు, చెల్లి మాస్వంత ఇంట్లో ఉంటున్నారు. అందరూ క్రీస్తు ప్రేమలో ఉన్నారు. డబ్బులు ఆశించక దైవసేవకుని పరిచర్యలో కొనసాగుచున్నాను. క్రీస్తు తెలియని జీవితంలో నున్నను భక్తుల జీవితాలను వినుట ద్వారా వారి ప్రసంగాలు కూడా నా జీవితాన్ని ప్రభావితం చేయుట వల్ల నా జీవితాన్ని మార్చుకున్నాను. నాకు క్రైస్తవ విశ్వాసి భార్యగా లభించుట కూడా దేవుని చిత్తం అని గ్రహించి దేవుని స్తుతిస్తున్నాను. యేసుతో నూతన జీవితంలో సోదరుడు భాను ప్రకాష్ గారు ఇంటర్వ్యూ ద్వారా నా సాక్ష్యం మీకు వివరించే ధన్యత కై దేవుని స్తుతిస్తూ మీ రక్షణకై ప్రార్థిస్తున్నాను ఆమెన్.

## 38. క్రీస్తు తెలియని కుటుంబంలో పుట్టినను క్రీస్తు నా తల్లిని దర్శించగా ఆమె విశ్వాసం ద్వారా రక్షింపబడి క్రీస్తుకు సాక్షిగా క్రీస్తు తెలియని వారికై ఆత్మజాలరిగా నన్ను స్థిరపరిచారు.

**శ్రీ యేసుదాసు, కాకినాడ**

**ఫోన్ : 9010446420**

**"యెహోవానగు నేనే సమస్తమును జరిగించువాడను" - యెషయా 44:24**

**పరిచయము :**



స్వీయపరిచయము : ప్రభువునకు స్తుతికల్గుగాక. నా పేరు ఈశ్వర రావు. విశాఖ జిల్లా సమచింత గ్రామము. మా తల్లిదండ్రులకు 8 మంది సంతానంలో నేను ఆఖరివాడిని. సనాతన హిందూ కుటుంబంలో పెరిగాను. నా పేరు ఈశ్వర రావు అని పెట్టుటలో ఆశయమేమనగా నాన్న గారు కార్పెంటర్‌గా పని చేసేవారు. విగ్రహాలు తయారు చేసేవారు. గౌరీ దేవిని తయారుచేయు సమయంలో నేను పుట్టాను.

మేము మా పూర్వికులు క్రైస్తవులు కారు. అందరు విగ్రహారాధికులవలె మేము వున్నాము. కొన్ని కారణాల వల్ల క్రీస్తును విశ్వసించాము. మొదటిగా క్రీస్తు తెలియని మాకు బహు విషాదం కల్గింది. నాకు బాల్యంలో 10 నెలల వయసులో నాన్న వ్యాధి వల్ల ఎన్నో ప్రయత్నాలు చేసి డబ్బు ఖర్చు పెట్టినాము అయినా మరణించారు. అమ్మకు ఏమీ తెలియని స్థితిలో తన ఇల్లు చేరింది. మా పిన్ని భర్తను కోల్పోయిన అమ్మమ్మను చేరగా మా ఉనికి ఇష్టపడలేదు. తల్లి చాల దుఃఖంతో మమ్ములను ఇంటి పేరున్న బంధువును ఆశ్రయించాము. భారంతో, సొమ్మసిల్లిన వేళలో అమ్మకొక దర్శనము కల్గింది. తెల్లని అంగి ధరించిన వ్యక్తి అమ్మను చేరి "భయపడకమ్మా, మరణించు ఆలోచన వద్దు. నేను నీకున్నాను అని ఆమెను నడిపించుకుని తీసుకొని వెళ్లి చర్చిలో కూర్చుండ బెట్టారంట.



ఆయన యేసు అని ఇల్లు ఇచ్చి ఆదరించిన వ్యక్తి క్రీస్తును నమ్మిన విశ్వాసి గనుక అమ్మతో ఆయన క్రీస్తు రక్షకుడు అని తెల్పారు. అమ్మతో పాటు చర్చికి వెళ్ళుట ఆరంభించాను. క్రీస్తు గురించి, ఆయన సిలువ త్యాగము, యజ్ఞము గూర్చి చాల స్పష్టంగా తెలియ జేశారు. నేను ఆ మాటలు విని చాల చిన్న వయసులో క్రీస్తు ప్రేమ దిక్కు లేని నా కుటుంబానికి ఆధారాన్నిచ్చారు. అమ్మను ఆ క్రీస్తు దర్శించి, దీనదశలో కనికరించారు. చావుదారిలో నున్న మమ్మును రక్షించి జీవములోనికి నడిపించారు. ఆరీతిగా ప్రభువును ఆశ్రయించాను. నేడు 2005 సంవత్సరములో ఒక దైవజనుడు ఆత్మీయంగా నడిపించారు. ఏజెన్సీ ప్రాంతంలో సేవను కొనసాగిస్తున్నాను. 10వ తరగతి తర్వాత ఐ.టి.ఐ కోర్సు చదివి కులవృత్తిగా కార్పెంటర్ పని అన్న నేను ఆరంభించాము.

రక్షణ తర్వాత పరిశుద్ధాత్మ అభిషేకంకై కనిపెట్టాను. 3 రోజులు ఉపవాసంతో నుండగా పరిశుద్ధాత్మతో నింపారు. దేవుని సేవ చేయాలన్న తపనతో నుండేవాడిని. 2002 సంవత్సరం ఒంటరిగా 7 రోజులు ప్రార్థించాను. సేవలో అవసరమున్న చోట చేయాలనీ ఆశతో ఎక్కడ సేవకులు గాని చర్చిగాని లేక ఎన్నడూ దున్నని బీడు భూములు దున్నాలన్నా వాగ్ధానము నన్ను ప్రోత్సహించింది. మాంత్రిక శక్తి ప్రభావము ఉంటుందని చాలామంది నిరుత్సాహపర్చినను, ఆటంకాలు ఎదురైనా కొందరు ప్రోత్సహించగా 6 మంది తో కలిసి కేవలము మాటలుకాక అందరికి అవసరమైన వనరులు అందిస్తూ ఆహారము వస్త్రాలు అందించేవారము.

అగాపే ఏజెన్సీ ద్వారా ఆయా ప్రాంతాలలో దేవుని కృపచే నడిపిస్తున్నారు. సాధారణంగా ప్రయాణించే వేళల్లో విష జ్వరాలు రాక తప్పదు ప్రాణాలకు తెగించి ఏజెన్సీ సువార్తలో ఎన్నోసార్లు జ్వర తీవ్రతతో అందరము బాధపడ్డాము. నా సేవలో 10 సార్లు మలేరియా 11 సార్లు టైఫాయిడ్, డెంగ్యూ ఫీవర్ కూడా సంభవించింది. ఎంతోమందిమి బాధపడ్డాము. ఫుడ్ విషపూరితంగా ఉండి కూడా బాధపడ్డాము. మరణకరమైన స్థితి, లివర్ డామేజ్ అయినను దేవుని సేవ చేయాలనీ తెగించి పని చేసాము. ఎందరో మిషనరీలు సుఖ జీవితం వదులుకొని సేవచేసిన స్ఫూర్తి ధైర్యం ఇచ్చింది. అనేకుల భక్తుల జీవిత చరిత్రలు నన్ను ప్రభావితం చేసాయి. నేను జీతాలు లేకుండా సేవ చేస్తున్నాను.

అనేకులు నాదగ్గర దేవుని సత్యాన్ని నేర్చుకుంటున్నారు.వారి సంపదలో కొంత చందా రూపంలో నా కందించుటను బట్టి పోషింపబడుచున్నాను. కనీసం 100 గ్రామాల్లో పరిచర్య కొనసాగిస్తున్నాము. అనేకుల ప్రార్ధన సహకారం వలన మా సేవ కొనసాగిస్తూ పైన దేవుడున్నాడు. ధైర్యంగా సేవ కొనసాగించడానికి దేవుడి సహవాసం మమ్ములను ధైర్యపరుస్తూనే ఉంది. ఇదంతా నా స్వంత కృషి కాదు. దేవునికే మహిమ కలుగుగాక. మొండితనం తెగింపుకు భక్తుల జీవితాల ద్వారా స్ఫూర్తి పొందాను. దేవుని గూర్చి నేర్పిన పెద్దలైన విశ్వాసులను గౌరవిస్తూనే ఉంటాను.

దేవుని ప్రణాళిక కలిగిన పెద్దలను అనుసరిస్తున్నాము. మా సేవను గూర్చి ప్రార్ధించండి.

ప్రభువు కృప మన అందరితో ఉండుగాక ఆమెన్.



## 39. నామకార్థ విశ్వాసములో చాల కాలముగా గడిపి విద్యాభ్యాసము, వివాహము మొదలగు కార్యక్రమాల్లో పతనమైననూ ఉన్నతంగా నా కుటుంబాన్ని దీవించి స్థిరపర్చారు. ఆపదలో ఆదుకొని స్వస్థతనిచ్చారు. ఆయన సేవ చేయుటకు నిశ్చయించారు. దేవునికే స్తుతి కల్గుగాక.

శ్రీమతి రోజ్ విజయ నెల్సన్ జాలా,
సెయింట్ లూథరన్ చర్చి, ఈస్ట్ పేరీష్
ఫోన్ : 984904018

**"మహోన్నతుడైన దేవుడు నా యెడల చేసిన అద్భుతములను సూచక క్రియలను నీకు తెలియజేయుటకు నాకు మనస్సు కలిగెను" – దానియేలు 4:2**

**పరిచయము :**

ప్రభువు దివ్య నామములో మీకు నా శుభములు. నా పేరు రోజ్ విజయనెల్సన్. నా బాల్యమంతా మంచి సాంప్రదాయం గల క్రైస్తవ కుటుంబములో గడిచింది. మాది నంద్యాల ప్రాంతము. మా తాతగారు బిషప్‌గా ఎస్.పి.జి. చర్చిలో పని చేసారు. మా నాన్నగారు మంచి పేరున్న హెడ్ మాస్టరుగా నుండేవారు. నా తల్లి సుశీలగారిది తమిళనాడు తిరునల్వేలి ప్రాంతమునకు చెందినవారు. నేను తమిళనాడు



చిదంబరములో జన్మించాను. అమ్మ తమిళ ప్రాంతంలోని విద్యాభ్యాసం కావించారు. భక్తిగల వాతావరణములోనే నా బాల్యం గడిచింది. మా నాన్న, అమ్మగార్లతో విజయవాడలోనే స్థిరపడ్డాము. నేను నాతోబుట్టువులతో ఒకే తమ్ముడితో విద్యాభ్యాసమంతా విజయవాడలో జరిగింది. నేను ఉపాధ్యాయ విద్యలో ఒక హిందువులు నిర్వహించే ప్రైవేటు స్కూలులో ఉపాధ్యాయులుగా పని చేస్తూ ఒక విభాగానికి హెడ్ మిస్ట్రెస్‌గా పదవీ విరమణ పొందాను. యుక్త వయస్సులో మంచి క్రైస్తవునిగా లూథరన్ భక్తితోనున్న ఎమ్. ఎ.లెక్చరరుగా స్థానిక కాలేజీలో ఇంగ్లీషు విభాగంలో పని చేయు జాలా నెల్సన్ గారితో నా వివాహము జరిగింది. అందమైన ఐదుమంది కుమార్తెలకు జన్మనిచ్చాము. దేవుని చిత్తములో వారిని ఉన్నత

విద్యాభ్యాసము చేయించు ధన్యతనిచ్చి భక్తిగల అల్లుళ్ళను దేవుడే నిర్ణయించగా ముగ్గురమ్మాయిలు అమెరికాలో కుటుంబాలతో స్థిరపడ్డారు. యిద్దరు కుమార్తెలు కుటుంబాలతో మాకు దగ్గరలో నుంటూ వృద్ధాప్యంలో అండగా నుంటున్నారు. మేము స్థానిక ఈస్టు పేరిష్ సంఘ అభివృద్ధిలో కీలక పాత్ర వహించేవారం. నా భర్త నెల్సన్‌గారు కమిటీ చైర్‌మెన్‌గా చాల కాలము పదవిలో నుండి అతి పెద్ద దేవాలయ నిర్మాణానికి అఖండ కృషి చేసి అందమైన చర్చిని నిర్మించు కృపనిచ్చారు. స్థానిక సంఘస్తుల గౌరవాన్ని యిద్దరము పొందాము. నేను స్త్రీల సమాజాభివృద్ధికి తోడ్పడుచూ గేయరచనలు చేస్తూ, స్త్రీల సమాజము స్పీకర్లను పిలిపించి ఆత్మీయ అభివృద్ధికి సహకరించేదానను. నాటికలు ప్రదర్శన తదితర కార్యక్రమాల నిర్వహణలో ప్రధాన పాత్ర యిద్దరమూ తీసికోగల్గాము. యిటీవల నా భర్త వృద్ధాప్యంలో నీరసస్థితిలో ఏనభై ఏళ్ళు నిండిన తర్వాత బలహీనత కారణంగా ప్రభువు సన్నిధి చేరారు. ఒంటరిగా నేను ప్రభువు సేవలో లీనమయ్యాను. స్థానికంగా పని చేసిన స్కూలులో వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ అందరి గౌరవముతో పదవి విరమణ తర్వాత సంఘ సేవలో పూర్తిగా నిమగ్నమయ్యాను.

నాకు మనమ సంతతి పదిమందిలో నలుగురు వైద్య వృత్తిలో డాక్టరులయ్యారు. మిగిలిన వారు ఐ.టి చదువులోనున్నారు. నా జీవితంలో యిటీవల నాకు సంబంధించి అనారోగ్య పరిస్థితిలో ప్రభువు నాకు అద్భుత స్వస్థతనిచ్చి కాపాడిన వైనము ఈ సాక్ష్యము ద్వారా వివరించాలని దేవుని ప్రేరణతో వ్రాస్తున్నాను. నా బాల్య స్నేహితురాలు శ్రీమతి గ్రేస్ విజయ గత 58 సంవత్సరాలుగా ఏ మాత్రమూ నిర్లక్ష్యము చేయని స్నేహాన్ని నాకందించి అవసరాల్లో ప్రార్థిస్తూ, ప్రార్థనావసరాలు పరస్పరము పంచుకుంటూ అన్యోన్యతతో గడుపుట దేవుని చిత్తమని యిద్దరము దేవుని స్తుతిస్తూ వుంటాము. నా భర్త ఆమె భర్త సుందరరావుగారు ఎ.సి. కాలేజీలో బి.ఎ.లో ఇంగ్లీషు స్పెషాలిటీగా తీసికొని చదువుట మాత్రమే కాదు స్థానిక కాలేజీలో విభిన్న ప్రాంతాలలో పని చేసిననూ తరచుగా కుటుంబంగా పరిచయంగా వుండుట జరిగేది. స్నేహితులను కుటుంబీకులను దేవుడు నిర్ణయిస్తారని నా నమ్మిక.

**నా జీవితములో అద్భుతముల వివరణ :**

ఎన్నిక లేని దీనురాలినైన నా పట్ల చేసిన అద్భుత వివరాలను మీకు



వివరించాలని నా ప్రగాఢ వాంఛ అయి వున్నది. నా మనుమరాలు డాక్టరు కోర్సు ముగించి వివాహము కొరకై ప్రయత్నించు సమయాన, దైవచిత్తము కనుగొనదలచి నాకు తెలిసిన భక్తి గల స్త్రీలను సంప్రతించసాగాను. మా చర్చికి సంబంధించిన కలెక్టరుగారి సతీమణి యిందిరా ప్రియ దర్శిని గారిని సంప్రతించగా, ఆమెకు సుపరిచితురాలిగా నున్న జ్యోతి అనే విశ్వాసి ప్రవచనాత్మకంగా ప్రభువు స్పష్టంగా బయలుపర్చే సత్యాలు తెలిసికోవాలని, పూనెలో సంబంధము ఉందని జ్యోతిగారితో ప్రార్థన చేసికొందామన్నారు. ఇందిరాగారి స్నేహితురాలైన జ్యోతిగారి మాటల్లో "అమ్మా మీరు మీ కుమార్తె ప్రార్థనాపరులు గనుక ఒక సంబంధముంది గాని దానికంటె ప్రాధాన్యత వహించిన సత్యాన్ని ప్రభువు చూపిస్తున్నారు. మీ శరీరములో ప్రత్యేక బలహీనత ఉంది. వెంటనే మీ ఆరోగ్యం కొరకు శ్రద్ధ తీసికొని పరీక్షలు చేయించండని మూడుసార్లు తెల్పింది. చాల భారంతో హెచ్చరించారు.

నిజానికి నాలో ఏ బలహీనత లేదు గాని బరువు కాస్త తగ్గాను. వెంటనే నా భర్త ప్రోత్సాహంతో ఎండోక్రయినాలజిస్టును దర్శించు అనగా నాగార్జున ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నాను. ఆ వైద్య ఫలితాలేమనగా నా మూత్ర పిండములలో ఒకదానిపై సిస్ట్ అనగా కణితి ఏర్పడిందనియు, అది కేన్సరుకు సంబంధించినదనియు, స్టేజి అయితే ఆరంభస్థితిలోనే ఉన్నదని తేల్చారు. ఏ కొంతకాలమైనా ఆలస్యము చేస్తే చాల ప్రమాదస్థితి ఎదుర్కొనవలసి వచ్చేది, ఎట్లనగా నీరుడులో రక్తము స్రవించుట కారంభమై ఆసిస్టును ఆపరేషన్ ద్వారా తీసివేయుటకు అసంభవమని తేల్చి చెప్పారు. ప్రెయిజ్ దలార్డ్. మరొక అద్భుతము సంభవించింది. నన్ను బ్రతికించుట స్వస్థతనీయుట సాక్షిగా నిలుపుట దేవుని ప్రణాళికగా నేను స్పష్టంగా గ్రహించి కన్నీటితో ప్రార్థించుకున్నాను.

గతంలో నేను విశ్వాసిగానే అనేక భక్తి కార్యక్రమాల్లో పాల్గొని అందరిని ఆత్మీయంగా బలపర్చే స్థితిలోనున్ననూ వ్యక్తిగతంగా నా రక్షణ స్థిరత గూర్చి తగిన అవగాహన లేదు. ఈ స్థితిలో నేను కన్నీటితో నా జీవితాన్ని పశ్చాత్తాపంతో క్షమాపణ అడిగి మరొక తీర్మానము యిస్తే స్వచ్ఛందంగా నీ సేవలో లీనమై నీ కొరకు బలమైన సాక్షిగా జీవిస్తానని స్పష్టంగా నిబంధన చేసికొన్నాను. నా హృదయ భారము తొలగింది. తెలియని ధైర్యం,నిబ్బరం కల్గింది. యింతవరకు ఆశ్చర్యంగా బ్రతికించి ప్రమాదము

తప్పించి కీమోల బారి నుండి విడిపించిన దేవుడు తప్పక సంపూర్ణ స్వస్థత నిస్తాడని నమ్మాను. ఆ సమయంలో ఫోను వచ్చింది. అపుడు లాక్‌డౌను సమయంలో వెంటనే ఆస్పత్రిలో చేరమని ఫోను రాగా వెళ్ళాను. ఒక కిడ్నిని ఆపరేషన్ ద్వారా తీసివేసి కుట్లు వేసారు. ఆ కుట్లు మానే వరకు నన్ను ఆస్పత్రిలో ఉంచలేదు. వెంటనే యింటికి వెళ్ళాలి, లాక్‌డౌన్ ప్రకటించారని బెదిరించారు. నేను అతి కష్టంగా యిల్లు చేరాను. 15 రోజుల తర్వాత మరొక డాక్టరును యింటికి పిలిపించి కుట్లు తీయించుకోగల్గాను. నేడు నేను సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తున్నాను. నేటికి 2 సంవత్సరాలయింది. నా బిడ్డలు, నా సంఘము భారంతో ప్రార్థించారు. యిటీవల అమెరికా వెళ్ళి బిడ్డలను చేరి వారు నిర్వహించే సంఘ పరిచర్యలలో పాల్గొని వారందరి ప్రేమ గౌరవాన్ని పొందాను. నా పుట్టినరోజు, నా భర్త ఒక సంవత్సరం గడిచిన మెమోరియల్ సర్వీసు క్రమము కూడా ప్రార్థనాపూర్వకంగా బిడ్డల సమక్షములో జరుపుకొని స్తుతించాను.

నేడు విజయవాడ నా స్వగృహములో ఒంటరిగా గడుపుచూ విరామ సమయమంతా దైవధ్యానంలో వాక్యం ప్రార్థన సహవాసంలో గడుపుచూ దేవునిలో ఆనందిస్తున్నాను. నన్ను మరణపు అంచుల నుండి రక్షించిన దేవునికి కృతజ్ఞతగా నా శేష జీవితము క్రీస్తు కొరకే జీవించదలిచాను గనుక నా కొరకు ప్రార్థించ మనవి. నా స్నేహితురాలు గ్రేస్ విజయ ప్రోత్సహించి నా సాక్ష్యము ప్రచురణ చేయుటకు నిర్ణయించిన రీతిని బట్టి దేవునికి ఆమెకు నా కృతజ్ఞతలు. అందరిని దేవుడు దీవించు గాక. ఆమెన్.



## 40. ప్రభువు మహాకృపను బట్టి హైందవ కుటుంబంలో జన్మించిననూ నాన్నగారు, తాతగారు క్రైస్తవ బోధలకు ప్రభావితులై ఘనమైన ప్రభు సేవను చేసారు. తరతరాల ఆశీర్వాద దీవెనలతో ప్రభువు పరిచర్యలో ఉండి దేవుని ఘనపర్చు భాగ్యమిచ్చారు

పాస్టర్ డేవిడ్ మార్కు
హనుమకొండ, బెరాక గుడ్ న్యూస్ చర్చి
**ఫోన్ : 9573948425**

**“సజీవులు సజీవులే కద నిన్ను స్తుతించుదురు. ఈ దినమున నేను సజీవుడనై నిన్ను స్తుతించుచున్నాను” – యెషయా 38:19**

**పరిచయము :**

దేవుని పరిశుద్ధ నామములో మీకు నా వందనములు. నా పేరు డేవిడ్ మార్క్. మాది తెలంగాణా రాష్ట్రములోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామము. నా తండ్రి పేరు రెవ. తిమోతి అమ్మ పేరు హేమలత.



**రక్షణ సాక్ష్యము :**

మా తాతగారు రెవ. మార్కు గారు సేవకులు. వారితో పాటు మా నాన్న గారు కూడా పరిచర్యలోనికి వచ్చి సేవను కొనసాగించారు. నేను సేవకుని కుమారున్ని అయినప్పటికి నా టీనేజ్ వయస్సులోనే స్నేహితుల ప్రభావం వల్ల పాపపు జీవితాన్ని జీవించాను. నేను పరిచర్యలో వాయిద్యాలు వాయిస్తూ సేవలో నాన్నగారితో పాటు ఉంటున్నప్పటికి నిజమైన రక్షణ అనుభవము లేకుండా ఉన్నాను. చాలమంది క్రైస్తవుల అపోహ ఏంటంటే సేవకుని పిల్లలు కాబట్టి వారు పరలోకం పోతారు అని నేను కూడా అలాగే భావిస్తూ ఉండేవాడిని. కానీ దేవుడు 2006సం.లో ఒక యవ్వనస్థుల కూడికలో దైవజనుడు వాక్యం బోధిస్తుండగా దేవుడు నేను పాపిని అను విషయమును నరకమునకు పాత్రున్ని అనే విషయమును తన ఆత్మ ద్వారా ఒప్పింపజేసాడు. అక్కడ నేను సరిగా పరిశుద్ధంగా జీవించాలి లేకుంటే నరకమునకు వెళ్తాను అనే తీర్మానముతో వచ్చాను. కానీ నాకు నేను సంపూర్ణంగా

పరిశుద్ధంగా జీవించలేను అనే విషయం త్వరలోనే అర్థం అయింది. అప్పటి నుండి నేను మా నాన్న గారిని ఒక పాపి ఎలా రక్షణ పొందుతాడు క్రియల ద్వారానా? లేక విశ్వాసం ద్వారానా? అని అడుగుతూ ఉండేవాడిని. నాన్నగారు నాకు స్పష్టంగా సిలువ సువార్తను విశ్వాసము ద్వారా రక్షణ గురించి వివరించారు. నేను పాపిని అని ఒప్పుకొని యేసుక్రీస్తు సిలువ బలియాగం మీద విశ్వాసం ఉంచాను కాని నాకు రక్షణ నిశ్చయత అనేది లేకుండెను. నేను ఇంకా నాలో పాపపు తలంపులు ఉన్నాయి కదా నేను పరలోకం వెళ్తానా ఎలా వెళ్లగలను అని నా రక్షణను గురించి అనుమానముతోనే ఉండేవాడిని. కానీ నేను స్వతహాగా బైబిల్ చదువుతూ ఉండగా రోమా పత్రిక ద్వారా దేవుడు నాకు రక్షణ నిశ్చయతను ఇచ్చాడు.

**సేవా పిలుపు :**

నేను నా సేవా పిలుపును చెప్పడానికి ముందు మా సంఘ చరిత్రను కొంత తెలుపడానికి ఇష్టపడుచున్నాను. మా తాతగారు రెవ. మాతంగి మార్కు గారు 1924లో జన్మించి, యవ్వన వయస్సులో దేవునిని ద్వేషిస్తూ సేవకుల మీదికి రాళ్ళు విసిరేవారు. కాని త్వరలోనే దేవుడు ఆయనను పట్టుకున్నాడు. రక్షణ పొందిన తరువాత 1952లో బైబిలు తర్ఫీతును ముగించుకొని 1953-1956 వరకు మిషనరీ బాబ్‌క్రో గారితో 1956-1957 వరకు బెల్‌గారితో పెద్దపల్లిలో సేవ చేసారు. తరువాత విగ్ దంపతులతో కలిసి 1959 వరకు కాటారం వస్తూ పోతు సేవ చేసారు. 1959 ఏప్రిల్ 20 కాటారంలోనే సేవ చేయాలి అని కుటుంబముతో పాటు ఇక్కడే స్థిరపడ్డారు. డేరాలో ఉంటూ, అడవి ప్రాంతంలో పెద్దపులుల సంచారం మధ్యలో కాలి నడకన తిరుగుతూ ఒక చేతితో లాంతరు భుజానికి బైబిల్ తొడుగుకొని కాటారం చుట్టూ సుమారు 60 కిలోమీటర్లు తిరుగుతూ సువార్త ప్రకటించి ఎన్నో సంఘాలు స్థాపించారు. వారి పరిచర్యను ముగించి 2012 జూన్ 3న పరలోక పిలుపు అందుకున్నారు.

మా తాతగారి సేవా ఫలితంగా అనేకులు సేవకు వచ్చారు. అందులో మా నాన్నగారు ఒకరు. తిమోతి గారు 1969లో జన్మించి 1985లో బైబిల్ తర్ఫీదు పూర్తి చేసి EHC లో అనేక సంవత్సరాలు పని చేసి అనంతరం మా తాతగారితో పాటు సంఘ పరిచర్యను కొనసాగించారు. వారు అనేక సంఘాలను స్థాపించారు.

నేను క్రీస్తులో ఎదుగుతుండగా నా 18వ ఏటనే దేవుడు నాలో వాక్యమును



బోధించాలి అను ఆశను కలిగించాడు. సేవకుని కుమారున్ని గనుక ఆ అవకాశం సులువుగానే వచ్చింది అని చెప్పాలి. ఒకరోజు ఉదయ ఆరాధనలో నేను వాక్యం చెప్తాను అని మా నాన్నగారితో అని వాక్యం 10 నిమిషాలు చెప్పాను. ఆయన మెచ్చుకుంటూనే నేను చెప్పిన తప్పులను కూడా సరిచేసారు. నాలో వాక్యము బోధించే వరము ఉన్నది అని గుర్తించి యవ్వనస్థుల కూడికలో వాక్యం చెప్పమన్నారు. అలా సంఘ పెద్దలు కూడా నాలో వరమును గుర్తించారు. వరముతోపాటు దేవుడు నాకు కూడా వ్యక్తిగతంగా సేవా సమర్పణను ఇచ్చాడు. నేను డాక్టర్‌గా ఉంటూ సేవ చేయాలి అని తీర్మానించుకున్నాను. Long Term కోచింగ్ తీసుకొని EAMCET రాసాను. MBBS సీటు రాలేదు. నిరుత్సాహపడ్డాను కానీ BHMS (Bacheolars of Homeopathic Medicine) లో BC-C లో ఆ సంవత్సరం చివరి సీటు దేవుని కృప వలన నాకు లభించింది. 2012లో BHMS మెడిసిన్ కోర్సు చదవడం ప్రారంభించాను.

ఇంతలో 2013 ఏప్రిల్8వ తారీకున మా నాన్నగారు బైక్ యాక్సిడెంట్ వలన ప్రభువు నందు నిద్రించినారు. ప్రార్థనాపూర్వకంగా 2014 ఏప్రిల్ వరకు నేను నా BHMS చేస్తూనే సంఘమును నడిపించాను. కానీ 1 కొరింథీ 1:9 ద్వారా దేవుడు నన్ను సంపూర్ణంగా సేవా పరిచర్యలోనే ఉండాలి అని పిలిచారు. ప్రార్థనాపూర్వకంగా దేవుని చిత్తము కొరకు కనిపెట్టి సేవకులు పెద్దలతో మాట్లాడి ఏది ఏమైన పిలిచిన దేవుడు నమ్మదగిన వాడు అని నమ్మి BHMS చదువుని వదిలేసి 2014 నుండి సంపూర్ణ సేవలో ఉన్నాను.

సికిందరాబాద్‌లోని Goodnews Baptist Church, Hyderabad Theological Seminary నుండి Honorary B.D. పొందుకున్నాను. అక్కడ B.D. విద్యార్థులకి బైబిల్ టీచ్ చేస్తున్నాను. కాటారం గారెపల్లి అంబట్‌పల్లి స్తంభంపల్లి సంఘములకు కాపరిగా ఉన్నాను. దేవుని కృప వల్ల ఒక అనాథ ఆశ్రమమును 2015సం. నుండి నడిపిస్తున్నాను. అలాగే Youtube లో Berachah Good News Baptist Church అనే ఛానల్స్ ద్వారా అనేకులకు బైబిల్ టీచింగ్ చేయగలుగుతున్నాను. ఇదంతా కేవలం కేవలం దేవుని అద్భుతమైన కృప వల్ల మాత్రమే. మీరు మా పరిచర్య కొరకు, మా అమ్మగారి కొరకు, నా సహోదరుని కుటుంబము కొరకు అలాగే ప్రభువు చిత్తములో నా వివాహము జరుగుట కొరకు ప్రార్థించగలరని మీకు మనవి. దేవాది దేవునికే యేసుక్రీస్తు ద్వారా యుగయుగములు మహిమ కలుగును గాక ! ఆమెన్ !

# 41. నామకార్థ క్రైస్తవుడిగా జీవించిననూ భక్తిగల తండ్రి తల్లి ప్రార్థనల ఫలితంగా పాప స్థితి గుర్తించి రక్షణ పొంది దేవుని చిత్తాన్ని వాక్యం ద్వారా గ్రహించి గొప్ప విద్యావంతుడనై చివరకు సేవలోనుంటున్నాను

**శ్రీ విక్టర్ వేదనాయకం, యూత్ ప్రేయర్ టీమ్ వార్ట్ ఆఫ్ లైఫ్,**
**కర్నూలు, మదనపల్లి**

**"శాస్త్రుల నీతి కంటెను పరిసయ్యుల నీతి కంటెను మీ నీతి అధికము కాని యెడల మీరు పరలోకములో ప్రవేశింపలేరు అని వ్రాయబడింది" – మత్తయి 5:20**

**పరిచయం :**

ప్రభువు నామములో మీకు వందనములు. ఈ సాక్ష్యము పంచుకొనే అవకాశమిచ్చిన దేవునికే స్తుతి కల్గుగాక. నా పేరు విక్టరు వేదనాయకము. నేను క్రైస్తవ కుటుంబములో జీవరాజ్, అమ్మ లలితమ్మ గారికి జన్మించాను. నాన్న ఎయిర్‌ఫోర్స్‌లో తేజ్‌పూర్‌లో పనిచేసే రోజుల్లో జన్మించాను. నేను పుట్టిన రోజులో నా తల్లి మిలట్రీ ఆస్పత్రిలో కష్టముతో జన్మనించినందున నన్ను ప్రభువుకు సమర్పించారు. దేవుడు సజీవంగా కాపాడారు. జీవించే కృపనిచ్చారు. నన్ను భయభక్తులతో పెంచారు. మందిరములో ముందు వరుసలో మోకాళ్ళ మీద ఆరాధించేవారము.



మేము నలుగురము, అమ్మ, నేను, చెల్లి, తమ్ముడు ఉత్తర భారత్‌లో జన్మించాము. మా జీవితం బాగుంటుందని తాతగారు థామస్, శారమ్మ గార్లు ఉరవ కొండలో జీవిస్తూ ఉండగా మేము అక్కడ పెరిగాము. భక్తసింగ్ గారి సహవాసంలో సహకారమిచ్చేవారు. ఆరాధన గుంటకల్ నుండి దైవజనులు వచ్చి బోధించేవారు. మందిరములో పరిచర్య ఉత్సాహంగా చేసేవారము. నా అంతరంగములో నాలో భయంకరమైన పాపస్వభావముండేది. నాకు కోపంలో గొంతు కోస్తానని తిట్టేవాడిని. నా అంతరంగంలో పాపం దాగి ఉంది. పాపంలో జన్మించామన్నది సత్యము. అల్లరిగా ఉండేవాడిని. ఒకవైపు భక్తి, వినయము కనపరుస్తూనే పాప స్వభావము నాలో దాగి వుండేది. మా పిన్ని మేము వుండేవారము. ఆరాధన మా యింటిపైన జరిగేది.



సువార్తకు టీము వచ్చినపుడు పుస్తకాలు అమ్ముట, చాపలు వేసి, ఆరాధన స్థలము శుభ్రపర్చు పనిలో యిష్టత ఉండేది.

కొన్ని గ్రామాలకు కాలినడకన వెళ్ళి దైవ పరిచర్య చేసేవాడిని. నేను చదివే స్కూలులో తెలుగులో చదవవలసి వచ్చింది. ఉపాధ్యాయులంటే చాల గౌరవము గనుక మా తాత మామ్మను బట్టి చాల ప్రేమించేవారు. నేను ఎలా ప్రవర్తించినా ఎవరూ ఏమి అనేవారు కాదు. విచ్చలవిడిగా ప్రవర్తించి యితరులను గాయపర్చినా నమ్మేవారు కారు. వ్యతిరేక స్వభావం నాలో వుండే రోజుల్లో నాన్న రిటైర్ అయ్యారు. మరొక తమ్ముడు పుట్టాడు. నాన్న, అమ్మ చాల ప్రార్థన చేసేవారు. ఆ ప్రార్థనలు పని చేసేవి చాల ప్రశాంతంగా బాల్యం గడిచింది. క్రైస్తవ కార్యక్రమాలు చేసిననూ నాలో చెడు పెరగసాగింది.

నా జీవితం వేషధారణగా కొనసాగింది. యింట్లో డబ్బులు దొంగతనం చేయుట కారంభించాను. గొప్ప దైవజనులతో పరిచయాలు ఉండేవి. వి.బి.యస్‌లో చాల చురుగ్గా పాల్గొనేవాడిని. యింట్లో భయభక్తులు కల్గి బయట జీవితంలో భక్తి కనపరిచేవాడిని. ఆటలంటే ఆసక్తి ఉండేది. ఒకసారి ఆహారం విషపూరితం వల్ల నేను అమ్మ ఆస్పత్రిలో చేరగా ప్రార్థన ద్వారా ప్రభువు రక్షించాడు. 7వ తరగతిలో మార్కులు తగ్గి పోయాయి. లెక్కలలో తక్కువ వచ్చాయి. బాధ పడ్డాను. యింట్లో తోబుట్టువులతో గొడవ పడేవాడిని. నీవు చనిపోయినా బాగుండేది అనే మాట నన్ను బాధించింది. అమ్మ నన్ను కొట్టేది, గద్దించేది. 1987వ సంవత్సరం కుటుంబ ప్రార్థన సమయంలో నాన్న నీవు సున్నము కొట్టిన సమాధి వలె వేషధారులారా పరిసయ్యులారా అనే మాట చాలసార్లు కన్పించిందని చూపించారు. నా జీవితానికి ఈ వాక్యం సరిపోయింది. ప్రభువు సూటిగా నాతో మాట్లాడారు. నాన్నతో కలిసితర్వాత మైక్‌లో సువార్త బోధించే పనిలో ఉండేవాడను. ప్రభువు నాతో మాట్లాడారు "చచ్చిన వాని వలె నీ అంతరంగ జీవితము శాస్త్రులు, పరిసయ్యుల నీతి ఉన్నది చిన్న విషయాల్లో బయటవారికి మంచి వాడనిపించుకుంటున్నావని నాన్న ఏడ్చారు.

మారుమనస్సు పొందుకున్నాను. గతంలో నా కపట జీవితము జ్ఞాపకము చేసారు. నిజముగా పశ్చాత్తాపముతో ప్రార్థించగా దేవుడు నన్ను రక్షించారు. పరమానందభరితుడనై క్రీస్తు ప్రేమలో తేలియాడాను. రక్షణ విశ్వాసికి యిచ్చే శాంతి అనుభవం ద్వారా తెలియగలదు. గతంలో టి.వి. చూసే పిచ్చి తొలగిపోయింది.

క్రైస్తవ కుటుంబంలో జన్మించినను రక్షణ అనుభవము అవసరము. క్రీస్తు దగ్గర పశ్చాత్తాపంతో చేరితే సమస్త దుర్నీతి నుండి విముక్తినిస్తాడు. నా విద్య పి.జి. కోర్సులో దేవుడు తోడుగా ఉండేవాడు. ఆదివారం చదివేవారం కాదు. గతంలో చదువు కోసం అనంతపూర్‌లో ఇంటర్ చదివే రోజుల్లో ఒక ఆంటీ చర్చి వద్దని హెచ్చరించింది. పరపక్షం వారు సిగ్గుపడునట్లు మాదిరిగా వుండాలని అమ్మ హెచ్చరించగా ఆత్మీయంగా బలపడే కృపనిచ్చారు. వాక్యంలో బలపడు అనుభవము ప్రభువు సహాయపడగా దైవప్రేమలో కొనసాగాను. బాప్తీస్మము తీసికోదలచి కనిపెట్టాను. తర్వాత హగ్గయి 2వ అధ్యాయము 4వచనము బాప్తీస్మ వాగ్దానము ధైర్యం వహించుడి పని జరిగించుడి అని వచ్చింది. తర్వాత బి.ఎ.లో చేరి హాస్టలులో నుండి ప్రతి కూడికకు హాజరయి సేవలో పాల్గొనేవాడిని. దైవజనులు, సహ విశ్వాసుల ప్రేమలో ఆనందంగా నా జీవిత యాత్ర కొనసాగించాను. నా హాస్టలులో 50 మందిని ప్రోత్సహించి దేవుని పని చేయు భారమిచ్చాడు. సాక్షిగా జీవించాలని నేర్పించాడు. మన ప్రవర్తన సరిగా ఉంటే దేవుడు వాడుకొనగలడు. ఆత్మ జాలరిగా నిలిచాను. పి.జి.లో చేరాను. ఫిజిక్స్‌లో పి.జి.లో సవ్యంగా ముగించాను. ఇ.యు. వారితో కలిసి సేవ చేయగల్గాను. వేరే కోర్సులో చేరుటకు ప్రార్థించాను. నేను ఆర్థికంగా సరిగ్గా లేనందున ఉద్యోగ ప్రయత్నం చేసాను. 1997లో జూలైలో కాలేజీలో ఉద్యోగిగా చేరాను. సంఘం ప్రోత్సాహం ధైర్యము యిచ్చారు. సంఘంతో ఎంతగా సన్నిహితంగా ఉంటే అంత ఆత్మీయంగా స్థిరపడగలము.

అనేక శోధనలు ఎదుర్కొని సహవాసంలో చాల మేలు పొందాను. బి.యిడి. కోర్సు కర్నూలులో చేరాను. స్థానికంగా సంఘ పరిచర్యలో పూర్తిగా పాల్గొన్నాను. తర్జుమా చేసే వాక్య పరిచర్యలో పాల్గొన్నాను. ఉద్యోగము ఇంటర్వ్యూకి వెళ్ళవలసి వచ్చింది. ఎక్కువ సభ్యులున్నారని ఉద్యోగం రాదని భయపడ్డాను. సాయంత్రం 4 వరకు నన్ను పిలువలేదు. చివరిగా 'వి' అనే మాట ద్వారా పిలిచారు. ప్రశ్నించారు. జవాబులిచ్చాను. 5 గంటల సమయంలో రిజల్టు చెప్పారు. దేవునిపై ఆధారపడితే మన అవసరాలన్నీ తీర్చగలడు. ప్రతి అవసరత తీర్చాడు. వాక్యం ద్వారా సూటిగా మాట్లాడేవాడు. "నిన్ను సిగ్గు పడనీయడు" అనే మాటలు అభయమిచ్చింది. నా పరిచర్యలో కొందరు రక్షణ పొందారు. కొన్ని నిరుత్సాహాలెదురయ్యాయి గాని దేవుడు ఆదరించి అవసరాలు తీర్చాడు. వివాహ విషయం ప్రార్థించగా కొన్ని జవాబులు రాలేదు. మన వాక్య భాగములోనే మాట్లాడగలడు. వాక్యం ద్వారా మాట్లాడారు. యిది దేవునికి పూర్ణాంగీకారము అనే మాట నన్ను తాకింది. ఆ సంబంధము నిశ్చయమని చెప్పారని అమ్మతో చెప్పాను. అమ్మతో మాట్లాడి అమ్మాయిని చూడమని



పోదలిచాను. పెండ్లి నిశ్చయించుకున్నాము. కట్నం తీసికోలేదు. మహిమకరంగా మా వివాహము ఘనంగా జరిగింది. మాకు ఒక పాప పుట్టింది. దేవుడు వాగ్దానమాడు జాన్‌టెండెల్ అనియు, జాన్ అనగా God is graceover Joanna అని పాపకు పేరు పెట్టాము. ఆత్మీయంగా అద్భుతంగా ప్రార్థన ద్వారా జవాబు లభించుట ఆనందం కల్గింది. ఆత్మీయ స్నేహితుల సహవాసం నిలబెట్టుకోవాలి. తర్వాత పి.హెచ్.డి. చదవాలని కోరికతో ప్రార్థించాను. నాకు గైడును చూపించారు దేవుడు ఉన్నత విద్యనిచ్చాడు. ప్రతి చోట సారుగా ఉంచాడు. నాకు ఉద్యోగం ఇంటర్వ్యూలో అవమానం కల్గింది. భోజనం దేవుడిస్తాడా ఉద్యోగమిస్తుందా? అనగా ప్రాణమిచ్చిన దేవుడే యిస్తాడనగా ఇంటర్వ్యూ వారికి కోపమొచ్చింది.

గతంలో మదనపల్లి కాలేజీలో ఆపైన అధికారులు పిలిచారు. ఇంటర్వ్యూ చేసే కాలేజీలో ఫిజిక్స్ పోస్టు నా కొరకై సిద్ధపర్చారు. కొన్ని అపజయాలు ఎదురైనా ఉన్నతమైన ఉద్యోగం ఇచ్చి దేవుని చిత్తంలో ఉన్నత స్థానమిస్తాడని దేవుడు సూటిగా మాట్లాడిన తర్వాత మందిరము వసతి ఉండే ప్రాంతం వెళ్ళదలిచాను. సీయోనులో జీవించుడి అని వాక్యం వచ్చింది. మదనపల్లెలో సీయోను మందిరము ఉందన్నారు. తర్వాత నేను వచ్చి చేరగా అరిగల్లు అనే గ్రామంలో కొందరు విశ్వాసులు పరిచయమయ్యారు. సీయోను అరిగల్లులో ఒక గ్రామములో మూడు కుటుంబాలు దేవుని సేవిస్తున్నారు. ఒక సభ్యుని పేరు విక్టరు. నా పేరే. 70 మంది వస్తున్నారు. నా పరిచర్యకై ప్రార్థించండి.

సంపూర్ణ సేవ పిలుపుకై ప్రభువు పిలిచారు. సంపూర్ణ సేవకై నిర్ణయించు కొనుచున్నాను. ప్రభువు చిత్తములో ఆయన శ్రేష్టమైన స్థలములో సేవ చేయుటకు ఫలభరితమైన సేవ చేయుటకై నేను ఆశిస్తున్నాను. నాకై ప్రార్థించండి. క్రైస్తవ కుటుంబంలో భక్తిగల తల్లిదండ్రుల పెంపకములో నున్ననూ సైతానుకు దాసుడనై పాపస్థితిలో నుండగా నా తండ్రి హెచ్చరికలు నన్ను పశ్చాత్తాప పడే స్థితికి చేర్చి క్రీస్తు రక్తంలో కడుగబడ్డాను. క్రీస్తు విశ్వాసుల సహవాసం సంఘ పరిచర్యల ఫలితాలు నాలో గొప్ప సత్ఫలితాలనిచ్చి ఉన్నత విద్యను ఉద్యోగాలనందుకొనే ధన్యత యిచ్చింది. యివన్ని దేవుని సంపూర్ణ సేవ చేయుటకై సిద్ధపాటని నమ్మి ఆయన సేవకై నిర్ణయించుకున్నాను.

ప్రభువు వాక్కు తోడుగా నుండునట్లు ప్రార్థించండి. ఆమేన్.

# 42. క్రైస్తవ విశ్వాసుల కుటుంబములో జన్మించాను. క్రీస్తును గూర్చి లోతుగా ఆలోచించని రోజుల్లో వాక్యబోధ ద్వారా క్రీస్తు ప్రేమను రుచి చూచి రక్షణ పొందాను. రక్షణ పరిమితం కాదు ప్రత్యక్షత అని గ్రహించి ఉన్నత విద్యకన్న క్రీస్తును ప్రకటించుట ఉత్తమమని నమ్మాను

డాక్టర్ గిడియన్, బాంగ్లా, నెల్లూరు
ఒంగోలు వర్డ్ ఆఫ్ లైఫ్, యెహోవా షమ్మా సాక్ష్యాల సేకరణ

“సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి మొదట యూదునికి గ్రీసు దేశస్తునికి కూడా రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది” – రోమా 1:16

**పరిచయం:**



ప్రభువు నామంలో మీకు వందనములు. దేవునికి స్తుతి కల్గు గాక. నేను యేసుక్రీస్తును తెలిసికొనకముందు తర్వాత ఎట్లున్నానో వివరించాలని నా ఆశయం నా సాక్ష్యము. పరిశుద్ధాత్మ ప్రేరణ ద్వారా ప్రభువు మహిమపర్చబడాలనేది నా కోరిక. ప్రభుని ఉన్నత పిలుపుకు తగిన కారణము అర్థం కావాలి. దేవుని చిత్తంలో ఏకీభవిద్దాం.

రోమా 1:16 “సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి మొదట యూదునికి గ్రీసు దేశస్తునికి కూడా రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది”. ప్రభువు నామములో ఒంగోలు నుండి నా సాక్ష్యం చెప్పాలని నాకు తెలిసింది. దేవునితో నడచుట గొప్ప అనుభవం. అవి చాల ప్రశస్తమైనవి. నా ప్రభువు తన్ను తాను అప్పగించుకొని సిలువ మరణము ద్వారా నన్ను రక్షించారు.

1 కొరింథీ 1:9 – “మన ప్రభువైన క్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచినవాడు నమ్మదగినవాడు”. మన ప్రభువు మనల్ని తన సహవాసానికి పిలిచాడు. ప్రభువు వ్యక్తిగతమైనదిగా పిలుపు ప్రత్యేకత గలది. అది స్పష్టమైనది. ఎవరినైనా ప్రభువు పిలిచాడంటే స్పష్టంగా పిలిచాడు. ఆదామును పిలిచాడు. నేనీ



చెట్ల మధ్య దాక్కున్నానన్నాడు. ఆదాము ఆజ్ఞాతిక్రమము వల్ల సహవాసం ధైర్యం కోల్పోయాడు. వారు సహవాసానికి దూరమయ్యారు. తన రూపంలోనే సృష్టించాడు. తన కుటుంబంలో వ్యక్తిగానే సృష్టించాడు. పిలుపు కూడా దూరమగును. సహవాసం నీకు మూలము సంబంధము. Relationship, Fellowship వేర్వేరు అర్థము గలవు. కుమారునితో సంబంధం కల్గి ఉంటాము. ఒక కుటుంబానికి సంబంధించిన వారము. యింటి పేరు వహిస్తాము. సహవాసంలో తర్వాత నిలుస్తాము. జన్మం లేకుండా సంబంధముండదు. భూమిపై శారీరకంగా జన్మించినప్పుడు పుట్టుక దినము ప్రాముఖ్యమైనది. అది ఆనందకరమైన వేడుకగా జరుపుకుంటాము.

దేవునిలో మన జీవితంలో ఎట్టి సంబంధం కల్గి యున్నామో తెలియాలి. 1988, మార్చి 27వ తేదీ ఒక ఆదివారం, దేవుని స్వరం విన్నాను. నా జీవితాన్ని నామకార్థ క్రైస్తవునిగా జీవించాను. జాన్ సామ్యూల్ నాన్నగారు, తల్లి ఎలిజబెత్తు రాణి తిరుపతిలో జన్మించాను. తిరుపతి ప్రాంతంలో సంఘానికి పెద్దగా ఉండేవారు. నేను పెద్ద కుమారుడను. ప్రతి కూడికకు నన్ను తీసికొని వెళ్ళేవారు. భక్తసింగ్ గారి సహవాసంలో జత పనివారిగా నా తండ్రి హైందవ విశ్వాసం నుండి క్రీస్తును అంగీకరించారు. ఒకరోజు నాన్నగారు రోడ్డుపై చర్చి ముందు వాక్యాలు చదివి ఆకర్షింపబడి కూడికలో భక్తసింగ్ గారి సందేశం విని రక్షణ పొందారు. నిరాశలో మరణవాంఛలో మందిరము వెళ్ళారు. రక్షణ అందుకున్నారు. నోయల్ గారు అబ్రహామ్ జోసఫ్గారి ద్వారా నా తల్లిని వివాహమాడారు. భక్తసింగ్గారు ఏలూరు వచ్చినపుడు నాకు గిడియన్ అనే పేరును భక్తసింగ్గారి ద్వారా పొందాను.

తిరుపతిలో మందిరంలోకి వెళ్ళేవారం. యిద్దరు చెల్లెళ్ళు ఒక తమ్ముడున్నారు. చాలమంది రక్షణ పొందావా అని అడిగితే సిగ్గుపడే వాడిని. రక్షణ ప్రశస్తమైన కార్యమని తెలిసికోలేదు. తిరుపతిలో మీటింగుకు వెళ్ళి వాక్యము విన్నాను. యింట్లో అడిగే వారని వ్రాసేవాడిని. పాటలు యిష్టపడే వాడిని. యి.డి. సామ్యూల్ అను పేరుగల దైవజనుడు ప్రసంగించారు. యోహాను 2,3,4 అధ్యాయాలు తీసికొని మాట్లాడారు. క్రీస్తు వివాహానికి ఆహ్వానించబడ్డారు. ద్రాక్షారసము విందులో ప్రధానమైనది. విందు ప్రధాని కలవరపడ్డాడు. యోహాను 2:3లో అమ్మా, నా సమయము యింకను రాలేదు అని చెప్పగా ఆయన చెప్పింది చేయమని వారికి తెల్పింది. వాక్యమయిన యేసు మాటకు విధేయత చూపారు. మాట చొప్పున చేసారు. నీరును రుచికరమైన ద్రవపదార్థంగా మార్చాడు. నీవు నీరుగా రుచిలేనివాడిగా ఉంటే

నీరు రుచికరంగా నాతో సహవాసము సంబంధము కల్గి ఉంటే, అనేకులను ప్రభావితం చేయు వ్యక్తిగా మారగలవు. ద్రాక్షరసము రుచి సంతృప్తినిస్తుంది. మన జీవితం రుచికరంగా యితరులకు సంతృప్తినిచ్చేదిగా మార్చునన్న మాట. నేను విని నా హృదయాన్ని తాకగా తీవ్రంగా స్పందించాను. నా స్థితిగతి మారిపోయింది. ప్రకటన " ఇదిగో నేను తలుపు వద్ద నిలిచి తట్టుచున్నాను. నేను, నీవు కలిసి భోంచేస్తామంటే అది సహవాసము చేయుట. యోహాను 3లో నికోదేము రాత్రివేళ బోధకుడు మరొక బోధకుడగు క్రీస్తును చేరాడు. యిద్దరికి వ్యత్యాసముంది. క్రీస్తు మాటల్లో క్రొత్తగా జన్మించాలన్నాడు. నేను ఆత్మీయంగా చచ్చిన స్థితిలోనున్నానని అపరాధములచే చచ్చిన స్థితిలో నున్నానని గ్రహించాను.

దేవుని రాజ్యమనగా నీతి, సమాధానము పరిశుద్ధాత్మ యందలి ఆనందము మారుమనస్సు పొందాలి అనగా ఆత్మీయంగా జన్మించాలి. నాకది అవసరమని గ్రహించాను. యోహాను 4లో సమరయ స్త్రీ యూదులు సమరయులకు సంబంధము ఉండరాదు. సాధారణ స్థితి నుండి ఆత్మీయ అనుభవాలు తెలియపర్చువాడై యున్నాడు. నేనిచ్చు నీరు త్రాగితే దప్పిగొనడు అన్నాడు. పరిశుద్ధాత్మ నింపుదలను, సహవాసాన్ని, తృప్తిని అనుభవిస్తామని తెలియపర్చారు. ప్రవక్తవేనా? నీవు సామాన్యుడవు కావు అని అనగల్గింది. గొప్ప వ్యక్తిగా గుర్తించింది. ఆమె క్రీస్తును ప్రవక్తగా గ్రహించింది. యోహా. 4:25లో క్రీస్తు మెస్సియ అని గ్రహించింది. జక్కయ్యలో గ్రహింపు కల్గింది. విందు ప్రధానికి గ్రహింపు కల్గింది. వాక్యం ద్వారా నాతో ప్రభువు మాట్లాడారు. ఆ రాత్రి క్రీస్తు దగ్గర నా బలహీనతలన్నీ ఒప్పుకొని నన్ను నేను సమర్పించుకున్నాను. ఆయన పిల్లలగుటకు అధికారమిచ్చాడు. నూతన సృష్టిగా మార్చబడ్డాను. ఆత్మలో జీవం పొందగా మనోనేత్రాలు వెలిగింపబడ్డాయి. దేవునికే మహిమ యిది దేవునితో సంబంధానికి మూలము యేసుప్రభువు నా ప్రభువని ఒప్పుకున్నాను. నా కొరకు చనిపోయి పునరుత్థానుడయ్యాడని నమ్మాను. వ్యక్తిగతంగా దేవునితో సంబంధం ప్రారంభించాను. రక్షణ పొందాక ఆత్మీయంగా ఎదగాలంటే దేవునితో సంబంధము కల్గి యుండాలి. తండ్రితో ముచ్చటించాలి. తన స్వంత బిడ్డలతో కలిసి మాట్లాడాలి. అదే తండ్రియైన దేవుడు మనతో మాట్లాడాలనే కోరిక కల్గి ఉంటాడు. వాక్యం ప్రార్థన ఆరాధనగా సమయం గడపాలి. తప్పిపోయిన కుమారుడు ఆస్తిని నష్టపరిచాడు. తండ్రి కుమారునికై కనిపెట్టాడు. తండ్రి కుమారుడని సంబంధముంది. సహవాసం లేదు. దానికై ఎదురు చూస్తున్నాడు. రక్షణ క్రియ జరిగిననూ వ్యక్తిగతంగా దేవునితో



సహవాసం కల్గి యున్నావా? నా సన్నిధిలో సంతోషము, సమాధానం, అభిషేకముంది. ఈ సత్యము తెలిసికోలేక పోయాను. భక్తిపరుడుగా నటించుచూ, లోకంవైపు తిరిగిపోయాను.

దేవునిని రుచి చూచి ఎరిగినపుడు ఆయన ప్రత్యక్షపరచుకొనగలడు. చాల కాలం తర్వాత ఈ అనుభవం పొందాను. తిరుపతి కేంద్రాలయములో చదివాక, బై.పి.సి. తీసికోవాలా వద్దా అని ప్రార్థించాను. హాస్టలు జీవితంలో రహస్య స్థలంలో క్రీస్తు కొరకెలా జీవించాలి? అదొక సవాలుగా నా ముందు నిలిచింది. నాగార్జునసాగర్‌లో చదివే రోజుల్లో దేవునితో వ్యక్తిగత సంబంధం పెంపొందించుకోలేకపోయాను. ఎడ్డీ బ్రదర్ ద్వారాతిరిగి రమ్ము అనే వాక్యం చెప్పారు. అగ్రికల్చర్ ఫీల్డ్‌లో నాగలితో దున్నమన్నారు. దేవునిని ఎక్కడ పోగొట్టుకున్నామో సరిచేసికోవాలి. సాక్షిగా ఉండుటకు నీటి బాప్తీస్మము తీసికోలేదు. 1995లో సంపూర్ణ సేవకు నాన్న వచ్చారు. ఎమ్.బి.బి. ఎస్‌లో చేరిన వెంటనే బాప్తీస్మం కోరాను. నాన్నగారు ఒక బావిలో బాప్తీస్మమిచ్చారు. నీతి నిమిత్తము యిలాగు జరగాలి అని అనేకులు చూడగల్గిన బాహ్యముగా ప్రత్యక్షపరచుకొనే బహిరంగంగా దేవుని ఆత్మచే నడిపించబడగలనని ధైర్యంగా సాక్ష్యమిచ్చు సమయము ఆత్మ స్వరం వినగలననే స్థితి కల్గింది. కర్నూలు మెడికల్ కాలేజీలో చేరాను. అరవిందంగారు నాతో అనుభవాల్ని పంచుకున్నారు. విశాఖలో ఫిజిక్స్‌లో మార్టిన్‌గారి దగ్గరకుతీసికొని కోచింగ్ యివ్వబడిందనగా మందిరంలోనే ఉంచేసారు. అంతరంగ పురుషుడు బలంగా లేడు, దైవజనులతో పరిచయం ఉంది గాని దేవునితో సహవాసం లేదు.

ఎన్నో ప్రార్థనలు చేస్తే గాని ఆత్మీయంగా ఎదగలేము. మన పక్షంగా మనము చేయవలసింది దేవునితో అతి సన్నిహిత వ్యక్తిగత సహవాసం పెంపొందించుకోవాలి. కాలము దేవుని సన్నిధిలో గడపాలి. క్రీస్తు ఏకాంతంగా వెళ్ళి ప్రార్థించి సహవాసం చేసేవాడు. శక్తివంతంగా సేవ చేసిన సరే దేవునితో సహవాసం చేసేవాడు. మందిరము వైపు తిరిగి ప్రార్థిస్తూ సన్నిహిత సంబంధం కోరాను. అనేక సాక్ష్యాలు, జీవిత చరిత్రలు చదివాను. భగవాన్‌దాస్ అనే అతనిని రూములో నాతో జతగా దేవుడు సిద్ధపరిచాడు. అతను చాల సమయం దేవునితో గడిపేవాడు. అతని వల్ల నేను ఆత్మీయంగా బలపడి రుచి చూచి తెలిసికొని బోధించువానిగా ప్రసంగీకుడిగ నిలిచి, సి.యం.సి. వెల్లూరులో పి.జి. ఆపరేషన్ల టీములో తర్ఫీదు పొందాను. ఇండియాలో గొప్ప సర్జన్ గూర్చి చదివాను.

రోజు గొప్ప సర్జరీలో ముగ్గురుని ఎన్నుకోగా నన్ను వారితో వుంచారు. రక్షణ తర్వాత యేసయ్యా నాకు ముఖ్యంగా మారారు. ఆయన స్వరం వింటున్నాను. ఆనందంగా నా సాక్ష్యము చెప్పగల్గుచున్నాను. నేను నమ్మిన క్రీస్తు తలగా ఉంచాడు. తోకగా లేను. చాలసార్లు కృంగుదల, శోధనలు తప్పలేదు. నన్ను ప్రభువే నిలబెట్టారు. వ్యక్తిగతంగా దావీదుకు అన్ని రంగాల్లో సమస్యలు వచ్చాయి. ప్రతి సమస్యలో దేవునికి దగ్గరగా వచ్చేవాడు. మరింత ఒంటరిగా నిరాశలో ఉంటే అంతగా దగ్గరగా వచ్చి నీకు నీవే ఆదరించుకో. నీలో ఉన్నవాడు లోకంలో ఉన్నవానికంటే గొప్పవాడు. సమస్తము సాధ్యము. నన్ను బలపర్చువాని యందు సమస్తము చేయగలను. నా ప్రక్క నాతో ఉన్నది యేసయ్య అనే వైఖరి కనపర్చాలి. అపుడే నీ జీవితం సఫలం కాగలదు. అద్భుతాలు చూస్తాము. నా ద్వారా నా మాటలు, క్రియలు నడక, ఉనికి దేవుడు నాలో ఉన్నాడని ప్రజలు గుర్తించాలి. నాలో దేవుని అభిషేకముండాలి. లోకానికి ఉప్పు వెలుగుగా జీవించాలి. వాక్యం మనలో ఉండాలి. సహవాసం ప్రభువుతో చేయాలి. ఆయన యందు నిలచి ఉండాలి. ద్రాక్షావల్లిలో తీగెగా అంటుకట్టబడి వుండాలి. పెందలకడ దేవుని వెదకాలి. ప్రార్థనకై కృతజ్ఞత తెల్పండి. ఒంటరిగా దేవునితో గడపండి. మీరు తాజాగా తెలికగల మనస్సుతో పనిచేయు స్థలంలో దేవుడు దీవిస్తాడు.

మొదటి స్థితి కొద్దిగా వున్నను ముగింపు గొప్పగా చేస్తాడు. దేవునికై కనిపెట్టుకొని వుంటే గొప్ప కార్యాలు చేయగలము. దేవుని గూర్చి ప్రకటించకుండా వుండలేను. ప్రతి చోట సాక్షిగా జీవించాలి. ఎందరో దైవజనులు ఎన్నో గొప్ప కార్యాలు చేయగలరు. చదువుతో సంబంధము లేదు. కనిష్టుడిగా వున్నావా? దేవునికి పక్షపాతం లేదు. దేవుని మాటకు చెవియొగ్గాలి. హృదయంలో వాక్యం భద్రం చేసికో. దేవునిని గూర్చి ఎవరో చెప్పగా రక్తస్రావ రోగి వ్యక్తిగతంగా అనుభవపూర్వకంగా తెలిసికొని స్వస్థపర్చువాడని నమ్మింది. పొందింది. అట్లే మన జీవితంలో గొప్ప మార్పు పొందాలి. ఆత్మ ఫలాలు సంతృప్తిని మీరంతా పొందాలని ప్రార్థిస్తున్నాను. ప్రభువు కృప మీతో నుండి ఫలింపజేయు గాక ఆమెన్.



# 43. కదలలేని శరీరంతో జన్మించిన ఐదు సంవత్సరాలకు ఉపవాస ప్రార్థనల ఫలితంగా క్రీస్తు వెలుగు నాపై ప్రసరించగా కదలికలలో సామాన్య వ్యక్తినయ్యాను. అద్భుత స్వస్థత విద్యాభ్యాసము, ఉన్నతమైన డిగ్రీ, బైబిలు కోర్సులు ముగించాను. తల్లిదండ్రుల ప్రేమ ఓర్పుకు పైగా క్రీస్తు కృప నాపై నిలిచింది. ఆత్మ జాలరిగా నున్నాను. క్రీస్తుకే మహిమ కలుగు గాక

పాస్టరు సైమన్ పాల్, విశాఖపట్నం

ఫోన్ : 7674890763

"భయపడకుము నేను నీ దేవుడనై యున్నాను. దిగులు పడకుము. నేను నిన్ను బలపరతును" – యెషయా 41:10

**పరిచయం:**



యేసుక్రీస్తు నామములో మన ప్రభువైన యేసుక్రీస్తు నామములో మీకు వందనములు. ప్రభువు నా పట్ల చూపిన కృపను మీకు తెలియజేయుటకు నాకిచ్చిన గొప్ప అవకాశమును బట్టి దేవునిని స్తుతిస్తున్నాను. నా పేరు సైమన్ పాల్. నా బాల్య జీవితంలో అంగవైకల్యముతో జన్మించాను. నా రెండు చేతులు రెండు కాళ్ళు పనిచేసే స్థితిలో లేను. అలాంటి నన్ను ఎలా లేపాడో వివరించగలను. నేను విశాఖపట్నం సమీపాన శ్రీహరిపురం అనే ప్రాంతంలో నా బాల్యాన్ని గడిపాను. నేను నా బాల్య కాలములో పుట్టినప్పటి నుండి ఐదు సుదీర్ఘ సంవత్సరాలుగా మంచానికే పరిమితమయ్యాను. నా తల్లిదండ్రులు అనేక డాక్టర్లతో వైద్యం చేయించారు. ఫలితము లేదు.

నా తల్లిదండ్రులు భక్తిగల క్రైస్తవ విశ్వాసులు. నా పట్ల ఓర్పు, ప్రేమను చూపారు. నాకు మంచి తల్లిదండ్రులనిచ్చినందున దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తూనే వున్నాను. గతంలో నా తల్లిదండ్రులు హిందువులో, క్రైస్తవులో తెలియదు గాని నా

పరిస్థితిని చూచిన ఆ ప్రాంతానికి విచ్చేసిన క్రైస్తవ మతంలో ప్రార్థనాత్మగల దైవ జనుడు నన్ను దర్శించాడు. నా తల్లికి ధైర్యము చెప్పి క్రీస్తును నమ్ముకుంటే బాబుకు స్వస్థత లభించునని అభయమిచ్చారు. అప్పటి నుండి క్రమము తప్పకుండా మందిరానికి వెళ్ళి క్రీస్తును నమ్ముటకారంభించింది. ఆ సంఘంలో విశ్వాసులు నలభై రోజులు ఉపవాసము చేయు నిర్ణయంలో నా తల్లి కూడా ఏకీభవించింది. సరిగ్గా 39 రోజులు పూర్తగునాటికి నా తల్లికి దర్శనం లభించింది.

**2. క్రీస్తు దర్శించుట, స్వస్థత ఆరంభము:**

ఒకరోజు పడకపైనున్న నాపై అలా ప్రకాశవంతమైన వెలుగు ఆవరించింది. ఆ కాంతి నన్ను తాకగానే వింతగా నా శరీరంలో కదలికలు ఆరంభము కాసాగాయి. నెమ్మదిగా నేలపై దేకుట చేతులతో వస్తువులను తాకుట, నోరు సదలించుట ఆరంభమయింది. అది గొప్ప అద్భుతానుభవం. ఆ తర్వాత క్రమంగా మెల్ల మెల్లగా అడుగులు వేస్తూ నడక ఆరంభించాను. చేతులకు బలము రాసాగింది. సామాన్య వ్యక్తిగా మారుట కారంభించాను. నా తల్లిదండ్రులు చాల ఆనందించారు. డాక్టర్లు మెదడులో సరిగా అవయవాలు పని చేయుట లేదని 95% మానసిక వికలాంగుడినని సర్టిఫికెట్టునిచ్చారు. అందరి బాలబాలికలవలె చదువుకోవాలనే గొప్ప ఆశ ఉండేది. నడచుట సరిగా చేయగల్గిననూ వ్రాయుటకు నా వ్రేళ్ళలో సత్తువ లేకపోయింది. పెన్ను పట్టుకొని వ్రాయలేని స్థితిలో నున్నాను. నోటినుండి చొంగగా లాలాజలము కారుతూ చూచేవారికి అసహ్యంగా ఉండేది. నన్నెవరూ ఏ పాఠశాలలో చేర్చుకోలేదు. చాల నిరుత్సాహపడేవాడిని. నేను, అమ్మ,నాన్న కలిసి భారంతో ప్రార్థించేవారము. ఎవరైతే నిరాకరించారో వారే నన్ను స్కూలులో జాయిన్ చేసికొన్నారు. ఎన్నో అవమానాలు, హేళనలు, శ్రమలు ఎదుర్కొన్ననూ, దేవుని మహా కృప వల్ల క్రమంగా 7వ తరగతి, 10వ తరగతి, ఇంటరు, బి.ఎ. తర్వాత ఎం.బి.ఎ కూడా నిరాటంకంగా చదువగల్గె గొప్ప కృప నేను నమ్మి ప్రార్థించిన ప్రభువు ప్రసాదించారు.

చాలాసార్లు వాక్యము నన్ను బలపర్చేది. నాకు చదువురాదని నిరుత్సాహపర్చగా ఒక టీచరుగారు నాకు చదువుకొను అవకాశం కల్గించి, నేర్పించారు. నాకు యవ్వనం రాగానే నా యిష్టానుసారంగా జీవిస్తూ, ఇతరులను విమర్శించుట కారంభించాను. బూతులు పలుకుట నేర్చుకున్నాను. సినిమాలు చూచుట, స్నేహితులతో కాలయాపన చేయుచూ దేవుడు చేసిన మేలులన్నీ మరచిపోయాను.



**3. క్రీస్తులో జీవించుటకారంభము :**

ఒకరోజు మా మందిరములో దైవజనుడు ప్రార్థన కూటములో ప్రసంగించగా నేను కూడా వెళ్ళుట సంభవించింది. ఆయన ప్రసంగంలో వాక్య సారాంశము ప్రసంగంలో వివరించారు. యవ్వనస్తుల గూర్చి మాట్లాడారు. ప్రసంగి 11:9 "యవనుడా, నీ యవనమందు సంతోషపడుము. నీ యవనకాలమందు నీ హృదయమును సంతుష్టిగా ఉండనిమ్ము. నీ దృష్టి యొక్క యిష్టము చొప్పున ప్రవర్తింపుము. అయితే వీటన్నిటిని బట్టి దేవుడు నిన్ను తీర్పు లోనికి తెచ్చునని జ్ఞాపకము వుంచుకొనుము". ఆయన మాటలు నా హృదయాన్ని తాకాయి. నా గత జీవితంలో నా పాపాలన్నీ ఒప్పుకొని రక్షణానుభవం పొందాను. వాక్యంపై ఆశ, ప్రేమ కల్గింది. ప్రభువు తెలుసుగాని, వివరాలు తెలియదు. బైబిలు జ్ఞానం లేదు. నన్ను మా ప్రక్క యింటిలో విశ్వాసి హెచ్చరించాడు.

యిర్మియా 1:4 "గర్భములో నేను నిన్ను రూపింపక మునుపే నిన్నెరిగితిని. నీవు గర్భము నుండి బయట పడక మునుపే నిన్ను ప్రతిష్ఠించితిని. జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని". ప్రభువు వాక్యం చదువుచుండగా నాకొక వాగ్దానము యిచ్చి ప్రభువు మాట్లాడుట కారంభించారు. నేను లోబడ్డాను. నేను నా జీవితాన్ని ఆయనకు సమర్పించాను. నశించిపోయిన ఆత్మలపట్ల భారమిచ్చాడు. ఎన్నికలేని నా జీవితాన్ని మార్చి అనేకులకు ఆశీర్వాదకరంగా మార్చారు. చాలమంది "నీవేమి మాట్లాడగలవు? ఏం బోధ చేయగలవు" అని వెక్కిరించేవారు. ఈ సమాజము నన్ను హేళన చేస్తున్నారు. ఎట్టి సేవ చేస్తావు అన్నారు. ప్రభువు నన్ను పిలిచి సేవ చేయమని ప్రభువు తెల్పారు. మరొకసారి బైబిలు ట్రయినింగు పూర్తి చేసాను. ఎమ్.బి.ఎ. పూర్తి చేసి విలువైన వ్యక్తిగా మార్చాడు. ప్రార్థన జీవితంలో నిలకడగా నుండి ఆత్మీయంగా చాల బలపర్చారు. గొప్ప సాక్షిగా జీవించు కృపనిచ్చారు. ఒంటరిగా చాలసార్లు కన్నీటితో నా పరిస్థితికై ప్రార్థించగా వాక్యం ద్వారా మరొకసారి మాట్లాడారు. నిర్గమ 4:12 "కాబట్టి, నీవు వెళ్ళుము నేను నీ నోటికి తోడైయుండి నీవు ఏమి పలుకవలసినది నీకు బోధించెదనని అతనితో చెప్పెను".

కాబట్టి ఈ వాక్యం ద్వారా మాట్లాడి ధైర్యపరిచారు. అనేక ప్రాంతాలలో సువార్త ప్రకటించుటకు నిర్ణయించుకున్నాను. నన్ను హెచ్చరించేవారు, ప్రేమించేవారు, ప్రోత్సహించేవారెవరూ లేకపోయినా దేవుని వాక్యం నన్ను ఆదరించింది. ధైర్యపర్చి మంచి సాక్షిగా నిలువబెట్టింది. దైవవాక్యం బట్టి జీవితాన్ని సమర్పించాను. విలువలేని

నన్ను విలువైన పాత్రగా మార్చారు. ప్రియ చదువరీ నీ జీవితం ఎవరికీ పనికిరాదని తలిస్తే, పనికివచ్చే పాత్రగా తప్పక మార్చువాడు దేవుడే. ఆయన అనేక ప్రాంతాలలో సాక్షిగా ఆశ్చర్యంగా నన్ను వాడుకుంటున్నారు. దేవునికి కృతజ్ఞత కల్గి యున్నాను. దేవుని వాక్యంపై ఆనుకొని ఆధారపడి జీవిత పునాది వేసికొనగానే గొప్పగా మార్చి జీవితానికి గమ్యం, ఆధారమిచ్చారు. ఈ వాక్యం లేకపోతే నేను ఈ భూమిపై గతించిపోయేవాడిని. శరీరము కదలలేని స్థితిలో నన్ను లేపి, పనికి రాని నన్ను నిలబెట్టి వాడుకొనగా మీరంతా ఎందుకు క్రీస్తు కొరకై జీవించి మహిమపర్చగలరో లేదో ప్రయత్నించండి. మిమ్ములను ఘనంగా వాడుకోగలరు.

1 కొరింథీ 1:25 "దేవుని వెఱ్ఱితనము, మనుష్యుల జ్ఞానము కంటెజ్ఞానము కలది. దేవుని బలహీనత మనుష్యుల బలము కంటే బలమైనది". నేనొక వెఱ్ఱివాడిని. నన్ను ఏర్పాటు చేసికొని నీచుడను, ఎన్నిక లేని వాడనైన నన్ను ఆయన సేవకై ఏర్పాటు చేసికొన్నారు. ఎవరూ నన్ను ఎన్నుకోలేదు. క్రీస్తే ఎన్నుకొని నడిపిస్తున్నారు. దేవుడింత కృపతో దీవిస్తారని దేవునికై వాడబడగలనని కలలోనైన ఊహించలేదు. ప్రభువు ప్రేమ గలవాడు. యేసుక్రీస్తు మాత్రమే గొప్ప స్థానమిచ్చి విలువిచ్చింది మృత్యుంజయుడగు క్రీస్తే అని ఆనందంగా సాక్ష్యమివ్వగలను. పనికి రాని నన్ను అనేకులకు ఆశీర్వాదకరంగా మార్చాడు. ఆయన కృప నాకు చాలు. దేవుని హస్తం తోడుగా ఉంటే సమస్తము చేయగలను. అందరిచే తృణీకరింపబడిన స్థితిలో ఉంటే నన్ను చూచి ధైర్యపరిచింది వాక్యం. దేవుని కృపవల్ల ఆయనపై ఆధారపడినట్లు మనుష్యులను నమ్ముకొని ఆధారపడి జీవితాన్ని వృధా చేసికోరాదు. దేవునిపై ఆధారపడి జీవించండి.

**ప్రార్థన:-** ప్రభువా నాసాక్ష్యము వివరించాను. యిది దీవెనకరంగా, ప్రోత్సాహకరంగా మార్చుండి. మహిమఘనత మీకే ప్రభువా అందరినీ దీవించండి. ఆమెన్.

నా అడ్రస్

బ్రదర్ సైమన్ పాల్
63-1-19, బర్మా కాలనీ, శ్రీహరిపురము, మాలకాపురము
విశాఖపట్నం - 530011
ఫోన్ : 7674890763, 7396131857



# 44. ముస్లిం కుటుంబంలో అనాధగా జీవించాను. అత్త ఇంట్లో హింసలు నిరాదరణ పొందాను. యవ్వనంలో లోకాశలచే చెడు వ్యసనాలతో చెడిపోయాను. ఒక స్నేహితుని ద్వారా క్రీస్తును కనుగొని రక్షణ పొంది విశ్వాసం పొంది సేవకుడినయ్యాను

బ్రదర్ ఎమ్. జాన్, హైదరాబాద్
**సెల్ : 7506305052**

**"యెహోవానగు నేను నీకు దేవుడను. ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడనైన నేను రక్షించు వాడను" - యెషయా 43:3**

**పరిచయం:**



ప్రభువు పేర మీకు నా శుభాభివందనాలు. ఈ సాక్ష్యము పంచుకొను భాగ్యమిచ్చిన దేవునికి కృతజ్ఞతలు. అమ్మ, నాన్న లేరు. నిష్ట గల ముస్లిం కుటుంబంలో జన్మించాను. అల్లా పట్ల చాల భయభక్తులతో పెరిగాను. అత్త యింట్లో పెరిగాను. ఇంటరు చదివే రోజుల్లో స్నేహమే నా జీవితంగా భావించి రోజూ సిగరెట్లు, త్రాగుడు అలవాటయ్యింది. కాలేజీ మాని అసభ్యంగా రోజంతా గడిపేవాడిని. కాలేజీ ఎగరగొట్టి త్రాగుట, అమ్మాయిలను ఏడిపించేవాడిని. ప్రతి ఒక్కరితో అసభ్యంగా ప్రవర్తించే వాడిని. చదువు మాన్పించి పనిలో పెట్టారు. అక్కడ పని సరిగ్గా చేయకుండా స్నేహితులతో గడిపేవాడిని. మనస్సు చెడిపోయింది. ఎవరో ఒకరిని బాధ పెట్టేవాడిని. క్రీస్తును తెలిసికొనే అవకాశము ఒక రోజు సంభవించింది. క్రైస్తవ చర్చికి వెళ్ళి సైకిల్ బయట పెట్టి లోనికి వెళ్ళి ప్రార్థించాను. స్నేహితుని ద్వారా క్రీస్తు సువార్త విని ఆకర్షింపబడ్డాను. క్రీస్తు మందిరంలో పశ్చాత్తాపంతో ప్రార్థించి రక్షణ పొంది నీటి బాప్తీస్మం పొందాను. నాలో పరిశుద్ధాత్మ నా జీవితాన్ని మార్చారు. ఎవరెన్ని మాటలన్ననూ, కొట్టిననూ నోరెత్త లేదు. చెప్పుతో అత్త కొట్టింది. చిన్న ప్రార్థన చేసేవాడిని. నీవు తెలియని అత్తను క్షమించు అని ప్రార్థించాను.

నా యింటి దగ్గర ఆంటీ నా యింటిలో నన్ను అత్త కొట్టుట తెలిసికొని నన్ను

చాల ఆదరించింది. నా కాళ్ళకు చెప్పులు కూడా లేవు. యింటి నుండి తరిమివేసారు. ఒక స్నేహితుడు కాళ్ళకు చెప్పులిచ్చారు. మరొక స్నేహితుడు ఆదరించి నన్ను తన యింటికి ఆహ్వానించాడు. నేను చర్చికి వెళ్ళి దైవజనుని సందేశాన్ని విన్నాను. ప్రభువు వాక్యము ద్వారా నాతో మాట్లాడారు. ఆదరణ కల్గింది. యెషయా 43:3 "పేరు పెట్టి పిలిచి యున్నాను. నీవు నా సొత్తు". పాస్టరుగారితో మాట్లాడగా సేవలో నిన్ను వాడుకుంటారని అభయమిచ్చారు. నేను నా జీవితమంతా ఎక్కడ ఉండాలి ప్రభువా అని ప్రార్థించగా దేవుడే నా స్నేహితుని ద్వారా తల్లి తండ్రిగా నన్ను పోషించారు. ఉ ద్యోగం ప్రయత్నించాను.

2017 మే నెల 17వ రోజు రక్షణ పొందాను. 40రోజులు గడిచాయి. వారి యింటిలో ఎంత కాలము ఉండగలను? ఒక గది 1100రూ అద్దెతో ఆ గది చేరాను. అనుభవం లేదని ఉద్యోగం ఎవరూ యివ్వలేదు. నీ సేవ చేస్తాను ప్రభువా అని ప్రార్థించాను. ఆహారం లేదు, వస్త్రాలు లేవు. ఎవరు విడిచినా నీవు మరువవు కదా! నిన్నే నమ్మాను అని ప్రార్థించేవాడిని. నా అత్త నన్ను చూచింది. నాన్న బ్రతికిన రోజుల్లో నన్ను బూతులు తిట్టి కొట్టారు. మీరేమయినా చేయండి, గాని నేను దేవునిని వదిలి పెట్టనన్నాను. పూజారిగా మారి పూజలు చేసాను. నా అత్త బాధించేది. లోకంలో చెడు పనులు గతంలో చేసాను. అన్ని దేవుళ్ళనూ పూజించేవాడిని. కాని చివరకు నిజమైన దేవుడు యేసే అని తెలిసికొన్నాను.

ప్రార్థనా ఫలితంగా నన్ను దీవిస్తున్నారు. నా యిల్లు అద్దె ఓనరుగారు అద్దెకై బాధిస్తున్నాడు. అప్పు చేసి 500రూ. యిచ్చాను. నా యింట్లో సామాను తీసుకొని వెళ్ళారు. ఒకపూట అన్నం తిని 10 రోజులు గడిపాను. ప్రతిసారి కూడా దేవుని వాగ్దానాలు నన్ను ఆదరించగా బాగా నమ్ముకున్నాను. దేవునిని నిందించేవాడిని కాదు. ఉప్పు నీరు కలుపుకొని అన్నం తిన్నాను. అన్నంతో ఒక నెల గడిపాను. నిత్యం నిన్ను దీవిస్తానన్న స్వరం వినేవాడిని నా ప్రాణం పోయినా నీ సేవ చేస్తానని ప్రార్థించి, చేతులు ఎత్తి ప్రార్థించేవాడిని. తెలియని వ్యక్తి స్పర్శ ఆనందంగా అనుభవించి ధైర్యం పొందేవాడిని. ఏ దేవుడూ సమాధానం యివ్వని రోజుల్లో పాపినైన నన్ను రక్షించి తన పని చేయిస్తున్నాడని ఆనందించాను. ప్రతి యింటికి వెళ్ళి సువార్త చెప్పేవాడిని.

కరపత్రాలు కావాలని దైవజనుని అడిగాను. కాదనకుండా యిచ్చారు. వారి ద్వారా నా ఆశీర్వాదము ఆరంభమయింది. యితర రాష్ట్రాలు కూడా వెళ్ళి సేవ కొనసాగిస్తున్నాను. కొందరు అన్యులు నన్ను చూచి చేతబడి చేస్తున్నావా అని బెదిరించారు.



గట్టిగా ప్రార్థన చేయుట వారికి ఆటంకమయింది. నేనున్న సమీపంలో ఒక విశ్వాసి నన్ను గమనించింది. ఆమెకు తెలుగు రాదు. హిందీలో మాట్లాడింది. దేవుడు నిన్ను బలంగా వాడుకుంటాడు. త్వరలో దీవిస్తాడని ప్రవచనాత్మకంగా చెప్పగా పూనా వెళ్ళాను. అక్కడ కొందరు రక్షణ పొందారు. నా అత్త నడిరోడ్డులో నిలబడి బాధించింది. దేవుని ప్రేమ తెలియని రోజుల్లో నున్న నన్ను రక్షించావు. అలాగే నా స్వకీయులను కూడా మార్చు ప్రభువా అని ప్రార్థించాను. నీవు నాకెంతో గొప్ప ప్రేమనిచ్చావు. చేయి విడువకు ప్రభువా అని బాధించిన వారికై ప్రార్థించి ప్రేమ చూపాను. నోరెత్తలేదు. ఎన్నో యిబ్బందులు ఎదుర్కొన్నాను. వాక్యం ద్వారా దీవిస్తానన్న వాగ్దానమిచ్చారు. సహవిశ్వాసులు నాకు సహాయపడేవారు. ఆహారము లేని రోజు ఒక ఆంటీ బస్తా బియ్యం యిచ్చి ఆదరించారు. ఆయన ఆశీర్వాదం వల్ల నన్ను పోషిస్తున్నారు. గొప్ప పాస్టర్లను కలిసికొనే అవకాశం యిచ్చారు. బైబిలు కాలేజీలో ట్రయినింగులో ఉన్నాను. దేవునిపై ఆధారపడుతున్నాను. తల క్రాఫ్‌కై, షాంపూకై కూడా దేవునిపై ఆధారపడి జీవిస్తున్నాను. "నా ప్రాణము నీ కొరకై తపిస్తుంది. రారాజువు నీవె నా తండ్రివి నీవే, నిన్ను విడువను ఎడబాయను" ఈ రీతిగా పాడుచూ ప్రార్థిస్తున్నాను.

ఎన్నో రాత్రులు నిద్రలేని ప్రేమలేని రాత్రులు గడుపుచున్నాను. నిత్యం బలపరుస్తూ అవసరాలు తీర్చుచున్నారు. ప్రార్థన ద్వారా సమస్తము పొందుకొను చున్నాను. దేవుడే దీవిస్తున్నాడు. నిష్టగల ముస్లిం కుటుంబీకుడనైన నన్ను రక్షించారు. ఆయనను బట్టి నేనీ స్థితిలో ఉన్నాను. ఎన్నో అవమానాలు దెబ్బలు అనుభవించాను. దేవుడు నన్ను దీవించి లేవనెత్తెదనన్నాడు. ఎందరో పెద్ద ఆఫీసర్లు, లెక్చరర్స్ నా దగ్గరకు వచ్చి ప్రార్థన అడిగి చేయించుకునే ధన్యతనిస్తున్నారు. ఎన్నో ఉపద్రవాల నుండి తప్పించి లేమిలో నుండి సమృద్ధిలో నుంచి నిలబెట్టారు. నా ఆశ వదులుకోలేదు. నా ఆత్మీయుల ద్వారా నన్ను బలపర్చారు. ఎందరో యువత నాశనమయిపోతున్నారు. కాని రౌడీషీటరుగా మారిపోగల నన్ను రక్షించి ఆయన సేవలో తన మహిమలో ఘనమైన పాత్రగా భూషణ కిరీటంగా నిలిపారు. నా ద్వార దేవునికే మహిమ రావాలి. నా కోసం ప్రార్థించండి. ఆమెన్.

# 45. హిందూ సాంప్రదాయాలననుసరించి భక్తితో పెరిగిన నేను క్రైస్తవులను ద్వేషించాను. నా తల్లి క్రీస్తును తెలిసికొనగా ఆమె జీవితంలో మార్పు వల్ల నాన్న రక్షణ పొందారు. క్రీస్తును నమ్మినందున అవమానాలు పొందగ క్రీస్తు విశ్వాసుల ఆదర్శం నన్ను మార్చి సేవకుని చేసింది

పాస్టర్ ప్రభు కుమార్ (వెంకటేశ్వర్లు)
**'యేసు సన్నిధి', ఫోన్ : 9948370062**

"పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు యీ లోకమునకు వచ్చెను"
**– 1 తిమోతి 1:15**

**పరిచయం:**

ప్రభువు కృప గల నామములో మీకు వందనములు. నా పేరు క్రీస్తును అంగీకరించకమునుపు వెంకటేశ్వర్లుగా జీవించాను. నేడు క్రీస్తు సాక్షిగా సేవకునిగా ప్రభు కుమార్ పాస్టరుగా సేవ చేస్తున్నాను. హిందువుడిగా నిష్ఠాగరిష్టుడిగా, క్రీస్తు తక్కువ జాతివారి దేవుడని నిర్లక్ష్యభావంతో గడిపే వాడిని. ఎగతాళి చేస్తూ ద్వేషించేవాడిని. నా తల్లి క్రీస్తును నమ్మింది. స్నేహితులు క్రీస్తు సువార్త బోధించగా క్రీస్తును రక్షకునిగా స్వీకరించింది. ఎవరైనా క్రీస్తును నమ్మితే అది దేవుని వరమేనని చాల ఆలస్యంగా గ్రహించాను.



నాకు చెందిన మతమన్నా, కులమన్నా నాకు చాల యిష్టము. క్రీస్తే నిజ దేవుడని ప్రకటించే వారిపై రాళ్ళు రువ్వేవాడిని. ఎవరు వేసారు? అని దైవజనులను బాధ పెట్టేవాడిని. వెలివేయబడిన వారని అసహ్యించుకొన్నాను. మా అన్య దేవతల పట్ల నియమనిష్టలతో వారమంతా రోజుకొక దేవుని ప్రార్థించే నా తల్లిని అనుసరించే వారము. చాల ఆనందంగా పూజలలో లీనమయ్యేవారము. నా తల్లి హిందూ దేవతల పట్ల అతి భక్తి గల స్త్రీ. ఆమె సందేశం ప్రకారము భవిష్యత్తులో అధిక దీవెనలు భోగాలు సమస్తము ఇస్తాడనేది. ఆస్తి కొరకు దేవుడు కావాలని నేను పూజించాను. లోకాశలతో నిండిపోయి భక్తి చేసాను. ఒక్కసారిగా నా తల్లి అన్ని పూజలు బొట్టులన్నీ ఆపివేసింది. బొట్టులు తీసివేసింది. చాల కోపముతో అరిచాను. నాన్న బ్రతికి వుండగా



బొట్టు తీసావెందుకు అని విసుక్కున్నాను. సహజంగా ఆవేశపడే నా తల్లి మౌనంగా స్తోత్రము హల్లెలూయా అని చెప్పసాగేది. స్తుతి హల్లుగల్లు ఏమి? అన్నాను. నన్ను దండెత్తి మా అమ్మ ఆ మతంలో చేరిందేమి? ముసుగు వేసి వెళ్తుందేమి? చెప్పు" నా తల్లి తప్పు మాటలు మాట్లాడుచున్నదా? అని యేసే మా దేవుడని చెప్పేసాను. మన కులం వేరు, మన దేవుడు వేరు అని అంటావేమి? మీరు మమ్ములను వెలి వేస్తావేమి? నేనే వెలివేస్తానన్నాను. నా తల్లి మాటలు విని నాన్న కూడా వినయంతో క్రీస్తును నమ్మాడు. నాన్న కొన్ని తప్పులు చేయవచ్చు. బాబూ, వెంకయ్యా, ఎపుడూ ఆమె చేసిన పూజలు మన అందరికోసం పూజలు చేసింది. ఆమె మారి మన కోసము క్రీస్తును వెంబడిస్తుంది. నేను ఆమెను గమనించాను. చాల వినయంతో సత్ప్రవర్తనను చూచి నాన్న మారాడు. దేవుని వలె బ్రతికి చూపాలని ఎవరూ తలంచుట లేదు. క్రియలలో ప్రేమలో క్రీస్తును చూపాలి. చెప్పుట కాదు చేసి చూపించాలి.

విగ్రహారాధన కేవలము ఆస్తి కోసం అని చెప్పిన నా తల్లి మాట మార్చింది. మన పాపాన్ని తీసివేసే దేవుడిని తెలిసికున్నానని తెల్పింది. ఆ పాపమేమి? ఆ దేవుడెవరు? దేవుడు చేయమన్నది చేయకపోతే పాపము అని తెల్పింది. క్రీస్తుకు ప్రార్థించి నా బిడ్డ తెలియక నిన్ను దూషిస్తున్నాడు ప్రభువా అని దీనంగా ప్రార్థిస్తూ నన్ను క్షమించమని ఏడ్చింది". ఈ ప్రార్థన నన్ను స్వల్పంగా కదిల్చింది. అమ్మ ప్రేమను గుర్తించాను. క్రీస్తు ద్వారా పాప క్షమాపణ ఎట్లో ఆలోచనలో పడ్డాను. వినాయక చవితి పండుగ రోజు ఆమె వేడుక చేయనపుడు మేమే ఆ పూజలు చేయుటకు ఆరంభించగా పూజ చేయలేకపోతున్నాము. చేత కాలేదు. నాకు కోపం వచ్చింది. నేను అమ్మను కోప్పడ్డాను. సహాయం చేయవద్దా అన్నాను. అమ్మ మౌనం వహించింది. నా తల్లి ఆలోచన మారింది. పద్ధతులన్నీ మారి దీనత్వం కన్పిస్తుందని తోచింది.

అమ్మ వెంబడించిన దేవునిలో గొప్పతనముంది. ఆమె సత్ప్రవర్తనలో మంచిని చూచి నమ్మాను. క్రీస్తును పోలి నడుచుకొనునట్లు మీరు నన్ను కూడ చూచి నేర్చుకోమని చెప్పాడు. భూదిగంతనివాసులారా నా వైపు చూచి రక్షణ పొందండి అని తెల్పారు. మనుష్యుల వైపు చూడరాదు. నీవు నేను వినగలమా? ఏదో ఒక స్థలములో మన బలహీనతలను చాలమంది గుర్తించగలరు. జాగ్రత్తగా జీవించాలి. మన ప్రవర్తనను చూచి మనము ఆరాధించే దేవుని గుర్తించగలరు. నా పలుకరింపు చూచిన నా స్నేహితుడు నాలోనున్న మార్పు చూచి "నీవు యేసును నమ్మావా? అని గుర్తించాడు. క్రీస్తు యేసు మంచి మార్గము చూపాడన్నాను. నాలోనున్న సత్ప్రవర్తన ద్వారా మునుపటి

కంటె మంచి ప్రవర్తన కల్గినట్లు యితరులు గుర్తించారు. మనలను బట్టి దేవుని మహిమపర్చాలి. వస్త్రాలలో కాదు గాని సత్ప్రవర్తనలో ప్రేమతో, దైవప్రేమ, ఉన్నత లక్షణాలు గల ప్రేమను కల్గి యుండాలి. క్రీస్తు చూపించిన లక్షణాలు లోకానికి చూపాలి. మనము ఉప్పు వెలుగుగా నుండాలి. అర్థవంతమైన జీవితంలో అనేకులకు వెలుగుగా మారాలి.

1 పేతురు 2:9 "అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన వెలుగులోనికి పిలిచిన వాని గుణాతిశయమును ప్రచురము చేయు నిమిత్తము జీవించాలి". యోగ్యమైన ప్రవర్తనను బట్టి గుణాతిశయాలు ప్రవర్తనలో చూపాలి. తల్లిని చూచి మా నాన్న, నేను ప్రభువుని నమ్మాము. నేనే దేవుడని నమ్ము అని చెప్పలేదు. నీ ద్వారా క్రీస్తును ఆకర్షించబడి మారాలి. మనిషి నీతిమంతుడుగా జీవించుటకు ప్రయత్నించవచ్చు గాని ఏదో లోపముండక తప్పదు. దేవునితో సంబంధము చాల నెమ్మదినిస్తుంది. జ్ఞానం గలవాడినని, పనిమంతుడను అని లోకానికి చూపాలని ప్రవర్తించేవాడిని. యితరులు చేయలేని పనిని నేను ప్రభువు శక్తితో చేయగల్గి నేను దేవుని అనుచరుడిగా నిరూపించుకున్నాను. నా మాటల ద్వారా పాపిగా జీవించే నేను క్రీస్తు అనే మందు వాడాను. సువార్త తెల్పాను. ఉన్నత ఆశయాలతో భయభక్తులు వల్ల కల్గిన జ్ఞానముతో బుద్ధిమంతులైతే ఆకాశమండలములో జ్యోతులవలె ఇతరులను క్రీస్తు చెంతకు నడిపించే ఆత్మజాలరులుగా మారగలరు. క్రియలు చూపిస్తూ సువార్త బోధించాలి.

త్రాగుబోతులైన సన్నిహితుల జీవితాలను క్రీస్తు అనుచరులుగా మార్చగల క్రీస్తు సువార్తతో పాటు మన ప్రవర్తన, ఆలోచన విధానాలు ఆయన నడిపింపు జీవిత విధానాల్లో మార్చుట వల్ల క్రీస్తు భక్తునిగా మారాను. పూర్తిగా మారుటకు కులాలు, సినిమాలు లోకాశలు దూరమగుట క్లిష్టతరము. ఎఫెసీ 2లో వ్రాయబడినట్లు శరీరము, కోరికల ప్రకారము నడుచుటకీ స్థితి చాలుననిపించింది. నేను పూజించిన దేవతలెన్నడూ బోధించలేదు. బైబిలు గ్రంథ సారాంశము చాల జ్ఞానం బోధించగలదని నమ్మాను. నన్ను కులస్తులు పూర్తిగా వెలివేస్తారని తలుస్తూ క్రీస్తులో పూర్తిగా సాగుటకు వెనుకబడ్డాను. క్రీస్తు ఎందుకు దేవుడు? మీ దేవుడు? అని తెలిసినా పాత అలవాట్లు మానుకోలేక పోతున్నామనేవారు. చిన్న చిన్న కోరికల కోసం దైవ చిత్తానుసారంగా జీవించలేని వారిగా ఉంటున్నారు. అందరి కోసం లోబడనొల్లని వారికై దినమెల్లా చేతులు చాచి కనిపెట్టునే ఉన్నారు. అమ్మ సాక్ష్యము బట్టి నాన్న క్రీస్తును నమ్మి నీటి బాప్తీస్మం తీసికొని క్రీస్తు ప్రేమలో ఆనందంగా సాగిపోయారు. మా జీవితంలో మరపురాని ఘట్టం జరిగింది.



మా నాన్న అకాల మరణం వల్ల శవాన్ని పెట్టాలని అద్దె యింటిలో గాని బంధువుల యిళ్ళు అంబులెన్సు ప్రతి యిల్లు అడుగుచూ సాగిపోయాను. అంబులెన్సు వారు త్వరగా శవాన్ని దింపాలని త్వరపెట్టారు. నా గతి చూచి కొందరు నవ్వుతున్నారు. యేసును నమ్మాడుగా శివ మా నాన్నగారి పేరుపలికి అవమానించారు. క్రీస్తును నమ్మిన ఒక విశ్వాసి బిచ్చగాడిలా దిగాలుగా అడుగుచూ అవమానపడుట చూచింది. "ప్రభువా, నా తల్లి ప్రార్థన ఆలకించి ఈ పరిస్థితిలో ఆదుకో" అని ప్రార్థించగానే, అమ్మ నాన్నలను ప్రభువును నమ్మకములోనికి నడిపిన విశ్వాసి కుటుంబము క్రీస్తు ప్రేమలో మా కుటుంబాన్ని, నా తండ్రి శవాన్ని ఆహ్వానించి, అంత్యక్రియలకు సహకరించారు. దేవునిని స్తుతించాము. ఆనందంలో కనపడే వ్యక్తులు బాధల్లో కన్పించరు. నేను యిదేనా నిజమైన దేవుని ప్రేమను అభిమానించి ఆశ్చర్యపడ్డాను. వాక్యము పూర్తిగా నాకు తెలియదు. విశ్వాసులలో కనబడిన ప్రేమను చూచి నేను క్రీస్తు ప్రేమలో స్థిరపడ్డాను. మా నాన్న అనాథ, బంధువు వరస గల నానమ్మ ముందుకు వచ్చి మమ్ములను ఆదరించింది, ప్రేమించింది.

శరీరము, మనసాక్షి మనలో దాగి వుంటుంది. ఎవరూ మాకు మంచి సలహా యివ్వలేదు. క్రీస్తు ఆయన ఉచితంగా రక్షణానుభవం పొంది క్రీస్తు సిలువలో ప్రేమను కనుగొని రుచి చూచి ఎరిగితిని యెహోవా ఉత్తముడనియు అని ప్రేమకు ప్రతిరూపముగా క్రీస్తు ప్రేమను బట్టి సిలువలో ప్రేమను చూపాడు. విలువైన రక్తం చిందించాడు. పాపిని రక్షించుటకు సిద్ధంగా ఉన్నారు. పశ్చాత్తాపంలో క్రీస్తును చేరినచో ప్రతి పాపము నుండి పవిత్రులను చేసి తన స్వకీయ జనంగా చేసికొని చివరకు నిత్య జీవమునకు వారసుల్ని చేస్తాడు. క్రీస్తును కదిలించగల్గిన భక్తి కల్గి ఉందామా?

1 తిమోతి 1:15లో "పాపులను రక్షించుటకు క్రీస్తుయేసు లోకమునకు వచ్చెనను వాక్యం నమ్మదగినదియు పూర్ణాంగీకారము నశించిన దాన్ని వెదకి రక్షించాలను క్రీస్తు వచ్చాడు. వాక్యానుసారంగా ప్రవర్తించాలని మరువరాదు. క్రీస్తును ద్వేషించిన నేను నా తల్లి నమ్మిన క్రీస్తును వెంబడించి చూపిన సత్ప్రవర్తన ప్రేమ వల్ల నాన్న, నేను క్రీస్తును కోరుకొని రక్షణ పొందాము. నేడు ఆయన ప్రేమ కనపర్చు సాక్షిగా క్రీస్తు సేవకునిగా ప్రభు కుమారుడనయ్యాను. నా సేవకై ప్రార్థించండి. ఆమెన్.

## 46. నామకార్థ క్రైస్తవుడిగా పేదరికంలో జీవించి అనేక అనుభవాలతో క్రీస్తు ప్రేమ నన్ను వెన్నంటి రక్షించింది. విలువైన భార్య బిడ్డలతో ఎన్నో శోధనల బాధలు పరీక్షలలో ప్రార్థన ద్వారా అద్భుతాలు దేవుడు కనపర్చి నన్ను సేవకు పిలిచారు. ఆత్మజాలరిగా ప్రభువును మహిమపర్చుచున్నాను.

బ్రదర్ జాషువా డానియేల్ చేగూడి, **9948370062**
తండ్రి సన్నిధి, సెల్‌ఫోన్ : **9502162257**

"అతని మూలముగా అందరూ విశ్వసించునట్లు అతడు ఆ వెలుగును గూర్చి సాక్ష్యమిచ్చుటకు సాక్షిగా వచ్చెను" – యోహాను 1:7

**పరిచయం:**



ప్రభువైన యేసు నామములో మీకు శుభములు. నా పేరు జాషువా డానియేలు. నా తండ్రి పేరు జకర్యాగారు, నా తల్లి పేరు మేరమ్మ గారు. గుంటూరు జిల్లా బాపట్ల మండలము ఐదురుపల్లి సమీపాన వృక్ష నగరము నా తండ్రిగారి ఊరు. నా తల్లిగారిది ప్రకాశము జిల్లా చేగూరు గ్రామము. నా తల్లిదండ్రులు బాల్యంలోనే విడిపోయారు. మా యింటిలో అమ్మమ్మ ప్రార్థన చేసేవారు. ప్రార్థన నేర్పించేది. ఆ రోజుల్లో ప్రార్థన మాకు సహకరించింది. ఆమె ఎల్లాది సుజ్ఞానమ్మగారిని మరువలేదు. మాది చాల పేదస్థితి. తాతయ్య నేను కట్టెలు కొట్టి సంపాదించేవారము.

బాల్యంలో సినీయాక్టరు డాన్సులు చూచి నేర్చుకొనగా అందరూ పొగిడేవారు. అమ్మమ్మతో ప్రార్థన చేసికొనేవారము. అందరము కష్టపడి పని చేసుకొనే వారం. వీధి డాన్సరు నుండి సినిమా డాన్సరు కావాలని ప్రార్థించాను. ఆ రీతిగా ప్రార్థించవచ్చా లేదా అని తెలియని స్థితిలో దేవునిని అడిగాను. మా మామయ్య మమ్ములను ప్రేమగా చూడనందున చీరాల వెళ్ళి చిన్నగది అద్దెకు తీసికొని అమ్మ నేను చెల్లి అక్కడికి



చేరాము. అందరి బట్టలు ఉతికి సహాయపడి పనికి వెళ్ళేవాడిని. ఉదయము 4గం.లకు లేచి పనికి వెళ్ళి రాత్రి 12గంటల వరకు కష్టమైన పని చేసేవాడిని చెట్లు కొట్టుట, రోడ్డు పనికి వెళ్ళేవాడిని. వేరుశెనగ కోతలకు కూలిపనికి వెళ్ళేవాడిని. ఏ పనీ చేయకుండా సోమరిగా లేను. యవ్వనకాలం వచ్చాక లోకాశలకు లోనయ్యాను. 1996లో ఎ.పి. డాన్సు సంస్థలో మెంబరుగా చేరాను. చిన్న చిన్న వేషాలు లభించగా సినిమాలో యాక్షన్ చేసాను. చీరాలలో డాన్సు స్కూలుపెట్టి 2లేదా 3వేల మందికి డాన్సు నేర్పించాను. బేబీడాన్సు డాన్స్‌కి విద్యార్థులతో పాల్గొన్నాను. లారెన్స్ నేనయితే ఒక్క ఆదివారం కూడ చర్చికి వెళ్ళలేదు గాని నా భార్య చర్చిలో ఇంగ్లీషులో బైబిలు చదువుట నేను యింటిలోనుండి విని ఆశ్చర్యపడ్డాను. నేను వెళ్ళమని చెప్పలేదు. నా భార్య చర్చి నుండి తిరిగి వచ్చింది. నాకు చాల శాంతిగా ఉంది. కనబడని శక్తి పొందాను. "నాకొక ఉద్యోగం లభిస్తే దేవుని సేవిస్తానని" ప్రార్థించానన్నది. నా ప్రార్థనలు మోసకరమైనవైనను ఆమె విశ్వాసము బట్టి అక్టోబరులో డి.యస్.సి. చదువుకు 70వేలు ఆమె నాన్నగారు డబ్బు కట్టి చదివించారు. 60% మార్కులు నా భార్యకు వచ్చినందున దిగులు పడ్డాము గాని బోర్డులో చూడగా హైస్కూల్లో ఇంగ్లీషు టీచరుగా ఉద్యోగము లభించుట ఆమె దీన ప్రార్థనగా గ్రహించి దేవుని స్తుతించాము. అందమైన, గుణవంతురాలు, భక్తి గల స్త్రీతో నాకు ప్రేమ వివాహంలో నన్ను ఆశీర్వదించారు. నేను అనుమానంతో భార్యను బాధించి, చిత్రహింసలు పెట్టాను. ఆమె విలువ గుర్తించలేదు. నాకొక బిడ్డ కల్గి మరణించింది. మేమొక డాన్సు బృందంగా ఏర్పడి ప్రదర్శనలిచ్చిన సొమ్ముతో ఒకరికి గుండె జబ్బు ఆపరేషనుకు సహాయపడ్డాము. 17మంది విద్యార్థులకు విద్య గరపుటకు సహకరించాము. యీ రీతిగా సామాజిక దృక్పథంలో నా జీవితం కొనసాగింది. ధనవంతుడిని కాదు గాని నా విద్య పూర్తి చేయలేదు. మా మామగారు 2006లో చనిపోయారు. నన్ను బాగా ప్రేమించారు. డబ్బు లేక చనిపోయారు. ఆయన మరణం తర్వాత డాన్సు ప్రోగ్రాము ద్వారా పేద విద్యార్థులను ఆదుకున్నాను. నాలో పవిత్రత లేదు. చేయని పాపం లేదు గాని దేవుడిని ప్రార్థించుట మానలేదు. ప్రప్రథమంగా 2008 సంవత్సరములో సామాజిక అవార్డునిచ్చి గౌరవించారు. ఒంగోలులో పోలీసు గ్రౌండ్సులో ఉత్తమ సామాజిక అవార్డు 2011లో జనవరిలో కలెక్టరుగారితో అదే అవార్డు మూడవ అవార్డు పొందాను. 2012లో సెంట్రల్ గవర్నమెంటువారు పద్మశ్రీ అవార్డుకు రికమెండేషన్ చేసారు. యీ రీతిగా

చాల గౌరవము పొందాను. ఎన్నిక లేని స్థితిలో మేము పోషింపబడ్డాము. ముస్లిము స్త్రీ సాయిబాబా భక్తురాలు బి.ఎ.బి.యిడి.  చదువుకున్నది. 2008లో వివాహము జరిగింది.

నా భార్య దూరమయి వాళ్ళ నాన్నగారు పోలీసు కంప్లైంటు యిచ్చారు. కాని బెదిరించండి అని నా భార్య నన్ను క్షమించింది. అప్పుడే నాకు నా భార్యకు కౌన్సిలింగ్ ద్వారా ప్రార్థనలు చేసినందున నా భార్య నన్ను చేరింది. 2011లో నా భార్యకు డెలివరీ సమయము వచ్చింది. హైబిపితో నా భార్య బాధపడింది. నా భార్య స్థితి తనకు తెలియలేదు. నాకు చాల దుఃఖం ఎదురైంది. ఏమి చెప్పలేదు. డాక్టరు చూచి చాల క్రిటికల్‌గా ఉంది నొప్పులు కోసం ప్రయత్నిస్తామన్నారు. ఆ ఆస్పత్రిలో ప్రక్కవారంతా బాధతో విలవిలలాడుట చూచి భయపడింది. 2011 సంవత్సరములో నొప్పులు రాలేదు. బి.పి. తగ్గలేదు. పెద్ద ప్రాణానికి ప్రమాదమన్నారు. నేను కన్నీటితో దేవుని ప్రార్థించుట కారంభించాను. నీవొక అద్భుతం చేయమని ప్రార్థించాను. నా భార్యకు ఫ్రీ డెలివరీ జరిగింది. నా భార్య పట్ల దేవుడే అద్భుతం చేసారని డాక్టర్లు నర్సులు తెల్పారు. ఎన్. ఆవ్ఐ ఆస్పత్రి వద్ద వర్షం కోరగా వెంటనే వర్షం వచ్చింది.

2012వ సంవత్సరం షాలేము రాజుగారి వద్ద పాప మొదటి సంవత్సరం పుట్టినరోజు జరుపుకున్నాము. రెండవ బిడ్డ కూడా జన్మించింది. నా భార్య జీతం ఆగిపోయింది. యేసు సహాయం చేస్తారని చెప్పి ప్రభుని ప్రార్థించాను. కన్నీటి ప్రార్థనకు ఫలితమిస్తారని నమ్మాను.  నా ఆత్మీయ కుమారుడు తిమోతికి ఆర్థిక సహాయము కొరకు ప్రార్థించమన్నాను. మేము ఆస్పత్రికి చేరాము. నా ఆత్మీయ బిడ్డలంతా 30వేలు నాకిచ్చారు. నా భార్య యీ సహాయం చూచి దేవుని ప్రేమకై సంతోషించి స్తుతించాము. మరొక పాప పుట్టినపుడు గ్రహణము మొర్రితో పుట్టింది. మొఖ్ఖినోరు చూచి బాధపడ్డాను. చాల దుఃఖపడ్డాను. ప్రభుని మరలా ప్రార్థించాను. యిటువంటి బిడ్డని యిచ్చారేమని ప్రశ్నించాను. ప్రభువు యీ బిడ్డ నా మహిమ కొరకే అన్నారు. పాలు జాగ్రత్తగా యివ్వాలి ఊపిరితిత్తులలోకి పాలు వెళ్ళాయి. కండ్లు తేలవేసి బాధలో వుండగా యేసు రక్తంపై జయము మూడుసార్లు ముక్కుద్వారా పలకగానే సరయిపోయింది.

పుట్టిన ఒక్కరోజు వయస్సున్న బిడ్డపై ఎంతో ప్రేమ వుండగా నా ప్రభువుకు నాపై మరెంత ప్రేమ ఉంటుందో అని దేవుని ప్రేమ గ్రహించాను. చీరాలలో నున్న చర్చికి వెళ్ళి పాప పరిస్థితికై ప్రార్థించాను. పరలోక రాజ్యము చేరుకున్నా. నీ చిత్తమేనని ప్రార్థించాను. ఇమ్మానుయేలుగా నీవుంటావు అని ప్రార్థించి పాట పాడుకున్నాను. పాలు ఊపిరితిత్తులలోకి చేరినందున ప్రమాదమయింది. పరమతండ్రి చేయగలడు అని చీరాల బయలుదేరాను. ఆ బిడ్డను ప్రభువు మహిమార్థం బ్రతికిస్తారు అని అభయం కల్గింది. నా బిడ్డ ఆస్పత్రిలో నిద్రించుట ఆశ్చర్యం కల్గించింది. 3గంటలు వ్యవధిలో ఎక్స్‌రే తీయించాము. ఒక్కరోజు పాపకింత ప్రమాదమా? యిట్టి స్థితిలో బ్రతకుట అద్భుతమే. యేసు బాబు దంపతులు అక్కడ కన్పించారు. ఆమె పేరు భూలక్ష్మిగారు ఆమెకు రక్తము లేదు. ఆమె పడకపై బైబిలు కన్పించింది. యేసు గూర్చి చెప్పి ప్రార్థించాను. మరొక వ్యక్తి ఆమెకు రక్తమిచ్చారట ఆమె క్షేమంగా ప్రసూతి జరిగింది. నేను ఆస్పత్రికి రాగా భూలక్ష్మిగారికి అద్భుతము చేయుటకు నడిపించేవారు. సమస్తము సమకూడి జరుగుట గమనిస్తాము. పాప వయస్సుకు తగ్గట్లు బరువు సరిగ్గా ఉంటే ఆపరేషన్ చేస్తానన్నారు. అరకేజీ బరువు తగ్గింది. 5కేజీలు బరువు మాత్రమే ఉంది. చిన్న ప్రార్థన చేసాను. నా బిడ్డకు ఆపరేషన్ జరిగించమని ప్రార్థించాను. ఆ క్షణము బరువు చూచారు. అది అద్భుతంగా 5 కేజీల 600 గ్రాములు బరువుంది. ఆపరేషన్ సవ్యంగా జరిగింది. ప్రార్థన అద్భుతములు చేయించగలరు. ఆపరేషన్ తర్వాత 9కేజీలు బరువుంది. కొందరు విద్యార్థులకు సహాయపడ్డాను. నాపై తప్పుడు కేసులు పెట్టి జైలుపాలు చేయగా 50 రోజులు జైలులో గడిపాను. నా భార్య బిడ్డలు ఏడ్చేవారు. చాల దుఃఖపడేవాడిని. కేసు పెట్టిన వారిని కాల్చి చంపాలన్న కోపం వుండేది.

ప్రభువు జైలులో నుండగా దర్శించారు. దేవునికి దగ్గరయ్యాను. లోకానికి దూరమయ్యాను. సువార్త సేవ చేయాలన్నారు. నేను జైల్లో ముగ్గురికి సువార్త ద్వార రక్షణ పొందు ధన్యతనిచ్చాను. దేవుడు గొప్ప కార్యాలు చేస్తున్నారు. రేషన్ కార్డులు యిప్పించుట, సామాజిక సేవార్థము చాల కార్యక్రమాలు చేపట్టాను. గతంలో నా బాధలో అందరూ పారిపోయారు. యేసును పిలిచి ఏడ్చి ప్రార్థించినందున నన్ను విడిపించారు. ప్రజలంతా అవకాశవాదులేనని నమ్మాను. ధనబలము జనబలము అధికార బలము వున్ననూ నాకు దేవుని బలముంది. దేవుడు తోడుగా ఉన్నారు. కేసు పెట్టిన వారితో సమాధానపడ్డాను. శత్రువులతో సమాధానపడ్డాను. 2012లో మీటింగు నిర్వహించి ప్రభుత్వ అధికారులను ఆహ్వానించాను.

జనులు వెనుకంజ వేసారు. జనాలు ఎన్నో విపత్తుల నుండి తప్పించారు. 2013లో ఆ గ్రామంలో 105 మందిని రక్షణలోనికి నడిపించి నీటి బాప్తీస్మం యిచ్చాను. డాన్సు పనులన్నీ మానివేసాను. అందరి కోసం ప్రార్థించేవాణ్ణి. ఏ బైబిలు కోర్సులు చదవలేదు. గొప్ప దేవుని అండ నాపై ఉంది. బి.కె.పాలెంలో ప్రభువు నాకు దర్శనమిచ్చారు. ఎందరో క్రీస్తు పట్ల ఆకర్షితులగుట నాకే ఆశ్చర్యము కల్గించింది. ప్రభువే నాకు గురువు బోధకుడు. అనేక బైబిలు సత్యాలు బోధించగా వాక్యపరిచర్యలో నున్నాడను నాలుగు మీటింగులు జరిగించే సంఘాలున్నాయి. స్థలము ప్రభువు చూపించారు. నా భార్యం జీతం సేవకై వాడుచున్నాము. చిన్న గృహం ఒక మందిర నిర్మాణం జరుగుట ప్రభువు దీవెనగా భావించి స్తుతిస్తున్నాము. నా జీవితంలో ఎన్నో అవమానాల మధ్య దేవుడు ఆదరించారు. సేవకులలో ప్రేమ ఐక్యత కావాలి. సేవలో వాక్యం, ప్రార్థన ఉపవాసం నేర్పించి మంచి విశ్వాసంగా మార్చాలి. ఆ దీవెనకే నా ప్రార్థన. ఆమెన్.



## 47. హిందూ సాంప్రదాయములో జన్మించి బాగా పూజలు చేసేవారము. బాగా చదువుకోగల్గాను. ఫిట్స్ వ్యాధి బాధించింది. ఐ. ఎ. ఎస్. కోర్సుకు సిద్ధపడిన రోజుల్లో ప్రభువు నన్ను ఫిట్స్ బాగు చేసి సేవకు పిలిచారు. సంపూర్ణ సేవలో నున్నాను.

**పాస్టరు జాన్‌స్టీఫెన్, ఉండ్రాతమ్మడు గ్రామము**
**C/o. సీయోను షాలేము మినిస్ట్రీస్, శ్రీ ఏలియాగారు**
**ఫోన్ : 7672001887**

**"తనకు ఆశీర్వాదము కలుగజేయవలెనని కోరువాడు నమ్మదగిన దేవుడు తన్నాశీర్వదించవలెనని కోరుకొనును" – యెషయా 65:16**

**పరిచయం:**

ప్రభువు నామములో మీకు వందనములు. మేము దీనస్థితిలో హిందువులుగా జీవించాము. బాల్యంలో నాకు చాల అనారోగ్యము సంభవించింది. ఫిట్స్ వ్యాధి తీవ్రమై చనిపోతానని భావించేవారు. ప్రభువు నాకిచ్చిన అవకాశం బట్టి దేవునికి వందనాలు. గతంలో పేరు కిషన్. అమ్మ పేరు లక్ష్మి. వ్యవసాయం చేసేవారము. నాకు చెల్లి తమ్ముడున్నారు. క్రీస్తును నమ్మిన తర్వాత జాన్‌స్టీఫెన్‌గా పేరు పెట్టారు. మహబూబునగర్ జిల్లాలో ఒక పల్లెటూరులో నుండే వారము. బాల్యంలో ఏడు వరకు చదివాను. రెసిడెన్షియల్ స్కూలు బండారుపల్లెలో 10వరకు చదివాను.



ఖమ్మంలో బి.యస్.సి పూర్తి చేసి ఎమ్.ఎస్.సి. ఫిజిక్స్‌లో గోదావరి ఖనిలో పూర్తి చేసాను. చాల అమాయకంగా ఉంటూ లోకజ్ఞానం తెలియని వాడిగా బాగా చదివే వాడిని. నాకు బాల్యంలో చేపముల్లు గ్రుచ్చుకొని బాధపడ్డాను. నీసు పదార్థాలు తినేవాడిని కాదు. పూజలు చేస్తూ బాగా చదువుతూ చాల మంచివాడిగా జీవిస్తే అందరూ పెద్దబాబు అని పిలుస్తూ చాల గౌరవంగా చూచేవారు. మా ఆరాధ్య దైవము రాముడు. ఆహారపదార్థాలు స్టేషన్‌లో తిని భద్రాచలం వెళ్ళాలంటే బస్సు రాలేదు. తిరిగి వెళ్ళి పోదామని అడిగాను. ప్రతి సంవత్సరము తలనీలాలు

యిచ్చేవారము. నాన్న బాల్యంలోనే మరణించారు. నాకు 15 సంవత్సరాల వయస్సులో, ప్రతి సంవత్సరం మనమే వెళ్ళాలా, దేవుడు మన దగ్గరకు రాడా అని ప్రశ్నించగానే అమ్మ కోప పడింది. నాకు అనుకోని రీతిగా మూర్ఛల రోగం వచ్చింది. మందులు వాడిననూ ఫిట్స్ సరిగ్గా 12.05 నిమిషాలకు ప్రతి రోజూ వచ్చేవి. ఆస్పత్రిలో మందు రోజుకి మూడుసార్లు వాడేవాడిని. నా శరీరము వేడిలో పాడయిపోయి 20 కేజీల బరువును తగ్గి పోయాను. ఫిట్స్‌కు కోర్సు ఉండేది. రెండు నెలలు 21 రోజులు వాడితే ఒక్కసారి మానివేస్తే పని చేయదు. రోజూ నిద్ర వచ్చేది కాదు. ఫిట్స్ వల్ల పడిపోగా నురగ రక్తం వచ్చేది. నాలుక కట్ అయ్యేది. తినుటకు కుదిరేది కాదు. ఎవరో ఒకరు ఫలానా చోటకు వెళ్ళాలంటే వెళ్ళేవాడిని. ప్రత్యేక ఆహారం తీసికొనేవాడిని ఏమి తినలేక బాధపడేవాడిని. కాలేజీకి వెళ్ళి వచ్చేవాడిని. నా జీవితం ముగించాలని ఆశించాను. నాలో నేను చాల మరణవాంఛతో కుమిలిపోయాను. నోరంతా మంటతో ఉండేది. చనిపోవుటకు సిద్ధమయ్యాను. రోజూ తల్లి ఏడుస్తూ ఉండేది. 5 సంవత్సరాలుగా ఈ బాధలో వుండేవాడిని. బై.పి.సి. గ్రూపులో చదివి డాక్టరు చదివి మందు కనిపెట్టాలని ఆశించాను. రైలు క్రింద పడి మరణించదలిచాను. దారిలో ఎవరో నా గూర్చి చెప్పగా అమ్మ వచ్చి యింటికి తీసికొని వెళ్ళింది. ఒకసారి తప్పించుకొని  రైలు క్రిందపడి చనిపోదలిచాను. లోపల దిగులు ఉండేది. తల్లి బాధపడుతుందని తలంచాను. రైలు లేదన్నారు. నేను కూర్చున్నాను. ఒక రైలు కన్పించింది. పట్టాలు చేరాను. రైలు దగ్గరకు వచ్చినపుడు పోలీసువారు చాల వివరాలతో పంచనామా చేసి అమ్మకు యిబ్బంది కల్గుతుంది. అమ్మ ఏడుస్తుందని వెంటనే పడిపోయాను. తీరిగ్గా యింటికి వచ్చేసాను. లోలోపల ఏడ్చేవాడిని. నా యింటి దగ్గర బిందెలో అక్క నీరు తెచ్చే వేళలో ఆమె యింటిలో ఫ్యాను ఉంది. చీరతో ఉరి వేసికోదలిచాను. మెరూను రంగు చీర మెడకు కట్టాను. 4,5 సెకనులలో చనిపోదలిచాను. వెంటనే నా చెల్లి తమ్ముడు, అమ్మ పరాయి యింట్లో మరణిస్తే మా వాళ్ళను ఇబ్బంది పెట్టగలరని ఆలోచించి పొలము చేరాను. పొలములో వాడే పురుగుల మందు కన్పించింది. ఆ డబ్బా చాల ఖరీదు అన్నారు. చాల శక్తి గలది. త్రాగితే మరణిస్తారన్నాడు.

నాన్న తమ్ముడు మందు త్రాగి మరణించాడని గుర్తుకు వచ్చింది. త్రాగేద్దామని ప్రయత్నించగా డబ్బా జారిపోయింది. ఏమయింది? అని వారు పరిస్థితి గ్రహించి ఏడ్చారు. రాత్రి కాగానే ఫిట్స్ వచ్చేవని భయంలో వున్నాను. సాయంత్రం ఆ ప్రాంతం



తిరిగే వేళలో నన్ను గమనిస్తూనే వున్నారు. డోర్నకల్ నుండి మా వూరు స్టేషన్‌కు వచ్చారు. నన్ను చూచి ఏసుప్రభువు నీకు తెలుసా?  అని అడిగింది. లేదన్నాను. ఆమె వెంటనే మీ యింటివారంతా రక్షించుటకు వెదుకుతారని నా జీవితము సాక్ష్యము. అక్క మాట వినాలనిపించింది. స్వస్థపర్చు దేవుడని అక్క చెప్పింది. పాస్టరుగారి దగ్గరకు వెళ్ళి పరిస్థితి చెప్పగా ఆయన నా కొరకు ప్రార్థించారు. ఉదయాన్నే ఆలస్యంగా నిద్ర లేచాను. రాత్రి ఫిట్స్ రాలేదు. రోజు ఫిట్స్ వచ్చే వ్యక్తికి ఆగిపోతే మరణము తప్పదని వారి నమ్మకము. 3 రోజులు గడిచినా ఫిట్స్ రాలేదు. ఇక మరణిస్తాడని కనిపెట్టారు. చనిపోలేదా అనగానే నేను చనిపోను అన్నాను. వారం అయిన వెంటనే చావనే చావడని నమ్మి కూలీకి అమ్మ వెళ్ళిపోయింది. నాకు ప్రార్థించిన పాస్టరుగారికి నా స్వస్థత గూర్చి వివరించగా ప్రభువును నమ్మి రక్షించబడ్డాను. డిగ్రీ పూర్తి చేసాను. ఇంజనీరింగు ఫిజిక్స్‌లో చాల మార్కులు వచ్చాయి. జనగామ్ కాలేజీలో లెక్చరర్‌గా పని చేసాను. ఐ. ఎ. ఎస్ చదవాలని చాల ఆశించాను.

ఆ ప్రవేశ పరీక్షలు వ్రాయు సమయంలో యెషయా 65:16 ఆధారంగా నన్ను సేవకు పిలిచారు. పెద్ద ఉద్యోగం చేసి సేవకు సహకరిస్తానన్నాను. నీవే కావాలని ప్రభువు తెల్పారు. హొసన్న మినిస్ట్రీస్‌లో దైవజనునితో సహకరించాను. నన్ను వారి క్రింద ఉంచమని అడిగాను. నీవే స్వయంగా సేవ చేయాలి. ప్రభువు నీ సేవను విస్తరించగలరు అని ధైర్యం చెప్పగా సేవను స్వంతంగా ఆరంభించాను. ఎవరైన క్రీస్తునందున్న ఎడల నూతన సృష్టి అనే పేరున, న్యూక్రియేషన్ సంస్థగా ఆరంభించాను. నీ సేవ అనేక జిల్లాలు, రాష్ట్రాలలో శోభాతిశయంగా సేవలో రాణిస్తావని వాగ్దానమిచ్చారు. నాకు అమ్మ ఇచ్చిన నా వాటా స్థలమును పరిచర్యకై యిచ్చాను. మందిరాన్ని కట్టించాము. నాదని వున్న ఆస్తి ప్రభువుకిచ్చాను. దేవుడు వెదకి రక్షించు గొప్ప దేవుడు.

చాల కాలము ప్రార్థించి పరిశుద్ధాత్మను పొందాను. నేను బలహీనుడనైన స్వస్థతా వరమిచ్చి దీవించారు. నాతోటి వారు పెద్ద కలెక్టరు హొదాలో నుండగా నేను దైవ సేవలో గొప్ప దేవుని పరిచర్యలో ఘనంగా నిలిచి జీవించు కృపనిచ్చారు.. అయోగ్యుడనైన నన్ను రక్షించి విద్యావంతుడిగా నిలిపి చివరకు గొప్ప సేవ చేయు ధన్యతనిచ్చారు. ప్రభువు కృపతో సేవ జయకరంగా చేయుటకు ప్రార్థించండి. ఆమెన్.

# 48. చదువు రాని నేను స్వంత తల్లి తృణీకరించినను నా ప్రభువు నన్ను రక్షించి తన బిడ్డగా ఆదరించి పాటలు పాడు పరిచర్యనిచ్చి సాక్షిగా దీవించారు

సిస్టర్ రూతు, C/o. శ్రీ సామ్యూల్ ఆర్మర్
జీజస్ పెంటకోస్టల్ ప్రేయర్ మినిస్ట్రీస్, నిజామాబాద్
ఫోన్ : 7675839541

"యెహోవాయందు నమ్మకముంచువారు కదలక నిత్యము నిలుచు సీయోను కొండవలె నుందురు" – కీర్తనలు 125:1

**పరిచయం:**

ప్రభువు గొప్ప నామములో వందనములు. బాల్యంలో నా పేరు రుక్మిణి. క్రీస్తును అంగీకరించిన తర్వాత రూతుగా పేరు వచ్చింది. నన్ను నేడు తన సేవకురాలిగా మార్చారు. తల్లి నేను నల్లగా పుట్టానని నాకు తన పాలు యివ్వలేదట. ఆమె ఆస్తిపరురాలు. తెల్లగా ఉంటుంది. నాకు అన్న, అక్కలున్నారు. నాకు పాలివ్వని రోజుల్లో గేదేల దగ్గర పాలు తెచ్చి పట్టించేవారట. మా కుటుంబంలో పితరుల శాపము నా ద్వారానే పోయింది. 1989 మార్చి రేడియో ప్రసంగాలు విని క్రీస్తుని అంగీకరించాను. నాకెవరూ క్రీస్తును గూర్చి చెప్పలేదు. కుట్టుపని చేసేవాడి సినిమాలు బాగా చూచేదానను. మేనబావను పెండ్లి చేసుకున్నాను.



5 నెలల కఠినవేవిళ్ళ వల్ల పని చేయుట లేదని నా భర్త, అమ్మ అన్న కొడుకు పెద్దలతో వచ్చి నా మెడలో మంగళసూత్రాలు లాగిపడవేసి నన్ను పుట్టింటికి పంపేశారు. 5నెలల వివాహం జీవితంలో భర్త తోడు లేదు. నాకు పాప పుట్టింది. నాకు 16సంవత్సరాల వయస్సు. నేను పుట్టింటిలో లేను. మిరియాలగూడెంలో బంధువులు మా ప్రాంతము వచ్చి మీటింగులు జరిపారు. మా బంధువు నన్ను చెట్టు దగ్గర నిలిచి వుండగా నా పేరు పిలిచి మీటింగులో పాట పాడమన్నారు. మైక్‌లో పాడుచూ ఉండగా బల్ల వణకసాగింది. మరొక పాట పాడమన్నారు. "అమ్మా, నీవు దేవుని బిడ్డవు, దేవుడు నిన్ను వాడుకుంటాడని చెప్పి పిలిచేవారు. నేను ఒక చిన్నమ్మ యింట్లో



పాపతో ఉంటూ కూలిపనికి వెళ్ళుట లేదా జాకెట్లు కుట్టి జీవితం గడిపేదాన్ని. కళ్ళు మూసికొని పాటలు పాడుతూ 8సంవత్సరాలుగా సేవలో వున్నాను. అరటిపండు మాత్రము తినేదాన్ని. నాకు చదువురాదు. డాక్టరు నన్ను పండ్లు తీసికొని సేవ చేయాలని చెప్పారు. డాక్టరుగారు అన్నయ్యవలె ప్రేమించే వారు. చిన్నమ్మ కూడా నేను పాప పాటలకు ఎవరు పిలిస్తే వారి వద్దకు ఏ వూరయినా వెళ్ళుచున్నందున యింటి నుండి తరిమి వేసారు. సంపూర్ణంగా సేవలో పాటలు పాడు సమయాన దుష్టశక్తులు పారిపోవుట, పరిశుద్ధాత్మలోనికి స్పష్టంగా ప్రభువు చూపించేవారు. పరిశుద్ధాత్మ దేవుడు నాకు సమస్తము తెలిపేవారు. నా తల్లి, చిన్నమ్మ నన్ను నిరాకరించి బాధపెట్టేవారు. తప్పు చేయనప్పటికీ యీ బాధలేమి అనిపించేది. ఎన్నో స్థలాలకు ఎన్నో జిల్లాలకు సేవకు వెళ్ళగా ప్రభువు నామములో పాటలు జీవంతో పాడి దేవునిని మహిమపర్చేదానిని. సరియైన ఆహారము తీసికోనందున వృద్ధులకు శరీరంగా క్షీణించగా డాక్టరు సలహా మేరకు సి విటమిన్ లోపమయింది. ఆసక్తితో గొంతు పట్ల శ్రద్ధ వహించేదానిని. పాటలు పాడుచుండగానే దురాత్మలు పారిపోయేవి. అమలాపురము రాజమండ్రి, క్రొత్తపల్లి, గుడివాడ, ఏలూరు విజయవాడ మీటింగ్సులో పాల్గొన్నాను. నాకు చదువు రాదు.

1994, 95 డిసెంబరులో సేవకు పిలిచారు. యోనాను పిలిచినట్లు నన్ను పిలిచారు. నేనుండవలసిన స్థలములో దేవుడు కోరిన స్థలములో నన్ను వుంచారు. నన్ను కూర్చోబెట్టి నేర్పించారు. నేను సేవ చేయనంటే చేయిస్తున్నారని డిమాండ్సు చేసేదానిని. పౌరుషముతో అడిగిన ప్రతి మాట నెరవేర్చారు. పరిచర్యలో కమ్యూనిస్టు నాయకుని అనుచరులు నేను ఆహ్వానించగా వంగి నమస్కరించేవారు. నన్ను దేవుని ప్రతినిధిగా గౌరవించేవారు. తెల్లవారి 5గంటలకు నా పాట విని గేదెలకు పాలు కొనేవారు ఆగి వినేవారు. నేను ఆ గ్రామంలో పరిసర గ్రామాలలో వాక్య పరిచర్య పాటల పరిచర్య కొనసాగించుచున్నాను. క్రిస్మస్ కార్యక్రమాలకు హిందువులను ఆహ్వానించేదాన్ని. ఈ రీతిగా నాలుగు గ్రామాలలో దేవుడి సేవ నేను కొనసాగిస్తున్నాను. ప్రభువు బైబిలు చదువుట నేర్పించారు. వాక్య పరిచర్య చేయగల్గాను. కొందరు అంగీకరించిన, కొందరు వ్యతిరేకించారు. ఎన్నికలేని, తృణీకరించబడిన నన్ను ఆత్మతో నింపి ప్రతిచోట సాక్షిగా నన్ను కాపాడి నడిపిస్తున్న దేవుని కృపకై స్తుతిస్తున్నాను. నా కొరకై ప్రార్థించండి. ఆమెన్.

## 49. నామకార్థ క్రైస్తవ కుటుంబములో జన్మించాను. యవ్వనంలో గాడి తప్పిన నన్ను అక్క భక్తితో క్రీస్తు దగ్గరకు నడిపించి రక్షణ నందించింది. కేన్సరు బాధించగా మరణస్థితిలో బ్రతికించి సాక్షిగా సేవలో నుంచి క్రీస్తు ప్రేమిస్తున్నారు

**బ్రదర్ పి. సురేష్ బాబు**
**కోడుమూరు, కర్నూలు జిల్లా**
**ఫోన్ : 9948698108, 9505200430**

**"శ్రమదినమున కృంగిన యెడల నీవు చేతకానివాడవగుదువు" – సామెతలు 24:10**

**పరిచయం:**

మన ప్రభువును ఘనమైన యేసు నామములో శుభములు. నా పేరు సురేష్‌బాబు. నా జీవితంలో చేసిన అద్భుతాలను వివరించదలిచాను. నేను పుట్టింది దేవరకొండ మండలము పొట్లపాడు గ్రామము. నేను 9వ తరగతి చదివాను. నాన్న అనారోగ్యం బట్టి నా చదువు ఆపివేసాను. మేము ఐదుమందిలో అక్క పెద్దదిగా నుండి నన్ను తన దగ్గర పెంచింది. నేను యవ్వనములో అర్థం కాని స్థితిలో వ్యర్థం అయిన జీవితంలో సినిమాలు చూస్తూ గడిపేవాడిని. ఆ రోజుల్లో అక్క చాల భక్తిగా ఉంటూ చర్చికి రమ్మని బలవంత పెట్టేది.



ఒక చిన్న గదిలో ఆరాధన జరిపే ఒక గ్రుడ్డి పాస్టరు డేవిడ్ గారు ప్రసంగించారు. ప్రకటన 3:16లో వెచ్చగానైనా చల్లగానైనా లేవు గనుక ఉమ్మి వేస్తున్నా అన్నారు. నీ మనస్సు ఇక్కడ లేదని కూడా చెప్పారు. నేను అయిష్టంగా ప్రార్థన ఆరంభించాక తీరిగ్గా వచ్చి వెనుక కూర్చున్నాను. సినిమాకు వెళ్ళాలని ఆశించాను. సినిమాకు వెళ్ళినా ఆ పాస్టరుగారి మాటలు నన్ను వెంటాడాయి. నా బ్రతుకీరీతిగా ఉన్నదేమన్న బాధతో సగము సినిమానుండి యిల్లు చేరాను. అక్కతో నా మార్పు గూర్చి చెప్పాను. 1992లో వాక్యము విని విధేయుడనై పశ్చాత్తాప ప్రార్థన ద్వారా రక్షణ పొందాను. నమ్మి బాప్తీస్మము పొందాలని శంకరయ్యగారి వద్ద బాప్తీస్మం తీసుకున్నాను. ఆత్మీయంగా



దేవునిలో బలపడ్డాక, రాజమండ్రిలో బైబిలు ట్రయినింగుకు పంపారు. ఆయా ప్రాంతాలలో ఆత్మలజాలరిగా ఉండగా 1998లో మంచి విశ్వాసిగా నున్న ప్రార్థనాపరురాల్ని భార్యగా నాకిచ్చారు.

ముంబాయిలో యవనస్థులు నపుంసకుల మధ్య వచ్చిరాని భాషలో సువార్త చెప్పి సేవ చేసాను. 2012లో మా గ్రామము చేరాను. అక్కడ దేవుని మందిర నిర్మాణము చేయగల్గాను. స్వంత పరిచర్య ఆరంభించాను. ఆమె 40రోజుల ఉపవాసంలో నాలో తీరని బలహీనత ఉందని చూపించారు. నేను పట్టించుకోలేదు. బండపల్లెలో సువార్తలో ఉన్న రోజుల్లో రాత్రి వెన్నెముక బాధ తీవ్రమైంది. ఎమ్.ఆర్.ఐ రిపోర్టులో వెన్నెముక ఎముకలు క్షీణించాయి. కాన్సరు అనే నిర్ధారణకై 30వేల సొమ్ము సంఘస్తులు సహాయం చేసారు. చివరకు నాల్గవ స్టేజీ కేన్సరు అని నిర్ధారణ చేసి 6నెలలు మాత్రమే బ్రతుకుతావన్నారు. భయము లేనట్లు నేను నా భార్య నవ్వుతూ వుండుట చూచి దేవుడు మరణము యిచ్చే స్థితి ఆయన చిత్తమే. కేన్సరు ఎముకలను తినేసిందని పడకపై 2 నెలలు గడిపాను. కేన్సరు బాధకన్నా సేవ చేయలేదన్న బాధగా ఉండేది. యిప్పటికి 4 సంవత్సరాలుగా కేన్సరు వ్యాధితోనే ఉన్నాను. ఊపిరితిత్తులో గడ్డ ఉంది, మాకు అర్థమగుట లేదని డాక్టర్లు చెప్పుతున్నారు. దేవుడి చిత్తంలో 2020లో నీరునిండిన ఊపిరితిత్తుల నుండి నీరు తీసివేశారు.

సామె 24:10 – "శ్రమ దినమున కృంగిన యెడల నీవు చేతకాని వాడవగుదువు" ఈ శరీర రోగ విషయంలో కృంగరాదని ఈనాటి వరకు ధైర్యంగా ఉంటున్నాను. 1992వ సంవత్సరములో నా పాపరోగం పోయింది. శరీరరోగం కన్నా పాపరోగం భయంకరమైనది. యేసును నమ్మితే పాపరోగము తొలగించగలరు. హెబ్రీ బాలురు చెప్పినట్లు దేవుడు రక్షించిన రక్షించకపోయినా సాక్షిగా నున్నట్లు నా రోగం బాగు చేసినా చేయకపోయినా భయపడను. ప్రభువును నమ్ముతూనే వుంటాను. నా విమోచకుడు సజీవుడు. నన్ను ఆదుకుంటాడు. నేను ధన్యుడను. ప్రార్థించండి. ఆమెన్.

# 50. క్రీస్తును ద్వేషించి విగ్రహాలను పూజించు కుటుంబంలో జన్మించాను. వీరభద్రుడు మా గృహదైవంగా చాల నిష్టగా పూజించేవారం. అత్తగారు నా భర్త క్రీస్తును తెలిసికొన్ననూ నన్ను నిర్భందించలేదు. క్రీస్తు ప్రేమను గూర్చి తెలిసికొని క్రీస్తును వెంబడిస్తూ ఆనందిస్తున్నాను

**శ్రీమతి సుజాత, కాకినాడ**
**C/o. భానుప్రకాష్ గారు,మై టెస్టిమోనీ టి.వి. ఛానల్**
**ఫోన్ : 9010446420**

"మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక మన పాపములను క్షమించి పవిత్రులనుగా చేయును"
**– 1 యోహా. 1:9**

**పరిచయం:**

ప్రభువు నామములో మీకు నా వందనములు. నా పేరు సుజాత. మా స్వంత ప్రాంతము కాకినాడ. నా తల్లిదండ్రులకు 5 మంది సంతానము



కలిగారు. మేము హిందూ సాంప్రదాయాలనాచరించేవారం. వీరభద్రుడు మా యింటి దైవముగా ఆరాధించే వారము. మా తల్లిదండ్రులు విగ్రహారాధన చేయుట వల్ల మేము అనుసరించాము. మా యింటి ముందు నివసించే ఒక గృహంలో నుండే నర్సమ్మగారు హిందూ మతంలో నుండి క్రీస్తును అంగీకరించారు. రోజూ మా యింటికి వచ్చి దేవుడి మాటలు చెప్పగా వినిపించుకోలేదు. క్రీస్తు ప్రభువు గొప్ప దేవుడు, నమ్ముకొనండని చెప్పగా విసుక్కొని పనులున్నాయని వెళ్ళి పొమ్మని తృణీకరించేవారము. ఆమెకు కోపం వచ్చేది కాదు. క్రైస్తవులంటే యిష్టత లేదు. పేదవారి దేవుడు తక్కువ కులస్తుల దేవుడు అని తలంచాము. కుష్టువారు క్రీస్తు పాటలు పాడుట గమనించేవారము. క్రీస్తును నమ్మిన కుటుంబములో వివాహము నిర్ణయమయింది. నీ భర్తకు నచ్చితే నీ దారికి తెచ్చుకో లేదా అత్తగారి మతం తీసికో, ముందుగా పెండ్లి జరగనీయని మంచి కుటుంబమని వివాహము చేసేసారు. నేను నా నమ్మకంలో నుండే దానిని. మా అత్తగారు రోజూ ముసుగు వేసికొని కన్నీటితో



ప్రార్థించేవారు. మా బంధువుల యింట్లో వీరభద్రుని పూజకై మమ్ములను ఆహ్వానించారు. నేను నా భర్త వెళ్ళి బయట నిలబడి ఉండగా వీరభద్రుడి ఆత్మ ఒక వ్యక్తిలో ఆవరించి నేను బయట నిలిచి ఉన్నందున లోపలికి ఆహ్వానించి జాతకము చెప్పింది. నన్ను వీరభద్రుని పూజించాలని, అప్పుడు బిడ్డలు కల్గుతారు నా పేరు పెట్టాలని చెప్పారు. ఆ తర్వాత నేను ఆ దేవునికి దీపారాధన శ్రద్ధగా చేయుటకారంభించాను. అత్తగారి ప్రార్ధనలు గమనించి చాల విసుగ్గా చిరాకుపడేదానిని. మా అత్తగారు మా యింటిలో క్రైస్తవ కూడిక ప్రార్థనా సమావేశాన్ని ఒకరోజు నిర్ణయించి మంచి పాటలు పాడుచు క్రీస్తు మాటలకై దైవజనుని ఆహ్వానించారు. ఆ రోజు నేను పుట్టింటికి వెళ్ళి సాయంకాల సమయంలో మా అత్తగారిల్లు చేరాను. అక్కడ క్రీస్తు విశ్వాసులంతా కూడి వుండుట ఆశ్చర్యం కల్గించింది. ఆ సువార్త కూటంలో స్టేజి వేసి షామియానా వేసి వుంది. ఆ పాస్టరుగారు వాక్యపరిచర్య జరుగు సమయంలో లోపల కూర్చుని వుండగా నా భర్త నన్ను వచ్చి పాల్గొనమని చెప్పారు.

దేవుని గూర్చి రెండు అభిప్రాయాలు కల్గించింది. అసత్యములో నున్నావని సత్యములో వుండాలన్నారేమి? అని నా భర్తతో మాట్లాడగా నీవే ప్రార్థించి తెలిసికో అని నా భర్త చెప్పారు. నేను ప్రార్థించుకొనుటకు నిర్ణయించే వేళలో పాస్టరుగారు భార్యతో యింటికి వచ్చారు. నేను సూటిగా ఖండించి మాట్లాడి క్రీస్తును నమ్మితే సొమ్ములు తీసివేయాలా ముసుగు వేసి ఏడ్చి ప్రార్థించాలా అని ప్రశ్నించాను. మా బంధువులు కూడా నా యింట్లో వున్నారు. అలా మాట్లాడిననూ నా మనస్సులో ఆందోళన ఉండేది. మాకు తెలిసిన కుటుంబంలో ఒక బాబుకు కిడ్నీ వ్యాధి కల్గింది. "సుజాతా, నీవు నీ యింటి వారు చర్చికి వెళ్తున్నారు గనుక ప్రార్థించి స్వస్థతకై దైవజనునికి తెల్పండి" అని అడిగారు. నేను మోకరించి ప్రార్థించే ఆశ కల్గింది. ఆ కుటుంబము చాల హిందూ పూజలు చేసేవారు. క్రీస్తు దగ్గరకు వస్తున్నారంటే క్రీస్తులో శక్తి ఉందని నమ్మి కన్నీటితో ప్రార్థించసాగాను. బాగా ప్రార్థించాను. ఆ రాత్రి నన్ను దేవుడు దర్శించారు. నా పశ్చాత్తాప ప్రార్థన రక్షణానుభవాన్ని కల్గించింది. నేను అత్తగారి నమ్మకాన్ని ఏకీభవించని రోజుల్లో వేదనతో మనశ్శాంతి లేక మరణించాలనిపించింది. మరలా జ్యోతిష్యము వైపు మనస్సు కల్గేది. పూజా సామ్రాగితో వీరభద్రుని పూజకి వెళ్తే నాకు చెప్పేవారు కాదు. మనుష్యులకు శక్తి ఉంటుంది. వారే శాసిస్తే మాట్లాడలేరు. చాల చోట్ల నా కొరకేమీ పూనకంలో మాటలు నా గూర్చి చెప్పలేక పోయారు. ఈ దేవుళ్ళపై వ్యతిరేకత కల్గింది. కోరిన సమాధానం రానందున క్రీస్తు మార్గంలో ఉండాలని కోరుకున్నాను. నేను ఎదుర్కొన్న స్థితి బట్టి విగ్రహారాధన మానుకున్నాను.

ఒకరోజు ఉదయ కాలంలో స్కూలు నుండి క్రైస్తవ పాటలు విన్పించాయి.

నాకు నచ్చాయి. నేను అప్పటినుండి చర్చికి వెళ్దామని నిర్ణయించుకున్నాను. దేవుని సన్నిధికి వెళ్ళాలనిపించింది. బైబిలు యింటిలోని నా భర్తకిచ్చి మీరు తీసుకొని వెళ్ళితే నేను వచ్చి తీసుకుంటానన్నాను. ఆ రోజు పాస్టరుగారి మాటలు నాకు బలంగా తాకాయి. క్రీస్తు దేవుడై యుండి మనిషిగా వచ్చి సిలువ వేసి బాధించగా రక్తం కార్చబట్టి మనకు మోక్షమార్గం సిద్ధపర్చారన్న మాటలు తాకాయి. రక్షణ లేనిచో నరకం తప్పదు. అగ్ని ఆరదు, పురుగు చావదని అర్ధమయింది. నాలో పశ్చాత్తాపంతో ప్రార్థించాక రక్షణ పొందిన అనుభవంతో ఆనందిస్తూ బాప్తీస్మము కోరాను. నేను మరణిస్తే నరకంలో పడకుండా పరలోకం చేర్చగలరు. అట్టి విశ్వాసంతో అత్తగారు భర్త సంఘ విశ్వాసులతో ఆత్మీయంగా బలపడుచున్నాను. నా స్వకీయులు పూజలు చేయుట లేదని విమర్శించేవారు. గతంలో నోములు నోచుకొని చక్కని పూజలు చేసావు. నూనె వేస్తే నీగతి మారిపోతుందని హెచ్చరించారు. నేను స్థిరమైన విశ్వాసంతో ఎన్నటికీ తిరిగి విగ్రహాల జోలికి వెళ్ళను. పేదరికం ఎదుర్కొన్ననూ క్రీస్తు నాకు చాలునని సాక్ష్యమిచ్చాను. నా యింటి పరిస్థితి చాల దీనస్థితిగా పూరింట్లో వుండేది, కాని దేవుడు మా స్థితిని మార్చి మంచి యిల్లు నిచ్చారు. ఆర్థిక స్థితిని స్థిరపర్చారు. క్రీస్తులో శాంతి, సమాధానం, ఆనందముంది. ఎన్నో పూజలు చేసినపుడు లేని ఆనందము క్రీస్తులో పొందాను. క్రీస్తే గొప్ప రక్షకుడు. పరలోకం చేరు మార్గం చూపారు. క్రైస్తవ విశ్వాసుల సహనం ప్రేమ గొప్పది. ప్రియ చదువరీ క్రీస్తే నిజ రక్షకుడు. మీరంతా క్రీస్తును నమ్మండి. నాకెవరూ బలవంతపెట్టి క్రీస్తును అంగీకరించే స్థితి రాలేదు. క్రీస్తు అందించే రక్షణ స్వయంగా అన్వేషించాను. వీరభద్రుడిని పూజించిననూ ఏమి మార్పు లేని స్థితిని బట్టి, ఇక క్రీస్తులో ప్రత్యేకత ఏమై యుంటుందో కనిపెట్టి చూచి స్వయంగా, నా యిష్టతతో బాప్తీస్మ అనుభవం పొందాను. స్వకీయుల విమర్శలను పాటించనంత దృఢసంకల్పముతో క్రీస్తును నమ్మి క్రమంగా చర్చికి వెళ్ళి వాక్యము వినుట ద్వారా ఆత్మీయంగా బలపడ్డాను. క్రీస్తు గూర్చి మరెక్కువగా తెలిసికొన్నాను. నా స్వకీయులంతా రక్షణ పొందాలని భారంతో ప్రార్థిస్తున్నాను. క్రైస్తవులపై ద్వేషం, నా అత్తగారి ప్రార్థనల పట్ల నిరసనను బట్టి పశ్చాత్తాప పడ్డాను. ప్రభువు క్షమించి నెమ్మది అనుగ్రహించారు. నన్ను వెదకి రక్షించి సాక్షిగా మార్చిన నా రక్షకునికి స్తుతి మహిమ కల్గు గాక. ఆమెన్.



## 51. క్రీస్తును నమ్మని అన్యుల కుటుంబంలో జన్మించాను. బాల్యంలో క్రీస్తు గూర్చి స్కూల్లో తెలిసింది గాని నమ్మలేదు. ఉద్యోగిగా తోటివారి ద్వారా రక్షణ పొంది, క్రీస్తును గూర్చి ఎక్కువగా హెబ్రోను విశ్వాసి ద్వారా ఆత్మీయంగా బలపడ్డాను. వాక్యము ద్వారా బోధల ద్వారా దేవుని చిత్తంలో సేవకుడిగా సేవిస్తున్నాను

బ్రదర్ చంద్రారెడ్డి గారు
హెబ్రోను మందిరం, శంషాబాద్
ఫోన్ :

**"యెహోవా నామము బలమైన దుర్గము నీతిమంతుడు అందులోనికి పరుగెత్తి సురక్షితముగా నుండును" – సామెతలు 18:10**

**పరిచయం:**

ప్రభుని నామములో మీకు శుభములు. నా పేరు చంద్రారెడ్డి. హిందూ సాంప్రదాయ కుటుంబంలో జన్మించాను. నలుగురు సంతానంలో రెండవ వ్యక్తిని. క్రీస్తును అంగీకరించినప్పుడు వయస్సు 22 సం. మాగ్రామము వెంకటరెడ్డిపాలెం. మంగళగిరి దగ్గర ఆంధ్రప్రదేశ్, గుంటూరు విజయవాడ సమీపంలో ఉండేది. బాల్యం నుండి రాముడును పూజిస్తూ రాముడి పేర్లు వచ్చేవి. క్రీస్తు దేవుడని బాల్యంలో చదివిన క్రైస్తవ స్కూల్లో గ్రహించాను. ట్రాన్స్‌పోర్టులో నేను పని చేసేవాడిని. నాతోటి వారు సినిమా పాటలు పాడుచూ, త్రాగుచూ ఉండగా వారితో సహవాసం చేస్తూ ఆనందించే వాడిని. వారిలో యిద్దరు క్రీస్తు బోధకుల ప్రభావంతో



మారుమనస్సు పొందగానే వారి జీవితంలో మార్గం మారింది. వారు చక్కని ప్రభుని మాటలు పాటలు గమనించి ఆశ్చర్యపడి ఆకర్షింపబడ్డాను. 11వ ఏట క్రీస్తు తెలుసును. రోమా 10లో వినుట వలన విశ్వాసం కల్గింది. పనిలో నుండగా క్రీస్తు నన్ను రక్షించారు. నాలోకి పరిశుద్ధాత్మ దేవుడు ప్రవేశించాడని తెలిసికొన్నాను. నాతో పని చేసిన వారు క్రీస్తు నమ్మిన వారి నుండి క్రీస్తు గూర్చి తెలిసికోవాలనే తపన రోజూ అధికముగా

కల్గింది. ట్రాన్స్‌ఫోర్టులో నా బండి లోడింగ్‌కు తీసికొని వెళ్ళినపుడు బ్రోకరు ఆఫీస్‌లో కమీషన్ తీసికొనుట అబద్ధాలాడుట అలవాటయ్యింది. నా ప్రభువు నాలోకి వచ్చాక యథార్థత ప్రభువు నేర్పించారు. చదువుచున్న బైబిలు ఎన్నో విషయాలు నేర్పించింది.

"మనము దేవుని పిల్లలమని ఆత్మ తానే మన ఆత్మతో కూడా సాక్ష్యమిచ్చు చున్నాడు. క్రీస్తుతో కూడ శ్రమపడిన యెడల క్రీస్తుతోడి వారసులము". గతంలో లోకాశలపై అసహ్యత కల్గింది. అబద్ధాలు, లంచాలు తీసికోను మానివేసాను. నాతో 10మంది వ్యక్తులు లంచాలు తీసికొనేవారు. ఆఫీసులో చాల కరెక్టుగా లెక్కలు చెప్పేవాడిని. మిగిలిన తొమ్మిది మంది నన్ను నిందించి బాధించేవారు. నన్ను ఉద్యోగం మానివేయాలని నిర్భందిస్తూ హీనంగా కుష్టువ్యాధిగ్రస్తులను వెలి వేసినట్లు చూచేవారు. నీతియుక్తమైన జీవితం, పరిశుద్ధ జీవితం గూర్చి ఆలోచిస్తూ ఆచరించే వాడిని. మా ఆఫీసు ప్రక్కనే ఒక చర్చి ఉండేది. ఆర్.సి.యం. చర్చిలో ఆచారాలన్ని చూచి ఆశ్చర్యపడ్డాను. సహవాసం గూర్చి తెలియకపోయినా మేనేజరును అనుమతి తీసికొని చర్చికి వెళ్ళేవాడిని. ఒకరోజుసెలవు పెడితే రెండు రోజుల జీతము కట్ చేసేవారు. సెలవు వుండేది కాదు. నాలో ఆధ్యాత్మిక ఆకలి దాహముండేది. ఒకసారి హెబ్రోను సహవాసంలో నున్న సోదరుడు మా ఆఫీసుకు వచ్చి తన చర్చికి ఆహ్వానించాడు. ఆనందించాను.

ప్రభువు ఆయనను నా కోసం పంపారని తలంచాను. మంగళగిరిలో మందిరముంది. 500మంది సంఘంలో నన్ను చేర్చుకున్నారు. ప్రతి ఆదివారం వెళ్ళేవాడిని. దేవుడు నాతో మాట్లాడారు. 1998వ సంవత్సరం నుండి నేను వెళ్ళుట కారంభించాను. వాక్యం ద్వారా మాట్లాడారు. యెషయా గ్రంథము 58:13 ఆధారంగా విశ్రాంతి దినాన్ని ఘనంగా ఆచరిస్తే ఉన్నత స్థలములో నిలువబెట్టగలనన్న వాగ్దానం చదివాను. జీతము నాకు 1200 రూపాయల జీతం కట్ చేసినా సెలవు పెట్టి మందిరానికి వెళ్ళాను. నేను ప్రభువును నమ్మినందున ఆఫీసు వారు తిట్టుట నిందించి అవమానించుట కారంభించారు. నాకు 400రూ. తగ్గించి 800రూపాయలు నాకిచ్చే వారు. దేవుని మాట ప్రకారము నమ్మినందున బ్యాంకులో ఉద్యోగము ప్రభువు నాకిచ్చినందున 6000 రూ పొందు ధన్యత యిచ్చారు. నేను ఒక షాపు పెట్టుకుంటే నాకు సమయం లభిస్తుందని తలంచగా బ్యాంక్ జాబు క్రమమని ప్రభువు తెల్పారు. 1998వ సంవత్సరంలో ఉద్యోగిగా స్థిరపడి ప్రతి మీటింగునకు హాజరయ్యేవాడిని. నాలో ఆత్మీయదప్పిక, ఆకలి నాకుండేది. అక్కడి వారు నన్ను ఆధ్యాత్మికంగా చాల



బలపర్చేవారు. నా ఆసక్తి గమనించి అందరూ ప్రార్థించేవారు. 2005వ సంవత్సరములో మా యింటివారు నాకు పెండ్లి చేయదలిచారు. నాతోటి విశ్వాసులను మా యింట్లో కూర్చునబెడితే మా నాన్న అసహ్యించుకొనే వారు. కొన్నిసార్లు మా యింటిలో ప్లేటులలో భోజనం పెట్టినపుడు వారి ముందే అవమానపర్చేవారు. అందరూ మాంసం తింటే ఎముకలు మెడలో వేసికుంటారా అని అవమానించేవారు. నా బంధువులు ప్రభువు వస్తున్నాడనే వారు. జనులు మిమ్ములను నిందించి హింసించి చెడ్డమాటలు పలుకునప్పుడు మీరు ధన్యులు అనే వాక్యం నన్ను బలపర్చేది. నేను చేయు ఉద్యోగ ప్రాంతంలో నా బైబిలు కీర్తనపుస్తకం నా దగ్గరనే ఉండేది. దేనికీ చింత నాలో ఉండేది కాదు. ఆనందంగా ప్రభువు ధ్యానంలో ఉండేవాడిని. నా వద్ద రేడియో ఉండేది. ఖాళీ సమయాల్లో వాక్యం వినేవాడిని. ఎక్కడికి వెళ్ళినా నా వాహనం సమయానికి షెడ్డులో పెట్టి త్వరపడి మందిరానికి వెళ్ళుటకు త్వరపడేవాడిని. చాల స్పీడుగా వెళ్ళేవాడిని. నా విశ్వాస జీవితం కొనసాగించాను.

**నా వివాహానుభవం :**

ప్రభువును నమ్మిన అమ్మాయిని వివాహము చేసికొనదలచానన్నాను. మా బంధువుల అమ్మాయి కట్నం యిస్తారని, తోటలున్నాయని ఆశ పెట్టారు. నీవు పెండ్లి చేసికొని నీ మార్గంలోకి తెచ్చుకో అన్నారు. బలవంతపర్చకని తెల్పాను. జమ్మలమడుగులో సుందరరాజుగారు నన్ను రమ్మని ఆహ్వానించారు. మోకరించి వివాహం గూర్చి ప్రార్థించాను. యిర్మీయా 16లో ఒక వివాహమునకు వెళ్తూ ఆ వాక్యం చూడగా వివాహం చేసికొనకూడదన్న మాట కన్పించింది. దేవుని చిత్తంకై కనిపెట్టగా ఈ మాట బైబిలులో ఉందా? అని ఆలోచించాను. ఒక ఆదివారం వాక్యంలో 29:11లో నా కుమారులార ధూపము వేయుటకు ఏర్పరచుకున్నారు. అశ్రద్ధ చేయవద్దు అన్నారు. దేవుని సేవ చేయమన్నారని తెలిపింది. ఎబినైజరు అనే నా స్నేహితుడు ఒకసారి ప్రమాదములో మరణించారు. వ్యాన్‌లో నుండగా నాన్న స్నేహితుడు మరణించాడు. ఆయన సేవకు పిలిచాడని చెప్పాడు. చనిపోక ముందు ఒకసారి మా యింటికి వచ్చాడు. ఎబినైజరును నాలో చూచుకోవాలన్న మాట పలికాను. వివాహము వద్దన్నారు. సేవకు రమ్మన్నారని తలంచాను. ప్రభువా, నాతో మాట్లాడవా అని అడిగాను. యెహోషువా 1:1,2లో మోషే మృతి నొందెను. గనుక నీవు లేచి అని చదువగానే ఎబినైజరు లేడు గనుక నీవు లేచి అని పిలిచినట్లు దృష్టించినట్లు గ్రహింపు కల్గింది. ఒక రోజు ఆఫీసు పనిలో విశాఖలో ఉండగా దేవుని

మందిరానికి వెళ్ళి అక్కడే వుండేవాడిని. ఆ ప్రాంతంలో మందిరము కనుగొని వెళ్ళేవాడిని. బ్రదర్ ఆంబ్రూస్‌గారు రాజమండ్రి నుండి రోమా 12 ఆధారంగా సజీవయాగంగా సమర్పించుకోండి. యిట్టి సేవ మీకు యుక్తమయినదని తెల్పారు. యవ్వన కాలంలో సేవకు పిలుస్తున్నారు. ఆలస్యం చేయకు అని దైవజనుడు హెచ్చరించాడు. సమయము వృధా చేయకన్నారు. కీర్తన 110:4లో ప్రభువు నాతో మాట్లాడారు. ద్వితీ. 8:7 "నీ దేవుడైన యెహోవా మంచి దేశంలో నిన్ను ప్రవేశపెట్టును". 2005లో వచ్చిన వాగ్దానం నమ్మాను. ఒక యూత్ క్యాంపుకు వెళ్ళాను. నాతో మాట్లాడాలి అని ప్రార్థించాను.

సామె. 29:1 "ఎన్నిసార్లు గద్దించినా లోబడని వాడు తిరుగు లేకుండా నాశనమగును". ఈ మాటతో భయం కల్గింది. సేవ చేయదలిస్తే చేయి ఎత్తమన్నారు. నేను మౌనంగా ఉన్నాను. చేయి ఎత్తితే ఆ క్షణం గద్దింపు నా కోసమే అని తలంచాను. అందరినీ కాదని క్రీస్తును వెంబడిస్తున్నావు. లోబడు అనే గద్దింపు విన్నాను. యింత బ్రతుకు బ్రతికి యింటి వెనుక మరణిస్తే ఏమి లాభమన్న సామెత గుర్తుకు వచ్చింది. మంచి దేశంలో ప్రవేశపెడ్తానంటే అది పరలోకమేనా? అని ఆలోచించాను. ఎబినైజరును సేవకు పిలిచి మరణము సమ్మతించాడు కదా ! అని ఆలోచించాను.

యీ వాగ్దానం అర్థమేమి? సేవకు పిలిస్తే దీవించాలి కదా ! మరణమేనా? ప్రభువు నామానికి అవమానం కలుగరాదు. నేను వెంటనే చేయి ఎత్తి సేవ చేయాలని నిర్ణయించుకున్నాను. కొన్నిసార్లు ఆఫీసు పని మీద హైదరాబాదు వచ్చేవాడిని. నన్ను సేవకు పిలుస్తున్నాడని తోటి విశ్వాసులతో చెప్పగా సేవకు రావద్దు మేము కష్టాలు పడింది చాలన్నారు. హెబ్రోనులో బెంగుళూరులో సత్యరాజుగారున్నారు. వారిని కనిపెట్టమన్నారు. ప్రభుదాసన్న వ్యాను డ్రయివరు ఉండేవారు. ఆయన మానివేసినందున డ్రయివర్లు ఎవరూ లేరు. ఆ సమయంలో నేను హెబ్రోను చేరాక నా యింటి వారంతా బాధపడ్డారు. నా ఉద్యోగమునకు రిజైన్ చేస్తానన్నాను. పెద్ద ఆఫీసరుగారు నాతో "నీవింత మంచి ఉద్యోగములో స్థిరపడవచ్చు అన్నారు. 500 మందిలో సజీవుడు క్రీస్తు నన్ను కోరుకున్నారు అన్నాను. ఎంతోమంది పెద్ద జీతంతో ఉద్యోగం మానుకుంటారు గాని దేవుని సేవకై వెళ్ళుట చాల ఆశ్చర్యం అని నీవు వెనుకకు తిరిగి చూడకు అన్నారు.

అనేక ప్రాంతాలకు నేనే వ్యాన్ డ్రయివింగ్ సులువుగా చేస్తూ వెళ్ళేవాడిని. పగలు సువార్తకు హాజరయిన తర్వాత విశ్రాంతి లేకపోయినా పునరుత్థాన శక్తి



దేవుడిచ్చారు. వాగ్దానాలిచ్చి నెరవేర్చి దీవించారు. ఒకసారి బెంగుళూరు వెళ్ళవలసి వచ్చింది. కొన్ని ప్రాంతాలలో ఎదురింపు కల్గింది. ఆర్.ఎస్.ఎస్ వారు ఎదురయ్యారు. నాకు గమనింపు ఉండేది. ఎవరైనా వ్యతిరేకులున్నారని వ్యాన్‌లో ఉండి జాగ్రత్త పడేవాడిని. ఎవరో దుండగులున్నారని గ్రహించి వ్యాన్‌లోనున్న నన్ను మరొక విశ్వాసిని కర్రతో బాధించారు. కొన్ని నెలలు చేతులు పని చేయలేదు. ఆ ప్రాంతంలో రక్తం చిందించిన స్థలంలో ఒక సంఘం ఏర్పడింది. ఆ ప్రాంతంలో చాల సంఘాలు ఏర్పడ్డాయి.

1 కొరింథీ 15:58 "మీ ప్రయాస ప్రభువునందు వ్యర్థము కాదని ఎరిగి స్థిరులుగా నుండుడి". హెబ్రోనులోనే కాలం గడిపాను. నా పెండ్లికై అన్నయ్య బాధతో నన్ను హెబ్రోనులో కలిసారు. ఆ తరువాత రోజు నా పెండ్లికై ప్రార్థించిన దైవజనులు నాతో సంప్రతించారు. నీవు కూడా ప్రార్థించు అని చెప్పారు. యిర్మియా 29:6 "పెండ్లిండ్లు చేసికొని కుమారులు కుమారులను కనుడి". జి.టి.గారు నాతో సంప్రతించి నన్నొక సంఘానికి కాపరిగా పంపారు. మద్రాసులో ఒకమ్మాయి తెలుగమ్మాయి సేవలో ఉంది. యెహోషుమ్మా మందిరములో చాల ఘనంగా జరిగింది. ప్రభువా, నీ చిత్తమే జరగాలని ప్రార్థించగా నాకు తెలియని దైవసేవకులెందరో వచ్చారు. నా విశ్వాసమును గుర్తించి సహకరించే భార్యను బట్టి దేవునిని స్తుతించాను. మేము శంషాబాద్‌లో దైవసేవకులముగా హెబ్రోను సహవాసంలో పరిచర్యలోనున్నాము. మా కొరకు ప్రార్థించండి. ఆమెన్.

## 52. భక్తి గల క్రైస్తవ దైవజనుల కుటుంబములో జన్మించి క్రీస్తును, క్రైస్తవులను ద్వేషించాను. భయంకర గడ్డలు శరీరంలో శోధించాయి. దురాత్మలు మాట్లాడి బంధించి నిరాశతో ఆత్మహత్యకు పాల్పడిన నన్ను క్రీస్తు క్షమించి దీవించి అద్భుతంగా స్వస్థపర్చారు. హల్లెలూయ

సోదరి బ్లెస్సీ గ్రేస్‌గారు, శ్రీకాకుళం ప్రభు సహవాసం
ఫోన్ :

"నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే" - నిర్గ. 15:26

**పరిచయం:**

ప్రభువు పేరట మీకు నా వందనాలు తెలియజేస్తున్నాను. ఎన్నడో మరణించవలసిన నన్ను క్రీస్తు కొరకు సజీవసాక్షిగా నిలిపారు. ఆయన నామమును మహిమపర్చుటకు నాకిచ్చిన అవకాశము బట్టి దేవునికే మహిమ కల్గుగాక. నా పేరు బ్లెస్సీ గ్రేస్. నా కుటుంబం గూర్చి చెప్పాలంటే క్రైస్తవురాలిగా సేవ చేసే కుటుంబంలో జన్మించిననూ, నాలో క్రీస్తు లేడు. క్రీస్తు యిచ్చిన బైబిలును వాడి వేషధారులు చిన్న చూపుతో విగ్రహారాధికులతో స్నేహం చేస్తూ క్రీస్తు దేవుని అజ్ఞానంతో క్రైస్తవులు జీవిస్తున్నారని తలంచి వ్యతిరేకంగా ప్రచారము చేస్తూ ఆనందించేదాన్ని.



2011లో మేము హైదరాబాదులో నుండగా మా తల్లిదండ్రులకు దర్శనమిచ్చి మీరీ ప్రాంతము నుండి నేను చూపించే శ్రీకాకుళంలో సేవ చేయండి అని చెప్పగా నేను చెల్లి, అమ్మ, నాన్న ఆ ప్రాంతం చేరాము. ఆ ప్రాంతంలో నాలో అధికంగా చిరాకు వల్ల దురాత్మలెన్నో చేరాయి. బాధించసాగాయి. దేవుడు స్వరంతో మాట్లాడలేక పోయినా ఎందుకు నమ్ముతారని కోపం పెరిగిపోయేది. ఒంటరిగా నుండగా దురాత్మలు నాలో నిరాశతో చనిపో అని చెప్పేవి. ఒకరు చనిపోవాలంటే ఏ బాధ కారణం లేదు. నా జీవితానికి అర్థం లేదనిపించి, 27సార్లు ఆత్మహత్యా ప్రయత్నం చేసి ఏది కన్పిస్తే దాని ద్వారా మరణించదలచిననూ క్రీస్తు తన ప్రత్యేక ప్రణాళికలో నుంచి రక్షించారు. ఒకసారి నా తల్లిదండ్రులు నా కాళ్ళు పట్టుకొని ఏడుస్తూ అమ్మా, ఎందుకీ మరణించాలని కోరిక కల్గి యున్నావని" ప్రశ్నించగా అమ్మకు నా దురాత్మ ప్రభావము గూర్చి అవగాహన



కల్గినందున ప్రార్థించి ఆ దురాత్మల నుండి విడుదల పొందే ధన్యతనిచ్చి నెమ్మది నిచ్చారు.

ఇక 10వ తరగతిలో చేరి బాగా చదువుకోసాగాను. నీ కుమార్తె కిరోసిన్ పోసుకొని, చీమల మందు ఎలుకల మందుతో మరణించదలిస్తే పిచ్చి ఆస్పత్రిలో చేర్చలేరా అని అడిగి నా తల్లిదండ్రులను  అవమానపర్చారు. నా రొమ్ములో రసం కారేది. వైద్యులనాశ్రయించాను. నేను వాడే మందులలో దేవుడు తన రక్తము ద్వారా చర్మంపై ఎలర్జీని బాగు చేయాలని ప్రార్థించగా దేవుడు అద్భుత స్వస్థతనిచ్చారు. రెండవ అద్భుతంగా పొందాను.

**మరొక రోగం బాధించుట :**

నా కుడి రొమ్ములో గడ్డ పెరిగిపోయింది. జ్వరం వల్ల వాంతులు విరోచనాలు కల్గేవి. నాకు పెద్ద పరీక్షలుగా గడ్డలో భాగం తీసి బయాప్సీ చేయాలన్నారు. చాల నొప్పి కల్గేది. ఆ గడ్డను ఆపరేషన్ చేసెయ్యాలి. ఆ గడ్డ పగిలితే వెంటనే మరణము తప్పదు అన్నారు. ఆ గడ్డ కొరకు రొమ్మంతా ఆపరేషన్ చేయాలన్నారు. చిన్న వయస్సులోనే జీవితం యింతేనా బ్రతికి జీవచ్ఛవంగా బ్రతకాలా అని ఏడ్చి దైవజనులకు ప్రార్థనా గోపురానికి ప్రార్థించమని కోరాను. వారి కన్నీటి ప్రార్థన వల్ల నేనీ స్థితిలో నున్నాను. నా దగ్గరకు ఆత్మీయ సోదరుడు నన్ను సమీపించి దేవుని వాక్యం చదివావా అని అడిగి ఆది 17:1లో దేవుడికి అసాధ్యమేమీ లేదని ధైర్యపర్చాడు. చిన్న వయస్సులో ఆపరేషను తర్వాత మరలా గడ్డలు వస్తే మరలా చేయాల్సి వస్తుందన్నారు. నా ప్రక్క రోగికి గడ్డవల్ల కేన్సరు అన్నారు. నా పెద్దగడ్డ తీసివేసి నాకు కేన్సర్ లేదని తెలిసి పరిపూర్ణ విశ్వాసంతో వాక్యం ధ్యానిస్తూ గడిపాను. నా జీవితంలో కృప చూపారని అద్భుతం గూర్చి దేవుని నామాన్ని ఘనపర్చి సాక్ష్యమిచ్చాను. ఆపరేషన్ తర్వాత 6 నెలలకు గడ్డలు వచ్చాయి. 3 నెలలు మందులిచ్చారు. నాతోటి వారంతా ఆనందంగా ఉండగా నాకీ రోగమేమి? యీ నొప్పి భరించలేక మరణించాలని ఆలోచించే రోజుల్లో ఆత్మీయ సోదరుడు ధైర్యం చెప్పి ఆదరించాడు. ఇంటరు తర్వాత కుడి రొమ్ములో తిరిగి గడ్డలు కన్పించాయి. ఈ పరిస్థితి తట్టుకొనే స్థితి లేదు. తోటివారు అవమానకరంగా మాట్లాడగా బాధపర్చేవారు సరే మరణిస్తే మంచిది. మందులు కొనలేరని తలంచి పరిశుద్ధ గ్రంథం విసిరేసి కాళ్ళతో త్రొక్కి చాల విసుగ్గా నిందించి ఏడ్చాను. గతంలో సాక్ష్యాలన్నీ అబద్ధమేనా? నా పట్ల ఆరోగ్యం యివ్వలేవా నిన్ను నమ్మిన వారిని తలగా ఉంచుతానన్నావు. తల దించుకోవాల్సి వచ్చిందని గదిలోకి వెళ్ళి తలుపు వేసికొని స్టూలు చీర పట్టుకొని ఫ్యాను కట్టుకొని ఏడుస్తూ వుండగా  ఏదో కాగితం వచ్చి నా కాలు తాకింది. ఎంతో గొప్ప మాట వాగ్దానంగా చూచాను.

“నిన్ను స్వస్థపర్చు యెహోవాను నేనే” అని వుంది. నాపట్ల ఏదో అద్భుతం చేయదలచారని నమ్మి, యిక ఏ మందూ వాడను అని నిర్ణయించి కనిపెట్టి చూడదలచి బైబిలు చాల డీప్‌గా చదివే సమయంలో ఒక్కొక్క వాక్యం ద్వారా నా పాపాలు జ్ఞాపకం చేయగా పశ్చాత్తాపంతో ప్రార్థించేదాన్ని. పూర్తి స్వస్థతకై కనిపెట్టు సమయంలో చంక క్రింది భాగంలో కూడా గడ్డలు వచ్చి విపరీతంగా బాధ కల్గించాయి. చాల దిగులు విచారము ఆవరించాయి. మందులు వాడను ప్రభువా అని 2014 డిసెంబర్ 31 రాత్రి వాగ్దానం కావాలని ప్రార్థించారు.

“వేటగాని ఉరిలోనుండి తప్పిస్తాను. నాశనకరమగు ఊబిలో నుండి నిన్ను విడిపిస్తాను అనే మంచి వాగ్దానమిచ్చారు. డాక్టర్లు నేను 10 రోజుల్లో మరణిస్తానన్నారు. 58కేజీల బరువు నుండి 18కేజీల బరువుకు దిగజారి బలహీనమయ్యాను. రక్తము 6 గ్రాములకు చేరింది. నా తల్లి చాల కన్నీరు కార్చి ప్రార్థించింది. 3 దినాల్లో ప్రతిష్ఠించుకుని ఉపవాసంతో సరియైన సమర్పణ చేసికోమని ప్రభువు తెల్పారు. రెండవసారి ఉపవాసమున్నను టి.వి.లో మంచి వాక్యమిచ్చి ధైర్యపరిచారు. ప్రభువు నాతో యితరులతో సమాధానపడాలని తెల్పారు. పశ్చాత్తాప ప్రార్థన చేసిన నా శరీరంలో మార్పు లేదు. వాగ్దానమిచ్చిన వాడివి నిరూపించుకో. తక్షణ స్వస్థత కావాలని ఏడ్చి ప్రార్థించాను. కాలం సద్వినియోగం చేయాలని చాల గట్టిగా సమయం ఎగిరి పోతుందని ప్రకటించాను. అద్భుతము ఆశ్చర్యరీతిగా సంభవించి నా శరీరంలో గడ్డలన్ని మటుమాయమయి పోయాయి. సంపూర్ణ స్వస్థత పొందాను. హల్లెలూయ. నా దీన ప్రార్థన పరలోకమందున్న నా రక్షకుడు ఆలకించారు. సంపూర్ణ స్వస్థత ఆరోగ్యంలో ఆరు సంవత్సరాలుగా నన్ను నిలబెట్టారు. నీవు ఉద్యోగం చేయవు సేవ చేస్తావని దైవజనులు ప్రవచించారు గాని నా నోటితో నేనే సేవకు సమర్పించుకోగల్గాను. గతంలో అమ్మను బాధించాను కాని అమ్మ ప్రార్థన ఆమె కన్నీటి ప్రవాహంలో కొట్టుకొని వచ్చి నేను తీరం చేరానని సగర్వంగా సాక్ష్యమివ్వగలను. నా బంధువులు, స్నేహితులు నాకేమి సహాయపడలేదు. నేను దేవుని పరిచర్యలో పరిగెత్తి సాక్ష్యం చెప్పుచున్నాను. అనేకమైన యవ్వనస్తులను రాకడకై సిద్ధపర్చి క్రీస్తు రక్తంలో రక్షణ ఉంది, నరకంను తప్పించుకోవాలని సాక్ష్యము చెపుదాము. క్రీస్తు సువార్త సదా చాటుదాం. మనము సిద్ధపడదాము. దేవుని బిడ్డలతో నిందలు పడి శ్రమపడి ప్రసవవేదన ప్రార్థన చేద్దాం. నా కోసం ప్రార్థించండి. ఆమెన్.



# 53. క్రీస్తు తెలియని అన్యుల కుటుంబంలో జన్మించాను. భయంకర అనారోగ్యం నన్ను ఆవరించి అతి బలహీనుడనై మరణపు అంచున చేరిన నన్ను దైవజనుని ప్రార్థన, అమ్మ నమ్మినందున అద్భుత స్వస్థతలు పొంది నేడు రక్షించిన క్రీస్తు సాక్షిగా జీవిస్తున్నాను.

బ్రదర్ తిమోతి గారు
ఈసరపు, తుని
ఫోన్ : 9553141004

**“నేనే మార్గమును, సత్యమును, జీవమునై యున్నాను” – యోహాను 14:6**

**పరిచయం:**



ప్రభువు నామములో మీకు వందనములు. సాక్ష్యం చెప్పాలంటే ఎన్నో అనుభవాలుండాలి. అల్పమయిన వ్యక్తిని. నిరీక్షణ లేని రోజుల్లో క్రీస్తు వెదకి రక్షించారు. ప్రభువు నాకిచ్చిన రక్షణ మేలులు వివరించదలిచాను. ఈ సాక్ష్యము ఆశీర్వాదకరంగా ఉండాలని నా ప్రార్థన. క్రైస్తవ సాక్ష్యాన్ని చులకనగా భావించరాదు. నా కుటుంబములో క్రీస్తు తెలియని అన్యుల జీవితంలో గొర్రెల కాపరుల వంశంలో నుండి వచ్చాను. తండ్రి నాగరాజుగారు, తల్లి అమ్మాజీగారు. నలుగురు సంతానంలో చివరి బిడ్డగా పుట్టాను. నేను మరణకరస్థితి నుండి స్వస్థత పొందాక సేవ చేయదలిచాను. బాల్యంలో 6 నెలలు ఆరోగ్యంగా ఉండేవాడినట. నా బాల్యంలో ఆటలమ్మ వ్యాధి వల్ల 7 సంవత్సరాలుగా విరోచనాలు వాంతులతో బాధపడేవాడిని. నా యింటికి ఒక దైవజనురాలు క్రీస్తు విశ్వాసి నా తల్లికి క్రీస్తును పరిచయము చేసారు. ఎందరో మాంత్రికులను ఆశ్రయించినను లాభం లేకపోయింది. చివరకు పెంతకోస్తు ఆలయంలో దైవజనుడు నా తల్లిని ధైర్యపరిచారు. చర్చికి వెళ్ళాలంటే చాల దూరము ప్రయాణము చేయవలసి వచ్చేది. ఆ గ్రామానికి దైవజనులు దైవసేవ చేయు భారంతో పలు గ్రామాలలో సువార్త బోధించేవారు. తుని ప్రాంతంలో గ్రామాలు ప్రభావితం చేసారు. మా పెద్దలు వారి గూర్చి గొప్ప సాక్ష్యం చెప్పేవారు. నేను మరణించదలచి క్రింద గడ్డిపై నుంచేవారు. ఏదీ రక్షించలేదు గాని నా తల్లి దుఃఖంతో ప్రార్థించు

సమయంలో నీ బాబు మరణించదు అని దర్శనంలో ఒక వ్యక్తి చెప్పారు. గొర్రెపిల్లలతో ఆడుకుంటున్నాడన్నారు. ప్రభువు నాకు స్వస్థత యిస్తే విగ్రహాలు వదిలి క్రీస్తును వెంబడించదలిచాను. నా అసలు పేరు వీరభద్రరావు. నా తమ్ముడు చనిపోగా ఆ పేరు పెట్టారు. వీరబ్రహ్మం దేవాలయంలో పుట్టి వెంట్రుకలు తీయించాక ఆ పేరు మార్చమన్నారు. నా పేరు తిమోతి అనే పేరుతో దైవసేవ చేయగలడని దీవించారు. స్కూల్లో చేరి చదువుకోసాగాను. బాల్యం నుండి పిరికితనము భయము ఆవరించేది. ప్రతి విషయం నమ్మేవాడిని. తల్లిని బట్టి చర్చికి వెళ్ళిననూ నాకు నిజమైన క్రీస్తు పట్ల ప్రేమ, భక్తి లేదు. టివి బాగా చూచేవాడిని. ప్రార్థన, దేవుడు నాలో లేవు. అన్ని పండుగలు నాకిష్టమై అందరూ ఒక్కటే అనే భావంలో ఉండేవాడిని. నాలో అనారోగ్యం తప్పలేదు. ఒకసారి టైఫాయిడ్ జ్వరం ఆవరించింది. పడకపై ఉండగా దైవధ్యానం కల్గి దేవుడున్నాడా? ఎలా సహాయపడగలడో ఆలోచించేవాడిని. అమ్మ చాల ఆసక్తితో భక్తి చేసేది. ఒకసారి 9వ తరగతిలో నుండగా 2010లో జనవరిలో అనారోగ్యంతో నుండగా దేవుడు నాతో మాట్లాడాలనే ప్రేరేపణ ఎక్కువగా ఉండేది.

2016వ సంవత్సరములో నేను దేవునికి దగ్గరగా వచ్చే అవకాశం కల్గింది. నాతో ఎవరూ మాట్లాడేవారు కాదు. ఎవరికీ నా బాధ చెప్పుకోలేక పోయేవాడిని. స్కూలుకి వెళ్ళుట మానివేసాను. అమ్మ వూరు వెళ్ళారు. స్కూలుకు వెళ్ళలేదని నాన్న చంపేస్తారని భయం కల్గింది. నాన్న పొలం పని చేసేవారు. ఆయన దగ్గర పురుగుల మందు ఉండేది. నాలో మరణవాంఛ కల్గేది. నాలో నీర్సస్థితి ఆ ఆలోచనలకు దారి తీసింది. వెంటనే మందు త్రాగి పడిపోయాను. ఆ యింట్లో అమ్మ వాడిన బైబిలు కన్పించింది. ప్రభువా ఈసారి నేను బ్రతికితే నీ సేవ చేస్తాను బాధతో, భయంతో ఎందుకు చావాలి? అనే పశ్చాత్తాపంతో దేవుని ప్రార్థించాను. బ్రతకాలనే ఆశ కల్గింది. ఆ మాట చెప్పి సొమ్మసిల్లి పడ్డాను. ఆ కాలంలో దేవుని చిత్తంలో నా స్నేహితులిద్దరు నా దగ్గరకు వచ్చారు, యోనాను చేపలో నుండి బ్రతికించినట్లు దేవుని ప్రణాళికలో నా జీవితం ఉందని నేడు స్తుతిస్తున్నాను.

మనస్సు విప్పి విశ్వాసులతో కష్టసుఖాలు పంచుకోవాలి. అది లేనందున నాకీ దీనస్థితి కల్గింది. యింట్లో ఎవరూ లేరు నా స్నేహితులు మహేష్, శ్రీనులు నన్ను చూచి బాధపడి అందరినీ పిలిచారు. ఆస్పత్రికి తీసికొని పాండురంగ ఆస్పత్రికి చేర్చారు. అందరూ అడిగారు. పిరికితనం వల్ల యిలా చేసాను అని ఒప్పుకున్నాను. ఒక్కసారిగా ఒక తెల్ల వస్త్రం ధరించిన ఒక వ్యక్తి కన్పించారు. త్రాగిన మందును బయటకు



కక్కించు ప్రయత్నాలన్ని చేసారు. నన్ను బ్రతికించి సాక్షిగా జీవించాలని దేవుడే నా బాధ భరించి నాకు నొప్పి తెలియనీయలేదు. గతంలో 2008లో వాగ్దానము పొందినను మర్చిపోయాను. నన్ను అద్భుతంగా ప్రభువు ఆశ్చర్యంగా బ్రతికించారు. నాకు బైబిలు చదువుట తెలియదు. నా తల్లి చాల ఓర్పుతో నన్ను ఆదరించి ప్రేమించి పరిచర్య చేసికొనే కృప కల్గించారు. అనేకమంది చాల దయ ప్రేమ చూపగా పశ్చాత్తాపంతో ఏడ్చి ప్రార్థించి క్షమించి నీ రక్తంలో కడిగి రక్షణనిచ్చి నరకబాధ తప్పించమని ప్రార్థించాను. నా అవయవాలన్ని లోపల పాడయ్యాయి. కళ్ళు సరిగా కన్పించేది కాదు. సరిగా నడవలేక పోయేవాడిని. గంజి పెరుగు తీసికొనేవాడిని యూరిన్‌లో రక్తము కన్పించేది. తలనొప్పి చాల భరించలేని బాధ కల్గించేది. బ్రతికాను కాని బాధలు ఎక్కువయ్యాయి. దేవుడంటే క్రీస్తే, ఆయనే బ్రతికించాడన్న కృతజ్ఞతతో ప్రార్థించేవాడిని. ప్రార్థనకే నా అనారోగ్యం అనే ముల్లు ప్రభువిచ్చారు. ప్రార్థించే సమయాల్లో శబ్దాలు విన్పించేవి. పాస్టరుగారితో చెప్పగా సైతాను అలజడి చేస్తుంది. చాల బాగా ప్రార్థించుకో బాబు అని ధైర్యపర్చారు. నన్ను సేవ చేయాలని వాక్యం బోధించాలని నేర్పించారు.

చిన్న వయస్సులో సైకిల్ తొక్కటానికి భయపడే వాడిని. తర్వాత బాప్తీస్మ అనుభవం తర్వాత సువార్త ఎలా చెప్పాలో 2011 సంవత్సరము జూన్‌లో సేవలో మెలకువలను పొందాను. అద్భుతంగా డిగ్రీ పూర్తి చేసాను. సేవ చేయాలన్న ఆశ నాలో ఉండేది. మా సంఘకాపరి గారు ఆయనకుమారుడు నాతో సహకరించగా దేవుని సేవకై అంకితమయ్యాను. సువార్తను ప్రకటించు పాదాలు సుందరములని గ్రహించాను. నిజంగా క్రైస్తవ జీవితంలో వాక్య ధ్యానము, ప్రార్థన, సహవాసం, పరిశుద్ధాత్మ యీ వనరులు చాల ప్రాముఖ్యమని తెలిసికొని వాక్యాన్ని వివరించుట నేర్చుకోగల్గాను. ప్రతి బలహీనత నుండి మనలను విడిపించగల శక్తిమంతుడు దేవుడు. దేవునికి అసాధ్యమైనదేదియు లేదు. నా ఆత్మీయ బలము క్రీస్తు పరలోక మన్నా పరిచర్యలు. మాకై ప్రార్థించండి. ఆమెన్.

# 54. హిందూ సాంప్రదాయ కుటుంబములో జన్మించాను. పెద్దమ్మగారి పెంపకంలో నుండగా మరణావస్థలో ఒక దైవజనుని ప్రార్థన ద్వారా బ్రతికినందుకు అందరమూ క్రీస్తును నమ్మాము. ప్రతి ఆదివారము క్రమంగా మందిరములో ఆరాధన ద్వారా క్రీస్తు తన సేవకై స్పష్టంగా ఎన్నుకొనగా సేవలో ధన్యుడనయ్యాను

పాస్టరు సామ్యూల్‌గారు
చాగల్, ప్రభు సన్నిధి మినిస్ట్రీస్

"యెహోవా తన కొరకు యాకోబును ఏర్పరచుకొనెను. తనకు స్వకీయ ధనముగా ఇశ్రాయేలును ఏర్పరచుకొనెను" - కీర్తనలు 135:4

**పరిచయం:**

ప్రభువు నామములో మీకు వందనములు. నేను సంగారెడ్డి జిల్లాలో కంది అనే గ్రామములో జన్మించాను. నాకొక అక్క నేను యిద్దరు తమ్ముళ్ళు ఉన్నారు. విగ్రహారాధన చేయు కుటుంబంలో జన్మించాను. నా పెద్దమ్మకు పిల్లలు లేనందున ఆమె నన్ను దత్తత తీసికొన్నది. నేను పెరిగింది కరీంనగర్ దగ్గర పెరిగాను. నా బలహీనతలో ప్రాణాపాయస్థితిలో నుండగా దైవజనులతో ప్రార్థన చేయించారు. బ్రతికితే దేవుని సేవకు సమర్పించుకున్నారు. వారు క్రీస్తును నమ్మారు. క్రీస్తునే సేవించేవారము.



నవోదయ స్కూల్లో చదువుకున్నాను. క్రమంగా మందిరానికి వెళ్ళుట, బైబిలు చదువుట, ఆరాధనలలో పాల్గొనేవాడిని. నేను చదువుట నేర్చుకున్నందున నాతల్లిదండ్రులకు బైబిలు చదివి వినిపించేవాడిని. సేవకులతో పరిచయాలు ఎక్కువగా వుండేవి. నన్ను యూత్ క్యాంపుకు మా దైవజనుడు తీసికొని వెళ్ళాడు. మారుమనస్సు తీర్మానము తీసికోవాలన్నారు. స్వనీతివల్ల నాకు మారు మనస్సు ఎందుకు? అని తలంచాను. మరొక సంవత్సరము క్యాంపుకు వెళ్ళాను. నేను యిద్దరి అపరిచితులకు సువార్త బోధించగా వారు మారుమనస్సు పొంది బాప్తీస్మం తీసికొన్నారు. నాకు మారుమనస్సు వున్నట్లే అని భావించేవాడిని. మరలా 2001లో క్యాంపుకు వెళ్ళగా నా మనస్సాక్షి నేను పాపినని తెల్పింది.



నిజమైన మారుమనస్సు అనుభవము కల్గితే మూడు విధములైన మార్పులు కల్గుతాయని గ్రహించాను. ఆ మూడు అనుభవాలలో నాకు వర్తించేవిగా లేవని నేను తెలిసికొనగల్గాను. అవేమనగా 1. లోతైన పశ్చాత్తాపము అనగా దైవచిత్తానుసారమైన దుఃఖం కల్గుతుంది. 2. రెండవదిగా చెప్పనశక్యమైన మహిమాయుక్తమైన ఆనందముతో హృదయం నిండిపోవలసి ఉంది. 3. ఆత్మల భారము కల్గి ఉండాలి. సువార్త ప్రకటించు పాదాలు మందిరములు ప్రభువు ప్రేమ తొందర చేయాలి. అగ్నిలో లాగినట్లు నరకాగ్ని నుండి అనేకులను మీటింగు సమయంలో ఒక అనుభవం తప్పించాలి ఒక భక్తుడు వివరించారు. ఒక తల్లి ఒక గుడిసెలో నివసిస్తూ వుండేదట. చిన్న కుమారుడుని వదలి పొలము పనికి వెళ్ళిందట. యిల్లు నిప్పంటుకొని కాలుచుండగా ఆ వార్త తల్లి విని కుమారుడు చావుకు అతి సమీపంలో ఉన్నాడని తల్లి నిప్పులలోనికి దూకింది. రక్షించింది. నరకాగ్నికి సమీపంగా ఎందరో ఉన్నారు.

ఈ అనుభవాలన్ని నాలో గ్రహింపు కల్గించాయి. నా స్వనీతి మురికిగా తోచింది. పశ్చాత్తాపంతో ప్రార్థించాను. దుఃఖభారంతోనే గడిపాను. ఎవరికి వారే ప్రార్థించి ఏడుస్తున్నారు. ఆ తర్వాత నా భారమంతా తేలికయింది. సంతోషంతో వెళ్ళి భోజనం చేస్తూ ప్రక్కవారికి సువార్త బోధించుట కారంభించాను. అప్పుడు నాకు కల్గింది సరియైన మారుమనస్సు అని నమ్మాను. నేను యింటికి వచ్చినప్పుడు బాప్తీస్మములు జరుగుచుండగా బాప్తీస్మము తీసికోవాలని దైవజనుడు హెచ్చరించాడు. నీవు చనిపోయావా? చచ్చిన శవాన్ని ఎంత కాలము మోస్తావు. ఈ శవం నీకు, నీ సంఘానికి, నీ యింటికి కంపుగా వుంటావన్నారు. వెంటనే బాప్తీస్మము తీసికొన్నాను. గతంలో ఎపుడో బాప్తీస్మం తీసికొన్నానని తలంచాను. వెంటనే సాక్ష్యము చెప్పాను. నేనున్న హాస్టలులో చర్చికి వెళ్ళుటకు అనుమతికై ప్రార్థించాను. నాకు ప్రజలు క్రీస్తును నమ్మిన వారి సహవాసం కావాలని ప్రార్థించాను.

హెబ్రోను విశ్వాసుల సహవాసం కోరాను. దారిలో ఒక యింటిలో హెబ్రోను క్యాలండరు కన్పించింది. ఒకసారి ఆ యింటికి వెళ్ళి ప్రెయిజ్ ద లార్డ్ అన్నాను. చాల ఆనందించాడు. ఆ అంకుల్‌గారు రెండవ కుమారుని ప్రేమతో చూచేవారు. ఎపుడూ మా ప్రిన్సిపాల్‌గారంటే అందరికీ భయం. ఆయన దగ్గరకెన్నడూ వెళ్ళి మాట్లాడలేదు. ఏ పొరపాటులో లేనని తెలుసు. నేను ఆయనను అడిగినపుడు, నేను నిన్ను పంపలేనన్నాడు. మరలా ప్రార్థిస్తున్నాను. నా తల్లిదండ్రులను పిలిపించారు. ప్రిన్సిపాల్‌గారితో చెప్పాను. నీకు ఎవరైనా తోడుంటే పంపుతానన్నారు. అంకులుగారు తోడుంటే గార్డియన్‌గా సంతకం చేయగా అంకులుగారు తోడుతో మందిరము

వెళ్ళు అవకాశము లభించింది. మరొక ప్రిన్సిపాల్ వచ్చారు. ఆయన ఆటంక పెట్టదలచారు. నాకయితే పట్టుదలగా చర్చి పట్ల ఆసక్తి దేవుని చిత్తములో జీవించుట అవసరం. కలెక్టరుగా నుండుట కంటే దేవుని చిత్తంనకు లోబడి ప్యూన్‌గానైనా ఉండుట మంచిదని తోచింది. నా భవిష్యత్తులో ఏమి చేయాలో ప్రార్థించాను. యెషయా 45:3 "పేరు పెట్టి నిన్ను పిలిచిన ఇశ్రాయేలు దేవుడనైన యెహోవాను నేనే అని నీవు తెలిసికొనునట్లు అంధకార స్థలములలోని మరుగైన ధనమును నీకిచ్చెదను" ఆ వాక్యము బస్సు దగ్గర కన్పించింది. మరొకసారి అదే వాక్యం నాకే కన్పించిందేమో అని దేవుడు నాతో మాట్లాడుచున్నాడని అర్థమయింది. తిరిగి చూడగా ఆ వాక్యం అక్కడ లేదు. అది చింపబడింది. రిజల్టు వచ్చింది. మరలా ప్రార్థించుటకారంభించాను. మెడికల్ ఎంట్రన్స్‌కి సిద్ధపడ్డాను. కాని డిగ్రీలో చేరాను. ఒక సంవత్సరం గడిచింది. కరీంనగర్‌లో బేతేల్ ఉంది. ప్రభువు స్వరంతో బేతేల్‌కు వెళ్ళమన్నారు. ఒక విశ్వాసి 30కోట్ల ప్రాజెక్ట్ దేవుని చిత్తము వెలుపట జీవించలేక ఆ ప్రాజెక్టు అంగీకరించలేదట.

లూకా 9:59లో "నా వెంట రమ్మని చెప్పెను. మృతులు మృతులను పాతిపెట్టుకొననిమ్ము. నీవు వెళ్ళి దేవుని రాజ్యమును ప్రకటించుమని వారితో చెప్పెను. ... నాగటి మీద చేయి పెట్టి వెనుకతట్టు చూచువాడెవడు దేవుని రాజ్యమునకు పాత్రుడు కాడు అని వారితో చెప్పెను". నా హృదయంలో కలవరము ఆరంభమైనది. గతంలో నేను నిన్ను మరిచిపోజాలనని బాల్యంలో నాకు వాగ్దానమిచ్చిన స్థితి జ్ఞాపకం వచ్చింది. కలవరము కల్గింది. సేవకు పిలుస్తున్నారా అని బాధ భయం కల్గింది. నీవు వచ్చి నన్ను వెంబడించు అనే మాట వెంటాడింది. నీ సేవకు వస్తానని తెల్పి మోకరించి ప్రార్థించాను. నెమ్మది పొందాను. ఈ సంవత్సరము వాగ్ధానం ద్వారా నా పరిస్థితి మాట్లాడమని ప్రార్థించాను. డిసెంబరు 31వ తేదీ వాగ్దానాలు తీసికోదలిచాను. ద్వితీ. 7:6 "నీవు నీ దేవుడైన యెహోవాకు ప్రతిష్ఠిత జనము. నీ దేవుడైన యెహోవా భూమి మీదనున్న సమస్త జనము కంటె నిన్ను ఎక్కువగా ఎంచి నిన్ను తన స్వకీయునిగా ఏర్పరచుకొనెను. నా కండ్ల వెంబడి నీరు స్రవించింది. గతంలో నాబాలు ద్రాక్షాతోట సమయంలో అయ్యో, నేను నీ చేతికి చిక్కితినే అన్న భావం నాలో కల్గింది.

దేవుడు నాతో మాట్లాడుతూనే వున్నాడు. నా తల్లిదండ్రులు సలహా మేరకు విదేశాలకు వెళ్ళి రెండు సంవత్సరాలు పనిచేసి తర్వాత సేవకు వెళ్ళమన్నారు. పాస్‌పోర్టుకై ప్రయత్నించగా అది రిజెక్ట్ అయింది. కరీంనగర్‌లో వుండగా ప్రయత్నించాను. మరలా రిజెక్ట్ అయింది. తర్వాత హెబ్రోను వెళ్ళాను. అక్కడ ఒక ఆఫీసరు వచ్చారు. ఆయన బ్రతుకు తెరువు లేక ఈ సేవకై వచ్చారని చిన్నచూపుతో మాట్లాడాడని నేను బాధతో



యింటికి వెళ్ళిపోయాను. ప్రభువా నేను ఉద్యోగం చేస్తాను. సేవ చేయలేనన్నాను. దేవుని పిలుపు వుంటే ఎవరినీ వదిలి పెట్టేది లేదని గ్రహించాను. నేను కాస్త చదువుకొని వస్తాను. అయ్యా ప్రభువా అని ప్రార్థించాను. నహూము 1:14 "నీవు పనికిమాలినవాడవు గనుక సమాధికి సిద్ధపడు" ఈ మాట తర్వాత మారు మాట్లాడక చిత్తము ప్రభువా, నీ సేవ తప్పక సేవ చేస్తానని తీర్మానము చేసికొని, ఎక్కడికి వెళ్ళాలి? అని ప్రార్థించాను. దావీదు దేవుని ప్రశ్నించేవాడు. పోవచ్చు 2 సమూ. 2:2 ఆధారంగా అనగా హెబ్రోనుకు వెళ్ళు అన్నాడు. నేను పోవలసిన స్థలమేమి దావీదు అడిగినపుడు హెబ్రోను అని తెలియజేసినట్లు నేను నిర్ణయించుకోగల్గాను. వెంటనే హెబ్రోను వెళ్తానన్నాను. నీవు మమ్మును చూచుకుంటావని పెంచాము. మమ్ములను చంపి నీవు వెళ్ళు అన్నారు. దేవుని సేవకన్నా మిన్న అయిన సేవ ఏముందని వృద్ధులను ఒప్పించాను. 2007వ సంవత్సరంలో కొంత ఆటంకములు ఎదురయ్యాయి. 2009 సంవత్సరము వరకు ఆగాను. నాకీ కలవరమెందుకని ప్రార్థించాను. ఆత్మీయంగా బలపడు అవకాశాలు నాకిచ్చారు. నా వివాహము దేవుని చిత్తంలో చేసికొనుటకు చాల ప్రార్థన చేసాను. దైవచిత్తములో నున్న వ్యక్తిని నీవే చూపాలి అని సమాధానం రావాలని ప్రార్థించాను. ఒక స్త్రీ హెబ్రోనుకు వచ్చినపుడు నాపై చెడు వివరాలు చెప్పిననూ యిష్టపడిన అమ్మాయినే చేసికుంటానన్న నిర్ణయము చేసికొన్నాను.

అపొ. 13:22 నా చిత్తానుసారమైన వ్యక్తిని కనుగొన్నానన్న మాట ప్రకారము నేను ఆ వ్యక్తిని చేసికొంటాను. ఆ వనిత జవాబిచ్చింది. నాకు కూడా సమాధానం వచ్చింది. దేవుని చిత్తానుసారంగా జీవించే జీవితానికి ప్రతిఫలమిస్తారు. వేరుగా ఏమి చేయలేము. వివాహ విషయంలో దేవుని చిత్తము నెరవేరింది. వివాహము ఘనంగా ఆనందంగా జరిగింది. నా జీవితమంతా ప్రతి అనుభవంలో వాక్యానుసారంగా ప్రభువు నాతో స్పష్టంగా మాట్లాడుట ఆనందము కల్గించేది. నా బాల్యము నుండి నేటి వరకు క్రీస్తు సన్నిధి నన్ను వెంటాడింది. నాకు మందిరములో ఆరాధనా సమయము కోల్పోవుట యిష్టము లేదు. ఉన్నత విద్య చదువుకొనే తెలివి వున్ననూ, నేనే దేవునికి కావాలన్న సత్యము నన్ను సంతోషపెట్టింది. ప్రభువు సేవ చేయు ధన్యత ఎంతో విలువైనది. నాకు ప్రభువు సేవ చేయు ధన్యతకై స్తుతిస్తున్నాను. నమ్మకమైన సేవ చేయాలని ప్రార్థించండి.